

# దేవుడి భ్రమలో

రచన

**రిచర్డ్ డాకిన్స్**

తెలుగు

**నరిశెట్టి ఇన్నయ్య**

**డగ్లస్ ఆడమ్స్**

(1952-2001)

సంస్మరణకు

*"ఉద్యానవనం అందంగా ఉంటే సరిపోదా*
*అందులో దేవకన్యలు*
*ఉన్నారని నమ్మడం అవసరమా ?"*

# విషయసూచిక

ముందుమాట

1. నమ్మకంలేని ప్రగాఢ మతస్తులు

ఎంత గౌరవం ఇవ్వచ్చు

అర్హతలేని గౌరవం

2. దేవుడు ప్రతిపాదన

బహుదైవారాధన

ఏకేశ్వరారాధన

సెక్యులరిజం, రాజ్యస్థాపకులు

అమెరికాలో మతం

అజ్ఞేయవాద బలహీనత

3. నోమా ప్రార్థనల పరిశీలన

నెవెల్ ఛాంబర్లిన్ పరిణామవాదం

లిటిల్ గ్రీకు మెన్

4. దేవుడున్నాడనడానికి వాదాలు

థామస్ అక్వినాస్, రుజువులు

ఉనికి వాదనలు, ముందే ఉన్నదనే వాదన

రమణీయ ఆధారిత వాదనలు

వ్యక్తిగల అనుభవ వాదనలు

పవిత్ర గ్రంథాల వాదనలు

మతసైంటిస్టుల అభినందనల వాదాలు

పాస్కల్ వాదన

బేసియన్ వాదనలు

దేవుడు కచ్చితంగా లేడనడమెందుకు

పరమార్థం

సహజ ఎంపిక కలిగిస్తున్న చైతన్యం

తగ్గించ వీల్లేని క్లిష్టత
తేడాలను ఆరాధించడం
గ్రహాలలో జీవం
విశ్వంలో చైతన్య సూత్రం
కేంబ్రిడ్జిలో సంవాదాలు

5. *మతమూలం*
తప్పనిసరి అయిన డార్విన్ సూత్రాలు
మత ప్రయోజనాలు
సామూహిక ఎంపిక
దేనివలననో వచ్చిపడిన మతం
మతం వెనుక మానసిక సూత్రం
మెల్లగా నడు, లేకుంటే మెమీని తొక్కుతావు
మూఢ ఆచారాలు

6. *నీతి మూలం - మనలో మంచితనం*
మన నీతిలో డార్విన్ సూత్రం ఉందా?
నీతి మూలాన్ని పరిశీలిద్దాం.
దేవుడు లేకుంటే, నీతిగా ఉండడమెందుకు ?

7. *ఉత్తమ గ్రంథం - మారుతున్న నైతిక ధోరణి*
పాత బైబిల్ నిబంధన
కొత్త బైబిల్ బంధన మంచిదేనా ?
పొరుగువాడిని ప్రేమించు
నీతి ధోరణి
హిట్లర్ మాటేమిటి ?
స్టాలిన్ సంగతో ! వారు నాస్తికులు కారా ?

8. *మతంలో తప్పేమిటి ?*
ఎందుకంత వ్యతిరేకత ?
ఛాందసం, సైన్స్‌కు ద్రోహం
కేవల వాదన లోపం
విశ్వాసం, పురుషాయతం
నమ్మకం, మానవ జీవన గౌరవం
బీతోవెన్ దోషం
విశ్వాసంలో ఉదారత ఛాందసానికి బాట

9. *బాల్యదశ, అపచారం, మతం నుండి బంధ విమోచన*
పిల్లలపట్ల రక్షణ
విద్యారంగంలో ఘోరం
చైతన్యత వికసింపజేయడం
చదువు సంస్కృతిలో మత విద్య

10. *అవసరమైన అఘాతం*
బంకర్
తృప్తి
ప్రేరణ
బురఖాల మాతృస్థానం

*అనుబంధం*

# ముందుమాట

బాల్యదశలో బడి వదిలేస్తే ఎంత బాగుండును అనుకున్న నా భార్య, బడిని అసహ్యించుకునేది. ఇరవై ఏళ్ళు వచ్చిన అనంతరం, బడిలో తానెంత అసంతృప్తితో ఉన్నదీ తల్లిదండ్రులకు వెల్లడిస్తే, అది విని తల్లి దిగ్భ్రమ చెందింది. “అమ్మా ఆ విషయం మాకెందుకు చెప్పలేదు” అని అడిగింది. అలా చేయవచ్చని నాకు తెలియదన్నది లాలా.

అమె సమాధానమే ఈ రచన సారాంశం కూడా.

ఆమె వంటి వారెందరో ఏదో ఒక మత పాఠశాలలో ఉంటూ అసంతృప్తిగా గడిపారు. తాము చదివేది నమ్మలేకపోయేవారు. మతం పేరిట జరిగిన పాపాల్ని చూచి ఆందోళన చెందేవారు. తల్లిదండ్రుల మతాన్ని వదలలేక, వదిలేస్తే బాగుంటుందని భావించిన వారెందరో ఉన్నారు. అలా వదలగలమని అనుకోలేదు. అలాంటి వారికే ఈ రచన. చైతన్య దనశను పెంపొందించే ప్రయత్నమే ఇది. నాస్తికులు కావడం వాస్తవ దృష్టి అని చూపడమే ఉద్దేశ్యం పైగా అదొక ధ్యైర సాహసాలతో కూడిన చర్య కూడా.

నీవు వాస్తవికతతో సంతోషంగా, సమతుల్యతతో నీతిగా మేథస్సులో సంతృప్తి చెందుతూ ఉండొచ్చు. ఈ చైతన్యావస్థను పెంపొందించే సందేశం ఇది. ఈ చర్య మూడు విధాల ప్రయత్నించవచ్చు.

అన్ని దోషాలకూ మూలం అనే శీర్షికతో బ్రిటిష్ టెలివిజన్ ఛానల్ నాలుగులో 2006 జనవరిలో ఒక డాక్యుమెంటరీ చూపాను. అయితే శీర్షిక నాకంతగా నచ్చలేదు. అన్ని దోషాలకూ మతమే మూలం కాదు. అన్ని పాపాలకూ ఏ ఒక్కటీ కారణం కాజాలదు. అయితే టి.వి. ఛానల్ వారు జాతీయ పత్రికలో చేసిన ప్రకటన ఆసక్తికరంగా ఉంది. మన్ హేటన్ చిత్రం చూపుతూ, మతం లేని ప్రపంచాన్ని వూహించండి అన్నాడు ఏమిటి ఇందులో తిరకాసు ? ప్రపంచ వాణిజ్యాన్ని చూపే జంట శిఖరాలు అందులో ఉన్నాయి.

జాన్ లెన్నన్ వూహించినట్లుగా, మతం లేని ప్రపంచాన్ని తలంచండి. ఆత్మాహుతి బాంబర్లు లేనిచోట, సెప్టెంబరు 11 సంఘటన లేనిచోట, భారత దేశ విభజన కానిచోట, మత యుద్ధాలు లేని లోకం, దయ్యాలు, సమరాలు, ఇజ్రాయిల్, పాలస్తీనా కలహాలు, గన్‌పౌడర్ కుట్రరహితం, సెర్బ్, క్రోషియా, ముస్లిం సామూహిక మరణకాండ, యూదుల పట్ల హింస, ఉత్తర ఐర్లండ్ సలహాలు, అమాయక భక్తులను మభ్యపెట్టి డబ్బుగుంజే టెలి ఎవాంజలిస్టులు లేని ప్రపంచం, ప్రాచీన విగ్రహాలను సైతం ధ్వంసం చేసే తాలిబన్లు లేనిచోట, బహిరంగంగా మత వ్యతిరేకుల పేరిట చంపేసే రీతిలేనిచోట, స్త్రీ సౌందర్యం కనబడిందంటూ బాహాటంగా బాదే తీరు నశించిన చోట వూహించండి.

జాన్ లెన్నన్ రాసిన గొప్ప కవిత అమెరికాలో కొన్నిసార్లు ప్రదర్శిస్తున్నారని డెస్మాండ్ మారిక్ చెప్పాడు. కాని అందులో ''మతం కూడా లేనిచోట'' అనే పదాల్ని తొలగిస్తున్నారు. పైగా మతం కూడా ఉండాలని చేర్చడం సాహస దుశ్చర్య.

అజ్ఞేయ వాదం హేతుబద్ధమైనదనీ, నాస్తికత, మతంవలె పిడివాదం అనీ అనుకుంటే, రెండో అధ్యాయం ఆ అభిప్రాయం మార్చేస్తుందనుకుంటాను. దైవ ప్రతిపాదన కూడా విశ్వం గురించి శాస్త్రీయంగా పేర్కొనడం, ఇతర ప్రతిపాదనలవలె, ఇదికూడా సందేహ వాదంతో చూడదగినదని భావించాలి.

అటు తాత్వికులు, ఇటు మతవాదులు దేవుడి పట్ల నమ్మకం గురించి తగిన కారణాలు చూపారనుకోవచ్చు. అలా అనుకుంటే మాత్రం, దైవ ఉనికి వాదనలను గురించిన 3వ అధ్యాయం మీకు నచ్చవచ్చు. బహుశ దేవుడు ఉండడం తప్పని అనుకోవచ్చు. లేకుంటే ప్రపంచం ఎలా వచ్చింది ? జీవితం ఎలా సాధ్యం ? ఎంత వైవిధ్యం ఉంది ? అన్నీ పథకం ప్రకారం వచ్చినట్లు అనిపించడం లేదూ? ఈ ధోరణిలో ఆలోచన ఉంటే మాత్రం 4వ అధ్యాయం, దేవుడు, కచ్చితంగా లేడనడానికి ఆధారం అనేది మిమ్మల్ని వికసింపజేస్తుంది. ఇందులో పథకం బదులు డార్విన్ చెప్పిన సహజ ఎంపిక ఎంతో పొందికగా వివరించడం గమనార్హం. సహజ ఎంపిక మన ప్రపంచాన్ని పరిమితంగానే వివరిస్తుంది. కాని మన చైతన్యస్థితి పెంపొందే పరిస్థితి ఉంది. విశ్వాన్ని అవగాహన చేసుకోవడానికి ఇది ఉపకరిస్తుంది. మన చైతన్య స్థితిని పెంపొందించే నాలుగు దశల్లో సహజ ఎంపిక రెండోది.

చరిత్రకారులు, పురావస్తు పరిశోధకులు చెబుతున్న ప్రకారం ప్రతి సంస్కృతిలో నమ్మకస్తులే ప్రాధాన్యత వహిస్తున్నారు. కనుక దేవుడు, దేవుళ్ళు ఉండేవుంటారని మీరనుకోవచ్చు. అలాగైతే ఐదవ అధ్యాయం చూడండి. 'మత మూలంలో నమ్మకం ఎందుకంత ప్రాధాన్యత వహిస్తున్నదో పేర్కొన్నాం. నీతికి సమర్థన ఉండాలంటే, మతంపట్ల విశ్వాసం అవసరమనుకుంటున్నారా? మంచితనానికి దైవం అక్కరలేదా ? అవసరం లేదనడానికి ఆరు ఏడు అధ్యాయాలు చూడండి. ఒకవేళ మీకు నమ్మకం లేకున్నాసరే, ప్రపంచానికి మతం అంత మంచిదేమీ కాదనడానికి 8వ అధ్యాయం గమనించండి.

మీ పెంపకంలో మతంలో కూరుకుపోయి ఉంటే అదెలా జరిగిందో పరిశీలించడం అవసరం. సాధారణంగా చిన్నతనంలో నూరిపోయడం జరుగుతుంది. మీ తల్లిదండ్రుల మతమే మీకూ అంటుకుంటుంది. ఒకవేళ మీరు అర్కన్‌సాస్ (అమెరికా)లో పుట్టి ఉంటే క్రైస్తవం నిజమనీ ఇస్లాం తప్పుడు అని అనుకుంటారు. అదే మీరు ఆఫ్ఘనిస్తాన్‌లో పుట్టి ఉంటే అందుకు విరుద్ధంగా ఆలోచిస్తారు. ఇదంతా చిన్నతనంలో నూరిపోయడంవలన వచ్చిన చిక్కు.

మతం బాల్య దశ గురించి 9వ అధ్యాయంలో చర్చించాము. చైతన్యదశకు మూడోమెట్టు అతడు, ఆమె అనే బదులు, కేవలం అతడు అన్నప్పుడు స్త్రీ వాదులు గగుర్పొడుస్తారు. అలాగే 'మానవత' బదులు 'పురుషుడు' అన్నప్పుడూ అంతే, కేథలిక్ పిల్లలు, ముస్లిం పిల్లలు అన్నప్పుడూ అలాగే గగుర్పాటు చెందాలి. కేథలిక్ తల్లిదండ్రుల పిల్లలు అనవచ్చు. కాని కేథలిక్ పిల్లలు అంటే మాత్రం, పిల్లలకు ఆ విషయం తెలియదనీ, వారు చాలా పిన్న వయస్కులనీ మర్యాదగా చెప్పవచ్చు.

రాజకీయాలు, ఆర్థిక విషయాలు ఎలా తెలియవో అలాగే ఈ విషయం కూడా తెలియని దశలో వారున్నారని చెప్పాలి.

చైతన్యావస్థను పెంచడం నా ఉద్దేశ్యం. కనుక తరచు క్షమాపణ చెప్పనక్కరలేదు. మళ్ళీ చెప్పాలంటే, ముస్లిం తల్లిదండ్రుల పిల్లలు అనాలేగాని, ముస్లిం పిల్లలు అనకూడదు. ముస్లిం అవునోకాదో తెలియని దశ పిల్లలది. కనుక క్రైస్తవ పిల్లలు, ముస్లిం పిల్లలు అనరాదు.

వాస్తవ ప్రపంచం ఔన్నత్యాన్ని సరిగా అర్థం చేసుకోవడానికి, భిన్న రీతులు తెలుసుకోవడానికి ఒకటవ, పదవ అధ్యాయం వివరిస్తుంది. ఇందులో మతం లేదు. కాని చారిత్రకంగా, అసంబద్ధంగా మతం ఎలా ప్రేరేపించిందో గ్రహించవచ్చు.

చైతన్యదశలో నాలుగోమెట్టు నాస్తికత్వం సగర్వంగా చూపడం. నాస్తికత అంటే దోషం కాదని గర్వించదగ్గ గొప్ప అంశమని, ప్రపంచం ఎదుట నిలిచి చెప్పే రీతి అని చూపడమే. మనస్సు స్వతంత్రంగా ఉండే విధనమే ఇది. అది ఆరోగ్యప్రదమైన రీతి. చాలామంది వాస్తవానికి నాస్తికులే. కాని ఆ విషయం తమ కుటుంబాలకు ఆ మాటకొస్తే, తమకు తామే చెప్పలేని దుస్థితిలో ఉంటున్నారు. నాస్తికులంటే ఘోరమైన భయానక చిత్రణ గావించడమే ఇందుకు కారణం. వార్తాపత్రిక చదువుతూ, జూలియా స్వేనీ ఖేద-మోద తల్లిదండ్రుల కథనం ద్వారా నాస్తికత్వంలోకి మారిన తీరు 9వ అధ్యాయంలో చూడొచ్చు. దేవుడు బదులు నాస్తికతలోకి రావడం విని, వాళ్ళ అమ్మ గావుకేక పెట్టింది.

అమెరికాలో నేటి మత స్థితి గమనించాలి. వెండీ కేమినర్ అనే లాయర్ యీ విషయమై వ్యాఖ్యానిస్తూ అమెరికా జాతీయ పతాకాన్ని తగలేయడం ఎంత ప్రమాదమో, మతాన్ని అపహాస్యం చేయడం అంత చిక్కుతో కూడిందే అన్నారు.

(న్యూ రిపబ్లిక్ 1996 అక్టోబరు 14 ''ది లాస్ట్ టాబూ, వై అమెరికా నీడ్స్ ఎథియిజం) అర్ధ శతాబ్దం క్రితం హోమో సెక్సువల్స్ స్థితి ఎలా ఉండేదో నేడు నాస్తికుల పరిస్థితి అలాగే ఉంది. ఉద్యమాలు చేసి, అతికష్టం మీద హోమో సెక్సువల్స్ ఎన్నికలలో నెగ్గుతున్నారు. 1999లో గాలప్ పోల్ ప్రకారం అమెరికాలో అర్హతగల వ్యక్తికి ఓటు వేసే తీరు చూస్తే స్త్రీకి 95%, రోమన్ కాథలిక్‌కు 94%, యూదుకు 92%, నల్లవారికి 92%, మొర్మోన్ క్రైస్తవ శాఖకు 79%, హోమో సెక్సువల్‌కు 79%, నాస్తికులకు 49% అన్నారు. అంటే ఇంకా చాలా దూరం పయనించవలసి ఉంది. చాలామంది గుర్తించిన దానికంటే నాస్తికులలో అధికంగానే ఉన్నారు. జాన్ స్టువర్ట్‌మిల్ ప్రకారం 19వ శతాబ్దిలోనే మతంలో సందేహవాదులు అత్యధికంగా ఉన్నారు. వారంతా వివేచనాపరులు, ధర్మాన్ని పాటించే విశిష్టులే.

నేటి పరిస్థితి స్పష్టంగా ఉంది. 3వ అధ్యాయంలో ఆ విషయం పేర్కొన్నాం. బయటపడడానికి ఇష్టపడనందుకే నాస్తికుల్ని గుర్తించడం లేదు. అలా బయటపడదలచినవారికి ఈ గ్రంథం సహాయకారిగా ఉంటుంది. గే (పురుషాయత) ఉద్యమంలో జనం బయటపడేకొద్దీ, వారితో చేరదలచినవారి పని సులభం అయింది. చొరవ తీసుకుంటే జనం బయటకు వస్తారు.

అమెరికాలో మతపరమైన యూదులకంటే నాస్తికులు, అజ్ఞేయవాదులు ఎక్కువగా ఉన్నారు. ఒక్కొక్క మత శాఖను చూస్తే, నాస్తికుల సంఖ్య వారికి మించి ఉన్నది. యూదులు రాజకీయ లాబీలో ఆరితేరినవారు. మత ప్రచారం చేసే క్రైస్తవుల రాజకీయబలం కూడా జాస్తిగానే ఉంది. వారి వలె నాస్తికులు, అజ్ఞేయవాదులు కలసికట్టుగా లేరు. కనుక వారి ప్రాబల్యం బొత్తిగా లేదు. నాస్తికుల్ని కూడగట్టడం అంటే పిల్లుల్ని కూడగట్టడంవంటిదే. స్వతంత్రంగా ఆలోచించే జీవులు, పెత్తనానికి లొంగవు. కాని, బయట పడదలచిన వారంతా కలసికట్టుగా ఉండాలి. మూగా పోగుచేయలేకపోయినా, పిల్లులు చాలా గోల చేయగలవు. ఆ శబ్దాన్ని అశ్రద్ధ చేయజాలం.

ఈ గ్రంథ శీర్షికలో భ్రమ అనే శబ్దం సాంకేతికపరమైందని మనో విశ్లేషణకర్తలు అన్నారు. ఆ మాట బదులు వేరే సూచించారు. (Relusion). బహుశ అది మున్ముందు అందుకోవచ్చు. ప్రస్తుతానికి 'భ్రమ' అట్టిపెడదాం. అది వాడడంలో అర్థం ఉంది. భ్రమ అంటే తప్పుడు నమ్మకం.

డార్విన్ వాదం మానవాళిని ఉన్నత శక్తి భ్రమనుండి విమోచన గావిస్తున్నదని ఫిలిప్ ఇ.జాన్సన్ రాశాడు. అతడే అమెరికాలో డార్విన్ వాద వ్యతిరేకి అయ్యాడు కూడా. జాన్సన్ ఏ అర్థంలో వాడినా, ఆయన వాక్యం స్వీకరిస్తున్నాను. భ్రమ అంటే తప్పుడు విశ్వాసం కొనసాగిస్తూ, అందుకు వ్యతిరేకంగా సాక్ష్యాధారాలున్నప్పటికీ గమనించకపోవడమే, మానసిక రుగ్మత. ఇందులో మత విశ్వాసం బాగా యిముడుతుంది. ఒక వ్యక్తి భ్రమతో బాధపడుతుంటే అది పిచ్చి. అదే అనేకమంది అనుకరిస్తే మతం అవుతుందని రాబర్ట్ ఎం.పెర్రిగ్ అనే పుస్తకం “జెకా అండ్ ది ఆర్ట్ ఆఫ్ మోటార్ సైకిల్ మెయింటెనెన్స్”లో రాశాడు. అది బాగుంది.

నేను అనుకున్నట్లుగా ఈ పుస్తకం పనిచేస్తే, దీన్ని చదివిన మతస్తులు పుస్తకం ముగించేసరికి నాస్తికులౌతారు. కొందరు చిన్నప్పటినుండీ మానసికంగా నూరిపోసిన పద్ధతులలో పెరిగారు. వారు పరిక్వత చెందడానికి (పరిణామంలోగాని, సృష్టి పథకంలోగాని) శతాబ్దాలు పడుతుంది. ఇలాంటి పుస్తకం అసలు చూడొద్దనేవారుండకపోరు. ఇదంతా దయ్యపు రాతలనేవారుండకపోరు. కాని విశాల దృక్పథంతో చదివేవారు చాలామంది ఉన్నారు. చిన్నతనంలో మత లోషన్‌తో మనస్సులో పూర్తిగా కల్మషం కానివారున్నారు. తెలివితేటలవలన చిన్నతనపు నమ్మకాలు దాటగలవారున్నారు. అలాంటి స్వేచ్ఛాలోచనాపరులు మత బంధాలనుండి బయటపడడానికి కొద్దిగా ప్రోత్సాహించాలు. ఈ పుస్తకం చదివిన వారు, బయటపడతానుకోలేదనే మాట రానివ్వరనుకుంటా.

ఈ గ్రంథ రచనలో ఎందరో మిత్రులు, సహచరులు తోడ్పడ్డారు. వారికి ధన్యవాదాలు. అందరిపేర్లు చెప్పలేను. నా రచనల ప్రతినిధి జాన్ బ్రాక్‌మన్, నా సంపాదకులు శాలిగ్రామినారా, ఎమాన్‌డోలన్ సునిశితంగా పరిశీలించి, అవగాహనతో, విమర్శలు సలహాలు అందించారు. వారు సంపూర్ణంగా పుస్తకంతో అంగీకరించడం చాలా ప్రోత్సాహాన్నిచ్చింది. సరిదిద్దడంలో నిపుణుల గిలియన్ సోమర్ స్కేల్స్, అతి జాగ్రత్తగా సరిదిద్ది, నిర్మాణాత్మక సూచనలిచ్చింది. విమర్శలు అందించినవారిలో జెరికోయన్ జె.యా.డర్సన్ థాంసన్, ఆర్.ఎలిజబెత్ కార్న్‌వెల్, ఉర్సులా గుడ్ ఎనఫ్, లతామీనన్ ముఖ్యంగా కారెన్ అవెన్స్, ప్రత్యక్షంగా పరిశీలనలో నా అంత శ్రద్ధ చూపారు.

జనవరి 2006లో రెండు భాగాల డాక్యుమెంటరీ బ్రిటిష్ టెలివిజన్ ఛానల్ ఫోర్‌కు రూట్ ఆఫ్ ఆల్ ఈవిల్ పేరిట అందించాను. అది యీ రచనకు తోడ్పడింది. ఆ కార్యక్రమంలో డెబోరాకిడ్, రసెల్‌బాన్స్, టింక్రాగ్, ఆడంప్రెస్‌కాడ్, ఎలెన్ క్లెమెంట్స్, హమిష్ మైకురలకు కృతజ్ఞత. డాక్యుమెంటరీ నుండి కొన్ని వాడుకోవడానికి అనుమతించిన ఐడబ్ల్యుసి మీడియా, ఛానల్ ఫోర్ వారికి ధన్యవాదాలు. రూట్ ఆఫ్ ఆల్ యీవిల్ పేరిట అందించాను. అది యీ రచనకు తోడ్పడింది. ఆ కార్యక్రమంలో డెబోరాకిడ్, రసెల్‌బాన్స్, టింక్రాగ్, ఆడం ప్రెస్ కాడ్, ఎలెన్ క్లెమెంట్స్, హమిష్ మైకురలకు కృతజ్ఞత, డాక్యుమెంటరీ నుండి కొన్ని వాడుకోడానికి అనుతించిన ఐ డబ్లుసిమీడియా, ఛానల్ ఫోర్ వారికి ధన్యవాదాలు. రూట్ ఆఫ్ ఆల్ ఈవిల్ బ్రిటన్‌లో బాగా ఆదరణ పొందింది. ఆస్ట్రేలియా బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ దీనిని స్వీకరించింది. అమెరికా టెలివిజన్ వారెవరైనా ఈ కార్యక్రమం చూపే సాహసం ప్రదర్శిస్తారేమో వేచి ఉండాలి. (అమెరికా వెబ్‌సైట్‌లు అనేకం ఈ కార్యక్రమాన్ని డౌన్‌లోడ్ చేశాయి. డివిడిలు చట్టబద్ధం చేసేందుకు సంప్రదింపులు సాగుతున్నాయి. అవి ఇంకా పూర్తి కాలేదు. ఎప్పటికప్పుడు సమాచారం www.richarddawkins.net వెబ్‌సైట్‌లో అందిస్తాం.)

కొన్నేళ్ళుగా ఈ రచన నాలో మొదలవుతోంది. అందులో కొన్ని ఉపన్యాసాల్లోకి వచ్చాయి. హార్వర్డ్‌లో టానర్ లెక్చర్స్‌లో ఉన్నాయి. వ్యాసాలలోనూ కొన్ని వచ్చాయి. ఫ్రీ ఎంక్వరీ పత్రిక చదివేవారికి యీ రచనలో కొన్ని చిరపరిచితం కావచ్చు. ఆ పత్రికలో రాయమని ప్రోత్సహించిన ఎడిటర్ టాంఫ్లిన్‌కు నా కృతజ్ఞత. ఈ రచన కారణంగా తాత్కాలికంగా ఫ్రీ ఎంక్వరీలో నా కాలం ఆగింది మళ్ళీ ప్రారంభిస్తాను.

ఈ పుస్తక విషయమై నేను ధన్యవాదాలు చెప్పవలసినవారున్నారు. డాన్ డెన్నిట్, మార్క్ హౌసర్, మైకల్ స్టిరాట్, శాం హారిస్, హెలెన్ ఫిషర్, మార్గరెట్ డానీ, ఇబ్నువారక్, హెర్మయాన్‌లీ, జూలియా స్వేనీ, డాన్‌బార్కర్, జోసెఫిన్ వెల్ష్, ఐయాన్ బైర్డ్, మరీ ముఖ్యంగా జార్జి స్కేల్స్‌లను ప్రస్తావించారు.

ఈ రోజుల్లో ఇలాంటి గ్రంథం వెబ్‌సైట్ లేకుండా పూర్తి కాజాలదు. అనుబంధ సమాచారం, అభిప్రాయాలు, చర్చ, ప్రశ్నోత్తరాలు ఇంకా భవిష్యత్తులో ఎన్ని వస్తాయో ఎలా చెప్పగలం. www.richarddawkins.net రిచర్డ్ డాకిన్స్ ఫౌండేషన్ ఫర్ రీజన్ అండ్ సైన్స్ ఈ పాత్రని గ్రహిస్తుంది. ఈ విషయమై జోష్ టిమోనిన్ చేస్తున్న కృషి ఇంతా అంతాకాదు. అందుకు ధన్యవాదాలు.

వీటన్నిటికి తోడు నా భార్యలాలా వార్డ్ నా సందేహాలు తటపటాయింపులు పోగొట్టి, నైతికబలాన్నేగాక, సూచనలతో ప్రోత్సహించింది. పుస్తకం యావత్తూ రెండు దశల్లో చదివి, పాఠకుడుగా నేను ఎలా గ్రహిస్తానో తెలిపింది. రచయితలు యీ పద్ధతి అనుసరించాలి. పాఠకుడు వృత్తిపరమైన నటుడు. అయితే భాషా మాధుర్యాన్ని ఆస్వాదించవచ్చు.

# 1

# నమ్మకమే లేని ప్రగాఢ మతస్తుడు

*వ్యక్తిగత దేవుణ్ణి ఊహించే ప్రయత్నం చేయను. ఈ ప్రపంచ నిర్మాణం చూస్తూ ఆశ్చర్యపడతాను. దీనిని అభినందించడానికి మన ఇంద్రియాలు సరిపోవు.*

-- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

# ఎంత గౌరవం ఇవ్వచ్చు

ఒక బాలుడు తోటలో గడ్డిమీద పడుకొని, గడ్డం కింద చేతులు పెట్టుకొని చూస్తున్నాడు. చుట్టూ చెట్ల కొమ్మలు, వేళ్ళు, క్రిమికీటకాదులు ఎన్నో ఉన్నాయి. భూమిని సారవంతం చేసే సూక్ష్మ జీవులు తమ పని తాము చేసుకుపోతున్న సంగతి ఇంకా ఆ అబ్బాయికి తెలియక పోవచ్చు. మహా ప్రపంచంలో, అతడి చుట్టూ చిన్న లోకం ఉంది. అదంతా గమనిస్తున్న పిల్లవాడికి అదొక మతానుభవంగా తోచింది. క్రమేణా అతణ్ణి క్రైస్తవ పురోహితుడు కావడానికి దారి తీసింది. ఉత్తరోత్తరా మాబడిలో నాకిష్టమైన పురోహితుడు (చాప్లిన్) అయ్యాడు అతడి ఉదార ధోరణి వలన నాపై మతాన్ని బలవంతంగా రుద్ద లేదు.

*(మత బోధన చేయడానికి బదులు అతడిచేత వీరోచిత పోరాట గాథలు చెప్పించుకునేవాళ్ళం. ఆయనకు యుద్ధంలో పనిచేసిన అనుభవం ఉంది. అందువలన ఇంగ్లండ్ చర్చితో సంబంధం నాకున్నది. తరువాత జాన్ బెంజమిన్ కవితలు చదివాను.)*

ఆ అబ్బాయి మరో దశలో నీవలె ఆకాశంలో నక్షత్రాలు చూస్తూ, పాలపుంతల సంగీతం వినిపించకపోయినా ఆనందిస్తూ, తోటల్లో కమ్మని పరిమళాలు ఆస్వాదించేవాడే. ఒకే అనుభవం నన్ను ఒక దిశగా అతణ్ణి మత దిశగా ఎందుకు నడిపించిందో చెప్పడం సులభం కాదు. ప్రకృతిపట్ల మార్మిక స్థితి కనబరచడం సైంటిస్టులలో, హేతువాదులలో సాధారణ లక్షణాలే. అలౌకిక నమ్మకాలు అందులో లేవు. నా పురోహిత టీచర్‌కు (ఆ మాటకొస్తే నాకు) డార్విన్ (ఆరిజన్ ఆఫ్ స్పేసిస్) జీవుల పుట్టుపూర్వోత్తరాలలో చివరి వాక్యాలు తెలియవు. పక్షుల కిలకిలారావాలు క్రిమికీటకాదులు, పురుగులు చిత్తడి నేలలో తిరుగాడడం చూడలేదు. అవి చదివి ఉంటే పురోహితుడు కావడానికి బదులు డార్విన్ దారిలో, మన చుట్టూ ఉన్న నియమాల సృష్టిగా గ్రహించేవాడే.

*"ప్రకృతి సమరంలో కరువులు, చావులు, మొదలు, మనం ఊహించగల అత్యున్నత జీవుల వరకూ ఉత్పత్తి అయ్యాయి. ఇందులో మహోన్నత స్థితి ఉంది. ఒక్కో జీవిలో ఎన్నో శక్తులు జనించాయి. గురుత్వాకర్షణ నియమాల ప్రకారం భూమిపై సాధారణ స్థాయి నుండి అనంత రూపాలు పరిణమించాయి."*

పేల్ బ్లూ డాట్‌లో కార్ల్‌శాగన్ ఇలా అంటాడు :

*"ఏ ఒక్క మతం కూడా సైన్స్‌ను చూసి, మనం అనుకున్న దానికంటే, ప్రవక్తలు చెప్పినదానికంటే, విశ్వం గొప్పగా ఉంది. ఎంతో సూక్ష్మదశ ఉంది అనుకోలేదు.*

*నా దేవుడు ఎంత అల్పుడైనా దానికే అంటిపెట్టుకొని ఉంటానన్నారు. కొత్త పాతమతాలేవైనా సరే, విశ్వ ఔన్నత్యాన్ని సైన్స్ దృష్టిలో చూచి, మత విశ్వాసాలు చూడలేని, గొప్ప దశల్ని గమనిస్తే ఎంత బాగుంటుంది."*

ఇన్నాళ్ళుగా మతాలు గుత్తకు తీసుకున్న అతీత అద్భుతాలను కార్ల్‌శాగన్ తన రచనలన్నింటిలో స్పృశించాడు. నా రచనల్లో అదే అంశం ఉంది. అందుకనే తరచు నన్ను ప్రగాఢ మత విశ్వాస పాత్రుడుగా చిత్రిస్తారు. నన్ను గురించి ఒక అమెరికా ప్రొఫెసర్ అభిప్రాయం అడిగితే, అతడి శాస్త్రీయత మతానికి పొందికగా ఉంటుంది. ప్రకృతి, విశ్వంపట్ల అతడు పారవశ్యం చెందుతాడు. అదే మతం" అన్నాడని నా విద్యార్థిని రాసింది. 'మతం' అనడం సరైనదేనా ? కాదనుకుంటాను. ఇదే విషయాన్ని డ్రీమ్స్ ఆఫ్ ఎ ఫైనల్ థియరీలో నోబెల్ బహుమతి గ్రహీత స్టీవెన్ ఐస్‌బర్గ్ (ఆయన భౌతిక శాస్త్రజ్ఞుడు, నాస్తికుడు) ఈవిధంగా అంటాడు.

*"దేవుణ్ణి గురించి కొందరి దృక్పథం ఎంతో విశాలంగా ఎటుబడితే అటు మలచడానికి అనువుగా ఉంటుంది. ఎక్కడ చూచినా వారికి దైవం కనబడవచ్చు. దైవం పరమార్థం అనీ, మన మంచితనమే దైవం అనీ, దైవమే విశ్వం అనీ అంటారు. మనం ఏ అర్థమైనా దైవ శబ్దానికి అంటగట్టవచ్చు. దైవమే శక్తి అనదలిస్తే, బొగ్గులోనూ దైవదర్శనం ఉంటుంది."*

దైవశబ్దం నిరుపయోగం కాకుండా అట్టిపెట్టేందుకు, ప్రజలు సాధారణంగా వాడే రీతిలోనే ఉపయోగించాలన్నమాట. ఆరాధించడానికి అనువుగా అలౌకిక సృష్టికర్త అనుకోవాలన్నమాట.

అలౌకిక మతానికీ ఐన్‌స్టీన్ విశ్వాసానికీ తేడా చూడలేక గందరగోళాన్ని సృష్టించాడు. కొన్నిసార్లు ఐన్‌స్టీన్ దేవుడు పదప్రయోగం చేసేవాడు. (నాస్తిక సైంటిస్టులలో అలా చేసిన వారున్నారు). అలౌకికవాదులు తప్పుడు అర్థం ఇవ్వడానికి ఇది దోహదం చేసింది. ఎ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైంలో స్టీఫెన్ హాకింగ్ 'దైవమనస్తత్వం తెలుసుకోవాలంటూ' - చిలిపితనంగా ముగిస్తాడు. అది పట్టుకొని హాకింగ్ మతస్తున్నాడన్నారు. జీవకణాల శాస్త్రజ్ఞులు ఉర్సులా గుడ్ ఎనఫ్ తన ది సీక్రెట్ డెప్త్స్ ఆఫ్ నేచర్‌లో హాకింగ్, ఐన్‌స్టీన్‌లకు మించిన మతవాది అనిపిస్తారు. చర్చిలు, మసీదులు, దేవాలయాలంటే ఇష్టపడిన ఆమె రచనల నుండి కొన్ని ఉదాహరణలు అసందర్భంగా స్వీకరించి, అలౌకిక మతానికి వాడతారు. తనను 'మతపరమైన సహజవాది'గా ఆమె చిత్రించుకున్నారు. పుస్తకం శ్రద్ధగా చదివితే నాకంటె గట్టి నాస్తికురాలని విదితమౌతుంది.

'సహజవాది' అనేది అస్పష్టం. నా చిన్నతనపు హీరో హ్యూగ్ లాఫ్టింగ్, డాక్టర్ డు లిటిల్ రాసి, తాత్త్విక సహజవాది అనిపిస్తాడు. 18, 19 శతాబ్దాలలో సహజ ప్రకృతివాది అనే అర్థంలోనే ఇది గ్రహించాలి. గిల్బర్ట్ వైట్‌వంటి సహజవాదులు మతవాదులు. యువకుడుగా డార్విన్ సైతం మతవాది కావలసి ఉంది. ఆ విధంగా తీరికగా తూనీగల్ని పరిశీలించవచ్చుననుకున్నాడు. తాత్త్వికులు వాడే సహజవాదికి అర్థంవేరు. అలైకిక వాదికి ఇది భిన్నం. సహజవాదం పట్ల నాస్తికుడి అర్థాన్ని జూలియన్ బగ్గిని తన ఎథియిజం. ఎ వెరి షార్ట్ ఇంట్రడక్షన్‌లో బిగించాడు. విశ్వంలో భౌతిక పదార్థం ఉందని, దాన్నుండే మనస్సు, రామణీయకత, ఉద్వేగాలు, నైతిక విలువలు ఆవిర్భవించాయన్నారు. మానవ జీవితానికి సంపూర్ణత కలిగించేవన్నీ అలాగే వచ్చాయి.

మానవ ఆలోచనలు, ఉద్వేగాలు మెదడులోని క్లిష్ట పరస్పర సంబంధాల నుండి వచ్చాయి. ప్రకృతి సహజ ప్రపంచానికి అతీతంగా ఏదీ లేదని నాస్తికులు తాత్త్వికంగా ఆలోచించి చెప్పారు. అలౌకికం లేదు. మనం పరిశీలించే దాని వెనుక ఆత్మ అంటూ ఏదీ లేదు. అద్భుతాలు లేవు. మన అవగాహనకు అందనివెన్నో ఇంకా ఉన్నాయి. సహజ ప్రకృతిలోనే వాటిని క్రమేణా తెలుసుకుంటూ పోతాం. ఆకాశంలో ఇంద్రధనుస్సు రంగులు అవగాహన చేసుకుంటున్నప్పుడు వాటిపట్ల మన అభినందన, అబ్బురపాటు తొలగనక్కరలేదు.

మతవాదులుగా కనిపించే గొప్ప శాస్త్రజ్ఞుల నమ్మకాలు దీర్ఘంగా పరిశీలిస్తే వారిలో మతం లేదని స్పష్టపడుతుంది. ఐన్‌స్టీన్, హాకింగ్‌ల విషయంలో ఇది నిజం. ఖగోళ శాస్త్రజ్ఞుడు, రాయల్ సొసైటీ అధ్యక్షులు మార్టిన్ రీస్ నాతో చెబుతూ, నత వారిపట్ల గౌరవంకొద్దీ చర్చికి వెడతానేతప్ప, నమ్మకం లేదన్నారు. ఆయనకు మత విశ్వాసాలు లేవు. ఇతర సైంటిస్టులలో విశ్వంపట్లగల ఉద్వేగ భావాలే యాయనలోనూ ఉన్నాయి. బ్రిటిష్ యూదు సమాజంలో గౌరవపాత్రుడైన డాక్టర్ రాబర్ట్ విన్‌స్టన్ యూదువాదం కూడా అలాంటిదేనని చెప్పమన్నాను. అలౌకికంలో నమ్మకం లేదని స్పష్టం చేయమన్నాను. అంతదాకా వచ్చి ఆగి పోయాడు. ఆయన నన్ను ఇంటర్వ్యూ చేయవలసి ఉన్నది (విన్‌స్టన్ 2005 టెలివిజన్ డాక్యుమెంటరీ) గట్టిగా పట్టుబడితే, యూదువాదం తనకు క్రమశిక్షణ ఇచ్చిందనీ, జీవితాన్ని ఒక దారిలో పెట్టడానికి తోడ్పడిందనీ, సక్రమ జీవితానికి దారి చూపిందనీ అన్నాడు. కావచ్చు. అయితే అలౌకిక వాదానికీ యీ విషయానికీ ఎక్కడా పొంతన లేదు. అనేకమంది మేధా యూదులు నాస్తికులే. వారు యూదు ఆచారాలు పాటిస్తారు. తమ పూర్వీకులపై గౌరవం హత మార్చబడిన వారిపట్ల ఆదరణ కారణం కావచ్చు. ప్రపంచ వైవిధ్యం చూచి గందరగోళపడి అదే మతంగా పేర్కొనడమూ కద్దు. వారికి నమ్మకాలు లేకపోవచ్చు. అయితే డాన్ డెన్నెట్ అన్నట్లు "నమ్మకంలో నమ్మకం" ఉండొచ్చు (2006 డెన్నెట్).

మతంలేని సైన్స్ కుంటిదని, సైన్స్‌లేని మతం గుడ్డిదని ఐన్‌స్టీన్ మాటల్ని ఉత్సాహంగా ఉదహరిస్తుంటారు. ఐన్‌స్టీన్ యిలా అన్నాడు.

*"నా మత భావాల గురించి, క్రమపద్ధతిలో పదేపదే చెబుతూ వస్తున్నవి అబద్ధాలే. వ్యక్తిగత దేవుడిలో నాకు నమ్మకంలేదు. ఈ విషయం నేను స్పష్టంగా చెబుతూ ఉన్నాను. నాలో మతధోరణి అంటూ ఉంటే, విశ్వ నిర్మాణంపట్ల అపార అభినందనే. సైన్స్ దానికి పొరలు విప్పుతూ పోగలదు".*

ఐన్‌స్టీన్ పరస్పర విరుద్ధంగా మాట్లాడినట్లున్నదా ఎక్కడైనా? ఉభయ తారకంగా ఆయన మాటల్ని ఉదహరించే అవకాశం ఉందా? స్పష్టంగా లేదు. సంప్రదాయంగా చెప్పే మతానికి ఐన్‌స్టీన్ పేర్కొన్న మతానికీ పొత్తులేదు. అలౌకిక దేవుళ్ళు భ్రమ పూరితం. ఐన్‌స్టీన్ మతానికీ అలౌకిక మతానికీ గల ఈ స్పష్టమైన తేడా నేను చెబుతూనే ఉన్నాను.

ఐన్‌స్టీన్ మతం గురించి ఆయన మాటల్లోనే మరికొన్ని ఉదాహరణలు చూడండి.

*"నేను నమ్మకాలు లేని మతస్తుణ్ణి. ఇదొక కొత్త మతం."*

*"ప్రకృతికి ప్రయోజనాన్ని, లక్ష్యాన్ని నేనెన్నడూ అంటగట్టలేదు. దీని వెనుక జీవ ప్రయోజనం చూడలేదు. ప్రకృతి మహత్తర నిర్మాణం. దీనిని అసంపూర్తిగా అవగాహన చేసుకోగలం. దీనినిబట్టి ఆలోచనాపరుడెవరైనా వినమ్రతతో ఉండాల్సిందే. ఇది మత భావనే కాని మార్మిక్ భావనకాదు. వ్యక్తిగత దేవుడు నాకు పడదు. అది అవగాహనా రాహిత్యం అంటాను."*

ఐన్‌స్టీన్ మరణానంతరం మతవాదులు కొందరు అతణ్ణి తమ వాడిగా చూపారు. ఆయన సమకాలీనులు అందుకు భిన్నంగా గ్రహించారు. తాను వ్యక్తిగత దైవాన్ని నమ్మనంటూ 1940లో ఐన్‌స్టీన్ ప్రసిద్ధ రచన చేశాడు. దానికి మత సనాతనులు తీవ్ర అభ్యంతరాలు తెలిపారు. ఐన్‌స్టీన్ యూదు మూలాన్ని ఎత్తి చూపారు. మాక్స్ జామర్ (Max Jammer) ఐన్‌స్టీన్ అండ్ రెలిజియన్‌లో నుండి ఉదాహరణలు స్వీకరించాను. మత విషయమై ఐన్‌స్టీన్ భావాలన్నీ యీ రచన ఆధారంగానే పేర్కొన్నాను.

కాన్సస్ నగరం (అమెరికాలో) రోమన్ కేథలిక్ బిషప్పు ఇలా అన్నారు : "బైబిల్ పాత నిబంధనల జాతి నుండి వచ్చిన వ్యక్తి. ఆ జాతి సంప్రదాయాల్ని తృణీకరించడం విచారకరం". ఇతర మతాచార్యులు ఇలా అన్నారు : "వ్యక్తిగత దేవుడు మినహా మరేదేవుళ్ళూ లేరు. ఐన్‌స్టీన్ ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే తెలియడం లేదు. ఆయనదంతా దోషపూరితమే. ఒక రంగంలో ఉన్నత స్థాయికి చేరినంత మాత్రాన, అన్ని విషయాలలో చెప్పగలమనుకుంటారు." మత రంగంలో ఆరితేరామనుకునే ధోరణి ప్రశ్నించదగింది. దేవకన్యలు ఎలాంటి రెక్కలు, రంగులతో ఉంటారో మతాచార్యులు వర్ణించగలమనుకుంటారు. మతపరంగా శిక్షణలేని ఐన్‌స్టీన్ దైవ స్వభావాన్ని గురించి తప్పుగా అవగాహన చేసుకున్నాడని ఈ మతాచార్యుల వాదన. తానేది కాదంటున్నాడో ఐన్‌స్టీన్‌కు స్పష్టమైన అవగాహన ఉంది.

ఒక అమెరికన్ రోమన్ కేథలిక్ లాయర్ ఐన్‌స్టీన్‌కు యిలా రాశాడు.

"వ్యక్తిగత దైవాన్ని వెక్కిరిస్తూ మీరిచ్చిన ప్రకటన విచారకరం. హిట్లర్ యూదుల్ని ఎందుకు బహిష్కరించాడో స్పష్టమౌతున్నది. ప్రకటనల స్వేచ్ఛ ఉండొచ్చు. కాని మీ ప్రకటన అమెరికాలో చాలా అసంబద్ధమైంది."

న్యూయార్క్ రాబై (యూదు పురోహితుడు) "ఐన్‌స్టీన్ నిస్సందేహంగా గొప్ప సైంటిస్టు. కాని ఆయన మత భావాలు యూదు వాదానికి విరుద్ధం."

న్యూజెర్సీలో హిస్టారికల్ సొసైటీ అధ్యక్షుడు రాసిన లేఖ చూస్తే, మత మనస్తత్వ బలహీనత బయటపెట్టుకున్నట్లయింది.

"మీ పాండిత్యాన్ని గౌరవిస్తాం. కాని మీరు ఒక విషయం నేర్చినట్లు లేదు. దేవుడు ఒక శక్తి చైతన్యం. టెలిస్కోప్‌లో మైక్రోస్కోప్‌లో కనుగొనేది కాదు. మెదడు విశ్లేషిస్తే మానవ ఆలోచన, ఉద్వేగం తెలునుకోవచ్చా? మతం విశ్వాస ఆధారితం, జ్ఞానంపై ఆధారపడింది కాదు. ప్రతి ఆలోచనాపరుడూ ఎప్పుడో ఒకప్పుడు మత సందేహాలకు గురవుతాడు. నా విశ్వాసం చాలాసార్లు వూగిసలాడింది. రెండు కారణాలుగా నా మత వైకల్యాలు వెల్లడికాలేదు. 1) నా సూచన కారణంగా తోటి వాది జీవితం, ఆశలు భగ్నం చేయడమో, గందరగోళ పరచడమో తగదు. (2) ఇతరుల విశ్వాసాన్ని నాశనం చేసే నీచ ధోరణి ప్రతి వారిలో ఉంటుంది. ఐన్‌స్టీన్ చెప్పింది తప్పుగా అర్థం చేసుకున్నారేమో. అమెరికా వారికి ప్రీతిపాత్రమైన విషయం చెబుతారనే భావిస్తున్నా."

ప్రతి వాక్యంలో మేధాపూరితంగానూ నైతికంగానూ పిరికితనం కొట్టొచ్చినట్లున్నది.

ఓక్లహామా (అమెరికా) కాల్వరి టాబర్‌నాకల్ అసోసియేషన్ స్థాపకుడి లేఖ మరీ దిగ్భ్రమపూరితంగా ఉంది:

"ప్రొఫెసర్ ఐన్‌స్టీన్, అమెరికాలో ప్రతి క్రైస్తవుడు మీకు జవాబు చెబుతాడు. మా దేవుడిలో అతడి కుమారుడు జీసస్ క్రీస్తులో నమ్మకం వదులుకోజాలం. ఈ దేశ ప్రజలు దైవాన్ని నమ్మకపోతే, ఎక్కడి నుండి వచ్చావో అక్కడికే పో. ఇజ్రాయల్‌కు చేతనైనంత చేశాం. నీ ఒక్క ప్రకటనతో ఇజ్రాయల్‌కు హాని చేశావు. యూదు వ్యతిరేకత పొగొట్టడానికి క్రైస్తవులు చేసిందంతా పాడు చేశావు. అమెరికాలో ప్రతి క్రైస్తవుడూ నీకు జవాబు చెబుతాడు. నీ వికార పూరిత పరిణామ సిద్ధాంతాన్ని వదలి జర్మనీకి పో. నీ దేశం నుండి పారిపోయి వస్తే, స్వాగతించిన ప్రజల విశ్వాసాన్ని, విచ్ఛిన్నం చేసే ప్రయత్నం ఆపేయ్."

మతపరమైన విమర్శకులంతా ఒక విషయం మాత్రం ఐన్‌స్టీన్‌పట్ల ఏకాభిప్రాయానికి వచ్చారు. అతడు తమలో ఒకడు కాదని ఆయన్ను మతవాది అన్నప్పుడల్లా ఐన్‌స్టీన్ ఆగ్రహించాడు. అయితే ఓల్టేర్, డిడెరోట్ వలె డేయిస్టా ? లేక విశ్వమంతా దైవం అని తలపోసిన స్పినోజావంటివాడా ? స్పినోజా తత్వాన్ని ఐన్‌స్టీన్ అభినందించాడంతే "స్పినోజా దేవుడు అస్థిత్వంలో పొందిక కనబరచడం శ్లాఘనీయం. అంతేగాని, విధి, మానవచర్యల్ని పట్టించుకునే దైవం నాకు పట్టదు."

మతవాది అలౌకిక జీవిని నమ్ముతాడు. విశ్వాన్ని సృష్టించడంతో బాటు అదంతా పర్యవేక్షణ చేస్తూ, తన సృష్టి ఉత్తరోత్తరా ఎలాంటి గతికి గురౌతుందో చూస్తాడు. చాలామంది మతవాదుల విశ్వాసంలో దైవం మానవ వ్యవహారాన్ని బాగా పట్టించుకుంటాడు. ప్రార్థనలకు స్పందిస్తాడు. శిక్షలు విధిస్తాడు, క్షమాభిక్ష ప్రసాదిస్తాడు. అద్భుతాలు చేస్తాడు. మంచి చెడులపట్ల ఆవేశకావేశాలు చూపుతాడు. అవి ఎప్పుడు చేస్తామో గమనిస్తాడు. డేయిస్ట్ సృష్టి ఆదిలోనే నియమాలు ఏర్పరచి ఆ తరువాత జోక్యం చేసుకోడు. మానవులపట్ల ఆసక్తి చూపడు. ప్రకృతినే దైవంగా భావించేవారు. అలౌకిక పదానికి భిన్నంగా ప్రకృతిని చూస్తారు. డేయిస్ట్ల దేవుడు ప్రార్థనలు వినిపించుకోడు. పాపాలు పట్టించుకోడు. అద్భుతాలు చేయడు. మనుషుల ఆలోచనలు తెలుసుకోడు. డేయిస్ట్ దేవుడు విశ్వకర్మ. విశ్వనియమాల ప్రతిరూపం అన్నమాట. విశ్వమంతా దైవం అంటే, నాస్తిక వాదంగా చూచాడు. డేయిజం పలచబారిన మతవాదం అన్నారు.

దేవుడు సూక్ష్మ సూత్రం అని దుర్మార్గపు ఆలోచనారహితుడు అని ఐన్‌స్టీన్ అన్నాడంటే దేవుడు చదరంగం ఆడడు. విశ్వసృష్టికి మార్గాంతరం దేవుడికి లేదు. ఉన్నాడంటే అందులో డేయిజం, పాన్‌థీయిజం ఉందేమోగాని, మతవాదం లేదు. దేవుడు చదరంగం ఆడడు. అంటే అడ్డగోలుగా వస్తువులను చూడడని అర్థం. దేవుడికి విశ్వసృష్టిలో మార్గాంతరం ఉందా అంటే, మరో విధంగా సృష్టి ఉండే అవకాశం ఉందా అని అడిగాడన్నమాట. దేవుడు అనే పదాన్ని ఉపమానంగా ఐన్‌స్టీన్ ప్రయోగించాడు. కవిత్వంలో వాడిన పదంవంటిదన్నమాట. అదే విధంగా స్టీఫెన్ హాకింగ్ కూడా వాడాడు. చాలామంది సైంటిస్టిలూ అంతే. ది మైండ్ ఆఫ్ గాడ్ రాసిన పాల్ డేవిస్ విశ్వమంతా సృష్టి అనడానికీ, డేయిజానికి మధ్య ఊగిసలాడాడు. అందుకుగాను ఆయనకు టెంపుల్‌టన్ అవార్డు ఇచ్చారు. మతాన్ని గురించి మంచి మాటలు చెప్పే సైంటిస్టుకు అలాంటి బహుమానాలు అందజేస్తుంది. టెంపుల్‌టన్ ట్రస్ట్ ! మతాన్ని గురించి ఐన్‌స్టీన్ ఇంకా ఇలా అన్నాడు. “మన అనుభవంలోకి వచ్చినదాని వెనుక, మనం ఇంకా గ్రహించలేనిది, రామణీయకత, ఔన్నత్యస్థితి పరోక్షంగానే మనకు అందింది. ఉన్నదంటే, ఆ దృష్ట్యా మతాన్ని చూస్తే, నేను మత దృష్టి కలవాడిని. గ్రహించలేనిది అంటే, శాశ్వతంగా తెలుసుకోజాలమని అర్థం కాదు. ఏమైనా నన్ను మతస్తుడిగా చెప్పను. ఆ మాట తప్పు దారిన పట్టిస్తుంది. అందులోనూ విధ్వంసపూరితంగా పెడదారిన తను వెడుతుంది. అత్యధిక సంఖ్యాకులకు మతం అంటే, అలౌకికమే.”

కార్ల్‌శాగన్ ఇలా అన్నాడు : “*దేవుడు అంటే, విశ్వాన్ని నడిపించే భౌతిక నియమాలు అనే అర్థంలో దైవం ఉన్నది. కాని అలాంటి దేవుడు ఉద్విగ్నంగా సంతృప్తినివ్వజాలడు. గురుత్వాకర్షణ సూత్రాన్ని ఉద్దేశించి ప్రార్థించి ప్రయోజనం ఏముంది ?*”

విచిత్రమేమంటే, కార్ల్ శాగన్ చెప్పిన విషయానికి భిన్నంగా అమెరికా కాథలిక్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఫుల్లన్ జె. షేక్ రాస్తూ, వ్యక్తిగత దేవుడిపై ఐన్‌స్టీన్ చెప్పిన భావాన్ని దుయ్యబట్టాడు. పాలపుంత కోసం ప్రాణాలర్పించేవారున్నారా అని వ్యంగ్యంగా అడిగాడు.

ఐన్‌స్టీన్‌కు వ్యతిరేకంగా వాదిస్తున్నాననుకొని ఇలా అన్నాడు. “విశ్వమత దృష్టిలో ఒక లోపం ఉన్నది. అపహాస్యం అనబోయి విశ్వం అన్నట్లున్నది”

కాని ఐన్‌స్టీన్ భావాలలో నవ్వదగిందేమీ లేదు. ఏమైనా సైంటిస్టులు దైవపదజాలాన్ని వాడకపోవడమే మంచిది. విశ్వమంతా దైవం అనడం, ఉపమానానర్థంలో దైవాన్ని వాడడం చూస్తే, వ్యక్తిగత దైవానికి ప్రార్థనలు, పాపాలు, శిక్షలు, బైబిల్ దేవుడు, పురోహితుడు, ముల్లాలు, రాబైలు దేవుళ్ళని చెప్పే వారికే ఎక్కడా పొంతన లేదు. ఈ రెండింటినీ కలగాపులగం చేయడం మేథాపూర్వకంగా ద్రోహమే.

# అర్హత లేని గౌరవం

దేవుడు భ్రమ అనే శీర్షిక అటు ఐన్‌స్టీన్ దైవానికి, ఇటు కొందరు వికాసపూరిత సైంటిస్టుల దేవుడిని ఉద్దేశించింది కాదు. అందుకే తొలుత ఐన్‌స్టీన్ దేవుడి భావన వివరణ ఇచ్చాను. అందులో కొంత గందరగోళానికి అవకాశం ఉంది. ఈ పుస్తకంలో అలౌకిక దేవుడి దృష్ట్యానే చర్చ ఉంటుంది. ముఖ్యంగా బైబిల్ పాత నిబంధన దేవుడు యహోవా ఉన్నాడు. ఆ విషయానికి వచ్చే ముందు ఒక్క సంగతి స్పష్టపరచాలి. అది మర్యాదకు సంబంధించిన అంశం మత నాయకులు ఈ పుస్తకంలో అంశాలపట్ల నొచ్చుకోవచ్చు. వాళ్ళ నమ్మకాలకు తగిన మర్యాద చూపలేదనుకోవచ్చు. అలా అనుకొని యీ రచన చదవక పోవడం సిగ్గు చేటు.

మతేతరులతో సహా అందరూ మత నమ్మకాలు అమర్యాదపాలు గావచ్చు గనుక వాటిని గౌరవించే రీతులు అట్టి పెట్టాలంటారు. ఈ విషయమై, చనిపోయే ముందు డగ్లస్ ఆడమ్స్ చెప్పిన అంశాలు చెప్పదలచాను.

*"పవిత్రం పేరిట మతానికి కొన్ని భావాలున్నాయి. అంటే - ఆ భావాల గురించి నొచ్చుకునే రీతిలో మాట్లాడరాదంటారు. ఎందుకని ? అంటే, అది అంతేనంటారు.*

*నీకిష్టంలేని పార్టీకి ఓటు వేస్తే, దానిపై చర్చ జరగకపోవచ్చు. అప్పుడు ఎవరూ ఏమీ నొచ్చుకోరు. పన్నులు పెంచాలా, తగ్గించాలా అనే అంశంపై ఎలాంటి వాదోపవాదాలైనా చేయచ్చు. శనివారం దీపం వెలిగించరాదంటే, దానిని గౌరవిస్తామంటారు.*

*రిపబ్లికన్, డెమోక్రటిక్, లేబర్ పార్టీల గురించి, వివిధ ఆర్థిక తీరుల గురించి, రకరకాల కంప్యూటర్లపై చర్చ జరపొచ్చు. విశ్వం ఎలా ప్రారంభమైంది. ఎవరు సృష్టించారు - అలాంటి అంశాల పై చర్చ కూడదా ? అది పవిత్రమా ? మత భావాల్ని ప్రశ్నించకపోవడం ఒక అలవాటైంది. కాని రిచర్డ్ అలాంటి చర్చ రేకెత్తిస్తే గోల పెడుతున్నారు. ఎందుకంటే అవి చర్చించరాని అంశాలంటున్నారు. హేతుబద్ధంగా చూస్తే వాటిని బహిరంగంగా ఎందుకు చర్చించరాదో అర్థం కాదు. వాటి జోలికి పోగూడదనుకుంటాం."*

మతంపట్ల సమాజంలో ఉన్న భావన, యుద్ధ సమయంలో చిత్త వృత్తి ప్రకారం అభ్యంతర పెట్టడానికిగల అభ్యంతరంలాంటిదే. యుద్ధంవలన చెడు ఎంత ఉందో వివరించిన నైతిక తాత్వికుడు బహుమానాలిచ్చి ఆదరిస్తూనే యుద్ధ సమయంలో అభ్యంతర పెడితే మాత్రం యుద్ధ పరిశీలకులు తీవ్రంగా పరిగణిస్తారు.

శాంతికాముక వాదానికి భిన్నంగా, యుద్ధంలో ప్రత్యర్థులకు మతపేర్లు పెట్టడాన్ని నిరసిస్తారు. ఉత్తర ఐర్లండ్‌లో కేథలిక్‌లను జాతీయవాదులని, ప్రొటస్టంట్‌లను విధేయులని గౌరవంగా పిలుస్తారు. మతం బదులు ముఠాలని వాడతారు. ఆంగ్లో-అమెరికా దాడివలన 2003 నుండీ ఇరాక్‌లో సున్నీ-షియాల మధ్య కలహాలు విజృంభించాయి. ఇది మతసంఘర్షణ. కాని ఇండిపెండెంట్ (2006 మే 20 సంచిక)లో దీనిని జాతిని తుడిచిపెట్టే కలహంగా పేర్కొన్నారు. జరుగుతున్నది మతకలహం. యుగొస్లేవియాలో సనాతన సెర్బ్‌లు, కేథలిక్ క్రొయేట్లు, ముస్లిం బోస్నియన్లు. మతపరంగా కొట్టుకు చచ్చారు. ఆ మాటకు బదులు జాతుల్ని తుడిచి పెట్టడం అన్నారు.

(చూడు పెరికా - 2002 - http://www.historycooperative.org/

అటు పత్రికలలో ఇటు ప్రభుత్వంలో నీతి గురించి బహిరంగ చర్చలో మతాలు తీసుకుంటున్న సదవకాశం గమనార్హం. (చూడు. డాలి అండ్ ది క్లాత్ హెడ్స్ ఇన్ డాక్సిన్ 2003) సెక్స్ గురించి, సంతానోత్పత్తి చర్చలలో వివిధ మతస్తులు ఆయా కమిటీలలో చర్చలలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. వారి అభిప్రాయాలు బహిష్కరించమనడం లేదు. కాని నైతిక తాత్వికుడు, లాయర్లకు మించి మతస్తులేదో నిపుణులైనట్లు, వారి వద్ద మోకరిల్లడం దేనికి ?

మతానికి ఎలాంటి సదవకాశం ఇస్తున్నారో ఒక ఉదాహరణ చూద్దాం. అమెరికాలో సుప్రీంకోర్టు (2006 ఫిబ్రవరి 21న) న్యూ మెక్సికో రాష్ట్రంలో చర్చికి చట్టం నుండి మినహాయింపు ఇస్తూ, మాదక ద్రవ్యాలు వాడుకోవచ్చునన్నది.

(చూడు : http://scotus.ap.org/scotus/04-1084p.zo.pdf.)

చట్ట విరుద్ధమైన మాదకద్రవ్యం స్వీకరిస్తేతప్ప దేవుణ్ణి తెలుసుకోలేమని మత విశ్వాస విశ్వాస ముఠా నమ్మింది. సెంట్రో ఎస్పిరిట బెనిఫిసెంట్ యూనియో డో విజిటల్ అనే ఈ సంస్థ హోస్కా టీ లో డి మెథిల్ ట్రిప్టామైన్ (dimethyl tryptamine) కలిపి తాగుతారు. అది తాగితేనే దేవుడు అర్థమౌతాడన్నారు. ఆ మాట చాలు. అందుకు వారేమీ సాక్ష్యాధారాలు చూపనక్కరలేదు. ఇందుకు విరుద్ధంగా, కెమోథెరపి తీసుకున్న కేన్సర్ రోగులు వాంతి లక్షణాలు పోగొట్టుకోవడానికి కానిబస్ తీసుకుంటే సరి. కాని అలా తీసుకుంటే నేరస్తులుగా శిక్షార్హులని 2005లో సుప్రీంకోర్టు అమెరికాలో తీర్పు ఇచ్చింది. అంటే మతం పేరు చెప్పి, ఏదైనా చేయవచ్చన్నమాట. ఇంప్రెషనిస్ట్, సర్రియలిస్ట్ చిత్రకళ అభినందించడానికి మాదక ద్రవ్యం తోడ్పడుతుంది గనుక తమను అనుమతించాలన్నారు. అదే మాట మతం అంటే, సుప్రీం కోర్టు కూడా ఒప్పుకుంటుంది. మంత్రగత్తెగా మత ప్రభావం అలా ఉంది.

ఒక నవల రాసినందుకు సాల్మన్ రష్డీకి ఫత్వా పేరిట మరణదండన ప్రకటించారు. అతనికి బాసటగా 36మంది రచయితలు, కళాకారులు న్యూ స్టేట్స్‌మన్ పత్రికలో సంతకాల సమర్థన చేశారు. నేనూ అందులో ఉన్నాను.

(చూడు. న్యూ స్టేట్స్‌మన్, లండన్ 1989 మార్చి 31 ది ఇర్రేషనాలిటీ ఆఫ్ ఫెయిత్ - ఆర్. డాకిన్స్) ముస్లింలు నొచ్చుకున్నారని, క్రైస్తవ నాయకులు సానుభూతి చూపడం, కొందరు సెక్యులర్ భావాల వారూ ప్రకటన చేయడంపట్ల నేనిలా స్పందించాను.

*"జాతి విచక్షణను వ్యతిరేకించడం తమ మతానికి విరుద్ధమన్న వారున్నారు. ప్రతిపక్షాలు సైతం దీనిని గౌరవించాయి. జాతి విచక్షణకు హేతుబద్ధత లేదు. హేతువుపై మతం ఆధారపడదు. తమ విశ్వాసాన్ని ఎలా హేతుబద్ధంగా సమర్థిస్తారని అడిగితే, మత స్వేచ్ఛలో జోక్యం చేసుకోవడం అన్నమాట"*

21వ శతాబ్దంలోనూ ఇలాంటివి జరగడమంటే విడ్డూరమే. అమెరికాలో వివిధ విశ్వవిద్యాలయాల క్రైస్తవ ముఠాలు రూల్సు పాటించన్నందుకు, స్వలింగ సంపర్కాన్ని వ్యతిరేకిస్తున్నందుకు, అధికారులపై కోర్టుకు వెడుతున్నాయి. (లాస్ ఏంజల్స్ టైమ్సు 2006 ఏప్రిల్ 10) ఒహైవో రాష్ట్రంలో జేమ్సు నిక్సన్ అనే 12 ఏళ్ళ కుర్రవాడు ఒక టీ షర్ట్ వేసుకున్నాడు. దానిపైన స్వలింగ సంపర్కం పాపం, ఇస్లాం అబద్ధం, గర్భస్రావం హత్యే అని రాసి ఉంది. అలాంటి షర్ట్ వద్దని స్కూలు చెప్పింది. ఆ అబ్బాయి తల్లిదండ్రులు కోర్టుకు వెళ్ళారు. స్వేచ్ఛ హక్కు పేరిట వారు వాదిస్తే సరే. కాని స్వేచ్ఛలో ద్వేషించాలనేది కాదు. అయితే చేసే పనికి మతముద్ర వేస్తే ఇక తిరుగులేదు. కనుక కోర్టులో లాయర్లు మత స్వేచ్ఛ పేరిట వాదించారు. దీనికి ఆరిజోనా అలయన్స్ డిఫెన్స్ ఫండ్ మద్దతు ఉంది. మత స్వేచ్ఛకు కోర్టులో పోరాడడం వారి వృత్తి. (కొలంబస్ డిస్పాచ్ 2005 ఆగస్ట్ 19).

ఈ పోరాటమంతా 21వ శతాబ్దిలో పౌరహక్కుల సంఘర్షణగా రెవరెండ్ రిక్ స్కార్‌బరో పేర్కొన్నాడు. క్రైస్తవులుగా ఉండే హక్కు కోసం క్రైస్తవులు పోరాడాలన్నారు.

(లాస్ ఏంజల్ టైమ్సు 2006 ఏప్రిల్ 10)

భావ ప్రకటనా స్వేచ్ఛ అంటే సమర్థించవచ్చు. మతంపట్ల విచక్షణగా దీనిని ముద్రవేశారు. దీనిని చట్టం గౌరవిస్తుంది. నా మత స్వేచ్ఛను పోరడుతున్నదనే నేపంతో ఏదైనా కొట్టిపారేయవచ్చు. అది మత విజయం !

సమాజంలో మతానికి అతిగా యిచ్చే గౌరవం గురించి ఒక సంఘటన ప్రస్తావించి ఈ అధ్యాయం ముగిస్తాను. విషాద, సుఖాంతాల కలయికగా 2006 ఫిబ్రవరిలో జరిగిన ఉదంతం చూద్దాం. డేనిస్ పత్రిక జిలండ్స్ - పోస్టెన్ ప్రవక్త మహమ్మదుపై 12 వ్యంగ్యం చిత్రాలు ప్రచురించింది. ఆ తరువాత 3

మాసాలపాటు డెన్మార్క్‌లో ఉంటున్న కొద్దిమంది ముస్లింలు జాగ్రత్తగా ఒక పద్ధతిలో ఇస్లాం లోకంలో ఆగ్రహాన్ని వ్యాపింపజేశారు. డెన్మార్క్‌లో శరణార్థులుగా ఉన్న ఇరువురు ఇమాంలు దీనికి నాయకత్వం వహించారు.

(చూడు. http://gatewaypundit.blogspot.com/2006/02/islamic-society-of-denmark-used-fake.html.)

2005 చివరలో యీ యిరువురు ఈజిప్టు వెళ్ళి, ఒక పత్రాన్ని కాపీలు తీసి ఇండొనేషియాతో సహా ఇస్లాం ప్రపంచానికి పంచారు. డెన్మార్క్‌లో ముస్లింలను అవమానించారని. జిలండ్స్ పోస్టెన్ ప్రభుత్వ పత్రిక అని పచ్చి అబద్ధపు ప్రచారం చేశారు. వారు పంచిన వాటిలో 12 కార్టూన్లతోపాటుగా ఎక్కడనుండో మరో 3 చిత్రాలు చేర్చారు. డెన్మార్క్‌తో వాటికి సంబంధం లేదు. తొలుత 12 కార్టూన్లవలెగాక, కొత్తగా చేర్చిన 3 మాత్రం బాగా నొప్పించేవి ఉన్నాయి. అందులో మహమ్మద్ చిత్రణ ఉన్నది. అందులో ఒకటి కార్టూన్ కాదు. ఫోటో చిత్రణ, ఫాక్స్ ద్వారా వచ్చింది. ఒక గడ్డం ఉన్న వ్యక్తి పంది చర్మం సాగదీస్తున్నట్లున్నది. ఫ్రాన్స్‌లో ఏటా ఒక చోట జరిగే గ్రామీణోత్సవంలో పందుల్ని అనుకరించడంలో పోటీ పడే దృశ్యం ఇది. అసోసియేటెడ్ ప్రెస్ తీసిన ఫోటో ఫ్రెంచి వ్యక్తిది. అది

(చూడు.http://news.bbc.co.uk/2/hi/south_asia/4686536.stm;
http://www.neandernews.com/?cat=6)

ప్రవక్త మహమ్మద్ కూ ఆ ఫోటోకూ సంబంధం లేదు. ఇస్లాంకు నిమిత్తం లేదు. డెన్మార్క్‌తో పొత్తు లేదు. కాని ఉన్నట్లు ఆ ముగ్గురు ఇమాంలు కైరో నుండి రెచ్చగొట్టారు. ఊహించిన ఫలితాలు వచ్చాయి.

కార్టూను ప్రచురించిన 5 మాసాల అనంతరం మత భావాలు నొచ్చుకున్నాయన్న నెపంతో విజృంభించారు. ఎక్కడనుండి తెచ్చారోగాని, పాకిస్తాన్‌లో ఇండొనేషియాలో డేనిష్ జండాలను తగలేశారు. డేనిష్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలన్నారు. (క్షమాపణ దేనికి ? కార్టూన్లను ప్రభుత్వం వేయలేదు. ప్రచురించలేదు. డెన్మార్క్ స్వేచ్ఛా దేశం. అది ఇస్లాం దేశాల ప్రజలకు అర్థం కాదు). జిలండ్స్ - పోస్టెన్ పత్రికకు సానుభూతి మద్దతుగా నార్వే, జర్మనీ, ఫ్రాన్స్, అమెరికాలో పత్రికలు ఆ కార్టూన్లను పునర్ముద్రించాయి. రాయబార కార్యాలయాలపై దాడులు చేశారు. డేనిష్ వస్తువుల్ని బహిష్కరించారు. డేనిష్ పౌరుల్ని, పాశ్చాత్యుల్ని బెదిరించారు. డేనిష్‌కు యూరోప్‌కు సంబంధంలేని క్రైస్తవ చర్చిలను పాకిస్తాన్‌లో తగలబెట్టారు. లిబియాలో 9 మంది చనిపోయారు. బెంఘజీలో ఇటలీ రాయబార కార్యాలయం దగ్ధం చేశారు. అలాంటి జనానికి కావలసింది అరాచకమేనని జర్మెన్ గ్రీర్ రాశారు.

(చూడు. ఇండిపెండెంట్ 2006 ఫిబ్రవరి 5)

డేనిష్ కార్టూనిస్టు తల తీస్తే 10 లక్షల డాలర్లు ఇస్తానని పాకిస్తాన్ ఇమాం ప్రకటించాడు. అసలు దెబ్బతీసే 3 కార్టూన్లు డెన్మార్క్‌లో పుట్ట లేదని అతడికి తెలియదు. పైగా 12 మంది డేనిష్ కార్టూనిస్టులు వేశారు. ఒకడి తలపై మాత్రమే పందెం పెట్టాడు. (అయినా అతడికి అంత సొమ్ము ఎలా వచ్చింది?) నైజీరియాలో క్రైస్తవ చర్చిలు తగలబెట్టారు. వీధుల్లో నైజీరియా క్రైస్తవుల్ని చంపేశారు. రబ్బరు వైర్‌లో ఒకతన్ని దూర్చి కాల్చేశారు. ఇస్లాంను అవమానించిన వారిని నరకండి. ఇస్లాంను వెక్కిరించిన వారిని హతమార్చండి. యూరోప్ అనుభవిస్తుంది. విధ్వంసానికి దారితీస్తుంది. ఇస్లాం హింసాపూరితం అనే వారిని చంపండి ఆయా నినాదాలతో ప్రదర్శనలు జరిపిన వారి ఫోటోలు బ్రిటన్‌లో తీశారు.

బ్రిటన్‌లో 'మితవాద' ముస్లిం సర్ ఇక్బాల్ శాక్రన్‌ను యాండ్రూ ముల్లర్ ఇంటర్వ్యూ చేశాడు. నేటి ఇస్లాం పద్ధతుల్లో ఆయన మితవాది కావచ్చు. సాల్మన్ రష్డీ చంపమనడాన్ని సమర్థించిన వారిలో అతడూ ఉన్నాడు. అందుకు భిన్నంగా బ్రిటన్‌లో పలుకుబడిగల ముస్లిం డా॥ జాకి బదావి తన ఇంట్లో రష్డీకి శరణు ఇస్తానన్నాడు. డేనిష్ కార్టూన్ల పట్ల తాను ఆందోళన చెందానని శాక్రిన్ అన్నాడు.

ఇస్లాం - పాశ్చాత్య లోకం భిన్నం అని కార్టూన్లు తెలుపుతున్నాయని ముల్లర్ వ్యాఖ్యానించాడు. ఆ కార్టూన్లకు బ్రిటన్ పత్రికలు వేయనందుకు

అభినందించాడు. అలా వేస్తే తమ కిటికీలు బద్దలు కొడతారని వేయలేదన్నాడు.

ముస్లిం ప్రపంచం ప్రవక్తను ప్రేమాభిమానాలతో చూసే రీతి మాటల్లో చెప్పజాలం. తల్లిదండ్రులకు పిల్లలపట్ల ప్రేమకు మించిన ప్రేమ అది. అది విశ్వాసం.

ముల్లర్ ఇంకా ఇలా వ్యాఖ్యానించాడు :

*ప్రతి మతస్తుడు నమ్మినట్లే, ఇస్లాంలో ఒకే మార్గం, ఒకే సత్యం, ఒకే వెలుగు ఉన్నాయంటారు. 7వ శతాబ్ది ప్రవక్తను తమ కుటుంబీకులకన్నా అధికంగా ప్రేమిస్తే అది వారిష్టం. ఇతరులు అవి పట్టించుకోనక్కరలేదు.*

అయితే అలా పట్టించుకోక, తగిన గౌరవం చూపకపోతే, మరే మతమూ చేయనంతగా అపకారం చేస్తామంటారు. అంత హింస దేనికో అర్థం కాదు.

ముల్లర్ ఇంకా ఇలా అన్నాడు "కార్టూనిస్టులు ఎలాగూ నరకానికే పోతారు కదా. అది చాలదా? ముస్లింలతో తారసిల్లాలంటే, సిరియా, సౌదీ అరేబియాలో ఏం జరిగిందో ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ నివేదిక గమనించండి."

అరబ్ పత్రికలలో యూదు వ్యతిరేక కార్టూన్లు ప్రచురిస్తుంటారు. దీనితోపోల్చినప్పుడు ముస్లింలు తమపై వచ్చిన కార్టూన్లపై శివమెత్తినట్లు ప్రవర్తిస్తారు. డేవిడ్ కార్టూన్లకు నిరసనగా పాకిస్తాన్ ప్రదర్శనలలో ఒక బురఖా స్త్రీ దేవుడు హిట్లర్‌ను దీవించుగాక అనే నినాదంగల బేనర్ పట్టిన ఫోటో వచ్చింది.

హుందాగల పత్రికలు హింసను నిరసించాయి. స్వేచ్ఛపట్ల గౌరవాన్ని తెలిపాయి. కాని ముస్లింలు బాధపడడం గురించి సానుభూతి వ్యక్తం చేశాయి. అలా చేయడంలో, హింసకు గురైన వారిపట్ల సానుభూతి కాదు. కావాలని రెచ్చగొట్టకపోతే, డెన్మార్క్‌లో జరిగినదాన్ని ఎవరూ పట్టించుకునేవారే కాదు.

కావాలని నేను ఎవరినీ నొప్పించదలచలేదు. సెక్యులర్ సమాజాల్లో మతానికి వస్తున్న అతి అవకాశం ఆశ్చర్యకరం. రాజకీయవాదులపై వికారమైన కార్టూన్లు వస్తుంటాయి. వాటి మూలంగా హింసాయుత కలహాలు రావు. అలా అప్పుడు మతానికి అతిగా ఇచ్చే గౌరవంలో అర్థం ఏమిటి ? హెచ్. ఎల్. మెంకెన్ అన్నాడు :

"ఇతరుల మతాన్ని గౌరవించాలి. భార్య అందమైనది. పిల్లలు చురుకైన వారన్నంత మేరకే ఈ గౌరవం పరిమితం కావాలి"

మతానికి విపరీతమైన గౌరవం ఇవ్వాలనే నేపథ్యంలో నేను చెప్పదలచిందేమంటే కావాలని ఏ మతాన్ని నొప్పించదలచలేదు. ఇతర విమర్శలు చేసినట్లే దీనినీ చూస్తానంతే.

# 2

# దేవుడు ప్రతిపాదన

ఒక కాలంనాటి మతం
మరో కాలానికి వినోదమే

-- రాల్ఫ్ వాల్డొ ఎమర్సన్

ఇంతవరకూ ఉన్న కల్పిత గాథలలో బైబిల్ పాత నిబంధనలోని దేవుడు చాలా అప్రియమైనవాడు. చుప్పనాతి, గర్విష్ఠి, నీచ ప్రవృత్తి, అన్యాయమైనవాడు, క్షమించే ప్రవృత్తి లేదు. పగ సాధించే దృష్టి, రక్త పిపాసి, జాతుల్ని తుడిచి పెట్టాలనే ధోరణి, జాత్యహంకారి, చిన్న పిల్లల్ని హతమార్చే తత్వం, సామూహిక హత్యలు, పర పీడన పరాయణత్వం, అదిరించి, బెదిరించి భయకంపితుల్ని చేయడం ఈ ఘోరలక్షణాలన్నీ ఆ దేవుడిలో గూడుకట్టుకున్నాయి. చిన్నప్పటి నుండీ మత పాఠశాలలో ఈ విషయాలు నూరిపోయగా విన్న వారు రాను రాను మొద్దు చర్మాలవలె అలవాటు పడతారు. విన్‌స్టన్ చర్చిల్ కుమారుడు రాండల్ఫ్‌కు ఈ విషయాలన్నీ యుద్ధ సమయంలో తోటి ఆఫీసర్ ద్వారా ఎవిలన్ వావ్ వలన విన్నాడు. బైబిల్ యావత్తూ ఒక పక్షం రోజులలో చదవడం సాధ్యం కాదని పందెం వేసుకున్నారు. చదువుతుంటే, అలాంటి విషయాలు బైబిల్‌లో ఉంటాయనుకో లేదని నిర్ధారించారు. దేవుడంటే ఇంత అశుద్ధమా అన్నాడు.

(చూడు మిట్ ఫర్డ్ అండ్ వావ్ 2001)

థామస్ జఫర్‌సన్ అలాగే వ్యాఖ్యానిస్తూ క్రైస్తవ దేవుడు క్రూరుడు, పగసాధించే అన్యాయమైన స్వభావంతో ఘోరమైనవాడన్నాడు.

అలాంటి దేవుణ్ణి ఎదుర్కొని దెబ్బతీయడం అన్యాయం. దేవుడు అనే ప్రతిపాదన ఎహోవా వలననో, అందుకు భిన్నమైన జీసస్ వలననో నిలవడమో, వూడడమో జరగరాదు. సి. ఇ. అలెగ్జాండర్ పేర్కొన్నట్లు క్రైస్తవ పిల్లలంతా నెమ్మదిగా, విధేయతతో, జీసస్ వలె మంచిగా ఉండాలా? ఎహోవా, జీసస్, అల్లా, బాల్, జ్యూస్ వోతన్ వంటి దేవుళ్ళ లక్షణాల దృష్ట్యా వ్యతిరేకించడం లేదు. దేవుడు అనే ప్రతిపాదన మరో కోణంలో ఎదుర్కో దలచాను.

అలౌకిక, అతీంద్రియ వివేకి కావాలని విశ్వసృష్టి చేసి, మనతో సహా అన్నింటినీ ఆవిర్భవింపజేశాడు. అలాంటి దేవుణ్ణి పట్టించుకుంటున్నాం.

దీనికి మార్గాంతరంగా యీ పుస్తకంలో ప్రతిపాదన ఏమంటే -

*క్రమేణా పరిణామం జరుగుతుండగా, ఆఖరు దశలో సంక్లిష్ట పూరిత సృష్టి జీవి రావచ్చు. అంటే సృష్టించే వివేచన కూడా పరిణమించడం వలన, ఆలస్యంగా వచ్చి సృష్టికి బాధ్యత వహించదు. ఈ దృష్ట్యా దేవుడు అనే భావన భ్రమ పూరణం. అదీ దారుణమైన భ్రమ.*

దేవుడనే ప్రతిపాదన ఎక్కడికక్కడ స్థానిక సంప్రదాయాలతో, సాక్ష్యాధారాలు లేకుండా, ఊడిపడినందుకు భిన్న దేవుళ్ళు తలెత్తారు.

మత చరిత్రకారులు పరిశీలిస్తే ఆదిమ ఆదివాసి దేవుళ్ళ నుండి బహు దేవతలు గ్రీకులలో, రోమన్‌లలో నార్స్‌మన్‌లో వచ్చారు. ఆ తరువాత ఏకేశ్వరులో పొడచూపి, యూదుల దేవుడు, అందులోనుండి క్రైస్తవ ఇస్లాం దేవుడు వచ్చారు.

## ఎందరో దేవుళ్ళు

అనేక దేవుళ్ళ నుండి ఒకే దేవుడివైపుకు వెళ్ళడం అభ్యుదయం అని ఎందుకు భావించారో తెలియదు. అలాంటి భావన ఉన్నది. నేనెందుకు ముస్లింను కాదు. అనే గ్రంథరచయిత ఇబ్న వారక్ దీనిపై సరదాగా వ్యాఖ్యానిస్తూ, ఏకేశ్వరుడు తలెత్తిన తరువాత ఆ ఒక్కణ్ణీ తొలగిస్తే యిక నాస్తికతే మిగులుతుందన్నాడు. కేథలిక్ విజ్ఞాన సర్వస్వం అటు బహు దేవతల్ని, ఇటు నాస్తికత్వాన్ని ఒకేసారి కొట్టిపారేసింది. "నాస్తిక పిడి వాదం తనకు తానే తృణీకరిస్తుంది. దీనిని తగినంత దీనిని తగినంతమంది ఎన్నడూ వెనకేసుకు రాలేదు. బహుదేవతలు జనాకర్షణ పొందినా, తాత్వికుల్ని ఆకట్టుకోలేదు.

(చూడు : http://www.newadvent.org/cathen/06608b.htm.)

ఇంగ్లండ్ స్కాట్లండ్‌లో ఏకేశ్వరారాధకులు పన్ను మినహాయింపు సౌకర్యం పొందుతుండగా, బహుదేవతారాధకులలో అది చట్టారీత్యా లేదు. సెక్యులర్ ఛారిటీస్‌ను పట్టి చూస్తారుగాని, మత ఛారిటీస్‌ను చూసీ చూడనట్లుంటారు. బ్రిటన్‌లో గౌరవంగా బ్రతుకుతున్న హిందువులు తమ బహుదేవతారాధన పట్ల చూపుతున్న విచక్షణపై చట్ట రీత్యా పోరాడాలని నా ఉద్దేశ్యం.

అసలు పరిస్థితి కుదుటబడాలంటే, అన్ని మత ఛారిటీలకు పన్ను మినహాయింపు తీసేయాలి.

అలా చేస్తే సమాజం బాగుపడుతుంది. అమెరికాలో ఇది మరీ అవసరం. అక్కడ క్రైస్తవ మతాలు పన్ను మినహాయింపుతో పీల్చి, మత బోధకుల కాళ్ళొత్తుతున్నారు. అదొక అసహ్యకర పరిస్థితి. 8 మిలియన్ డాలర్లు లేకుంటే దేవుడు తనను చంపేస్తాడని, ఓరల్ రాబర్ట్ అనే మత ప్రచారకుడు విజ్ఞప్తి చేస్తే నమ్మశక్యం కాని రీతిలో ఆ డబ్బు వచ్చింది. దానిపై పన్ను లేదు. ఓక్లహామా రాష్ట్రంలోని తుల్సాలో ఓరల్ రాబర్ట్స్ యూనివర్సిటీ 2.50 మిలియన్ డాలర్ల విలువగల భవనాలు నిర్మించింది. దేవుడు సూటిగా ఇలా చెప్పాడట !

*"నా వాణి వినిపించేటట్లు విద్యార్థుల్ని తయారు చేయి. నా వెలుగు సరిగా ప్రసరించని చోటకు వెళ్ళు. నా వాణి బాగా వినిపించని చోటుకు పో. నా వలన బాగు చేసే స్థితి తెలియని చోటకు వెళ్ళు. భూమిపై మారు మూలలకు పయనించు. అప్పుడు నాకు తృప్తి కలుగుతుంది."*

హిందువులు తమ వాదనతో ఇలాంటి వారిని తిప్పి కొట్టొచ్చు. అలా కొట్ట లేకపోతే, వారితో కలసిపోవడమే. ఎలాగంటే, బహు దేవతారాధన వాస్తవానికి ఏకేశ్వరారాధన ముసుగే.

దేవుడు ఒక్కడే. సృష్టికర్త బ్రహ్మ. విశ్వాన్ని కాపాడేవాడు విష్ణు. విధ్వంసకుడు శివుడు. సరస్వతి, లక్ష్మి, పార్వతి వారి భార్యలు. గణేష్‌తో సహా వందలాది దేవుళ్ళు ఒకే దేవుడి అవతారాలే అనాలి.

త్రిమూర్తుల గురించి మధ్య కాలాల్లో ఎంత సిరా వృధా అయిందో అంతకు మించి రక్తం చిందింది. ఆ భావనను వక్రీకరించడాన్ని తీవ్రంగా నిరసించారు. అలెగ్జాండ్రియాకు చెందిన ఆరిస్ 4వ శతాబ్దంలో దేవుడూ, జీసస్ ఒకటి కాదన్నాడు. అంటే ఏమిటి ? జవాబు మాట ఎలా ఉంది, ఈ వాదోపవాదాల వలన క్రైస్తవం చీలింది. ఆరిస్ పుస్తకాలు తగలేయమని కాన్‌స్టాంటైన్ చక్రవర్తి ఉత్తరువులిచ్చారు. వాదోపవాదాలతో క్రైస్తవం చీలడం మత ప్రక్రియలో భాగమే.

ఇంతకూ ఒకే దేవుడు మూడు భాగాలుగా ఉన్నాడా? ముగ్గురు దేవుళ్ళు ఒకరుగా ఉన్నారా? కౌరవులకే విజ్ఞాన సర్వస్వం అతి వివేచనాత్మకంగా ఇలా అన్నది.

"దైవ ఐక్యతలో ముగ్గురున్నారు. తండ్రి, కుమరుడు, హోలో స్పిరిట్, ముగ్గురు విశిష్టమూర్తులు. అథనేషియన్ ఆచారం ప్రకారం తండ్రి దేవుడు, కుమారుడు దేవుడు, హోలోస్పిరిట్ దేవుడు. అయినా ముగ్గురు దేవుళ్ళు కాదు. ఒక్కడే."

ఇది చాలదన్నట్లు సెయింట్ గ్రెగరీ అనే అద్భుతాల వ్యక్తిని ఉదహరిస్తూ ఇలా అన్నది :

*"ఏదీ సృష్టి కాలేదు. త్రిమూర్తిలో ఒకరికి మరొకరు బాధ్యులు కాదు. ముందే ఉనికి లేదనుకొని ఏదీ చేర్చలేదు. కుమారుడు లేని తండ్రిలేడు. కుమారుడు లేని స్పిరిట్ లేదు. త్రిమూర్తి పద్ధతి శాశ్వతంగా మార్పులేనిది"*

ఏ అద్భుతాలు చేశాడో తెలియదుగాని, సెయింట్ గ్రెగరీ అద్భుతాలలో చిత్తశుద్ధి స్పష్టత లేదు. మతంలో ఉండే అస్పష్ట పులోముడు మాటేలే కనిపిస్తాయి. అతనిలో 18వ శతాబ్దాల నుండీ అందులో ఎదుగూ బొదుగూ లేదు. థామస్ జఫర్సన్ సరిగా వ్యాఖ్యానించాడు "అయోమయ ప్రతిపాదాన్నో వెక్కించడం తప్ప ఇంకేమీ చేయుజాలం. భావాలలో స్పష్టత ఉంటే, వివేచన ఉపయోగించవచ్చు. త్రిమూర్తి గురించి ఎవరికీ స్పష్టత లేదు. జీసస్ పురోహితులమని చెప్పేవారి అగమ్య గోచర పదజాలమే అదంతా"

ఎలాంటి సాక్ష్యాధారాలూ లేకుండా, మతాలు చాలా వివరాలు వర్ణించడం కద్దు. ఏ మాత్రం భిన్నాభిప్రాయం ఉన్నా, తీవ్రంగా వ్యతిరేకత చూపడం, ముఖ్యంగా త్రిమూర్తి విషయంలో కనిపించింది.

జఫర్సన్ త్రిమూర్తి సిద్ధాంతాన్ని వెక్కిరిస్తూ, ముగ్గురు దేవుళ్లున్నారన్నాడు. క్యాలినిజంపై విమర్శలో అలా చెప్పాడు. క్రైస్తవంలో రోమన్ కాథలిక్కులు బహుదేవతారాధనకు తరచు వాంఛిస్తున్నది. త్రిమూర్తులకు జతగా మేరీని చేర్చి, దేవుణ్ణి నడిపించే శక్తిగా, ప్రార్థనలు చేయమన్నారు. దీనికి అనేక సెయింట్లను తెచ్చారు. వారికి శక్తులు అంటగట్టి, దేవుళ్ళను చేశారు. కేథలిక్ కమ్యూనిటీ ఫోరం ప్రకారం 5120 సెయింట్ల జాబితా ఉన్నది.

(చూడు : http://www.catholic-forum.com/saintsindexsnt.htm?NF=1)

ఈ కేథలిక్ సెయింట్స్ ఒక్కొక్కరు ఒక్కో పరిధిలో నయం చేయగల నిపుణులుగా చిత్రించారు. పొత్తి కడుపు నొప్పి, విరిగిన ఎముకలు, మలబద్ధకం, ఆయుధాల వ్యాపారుల, బాంబులు తయారు చేసేవారు. ఇలా భిన్న రంగాలున్నాయి. దేవతలలో మళ్ళీ రకరకాల వారిని అమర్చారు. ఇందులో పాతకొత్తవారున్నారు. కేథలిక్‌లు యీ సెయింట్స్, దేవతల గురించి ఎన్నో వివరాలిచ్చారు. సిగ్గూ ఎగ్గూ లేకుండా వీటిని అల్లారు.

గత శతాబ్దాలలో ఎవరూ చేయలేనంతగా పోప్ 2వ పాల్ సెయింట్స్‌ను సృష్టించాడు. మేరీ మాతతో ఆయనకు ప్రత్యేక అనుబంధం ఉన్నది. రోంలో ఆయనపై 1981లో హత్యా ప్రయత్నం జరిగినప్పుడు ఫాతిమా ఆయన్ను కాపాడిందన్నారు. బుల్లెట్‌ను అదృశ్య హస్తం నడిపించింది. అసలే లేకుండా ఎందుకు చేయలేదో మరి ! పోప్‌కు ఆరుగంటలపాటు శస్త్ర చికిత్స చేసిన డాక్టర్లకు కొంత ఖ్యాతి అన్నా దక్కాలి. బహుశ హస్తాల్ని కూడా ఆమే నడిపించిందేమో. ఇదంతా ఫాతిమా నడిపించిందని పోప్ అన్నారు. లార్డ్ లేడీ, గాడలూపే లేడీ, అకితా లేడీ, మెడ్జుగోర్జే లేడీ, జెటోనే లేడీ, గరబందల్ లేడీ, నాక్ లేడీ, సెయింట్స్ అయినా ఆ సమయంలో ఇతరపనులపై బిజీగా ఉన్నారేమో. గ్రీకులు, రోమన్‌లు, లైకింగులు ఇలాంటి మత బహుదేవతలతో సతమతమయ్యారో మరి. ప్రేమ దేవత వీనస్ అఫ్రొడైట్ ఒకేరేనా, వేరా ? తోర, ఓటన్ వేరా ఒకటా ? ఎవరికి కావాలి ? ఇవన్నీ పట్టించుకునేంత సమయం లేదు. బహు దేవతల భావాన్ని పట్టించుకోలేదనకుండా ఆ సంగతి ప్రస్తావించాను. బహుదేవతలైనా, ఏకేశ్వరుడైనా, ఒకటే మాట కిందకు వస్తారు. అదే దేవుడు. అబ్రహాం దేవుడు పురుషుడు. అందుకే అతడు అని వాడతారు. దేవుడికి లైంగికం లేదని అనేవారున్నారు. చారిత్రకంగా అన్యాయం జరిగిందంటూ దేవుడు అసలు స్త్రీ అన్నవారున్నారు. అసలు దేవుడే లేనప్పుడు, స్త్రీ అయితే ఏంటి, పురుషుడైతే ఏంటి ? స్త్రీ పురుష విచక్షణ మధ్య అసలు ఉనికి మాటేమిటి ?

మతాన్ని నిశితంగా పరిశీలించే వారు ప్రపంచంలో వైవిధ్యాన్ని సంప్రదాయాల్ని, వివిధ దృక్పధాలను చూడలేరనే విమర్శ ఉంది. వివిధ మూఢ నమ్మకాలను, క్రతువులను *సర్ జేమ్స్ ఫ్రీజర్ తన గోల్డెన్ బౌలోనూ, పాస్కల్ బోయర్ రెలిజియన్ ఎక్స్‌ప్లెయిన్డ్ లోనూ, స్కాట్ ఆట్రన్ ఇన్ గాడ్స్ వుయ్ ట్రస్ట్* లోనూ వివరాలిచ్చారు. వైవిధ్యానికి అవి చదవండి.

ఈ పుస్తక లక్ష్యం వేరు. అలౌకిక వాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తాం. మన సమాజాలకు భయానకంగా తయారైన రీతుల్ని పట్టించుకోవాలి. మనకు ప్రస్తుతం మూడు ఏకేశ్వర వాదాలున్నాయి. (మొర్మోన్ వాదంతో నాలుగు) అన్నీ అబ్రహాం పురుషాధిక్యంలోనివే. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని చూద్దాం. డాకిన్స్ నమ్మని దేవుణ్ణి నేనూ నమ్మను అనేవారున్నారు. తెల్లగడ్డం వృద్ధుడొకడు ఆకాశంలో ఉన్నాడంటే నమ్మను. అది వక్రమార్గాన పోవడమే గాక, అందులో పవిత్రతా లేదంటారు.

అంతా నమ్మకపోవడం సరే. నేను ఫలానా దేవుణ్ణి లేదా దేవుళ్ళను వ్యతిరేకించడం లేదు. దేవుడు, దేవుళ్ళు, అలౌకికం అనేవాటన్నిటినీ, లోగడా, ఇప్పుడూ ఎలా కనిపెట్టినా వాటన్నిటినీ వ్యతిరేకిస్తున్నాను.

# ఏకేశ్వరం (ఒకే దేవుడు)

*మన సంస్కృతిలో మాట్లాడడానికి వీల్లేని దోషం ఏకేశ్వర వాదం. పాత నిబంధనతో మూడు అమానుష మతాలు వచ్చాయి - యూదు, క్రైస్తవం, ఇస్లాం. ఇవన్నీ ఆకాశ దేవుడి మతాలు. అవి పురుషాధిక్యతగల, సర్వశక్తివంత పితృస్వామికాలు. ఈ దేవుళ్ళ వలన 2 వేల సంవత్సరాలుగా, భూమిపై వారి బంట్లు స్త్రీలను అసహ్యించుకుంటున్నారు.*

*- గోర్ వైడల్*

మూడు మతాల్లో యూదు మతం తొలుత ఆటవిక అప్రియ భయానక దేవుడితో, లైంగిక నిషిద్ధాలతో మాంసాన్ని రుచి చూచే ధోరణిలో మొదలైంది. తాను ఎంపిక చేసిన ఆటవిక ముఠా మినహాయిస్తే, మిగిలిన ప్రత్యర్థి దేవుళ్ళకంటె ఆధిక్యత ప్రదర్శించాడు. పాలస్తీనాను రోమన్లు ఆక్రమించినప్పుడు, టారస్‌కు చెందిన పాల్ క్రైస్తవాన్ని స్థాపించాడు. అది క్రూరత్వంలో కొంత సడలింపు తెచ్చింది. యూదులను మించి, బయట ప్రపంచాన్ని చూచింది. యూదులు మొదలెట్టిన ఏకేశ్వరారాధనను మహమ్మద్, అతని అనుచరులు ఇస్లాంను స్థాపించి, కొరాకి కొత్త పవిత్ర గ్రంథం చేశారు.

కత్తిబట్టిన క్రైస్తవం కాన్‌స్టాంటైన్ చక్రవర్తి ఆధ్వర్యాన అధికార మతంగా మారింది. ఆ తరువాత క్రూసేడ్స్ పేరిట మత యుద్ధాలు చేశారు. ఉత్తరోత్తరా దండయాత్రలు, యూరోప్ వలసలు మిషనరీల మత మార్పిడులు జరిగాయి. మూడు అబ్రహాం మతాలకూ తేడా లేదు. ముఖ్యంగా క్రైస్తవాన్ని ప్రస్తావిస్తూ పోవడానికి కారణం అది సుపరిచితంగావడమే. వీటిలో తేడాలకంటే పోలికలే ఎక్కువ. బౌద్ధం, కన్ఫూషియనిజం ఆట్టే పట్టించుకోవడం లేదు. వాటిని మతాలనడం కన్నా, నైతిక రీతులనో, జీవన తత్వాలనో అనవచ్చు.

నేను చెప్పే దేవుడు ప్రతిపాదనలో అబ్రహాం దేవుడే ముఖ్యం. అతడు విశ్వాన్ని సృష్టించాడు. వ్యక్తిగత దేవుడుగా అందులో నివసిస్తాడు. లేదా వెలుపల ఉంటాడు. (ఎలాగైనా అనుకోండి) అతడి లక్షణాలన్నీ అప్రియ మానవ రీతులే.

ఓల్టేర్, థామస్ పెయిన్ పేర్కొన్న దేవుడిలో వ్యక్తి లక్షణాలు లేవు. విశ్వసృష్టి చేసినవాడుగా 18వ శతాబ్ద వికాసం అతనిలో ప్రతిబింబిస్తుంది. మానవ వ్యవహారాలతో నిమిత్తం లేని దేవుడు వ్యక్తిగత ఆలోచనల, ఆశలకు దూరం, మనుషుల పాపాలకు దూరం. డేయిస్టు దేవుడు భౌతిక, గణిత, శాస్త్రాల రూపం. విశ్వనియమాలు ఏర్పరచి నడిపించే దేవుడు. ఒకసారి ప్రారంభించి వదిలేస్తాడు. పెద్ద ప్రేలుడుతో విశ్వాన్ని ఆరంభించి, వదిలేసి, తన మానాన తాను ఉన్నాడంతే.

నాస్తికులకూ డేయిస్టులకూ తేడా లేదన్నారు. థామస్ పెయిన్ పై వాడిన దూషణ పదజాలాన్ని క్రోడీకరించి సూజన్ జాకొబి తన ఫ్రీ థింకర్స్, ఎహిస్టరి ఆఫ్ అమెరికన్ సెక్యులరిజంలో పేర్కొన్నది. "అబద్ధాల కోరు, పంది, కుక్క, పశువు" ఇత్యాదులెన్నో ఉన్నాయి. జఫర్సన్ తప్ప మాజీ రాజకీయ మిత్రులు సైతం దూరం కాగా, క్రైస్తవ వ్యతిరేక ధోరణికి ఆయన్ను వదిలివేయగా, బాధతో చనిపోయాడు, నేడు డేయిస్టులను మతవాదులలో చేర్చారు. విశ్వసృష్టి చేసిన పారమార్థిక వ్యక్తిలో వారికి నమ్మిక ఉన్నందున, అది అంతే.

# సెక్యులరిజం, రాజ్య పితామహులు అమెరికా మతం

అమెరికా రాజ్య స్థాపకులు డేయిస్టులనడం పరిపాటి. కొందరున్నమాట నిజమే. చాలామంది నాస్తికులే. ఆనాటి వారి రచనలు చూస్తే, నేడు వారంతా కచ్చితంగా నాస్తికులుగా ఉండేవారే. వ్యక్తిగతంగా ఎలాంటి అభిప్రాయాలున్నా, సామూహికంగా వారంతా సెక్యులరిస్టులు. ఇక్కడ ఇదే ప్రధాన అంశం. 1981లో సెనేటర్ బారీ గోల్డ్ వాటర్ చెప్పింది చూస్తే ఆశ్చర్యమేస్తుంది. అమెరికా అధ్యక్షపదవి అభ్యర్థిగా సెక్యులర్ సంప్రదాయాన్ని ఎలా చాటాడో గమనార్హం.

*"మత విశ్వాసాలలో ప్రజలు ఒక పట్టాన కదలరు. జీసస్ క్రీస్తు. అల్లావంటి పారమార్థిక దైవం వారికి శక్తివంతమైన అండ. శక్తివంతమైన ఆయుధం వలె, దేవుడి పేర కూడా ఎప్పుడోగాని*

*వాడరాదు. మతం పేరిట మత ముఠాలు వ్యాపించి, చేస్తున్న ధోరణి వివేచనాత్మకంగా లేదు. తమ స్థితిలోకి ప్రభుత్వ నాయకులు రావాలని వత్తిడి చేస్తున్నారు. ఒకానొక నైతిక సమస్య పై వారితో విభేదిస్తే ఓట్లు ఇవ్వమని, డబ్బివ్వమని బెదిరిస్తున్నారు. నైతిక వ్యక్తిగా ఉండాలంటే, ఫలానావారు చెప్పింది నమ్మాలంటున్నారు. అది నాకు అసహ్యం. ఎవరు వీరంతా? నైతిక నమ్మకాల్ని శాసించడానికి వీరెవరు ? సెనేట్ ప్రతి అంశంపై నా ఓటును అదుపు చేయాలని మత ముఠాలు ప్రయత్నించడం నన్ను ఆగ్రహానికి గురి చేస్తున్నది. అలాంటి వారు నన్ను శాసించే ప్రయత్నం చేస్తే ప్రతి అడుగూ ప్రతిఘటిస్తాను."*

(చూడు. కాంగ్రెషనల్ రికార్డు 1981 సెప్టెంబరు 16).

రాజ్యాంగ నిర్మాతల మత భావాలు నేటి ప్రచారకులకు ముఖ్యం. వారి పద్ధతిలో చరిత్ర చూస్తున్న వారికి ఇది అవసరం. అమెరికా క్రైస్తవ జాతిగా స్థాపితం కాలేదని 1796లో రాసుకున్న ట్రి పోలీ ఒడంబడిక స్పష్టం చేసింది. జార్జి వాషింగ్టన్ ముసాయిదా తయారు చేయగా 1797లో జాన్ ఆడమ్స్ సంతకం చేశాడు.

*"అమెరికా ప్రభుత్వం క్రైస్తవ మతంతో స్థాపన కాలేదు. చట్టాలు, మతాలు, ప్రశాంతతకుగాని, ముస్లింలకుగాని శత్రుత్వం లేదు. ఏనాడూ మహమ్మదీయ జాతితో సంఘర్షణకు దిగలేదు. కనుక మతం ద్వారా జనించే అభిప్రాయాలతో రెండు దేశాల మధ్య ఉన్న సామరస్యాన్ని విచ్ఛిన్నం చేయదు."*

నేడు వాషింగ్టన్ పెత్తందార్లు మొదటి వాక్యంతోనే మండిపడతారు. ఆనాడు ఎలాంటి నిరసన లేదని ఎడ్‌బుకనీర్ అన్నాడు.

(చూడు : http://www.stephenjaygould.org/ctrl/buckner_tripoli.html.)

సెక్యులరిజం పై స్థాపించిన అమెరికా నేడు మత రాజ్యం కాగా, మత వ్యవస్థ పెత్తందారు ఆధ్వర్యంవహిస్తున్న ఇంగ్లండ్ కనీస మత ధోరణిలో నడుస్తున్నది. ఇలా ఎందుకని అడిగితే చెప్పలేను. అనేక మత సంస్థల హింసను చవి చూచిన తరువాత, ఇంగ్లండ్ మతాలపట్ల విసుగెత్తింది. క్రైస్తవులలో ప్రొటెస్టంట్‌లు, కేథలిక్కులు పరస్పరం పెత్తనంలో ఉన్నప్పుడు చంపుకున్నారు. అమెరికా వలస వచ్చినవారి కూడలి. స్వదేశం నుండి వెళ్ళిపోయినవారు తమ మత శాఖను అమెరికాలో అనుసరిస్తున్నారు. ఇది పరిశోధించాల్సిన అంశం. తమ స్థానిక మత సంస్థ ముఖ్యమనుకుంటున్నారు. విశాల కుటుంబ వ్యవస్థ లక్షణాలే ఇవన్నీ.

అమెరికా రాజ్యాంగ సెక్యులరిజం నుండే అమెరికాలో మత వాదం తలెత్తిందంటున్నారు. చట్ట రీత్యా అమెరికా సెక్యులర్ గనుక, మతం స్వేచ్ఛా వ్యాపారి అయింది. మార్కెట్‌లో వస్తువులు అమ్ముకోడానికి పోటీపడే రీతిలో అమెరికా మత సంస్థలు తారసిల్లి, డబ్బు దండుకోవడంలో ఢీకొంటున్నాయి. ఆకర్షణీయ కార్యక్రమాలు దైవకార్యానికి బాగా గిట్టుబాటు అవుతుండగా, మత దుగ్ధ అంతంత మాత్రం చదువుకున్నవారిలో వేలం వెర్రిగా విజృంభించింది. ఇంగ్లండ్‌లో మతం సామాజిక కార్యక్రమంగా మారి, మత లక్షణాలు సన్నగిల్లాయి. గార్డియన్ పత్రికలో రాస్తున్న గిల్స్ ఫ్రేజర్ ఆక్స్‌ఫర్డ్‌లో తత్వం చెబుతున్నారు. ఇంగ్లీషు సంప్రదాయాన్ని ఆయన చక్కగా విడమరచారు. "ఇంగ్లండ్‌లో చర్చి స్థాపనతో దేవుణ్ణి మతం నుండి దూరం చేసింది. విశ్వాసాన్ని ఛాందసంగా పాటిస్తే చిక్కులున్నాయి.

*"ఇంగ్లండ్ మత గురువు చక్కని దుస్తులతో మత ప్రతినిధిగా మతేతరులకు ఇబ్బంది కలిగించడం లేదు. దేవుడు కాపాడాడా అని పట్టుబట్టి అడగడు. పీఠం నుండి ఉగ్ర ఉపన్యాసాలు చేయడు. ఉన్నత శక్తి నిమిత్తం రోడ్డు పక్కన బాంబులు పెట్టడు."*

(చూడు : గిల్స్ ఫ్రేజర్ "లిసర్జంట్ రెలిజియన్ హేజ్ డన్ ఎవే విత్ ది కంట్రి వికార్" గార్డియన్ 2006 ఏప్రిల్ 13).

క్రైస్తవానికి వ్యతిరేకంగా జనాన్ని తయారు చేయడంలో మత వికార్ తన పాత్ర పోషించాడన్నాడు. మళ్ళీ మతాన్ని యిటీవల బాగా పట్టించు

కుంటున్నారన్నాడు. దీనిపై హెచ్చరిక చేస్తూ : ''ఇన్నాళ్ళుగా అణగి ఉన్న ఛాందసత్వం మళ్ళీ జనంలోకి వదిలేసే ధోరణి ఉన్నది.''

నేడు అమెరికాలో మత ఛాందసం నాటి రాజ్య స్థాపకుల్ని భయకంపితుల్ని చేసేదే. వారు మతాన్ని రాజ్యాన్ని వేరుగా ఉంచారు. ఆ సెక్యులరిజాన్ని నిందించడం సరైనదేనా అని ఆలోచించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో బైబిల్ 10 ఆజ్ఞలు ప్రదర్శించాలంటున్నారు. కొందరు రాజ్య స్థాపకులు డేయిజాన్ని మించిపోయారు. వారు అజ్ఞేయ వాదులా, నాస్తికులా? జఫర్సన్ ప్రకటన చూస్తే నేటి అజ్ఞేయవాదంఉంది.

> *"పదార్థరహిత ఉనికి ఉందంటే ఏమీ లేదనే అర్థం. ఆత్మ, దేవతలు, దేవుడు పదార్థరహితం అంటే, ఏదీ లేదని భావించాలి. లేదా కలగా, వూహగా అనుకోవాలి. సాక్ష్యాధారాలు లేని వాటిని గురించి చెప్పడం అర్థరహితం.''*

థామస్ జఫర్సన్ జీవిత చరిత్ర రాసిన క్రిస్టోఫర్ హిబిన్స్ అతన్ని నాస్తికుడన్నాడు. ఆనాడు అది చాలా కష్టమైన స్థితి కూడా.

> *"అతడు నాస్తికుడా అంటే మన నిర్ణయం అట్టి పెట్టాలి. ఆనాటి రాజకీయ జీవితంలో వత్తిడులు అలాంటివి. 1787లో అతడి బంధువు పీటర్‌కు జఫర్సన్ రాస్తూ, ఫలితాలకు జడిసి విచారణ జరపడం మానేయరాదన్నాడు. ఒకవేళ దేవుడు లేడనవలసివస్తే అందులో సేదతీర్మాల్సిందే.''*

పీటర్ కార్‌కు జఫర్సన్ ఇలా సలహా ఇచ్చాడు.

> *''అనవసరమైన రాగద్వేషాలు పక్కన పెట్టు. బలహీన మనస్తత్వంగల వారే వాటికి లొంగుతారు. వివేచనకు గట్టి పీఠం ఇవ్వు. ప్రతి అభిప్రాయాన్ని విషయాన్ని వివేచనకు గురి చెయ్యి. దేవుడున్నాడా అనేది కూడా ధైర్యంగా ప్రశ్నించు. గుడ్డిగా భయపడడం కంటె, హేతుబద్ధంగా పోవడం మంచిది.''*

మానవులపై క్రైస్తవం విషయ ప్రభావం చూపిందని జఫర్సన్ అనడం డేయిజానికి సరి పోతుంది. అది నాస్తికత కూడా. మత పురోహితులకు వ్యతిరేకంగా జేమ్స్ మాడిసన్ అన్నాడు.

> *"15 శతాబ్దాలు క్రైస్తవం ఏలింది. ఏమి సాధించింది ? పురోహితవర్గం గర్వంగా దురుసుగా ప్రవర్తించారు. అజ్ఞానం బయట పెట్టుకున్నారు. మూఢవిశ్వాసాలు, ద్వేషాలు చూశారు.''*

'వెలుగు ప్రసరించే లైట్ హౌస్ చర్చిలతో పోలిస్తే చాలా మంచిది' అన్నాడు బెంజమిన్ ఫ్రాంక్లిన్. జాన్ ఆడమ్స్ రాస్తూ, 'మతం లేకుంటే యీ ప్రపంచం చాలా ఉత్తమమైనది' అన్నాడు. క్రైస్తవం పై ఆడమ్స్ బాగా దాడి చేశాడు. "నాకు *అర్థమైనంత వరకు క్రైస్తవం దైవ ప్రసారితం. అందులో కట్టుకథలు, వింత గాథలు యూదు, క్రైస్తవంలో జొరబడి మతాన్ని హింసాపూరితం చేశాయి.''*

జఫర్సన్‌కు లేఖ వ్రాస్తూ యిలా అన్నాడు. "*శిలువ పేరిట క్రైస్తవం తెచ్చిన ఉపద్రవాలు, దు:ఖం ఊహిస్తే చాలు''*

జఫర్సన్, అతడి సహచరులు మతవాదులు, డేయిస్టులు, అజ్ఞేయవాదులు, నాస్తికులలో ఏదైనా, కచ్చితంగా సెక్యులరిస్టులు. అధ్యక్షుడి మతాభిప్రాయాలు వ్యక్తిగతం అన్నారు. రాజ్య నిర్మాతలు నేడు అధ్యక్షుడు బుష్ సీనియర్ ధోరణికి విస్తుపోయేవారే. అమెరికాలో నాస్తికులకు సమాన పౌర హోదా, ప్రాతినిధ్యం ఇస్తారా అని షర్మన్ అడిగితే "*లేదు నాస్తికుల్ని పౌరులుగా దేశభక్తులుగా గుర్తించబోము. దేవుని సంరక్షణలో ఇది ఒకే జాతి''* అన్నాడని జర్నలిస్ట్ రాబర్ట్ షర్మన్ నివేదించాడు.

(చూడు : రాబర్ట్ షర్మన్ ఫ్రీ ఇంక్వైరీ 8:4 ఫాల్ 1988, 16)

ఈ విషయం సరైనదైతే, నాస్తికుల స్థానంలో యూదులను, ముస్లింలను నల్లవారిని ఉంచి చూడండి, నేడు అమెరికా నాస్తికులు అలాంటి విచక్షణకు గురౌతున్నారు. నటాలి ఏంజియర్ రాసిన 'కన్ఫెషన్స్ ఆఫ్ ఎ లోన్‌లీ ఎథియిస్ట్' చదివితే హృదయ విదరకంగా ఉంటుంది. అమెరికాలో నేడు నాస్తికుల్ని ఏకాకిగా చూస్తున్న అంశాన్ని ఆమె న్యూయార్క్ టైమ్‌లో పేర్కొన్నది.

(చూడు 2001 జనవరి 14)

కాని అమెరికాలో నాస్తికులు ఏకాకి అనడం భ్రమ. చాలామంది అనుకునే దానికంటె అమెరికాలో నాస్తికులు ఎక్కువగానే ఉన్నారు. మతపరమైన యూదుల సంఖ్యకు మించి నాస్తికులున్నారు. కాని నేటి అమెరికా ప్రభుత్వంపై యూదుల ప్రభావం దారుణంగా ఉంది. అమెరికాలో నాస్తికులు సరిగా సంఘటితపడితే సాధించుకోగలరు.

ఎథియిస్ట్ యూనివర్స్ పుస్తకంలో డేవిడ్ మిల్స్ నమ్మశక్యం కాని వాస్తవాలు రాశాడు. ఏటా ఒక క్రైస్తవ స్వస్థత కూటమి వ్యక్తి డేవిడ్ మిల్స్ నగరానికి వచ్చి అద్భుతాలు చూపిస్తానంటాడు. మధుమేహం ఉన్నవారు ఇన్సులిన్ వాడనక్కరలేదు. కేన్సర్ రోగులు కెమోథెరపి వదిలేయాలి. ప్రార్థిస్తే చాలన్నాడు.

ప్రజల్ని హెచ్చరిస్తూ శాంతియుత ప్రదర్శన నిర్వహించాలని డేవిడ్ మిల్స్ తలపెట్టాడు. అయితే స్వస్థత కూటమివారు దండెత్తకుండా పోలీస్ రక్షణ కోరాడు. అదే అతను చేసిన పొరపాటు. ప్రదర్శన వ్యతిరేకంగానా, అనుకూలంగానా అని తొలి పోలీస్ అధికారి అడిగాడు. వ్యతిరేకం అనేసరికి, తానే స్వయంగా ప్రదర్శనకు వచ్చి, మిల్స్ ముఖం మీద ఉమ్మేస్తానన్నాడు.

మరో పోలీస్ ఆఫీసర్ దగ్గరకు వెడితే, దేవుడి కార్యంలో జోక్యం చేసుకుంటున్నందుకు అరెస్టు చేస్తానన్నాడు. ఇంటికెళ్ళి, మిల్స్ మరికొందరి పోలీస్ అధికార్లకు ఫోన్ చేశాడు. నాస్తికులకు ఏ పోలీసూ సహాయపడడని, వళ్ళు దగ్గర పెట్టుకోమని హెచ్చరించారు.

పోలీసుల విధి, దయ అలా ఉంది. మొత్తం ఏడెనిమిది మంది పోలీసులతో మిల్స్ మాట్లాడాడు. ఎవరూ సహాయపడక పోగా బెదిరించారు.

ఫ్రీ ఇంక్వైరీ ఎడిటర్ టాంప్లిన్ సెక్యులరిజం గురించి రాస్తూ, నాస్తికులు ఏకాకులైతే మనల్ని మనమే తిట్టుకోవాలి. సంఖ్యలో బలం ఉంది గనుక నాస్తికులు సంఘటితం కావాలన్నాడు. 2006 ఫ్రీ ఇంక్వైరీ 16-17 26:3).

నాస్తికులకు వ్యతిరేకంగా ఇలాంటి విషయాలెన్నో ఉన్నాయి. గ్రేటర్ ఫిలడల్ఫియా ఫ్రీ థాట్ సొసైటీకి చెందిన మార్గరేట్ డౌనీ అలాంటి విషయాలన్నీ క్రమబద్ధంగా క్రోడీకరిస్తున్నారు.

చూడు : http://fsgp.org/adsn.hrml.

అమె పేర్కొన్నవాటిలో వివిధ కార్యాలయాల్లో పనుల్లో బాధలకు గురైనవారు ఉన్నారు.

(చూడు. కేవలం నాస్తికుడైనంత మాత్రాన హత్య గావించబడిన ఉదంత ఉన్నది)

http://www.fsgp.org/newsletters/newsletter_2006_0304.pdf

అందులో లారీ హూపర్ హత్య చదవండి.)

డౌనీ పేర్కొన్న వాస్తవాలు చూస్తే, అమెరికాలో నాస్తికులు ఎన్నిక గావడం దుర్లభం అనిపిస్తుంది. హౌస్‌లో 435 మంది, సెనేట్‌లో 100 మంది ఉండగా మొత్తం 535లో కొందరు నాస్తికులైనా ఉండాలి. కాని తమ నిజ స్వరూపం దాచి పెడుతున్నారనుకోవాలి. తమ ఓటర్ల స్థితి తెలిస్తే, వారినేమనగలం ? అధ్యక్షపదవికి నాస్తికుడు నిలిస్తే ఆత్మహత్యచేసుకున్నట్లే మరి.

అమెరికాలో నేటి స్థితి గమనిస్తే జఫర్సన్, వాషింగ్టన్, మాడిసన్, ఆడమ్స్ వారి స్నేహితులు ఎంత భీతిల్లేవారో. వారు నాస్తికులు, అజ్ఞేయవాదులు, డేయిస్టులు, క్రిస్టియన్లలో ఎవరైనా, 21వ శతాబ్ది అమెరికా స్థితి చూసి నోరు నొక్కుకునేవారు.

బహుశ భారత దేశంలో సెక్యులర్ ధోరణి అనుసరించిన నెహ్రూ, మతవాది గాంధీని (నేను ముస్లింను, నేను హిందువును, యూదును, క్రైస్తవుడిని, బౌద్ధుణ్ణి అన్నాడు గాంధీ) అనుసరించేవారే.

నెహ్రూ ఇలా అన్నాడు.

*"మతం, ముఖ్యంగా వ్యవస్థాపిత మతం. భారతదేశంలోనూ యితర చోట్ల భయంకరంగా పరిణమించింది. నేను దీనిని ఖండిస్తున్నాను. ఇది తుడిచిపెట్టాలి. గుడ్డి నమ్మకం తిరోగమనం, పిడివాదం,*

*మూఢవిశ్వాసం, దోపిడి, స్వార్థ లక్షణాలు, కాపాడడం స్పష్టంగా మతంలో ఉంది.''*

సెక్యులర్ ఇండియాకు నెహ్రూ నిర్వచనం, గాంధీ కలలు, దేశ విభజనకు వ్యతిరేకం, బహుశ జఫర్సన్‌ను ఆకట్టుకునేవే.

*''సెక్యులర్ ఇండియా అన్నప్పుడు మత వ్యతిరేకత అని కొందరంటారు. అది సరికాదు. అన్ని మతాల్ని సమంగా చూడడం. సమాన అవకాశాలివ్వడం ముఖ్యం. ఇండియాలో మత సహన చరిత్ర ఉంది. సెక్యులరిజం పైనే జాతీయత పెంపొందించడం ఇండియాలో సాధ్యం.''*

(చూడు. http://www.hinduonnet.com/thehindu/mag/2001/1/18/ stories/2001111800070400.htm.)

''దేవుడి పేరెత్తకుండా సుప్రసిద్ధ రచన ఎలా చేశావని నెపోలియన్ ఆనాటి గణిత శాస్త్రజ్ఞుడు లాప్లేస్‌ను అడిగితే, ఆ ప్రతిపాదన అవసరం లేదని చెప్పాడు.''

బైబిల్‌కంటె డేయిస్ట్ దేవుడు నయం. కాని అలాంటిది వునికిలో లేదు. ఉండదు కూడా. ఏ రూపంలోనైనా దేవుడు అనే ప్రతిపాదన అవసరం. అంచనాల భావనరీత్యా కూడా దైవ భావన కూడదు.

దేవుడున్నాడా లేడా అనేది అంటరాని ప్రశ్న సైన్స్‌కు సంబంధంలేని అంశం.

## అజ్ఞేయవాద పేదరికం

నాస్తికులపై చర్చిలో తీవ్ర వ్యతిరేక ప్రసంగాలు చేసే ఒక క్రైస్తవ ఫాదరీ, నాస్తికులపట్ల అనుకోని గౌరవం విసిరాడు. తప్పుదారినబట్టినా వారికి చెప్పే ధైర్యం ఉందన్నాడు. ఆయన సహించలేనిది అజ్ఞేయవాదం. గోడమీద పిల్లివాటం అన్నాడు. కేథలిక్ చరిత్రకారుడు హురాన్ విలియంసన్ కూడా అటు మతనమ్మకస్తుల్నీ ఇటు నాస్తికుల్నీ గౌరవిస్తానన్నాడు. మధ్యేమార్గంగా వూగిసలాడేవారిపట్ల అసహ్యం అన్నాడు.

చూడు : Quentin de la, Bedoyere, Catholic Herald, 3 Feb, 2006.

సాక్ష్యాధారం లేనప్పుడు అజ్ఞేయవాది గావడంలో తప్పులేదు. విశ్వంలో ఎక్కడైనా జీవం ఉన్నదా అని అడిగితే, ఆ విషయంలో తాను అజ్ఞేయవాదినన్నాడు కార్ల్ శాగన్. ప్రశ్నించిన వ్యక్తి, మీ హృదయం ఏమంటుంది అనగా, శాగన్, నేను హృదయంతో ఆలోచించను (అసలు వాడిన పదం గట్) సాక్ష్యం లభించేవరకూ నిర్ణయం చెప్పకపోవడం మంచిద''న్నాడు.

చూడు : Carl Sagan, 'The burden of skepticism', Skeptical Inquirer 12, Fall 1987.

ఇంకెక్కడైనా జీవం ఉందా అనే విషయమై అటూ ఇటూ వాదించవచ్చు. ఉజ్జాయింపుగా తప్ప ఎటూ చెప్పలేం. అజ్ఞేయ వాదం అనేక శాస్త్రీయాంశాలలో సరైనదే. జీవజాలం మూకుమ్మడిగా అంతం అయిన విషయం ఒకటి. డైనోసార్ల అంతం కావడానికి ఏదైనా మీటరైట్ తాకి ఉండవచ్చు. ఇంకా ఇతర కారణాలూ కావచ్చు. అప్పుడు అజ్ఞేయవాదం సబబే. మరి దేవుడి మాటేమిటి ? అక్కడా అజ్ఞేయవాదం ఉండొచ్చా? ఔనన్నారు చాలామంది. తీవ్ర అభ్యంతరాల మధ్య అలా అన్నవారు సరిగానే చెప్పినట్లా?

రెండు రకాల అజ్ఞేయవాదాలున్నాయి. ఆచరణలో తాత్కాలిక అజ్ఞేయవాదం ఒకటి. దీనిని ముచ్చటగా టాప్ అందాం. కచ్చితమైన సమాధానం లేనప్పుడు గోడమీద పిల్లివాటం అన్నమాట. తగిన సాక్ష్యం లేకపోవడం, లేక అర్థంకాక పోవడం, తెలుసుకునే సమయం లేకపోవడం కారణాలనవచ్చు. పర్మియన్ అంతం ఎందుకు జరిగిందో ప్రస్తుతం తెలియనప్పటికీ, తెలుసుకునే అవకాశం ఉంది.

మరొక రకంగా తప్పించుకోవడాన్ని శాశ్వత అజ్ఞేయ సూత్రంగా చెప్పవచ్చు. దీనిని పాప్ (Permanent Agnosticism in Principle) అందాం. ఎన్నడూ జవాబు చెప్పలేని దానికి ఈ తీరు ఉత్తమం, ఎంత సాక్ష్యం లభిస్తుందన్నా, అసలు సాక్ష్యం అనేది ఇక్కడ కుదరని అంశం. ఉదాహరణకు నేను చూసిన ఎరుపు నీవు

చూడగలవా? నీకు ఎరుపు అయితే, నాకు ఆకుపచ్చ కావచ్చు లేక ఊహించని రో రంగు కావచ్చు. ఇది జవాబు చెప్పలేని అంశంగా తాత్వికులంటారు. కొత్త సాక్ష్యం లభించినా స్థితి అంతే దేవుడున్నాడా అనేది ఈ కోవకు చెందినదని కొందరు సైంటిస్టులు, మేథావులు భావిస్తారు. దేవుడున్నాడా లేడా అనేది సమాన ఉజ్జాయింపులేనంటారు. కాని అసలు సంగతి అది కాదు. దేవుడున్నాడా అనేది ఈ కోవకు చెందినదని కొందరు సైంటిస్టులు, మేథావులు భావిస్తారు. దేవుడున్నాడా లేడా అనేది సమాన ఉజ్జాయింపులేనంటారు. కాని అసలు సంగతి అదికాదు. దేవుడున్నాడా అనేది తాత్కాలిక అజ్ఞేయవాదమే . ఉంటే ఉన్నాడు, లేకుంటే లేడు. అదొక శాస్త్రీయ ప్రశ్న. ఒకనాడు జవాబు రాబట్ట వచ్చు. ఈ లోగా ఉజ్జాయింపు అంచనా వేయొచ్చు.

సైన్స్ పరిధిలో లేవన్న అంశాలు కచ్చితంగా జవాబు రాబట్టిన ఉదాహరణలు భావాల చరిత్రలో కనిపించాయి.

నక్షత్రాల గురించి 1835లో ఫ్రెంచి తాత్వికుడు ఆగస్ట్ కామ్టే, వాటి రసాయనిక స్వభావం అందులో ఏ పదార్థాలున్నదీ ఎన్నడూ అధ్యయనం చేయజాలమన్నాడు.

అతడు అలా రాస్తుండగానే స్పెక్ట్రోస్కోప్ వాడి ఫ్రాన్స్ హోపర్ ( ) సూర్యుడి రసాయన అంశాలు విశ్లేషించాడు. దూరాన ఉన్న నక్షత్రాల రసాయన స్వభావం కూడా ఇప్పుడు గ్రహిస్తున్నారు.

ఏమైనా అజ్ఞేయవాదం శాశ్వత ప్రాతిపదికగా ఉండరాదని స్పష్టపడుతున్నది. దేవుడి విషయం వచ్చేసరికి అటు తాత్వికులు ఇటు సైంటిస్టులు అజ్ఞేయవాదం స్వీకరిస్తున్నారు. ఈ పదజాలం కనిపెట్టిన టి. హెచ్. హక్సలీతో ఇది మొదలైంది.

హక్సలీపై వ్యక్తిగతంగా రివరెండ్ డాక్టర్ వాస్ దాడిచేయడంతో ఈ పదప్రయోగాన్ని వివరించాడు. హక్సలీ "పిరికి అజ్ఞేయవాదం"పై కింగ్స్ కాలేజి ప్రిన్సిపాల్ వాస్ (లండన్) దాడి చేశాడు.

*"అజ్ఞేయవాదినని చెప్పుకోవచ్చు. కాని వాస్తవానికి నమ్మకం లేనివాడు. బహుశ ఇది అప్రియ పదం కావచ్చు. జీసస్ క్రైస్తును నమ్మనివాడు ఇన్‌ఫెడల్ కాక మరేమిటి."*

ఇలాంటి విమర్శల్ని వదలిపెట్టే స్వభావం హక్సలీకి లేదు. 1889లో తీవ్ర స్థాయిలో జవాబిచ్చాడు. మర్యాద హద్దులు దాటకుండానే చెప్పాడు. డాక్టర్ వాస్ తదితరులను లేవకుండానే కొట్టి, అజ్ఞేయవాదానికి కట్టుబడి వివరణ ఇచ్చాడు.

"ఉనికి విషయమై సమస్యను పరిష్కరించామనుకుంటారు కొందరు. కాని అది పరిష్కారం చేయగలది కాదు. ఈ విషయంలో హ్యూమ్, కాంట్ నాపక్షాన ఉన్నారు. అయితే, అజ్ఞేయవాదం తగిన పదం అనిపించి, ఎంపిక చేసుకున్నానన్నాడు."

హక్సలీ ఉత్తరోత్తరా మాట్లాడుతూ అజ్ఞేయవాదులకు ప్రత్యక్ష పరోక్ష మతపక్షం లేదన్నాడు.

*"అజ్ఞేయవాదం ఒక పద్ధతే గాని, మూఢ విశ్వాసం కాదు. ఒకే సూత్రాన్ని అన్వయించే రీతి ఉన్నది. మేథస్సులో వివేచన అనుసరించండి. ఎంతదూరం తీసుకెడితే అంత దూరం వరకూ వెళ్ళండి. ప్రత్యక్ష సాక్ష్యం చూపలేనప్పుడు, నిర్ధారణ గురించి నటించవద్దు. అజ్ఞేయ వాదిగా నిలిస్తే, సిగ్గుపడకుండా, విశ్వాన్ని ఎదుర్కొనడం, భవిష్యత్తు ఎలా ఉన్నా సాగిపోవడం జరగాలి."*

సైంటిస్టుకు ఇవి మహోన్నత మాటలు. టి.హెచ్.హక్సలీని అంత తేలికగా విమర్శించజాలరు. దేవుడు ఉన్నాడా లేడా అనే విషయం రుజువు చేయడం అసంభవం అనుకుంటూ, ఉజ్జాయింపు సిద్ధాంతాన్ని అశ్రద్ధ చేశాడు. ఉన్నాడా లేడా అని రుజువుకు అందదనే వాదన సమతుల్యం కాదు.

ఏదో ఒక సమయంలో మనందరం హక్సలీ వలె ఒక విషయం పై, వెనక్కు వంగిపోవడమే జరిగింది. మరొకటి సాధించేందుకు చేసిన పని ఇది.

హక్సలీకి భిన్నంగా, దేవుడి ఉనికి శాస్త్రీయ ప్రతిపాదన. ఆచరణలో పరీక్షకు పెట్టడం దుర్లభమైనా అది తాత్కాలిక అజ్ఞేయ వాదమే. దేవుడున్నాడా లేడా అనేది విశ్వానికి చెందిన శాస్త్రీయ అంశం. ఆచరణలో కాకున్నా సూత్రీకరణగా కనుగొనవచ్చు. దేవుడి విషయం ఎటూ తేల్చలేకపోయినా 50 శాతం లభిస్తున్న ఆధారాలబట్టి ఉజ్జాయింపుగా చెప్పవచ్చు.

ఉజ్జాయింపులను తీవ్రంగా పరిగణించి, దేవుడి ఉనికి గురించి మానవ నిర్ణయాలు, పరస్పర వ్యతిరేక రంగాల దృష్ట్యా చూడాలి. ఇది నిరంతరం సాగుతున్న మొత్తం 7 కీలక ప్రతిపాదనలు చేయవచ్చు.

1. గట్టి మతవాది, దేవుణ్ణి గురించి నూరు శాతం చెప్పడం సి.జి.యంగ్ మాటల్లో *'నేను నమ్మను, నాకు తెలుసు'.*
2. బహుశ అంటూనే 100 శాతానికి కొంచెం తక్కువ స్థాయి. *'ఆచరణలో మతవాది. కచ్చితంగా చెప్పలేను. కాని దేవుణ్ణి నమ్ముతాను. ఉన్నాడు అనుకొని జీవిస్తాను.'*
3. 50 శాతం మించి అయినా అంతకు పైబడి కాదు. సాంకేతికంగా అజ్ఞేయవాది. *'కొంచెం మత వాదానికి మొగ్గు నమ్మకంగా చెప్పలేను. కాని దేవుణ్ణి నమ్మడానికే మొగ్గు చూపుతాను'.*
4. 50 శాతం నిష్పాక్షిక అజ్ఞేయవాది. *'దేవుడు ఉన్నాడా లేడా సమంగా ఉన్న అంశం.'*
5. 50 శాతానికి తక్కువ. మరీ తక్కువ కాదు. సాంకేతికంగా అజ్ఞేయవాది. నాస్తికం వైపుకు మొగ్గు. *'దేవుడున్నాడా తెలియదు. సందేహవాదం'లో ఉంటాను.*
6. మరీ శూన్య దిశగా కాకున్నా తక్కువ ఉజ్జాయింపు. *'ఆచరణలో నాస్తికత. చెప్పలేను గాని, దేవుడు అసంభవం. లేడనుకునే జీవనం గడుపుతాను'.*
7. బలీయమైన నాస్తికులు. దేవుడు లేడు. జంగ్ *'ఉన్నాడన్నట్లే'* ఇది కూడా.

7వ దశలో ఎక్కువమంది ఉంటే ఆశ్చర్యమే. కాని పొందిక కోసం, మొదటి దశవారితో కలుపుతాను. 'జంగ్' వలె తగినంత కారణం లేకున్నా నమ్మకాన్ని అట్టిపెట్టుకోవడమన్నమాట. నాస్తికులకు నమ్మకం లేదు. లేదని చెప్పడానికి హేతువు ఒక్కటే చాలదు. అందుకే మొదటి వర్గంలో చాలామంది ఉండగా, 7వ స్థాయిలో శూన్యం కనిపిస్తుంది. నేను 6వ స్థాయిలో ఉన్నాను. 7వ స్థాయికి మొగ్గు చూపుతాను. తోటలో దేవకన్యలున్నారనే విషయమై నేను అజ్ఞేయవాదినే.

తాత్కాలిక అజ్ఞేయవాదం పనిచేస్తుంది. శాశ్వత అజ్ఞేయంలో 50 శాతం ఉన్నా, ఇది సరైనది కాదు. దేవుడున్నాడా లేడా అనే విషయంలో శాశ్వత అజ్ఞేయం ఏమీ చెప్ప జాలదు. కనుక వారు ఉజ్జాయింపు పద్ధతికి రాకూడదు. నీకు ఎర్రగా కనిపించేది, నేను చూచే పచ్చదనమా అంటే, అది 50 శాతం ఉజ్జాయింపులోకి రాదు. ఉజ్జాయింపులోకి ఇమిడే ప్రతిపాదన కాదు. అది. దేవుడి ఉనికి గురించి అటూ ఇటూ చెప్పే వాటిని సమతుల్యంగా పెట్టరాదు.

సాక్ష్యాధారం విషయమై చేస్తున్న దోషాన్ని గురించి బెర్ట్రాండ్ రస్సెల్ చక్కని కథనం వివరించాడు.

(చూడు. Russell, 'Is there a God?' (1952), repr. in Russell 1997b).

*"రుజువు చేసే బాధ్యత సందేహవాదులదని ఛాందసులంటారు. పిడివాదం చేసేవారే రుజువుకు బాధ్యులు. భూమికి అంగారక గ్రహానికి మధ్య ఒక చైనా కప్పు సూర్యుడి చుట్టూ తిరుగుతున్నదంటే, అది శక్తివంతమైన టెలిస్కోపుకు అందనంత చిన్నదంటే, ఎవరూ నిరాధారంగా కొట్టి పారేయజాలరు. నిరాధారం అనలేరు గనుక, దానిని సందేహించడం సహించరానిది. అన కూడదు. అలాంటప్పుడు నేను అర్థం లేకుండా మాట్లాడుతున్నాననవచ్చు. అలాంటి టీ కప్పు గురించి ప్రాచీన గ్రంథాలలో ఉన్నదని, ఆదివారం మత బడుల్లో అది పవిత్రమని బోధించారని, పిల్లలకు బాగా నూరిపోశారని అలాంటప్పుడు దాని ఉనికిని సందేహించడం వెర్రిగా తలపోస్తారు. సందేహవాదిని మానసిక చికిత్సల వైద్యుడి దగ్గరకు పంపుతారు. లోగడైతే మత ఉరికంబాలెక్కించేవారే."*

నాకు తెలిసినంతవరకూ అలాంటి టీ కప్పులను ఎవరూ ఆరాధించరు. (2005 జూన్ 5 ఇండిపెండెంట్ పత్రికలో ఒక ఇల్లంత టీ కప్పు నిర్మించిన మత సంస్థ నిర్మాణ పథక నియమాలను ఉల్లంఘించినట్లు మలేసియా అధికారులన్నారు.

(చూడు : BBC News at http://news.bbc.co.uk/2/hi/asia-pacific/4692039.stm.)

గట్టిగా అడిగితే అలా ఆకాశంలో తిరిగే టీ కప్పు లేదంటాం. అయినా మనమంతా టీ కప్పు అజ్ఞేయవాదులమే. ఆచరణలో అజ్ఞేయం నుండి ఎ-టీపాటిజం వైపుకు సాగిపోతాం.

ఒక యూదు మిత్రుడు పవిత్ర దినం పాటిస్తూ, యూదు ఆచారాన్ని అనుసరిస్తూ, తన వారి పద్ధతుల పట్ల ఆదరణతో "వనకన్య అజ్ఞేయవాది" వలె ఉన్నానన్నాడు. వనకన్య దేవత ఎంత సంభవమో దేవుడూ అంతేనన్నాడు. అలాంటి సంభవాల్ని ఏమనలేం. వనైక్య దేవత నాస్తికతలో అజ్ఞేయవాది అయ్యాడు. రస్సెల్ పేర్కొన్న టీ కప్పు వస్తువుల అనంత సంఖ్యతో పోలినది. అది ఊహించవచ్చు. కాదనలేం.

మదర్ గూస్‌లో నమ్మకం లేనట్లే దేవుడిలో నమ్మకం లేదని సుప్రసిద్ధ అమెరికా లాయర్ క్లారెన్స్ డారో అన్నారు. ఆండ్రూముల్లర్ (జర్నలిస్ట్) చెబుతూ ప్రపంచం రాంబస్ ఆకారంలో ఉన్నదనీ, ఎస్మరాల్డా, కీత్‌ల వంటి పీతల ద్వారా జనించిందంటే ఎలా ఉంటుందో, అలాగే ఒక మతాన్ని అనుసరించడం కూడా అన్నడు.

(చూడు. An argument with Sir Iqbal 2006 April 2 Indipendent on Sunday 12-16 Sunday review)

*"ఊహాజనిత యూనికాన్ అనే జంతువు తాత్విక్ అభిమానం వంటిది. అలాంటిది లేదని రుజువు పరచడానికి కేంప్ క్వెస్ట్‌లో పిల్లలు ప్రయత్నిస్తున్నారు. (అమెరికా పిల్లల కేంప్‌లు మతపరంగా ఉండగా, కేంటకీలో ఎడ్విన్, హెలెన్ కాగిన్ స్థాపించిన కేంప్ క్వెస్ట్ భిన్నంగా ఉన్నది. దీనిని సెక్యులర్ మానవ వాదులు నడుపుతారు. పిల్లల్ని వారంతట వారే సందేహవాదులుగా ఆలోచించడానికి ప్రోత్సహిస్తారు. స్కూళ్ళ వెలుపల ఆటపాటలు నిర్వహిస్తారు. ఇలాంటివి ఇంకా టెన్నిస్, మిన్నిసోటా మిషిగన్, ఓహైవో, కెనడాలలో వచ్చాయి."*

ప్రస్తుతం ఇంటర్నెట్‌లో ఎహోవా దేవుడువలె, స్పగెటి దయ్యం బహుళ ప్రచారంలో ఉంది.

(న్యూయార్క్ టైమ్స్ 2005 ఆగస్ట్ 29 2006 హేండర్సన్ కూడా చూడవచ్చు)

గాస్పెల్ ఆఫ్ ది ఫ్లయింగ్ స్పగెటి మాన్‌స్టర్ పుస్తకం వచ్చింది. ఇది బహుళ ప్రచారమైంది. (2006 హేండర్సన్) అది నిజం కాదని తెలిసే, చదవడం దేనికి? అందుకే నేనింకా దాని జోలికి పోలేదు. ఫ్లయింగ్ స్పగెటి మాన్‌స్టర్ పేరిట మత శాఖల్లో చీలిక వచ్చింది.

(చూడు : http://www.lulu.com/content/267888)

ఇవన్నీ నిజం కాదనే రుజువు లేదు. అయితే ఈ ప్రతిపాదనలు అయితే ఈ ప్రతిపాదనలు ఉనికిలో లేని వాటితో సమానం అని ఎవరూ భావించడంలేదు. రస్సెల్ ప్రకారం నమ్మకస్తులే రుజువు పరచాలి. నమ్మకం లేనివారికి ఆ బాధ్యత లేదు. టీ పాట్ పట్ల అనుకూల ప్రతికూల వాదనలు సమానస్థాయిలో లేవు.

పరిభ్రమించే టీ కప్పులు, వన దేవకన్యలు రుజువు పరచగలమని ఎవరూ భావించరు. ఎన్నో ఊహలు వస్తుంటాయి. వాటన్నిటినీ రుజువుకు పెట్టే అవసరం లేదు. నన్ను నాస్తికుడివా అని అడిగిన వ్యక్తీ నాస్తికుడే. ఉన్న దేవుళ్ళ జాబితాలో మరొకటి చేరుస్తున్నారంతే.

యూనికార్న్ జంతువులు, వనదేవతలు, గ్రీక్, రోమన్, ఈజిప్టు దేవుళ్ళు గురించి నేడు పట్టించుకోనక్కరలేదు. అబ్రహాం దేవుణ్ణి పట్టించుకోవాలి. ఇంకా

చాలామంది మనతోటి వాళ్ళు ఈ దేవుడున్నాడంటున్నారు. దేవుడు లేడని రుజువు పరచలేం. దేవుడి ఉనికిని కాదనగలమా అనిగాక, ఉనికి ఉజ్జాయింపుగానైనా సమంజసమా అనేది ముఖ్యం. దేవుణ్ణి రుజువు పరచడం పరచలేకపోవడం విషయమై, 50 శాతం బహుశ ఉండి ఉండవచ్చుననేది పరిశీలించాలి.

## తీర్పు

నిష్పాక్షిక అజ్ఞేయవాదం వైపుకు థామస్ హగ్సలీ మొగ్గు చూపినట్లే, మత వాదులు అందుకు భిన్నంగా, వారి కారణాలతో వెనక్కు వంగుతున్నారు. మతవాది అలిస్టర్ మక్‌గ్రత్ "*డాకిన్స్ గాడ్; జీన్స్, మెమిన్ అండ్ ది ఆరిజన్ ఆఫ్ లైఫ్*"లో ఈ విషయంపై కేంద్రీకరించారు. నా శాస్త్రీయ రచనలు చాలా చక్కగా వివరించి, చివరకు దేవుడి ఉనికిని కాదని రుజువుపరచలేమన్నాడు. ఆయన రచన వివరంగా చదువుతూ, మార్జిన్‌లో టీ కప్పు అని వ్యాఖ్యానిస్తూ పోయాను. టి.హెచ్.హక్సలీని తలచుకుంటూ మగ్‌రత్ ఇలా అన్నాడు : "*మతవాదులు నాస్తికులు తగిన సాక్ష్యాధారాలు లేకుండా అసంబద్ధ ప్రకటనలు చేయడంతో విసుగెత్తిన హక్సలీ శాస్త్రీయ పద్ధతిలో దేవుడి విషయం తేల్చమన్నాడు.*"

స్టీఫెన్ జె గౌల్డ్‌ను కూడా మగ్‌రత్ ఉదహరించాడు.

'దేవుడి స్వభావం గురించి సైన్స్ నిర్ణయించలేదని నా సహచరులకు మళ్ళీ మళ్ళీ చెబుతున్నాను. దేవుడి ఉనికి ఔననలేం, కాదనలేం. శాస్త్రవేత్తలుగా యీ విషయాన్ని చెప్పజాలం. గౌల్డ్ బెదిరింపు వ్యాఖ్యల మాట అలా ఉంచి, దేవుడి విషయాన్ని సైంటిస్టులుగా ఎందుకు వ్యాఖ్యానించకూడదు ? రస్సెల్ టీ కప్పు, ఫ్లయింగ్ స్పగెటి దయ్యం శాస్త్రీయ పరిధికి అందనివా? విశ్వాన్ని పర్యవేక్షించేవాడున్నప్పుడూ, లేనప్పుడూ భిన్నంగా ఉంటాయి. అది శాస్త్రీయ చర్చ ఎందుకు కారాదు?

గౌల్డ్ తన రాక్స్ ఆఫ్ ఏజెస్ పుస్తకంలో నోమా అనే పదాన్ని సృష్టించి వాదించాడు.'

"*ప్రాపంచిక పరిధిని శాస్త్రీయ వల ఆవరిస్తుంది. విశ్వంలో ఏముంది అనేది వాస్తవికత విషయం. అలా ఎందుకు పనిచేస్తున్నది అనేది సిద్ధాంతం. మతపరమైన వలలో పరమార్థం, నైతిక విలువలు ఉన్నాయి.*

*ఈ రెండూ అన్ని విషయాలూ విచారణలోకి తీసుకోవు. ప్రాచీన శిలలు గురించి శాస్త్రం పరిశీలిస్తుంది. యుగాలను మతం స్వీకరిస్తుంది. స్వర్గాలు ఎలా ఉంటాయో (ఆకాశం) సైన్స్ చెబుతుంది. స్వర్గానికి పోవడం ఎలాగో మతం చెబుతుంది.*"

కొంచెం ఆలోచిస్తే, ఇది దారుణమైన వివరణ. ఏమిటా పారమార్థికాలు. మతం చెప్పే పరమ సత్యాలు ? సైన్స్ దూరంగా జరిగే సత్యాలు?

కేంబ్రిడ్జిలో ఖగోళ శాస్త్రజ్ఞుడు మార్టిన్ రీస్ *అవర్ కాస్మిక్ హెబిటేట్*లో వీటికి తగిన సమాధానాలిచ్చాడు. '*ఏదైనా ఉనికిలో ఎందుకున్నది? విశ్వంలో* వాస్తవానికి ప్రాణం పోసిందేది ? అవి సైన్స్ వెలుపలి అంశాలు. తత్వానికి మతానికి చెందినవి.' శాస్త్రానికి అందని ఈ అంశాలు మతానికీ అందవంటాను. (మత శాస్త్రజ్ఞులను తమతో కలిపేసినందుకు తత్వ శాస్త్రజ్ఞులు మార్టిన్ రీస్‌ను ఏమంటారో మరి) మత శాస్త్రజ్ఞుల పరిధి ఏమిటి ? ఆక్స్‌ఫర్డ్ కళాశాల వార్డన్ ఇలా వ్యాఖ్యానించాడు. ఒక యువ మత వేత్త జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు దరఖాస్తు పెట్టాడు. క్రైస్తవ మతంపై అతడు సిద్ధాంత వ్యాసంలో అన్న మాటలతో వార్డన్ రెచ్చిపోయి, '*అదొక పరిశీలనార్హ అంశమా*' అన్నాడు.

విశ్వంలో లోతుపాతుల గురించి శాస్త్రజ్ఞులు పరిశీలించలేని అంశాలు మతస్తులు చూడగలరా? ఆక్స్‌ఫర్డ్ ఖగోళ శాస్త్రజ్ఞుడికి ఈ ప్రశ్నలు వేయగా, 'మనం సైన్స్ పరిధి దాటి పోతున్నాం. వాటిని క్రైస్తవ పురోహితుడికి వదిలేయాల్సిందే' అన్నాడు. క్రైస్తవ చాప్లిన్‌కు దేనికి, తోటమాలికో వంటవాడికో వదిలేయొచ్చుగా!

మతస్తుల కోర్కెలపట్ల శాస్త్రజ్ఞులు ఇంత గౌరవం చూపాల్సిన పనేమిటి? సైంటిస్టులు చెప్పలేనివాటికి మతస్తులు ఎలా అర్హులు.

శాస్త్రం, ఎలా అనే ప్రశ్నలకు మతం ఎందుకు అనే వాటికి సమాధానం చెబుతుందనేది పాత పద్ధతి.

ఏమిటి అనే ప్రశ్న ఏమిటసలు ? ఎందుకు అనేవి చాలా వాక్యాలలో ఉంటుంది. యూనికార్న్ జంతువులు అలా బల్లపరుపుగా ఎందుకుంటాయి? నైరూప్య చిత్రం రంగేమిటి ? ఆశ యొక్క వాసనేమిటి ? ప్రశ్నను వాక్యంలో పొందుపరిస్తే సరా! అంతమాత్రాన అది అర్థవంతమైనదనీ, మనం పట్టించుకోవాలనుకోరాదు. ప్రశ్న నిజంగా ఉన్నా, సైన్స్ చెప్పలేనది మతం చెప్పగలదనడం అర్థం లేని మాట.

కొన్ని ప్రశ్నలు సైన్స్ పరిధికి మించినవి కావచ్చు. అగాధంలో నుండి క్వాంటం సిద్ధాంతం సైన్స్ తలుపులు తడుతున్నది.

కొన్ని ప్రశ్నలు సైన్స్ పరిధికి మించినవి కావచ్చు. అగాధంలో నుండి క్వాంటం సిద్ధాంతం సైన్స్ తలుపులు తడుతున్నది.

పరమార్థ ప్రశ్నకు సైన్స్ జవాబివ్వకపోతే, మతం ఇవ్వగలదనుకోవడం కూడదు. సైన్స్‌కు ఇంకా అందని వాటికి మతం జవాబివ్వగలదని నిజంగా ఆక్స్‌ఫర్డ్ కేంబ్రిడ్జి శాస్త్రవేత్తలు భావించారనుకోను. మర్యాదకోసం మరలా అంటున్నారంతే. మతవాదులు చెప్పగల అర్హమైన అంశం ఏదీ లేదు. ఎవరూ సమాధానం చెప్పలేని ప్రశ్నలు వారి ముందుంచి చూస్తేసరి. కాని అలా చేయాలని నేననుకోవడం లేదు. మతశాస్త్రం ఒక పరిగణనాంశమే కాదు. (బైబిల్ చరిత్ర, సాహిత్యం అంటే అది వేరు).

నైతిక విషయాలలో సైన్స్ మనకు సలహాలిస్తుందనుకోవడం లేదు. ఏది మంచి ఏది చెడు అనేది మతం మనకు చెప్పాలని గౌల్డ్ (Gould) భావిస్తున్నాడా? మానవ వివేచనకు మతం ఇవ్వగలిగిందేమీ లేదంటే, మతానికి స్వేచ్ఛగా లైసెన్స్ ఇచ్చి, మనం ఏం చేయాలో చెప్పమని భావించరాదు. ఇంతకూ ఏ మతం ? మనం పెరిగిన మతమా? బైబిల్‌లో ఏ భాగాన్ని స్వీకరిద్దాం ? వాటిలో ఏకాభిప్రాయం లేదు. ఏ ప్రయోగంలో చూచినా కొన్ని ఘోరమైనవి. వ్యభిచారానికి మరణశిక్ష, సెలవునాడు కట్టెలు ఏరినందుకు, తల్లిదండ్రులను అదుపులో పెట్టినందుకు చావు తీర్పు బైబిల్‌లో ఉందని ఎందరు చదివి పట్టించుకున్నారు ? బైబిల్‌లో Deuteronomy and Leviticus అధ్యాయాలు వివేచనాత్ములు తృణీకరిస్తారు. అలా చేస్తే, ఏ మత నైతిక విలువలు ఆమోదించాలి ? ప్రపంచ మతాలన్నిటినీ చూచి మనకు అనుకూలమైంది ఎంపిక చేసుకోవాలా? అయితే ఏ ప్రమాణం ప్రకారం ? పురోహిత వర్గాలతో నిమిత్తం లేకుండా సూటిగా మతం లేని నీతికి పోవచ్చుగా ?

రాక్స్ ఆఫ్ ఏజెస్‌లో గౌల్డ్ రాసిందంతా ఆయన నమ్మింది కాదు. శత్రువు బలీయంగా ఉన్నప్పుడు, అర్హత లేకున్నా కొంత అవకాశం ఇవ్వడానికి వెనక్కు తగ్గుతాం. అదే గౌల్డ్ చేసింది. దేవుడి ఉనికి గురించి సైన్స్ చెప్పేదేమీ లేదని అతడి ఉద్దేశ్యం. సైంటిస్టులుగా దేవుడి ఉనికి ఔనని కాదని చెప్పజాలం అన్నాడు. ఇది శాశ్వత అజ్ఞేయవాదం. ఈ విషయంలో ఉజ్జాయింపు వాదం. ఈ విషయంలో ఉజ్జాయింపు నిర్ణయాలు కూడా కుదరవంటున్నాడు సైన్స్ పరంగా ఇది మంత్రంవలె అనేకమంది ఉచ్ఛరిస్తున్నా, నా దృష్టిలో ఇది అజ్ఞేయవాద పేదరికమే. గౌల్డ్ నిష్పాక్షిక అజ్ఞేయవాది కాదు. ఆయన నాస్తికుడు. దేవుడున్నాడనే విషయమై ఎలా నిర్ణయానికి వచ్చాడు ?

దేవుడి ప్రతిపాదనబట్టి మన వాస్తవ ప్రపంచంలో అలౌకికంగా ఉన్నదని, విశ్వాన్ని వివేచనాత్మకుడెవరో సృష్టించారనే ధోరణి ఉన్నది. అద్భుతాలతో లోకంలో జోక్యం చేసుకుంటాడంటున్నారు. మార్చడానికి వీల్లేని నియమాలలో తాత్కాలిక మార్పులు చేస్తారని అర్థం. బ్రిటన్‌లో ప్రముఖ మతవాది రిచర్డ్ స్విన్ బర్న్ *'ఈజ్ దేర్ ఎ గాడ్'* అనే పుస్తకంలో ఇలా రాశాడు.

> *"దేవుణ్ణి గురించి మతవాది ఏమంటున్నాడంటే, సృష్టి, లయ, విధ్వంసశక్తి అతడికి ఉన్నది. వస్తువుల్ని ఎలాగైనా కదిలించగలడు. కెప్లర్ పేర్కొన్న ధోరణిలో గ్రహాల్ని అతడే కదిలిస్తున్నాడు. గన్ పౌడర్ పేలేటట్లు చేస్తున్నాడు. గ్రహాల్ని వేరే విధంగానూ మార్చగలడు. రసాయనికాలు పేల్చగలడు. పేలకుండానూ చేయగలడు. ప్రకృతి నియమాలకు దేవుడు లోబడడు. వాటిని అతడే సృష్టిస్తాడు.*

కావాలనుకుంటే వాటిని మార్చగలడు. ఆపగలడు."

అంత సులభం అన్నమాట ! ఇది నోమా పద్ధతి కాదు. విశ్వం అలౌకికంగా వివేచన పథకంలో సృష్టి అయినదంతా బయటనుండి నడిపించేదన్నమాట. ఆచరణలో ఇది పరీక్షించడానికి వీల్లేకున్నా, రెండు ప్రతిపాదనలు భిన్నం. మతం చెప్పే కేంద్ర ఉనికి గురించి సైన్స్ మౌనం వహించిందన్నమాట. అతీత వివేచనతో సృష్టి ఉన్నదా లేదా అనేది శాస్త్రీయ పరిధిలోకి వస్తుంది. అది ఆచరణలో లేకున్నా, అంతే విశ్వాస పాత్రుల్ని నమ్మించడానికి మతాలు ఆధారపడుతున్న అద్భుత గాథలు కూడా సైన్స్ పరిధిలోనివే.

జీసస్ తండ్రి మానవుడేనా? అతడు పుట్టినప్పుడు తల్లి కన్యగా ఉందా? ఇవన్నీ ఔను కాదనడానికి శాస్త్రీయ పరిధిలోకి వస్తాయి. లాజరస్ మృత జీవిని జీసస్ బతికించాడా? జీసస్ మళ్ళీ బతికాడా ? శిలువపై వేసిన మూడు రోజులకు తిరిగి వచ్చాడా ? అవన్నీ మనం కనుగొన్నా లేకున్నా, వాటికి సమాధానాలు ఉంటాయి. వీటిని శాస్త్రీయ పంథాలోనే పరిష్కరించగలం. జీవాణువు (డి.ఎన్.ఎ.) పరీక్ష వలన పురావస్తు శాస్త్రజ్ఞులు జీసస్‌కు తండ్రి లేడని తేల్చారనుకోండి. అప్పుడు మతస్తులు ఏమంటారు? శాస్త్రీయ పద్ధతి మతానికి పనికిరాదంటారు. అది తప్పుడు తీర్పు. పారమార్థిక విషయాలు, నైతిక విలువలకే తాము పరిమితం అంటారు. అంటే డి.ఎన్.ఎ. పరీక్షగానీ, శాస్త్రీయ సాక్ష్యం గానీ వారికి పనికిరాదు.

కాని, పొరపాటున శాస్త్రీయ ఆధారం లభించిందా, ఇంకేముంది, గొంతు చించుకుంటారు. దైవం అనే ప్రతిపాదనకు సాక్ష్యం లేదు గనుకనే నోమా పద్ధతి ఉన్నది. ఏమాత్రం తమకు అనుకూలత ఉన్నా మతస్తులు నోమా విధానాన్ని కాదంటారు. మత సమావేశాలకు ఆకర్షించే నిమిత్తం బోధకులు అద్భుత గాథలు వల్లె వేస్తుంటారు. ఈ అద్భుతాలే నమ్మకస్తులకు బాగా తోడ్పడుతున్నాయి. అద్భుతాలన్నీ శాస్త్రీయతకు విరుద్ధం.

తీర్పుల్ని ఒకోసారి అంగీకరిస్తున్న రోమన్ కాథలిక్కులు, సెయింట్ కావడానికి అద్భుతాలే ఆధారంగా ప్రచారం చేస్తున్నది. బెల్జియన్ రాజును సెయింట్ చేయడానికి గర్భస్రావం వ్యతిరేకించడమే కారణం! ఆ రాజు చనిపోయిన తరువాత ఆయన నిజంగా అద్భుత చికిత్సలు చేశాడా అని పరిశోధన సాగుతున్నది. ఇదొక వింత సెయింట్ కేసు. క్రైస్తవ మతంలో కొందరికి ఇది ఇబ్బందికరంగానే ఉంది. అలాంటి వారు ఎందుకు ఆ మతంలో కొనసాగుతారు?

అద్భుతాల గురించి, గౌల్డ్ తీర్పు ఇలా ఉన్నది. అద్భుతాల పేరిట శాస్త్రీయ పరిధిలోకి వచ్చే మతం, గౌల్డ్ సమర్థించే మతం కాదు. అప్పుడు బొడ్డు ఊడి పోతున్నది. అద్భుతాలు లేని మతాన్ని చాలామంది గుర్తించడం లేదు. అద్భుతాలు చేయని దేవుడెందుకు? అంబ్రోస్ బైర్స్ (డెవిల్స్ డిక్షనరీ) ప్రకారం ప్రార్థన అంటే, ఒక్కడు ప్రార్థించినాసరే. విశ్వ నియమాలను మార్చేయమని భావన. ఆటలో దేవుడు గెలిపిస్తాడని నమ్మే ఆటగాళ్ళున్నారు. పార్కింగ్ చోటు ఇతరులకు కాదని తమకు ఇప్పిస్తాడనుకునే భక్తులూ ఉన్నారు. ఇలాంటి మతం ప్రచారంలో ఉంది.

గౌల్డ్ చెప్పిన చోటకు వెళ్ళి చూద్దాం. అద్భుతాలు లేవు. దేవుడితో ఎలాంటి సంబంధం లేదు. భౌతిక నియమాలతో ఆడుకోవడం లేదు. శాస్త్రీయ పరిధిని మించిపోయేది లేదు. తొలుత దేవుడు నక్షత్రాలు, కాలం, భూతాలు, రసాయనం, గ్రహాలు, జీవితం పరిణమించేటట్లు చేసి వదిలేశాడు. ఆ మాత్రం ఎడబాటు సరిపోయినట్లేనా?

కాని అలా జోక్యం చేసుకోని దేవుడు అంత హింసాయుతంగా, భీభత్సంగా లేకున్నా, అదీ శాస్త్రీయ పరిధిలోకి వస్తుంది. విశ్వ ఉనికికి తెలివైన పథకం ఉన్నదనడానికీ, క్రమేణా పరిణమించినదనడానికీ స్పష్టమైన తేడా ఉంది. ఈ రెండింటినీ విడమరచి చూడడం తేలిక కాదు. పారమార్థిక వివేచనాత్మక పథకానికీ, క్రమ పరిణామానికీ దేని స్పష్టత దానికి ఉన్నది.

అవి కలియని తేడాలు. పరిణామంలో క్రమత్వం వివరించేతీరు ఉన్నది. దేవుడి ప్రతిపాదనను చావు దెబ్బ కొట్టింది ఇక్కడే.

# ప్రార్థన పరిశోధనలు

అద్భుతాల పరిశోధనలో ప్రార్థనలు కీలక పాత్ర వహిస్తాయి. జబ్బు చేసిన వారి నుద్దేశించి, ప్రార్థనా స్థలాలలో, ప్రైవేటుగా ప్రార్థనలు చేస్తారు. డార్విన్ బంధువు ఫ్రాన్సిస్ గాల్టన్ రోగుల కోసం చేసే ప్రార్థనల ఫలితాలను శాస్త్రీయంగా పరిశీలించాడు. ఇంగ్లండ్ రాజకుటుంబం కోసం చర్చిలలో ప్రతి ఆదివారం ప్రార్థనలు చేస్తాడు. కేవలం బంధువుల, ఆత్మీయుల ప్రార్థనల కంటె ఇలా అందరూ చేసే ప్రార్థనల వలన రాజకుటుంబం బాగా ఉండాలి. (ఆక్స్‌ఫర్డ్ కళాశాల ఒక వార్డెన్‌ను ఎన్నుకొని, మూడురోజులపాటు ఆయన ఆరోగ్యం కొరకు తాగారు. వార్డెన్ వారికి కృతజ్ఞత చెబుతూ చాలా బాగున్నానన్నాడు).

ఈ విషయాన్ని పరిశీలించిన గాల్టన్, ఆట్టే తేడా లేదన్నాడు. అతడు వ్యగ్యంగా అని ఉండొచ్చు. కొన్ని నేలల్లో పాతిన మొక్కలు తొందరగా ప్రార్థన వలన పెరుగుతాయేమోనని చూస్తే, పెరగలేదు.

రోగులకు ప్రార్థన వలన స్వస్థత చేకూరే విషయమై చొరవ తీసుకొని పరిశోధన చేయాలని బ్రిటన్‌లో మతపరమైన సైంటిస్టు రస్సెల్స్ స్టానర్డ్ ప్రయత్నించాడు. ఆయన ప్రయత్నానికీ టెంపుల్‌టన్ ఫౌండేషన్ డబ్బిచ్చింది.

(చూడు : హెచ్. బెన్సన్ - గుండెకు బైపాస్ చికిత్స చేయించుకున్నవారిపై ప్రార్థనల ప్రభావం అధ్యయనం అమెరికన్ హార్ట్ జర్నల్ 151:4, 2006, 934-42)

అలాంటి పరిశోధనలు నిర్దిష్టంగా చేయాలంటే, తగిన ప్రమాణాలతో, డబల్ బ్లైండ్ విధానంలో సాగించాలి. ప్రార్థనలు స్వీకరించేవారు కొందరు, అసలు ప్రార్థనలు స్వీకరించనివారు మరికొందర్ని ఎంపిక చేయాలి. అటు రోగులకు, ఇటు డాక్టర్లకు, పరిశోధకులకు, ఏ రోగులను ఉద్దేశించి ప్రార్థిస్తున్నారు. అలా లేని రోగులెవరు అనేది రహస్యంగా ఉంచాలి.

ఎవరి నుద్దేశించి ప్రార్థిస్తున్నదీ పేర్ల వరకు పరిశోధకులకు తెలియాలి. పూర్తి పేరు కాకుండా కొంత మేరకే చెప్పాలి. ఆ మాత్రం సంకేతంతో దేవుడు వాళ్ళను ఏ ఆస్పత్రి పడకలలో ఉన్నారో గుర్తించ గలడుగదా !

అలాంటి పరిశోధన వలన తగిన మోతాదులో ఎగతాళి చేయొచ్చు. బాబ్ న్యూహార్ట్ ఈ విషయమై దేవుడిపై ఇలా గొణిగాడు :

*"దేవా, ఏమంటావు ? పరిశోధనల ముఠాలో నేనున్నందున నన్ను నయం చేయలేకపోయావా? నా అత్త చేసిన ప్రార్థన చాల్లేదా ? నా పక్క బెడ్‌లో ఉన్న ఇవాన్స్ సంగతేమిటి? రోజుకు వెయ్యి ప్రార్థనలు అతడి నిమిత్తం చేశారా? ఆయన వెయ్యిమందిని గుర్తు పట్టలేడే! జాన్. ఇ. అనే పేరిట ప్రార్థనలు చేశారా? వారు ప్రార్థన చేసింది జాన్ ఎల్స్ వర్త్ కాదని నీకెలా తెలుసు ? నీ సర్వజ్ఞత వినియోగించి జాన్ .ఇ. అంటే వారు ఉద్దేశించిన వ్యక్తి అని తెలుసుకున్నావా? అయినా, దేవా...*

టెంపుల్‌టన్ ధనం వినియోగించి డా॥ హెర్బర్ట్ బెన్సన్ నాయకత్వాన బోస్టన్‌లో మైండ్-బాడీ సంస్థ పరిశోధన జరిపింది.

ప్రార్థనల వలన వైద్యరంగంలో ప్రభావం కనిపిస్తున్నదని టెంపుల్‌టన్ ఫౌండేషన్ ప్రకటించింది. సందేహవాదులు కాక, ఈ పరిశోధన నమ్మకస్తుల చేతుల్లో పడింది. 1,802 రోగులను ఆరు ఆస్పత్రులలో ఎంపిక చేసి ప్రార్థనా పరిశోధనలు చేశారు. రోగులను 3 ముఠాలు చేశారు. మొదటి వర్గానికి ప్రార్థనలు చేశారు. అది ఆ రోగులకు తెలియదు. 2వ ముఠాకు ప్రార్థనలు లేవు. అది వారికి తెలియదు. 3వ వర్గానికి ప్రార్థనలు చేశారు. అది వారికి తెలుసు. మొదటి రెండు ముఠాల మధ్య ప్రార్థనల ఫలితం, 3వ ముఠాలో మానసిక శారీరక స్థితి పరిశీలించారు.

మిన్నిసోటా, మాసచుసెట్స్, మిస్సోరిలో ప్రార్థనలు జరిపారు. ఇవన్నీ ఆస్పత్రులకు దూరంగా ఉన్నాయి. ఎవరినుద్దేశించి ప్రార్థిస్తున్నదీ వారి పూర్తి పేర్లుగాక సగం పేర్లే ఇచ్చారు. ప్రార్థనలో శస్త్ర చికిత్స జయప్రదంగా జరగాలనీ, త్వరగా అయిపోవాలనీ, వేగంగా కోలుకోవాలనీ, ఎలాంటి చిక్కులు రాకూడదనీ చెప్పారు.

2006 ఏప్రిల్ అమెరికన్ హార్ట్ జర్నల్‌లో ఫలితాలు స్పష్టంగా తెలిపారు. ప్రార్థించిన వారికీ, ప్రార్థనలు చేయని వారికీ తేడా కనిపించలేదు. తమ కోసం ప్రార్థనలు జరిగాయని తెలిసిన వారికీ, అలా తెలియని వారికీ, ఫలితాలు వక్రీకరించాయి. తమ నిమిత్తం ప్రార్థనలు చేస్తున్నారని తెలిసిన వారికి ఇతరుల కంటే చిక్కులు వచ్చాయి. ఈ పథకాన్ని దేవుడు ఒప్పుకోలేదా? తమ కోసం ప్రార్థిస్తున్నారని తెలిసినవారు ఒత్తిడికి లోనయ్యారు. డాక్టర్ ఛార్లస్ బేతియా వ్యాఖ్యానిస్తూ, ప్రార్థనలు చేస్తున్నారంటే, మేమంత అధ్వాన్న ఆరోగ్య స్థితిలో ఉన్నామా అనే సందేహంలో ఆ రోగులు పడ్డారు. టెంపుల్ ఫౌండేషన్ ఇలాంటి ప్రయోగం చేసినందుకు కొందరు కోర్టుకు వెళ్ళి ఉండేవారే!

ఇలాంటి పరిశోధనను మతస్తులు వ్యతిరేకించారు. దీని వలన మతం అపహాస్యం పాలవుతుందని తలపోశారు. ఈ అధ్యయనం విఫలమైన తరువాత ఆక్స్‌ఫర్డ్ మతస్తుడు స్విన్‌బర్న్ వ్యాఖ్యానిస్తూ సరైన కారణాలతో ప్రార్థిస్తేనే దేవుడు ఒప్పుకుంటాడన్నారు.

(చూడు : రిచర్డ్ స్విన్ బర్న్ సైన్స్ అండ్ థియాలజి న్యూస్‌లో 2006 ఏప్రిల్ 7

http://www.stnews.org/commentary-2772.html.)

చదరంగపు ఆటలో ఒకచోట పడాల్సిన పావు మరోచోట పడినట్లు, ఒకరికి బదులు మరొకరికోసం ప్రార్థిస్తే ఫలితం రాలేదనడం డబల్ బ్లైండ్ పరీక్షలు, సరైన కారణం కాదు. అయితే స్విస్ బర్న్ ఈ విషయమై రాస్తూ, దేవుడి సృష్టిలో బాధపడడం సరైనదే అన్నాడు.

> *"సాహసం, ఓర్పు చూపడానికి బాధ చక్కని అవకాశం. ఇతరులు సానుభూతి చూపుతారు. బాధకు ఉపశమనం కలుగుతుంది. బాధపడుతున్నవారికి ఎలాంటి నివారణ ఇవ్వాలో సమాజం ఆలోచిస్తుంది..*
>
> *మన బాధల్ని గురించి మంచి దేవుడు విచారపడతాడు. అందరం ఓపిక వహించాలంటాడు. సానుభూతి, ఔదార్యం కనబరచాలంటాడు. అదే పవిత్ర శీలాన్ని రూపొందిస్తుంది. కొందరు ఇతరులకోసం తగిన నిర్ణయాలు చేయడానికి జబ్బు పడాలి. ఎలా ఉండగలమో నిర్ణయించుకోవడానికి ఈ స్థితి రావాలి. కొందరికి జబ్బు అంత విలువైనది కాదు.*

ఇలాంటి ఆలోచన మతస్తులే చేయగలరు. ఒకసారి స్విన్ బర్న్‌తోనూ, ప్రొఫెసర్ పీటర్ అట్‌కిన్స్‌తోనూ టెలివిజన్‌లో తారసపడ్డాను. సామూహిక హత్యల (హాలోకాస్ట్)కు గురైన యూదులు ధైర్యంగా ఉన్నతంగా మనగలగడానికి అవకాశం ఇచ్చిందని, ఆ చర్యను వెనకేసుకొచ్చాడు. నీవు నరకంలో పడతావని పీటర్ అట్‌కిన్స్ అరిచాడు.

(టెలివిజన్ కార్యక్రమాన్ని ప్రసారం చేయబోయే ముందు కుదించారు. హీరోషిమా గురించి కూడా ది ఎగ్జిస్టెన్స్ ఆఫ్ గాడ్‌లో స్విన్‌బర్న్ ఇలానే వ్యాఖ్యానించాడు. హీరోషిమా బాంబు సందర్భంగా ఒక్కరు తగలబడడంలో ఒకరు తగ్గినా, సాహసానికీ సానుభూతికీ అవకాశం తగ్గేదే 2004 పేజి 264)

దేవుడు తన ఉనికిని నిర్ధారించడానికి హృద్రోగుల బాగోగుల పరిశోధన పద్ధతులకంటె భిన్నమైన విధానాలు అనుసరిస్తాడు. తన ఉనికి నిమిత్తం అనేక అద్భుతాలు చూపుతాడు. ఏమైనా దేవుడి ఉనికికి చాలా సాక్ష్యాలు ఉన్నాయి. అదంతా మితిమీరి మనకు తెలియడం మంచిది కాదు. మత శాస్త్ర ప్రొఫెసర్‌గా ఇటీవల రిచర్డ్ స్విన్‌బర్న్ రిటైర్ ఒక్కడే కాదు. ప్రార్థనల ఫలితం లేదని తెలిస్తే మతస్తులు ఊపిరి పీల్చుకున్నా .....న్యూయార్క్ టైమ్స్‌లో రెవరెండీ రేమాండ్ జె.లారెన్స్ వివరణకు పెద్ద ప్రకటన చేశారు. (చూడు 2006 ఏప్రిల్ 11 న్యూయార్క్ టైమ్స్) బెన్సన్ అధ్యయనం పరిశోధనలు సఫలమైతే వీరు మరో తీరుగా మాట్లాడేవారా? ఇతర మత శాస్త్రజ్ఞులు బహుశా మాట్లాడేవారేమో.

రివరెండ్ లారెన్స్ జ్ఞాపకం పెట్టుకోదగింది "చదువుకున్న భక్తురాలు తన భర్తకు చికిత్స చేసిన డాక్టర్ తప్పుడు వైద్యం చేశాడన్నది. భర్త చనిపోతుండగా, డాక్టర్ ప్రార్థన చేయక పోవడమే ఆ తప్పు."

కొందరు మతవాదులు ఇలాంటి ప్రార్థనా ఫలితాలు అధ్యయనం చేయడం డబ్బుదండగనీ అతిలోక వ్యవహారాలు సైన్స్‌కు అందవని చెబుతారు. కాని ప్రార్థన ఫలితాలు సైన్స్ పరిధిలోనివని టెంపుల్‌టన్ ఫౌండేషన్ గుర్తించింది. డబుల్ బ్లైండ్ పరీక్ష జరిపారు. అందులో ప్రత్యక్ష అనుకూల ఫలితాలు వచ్చి ఉండొచ్చు. అలా జరిగితే, మతవాదులు అప్పుడు కూడా ఫలితాన్ని త్రోసిపుచ్చి, సైన్స్‌కు అందని విషయం అనగలిగేవారా?

ఫలితాలు వ్యతిరేకంగా వచ్చినా, విశ్వాసం గలవారు చలించరు. ప్రార్థనల వ్యవహారాలు సైన్స్‌కు అందవని చెబుతారు. కాని ప్రార్థన ఫలితాలు సైన్స్ పరిధిలోనివని టెంపుల్‌టన్ ఫౌండేషన్ గుర్తించింది. డబుల్ బ్లైండ్ పరీక్ష జరిపారు. అందులో ప్రత్యక్ష అనుకూల ఫలితాలూ వచ్చి ఉండొచ్చు. అలా జరిగితే, మత వాదులు అప్పుడు కూడా ఫలితాన్ని త్రోసిపుచ్చి సైన్స్‌కు అందని విషయం అనగలిగేవారా?

ఫలితాలు వ్యతిరేకంగా వచ్చినా, విశ్వాసంగల వారు చలించరు. ప్రార్థనల వ్యవహారాలు చూసే డైరెక్టర్ బాబ్ బార్త్ ఏమనేవాడంటే -- "అధ్యయనం ఆసక్తి దాయకంగా ఉంది. మేం ఎప్పటి నుండో ప్రార్థనలు చేస్తున్నాం. అది పనిచేస్తున్నది. ఇప్పుడిప్పుడే వాటిని పట్టించుకుని అధ్యయనం చేస్తున్నారు. మనం అనుకున్న ఫలితం వచ్చే వరకు అలా ప్రార్థనలు కొనసాగిస్తూనే ఉంటారు. విశ్వాసం వలన అలా జరుగుతుంది.

## పరిణామ స్కూలు - నైవెల్ ఛాంబర్లీన్ శాఖ

అమెరికాలో ప్రచారంలో ఉన్న సృష్టివాదాన్ని ఎదుర్కోడానికి దేవుడి ప్రతిపాదన సైన్స్‌లో కుదరదనే సైంటిస్టులున్నారు. అమెరికాలో కొన్ని చోట్ల సృష్టివాదానికి అనుకూలంగా, సంఘటిత శక్తులు కొన్ని క్రమపద్ధతిలో దాడి చేస్తున్నాయి. సైంటిస్టులు భయపడడం సహజం. వారి పరిశోధనలకు ప్రభుత్వ నిధులు వస్తాయి. ఎన్నికైన ప్రతినిధులు అజ్ఞానంలో, ఈర్ష్యా ద్వేషాలతో ఉన్న వారికి, కొందరు తెలిసిన ఓటర్లకూ జవాబు దారీ కావాలి కదా!

అలాంటి సన్నివేశంలో నేషనల్ సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ పక్షాన పరిణామాన్ని సమర్థించేవారు తయారయ్యారు. దీనికి సుప్రసిద్ధ యూజిన్ స్కాట్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆమె ఇటీవల ఎవల్యూషన్ - క్రియేషనిజం పుస్తకం రాశారు. మత ప్రాతిపదిక గలవారిని పరిణామంతో సమస్య లేదంటున్న వారినీ, భక్తికి దీనివలన ఇబ్బంది లేదనే వారినీ కూడగడుతున్నారు. ఒక వైపున సృష్టివాదం మతకలహాలను తెస్తున్నది. అంత ఛాందస వాసులు కాని వారికి పరిణామ వాదులు విజ్ఞప్తి చేస్తున్నారు. సైన్స్ వలన భయపడనక్కరలేదని చెప్పదలచారు. మతం చెప్పే వాటితో సైన్స్‌కు నిమిత్తం లేదంటున్నారు.

నెవిల్ ఛాంబర్లిన్ పరిణామ శాఖగా పేర్కొన దగిన వారిలో తాత్వికుడు మైఖల్ రూప్ ఉన్నారు. సృష్టి వాదాన్ని ఈయన ఎదుర్కొంటున్నారు. (చూడు : కోర్టుకేసులు, పుస్తకాలు రూప్ 1982. ప్లేబాయ్ వ్యాసం 2006 ఏప్రిల్).

ఆయన నాస్తికుడుగా పేర్కొంటూనే ప్లేబాయ్‌లో ఇలా రాశారు.)

"మన శత్రువుకు శత్రువు మన మిత్రుడని సైన్స్ అభిమానులు గ్రహించాలి. తరచు పరిణామ వాదులు తోటి వారిని అవమానిస్తారు. సెక్యులర్ పరిణామ వాదులు ఇలా చేస్తున్నారు. సృష్టివాదుల్ని ఎదుర్కొనే బదులు, నాస్తికులు సానుభూతి చూపే క్రైస్తవులపై దాడి చేస్తుంటారు. డార్వినిజాన్ని ఆమోదిస్తూ పోప్ జాన్ పాల్ -2 రాస్తే, అతడు చెప్పేది, ఒకటి చేసేది ఒకటి అంటూ రిచర్డ్ డాకిన్స్ విమర్శించాడు. సైన్స్ గురించి పోప్ ధోరణి చిత్తశుద్ధితో లేదన్నాడు. చిత్తశుద్ధిగల మతవాది అంతకంటె నయం అన్నాడు"

హిట్లర్ పై పోరాటంలో చేబట్టిన ఎత్తుగడను ఇక్కడ పోల్చి చూడొచ్చు. స్టాలిన్ కమ్యూనిజంపట్ల విన్‌స్టన్ చర్చిల్‌కు, ఫ్రాంక్లిన్ రూజ్వెల్టుకు ఇష్టం లేదు. కాని హిట్లర్‌పై పోరాటానికి సోవియట్ యూనియన్‌తో కలసి పోరాడాలన్నారు. సృష్టివాదం పై పోరాడడానికి పరిణామ వాదులంతా అలాగే కలవాలి"

చికాగో జనెటిస్ట్ జర్రీ కోయన్ ఈ విషయంలో రూప్ పై ఇలా రాశాడు.

"పోరాటంలో కీలకాంశాన్ని రూప్ గ్రహించలేదు. ఇది పరిణామం సృష్టివాదానికి పరిమితం కాదు. రిచర్డ్ డాకిన్స్, ఇ. ఓ. విల్సన్‌లకు ఇదంతా

హేతువాదం - మూఢనమ్మకాల మధ్య పోరాట దృష్టే. సైన్స్ ఒక విధమైన హేతువాదం. మతం సర్వసాధారణ మూఢనమ్మకం. అందులో సృష్టివాదం కేవలం మత మూర్ఖత్వంలో ఒక భాగం. సృష్టివాదం లేకున్నా మతం ఉంటుంది. కాని మతం లేకుండా సృష్టివాదం లేదు.''

(ప్లే బాయ్ ఆగస్టు 2006 రూప్‌కు జెర్రీ కోయన్ సమాధానం)

సృష్టివాదులు ఛేంబర్లన్ స్కూలువలె గాక, సైన్ తీర్పును ఒప్పుకోరు. ప్రతిచోటా సృష్టివాదులు వేలు పెడుతున్నారు. ఏ స్థాయికైనా దిగజారి పోరాడుతున్నారు. నాస్తికులుగా ఉన్న పరిణామవాదులపై సృష్టివాద లాయర్లు వెంటబడుతున్నారు. ఇందులో నా పేరు బాగా వాడుతున్నారు. ఇదొక ఎత్తుగడ. జ్యూరిస్టులు కొందరు నాస్తికులు రాక్షసులని, టెర్రరిస్టులతో సమానులని మూర్ఖంగా నమ్మేవారున్నారు. జ్యూరీకి నా పేరు చెప్పి తమ వాదనకు అనుకూలం చేసుకోవడం లాయర్లకు తేలిక. పరిణామ సిద్ధాంత ప్రభావం వలన నాస్తికుడయ్యావా అని అడిగితే, ఔను చెబితే చాలు, లాయర్ తన వాదనకు జ్యూరీని అనుకూలం చేసుకున్నట్లే. న్యాయపరంగా సరైన సమాధానం ఏమంటే.. ''నా మత నమ్మకాలు, నమ్మకం లేక పోవడం, వ్యక్తిగత అంశం. కోర్టుకు సైన్స్‌కు సంబంధం లేని విషయం.

కాని అలా చెప్పలేం. మున్ముందు 4వ అధ్యాయంలో ఇది వివరిస్తాను.

మాడలన్ బంటింగ్, గార్డియన్ జర్నలిస్ట్‌గా రాసిన వ్యాసంలో, రిచర్డ్ డాకిన్స్‌ను ఇచ్చినందుకు ఇంటలిజంట్ డిజైన్ లాబీవారు దేవుడికి ధన్యవాదాలెందుకు చెబుతారో పేర్కొన్నారు.

(మాడలన్ బంటింగ్ - గార్డియన్ 2006 మార్చి 27) మైకల్ రూప్‌ను తప్ప ఆమె మరెవరినీ సంప్రదించినట్లు లేదు. ఆమె వ్యాసాన్ని అతడే రాసి ఉండొచ్చు కూడా.

*(విశ్వశాస్త్రజ్ఞులు తారసిల్లినప్పుడనే శీర్షికతో న్యూయార్క్ టైమ్స్‌లో 2006, జనవరి 22న -- జర్నలిస్ట్ జూడిత్ షులెవిజ్ రాసినది కూడా ఇలాంటిదే. మాస్కో పైకి పోవద్దని యుద్ధ సూత్రంగా జనరల్ మౌంట్‌గొమరి అన్నాడు. బహుశ సైన్స్ జర్నలిజంలో తొలి సూత్రంగా మైఖల్ రూప్‌ను తప్ప కనీసం ఒక్క సైంటిస్టుకైనా ఇంటర్వ్యూ చేయి అనాలి.)*

అంకుల్ రేమస్‌ను ఉదహరిస్తూ డాన్ జెన్నిట్ ఇలా సమాధానమిచ్చాడు.

అమెరికా జనంలో వ్యాపించిన ఆక్రమానికి లొంగిన మాడలన్ బంటింగ్, మైఖల్ రూప్ రచనలు వింతగా ఉన్నాయి. ఇంటలిజంట్ డిజైన్ పక్షానికి రమ్మని రిచర్డ్ డాకిన్స్‌ను విలియం డెంస్కి కోరినప్పుడు, బంటింగ్, రూప్ ఆశలలో చిక్కారు. పరిణామ జీవశాస్త్రం సృష్టికర్తను కాదంటుంది గనుక, సైన్స్ తరగతిలో జీవశాస్త్రం చెప్పడం మతాన్ని రాజ్యాన్ని వేరు చేయాలనే సూత్రానికి విరుద్ధమౌతుంది. కన్యగా, శారీరక శాస్త్రాన్ని కూడా తగినట్లు మలచారనవచ్చు.

(డాన్ డెన్నెట్ 2006 ఏప్రిల్ 4 గార్డియన్) పి.జడ్. మైయర్స్ చక్కగా చేసిన వితరణలు ఈ విషయంలో గమనార్హం.

(http://scienceblogs.com/pharyngula/2006/03/the_dawkinsdennett_boogeyman.php;http://scienceblogs.com/pharyngula/2006/02/our_double_standard.php; http://scienceblogs.com/pharyngula/2006/02/the_rusedennett_feud.php.)

దువ్వుతూ పోయే సహచరులు చిత్తశుద్ధి లేని వారని కాదు. అంతర్గత సంఘర్షణలు ఏమేరకు సమన్వయ పరుస్తున్నారనేది సందేహాస్పదం. శాస్త్రజ్ఞులు ప్రకటిస్తున్న మత విషయాలు ఏ రాజకీయ నేపథ్యంలోనివి అనేది గమనించాలి. దేవుడున్నాడా లేడా అనే విషయంలో అనిశ్చిత వైఖరి తగ్గించాలి. మన అజ్ఞానాన్ని చెక్కి వేయాలి. అక్కడే అజ్ఞేయవాదం సంగతి చూడాలి.

## లిటిల్ గ్రీన్ మెన్

అంతరిక్షంలో టీ కప్పును గురించి కాక, జీవితం ఉందా అని బెర్ట్రాండ్ రస్సెల్ అడిగాడనుకోండి. దీనిని కాదని రుజువు చేయజాలం. కనుక అజ్ఞేయ వాదానికి పోవాలి. కాని ఈ ప్రతిపాదన చులకన కాదు. ఇందులో విపరీతమైన

అసంభవంలేదు. అసంపూర్తి సాక్ష్యంతో ఆసక్తిదాయకంగా వాదించవచ్చు. అనిశ్చిత స్థితి తగ్గించే ఆధారాలు చూపవచ్చు. అంతరిక్షంలో తిరుగాడే టీ కప్పుల్ని చూడడానికి ఖరీదైన టెలిస్కోప్‌లపై ప్రభుత్వం విపరీతంగా వ్యయం చేస్తే ఆగ్రహించే వాళ్ళమే. అంతరిక్షంలో తెలివిగల జీవుల కోసం, వారి నుండి సంకేతాల కోసం రేడియో టెలిస్కోప్‌లపై ఖర్చు చేస్తే అభినందిస్తాం.

అంతరిక్షంలో తెలివిగల జీవులు ఉన్నారా అని పొట్టతో ఆలోచించనని కార్ల్ శాగన్ అనడం అభినందనీయం మన అజ్ఞాన విషయాలు జాబితా వేయడానికి ఏం కావాలి అంచనా వేయొచ్చు. పాల్ డేవిస్ అన్నట్లు డ్రేక్ ఈక్వేషన్‌లో ఉజ్జాయింపులను పోగేసినట్లున్న మాట. విశ్వంలో స్వతంత్రంగా పరిణమించిన నాగరికతల సంఖ్య తెలుసుకోవడానికి అన్నిటినీ ఏడంకెతో హెచ్చించాలి. ఆ ఏడు ఏమిటంటే - నక్షత్రాలు, ప్రతి నక్షత్రానికీ భూమి వంటి గ్రహాలు, ఇంకా తెలియని అలాంటివన్నీ హెచ్చించి చూడాలి. అప్పుడు అజ్ఞేయవాదం పనికొస్తుంది.

1961లో తొలుత రాసినప్పటి కంటె, డ్రేక్ ఈక్వేషన్లు అంతగా స్పష్టత లేనివే. ఆనాడు సూర్య పరిధిలోని గ్రహాలు తెలుసు. జూపిటర్, శని గ్రహాలకు ఉపగ్రహాలున్నాయని తెలుసు. అలా పరిభ్రమించేవి సిద్ధాంత రీత్యా చూచినా, మనం నివశించే చోటు నుండి అవి విడ్డూరమైనవేమీ కావు. మనం ఉన్న సూర్యమండలం ఒక్కటే మనవంటి జీవులతో ఉన్నదనుకుంటున్నారు. మనం ఉన్న చోట విశ్వంలో మధ్యంతర స్థాయిదే.

నేను సాక్ష్యాధారాలతో విశ్వంలో సూర్య మండలాలు పేర్కొంటున్నారు. ఇతర సూర్యమండలాలలో గ్రహాలను ప్రత్యక్షంగా చూచేటంత శక్తివంతంగా మన టెలిస్కోప్‌లు లేవు. నక్షత్రాల చుట్టూ తిరిగే గ్రహాల గురుత్వాకర్షణలు చలనంలో మార్పులు చూపుతున్నాయి. డాప్లర్ షిఫ్ట్‌లు వీటిని తెలుపుతున్నాయి. ముఖ్యంగా గ్రహం పెద్దదైనప్పుడు ఈ మార్పులు తెలుస్తున్నాయి.

147 నక్షత్రాల చుట్టూ 170 గ్రహాలు తిరుగుతున్నట్లు ఇప్పటి సమాచారం చెబుతున్నది. ఈ సంఖ్య ఇంకా పెరగొచ్చు. ఇవి పెద్ద జుపిటర్ వంటివి. అలాంటప్పుడే స్పెక్ట్రోస్కోపులు కనుగొన గలుగుతున్నాయి.

(http:vo.obspm.fr/exoplanetes/encyclo/encycl.html.)

డ్రేక్ ఈక్వేషన్‌లో మరుగుపడిన సంఖ్య నుండి అంచనాలు పెంచగలిగాం. మన అజ్ఞేయవాదం మితంగానైనా సడలింది. ఇతర మండలాలలో జీవనం గురించి ఇంకా అజ్ఞేయవాదం తప్పదు. సైన్స్ క్రమేణా మన అజ్ఞేయ వాదాన్ని చెక్కుతూ పోతుంటుంది. హక్సలీ, గౌల్డ్ మాట అలా ఉంచి, దేవుడి విషయం సైన్స్ వెలుపలిది కాదంటాను. అజ్ఞేయవాదంలోకి సైన్స్ ప్రవేశించగలదు.

దేవుడి ప్రతిపాదనలో అలౌకికం, అతీంద్రియం చేర్చాలి. అంతరిక్షం నుండి స్పెక్ట్రోస్కోప్ సంకేతాలు అందుకున్నప్పుడు, విశ్వంలో జీవులం మనం మాత్రమే కాదనవచ్చు. అయితే ఎలాంటి సంకేతం వస్తే, తెలివిగల జీవులున్నట్లో చెప్పలేం. అంతరిక్ష జీవులకు మన ఉనికి తెలియపరచేటందుకు ఏం చేయాలి? 1967లో జోసిలిన్ బెల్‌బర్నెల్ పల్సార్ కనుగొన్నారు. దీనికి లిటిల్ గ్రీన్ మెన్ పేరుపెట్టారు. ఈ సంకేతాలు సెకండ్‌కు 1.33 నిర్దుష్టతలో కనుగొని, పేరు పెట్టిందామె. ఆ తరువాత ఆమె మరోపల్సర్ కనుగొన్నది. అయితే ఈ ప్రకంపన ధ్వనులు విశ్వంలో అనేక తీరులుగా ఉండొచ్చు. ఇప్పటికీ మన గలాక్సీలో వెయ్యికి పైగా పల్సార్‌లు తెలుసుకున్నారు. ఓడరేవు దీప స్థంభం వలె న్యూట్రాన్ నక్షత్రం నుండి వచ్చే రేడియో ఎనర్జీ ప్రకంపనాలని తెలుస్తున్నది. నక్షత్రాల పరిభ్రమణ సెకండ్లలో గమనించడం విశేషం. (మన ఒకరోజు 1.33 సెకండ్లయితే ఎలాగుంటుందో ఊహించండి) న్యూట్రాన్ నక్షత్రాలు ఆశ్చర్యం గొలిపేవిగా ఉన్నాయి. పల్సార్ సంఘటన కేవలం భౌతిక చర్యగా తప్ప. వివేచన సృష్టి కాదనేది తేలింది. అలాగే మనం ఉన్నామని మిగిలిన విశ్వానికి కేవల ప్రకంపనాల వలన తెలియదు. ప్రాథమిక సంఖ్య కేవలం భౌతిక పరంగానే జనించలేదు గనుక, బహుశ అదొక ఆధారంగా తీసుకోవచ్చునంటున్నారు. ఫ్రెడ్ హొయల్ ఎ ఫర్ ఆండ్రోమెడా, కార్ల్ శాగన్ కాంటాక్ట్ వంటి సైన్స్ కథలు చెప్పినట్లే ఉత్తరోత్తరా ఎన్నో సాక్ష్యాధారాలు రావచ్చు. అప్పుడు మనం ఎలా స్పందిస్తాం ? మనకంటె ఎంతో ఆధిక్యతతో సుదూరాల నుండి సంకేతాలు ప్రసారం కావాలి. ఇది ప్రార్థనలను పోలింది. మనకు సంకేతం వచ్చే నాటికి వారి దశ మనకంటె ఎంతో

మించినది కావచ్చు. (వారంతా మటుమాయమైతే తప్ప అది జరగకపోవచ్చు).

మతవాది ఊహించని రీతిలో అంతరిక్షంలో మానవాతీత నాగరిక జీవులు దైవాలవలె ఉండొచ్చు. అంధకార యుగాల్లో ఉన్న వారికి మన నాగరికత ఎలా అతీతశక్తివలె అనిపిస్తుందో, అలానే అంతరిక్ష జీవుల స్థితి మనకూ అనిపించవచ్చు.

లాప్‌టాప్ కంప్యూటర్, మొబైల్ టెలిఫోన్, హైడ్రోజన్ బాంబ్, జంబోజెట్ పట్ల వారెలా స్పందిస్తారో ఊహించండి. ఆర్థర్ సి.క్లార్క్ తన మూడో నియమంలో ఇలా అంటాడు : "మాజిక్ కూ తగినంతగా పెంపొందిన సాంకేతిక జ్ఞానానికీ తేడా లేదు." జీసస్ నీటిపై నడిచినా, నీటిని విడగొట్టి మోసెస్ పయనించినా ఆ కథలు మనకు ఎలాగో మన ప్రాచీనులకు మనం సాధించిన సాంకేతిక జ్ఞానం అలాంటిదే. అలౌకిక సంకేతాలు దేవుళ్ళవంటివి. తుపాకులు, టెలిస్కోప్‌లు, అగ్గిపెట్టెలు, కాలెండర్లు పట్టుకొని గ్రహణాలను నిర్దిష్టంగా చెప్పినప్పుడు మిషనరీలు దేవుళ్ళవలె కనిపించినట్లే, అంతరిక్ష జీవులు మనకు కనిపిస్తారు.

అంతరిక్ష జీవులు దేవుళ్ళు కాకుండా ఎలా పోతారు? వారు మానవాతీతులై, అలౌకికం కాకుండా ఉంటారు ? అదే ముఖ్య విషయం ఈ పుస్తకంలో దేవుళ్ళకూ దేవుళ్ళవలె అనిపించే అంతరిక్ష జీవులకూ తేడా ఉంది. ఇది పరిణామ క్రమంలో వచ్చిన సంక్లిష్టత. మనకు తారసిల్లినప్పుడు దేవుళ్ళవలె అనిపించినా, వారలా మొదలు కాలేదు. డేనియల్ ఎఫ్. గలౌయే కౌంటర్ ఫీట్ వరల్డ్‌లో మనం కంప్యూటర్ సిమ్యులేషన్‌లో, ఆధిక్యతగల నాగరికత ఏర్పాటులో ఉన్నామన్నాడు. ఆ సిమ్యులేటర్స్ ఎక్కడ నుంచైనా రావాలిగా. సాధారణమైన నేపథ్యం లేకుండా సంక్లిష్టమైనవి తలెత్తవు డార్విన్ చెప్పిన పరిణామ తీరులో అవి వచ్చి ఉండాలి. డేనియల్ డెన్నెట్ చేసిన పద ప్రయోగం ప్రకారం నిచ్చెన మెట్ల రీతిలో వచ్చాయి.

(1995 డెన్నెట్ రచన)

దేవుళ్ళన్నీ మాంత్రికాలు. సరైన వివరణ వాటికి లేదు. నిచ్చెన మెట్ల క్రమంలో విశ్లేషణ ఉంది. అదే సహజ ఎంపిక. జీవనాన్ని అతి సాధారణ దశ నుండి అతి సంక్లిష్ట స్థాయికి పరిణమింపజేసింది. అందులోని రామణీయకత, గొప్ప నమూనా మనల్ని దిగ్భ్రాంతి పరుస్తుంది. 4వ అధ్యాయంలో ఇదే ప్రధానాంశం. దేవుడిలో నమ్మకం అవసరం లేదనే ముందు, చరిత్రలో ఈ నమ్మకానికి అనుకూలంగా చెప్పిన వాటిని బృణీకరించడం అవసరం.

# 3

# దేవుడున్నాడనడానికి వాదనలు

మన సంస్థలో మతవాద
ఆచార్యుడికి స్థానం లేదు

-- థామస్ జఫర్సన్

మతవాదులు శతాబ్దాలుగా దేవుడున్నాడనే వాదనలను క్రోడీకరిస్తూ వచ్చారు. వాటికి ఎందరో అనుబంధాలు చేర్చారు. ఇందులో 'ఇంగిత జ్ఞానం' అనే తప్పుడు భావన కూడా ప్రచారం చేశారు.

## థామస్ అక్వినాస్ 'రుజువులు'

థామస్ అక్వినాస్ 13వ శతాబ్దంలో ఇచ్చిన 5 'సాక్ష్యాలు' దేన్నీ రుజువు చేయవు. అతడు ప్రతిభావంతుడైనప్పటికీ అతని వాదనలు మాత్రం శూన్యాలే. మొదటి మూడింటిలో ఒకే అంశాన్ని భిన్న తీరులలో తిప్పి చెప్పాడు. కనుక ఆ మూడింటిని ఒకటిగా భావించవచ్చు. ఇది అనంతంగా సాగిన వాదన. ఒక ప్రశ్నకు మరో ప్రశ్న దారితీస్తూ పోగా ఎక్కడా ఆగకుండా సాగుతూ ఉంటుంది.

1. *కదలకుండా చలించేవాడు.* ముందు కదిలించేవాడు లేకుండా ఏదీ కదలదు. ఇది అనంతంగా సాగే వాదన. దీని నుండి తప్పించుకోవడానికి దేవుడికే సాధ్యం. మొదట కదిలించడానికి ఏదో ఒకటి ఉండాలి. అదే దేవుడు.

2. *కారణరహిత కారణం.* దానంతటదే దేనికీ కారణం ఉండదు. ప్రతి దానికీ ముందు కారణం ఉంటుంది. ఈ వాదన కూడా అనంతంగా సాగుతుంది. మొదటి కారణంతో ఇది ఆగి పోవాలి. దానినే మనం దేవుడు అంటున్నాం.

3. *విశ్వవాదనలు.* ఒకప్పుడు భౌతిక వస్తువులు లేని స్థితి ఉండేది. ఇప్పుడు పదార్థాలు ఉన్నాయి గనుక వాటిని ఉనికిలోకి తెచ్చిన పదార్థ రహితం ఏదో ఉండి ఉండాలి. అదే దేవుడు.

పై వాదనలన్నీ అనంత వాదాలలోకి దారితీసి దేవుడితో అంతమవుతాయి. అయితే దేవుడు ఈ అనంత వాదాలలోకి ఇమడడు అని భావించారు. అలా అనుకున్నప్పటికీ దానికొక పేరు పెట్టినప్పటికీ మనం అంటగట్టే లక్షణాలు దేవుడిలో ఉన్నట్లు చెప్పడం సహేతుకం కాదు. సర్వ శక్తివంతం, సర్వాంతర్యామి, మంచితనం, పథకాన్ని సృష్టించడం, ప్రార్థనలు వినడం, పాపాలు క్షమించడం, అంతర్గత ఆలోచనలు గ్రహించడం దైవ లక్షణాలుగా పేర్కొన్నారు. ఇందులో సర్వశక్తివంతం, సర్వజ్ఞత అనేవి పరస్పర విరుద్ధాలని తార్కికులు చెప్పనే చెప్పారు. దేవుడు సర్వజ్ఞుడైతే తన సర్వశక్తినీ

ఉపయోగించి చరిత్రగతిని మార్చడానికి ఎక్కడ జోక్యం చేసుకోవాలో తెలుసుననన్నమాట. అంటే జోక్యం చేసుకునే విధానాన్ని మార్చలేడు. దీని ప్రకారం సర్వశక్తివంతుడు కాదన్నమాట. ఈ విషయంలో కారెన్ ఒవెన్స్ హాస్యంగా విసురులు విసిరాడు.

సర్వజ్ఞ దేవుడు
భవిష్యత్తును తెలుసుకుంటే
సర్వశక్తివంతుడుగా
తన భవిష్య మనస్సు మార్చకోగలడా ?

పెద్ద పేలుడుతో విశ్వం ఆరంభమైందని లేదా తెలియని ఏదో భౌతిక దృష్టితో ప్రపంచం మొదలైందని ఊహించవచ్చు. దీనిని దేవుడు అనటం వలన ప్రయోజనం లేదు. ఇది దారి తప్పించే పద్ధతి. బంగారాన్ని తీసుకుని చిన్న ముక్కలుగా చేస్తూ పోతే ఏమవుతుంది ? అణువు దగ్గర ఆగిపోతుంది. అతి సూక్ష్మమైన పదార్థంగా మిగిలేదేమిటంటే 79 ప్రోటాన్లు, దానికి కొంచెం పెద్ద పరిమాణంలో న్యూట్రాన్లు వాటి చుట్టూ 79 ఎల్క్ట్రాన్లు ఉంటాయి. బంగారపు అణువుల్లో ఇంకా ముక్కలు చేయాలంటే అందులో బంగారం ఏమీ మిగలదు. ఇది అనంతంగా సాగిపోయే వాదన. థామస్ అక్వినాస్ చెప్పిన నాలుగవ వాదన చూద్దాం.

4. ప్రపంచంలో వస్తువుల మధ్య తేడాలున్నాయి. మంచితనము, సంపూర్ణతలలో తరతమ బేధాలున్నాయి. వీటిని మరొకదానితో పోల్చి చూస్తాం. మానవులలో మంచి చెడ్డలు రెండూ ఉంటాయి. కనుక మంచితనమే ఉన్నది అని అనలేము. ఇందులో సంపూర్ణతకు ఎక్కడో ప్రమాణం ఉండాలి. దానినే దేవుడు అంటున్నాము. ఇది కూడా ఒక వాదనే అంటారా ? మనుషులు కొందరు కంపుకొట్టవచ్చు. కనుక ఇందులో సంపూర్ణతకు ఒక ప్రమాణం ఉంటుందని అదే దేవుడు అనగలమా ? ఇలాగే ఏ ఉదాహరణనైనా తీసుకుని నిర్ధారణకు రావచ్చు.

5. ప్రయోజకతా వాదన లేదా బద్ధకం ఉన్నదనే వాదన. ప్రపంచంలో వస్తువులు, ముఖ్యంగా జీవులు పథకం ప్రకారం ఉన్నాయని చెబుతారు. పథకం లేనిదే ఏదీ లేదంటారు. ఈ పథకం వేసినవాడు దేవుడంటారు. (జామెట్రీలో యూక్లిడియన్ రుజువులు ఈ వాదనలు కనిపిస్తాయి) ఒక బాణం లక్ష్యాన్ని చేరుకోవడానికి పోయే పద్ధతిని అక్వినాల్డ్ చూపాడు. నేడు ప్రయోగిస్తున్న యాంటీఎయిర్‌క్రాఫ్ట్ బహుశా ఇలాంటి వాదనలకు వాడుకోవచ్చు.

పథకం ప్రకారం విశ్వం ఉన్నది అనే వాదన నిర్దిష్టమైనదని నేడు కొందరు వాదిస్తున్నారు. యువకుడుగా డార్విన్ కేంబ్రిడ్జ్‌లో చదువుతూ విలియం పాలే రాసిన నేచురల్ థియాలజీ చదివినప్పుడు పథకం వాదన బాగుందనుకున్నాడు. కానీ పరిణతి చెందిన డార్విన్ వాదనను కొట్టిపారేశాడు. ఛార్లెస్ డార్విన్ ప్రజలలో ఉన్న పథకం నమ్మకాన్ని తిరుగులేకుండా మట్టికరిపించాడు. మనం చూసేది ఏదీ పథకం ప్రకారం సృష్టి అయిందనడానికి ఆధారాలు లేవని డార్విన్ తేల్చి చెప్పాడు. సహజ ఎంపికతో పరిణామం జరిగిందని క్రమేణా అందులో క్లిష్ట దశలు ఏర్పడ్డాయని చూపాడు. ఆ వచ్చిన వాటిలో నాడీ మండలం కూడా పేర్కొనదగినది. సూక్ష్మమైన పురుగులలో సహితం లక్ష్యాన్ని సాధించే ప్రవర్తన కనిపిస్తున్నది. దీనిని గురించి నాలుగో అధ్యాయంలో విపులంగా పరిశీలిద్దాం.

## ఉనికి వాదన
## ముందే ఉన్నాయనే వాదనలు

దేవుడున్నాడనే వాదనలలో ముందే ఉన్న వాదనలు, తరవాత వచ్చాయనే వాదనలు వినిపిస్తున్నాయి. థామస్ అక్వినాస్ చెప్పినవాటిలో తరువాత కనపడ్డాయనే వాదనలే ముఖ్యం, ప్రపంచాన్ని పరిశీలిస్తే ఇవి గ్రహించవచ్చునన్నాడు. ముందే ఉన్నవి అనే వాదనలలో సెయింట్ ఆన్‌స్లెం (Anselm) చేసిన ఉనికి వాదన ప్రముఖమైనది. 1078లో ఇతడు కాంటర్‌బరీలో ఈ వాదన చేశాడు. అప్పటి నుండీ అనేకమంది తాత్వికులు దీనిని భిన్న రూపాలలో చెబుతూ వచ్చారు. తొలుత ఈ వాదన మనుషులను ఉద్దేశించి చేసింది కాదని దేవుడు తన కోసమే అలా చెప్పాడనీ అది ప్రార్థన రూపంలో ఉండేదని అన్‌స్లెం వాదించాడు. అన్‌సెల్మ్ ప్రకారం అంతకంటే గొప్ప జీవి లేనప్పుడు అదే దైవంగా భావించాలన్నారు. నాస్తికుడు కూడా అలాంటి గొప్ప వ్యక్తిని ఊహించవచ్చు. కాని వాస్తవ ప్రపంచంలో అలాంటిది ఉంటుందని అతడు

ఒప్పుకోలేదు. ఈ వాదన ప్రకారం వాస్తవ ప్రపంచంలో లేని జీవి సంపూర్ణ వ్యక్తి కాజాలడు. ఇక్కడ పరస్పర విరుద్ధతతో ఉన్నది. కనుక దేవుడున్నాడు !

పై వాదనను ఆటస్థలంలో మాట్లాడుకునేవారు ఎలా సంభాషిస్తారో చూద్దాం.

'దేవుడున్నాడని నేను రుజువు చేయగలను'

'నువు చేయలేవు'

'సంపూర్ణ వస్తువు సాధ్యమేనని ఊహించు'

'సరే ! అయితే ఏమంటావు ?'

'ఆ సంపూర్ణ వస్తువు నిజమేనా ?'

'వాస్తవంలో ఉందా ?'

'లేదు. అది కేవలం మనసులో ఊహ మాత్రమే'

'ఒకవేళ వాస్తవం అయితే అది సంపూర్ణమై ఉండాలి. సంపూర్ణ వస్తువు ఊహించిన దానికంటే ఉత్తమమై ఉండాలి. కనుక దేవుడున్నాడనమాట. అంటే నాస్తికుడు తెలివిలేనివాడనమాట.'

ఆన్సెలం బైబిలులోని కీర్తనలు 14 ఉదహరించాడు. 'మూర్ఖులు దేవుడు లేడంటాడు' నాస్తికుణ్ణి ఊహించి మూర్ఖుడని పేర్కొన్నాడు.

*మూర్ఖుడి దృష్టా కూడా ఊహించలేని రీతిలో ఏదో ఉన్నదని అనిపిస్తుంది. అలా అనిపించినప్పుడు అతని అర్థం అవుతుంది. అర్థమయ్యేది ఉన్నదనమాట. అర్థం కానిది ఆలోచనలోకి రాదు. కేవలం ఆలోచనలోనే ఉంటే వాస్తవములోనూ దానిని ఊహించవచ్చు. అదే గొప్ప విషయం.*

ఇలాంటి వాదనలు చమత్కార పద్ధతికి పనికొస్తాయేకాని రమణీయమైనవి కావు. కనుక మూర్ఖులు అనే పదాలు వాడటం మంచిది కాదు. బెట్రాండ్ రస్సెల్ మూర్ఖుడేమీ కాదు. ఆసక్తికరంగా అతనిలా అన్నాడు. ఉనికివాదం దోహపూరితమని నచ్చచెప్పటం సులభమే. దోషం ఎక్కడుందో చెప్పటమే కష్టం. యువకుడుగా రస్సెల్ ఇలా అన్నాడు.

*'1894లో ట్రినిటీ వీధిలో నడుస్తూ పోతూంటే ఉనికి వాదం సరైందేనని మెరుపువలే ఆలోచన తట్టింది. అప్పుడు సిగరెట్లు కొనుక్కుందామని వెళ్ళాను. తిరిగి వస్తూ సిగరెట్ పెట్టెని గాలిలోకి విసిరేసి కింద పడకుండా పట్టుకొని ఉనికివాదం సరైనదే అనుకున్నాను.'*

ఉనికివాదం సరైనది అనిపిస్తున్నది అని రస్సెల్ మరణించినా విశ్వాన్ని గురించిన వాదనలు మాటల గారడీ అని ఎందుకనుకోలేదో అర్థం కాదు. జీరో విరుద్ధత్వాలను పరిష్కరించడానికి గ్రీకులు కష్టపడ్డారు. ఒక వ్యక్తి తాబేలుతో పందెం వేసుకొని నడుస్తున్నప్పుడు ఎంత నడిచినా తాబేలు మించి పోలేదని వాదనలో చూపాడు. కాని గ్రీకులు ఈ విరుద్ధత్వాన్ని వివరించడానికి ఉత్తరోత్తరా గణిత శాస్త్రజ్ఞులపై ఆధారపడ్డాడు. అలాగే రస్సెల్ ఉనికి వాదనలో వివరణ చేయగల సమర్థుడు. అన్సెల్మ్ వలె అతడు తగిన శ్రద్ధ వహించకపోవడం ఆశ్చర్యకరమే. రస్సెల్ అతిశయోక్తితో కూడిన మార్పులు తార్కికంగా చూస్తే నిస్పృహ చెందే అవకాశాలు అతడిలో ఉన్నాయి. (ఆంథొనీ ఫ్లూ తాత్వికులలో ఇలాంటి పోలికలు కనిపిస్తాయి. వృద్ధాప్యంలో ఇతడు దైవంలో నమ్మకం చూపాడు. రస్సెల్ గొప్ప తాత్త్వికుడు, నోబెల్ బహుమతి గ్రహీత. ఆంథొనీకి బహుశ టెంపుల్టన్ బహుమతి లభించేదేమో. 2006లో ఆంథొనీకి ఫిలిప్ జాన్సన్ అవార్డు లభించింది. విశ్వంలో తెలివైన పథకం ఉన్నదని నమ్మినందుకు ఫిలిప్ జాన్సన్‌కు అవార్డు ఇచ్చాడు. బైబిల్ సంస్థవారు ఈ బహుమతిని ప్రసాదించారు. తనను వాడుకుంటున్నట్టు ఆంథొనీ గ్రహించాడో లేదో తెలియదు. విక్టర్ స్టెంగర్ ఈ విషయాన్ని ఫ్రీ ఇంక్వరీ పత్రికలో రాశాడు. 2, 2005, పేజి 17-18 ఫ్రీ ఇంక్వరీ పత్రిక 25లో చూడండి). 1946లో ఉనికి వాదన గురించి రస్సెల్ ఇలా రాశాడు.

*'మన ఆలోచనలకు బయట ఏదో ఉన్నదని మనం ఊహించగలమా ? తాత్త్వికులు అవునని సమాధానం చెప్పవచ్చు. పరిశీలించే బదులు ఆలోచించడం ద్వారా తాత్త్వికులు ఇలా చేస్తారు. అంటే ఆలోచనకు వాస్తవానికి వాదనేముందని వారు అనుకుంటున్నారనమాట. లేదంటే లేదు.'*

వాస్తవ ప్రపంచానికి మించి నిర్ధారణ చేసుకుంటూ పోతే సరైన దారికి చేరలేదు. తాత్త్వికుడు కాకుండా సైంటిస్టుగా ఉంటే ఈ ధోరణి చూపుతాము అనుకుంటారు. ఉనికి వాదాన్ని అనుకూల ప్రతికూల ధోరణిలో శతాబ్దాలుగా తాత్త్వికులు స్వీకరించారు. జె. ఎల్. మాకీ నాస్తిక తాత్త్వికులుగా తమ 'ఏ మిరకిల్ ఆఫ్ థీఇజమ్' చర్చ చేశాడు.

ఇంగిత జ్ఞానం ప్రమాణంగా తీసుకోకుండా ఉన్న తాత్త్వికుణ్ణి మనం చూపటం ఒక విశేషంగానే భావించాలి.

డేవిడ్ హ్యూం (1711-76), ఇమాన్యుయేల్ కాంట్ (1724-1804) ఉనికి వాదనలను నిరాకరించాడు. ఆంస్లమ్ ఉనికి వాదనలను ఒక చమత్కారంగా భావించిన కాంట్ ప్రపంచంలో లేనిదానికంటే ఉన్నది అనడానికే అది తోడ్పడిందన్నాడు. దీనినే అమెరికా తత్త్వవేత్త నార్మన్ మాల్కోమ్ ఇలా అన్నాడు 'ఉనికి వాదం సంపూర్ణమైనదనటం విచిత్రం అనిపిస్తుంది. ఇది ఎలాంటిదంటే కట్టబోయే ఇల్లు నిర్దుష్టమైనదని తగిన రక్షణ ఏర్పరిస్తే అలా ఉంటుందని చెప్పినట్లే. లేని ఇంటికంటే రాబోయే ఇల్లు బాగుంటుందనడంలో అర్థం ఏమిటి ? (రిఫరెన్స్ 46) దేవుడు లేడనడానికి ఆస్ట్రేలియా తాత్వికుడు డగ్లెస్ గాస్కిన్ ఇలాంటి వాదనలనే ప్రయోగించాడు.

1. ప్రపంచాన్ని సృష్టించడం అతి గొప్ప సాధన.
2. ఈ సాధనలో అంతర్గత లక్షణం, సృష్టికర్త సామర్థ్యం కనిపిస్తుంది.
3. సృష్టికర్త లోప రహితుడయితే అతడు సాధించిన విషయం ఎంతో మెచ్చుకోదగినదిగా ఉండటం మరో విశేషం.
4. సృష్టికర్త ఉనికిలో లేకపోవడం మరొక పెద్ద లోపం.
5. సృష్టికర్త వలన జనించిందయితే ఉనికిలో లేని వారు అలాంటి సృష్టి చేయడం గొప్ప జీవికే సాధ్యం అనిపిస్తుంది.
6. ఉనికిలో ఉన్న దేవుడు ఉనికిలో లేని జీవికంటే గొప్ప అనీ ఊహించలేరు. కనుక
7. దేవుడు లేడు.

దీనినిబట్టి దేవుడు లేడనడానికి గాస్కింగ్ రుజువులేమీ చూపలేదు. ఉన్నాడనడానికి ఆన్స్లెం రుజువు చూపలేదు. కాగా, గాస్కింగ్ కావాలని సరసాలాడాడు. దేవుడున్నాడా లేడా అనే విషయం తార్కికంగా తేల్చలేని విషయం అని అతడు గ్రహించాడు. ఉనికి అనేది సంపూర్ణతకు చిహ్నంగా ఉండడంలేదు. ఎప్పుడో నాకు గుర్తులేదు కాని కొందరు మతవాదులు, తాత్వికులు ఉనికి వాదాన్ని అడ్డం పెట్టుకొని పందులు ఎగరగలవని వాదించారట. నేను చెప్పేది తప్పని అనడానికి మోడల్ తర్కాన్ని వారు ఆసరాగా తీసుకున్నారు.

ఆల్డస్ హక్సలీ తన పాయింట్ కౌంటర్ పాయింట్ పుస్తకంలో ఒక వృద్ధుడు దేవుడు ఉనికిని నిర్ధారించడానికి గణిత సాక్ష్యాన్ని చూపాడు.

18వ శతాబ్దంలో దేవుడి ఉనికిని గురించి విజ్ఞాన సర్వస్వ రచయిత డిడొరో, స్విస్ గణిత శాస్త్రజ్ఞుడు యూలర్ మధ్య కాథరిన్ చర్చలు ఏర్పాటు చేశారు. యూలర్ తన వాదనలను పకడ్బందీగా చెప్పి, దేవుడున్నాడనడానికి ఆధారాలున్నాయని ఏమంటావో చెప్పు అని సవాలు విసిరాడు. $((a+b^n)/n=x)$ చెప్పలేక డిడొరో విరమించుకున్నాడు. యూలర్ గణిత వాదాన్ని చాలా తెలివిగా వినియోగించుకున్నాడు. అలాగే సైన్స్‌ను అడ్డం పెట్టుకుని ఒక రేడియో ఇంటర్వ్యూలో మతవాది దేవుడి అనుకూల వాదానికి పదార్థం శక్తి సూత్రాన్ని ప్రయోగించాడు. మనందరం పదార్థం, శక్తితో ఉన్నవాళ్ళమే కనుక ఇది శాశ్వత జీవనానికి దారితీయడం లేదా ! అని వాదించాడు. మిల్స్ ఓపికగా, మర్యాదగా సమాధానం చెప్పాడు. మనం చనిపోయినప్పుడు మన శరీరంలోని అణువులు ఏవీ కోల్పోవడం లేదు. కనుక మనం శాశ్వతం. అన్నాడు.

ఇలాంటి అసందర్భ వాదనలను నేను ఎదుర్కోలేదు. అయితే ఇలాంటి రుజువులను ఎన్నింటినో నేను గమనించక పోలేదు. దేవుడున్నాడనడానికి 300 సాక్ష్యాలున్నాయి. జాబితాగా ఇచ్చిన సందర్భాలు లేకపోలేదు. అందులో ఒక అరడజను చమత్కార పూరితమైనవి ఉదాహరిస్తాను.

1. *అసంపూర్ణ విధ్వంస వాదన :* ఒక విమాన ప్రమాదంలో 143 మంది ప్రయాణీకులు సిబ్బంది చనిపోయారు. శరీరం కాలిన ఒక పిల్లవాడు బతికాడు. కనుక దేవుడున్నాడు.
2. *సంభవ ప్రపంచాలు :* విషయాలు మరో తీరుగా ఉంటే వస్తువులు కూడా ఇంకో రకంగా ఉండేవి. అలా అయితే చాలా చెడు జరిగేది. కనుక దేవుడుంటాడు.
3. *ఇచ్ఛాపూరిత వాదనలు :* నేను దేవుడిని నమ్ముతాను. నేను దేవుడిని నమ్ముతాను కనుక దేవుడున్నాడు.
4. *విశ్వాసరాహిత్య వాదనలు :* ప్రపంచంలో అధిక సంఖ్యాకులు క్రైస్తవేతర విశ్వాస రాహిత్యులు. సైతాను కోరినది ఇదే. కనుక దేవుడున్నాడు.
5. *మరణానంతర అనుభవ వాదనలు :* ఒకడు నాస్తికుడిగా చనిపోయాడు. అప్పుడు తన తప్పు గ్రహించాడు. కనుక దేవుడున్నాడు.

6. ఉద్విగ్న వాదనలు : దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడా ? నువ్వు అతణ్ణి ప్రేమించకుండా ఎలా ఉంటావు ? కనుక దేవుడున్నాడు ?
7. *రమణీయవాదనలు :* ఆల్డస్ హక్సలిన్ నవలలో ఒక పాత్రధారుడు దేవుడున్నాడనడానికి ఆధారంగా గ్రామఫోనుపై బీథోవెన్ సంగీతాన్ని వినిపించాడు. వినడానికి ఈ వాదన అంత గొప్పది కాకపోయినా ప్రజా బాహుళ్యానికి చెందిన విషయం ఇది. అలాగే షేక్స్పియర్ గురించి నువ్వేమంటావ్ అనే మాట ఎందరి నోటో విన్నాను. ఇది చాలా సుప్రసిద్ధమైన వాదన. విడమర్చి చూస్తే ఇందులో శూన్యం తప్ప మరేదీ లేదు. బీథోవెన్ సంగీతంలో (క్వార్టెట్) చాలా మహోన్నతమైనది. అలాగే షేక్స్పియర్ గేయాలు కూడా. దేవుడు ఉన్నా లేకపోయినా అవి మహోన్నతమైనవే. వాటివలన దేవుడున్నాడనడానికి ఆధారాలు ఏవీ లభించవు. గొప్ప సంగీతకారుడు మొజార్ట్ మనల్ని మంత్రముగ్ధుల్ని చేస్తే దేవుడి అవసరం ఏమిటి ? అనిపిస్తుంది.

బ్రిటిష్ రేడియో వారి కార్యక్రమంలో డెజర్ట్ ఐలెండ్ డిస్క్స్‌లో నేను అతిథిగా పాల్గొన్నాను. ఒక ఎడారి ద్వీపంలో ఇరుక్కుపోయినప్పుడు వెంట తీసుకెళ్ళిన 8 రికార్డులలో ఏదో ఒకటి ఎంపిక చేసుకోమన్నారు. బాక్ సెయింట్ మాచ్యూ ఫ్యాషన్ నుండి ఎంపిక చేసుకున్నాను. మత విశ్వాసం లేని నీవు మత పూరితమైన సంగీతాన్ని ఎలా ఎంపిక చేశావని రేడియోవారు నన్నడిగారు. వూదరింగ్ హైట్స్‌లో కాటీ, హీట్‌క్లిఫ్ లేరని తెలిసి కూడా ఎట్లా ఆనందిస్తావని అడిగినట్లుంది.

నేను మరో విషయం చెప్పదలచుకున్నాను. వేటికన్‌లో సిస్టిన్ ఛాపల్, రాఫెల్, అనన్సియేషన్‌కు మతాన్ని ప్రస్తావించి చెప్పినా వాటి గొప్పతనం వాటిదే. గొప్ప కళాకారులు సైతం బతుకుతెరువుకి వేతనం చూసుకోక తప్పదు. ఆనాడు మైకెలాంజిలో, రాఫెల్ క్రైస్తవ వాతావరణంలో వారు ఉన్నప్పటికీ అది నిమిత్త మాత్రం. క్రైస్తవ దేవాలయాలు కళాపోషణలు చేయడానికి వాటి సంపద ఉపయోగపడింది. చరిత్ర మరో తీరుగా ఉంటే మైకెలాంజిలోను సైన్సు మ్యూజియంలో పై కప్పు తీర్చి దిద్దడానికి వినియోగిస్తే సిస్టన్ ఛాపల్ వలె ఉత్తేజ పూరితమైనవి చిత్రించేవాడే. బీథోవెన్ సింఫనీ, మొజార్ట్ ఆపెరా ఇప్పుడు వినలేం కదా. అలాగే హేడెన్ ఎవల్యూషన్ ఆడటోరియో లేకపోవడం ఎంత సిగ్గు చేటు. అంతమాత్రాన అతని సృష్టికావ్యం ఆనందించకుండా ఉండలేం కదా! మతం నియమిస్తే షేక్స్పియర్ రాయవలసి వచ్చిందని, నా భార్య నాతో వాదించిందనుకోండి అప్పుడు మనకు హామ్లెంట్, కింగ్‌లియర్, మాకబెత్ వంటి నాటకాలు ఉండేవా? అప్పుడు మనకు ఏం లభించేది. ఊహించండి.

దేవుడి ఉనికికి కళల ఉనికికి జోడిస్తూ వాదన చేస్తే అందులో పస లేదుకానీ నమ్మకస్తుడు అదే సాక్ష్యంగా భావిస్తాడు. అలాంటిదే విశ్వ పథకం కూడా. షూబర్ట్ సంగీత ప్రపంచంలో ఒక అద్భుత సాధన. కన్ను ఎంత గొప్ప అంగమో ఇదీ అలాంటిదే. మేథస్సుకు అవి గొప్ప ప్రాతినిధ్యాలు. నేను చేయలేని పని మరొక మానవుడు సంగీతంలోనూ, సాహిత్యంలోనూ, కళలోనూ ఎలా చేయగలడు ? అనుకోవడం లాంటిదే ఈ వాదన కూడా. పైగా అదంతా దేవుడు చేశాడనడం కూడా ఈ వాదనలో భాగమే.

## వ్యక్తిగత అనుభవ వాదం

నేను చదువుకునే రోజుల్లో మత నమ్మకస్తులైన సహచరులు స్కాట్ ద్వీపాలలో విహారానికి వెళ్ళారు. అందులో ఒకడు పరిణతి చెందిన తెలివిగల వ్యక్తి. అర్థరాత్రి ఏదో సైతాను శబ్దాల వలన అతనూ, అతని ప్రియురాలునూ మేల్కొని నిస్సందేహంగా ఆ శబ్దాలు సైతానువే అనుకున్నారు. ఆ అనుభవం వలన అతడు ఉత్తరోత్తరా పురోహితుడయ్యాడు. ఈ కథను విన్న నేను ఆక్స్‌ఫర్డ్‌లో మా సహచరులకి చెప్పాను. అందులో ఒకతను పక్షి శాస్త్రజ్ఞుడు. వాళ్ళంతా పగలబడి నవ్వారు. దెయ్యపు పక్షి కూతలు ప్రపంచ వ్యాప్తంగా ఇలాంటి భయాలను సృష్టించాయని చెప్పారు.

చాలామంది దేవుళ్ళని నమ్ముతారు. దేవుడి రూపాన్ని చూశామనో దేవతల, కన్యల స్వరూపాల్ని గమనించామనో అంటారు. తమ మనసులో వాళ్ళు మాట్లాడినట్లు ధ్వనించిందంటారు. వ్యక్తిగత అనుభవం అనే వాదన చాలామంది నమ్మకస్తులు గట్టిగా పట్టుకుంటారు. కానీ అన్నిటికంటే బలహీనమైనది ఈ వాదనే. మనస్తత్వ శాస్త్రం ఏమాత్రం తెలిసినా ఇతరులెవ్వరికీ వ్యక్తి అనుభవం నిలబడే వాదన కాదు.

దేవుడ్ని ప్రత్యక్షంగా అనుభవించినట్లు భావిస్తున్నారు కదా ? సరే. కొందరు వ్యక్తులు గులాబీ రంగు ఏనుగును చూశామనవచ్చు. బహుశా నీకది నచ్చకపోవచ్చు. పీటర్ సట్ క్లిఫ్ అనే వ్యక్తికి జీసస్ కనిపించి ఆడవాళ్ళని చంపమన్నాడట. అందుగ్గాను అతణ్ణి జీవితాంతం గదిలో వేశారు. ఇరాక్‌పై దాడి చేయమని జార్జ్‌బుష్‌కి దేవుడు

చెప్పాడట (ఇరక్‌లో మానవ విధ్వంసక ఆయుధాలు లేవని దేవుడు చెప్పినట్లు లేదు) పిచ్చాసుపత్రిలో కొందరు తాము నెపోలియన్ అని, ఛార్లీ ఛాప్లిన్ అనీ, ప్రపంచం తమపై కుట్ర పన్నిందనీ, తమ ఆలోచనలను ఇతరుల బుర్రలో ప్రవేశపెట్టగలమనీ తలపోస్తారు. మనం నవ్వుతాం కానీ వారి నమ్మకాల్ని నిజంగా స్వీకరించం. చాలామంది వాటిని వాస్తవాలని ఒప్పుకోరు. అనేకమంది మత నమ్మకాలను భిన్నంగా స్వీకరిస్తున్నారు గనుక వాటిని ఒప్పుకుంటున్నాం.

శ్యాం హారిస్ తన ది ఎండ్ ఆఫ్ ఫెయిత్‌లో ఇలా రాశాడు :

*'నమ్మకాలున్న జనానికి మనం ఏ పేర్లు పెట్టినా వాటికి హేతుబద్ధమైన సంబంధం లేదు. అందరికీ సాధారణంగా ఉన్న నమ్మకాలయితే వాటిని మతపరమైనవి అంటున్నాం. అలా కాని నమ్మకాలను భ్రమలనీ, పిచ్చనీ, మనోవైకల్యమనీ పిలుస్తున్నాం. సంఖ్యకు బలం ఉన్నది. మన సమాజంలో మన ఆలోచనలు సృష్టికర్త వింటాడని నమ్మకం సాధారణమైపోయింది. కానీ దేవుడు నీతో మాట్లాడుతున్నాడంటే అది పిచ్చిగా అనుకుంటాము. అంటే మత విశ్వాసంలో పిచ్చివాళ్ళు కాదుగానీ అందులో మూర్ఖులు మాత్రం పిచ్చోళ్ళే'*

ఈ భ్రమలు గురించి పదవ అధ్యాయంలో వివరంగా చూద్దాం.

మానవ మెదడు ప్రేరకాలతో ఉంటుంది. బయట ఉన్నది యధాతథంగా మన కళ్ళు మెదడుకు చేర్చవు. కాల గమనంలో జరిగే వాటిని స్పష్టంగా చూపించవు. మన మెదడు ఎప్పటికప్పుడు అధునాతన నమూనాను సృష్టించుకుంటుంది. కంటి నరాల ద్వారా ఈ సృష్టి జరుగుతుంది. కంటి భ్రమలు ఇందుకు నిదర్శనాలు. (ఈ భ్రమలను గురించి రిచర్డ్ గ్రెగరీ అనేక పుస్తకాలలో చర్చించాడు. 1997) భ్రమలకు నెకర్ క్యూబ్ ఒక ఉదాహరణ. మెదడుకు చేరే ఇంద్రియ వస్తువు వాస్తవాన్ని రెండు ప్రత్యామ్నాయ నమూనాలలో చూపిస్తుంది. వాటిలో ఎంపిక చేసుకోవడానికి మెదడుకు ఎలాంటి నిర్దిష్టత లేదు. ఒక నమూనా నుండి మరొక దానికి దాటవేస్తూ ఉంటుంది. ఒక చిత్రాన్ని చూస్తూనే మరొక దానికి దూకుతుంది.

మెదడులోని ఈ ప్రేరణలు ముఖాలు, శబ్దాలు గ్రహించుకుంటుంది. మా ఇంటి కిటికీపై ఐన్‌స్టెయిన్ ముసుగు కనిపిస్తుంటుంది. ముందు నుంచి చూస్తే అది ముఖంవలె ఉంటుంది. వెనక నుంచి చూస్తే స్పష్టంగా ముఖచిత్రమే కనిపిస్తుంది. చూసే వాళ్ళు కదులుతుంటే ఆ ముఖం కూడా కదులుతున్నట్లు అనిపిస్తుంది. మొనాలిసా కళ్ళు మనం ఎటుపోతే అటు మనల్ని చూస్తున్నట్లే అనిపిస్తుంది. లోగడ ఆ దృశ్యాన్ని చూడనివారు దాన్ని చూసి అబ్బుర పడతారు. మెల్లగా తిరుగుతున్న గుండ్రటి బల్లపై ఆ చిత్రాన్ని పెడితే చూస్తున్నప్పుడు మన వైపే గమనిస్తున్నట్లు ఇందుకు భిన్నంగా లోపలివైపు అందుకు భిన్నమైన ధోరణిలో ఉన్నట్లు అనిపిస్తుంది. అంటే ఈ మార్పు ఒకవైపు నుంచి మరొకవైపుకు చలనం చూపిస్తూ భ్రమింప చేస్తుంది. ఇది ఒక అద్భుతమైన భ్రమ. డొల్లవైపు గమనించనప్పుడు ఒక రకంగా, పొడుచుకు వచ్చినవైపు మరొక రకంగా ఉండటం ఈ చిత్రంలో మరొక విశేషం.

అసలేం జరుగుతుంది ? ఇందులో ముసుగు గారడీ ఏమీలేదు. డొల్ల ముసుగులు ఈ భ్రమలను కల్పిస్తాయి. చూచేవారి దృష్ట్యా ఈ విచిత్రాలు జనిస్తాయి. మెదడులోని ప్రేరణలు ముఖంలో కళ్లు, ముక్కు, నోరు ఆయా స్థానాలను అలవాటు పడుతుంది. మెదడు అలవాటు ప్రకారం ముఖంలో ఆయా స్థానాలలో ఏఏ భాగాలు ఉంచాలో వాటిని అట్టిపెడుతుంది. డొల్ల ముసుగు తిరుగుతున్నప్పుడు, పొడుచుకొచ్చిన ముసుగుకి దీనికీ తేడా స్పష్టంగా కనిపిస్తుంది. విమానాశ్రయాలలో తిరుగుతున్న రాడారు డిష్ ఇలాంటి భావనలే కనిపిస్తుంది. రాడారు డిష్‌లో సరైన నమూనాపై దృష్టి సారించేవరకూ తప్పుడు మార్గంలో తిరుగుతున్నట్లు మనకనిపిస్తుంది. ఇది మెదడు సృష్టించుకున్న భ్రమలు.

మెదడుకు ఎంత శక్తి ఉన్నదో చూపడానికి ఈ విషయాలు చెబుతున్నాను. మెదడు దృశ్యాలను, సందర్శనాలను సృష్టించుకోగలదు. ఇందులో దయ్యాలను, దేవతలను, కన్య మేరీ మాతను, చూడడం ఒక క్రీడవంటిది. ఇలాంటిదే వినడం కూడా. మనం ఒక శబ్దాన్ని విన్నప్పుడు యధాతథంగా మెదడుకు చేరదు. దృష్టి వలె శబ్దాన్ని కూడా నిర్మించుకుంటున్న మెదడు ఎప్పటికప్పుడు నరాల ద్వారా చేరవేసి శబ్ద సమాచారాన్ని అధునాతనం చేసుకుంటూ ఉంటుంది. డప్పు మోత ఒకే శబ్దం గానూ అదే క్లారినెట్ వాయిద్యం అయితే మరొక తీరుగానూ తీర్పు ఇస్తుంది. శబ్దాన్ని సమన్వయీకరించే ధోరణి నమ్మిస్తే మెదడు వీటిని విడమర్చి చూచుకోగలదని తెలుస్తుంది. ఇదే విధంగా అచ్చులు, హల్లులు నిర్మించుకోవడంలో మెదడు తన పాత్రను నిర్వహిస్తుంది.

నా చిన్నతనంలో ఒకసారి దయ్యం మాట్లాడినట్లనిపించింది. అదొక పురుష శబ్దం. ప్రార్థన చేస్తున్నట్లుగా ఉన్నది. ఆలకిస్తే మాటలు పవిత్రంగా ఉన్నట్లనిపించింది. పురోహితులు ప్రాచీన గృహాలలో రంధ్రాలను ఏర్పరుస్తారని కథలు విన్నాను. నాకు భయం వేసింది. పడకమీద నుంచి లేచి శబ్దం వచ్చే వైపుకు వెళ్ళాను. దగ్గరకు పోయే కొద్దీ శబ్దం పెద్దదయి, హఠాత్తుగా తలలో ఆగిపోయినట్లనిపించింది. ఏం జరిగిందని పరిశీలించాను. తలుపు సందులో నుండి గాలి వీస్తున్న శబ్దం ఒక పురుష కంఠంవలె వినిపించింది. శబ్దంలో మాటలూ వాక్యాలు వీలైన అవకాశం కూడా మరొకళ్ళకయితే ఉండేదేమో. ఇదే మత పరంగా పెరిగిన వారికైతే గాలి చప్పుళ్ళు ఏ శబ్దాలు సూచించేవో చెప్పలేం.

మరొక సందర్భంలో నున్నని పెద్ద మొహం ఒకటి కిటికీ బయట నుండి చూస్తున్నట్లనిపించింది. దగ్గరకు వెడితే తెర వెనుక అస్పష్టమైన ముఖ కవళికలు ఉన్నాయి. భయపడుతున్న పిల్లలకు ఆ ముఖం కొన్ని కవళికలతో ఉండటం సహజం. 2001 సెప్టెంబరు 11న అమెరికాలో బాంబుకు గురిఅయిన జంట కట్టడాల నుంచి వచ్చిన పొగలో సైతాను ముఖాలు చూసినట్లు కొందరు నమ్మారు. ఈ మూఢ నమ్మకాన్ని సమర్థిస్తూ ఫొటోలు ఇంటర్నెట్‌లో పెట్టి బహుళ ప్రచారం చేశారు కూడా.

మానవ మెదడు అనేక నమూనాలను నిర్మించుకోవడం సహజమే. నిద్దరలో వీటిని కలలు అంటాము. మేల్కొని ఉంటే ఊహ అంటాం. మరీ స్పష్టంగా ఉంటే భ్రాంతి అంటాం. ఊహాత్మక స్నేహితులు ఉన్న పిల్లలు వారు నిజంగా ఉన్నట్లే భావించి చూస్తారు. పదవ అధ్యాయంలో ఈ విషయాన్ని పరిశీలిద్దాం. మనం అంతంత మాత్రం నమ్మే వాళ్ళమయితే భ్రమలను, స్వప్నాలను గుర్తించం. దేవుణ్ణి దయ్యాలను, దేవతలను, చూచినట్లే భావిస్తాం. యవ్వన దశలో కన్య మేరీ మాతను చూచిన తీరు ఇలాంటిదే. అయితే ఇవ్వన్నీ నమ్మకాలకు గట్టి పునాదులేమీ కాదు.

1917లో పోర్చుగల్‌లో 70,000మంది యాత్రికులు ఫాతిమాను చూచినట్లు, ఆకాశంలో సూర్యుడు జనం మీదకి వచ్చి పడుతున్నట్లు మూకుమ్మడిగా భ్రమించారు. ఇది తేలిగ్గా కొట్టి పారేయడానికి కుదరదు. 70,000 మంది ఒకే భ్రమను ఎలా పంచుకున్నారనేది చెప్పటం కష్టం. మిగతా వాటికి సంబంధం లేకుండా ఇలాంటి సంఘటన జరిగిందనడానికి వీలులేదు. కేవలం చూడటమే కాక, సూర్యమండలం అంతా విధ్వంసమైపోతున్నట్లు భావించడం మరీ విడ్డూరం. డేవిడ్ హ్యూమ్ ఇలాంటి అద్భుతాల గురించి చెప్పిన విషయం గమనించాలి. 'అద్భుతాన్ని ప్రమాణీకరించేదేదీ లేదు. ఇందులోని అసత్యాన్ని ఒక అద్భుతంగా భావించడంలోనే నమ్మకం ధ్రువపడుతున్నది.'

మూకుమ్మడిగా ఒక అబద్ధాన్ని నమ్మడంలో, భ్రమించడంలో 70,000 మంది ఒకేసారి ఎలా ఆ స్థితికి చేరారో, అవగాహనకు అందదు. 70,000 మంది సూర్య దృశ్యాన్ని చూచినట్లు చెప్పిన అంశం బహుశ తప్పుడు ధోరణిలో సాగిందేమో. లేదా, వారందరూ ఎండమావిని ఒకేసారి చూచారేమో. (అందరినీ సూర్యుడివైపు చూడమని ఉండొచ్చు.) అయితే కంటి చూపు దృష్ట్యా ఆలా చూడడం కుదిరేపని కాదు. భూమి తన గతి తప్పి పక్కకు పోతున్నట్లు, సూర్య మండలం నశించి పోతున్నట్లు భ్రమించడం కూడా జరుగుతుంటుంది. ఇందులో పోర్చుగల్ ఒక్కటే ఏకాకికాదు.

దేవుళ్ళు, మత సంఘటనల గురించి వ్యక్తిగత అనుభవాలనేవి ఇలాగే ఉంటాయి. ఆ అనుభవం మీకే తటస్థిస్తే నిజమేనని మీరూ భావించవచ్చు. అయితే మీ మాటలు అందరూ నమ్మాలని ఏమీ లేదు. మెదళ్ళు గురించి అది పనిచేసే తీరును గురించి తెలిసిన వారు ఎవరూ అలా నమ్మరు.

## పవిత్రగ్రంథాల వాదన

దేవుణ్ణి నమ్మడానికి పవిత్ర గ్రంథాలను సాక్ష్యంగా చూపేవారున్నారు. సి. ఎస్. లూయిస్ పేరిట చెప్పే వాదనలను బట్టి జీసస్ దేవుడున్నాడంటే అతడు చెప్పేది సరైనది కావాలి. లేదా అతడు అబద్ధాల కోరు, పిచ్చోడు అయి ఉండాలి. జీసస్‌లో దైవత్వం ఉన్నదనడానికి చారిత్రక సాక్ష్యాలు అంతంత మాత్రమే. అది చాలా అసంబద్ధమైనది కూడా జీసస్ ఒక రకంగా చిత్త శుద్ధిగానే పొరబడి ఉండవచ్చు. చాలామంది అలాంటి పొరపాట్లు చేస్తూ ఉంటారు. ఆయనలో దివ్యత్వం ఉన్నదనడానికి చారిత్రక ఆధారాలు మాత్రం లేదు.

ప్రజలు నచ్చ చెప్పడానికి ప్రశ్నలు అడక్కుండా అట్టి పెట్టడానికి కొన్ని రచనలు చేశారు. 'ఎవరు రాశారు ? ఎప్పుడు', 'ఏది రాయాలో వారికి ఎలా తెలిసింది ?', 'వారి కాలంలో మనం ఏమి అవగాహన చేసుకోవాలో తెలిసే రాశారా ?' 'నిష్పక్షపాతంగా పరిశీలించి రాశారా ? లేక పాక్షికంగా రచనలు చేయాలని ఉద్దేశ పూర్వకంగా

చేశారా ?' 19వ శతాబ్దం నుండి మత పండితులు బైబిల్ అంతగా ఆధారపడవలసిన విషయం కాదని అది చారిత్రకమైంది కాదని అభిప్రాయ పడ్డారు. జీసస్ చనిపోయిన తరువాత ఆ రచనలు సాగాయి. పాల్ అనంతరం ఆ అంశాలు బయటికి వచ్చాయి. అందులో జీసస్ జీవితాన్ని గురించి ప్రస్తావన లేదు. ఆనోట ఆనోట వదంతులుగా వచ్చిన విషయాలను తిరగదోడుతూ మత పరమైన ఉద్దేశాలతో రాస్తూ పోయారు.

బెత్లహామ్‌లో జీసస్ పుట్టిన అంశం, అమాయకులను హెరాల్డ్ రాజు ఊచకోత కోయించిన విషయం మతపరమైన అంశాలే. జీసస్ మరణానంతరం రాసిన బైబిల్‌లో అతను ఎక్కడ పుట్టాడో తెలియకుండానే రాశాడు. పాత నిబంధన చెప్పినదాన్ని బట్టి బెత్లహామ్‌లో దేవదూత పుడతారన్నారు (మిక. 5:2) దీనినిబట్టి జాన్ తన రచనల్లో జీసస్ బెత్లహామ్‌లో పుట్టలేదనడం అనుచరులకు ఆశ్చర్యం కలిగించింది. అతడే క్రీస్తు అని కొందరు అనగా, గలిలీ నుండి క్రీస్తు వచ్చాడని మరి కొందరు అంటారు. డేవిడ్‌కు సంతానంగా బెత్లహాం నుండి క్రీస్తు వచ్చాడని వారనుకున్నారు.

మాథ్యూ, లూక్ బెత్లహామ్‌లోనే జీసస్ పుట్టాడని రాశారు. అయితే ఆయన పుట్టుకను వారు భిన్న తీరులుగా చూపారు. మాథ్యూ ప్రకారం మేరీ, జోసెఫ్ బెత్లహాంలోనే ఉన్నారని జీసస్ పుట్టిన తరువాత నజరెత్‌కు వెళ్ళారని, ఈజిప్టుకు తిరిగి వచ్చిన తరువాత హెరాల్డ్ రాజు మారణకాండను తప్పించుకున్నారని, పారిపోయారని రాశారు. లూక్ ఇందుకు భిన్నంగా జీసస్ పుట్టక ముందు మేరీ, జోసెఫ్‌లు నజరత్‌లో ఉన్నారని పేర్కొన్నాడు. భవిష్యవాణి నిజమని చూపడానికి తగిన సమయాలలో వారిని బెత్లహాంలో ఉన్నట్లు రాయవలసి వచ్చింది. సిరియా గవర్నర్‌గా సైరినియస్ ఉనప్పుడు పౌరులంతా పన్నులు చెల్లించే నిమిత్తం వారి నగరాలకు వెళ్ళాలని సీజర్ అగస్టస్ ఉత్తరువులు ఇచ్చాడు. ఆవిధంగా జోసెఫ్ బెత్లహామ్‌కు వెళ్ళవలసి వచ్చింది. ఇదొక చక్కని పరిష్కార మార్గంగా తోచింది. అయితే చారిత్రకంగా మాత్రం ఇది అర్ధ రహితం. ఈ విషయాన్ని ఏ.ఎన్.విల్సన్ తన జీసస్ అనే గ్రంథంలోనూ, రాబిన్ లేన్ ఫాక్స్ తన అనాథరైజ్డ్ వెర్షన్‌లోనూ స్పష్టం చేశారు. మేరీ, జోసెఫ్‌లకు ముందు వెయ్యేళ్ళ క్రితం డేవిడ్ అనే వ్యక్తి, అలాంటి వ్యక్తి అంటూ ఉంటే, జీవించినట్లున్నది. అలాంటి ప్రాచీనుడు ఉన్న నగరానికి జోసెఫ్‌ను వెళ్ళమని రోమన్‌లు ఎందుకన్నారో తెలియదు. జనాభా లెక్కలలో నా పూర్వీకులు విలియం రాజు వరకు ఉంటే నేను ఇంగ్లండులో యాష్మిన్ పట్టణానికి వెళ్ళాలంటే ఎలా ఉంటుందో ఈ వాదన అలా ఉంది. లూక్ పేర్కొన్న పేజీలు, సంఘటనలు చరిత్రకారులు పరిశీలించారు. గవర్నర్ క్విరీనియస్ కాలంలో జనాభాలెక్కలు తీసుకున్న మాట వాస్తవం. అది స్థానికంగా జరిగిందే కాని సీజర్ అగస్టస్ ఉత్తరువుల ప్రకారం సామ్రాజ్యం అంతటలోనూ జరగలేదు. హెరాల్డ్ చనిపోయిన చాలా కాలానికి ఇది జరిగింది. లూక్ కంఠంలో చారిత్రకంగా అసంభవమని పొందిక లేకుండా ఉండదని లేన్ ఫాక్స్ రాశాడు. అయితే మికా భవిష్యవాణిలో చెప్పినట్లు జరిగిందని చూపడానికి లూక్ అలా తిప్పలుపడ్డాడని సానుభూతిగా చెప్పాడు.

ఫ్రీ ఇంక్వరీ అనే ఉత్తమ పత్రికలో దాని సంపాదకుడు టామ్ ఫ్లిన్ 2004 డిసెంబరులో క్రిస్మస్ కథ గురించి పరస్పర విరుద్ధాలు లోపాలు సేకరించి వ్యాసాలుగా ప్రచురించాడు. మాథ్యూ, లూక్ మధ్య భిన్న కథనాలను జాబితాగా ఇచ్చాడు. జీసస్ పుట్టుక గురించి వారు చెప్పిన అంశాలను పరిశీలించాను. (టామ్‌ఫ్లిన్, మాథ్యూ-లూక్ ఫ్రీ ఇంక్వరీ 25:1, 2004, 34-45; రాబర్ట్ జిలూలీ, షెడ్డింగ్ లైట్ ఆన్ ది లైట్ ఆఫ్ ది వల్డ్, ఫ్రీ ఇంక్వరీ 25:1, 2004, 27-30.). ఇతర మతాల నుండి జీసస్ కథనాన్ని అరువు తెచ్చుకుని, తూర్పున తార ఉదయించినట్లు, కన్యకు పుట్టినట్టు, రాజులు బాలుణ్ణి ఆరాధించినట్లు, అద్భుతాలు, సిలువపై కొట్టడం తిరిగి జీవించడం, స్వర్గానికి ఎక్కడం అన్నీ దూరప్రాచ్యం నుండీ స్వీకరించారని రాబర్ట్ జిలూలీ రాశారు. ఫ్లిన్ సూచన ప్రకారం మాథ్యూ భవిష్య వాణిని చూపడానికి తలపెట్టి రాశానన్నాడు. లూక్ క్రైస్తవాన్ని అనుసరించడంలో జంటిల్స్‌ను దృష్టిలో పెట్టుకున్నానన్నాడు. వీరిద్దరి మధ్య ఉన్న వైవిధ్యాలని భక్తులు పట్టించుకోలేదన్నాడు.

జార్జ్ గెర్విన్ రాసినదంతా కొందరు క్రైస్తవులు పెడచెవిని పెట్టారు. కానీ అంతగా చదువుకోని క్రైస్తవులు బైబిలును అక్షరాల నిజమని నమ్మి తమ నమ్మకాలకు ప్రమాణంగా స్వీకరించారు. వారెప్పుడైనా బైబిలు చదివారా ? చదివితే ఈ వైవిధ్యాలు ఎందుకు గమనించరు. డేవిడ్‌రాజు నుండి 28 తరాలు అనంతరం జోసెఫ్‌ను తెచ్చిపెట్టాడు. లూక్ 41 తరాల అనంతరం ఆపని చేశాడు. వీరిద్దరి ప్రస్తావనలో పేర్లు మాత్రం ఒకటిగానే ఉన్నాయి. జీసస్ కన్యకు పుట్టి ఉంటే జోసెఫ్ పోలికలతో పని లేదు. వారి ప్రస్తావన ప్రయోజనాన్ని చేకూర్చదు. డేవిడ్ నుండి జీసెస్ వచ్చినట్లు పాత నిబంధన పేర్కొన్నట్లు చెప్పడానికి ఆస్కారం లేదు.

కొత్త నిబంధనలో నిర్ధారణకు నిలవని అంశాలను బర్ట్ ఎర్మన్ తన రచనలలో స్పష్టం చేశారు. ఇతడు అమెరికాలో బైబిల్ పండితుడు. పుస్తక పీఠికలో ప్రొఫెసర్ ఎర్మన్ బైబిల్ నమ్మేవారిని, చదివేవారిని దృష్టిలో పెట్టుకొని పవిత్ర గ్రంథాలలోని విపరీత దోషాలను పేర్కొన్నాడు. అమెరికా విశ్వవిద్యాలయాలలో అతడు అనేక దశలలో హెచ్చరికలకు గురయ్యాడు. అయితే అతడి రచనల వల్ల మనకు లాభించింది. రాబిన్ లీన్ ఫాక్స్, జాక్ బెర్లిన్ బ్లాక్ రచనలు పాత భావాలను వద్దనుకుంటాయి.

కొత్త నిబంధనలు నావి మాత్రమే స్వీకరించాడు. థామస్, పీటర్, నికోడమస్, ఫిలిప్, బార్తలోమియే, మేరీ మర్దలేమ్ నిబంధనలు స్వీకరించలేదు. (ఎర్మన్ రచన 2006) థామస్ జఫర్సన్ తన బంధువుకు వీటి విషయం ప్రస్తావించి ఇలా అంటాడు:

> *'కొత్త నిబంధన ప్రస్తావనలో క్రీస్తుకు సంబంధించిన చరిత్రలు మత బోధకుల తప్పుడు ప్రసారాలు గమనించాలి. అవన్నీ దైవ ప్రేరణలుగా నటించి మన ముందుంచాడు. వివేచన ఉపయోగించి వీటిని నిర్ణయించాలేగాని మతస్థుల ధోరణిలో పోరాదు.'*

ఈ నిబంధనలను ప్రస్తావించబోవడానికి బహుశ ఇబ్బంది పెట్టే అంశాలు ఉండడమే కారణం కావచ్చు. థామస్ నిబంధనలో జీసస్ పిల్లవాడుగా మానసిక శక్తులను దుర్వినియోగం చేసినట్లు, ఆటలో తన సహచరులను మేకలుగా మార్చినట్లు, మట్టిని పిచుకలుగా మార్చినట్లు, కట్టెను సాగదీసి తండ్రికి చేయూతనిచ్చినట్లు ప్రస్తావించారు. (ఎ.ఎన్.విల్సన్ జీసస్ జీవితాన్ని రాస్తూ తన తండ్రి జోసెఫ్ వడ్రంగి కాదేమోనన్నాడు. గ్రీక్ మాటను స్వీకరించినప్పటికీ అరామైక్ భాషనుండి స్వీకరించిన నగర్ అనే పదాన్ని బట్టి వృత్తి నిపుణుడు అని మాత్రమే ఉన్నది. బైబిల్ అనువాదంలో ఇలాంటి తప్పుడు అంశాలు దొర్లాయి. ఈ అనువాదాల విషయంలో ఇబ్బన్ వారక్ హాస్యంగా రాస్తూ ముస్లింలు ప్రాణత్యాగం చేసినప్పుడు స్వర్గంలో 72 మంది కన్యలు వస్తారని వారిని అనుభవించవచ్చని ఉన్నది. అనువాద లోపం వలన ఇలా జరిగిందన్నారు. అసలు విషయం స్ఫటికాకారంలో తెల్లని రైజిన్స్ అనే మాటకు వచ్చిన తిప్పలు అని ఈ విషయం తెలిస్తే బహుశ ముస్లింలు ఆత్మాహుతి చేసుకోరు అని రాశారు. (ఫ్రీ ఇంక్వరీ 26:1, 2006, 45-6)

థామస్ నిబంధనలో పేర్కొన్న అద్భుతాల్ని ఎవరూ నమ్మరనవచ్చు. అలాగే నాలుగు నిబంధనలలోని విషయాలకు వీటికి తేడా లేదు. కింగ్ ఆర్థర్, అతని సైనికుడి కథలాంటిదే ఇది కూడా.

బైబిల్ నిబంధనలు మార్క్ నిబంధనల నుండి లేదా కోల్పోయిన గ్రంథాల నుండి రాబట్టినవే. నిబంధన రాసిన నలుగురూ జీసెస్‌ను ఎన్నడూ కలవలేదు. వారి రచనలో చరిత్ర లేదు. పాత నిబంధన నుండి కలగాపులగంగా అల్లారు. పాత నిబంధన వాణి సరైందని చూపటమే వారి ఉద్దేశ్యం. అసలు జీసస్ అనేవాడు లేడని ప్రొఫెసర్ జి.ఎ.వెల్స్ వంటివారు ప్రామాణికంగా చూపారు.

జీసస్ ఒకవేళ ఉన్నా నూతన నిబంధన చరిత్రలో నిర్దిష్టంగా జరిగినట్లు చూపలేకపోయింది. కనుక దేవుళ్ళకు సాక్ష్యాధారంగా బైబిల్ స్వీకరించలేదు. థామస్ జఫర్సన్ తన ముందున్న అధ్యక్షుడు జాన్ ఆడమ్స్‌కు రాస్తూ దేవుడి బిడ్డగా కన్యకు పుట్టిన జీసస్ లోగడ జుపీటర్‌కు పుట్టిన మినర్వా వంటి కథ అని తెలిసిపోతుందన్నాడు.

డాన్ బ్రౌన్ నవల ఆధారంగా, ది డా విన్సి కోడ్ సినిమా క్రైస్తవుల మధ్య వివాదానికి దారితీసింది. దీనిని బహిష్కరించమని వారు అన్నారు. ఆద్యంతాలు ఇది కట్టుకథ. అంటే బైబిల్ నిబంధనలను పోలినవే. నిబంధనలు పాతకథ అయితే ది డా విన్సి కోడ్ కొత్త కథ. అదే తేడా.

## మత సైంటిస్టులలో వాదనలు

> *'క్రైస్తవ మతాన్నిమేధావులైన సుప్రసిద్ధులలో అధికసంఖ్యాలు నమ్మరు. కాని బహిరంగంగా ఆ విషయాన్ని దాచిపెడతారు. ఆదాయాలు పోతాయని వారికి భయం.'*
>
> -- బెట్రాండ్ రస్సెన్

న్యూటన్ మతస్థుడు. న్యూటన్, గెలీలియో, కెప్లర్ వంటి వారికంటే నువ్వు గొప్పవాడివా ? వారి దృష్టిలో దేవుడుంటే, నిన్ను గురించి నీవు ఏమను కుంటున్నావు ? అనేవారున్నారు. ఇలాంటి చెడు వాదనలలో పస లేదు. కొందరు డార్విన్ పేరు సైతం ఈ జాబితాలో చేరుస్తుంటారు. మరణ శయ్యపై అతడు మారాడని

అబద్ధాలు చెబుతుంటారు. *(ఇలాంటి మరణశయ్య మార్పుల గురించి చెప్పటం సర్వసాధారణమైపోయింది. కొత్త కథనల్లుతూ వీటి వర్ణిస్తుంటారు. అందుకని టేప్ రికార్డరు పెట్టుకుంటే మంచిదేమో. లల్లా వార్డ్ అన్నట్లు మరణ వాఙ్మూలాలు దేనికి. బతికుండగానే టెంపుల్‌టన్ బహుమానాలు స్వీకరించవచ్చు కదా !)* డార్విన్ చివరి దశలో పరిణామం తప్పన్నాడని బైబిల్ తిరగేస్తూ అలా చెప్పాడని లేడీ హోప్ అనే అమె కావాలని విచారణ చేసింది. మతాదర్శాలు వల్లెవేసే కొందరు సైంటిస్టులను అడ్డం పెట్టుకొని ప్రచారం చేస్తుంటారు కనుక ఆ విషయం చూద్దాం.

న్యూటన్ మతస్థుడి 19వ శతాబ్దం వరకు చాలామంది అలాగే ఉన్నారు. ఆ తరువాత సాంఘిక వత్తిడులు తగ్గిపోయి మతాన్ని అంటి పెట్టుకోవాలనే ధోరణి సన్నగిల్లింది. ఇందులో వినాయకుడు లేకపోలేదు. డార్విన్‌కు ముందు అందరూ నమ్మకస్తులేమీ కాదు. జేమ్స్ హాట్ ఈ విషయాన్ని వివరించాడు. *( 2000 సంవత్సరాల అపనమ్మకం కోసం సందేహాలను వ్యక్తం చేసిన సుప్రసిద్ధ సాహసీకుడు అనే గ్రంథం ఇందుకు ఉదాహరణ.)* డార్విన్ అనంతరం కొందరు సైంటిస్టులు నమ్మకంతో ఉన్నారు. డార్విన్ కృషి తెలిసి కూడా మైకెల్ ఫారడే క్రైస్తవుడుగా ఉన్నాడు. అతడు శాండిమేనియన్ క్రైస్తవ శాఖకు చెందినవాడు. వారు బైబిల్ ప్రత్యక్షంగా నమ్మేవారు. కొత్తగా చేరినవారికి కాళ్ళు కడిగేవారు. దైవేచ్ఛను నిర్ధారించడానికి చీటిలు వేసేవారు. ఆ శాఖ అంతమైపోయింది. డార్విన్ ది ఆరిజన్ ఆఫ్ స్పీసిస్ వెలువడిన సంవత్సరానికి 1860లో ఫ్యారడే ఎల్డర్‌గా మారి 1867లో చనిపోయాడు. జేమ్స్ క్లార్క్ మాక్స్‌వెల్ కూడా క్రైస్తవ భక్తుడే. అలాగే విలియం థామ్సన్, లార్డ్ గెల్విన్ పరిణామ సిద్ధాంతం పనిచేయదని నిరూపించాలనుకున్నాడు. సూర్యుడు అగ్ని గోళమని, ఇంధనం తగలబడి పోతుంటే కొంత కాలానికి ఏమీ లేకుండా అయిపోతుందని భావించాడు. కెల్విన్‌కు న్యూక్లియర్ శక్తుల విషయం ఆనాడు తెలిసే అవకాశంలేదు. 1903లో సర్ జార్జ్‌డార్విన్ (ఛార్లెస్ 2వ కుమారుడు) బ్రిటిష్ అసోసియేషన్‌లో క్యూరీ రేడియం సిద్ధాంతాన్ని ప్రస్తావించి లార్డ్ కెల్విన్ అంచానాలు దోషాలు చూపాడు.

20వ శతాబ్దంలో మతానికి అంటిపెట్టుకొని ఉన్న గొప్ప సైంటిస్టులు అంతగా కనిపించలేదు. ఐన్‌స్టీన్ ధోరణిలో కొందరు మత ప్రస్థావన తెచ్చారు. కొందరు సైంటిస్టులు సంప్రదాయ పద్ధతిలోను మతాన్ని పాటించారు. బ్రిటిష్ సైంటిస్టులలో పికాక్, స్టానర్డ్, పోల్కింగ్‌హార్నే ఈ జాబితాలో కనిపిస్తారు. వీరందరికీ టెంపుల్టన్ సంస్థ బహుమానాలు రావడమూ, ఆ సంస్థ బోర్డు ట్రస్టీగా ఉండటమూ జరిగింది. వారితో చర్చల అనంతరం నాకనిపించింది ఏమిటంటే క్రైస్తవ మతంలో వివరాలను సైతం వారు నమ్మటం కొంచెం కలవర పరచింది.

అమెరికాలో ఫ్రాన్సిస్ కాలిన్స్ మానవ జనోం ప్రాజెక్టుకు అధిపతిగా ఉన్నాడు. (క్రైగ్ వెంటర్ ఆధ్వర్యాన అనధికార మానవజనోం ప్రాజెక్టు వేరే కొనసాగుతున్నది.) 1996లో బిబిసి టెలివిజన్ కోసం గ్రిగర్ మెండల్‌పై జిమ్ వాట్సన్‌ను ఇంటర్వ్యూ చేశారు. మెండల్ మతస్తుడు పురోహితుడుకూడా అది 19వ శతాబ్దంలో సంగతి. ఆనాడు పురోహితుడుగా అతడికి శాస్త్రీయ పరిశోధనలకు ఆస్కారమేర్పడింది. ఇతడు పురోహితుడుగా ఉండడం రీసర్చ్ గ్రాంట్ పొందటం లాంటిది. మతపరమైన సైంటిస్టులు ఇప్పుడు ఉన్నారా అని వాట్సన్‌ను అడిగారు. అరుదుగా ఎవరైనా తటస్థపడినా దైవం ఏదో చెప్పిందని నమ్మేవారు ఎవరూ కనిపించట్లేదన్నారు.

వాట్సన్ సహచరులు ఫ్రాన్సిస్ గ్రిక్ జెనెటిక్స్ విప్లవాన్ని తెచ్చిన వ్యక్తి. అతడు పనిచేస్తున్న కేంబ్రిడ్జ్ చర్చిల్ కాలంలో క్రైస్తవ గుడి కట్టాలని నిర్ణయించినప్పుడు ఫెలోషిప్‌కు రాజీనామా చేశారు. వాట్సన్, క్రిట్‌వలె కాక కొందరు సైన్సుకు, మతానికి మధ్య సంఘర్షణ చూడలేకపోతున్నారని దీనికి కారణం ఏమిటని అడిగారు. సైన్సు ఎలా పనిచేస్తుందో చెబుతుందని మతం ఏది ఎందుకు ఉన్నదో చెబుతుందని భావిస్తున్నారన్నాడు. వాట్సన్ వివరణ ఇస్తూ మనం పరిణామం నుంచి జనించామని అయితే జీవితంలో ప్రయోజనం అంటూ లేకపోతే నిరాశ మిగుల్తుందని అనవచ్చు. అంటుండగా నేను కలిసి భోంచేద్దాం అన్నాను. ఇద్దరం హాయిగా భోంచేశాం.

నోబెల్ ప్రైజ్ పొందిన క్రైస్తవ శాస్త్రజ్ఞుడు అనే వెబ్‌సైట్ చూస్తే వందలాది సైంటిస్టులలో ఆరుగురి పేర్లు కనిపించాయి. వాటిలో నలుగురు నోబుల్ ప్రైజ్ వచ్చినవారు కాదు. ఒకరు నమ్మకం లేకపోయినా సామాజిక కారణాలవలన చర్చికి వెళ్ళేవారు. బెంజిమన్ బెయిట్ హాలమీ ఈ విషయాన్ని అధ్యయనం చేసి నోబుల్ ప్రైజ్ గ్రహీతలలో, సాహిత్య వేత్తలలో మత రాహిత్యత ఎక్కువగా ఉన్నదని చూపారు. (1997).

నేచర్ పత్రికలో లార్సన్, విథమ్ 1998లో చేసిన అధ్యయనం ప్రకారం నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో కేవలం 7 శాతం మాత్రం దేవుణ్ణి నమ్ముతున్నారు.

మేచర్ 394, 1998, 313 అమెరికా జనాభాలో 90 శాతం ఏదో ఒక విధమైన నమ్మకాలు కలిగినవారు ఉండగా శాస్త్రజ్ఞులు ఇందుకు భిన్నంగా నాస్తికులుగ ఉన్నారు. అంత గొప్ప సైంటిస్టులు కాని వారిలో అటూ ఇటూ కానివారు ఉన్నారు. మత నమ్మకస్తులు అల్ప సంఖ్యాకుగా ఉండగా 40 శాతం మాత్రం నమ్మకాల్తో ఉన్నారు. అమెరికా ప్రజలకు, మేధావులకు మధ్యన ఇంత వైవిధ్యం ఉండటం గమనించదగినది. (థామసి సి. రీవ్స్ 1996లో విస్కాన్సిన్ యూనివర్సిటీ నుండి చరిత్ర అధ్యాపకుడుగా పరిశీలన చేశారు.)

సృష్టివాదుల వెబ్‌సైట్‌లో జెనెసిస్ సమాధానాల్ని లార్సన్, విథమ్ అధ్యయనాన్ని చూపటం నవ్వువస్తుంది. మతంలో ఏదో దోషం ఉందని కాక పరిణామానికి మతానికి పొందిక ఉందనే వారిని వ్యతిరేకంగా ఈ విషయాన్ని ప్రస్తావించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్స్‌లో దేవుడు లేడని పేర్కొంటూ నేచర్ పత్రికలో లర్సెన్, విథమ్ లేఖను ఉదహరించాడు.

> *'నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ జారీ చేసిన పుస్తకంలో పబ్లిక్ స్కూళ్ళలో పరిణామం చెప్పాలనుకున్నారు. సైంటిఫిక్ సమాజానికి క్రైస్తవ మితవాదులకు మధ్య జరుగుతున్న సంఘర్షణ దృష్ట్యా ఇలా చేయాలన్నాడు. దేవుడున్నాడా లేడా అనేవిషయంలో సైన్సు తటస్థం అన్నారు. అకాడమీ అధ్యక్షులు బ్రూస్ ఆల్బర్ట్ చెబుతూ అకాడమీలో చాలామంది మతస్థులు పరిణామాన్ని నమ్మేవారో, జీవశాస్త్రకులు ఉన్నారన్నారు. కాని సర్వే దానికి భిన్నంగా ఉంది.'*

అమెరికాలో అకాడమీ వంటిదే బ్రిటన్‌లో ప్రామాణిక దేశాలలో రాయల్ సొసైటీలు ఉన్నాయి. అందులో సభ్యుల మత భావాల గురించి ఆర్ ఎలిజబెత్ కార్న్‌వెల్, మైకెల్ స్టిర్రాట్ అధ్యయనం చేశారు. దీనికిగాను ప్రామాణిక పద్ధతులు ప్రయోగించారు. 1,074మందికి ఈ-మెయిల్ చేశారు. వారిలో 23 శాతం సమాధానమిచ్చారు. నేను దేవుని నమ్ముతున్నాను. వ్యక్తి ప్రార్థనలు విని తగనట్లు పరిష్కరిస్తాడని పాపాలను పట్టించుకుంటాడని నిర్ణయాలు చేస్తాడని నమ్ముతున్నాను అనే విషయాన్ని పంపిస్తూ దీనికి మీరేమంటారు అని అడిగాడు. రాయల్ సొసైటీలో అత్యధిక సంఖ్యాకుల నాస్తికులు. కేవలం 3.3 శాతం మాత్రం వ్యక్తిగత దేవుడిలో నమ్మకం ఉంది అన్నారు. 78.8 శాతం అలాంటి నమ్మకం లేదన్నారు. దీని ప్రకారం 213 మంది నమ్మకం లేనివారుగాను, కేవలం 12 మంది నమ్మకస్తులుగాను తేలారు. జీవశాస్త్రజ్ఞులలో నాస్తిక ధోరణులు ఎక్కువగా కనిపించాయి. పూర్తి వివరాలు మెన్సా మేగజైన్ ఫిబ్రవరి 2002, 18-13 పి. బెల్ సర్వేలో చూడండి.

సైంటిస్టుల మాట అలా ఉంచి జనాభాలో చదువుకున్నవారిలో, మేధావులలో నాస్తికుల పరిస్థితి ఎలా ఉంది. మైకెల్ షర్మర్ ఈ విషయాన్ని ఫ్రాంక్ సలోవేతో కలిసి అధ్యయనం చేశారు. బాగా చదువుకున్నవారిలో మత భావాలు తక్కువ కనిపించాయి. నమ్మకస్తులలో సైన్సుపట్ల ఆసక్తి తక్కువగా ఉంది. బ్రిటిష్ పిల్లల కేవలం తల్లితండ్రులకు భిన్నంగా మత నమ్మకాలలో ఉన్నవారి సంఖ్య 12లో 1 మాత్రం కనిపించింది.

వివిధ అధ్యయనాలు భిన్న తీరులో ఉండటం వలన వాటిని పోల్చడం సమంజసం కాదు. మతం తెలివితేటలు అనే అంశంపై పాల్‌బెల్ 2002లో మెన్సా మేగజైన్‌లో ప్రయత్నించాడు. దీని ప్రకారం 1927 నుండి 43 అధ్యయనాలలో గమనించినదానినిబట్టి తెలివి తేటలు చదువు ఎక్కువగా ఉన్నప్పుడు నమ్మకాలు తక్కువగా ఉంటున్నవి. ఇలాంటి అధ్యయనాలు స్థూలంగా జరిగినప్పుడు, నిర్దిష్టంగా ఉండజాలవు. రాను రాను ఇంకా వివరంగా పరిశీలన జరిపే అవకాశం ఉన్నది. సైంటిస్టులకు సంబంధించి మతవాదులు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదనిపిస్తుంది.

## పాస్కల్ ధోరణి

ఫ్రెంచి గణిత శాస్త్రజ్ఞుడు బ్లెయిజ్ పాస్కల్ ప్రకారం దేవుడు ఉనికికి వ్యతిరేకంగా ఎన్ని విషయాలున్నా, దోషాలు కూడా అలాగే ఉంటున్నాయన్నారు. ఎందుకైనా మంచిది. దేవుణ్ణి నమ్మితే, ఒకవేళ ఉంటే మీకే మంచిది లేకపోతే పోయేదేంలేదు అని వర్ణించారు. నమ్మకం లేదనుకో. దేవుడున్నాడనుకో. నీకు నరకమే గతి. అంటే దేవుని నమ్మినందువలన పోయేదేంలేదని సారాంశం. ఈ వాదనలో విచిత్రం ఉంది. నమ్మటం అనేది ఒక విధానాన్ని బట్టి జరిగేది కాదు. ఇచ్ఛనుబట్టి జరిగేది కాదు. దేవాలయానికి పోవాలని నేను నిర్ణయించుకోవచ్చు. బైబిలుపై ప్రమాణం

చేయాలనుకోవచ్చు. అంతమాత్రాన నమ్మాలని ఏమీ లేదు. పాస్కల్ ధోరణిలో చూస్తే సర్వజ్ఞత లేని దేవుడు కనిపిస్తాడు. అంటే మనం మోసగిస్తున్నా అది గమనిస్తాడనమాట. డగ్లస్ ఆడమ్స్ ఈ విషయాలను చక్కగా కనిపెట్టాడు. ఇందుకుగాను రోబోటిక్ ఎలక్ట్రిక్‌మాంక్ అనే యంత్రాన్ని కనుగొన్నాడు.

దేవుణ్ణి సంతృప్తి పరచాలని అతనిలో నమ్మకం ఉంచాలా ? నమ్మకంలో ప్రత్యేకత ఏమిటి ? దయ, ఔదార్యం, వినమ్రత వంటి లక్షణాలకు దైవ బహుమానం ఉంటుందా ? చిత్త శుద్ధికి ఫలితం ఉంటుందా ? దేవుడు సైంటిస్ట్ అయితే చిత్తశుద్ధిగా సత్యాన్వేషణ సాగించాలనుకోడా ? విశ్వపథకాన్ని రూపొందించిన దేవుడు సైంటిస్ట్ కాదా ? బెంట్రాండ్ రస్సెల్‌ను ఎవరో అడిగారట. నీవు చనిపోతే నీ దేవుడు నీ ఎదుట ప్రత్యక్షమైతే అతన్ని ఎందుకు నమ్మలేదని అడిగితే ఏం చెబుతావు. అంటే దేవా ! నువున్నావనటానికి తగినంత సాక్ష్యం లేదన్నాడట. రస్సెల్ సాహసోపేత సందేహవాదాన్ని దేవుడు సహితం గౌరవించాల్సిందే. పాస్కల్‌వంటి పిరికివాళ్ళకయితే ఇది నయం. దేవుడు ఎటు దూకుతాడో చెప్పలేం కాని పాస్కల్‌ను మాత్రం తృణీకరిస్తాడనవచ్చు. చిత్త శుద్ధితో కూడిన సందేహ వాదాన్ని, చిత్తశుద్ధిలేని నమ్మకాన్ని ముందు పెడితే దేనికి దేవుడు విలువనిస్తాడు అనే విషయం పందెం కాయవచ్చు.

నీవు చనిపోయినప్పుడు దేవుడి ఎదుట ఉన్నావనుకో అసూయాపరుడైన బాల్ నీ ఎదుట దేవుడనుకో అప్పుడేమవుతుంది. తప్పుడు దేవుడు కంటే అసలు దేవుడు లేకపోవడమే మంచిదని పాస్కల్‌వంటివారు అంటారా ? దేవుణ్ణి నమ్మడంలో పాస్కల్ వంటి వాదన చేసేవారిని నేను చాలాసార్లు గమనించాను.

దేవుడు ఉన్నాడనుకో నీవు దేవుడు లేడంటూ సంపూర్ణంగా మంచి జీవితం గడిపావనుకో, దేవుడి పేరిట ప్రార్థనలు చేస్తూ యజ్ఞాలు చేస్తూ పోరాడుతూ ఆయన కోసం చనిపోయేవారికి, ఇవేవీ లేకుండా మంచి జీవితం గడిపేవారికి తేడా గమనించాలి. మత నమ్మకాలవలన ఏరులై పారిన చెడు గ్రహించాలి.

బేసియన్ వాదనలు : దేవుడున్నాడనడానికి స్టీవెన్ అన్విన్ చేసిన వాదన గమనార్హం. ఇది చాలా బలహీనమైనది. 2003లో ది ప్రాబబిలిటీ ఆఫ్ గాడ్ అనే పుస్తకానికి అన్విన్ పీఠిక రాశాడు. దీనికి బహుళ ప్రచారం వచ్చింది. ఇందులో విచిత్రధోరణులు చాలా ఉన్నాయి.

ఇందులో ప్రస్తావించిన విషయాలను గైడ్ పుస్తకానికి పోల్చవచ్చు. గణిత వివరాలకు పోకుండా స్టీఫెన్ అన్విన్ వ్యక్తిగత నిర్ణయాలుగా పేర్కొన్నవాటిని చూద్దాం.

1. మనలో మంచితనం ఉన్నది.
2. జనం చెడు చేస్తారు (హిట్లర్, స్టాలిన్, సద్దాం హుస్సేన్)
3. ప్రకృతి చెడు చేస్తుంది (భూకంపాలు, సునామీలు, తుఫానులు)
4. చిన్న అద్భుతాలు జరుగుతాయి (తాళం చెవులు పోగొట్టుకొని దొరికించుకొనుట)
5. గొప్ప అద్భుతాలు జరుగుతాయి (మరణించిన జీసస్ తిరిగి లేచుట)
6. జనాల్లో మతానుభావాలు ఉన్నాయి.

మతపరంగా ఉన్న సైంటిస్టులను వారి నమ్మకాలు ఎలా సమర్థించు కుంటారని, సాక్ష్యాలు ఎలా చూపుతారని మేము అడిగినప్పుడు, సాక్ష్యాలు లేవని అందుకే విశ్వాసం ఉన్నదని అంటారు.

అన్విన్ చేసిన వాదనలు దేవుడి పథకం ప్రస్తావన లేదు. అక్విరాస్ పేర్కొన్న ఐదు ఆధారాలు లేవు. ఉనికి వాదనలు లేవు. వాటన్నింటినీ చర్చించి వృథా అని వదిలేశారు. కానీ పథకానికి సంబంధించి అతని వాదనలు వేరు. మనలో మంచి చెడు నిర్ణయించుకునేది ఇంగిత జ్ఞానం ఉండదని అదే దైవానుకూలంగా చేయిస్తుందని అంటారు. ఇంగిత జ్ఞానానికి దైవ ఉనికికి సంబంధం లేదు. బీథోవెన్ సంగీతాన్ని అభినందించడానికి దేవుడితో నిమిత్తం లేదు. అన్విన్ చెప్పేదాని ప్రకారం దేవుడున్నాడనడానికి ప్రకృతి ఉపగ్రహాలకు వైరుధ్యం ఉందంటాడు. పాపం అనే సమస్య సంప్రదాయ మతవాదులకు వ్యతిరేకంగా సాగుతున్నది. దేవుడు మంచివాడయితే ఇదంతా ఆయనకు ప్రతికూలంగానే ఉంటుంది. దేవుడి ప్రతిపాదనలో మంచితనం ఒక భాగంగా లేదు.

మతంవైపు మొగ్గు చూపేవారిలో ఏది వాస్తవమో కాదో నిర్ధారించుకోలేక పోతున్నారు. నమ్ముతున్నవారిలో దోషం గురించి చర్చించటం గడ్డు సమస్యగా మారింది. పాత నిబంధనలలో దేవుడు దుష్టుడు. అది ఇష్టం లేకపోతే సైతానును సృష్టించి దోషాలన్నింటికీ అతన్నే కారణం అనవచ్చు. మానవుడి రుగ్మతల కంటే దేవుడు

ఉన్నత దశలో పనులు చేసేవాడని కూడా చెప్పవచ్చు. మానవుడి బాధలకు దేవుడు దూరంగా ఉండడని స్వేచ్ఛకు చెల్లించాల్సిన మూల్యంగా బాధలను స్వీకరించాలని అనేవారూ ఉన్నారు. మతవాదులు ఇలాంటివన్నీ చెబుతూనే ఉంటారు.

వ్యక్తిగత వివరాలు మించిన అసంభవ వాదన కూడా ఉన్నది. అజ్ఞేయవాదం నుండి మత వాదానికి దారితీసే పద్ధతిలో ఉన్నాయి. అలాగే నాస్తికతకు దగ్గరగా పోయే పద్ధతులూ ఉన్నాయి. ఇంతకూ దేవుణ్ణి ఎవరు చేశారూ అంటే ఆలోచనా పరులు సమాధానం చెప్పుకోవాల్సి ఉంది. దేవుడు పథకం ప్రకారం విశ్వాన్ని రూపొందిస్తే అతడు కూడా సంక్లిష్టమైన వాడుగానే ఉండాలన్నమాట. ఇది అనంత వాదానికి దారితీస్తుంది. దేవుణ్ణి లేడనడానికి సాంకేతికంగా వీలు లేదుగానీ వాస్తవంగా సాధ్యమేమో.

# 4

# దేవుడున్నాడనడానికి వాదనలు

*‘పగటి వెలుగు దెయ్యాలకు ఎట్లా భయం పుట్టిస్తుందో*
*అలాగే వివిధ మతాల పురోహితులకు*
*సైన్సు పురోగతి కలవరం పుట్టిస్తుంది.’*

--థామస్ జఫర్సన్

# వేగంలో పరాకాష్ఠ

దేవుడున్నాడనడానికి నేడు పథకం ప్రకారం జరిగిందనే వాదన అడ్డం పెట్టుకుంటున్నారు. చాలామంది మతవాదులు దీన్ని అంగీకరిస్తున్నారు. అయితే మతవాదులు భావించేదానికి పథకం వాదులకు పరస్పరం విరుద్ధ ధోరణి ఉంటుంది. సరిగా ఆలోచిస్తే దేవుడు లేడని అసంభవ వాదన నిరూపిస్తుంది. ఈ దృష్ట్యా గణాంక ప్రదర్శనతో దేవుడు లేడనడానికి బోయింగ్ పరాకాష్ట ప్రయాణం చక్కని ఉదాహరణగా స్వీకరించవచ్చు.

ఫ్రెడ్ హోయల్ బోయింగ్ 747ను ఊహించాడు. దానిని గురించి హోయల్ రాశాడో లేదోకాని అతడి సహచరులు చంద్ర విక్రమ సింఘే తదితరులు ఈ వాదనను హోయల్‌కు అంటగట్టారు. దీనిని గెర్ట్ కోర్త్సాఫ్ సృష్టివాదం దృష్ట్యా వివరించాడు. తుఫానువలె భూమి మీద జీవం ఉద్భవించడం కూడా తలవని తలంపుగా జరిగిందని హోయల్ అన్నాడు. ఇది ఎలా ఉందంటే లోహపు రద్దు ముక్కలన్నీ ఏదో ఒక విధంగా కలిసి బోయింగ్ 747 విమానంగా మారినట్లు చెప్పుకోవచ్చు. ఈ సామ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఉత్తరోత్తర పరిణామంలో వచ్చిన క్లిష్టదశను వివరించారు. అంటే 747 విమానాన్ని సమకూర్చినట్లే గుర్రం, నిప్పుకోడి, వివిధ కీటకాలు సమకూరాయని అన్నారు. సృష్టివాది ఈ సామ్యాన్ని స్వీకరించాడు. సహజ ఎంపిక అంటే ఏమిటో బొత్తిగా తెలియనివారు ఇలా వాదిస్తారు. సహజ ఎంపిక యాదృచ్ఛికంగా వచ్చింది కాదు వాస్తవానికి అందుకు భిన్నంగా వచ్చింది.

సృష్టివాది తెలివిగల పథకం అనే పేరిట చెబుతున్నప్పటికీ తేడా ఏమీ పడదు. సూక్ష్మజీవి నుండి పెద్ద జంతువు వరకు గణాంక రీత్యా అసంభవం అని పరిశీలకులు కొందరు అన్నారు. దాని సిద్ధాంతాన్ని అసంభవమైనదిగా పేర్కొనడానికి ఈ సమాచారాన్ని ప్రయోగించారు. దాని శూన్యం నుండి దేన్నో రాబట్టడానికి ప్రయత్నించాడనమాట. డార్విన్ సహజ ఎంపిక ఈ చిక్కులన్నింటికి పరిష్కార మార్గంగా నిలిచింది. దేవుడి ప్రతిపాదన శూన్యం నుండి రాబట్టే ప్రయత్నమే. తెలివిగల పథకం ఎవరో వేశారని అది రుజువు చేయడానికి గణాంక పద్ధతులను చూపినప్పటికీ ఆ పథకం వేసిన వ్యక్తి అసంభవంగానే తోస్తున్నాడు. అదే బోయింగ్ 747 వంటి దేవుడు.



అసంభవ వాదననుబట్టి క్లిష్టమైన విషయాలు అదృష్టవశాత్తు రావు. కావాలని పథకం వేస్తే తప్ప యాదృచ్ఛికంగా ఏదీ రాదని నిర్వచిస్తున్నారు. అంటే పథకానికి సాక్ష్యం అసంభావ్యతే. ఇదంతా జీవశాస్త్రంలో తప్పు అని డార్విన్ సహజ ఎంపిక రుజువు చేస్తున్నది. నిర్జీవ ప్రపంచానికి డార్విన్ సిద్ధాంతం ప్రత్యక్ష సమ్మతం చూపనప్పటికీ మన చైతన్య దశను ఆ వైపుకు మళ్ళించినవారు డార్వినే.

యాదృచ్ఛికతకు మార్గాంతరం పథకమేనని క్రమేణ క్లిష్టదశకు పోవడం సాధ్యమేనని డార్విన్ చెబుతున్నాడు. డార్విన్‌కు ముందు హ్యూమ్ పేర్కొన్నట్లు జీవితం అసంభవమైతే అది పథకం ప్రకారం వచ్చినట్లు అర్థం చేసుకోరాదన్నాడు. డార్విన్ ఆనందం పథకం అనే భావన అనుమానాస్పదంగా మారింది. ఇది ఒక ఉచ్చు వంటిది. మన చైతన్య దశకు జాగరూకత చేయడంలో డార్విన్ తోడ్పడ్డాడు.

# సహజ ఎంపిక పట్ల చైతన్యత

సైన్సు ఊహలో ప్రయాణిస్తున్న విమాన చోదకులు ఇంటిపట్ల దిగులు పెట్టుకొని ఉంటూ మన భూమిపై వసంత కాలం అయి ఉంటుందని అన్నారు. ఇందులో దోషం ఏమిటో వెంటనే తోచకపోవచ్చు. ఉత్తర ధ్రువ ప్రాంతాలలో నివసించేవారికి అదేమిటో తెలుస్తుంది. బహుశ అచేతన దృష్టి అనవచ్చేమో. అందులో నుండి చైతన్య దశ వస్తుంది. ఆస్ట్రేలియా న్యూజిలాండ్‌లో పటం చూస్తే దక్షిణ ధ్రువం పైవైపు ఇది ఉత్తరాది ప్రాంతాలలోను గోడకి తగిలిస్తే చైతన్యదశ ఎలా ఉంటుందో ఊహించండి. ఉత్తర ధ్రువం పైన ఉంటుందనేది కేవలం మనం నిర్ధారించుకున్న విషయమే తప్ప అదే నిర్దిష్టమైనది కాదని తెలుస్తుంది. మన చైతన్య దశను ఇలాంటి పటాలు దీర్ఘంగా ఆలోచింప చేస్తాయి. ఇంటికి వెళ్ళి తల్లిదండ్రులతో ఈ విషయాల గురించి వివరించి అడిగితే అది ఉపాధ్యాయుడిచ్చిన గొప్ప బహుమానంగా అనుకోవచ్చు.

స్త్రీవాదులు చైతన్య దశను రేకెత్తించడంలో నాకెంతో ఉపయోగపడ్డారు. చరిత్రలో ఎంతసేపూ అతడు అనేది చూశామే కాని ఆమె అనేది అశ్రద్ధకు గురయింది. వ్యుత్పత్తి అర్థంగా చూస్తే ఈ సర్వనామంలో అర్థం తప్పు అని తెలుతుంది. 1999లో వాషింగ్టన్‌లో ఒక అధికారి జాతి విచక్షణ చూపినందుకు నల్లవారిపట్ల అలా

ప్రవర్తించినందుకు శిక్షకు గురయ్యాడు. ఇలాంటివన్నీ మన చైతన్యతను రేకెత్తిస్తాయి. జాగ్రత్తగా ఆలోచిస్తే భిన్న దృక్కోణంలో విషయాలను పరిశీలించగా ఇందుకు ఉదాహరణగా పురుషుల పరంగా వచ్చిన సర్వనామాలే తీసుకోవచ్చు. స్త్రీగాని పురుషుడుగానీ తమ రచనల పట్ల దృష్టిని సారించవలసి ఉంటుంది. మానవ జాతిని విభజించి సగం మందిని భాషాపరంగా అశ్రద్ధ చేసినప్పుడు మన చైతన్య దశ జాగరూకతకు దారి తీయకమానదు. పురుషుడు, పురుషావళి, పురుష హక్కులు, పురుషులంతా సమానం, ఒక పురుషుడు, ఒక ఓటు అనడంలో భాషాపరంగా స్త్రీని విడమర్చి దూరం పెట్టినట్లయింది. మానవ శాస్త్రం స్త్రీ పురుషులందరికీ చెందినదైనా వైద్య శాస్త్రంలో ఇరువురికీ వేరు వేరు విభాగాలు కూడా లేకపోలేదు. నా యవ్వన దశలో పురుషుడి భవిష్యత్తు అన్నప్పుడు స్త్రీలు బాధ పడతారని నాకు తోచలేదు. ఆ తరువాత ఈ విషయం బాగా గ్రహింపుకు వచ్చింది. ఇప్పటికీ మానవుడు అనడానికి బదులు పురుషుడు అని వాడేవారు క్షమాపణ పూర్వకంగా సంప్రదాయ పద్ధతిని అనుసరిస్తున్నా తమ ఉద్దేశం అది కాదంటున్నారు. స్త్రీల పట్ల ఎలాంటి విచక్షణ తమ దృష్టిలో లేదంటున్నారు.

స్త్రీ వాదం మన చైతన్య స్థితిని బయటికి తెస్తున్నది. ఇందుకుగాను సహజ ఎంపిక పద్ధతిని చూడాలి. సహజ ఎంపికలో జీవితమంతా వివరించే విధానం ఉన్నది. క్లిష్టదశకు సాధారణ స్థితి నుండి ఎలా పెంపొందుతాయో సహజ ఎంపిక చూపుతుంది. ఈ అవగాహనతో ధైర్యంగా ఇతర రంగాలను పరిశీలించే అవకాశం లభిస్తున్నది. డార్విన్ ముందున్న తప్పుడు మార్గాంతరాలను సందేహించడానికి దారి చూపింది. డార్విన్‌కు ముందు ఇలాంటి వాదనకు ఎవరూ సాహసించలేదు. తూనీగ రెక్కలు, డేగ కళ్ళు సహజ ఎంపికలో వచ్చాయని ఆనాడు అనలేకపోయారు.

డగ్లస్ ఆడమ్స్ తాను తీవ్ర నాస్తిక వాదిగా మారానని చమత్కారిగా చెప్పాడు. ఇందుకు డార్విన్ ద్వారా చైతన్య దశ పెంపొందటమే ప్రమాణంగా చూపాడు. నా రచనల వలన డగ్లస్ మారినట్లు స్పష్టంగా రాశాడు. ఆ ప్రేరణతో నేను ఈ రచనలు అతడికి అంకితమిచ్చాను. ది సాల్మన్ ఆఫ్ డవుట్ అనే పుస్తకంలో అతడి ఇంటర్వ్యూను మరణానంతరం ప్రచురించారు. నీవెలా నాస్తికుడవయ్యావని ఒక జర్నలిస్టు ప్రచురించగా ముందు అజ్ఞేయవాదిగా ఉంటూ తరువాత ఎలా మారిందీ అతడు వివరించాడు.

*'ఆలోచిస్తూ పోయాను. కానీ ముందుకు సాగలేదు. పరిష్కార మార్గాలు లభించలేదు. దేవుళ్ళ గురించి సందేహించాను. పోనీ ఇతర వివరణలు ఉన్నాయేమోనని చూస్తే అందుకూ తగిన ఆధారాలు లభించలేదు. జీవితం, విశ్వం వాటిలో అన్నీ ఇమిడి ఉండటం కనిపించింది. చదువుతూ ఆలోచిస్తూ పోయాను. నా ముప్ఫయవ ఏట పరిణామ జీవశాస్త్రం తటస్థ పడింది. రిచర్డ్ డార్విన్స్ పుస్తకాలు 'ది సెల్ఫిష్ జీన్, ది బ్లైండ్ వాచ్ మేకర్' చదివాను. ద్రాక్షా పాకంలో వాటి వివరణ నన్ను ముగ్ధుణ్ణి చేసింది. జీవిత సంక్లిష్టతల గురించి అనంతంగా ఉన్న విషయాలను రేకెత్తించింది. ఆశ్చర్య పోయాను. మతానుభవంలో ప్రజలకు ఎదురయ్యే ఆశ్చర్యం వీరి ముందు పక్కనపెట్టవచ్చనుకున్నాను. అజ్ఞానంతో ఆశ్చర్యపడే దానికంటే అవగాహనతో ఆశ్చర్యపడడం ఉత్తమం అనిపించింది. (2002, ఆడమ్స్ పే. 99).*

ఆడమ్స్ ప్రస్తావించిన ఆశ్చర్యకరమైన ద్రాక్షాపాకం నాకు సంబంధించింది కాదు. అది డార్విన్ పరిణామ సిద్ధాంతంలో సహజ ఎంపికకు చెందింది. అదే శాస్త్రీయ చైతన్యతను రేకెత్తించింది. అలాంటి డగ్లస్ నేడు లేడు. బహుశ నా వాదనల వలన మారిన గొప్ప వ్యక్తి ఆయన. హాస్య ప్రియుడు, వివేకి, చతురుడు, భావాలను స్వీకరించే దృష్టి కలవాడు. బహుశ నా పుస్తకం చూసి నవ్వుకునేవాడేమో. సుప్రసిద్ధ శాస్త్రీయ తార్కికుడు డేనియల్ డెన్నెట్ చెబుతూ మన పాత భావాలను పరిణామ సిద్ధాంతం తిప్పి కొడుతున్నదన్నాడు. బాణాలను చూచినప్పుడు దానిని తయారు చేసిందెవరో చూడరు. అలాగే గుర్రపు నాడాలను చేసే కమ్మరిని, కుండలు చేసే కుమ్మరిని చూడము. డార్విన్ కనుగొన్న దానిని బట్టి ఈ విషయాలను మన చైతన్య దశ చాలా ఉన్నత స్థాయికి పెరుగుతుంది.

ఈ చైతన్యత పెరగటం అనేది అవసరం. జీవ శాస్త్రంలోనే కాక ఇతర సైంటిస్టులలో కూడా ఈ చైతన్య దశ పెరగటం అవసరం. సెయింట్ హోయల్ వంటివారు గొప్ప విశ్వ శాస్త్రకులు అయినప్పటికీ జీవ శాస్త్రంలో బోయింగ్ 747

వంటి వాటిలో వారి దురవగాహన తొలగడానికి సహజ ఎంపికల పట్ల జ్ఞానం అవసరం అవుతుంది. మేధస్సు స్థాయిలో సహజ ఎంపిక గురించి వారికి తెలిసినప్పటికీ అందులో మునిగి తేలితే గాని లోతుపాతులు అర్థం కావు.

ఇతర వైజ్ఞానిక రంగాలను భిన్న రీతులలో మన చైతన్య దశను పెంపొందిస్తాయి. మన జీవితాలలో మన స్వల్ప స్థాయి ఎలా ఉంటుందో ఫ్రెడ్ హోయల్ వంటి వారి ఖగోళ విజ్ఞానం చూపుతుంది. మన స్థాయి మనకి తెలియజేస్తుంది. భూగర్భ శాస్త్రం వ్యక్తులుగా మన తాత్కాలిక ఉనికి గుర్తుం చేస్తుంది. 1881లో జాన్ రస్కిల్ ఇలాంటి చైతన్యతను ప్రదర్శించాడు. అలాంటిదే పరిణామ సిద్ధాంతం మనకి కాలజ్ఞానాన్ని హెచ్చరికలు చేస్తూ పోతుంది. డార్విన్ పరిణామం, సహజ ఎంపిక ఇంకెన్నో విషయాలు చూపుతుంటాయి. జీవశాస్త్రంలో పథకం అనే దానిని పటాపంచలు చేస్తుంది. అలాగే భౌతిక, విశ్వ సిద్ధాంతాలలో పథకాన్ని ప్రశ్నించమంటున్నాను. భౌతిక శాస్త్రజ్ఞుడు సస్కిండ్ ఇలా రాశాడు. 'నేను చరిత్రకారుణ్ణి కాదు. ఆధునిక విశ్వశాస్త్రం డార్విన్, వాలేస్‌తో ప్రారంభమైనదనవచ్చు. వారు స్పష్టంగా తన ఉనికిని వివరిస్తూ అలౌకిక వాదనలను నిరాకరించారు. వీరు మన జీవ శాస్త్రాలకే కాక విశ్వ శాస్త్రాల ప్రమాణాన్ని చేకూర్చారు. (సస్కిండ్, 2006 : 17).' భౌతిక శాస్త్రజ్ఞులలో ఇలాంటి చైతన్య దశలో రాసిన విక్టర్ స్టెంగర్ *హేజ్ సైన్స్ ఫౌండ్ గాడ్* (సమాధానం లేదనుకోండి) అనే పుస్తకాన్ని చదవమని కోరుతున్నాను. వైజ్ఞానిక గద్య కవితలో నాకు ప్రీతిపాత్రమైన పీటర్ హట్కిన్స్ రచన *క్రియేషన్ రీవిజిటెడ్* కూడా కోరాడు.

సహజ ఎంపిక దేవుడి సృష్టికి గొప్ప సూచన అని చెబుతున్న మతవాదుల పట్ల ఆశ్చర్యం వేయక మానదు. సహజ ఎంపిక ద్వారా పరిణామం చాలా సులువైనదని సంపూర్ణ జీవితానికి అది సుగమనం అని అంటారు. దీనినిబట్టి దేవుడు చేయాల్సింది ఏమీ లేదు !

పీటర్ హట్కిన్స్ ఇలాంటి బద్ధకస్తులైన దేవుళ్ళ గురించి ప్రస్తావించి విశ్వంలో జీవితంపట్ల కనీసం పట్టించుకోని ధోరణి ఎలా ఉంటుందో రాశాడు. ప్రపంచమే దేవుడు అనే వారికి బద్ధకస్తుడైన హట్కిన్స్ దేవుడికి ఆట్టే తేడాలేదు. ఈ దేవుడు విశ్రాంతిగా పని లేకుండా నిరుద్యోగిగా ఉంటాడు. అంటే ఏమీ చేయడన్నమాట. తను ఉన్నా లేకున్నా ఒకటే అనమాట. ఊడీ ఎలెన్ ఈ విషయాన్ని వ్యాఖ్యానిస్తూ దేవుడు ఉంటే అతడేమీ చెడు కాదు. అయితే అతడు సాధించేది ఏమీలేదు అన్నాడు సరదాగా.

## దక్కించటానికి వీలులేని క్లిష్టదశ

డార్విన్, వాల్సేస్ పరిష్కరించిన సమస్య చాలా గొప్పది. ఇందుకు ఉదాహరణగా శారీరక శాస్త్రం అణు నిర్మాణం, జీవ రసాయనం, వివిధ జీవజాలం 'సృష్టివాదులు స్వీకరించేందుకు పథకంలో పేర్కొనదగిన రచన *లైఫ్ - హౌడిడ్ ఇట్ గెట్ హియర్* అనేది ఆసక్తికరమైనది. రచయిత పేరు లేని ఈ గ్రంథం వాచ్ టవర్ బైబిల్, ట్రాక్ట్ సొసైటీ వారు 14 భాషలలో కోటీ పది లక్షల కాపీలు వేశారు. అందులో అడక్కుండానే మాకు 6 కాపీలు పంపారు.

ఈ అనామకుడి రచనల నుండి విస్తృతంగా పంపిణీ చేసిన పుస్తకం నుండి సర్ డేవిడ్ ఎటెన్‌బర్రో ఉదాహరణ కూడా చూపారు. పూల సజ్జ చూస్తుంటే మన ఊహ విచిత్రంగా మారుతుంది. సూక్ష్మాతి సూక్ష్మ అణువులు కలిసి అలాంటి అందమైన పూలను ఎలా తయారు చేస్తాయో తెలియదు. ప్రచురణ కర్తలు దీనిపై వ్యాఖ్యానిస్తూ ఇది యాదృచ్ఛికంగా వచ్చినది కాదు అన్నారు. పథకం ప్రకారం నడిచేవారికి యాదృచ్ఛికంగా కాని మాట నిజమే. ఆ మాట ఒప్పుకోవాలి. జీవశాస్త్రంలో పరిష్కరించాల్సిన మూల సిద్ధాంతం ఇది. గణాంక రీత్యా ఎంత అసంభవమైతే పరిష్కార మార్గంలో అది అంత తక్కువ సంభావ్యతను చూపుతుంది. అయితే ఇందుకు మార్గాంతరంగా పథకం, యాదృచ్ఛికం పరిష్కారాలు కావు. అసలు విషయం ఏమంటే పథకం, సహజ ఎంపిక అనేది సరైన మార్గాంతరాలు. యాదృచ్ఛికం అనేది పరిష్కారం కాదు. మనం జీవనగమనంలో అనేక అసంభావ్యతలను చూస్తున్నాం. జీవ శాస్త్రజ్ఞుడెవరు అదంతా యాదృచ్ఛికం అనడంలేదు. పథకం పరిష్కార మార్గం కాదు. యాదృచ్ఛికం నుండి బయట పడడం ఎలాగ అన్నదే సమస్య.

వాచ్ టవర్ పెండ్యులమ్‌లో పురుగులను ఆకర్షించే మొక్కను ప్రస్తావించారు. ఆ మొక్క పుప్పొడితో వాటిని పట్టుకొని మరొకమొక్కకు అందిస్తుందట. దీనిని ఆధారంగా వాచ్‌టవర్ వాళ్ళు అడిగిందేమంటే ఇదంతా యాదృచ్ఛికమా లేక దీని

వెనుక తెలివైన పథకం ఉన్నది. అయితే ఇదంతా యాదృచ్ఛికంగా జరగలేదు. దీనికి సమాధానం తెలివైన పథకం కాదు. అని గ్రహించాలి. సహజ ఎంపిక ఒక్కటే సరైన మార్గాంతరమని స్పష్టంగా తేలింది. యాదృచ్ఛికతకు ఎలాంటి అభ్యంతరమున్నదో, తెలివైన పథకానికి అలాంటి అభ్యంతరమే ఎదురవుతున్నది. తెలివైన పథకం సరైనది కాదని అసంభవమని రుజువవుతూ ఉన్నది. పైగా ఇందులో సమస్య రెట్టింపు అవుతున్నది కూడా. పథకం వేసిన వారు ఎక్కడనుంచి వచ్చారో అనేది పెద్ద సమస్యగా తయారవుతుంది. పురుగులను ఆకర్షించిన మొక్క  పథకం ప్రకారం తయారయితే పథకం వేసినవాడు ఎలా తయారవుతాడనేది ఇంకా చిక్కు సమస్యగానే ఎదురవుతుంది. ఈ విష వలయం ఛేదించే బదులు దేవుడి ప్రతిపాదన దీనిని ఇంకా పెంచుతుంది.

ఎర్రచందనం అంటేనాకెంతో ఇష్టం. మా తోటలో అది ఉండేది. వందేళ్ళ పొడవాటి చందనం చెట్టును గురించి వాచ్‌టవర్ వారు ప్రస్తావించారు. మనిషి దానివైపు చూస్తూ నిశ్శబ్దంగా దాన్ని ఔన్నత్యాన్ని గమనించి. ఆశ్చర్యపడడం తప్ప ఒకచిన్న విత్తనం అంత చెట్టును పెంచడానికి పథకం లేకుండా ఎలా సాధ్యం అయింది అనుకోవడం తప్ప మరేముంది అన్నారు. కాని  ఈ సమాధానంలో అర్థం లేదు. సహజ ఎంపిక అంటే ఏమిటో వారు తెలుసుకో దలచలేదు. లేదావారికి అవగాహన లేదు అనుకోవాలి.

మొక్కలు కిరణజన్య సంయోగక్రియ వలన  పెరుగుతాయి. ఫొటో సింథసిస్ విధానంలో 70 వివిధ రసాయనిక చర్యలు ఉన్నాయని జీవ శాస్త్రంలో అన్నారు. దీనిపై వాచ్ టవర్‌వారు వ్యాఖ్యానిస్తూ  అదొక అద్భుత సంఘటన. అవి ప్రకృతి కర్మాగారాలు అన్నారు. ప్రశాంతంగా అందంగా ప్రాణవాయువు ఉత్పత్తి చేస్తూ ప్రపంచానికి పోషణ కల్పించే ఈ చర్య అంతా కేవలం యాదృచ్ఛికమేనా, నమ్మదగినదేనా అన్నారు. ఇలా ఎన్ని ఉదాహరణలు చూస్తూ పోయినా సృష్టి వాదుల చెప్పేది ఒకటే. యాదృచ్ఛికంగా ఏదీ ఉనికిలోకి రాదని సహజ సంఘటనలన్నీ సంక్లిష్టమైనవి అన్నారు. వారు చెప్పదలచింది దీని వెనుక పథకం ఉన్నది అని, అంటే ఎవరో పథకం వేస్తున్నారు అని. ఈ దోష పూరిత తర్కానికి సైన్స్ చెప్పే సమాధానం ఏమిటంటే పథకానికి మార్గాంతరంగా సహజ ఎంపిక ఉన్నది అని. పథకం అనేది సమస్యను పరిష్కరించే బదులు పథకాన్ని వేసిన వారి వెనుక ఏ పథకం ఉండదనే ప్రశ్న వేధిస్తుంది. ఆ విషయాన్ని వారు పరిశీలిస్తున్నారు. అంటే తలవని తలంపుగా రావడం, పథకం వేయటం అనేది పరిష్కార మార్గాలు కావన్నమాట. ఇందులో ఒకటి అనంత ప్రశ్నలకు దారితీస్తుంది. సహజ ఎంపిక ఆచరణకు ఉపయుక్తమైన పరిష్కార మార్గాలు. ఇవి శక్తివంతమైన పరిష్కారాలు కూడా.

యాదృచ్ఛికత, పథకం విఫలమైనచోట సహజ ఎంపిక పరిష్కార మార్గంగా ఎలా సఫలం అవుతుందనేది చూడాలి. సహజ ఎంపిక అనేది క్రమేణా జరుగుతున్న ప్రక్రియ. చిన్న అంశాల నుండి అసంభవత్వాన్ని ప్రోది చేసుకుంటూ పోతూ ఉంటుంది. ఇది ఎన్నో సమకూడినప్పుడు యాదృచ్ఛికత దాటి పోయి అసంభవత్వాన్ని చూపుతుంది. చివరి దశలో గమనించి సృష్టి వాదులు ఆశ్చర్య పోతుంటారు. అందుకే గణాంక పద్ధతిలో ఈ అసంభవత్వాన్ని ఒకే సంఘటనగా చూడాలనుకుంటారు. కలయికను వారు అవగాహన చేసుకోలేరు.

అసంభవత్వ శిఖరాలను ఎక్కడం అనే పుస్తకంలో ఈ విషయాన్ని ఒక కథనంగా పేర్కొనాలి. పర్వతానికి ఒక వైపు శిఖరాగ్రం కనిపిస్తుంది. ఎక్కడం అసంభవం అనిపిస్తుంది. మరోవైపు పైకి ప్రాకటానికి వీలైన మార్గం ఉంటుంది. శిఖరాగ్రంలో కన్ను, సూక్ష్మ జీవుల సముదాయం చోటు చేసుకుంటుంది. అలాంటి క్లిష్ట దశ దానంతట అదే ఉన్న విషయం అసంభవత్వ సూచనలు పరిణామం పర్వతం అవతలి వైపు నుండి సులభంగా పైకి పాకుతుంది. ఒకవైపు చూస్తే దూకే పద్ధతి. మరొకవైపు చూస్తే పాకే పద్ధతి గమనించినవారు  ఇది కనుగొనడానికి దారివైపు చాలా కాలం పట్టి ఉండవచ్చునని కొన్నారు. అతడు కనిపెట్టేనాటికి న్యూటన్  సిద్ధాంతాలు పుట్టి 300 ఏళ్ళు అయింది. పైకి చూడడానికి డార్విన్ కంటే న్యూటన్ సిద్ధాంతాలు చాలా కష్టమైనవని అనుకొనే అవకాశం లేకపోలేదు.

బాంక్ తాళాల్లో ఉన్న అసంభవత్వాన్ని మరొక ఉదాహరణగా చూపడం. సిద్ధాంత రిత్యా, బాంక్ దోపిడీదారుడు అదృష్టవశాత్తు సరైన సంఖ్య వెంటనే పట్టుకోవచ్చు. అలాంటి సంభావ్యతను ఇంచుమించు జరగకుండా సంఖ్యల ఏర్పాటు చేస్తారు. ఇది ఫ్రెండ్ హోయల్ బోయింగ్ 747వంటి సరిగా రూపొందించని తాళం నంబర్లు ఊహించండి. పిల్లలు దొంగాటలో పట్టుకునే తీరు కోచ్ చూడడు. దోపిడీదారుడు నంబరు తిప్పుకుంటూ పోతే ఒక దశలో తాళం తెరుచుకొని డబ్బులు బయటపడే అవకాశం ఉంది. అచిరకాలంలోనే అతడు ధనాన్ని మూటకట్టుకొని పోవచ్చు.

సృష్టివాదులు అసంభవత్వ ఉదాహరణ రీత్యా జీవానుసరణ జాక్‌పాట్ వంటిదని

తగిలితే తగులుతుంది లేకుంటే లేదని వాదిస్తారు. ఇందులో క్లిష్ట దశలు తగ్గించడానికి వీలులేనట్లుగా చెబుతారు. కన్ను చూస్తే చూస్తుంది. లేదంటే లేదు. రెక్కలు కొట్టుకుంటాయి లేదా కదలవు. మధ్య స్థితి అంటూ వాటికి ఉండదు. కానీ ఈ వాదన తప్పు.

మన సిద్ధాంతంలో మధ్యస్థమయిన స్థితిగతులు అనేకం ఉన్నాయి. బాంకు తాళాలలో నంబర్ల కీలు దొంగలవంటివి. నిజజీవితంలోను క్రమేణ పర్వతారోహణ చేసే విధానమే ఉంటుంది. సృష్టివాదుల వీటిని గమనించరు.

డార్విన్ తన జీవుల పుట్టుపూర్వోత్తరాలలో పరిణామం మార్పులు ఎన్ని కష్టదశలు దాటుతాయో పేర్కొన్నాడు. ఈ విషయంలో వచ్చిన కష్టాలన్నీ అతడు ఊహించి పరిష్కరించినట్లుగా కనిపిస్తుంది. కొన్ని అంగాలు సంపూర్ణంగా క్లిష్టంగా ఉన్నట్లు వాటిని ఏ విధంగానూ తగ్గించి చూడలేమన్నట్లు చెబుతాడు. డార్విన్ ఈ విషయంలో కంటిని ఉదాహరణగా చెబుతాడు. కన్ను సహజ ఎంపికలో ఏర్పడిందనే వాదన అసంభవంగా కనిపించవచ్చు, వెలుగు వివిధ దశలకు పొందికగా ఇముడ్చుకునే పద్ధతి కన్నుకు ఉండదు. ఇది సహజ ఎంపికకు అసంభవమనిపిస్తుంది. అని డార్విన్ రాస్తే సృష్టివాదులు ఆ వాక్యాన్ని మళ్ళీ మళ్ళీ ఉదహరించుకుంటారు. ప్రత్యర్థులను దగ్గరకు ఆకర్షించి ముక్కుమీద కొట్టాడు. కాని డార్విన్‌కి అది మంచినీటి ప్రాయం. కన్ను క్రమేణ ఎలా పరిణమించిందో వివరించాడు. దీని వెనకున్న సూత్రం అతడికి స్పష్టంగా తెలుసు ఆ విషయంలో డార్విన్ చెప్పిన మాటల్ని. సృష్టివాదులు ఉదహరించరు.

సగం కన్నువలన, సగం రెక్క వలన ఏమిటి ప్రయోజనం అని వాదిస్తారు. పనిచేసే అంగం సంక్లిష్టమైనప్పుడు అందులో ఒక భాగాన్ని తొలగిస్తే మొత్తం పనిచేయడం మానేస్తుందంటారు. కన్ను, రెక్క విషయంలో ఇది నిజమంటారు. ఒకక్షణం ఆలోచిస్తే ఇందులో దోషం బయటపడుతుంది. చత్వారం ఆపరేషన్ చేయించుకున్న వ్యక్తి అద్దాలు లేకుండా రూపాన్ని సరిగా చూడలేడు. కాని చెట్టు మీద నుంచి కిందపడడం. శిఖరం నుండి ఊగటం వంటి ప్రమాదాలకు లోను కాకుండా ఆకారాన్ని గ్రహించాడు అలాగే సగం రెక్క అసలు రెక్క లేనిదానికంటే చాలా నయం. సగం రెక్క వలన కొంత ఎత్తు నుండి కింద పడకుండా రక్షించగలదు. 81 శాతం ఒక రెక్కయితే. కొంత ఎత్తయిన చెట్టునుండి అయినా పడినప్పుడు రక్షించగలదు. ఈ విధంగా ఒక శాతం నుండి వంద శాతం వరకు అంచలంచలుగా ఉపయోగాలున్నాయి.

సగం కన్ను జంతువులను ఎలా కాపాడగలమో, 49 శాతం కన్నుకన్నా ఇది ఎలా ఉపయోగమో గమనించవచ్చు. ఆహారాన్ని వెంటాడి తెచ్చుకోవడానికి పక్షులకు ఈ పద్ధతులే తోడ్పడతాయి. రెక్కలలో ఇది సర్వసామాన్యం. మానవుడి సగం కన్ను కన్నా తక్కువ స్థాయిలో బలపరుపుగా ఉన్న కీటకము కన్ను తక్కువ అని తెలుసుకోవచ్చు. ఈ రెంటికీ మధ్య నాటిలస్ ఊహించవచ్చు. బల్లపరుపు కీటక కన్ను వెలుగు నీడలు చూడగలదు. కానీ స్పష్టత గమనించదు. నాటిలస్ స్పష్టమైన ఆకారాన్ని చూడగలదు. కానీ మనిషి చూసినంత స్పష్టత దానికి లేదు. వెన్నెముక లేని జీవుల కళ్ళు అసలు కళ్ళు లేని వాటికంటే చాలా నయం. మానవుడి కళ్ళు శిఖరాగ్రంలో ఉండగా మిగిలిన వాటికి మధ్యస్థస్థాయిలో ఉంటాయి. ఈ కళ్ళ పరిణామాన్ని క్లయింబింగ్ మౌంట్ ఇంప్రోబబుల్‌గా వర్ణించారు.

పథకం ప్రకారం వచ్చాయనే సిద్ధాంత కర్తలు చెప్పే ఉదాహరణలు అడ్డం తిరుక్కొని సృష్టివాదులు తమ ఇష్టమయిన ప్రచారాలు చేస్తున్నారు. వారంతా తప్పు చేస్తున్నారనేది మనం గ్రహిస్తే అదొక హెచ్చరిగా తోడ్పడుతుంది.

వస్తువుల్ని తగ్గించి చూడలేనంత క్లిష్టదశలో ఉన్నట్లు చెప్పవచ్చు. వాటి వివరాలు తెలియపోవడమే ఇందుకు కారణం. సైన్సు పక్షాన ఉన్నవాడు పిడివాదన చేయరాదు. ప్రకృతిలో తగ్గించరాని క్లిష్టదశలు ఉంటే ఉండవచ్చు అని నిదర్శన పూర్వకంగా చూపగలిగితే డార్విన్ సిద్ధాంతం తప్పు కావచ్చు. ఈ విషయాన్ని డార్విన్ కూడా చూపించాడు. క్రమేణ అంచల వారీగా కాకుండా ఏదైనా ఒక అంగం క్లిష్ఠదశలో ఉన్నదంటే నా సిద్ధాంతం పోతుంది. కానీ అలాంటిది ఎక్కడా కనిపించదు. డార్విన్ అనంతరం కూడా ఎన్ని ప్రయత్నాలు చేసినా అలాంటిదేమీ కనిపించలేదు. సృష్టివాదానికి అనుకూలంగా ఎన్ని విషయాలు చెప్పినా విశ్లేషణకు అందలేదు. అయితే వివేచనాత్మక పథకం ఇలాగే పటాపంచలయిపోతుందని అనేవారెవరు. ఇప్పటికే పథక సిద్ధాంతం ఆ దశకు చేరుకున్నది. దేవుని గురించి మనకు ఎంత తక్కువ తెలిసినా ఒకటి మాత్రం ఖాయం దేవుడు చాలా సంక్లిష్టమైన తగ్గించడానికి వీలులేని రీతిలో ఉండక తప్పలేదు.

తేడాలే ఆరాధ్యాలు :

తగ్గించడానికి వీలులేని క్లిష్టతలను వెతకడం అశాస్త్రీయ ధోరణి. నేటి అజ్ఞానాన్ని ఆధారంగా వర్ణించే రీతి అది. మతవాది డెట్రిక్ బోన్ హాఫర్ ( ) ఇలాంటి వాదాన్ని ఖండిస్తూ తేడాలను ఆరాధించే తప్పుడు తర్కం అన్నాడు. నేటి అవగాహనలోనూ

జ్ఞానంలోనూ తేడాలను సృష్టివాదులు వెతుకుతుంటారు. తేడా స్పష్టంగా కనిపిస్తే దానిని నింపవలసిన వాడు దేవుడే అంటారు. కానీ బోన్ హాఫర్ వంటివారు ఈ విషయంలో ఆందోళన చెందేదేమిటంటే సైన్సు పురోగమిస్తున్నప్పుడు తేడాలు తగ్గిపోతూ ఉన్నాయి. అలాంటప్పుడు దేవుడికి చేయవలసిందంటూ ఏమీ లేదు. దాక్కోవలసిన స్థలమూ లేదు. అయితే సైంటిస్టులను కలవర పెడుతున్న సమస్యలేమిటి ? అజ్ఞానాన్ని అంగీకరించడం శాస్త్రీయ విధానంలో ప్రధాన భాగమే. భవిష్యత్తులో మనం జయించాల్సిన వాటిని ఒక సవాలుగా స్వీకరించడం కూడా కాదు. ఇప్పటికే కనిపెట్టిన వాటితో సైంటిస్టులు విసుగెత్తి ఉన్నారు అని మేట్‌రిడ్లే రాశారు. అజ్ఞానమే మనల్ని ముందుకు సాగే టట్లు చేస్తుంది. మార్మిక వాదులు మార్మికతలోనే ఉండాలనుకుంటారు. కానీ సైంటిస్టుల మార్మికత వారిని ఏదో చేయాలని పురికొల్పుతుంది. తెలిసిన దాంతో తృప్తి పడి ఉండాలని మతం అనుకోవడం చెడు ఫలితాలకు దారి తీస్తుంది. మంచి సైన్సులో లక్షణాలేమంటే అజ్ఞానాన్ని అంగీకరించడం తాత్కాలిక మార్మికతను ఒప్పుకోవడం. సృష్టివాద ప్రచారకులు శాస్త్రీయ జ్ఞానంలో ఉన్న తెలియని అంశాలను ఏదో పథకం నింపేస్తుందని ఎత్తుగడగా ప్రచారం చేయడమే తప్పు. ఉదాహరణకు చూడండి. (వీజిల్) చిరు కప్ప కాళ్ళు చాలా సంక్లిష్టమైనవి. వాటి భాగాలన్నీ పూర్తి రూపదిద్దుకుంటే తప్ప ఎందుకూ పనికిరావు. అయితే చిరుకప్ప కాళ్ళు క్రమేణా పరిణమించాయనడానికి వీలులేదు. ఈ విషయాన్ని తక్షణమే సమగ్రంగా సైంటిస్టు వివరించలేకపోతే సృష్టి వాది ఏమంటాడంటే అక్కడే తెలివిగల పథకం పనిచేస్తుందంటాడు. ఈ తర్కంలోనే తప్పులున్నవి. ఒక సిద్ధాంత ఒక చోట విఫలమయితే రెండో సిద్ధాంతం సరయినదని వాదించటమే దీని అర్థం. సరయినది అనే దీని సిద్ధాంతాన్ని అన్ని కోణాల నుంచి పరిశీలించకుండానే నిర్ధారణకు వచ్చేస్తారు. తెలివిగల పథకం పాసయినట్టే చెప్పేస్తారు. పరిణామానికి వర్తించిన కఠిన నిబంధనలకు దీనికి చెందవు అనమాట.

తాత్కాలికంగా కొంత అస్థిరత ఉన్నప్పుడు శాస్త్రీయ రంగంలో అలాంటిది సహజంగా ఒక్కోసారి అవసరమయినప్పుడు సృష్టివాదులు దాన్ని ఆసరాగా తీసుకుంటారు. సైంటిస్టులు ఇలాంటి వాదనలు ఉన్నప్పుడు చిరుకప్పలు ఎలా పరిణమించాయో చెప్పే నైపుణ్యత నాకు లేదు. ఈ విషయం యూనివర్సిటీ లైబ్రరీకి వెళ్ళి పరిశీలించాల్సి ఉంటుంది అన్నారనుకోండి ఆ పరిశీలన జరగక ముందే సృష్టివాదులు చిరుకప్పను దేవుడు సృష్టించాడని ప్రకటించేస్తాడు.

సృష్టివాదులు గెలుపొందామని ప్రకటించుకోవడానికి, సైంటిస్టులు శాస్త్రీయ పద్ధతిని అనుసరిస్తూ మనకు తెలియని విషయాన్ని ఒప్పుకున్నప్పుడు ఇలాంటి చిక్కులు ఎదురవుతాయి. సృష్టివాదులకు సాక్ష్యాధారాలు లేవు. ఇవి సైన్స్ జ్ఞానంలో ఉన్న తేడాల నుండి పుట్టిన కలుపు మొక్కలు. సైంటిస్టులు వాటిని పరిశీలించాలంటారు. అలాంటప్పుడు మత జ్ఞానంలో కేవలం ప్రచారం కోసం నేలబారుగా వాదించేవారికి వ్యతిరేకంగా బోన్ హాఫర్ వంటివారు బయల్దేరితే సైన్స్ కూడా వారితో చేతులు కలుపుతుంది.

సృష్టివాదులు ఈ తేడాను గమనించి మత వాదానికి మద్దతునివ్వడం వారి ప్రత్యేకత. సముద్ర గర్భంలో లేదా ప్రాచీన కాలంలో జరిగిన ప్రేలుళ్ళను వ్యాఖ్యానిస్తూ పరిణామ చరిత్రలో ఇవి ప్రవేశపెట్టినట్లున్నది అని రాశాను. అలాంటి మాటవరస ప్రకటనలు ఉత్తరోత్తరా రానున్న వివరణలకు పీఠికలాంటివి. కానీ మతవాతులు ఆ మాటలను పట్టుకొని ప్రాచీన శిథిలాల ఆధారాలే తమకు మద్దతునిస్తున్నాయని ప్రకటించుకుంటారు.

మారుతున్న రీతులకు శిథిలాలు ఎలా వివరణ సముకూరుస్తాయో పరిశోధనా పూర్వకంగా ఆధారాలు లభించాయి. ఇంకా కొన్ని తేడాలు మిగిలిపోయాయి. ఈ తేడాలను నింపే శిథిలాలు కనుగొన్నప్పుడు సృష్టివాదులు బయల్దేరి అప్పుడు తేడాలు రెట్టింపు అయ్యాయని సగర్వంగా చెబుతారు. మైకెల్ షెర్మర్ ఈ విషయాన్నే హాస్యంగా ప్రకటించాడు. పరిణామ సంధి క్రమంలో వివరణ ఇచ్చేటప్పుడు ప్రాచీన శిథిలాలు లభించక పోతే పరిణామ సంధి క్రమం లేదని అక్కడ దేవుడు జోక్యం చేసుకుని ఉంటాడని అంటారు.

పరిణామంలోగానీ మరే సైన్సులో గానీ అడుగడుగునా పూర్తి ఆధారాలు కావాలనడం తర్కబద్ధమేమీ కాదు. హత్య చేసినందుకు శిక్షించేముందు నేరానికి దారితీసిన ప్రతిక్షణం ఎలాంటి తేడాలు లేకుండా సినిమాటిక్ రికార్డు కావాలనడమే ఈ వాదన. కళేబరాలలో కొంత భాగమే అవశేషాలుగా లభించాయి. అలాంటివి ఎన్ని లభిస్తే అంత అదృష్టం అనుకోవాలి. ఒకవేళ అవశేషాలే లభించకపోతే ఇతర ఆధారాలు పరిణామానికి ఉన్నాయి. అందులో జన్యు అణుశాస్త్రం భౌగోళిక పంపిణీలు పరంగా లభించాయి. ఒక అవశేషం భూగర్భంలో తక్కువ స్థానంలో లభిస్తే సిద్ధాంతాన్ని త్రోసిరాజనే అవకాశం ఉంది. పరిణామాన్ని దోషపూరితంగా చెప్పదలిస్తే అది సాధ్యమేనని జె.బి.ఎస్.

హాల్డే () వంటివారు చమత్కరించారు. పాత సృష్టివాదులు బొగ్గుగనుల్లో మానవుల పుర్రెలను అడుగులను రాకాసి బల్లులుగా పేర్కొన్నప్పటికీ ప్రమాణిక ఆధారాలేవీ లభించలేదు.

సృష్టివాదుల దృష్టిలో తేడాలన్నీ దేవుడే నింపుతాడు. ఇలా కనిపించే తేడాలు సిద్ధాంతీకరిస్తుంటే క్రమేణా వచ్చిన పరిణామాన్ని పట్టించుకోరు. సమాచారం తగినంతగా లభించనప్పుడు అవగాహన అంతగా లేనప్పుడు అదంతా దేవుడికి అంటగడతారు. తగ్గించడానికి వీలులేని క్లిష్ట పరిస్థితులను మనూహలో లోపంగా కూడా భావించాలి. కన్ను సూక్ష్మ జీవులు, జీవరసాయనాలు తగ్గించడానికి వీలులేని క్లిష్టమైనవిగా పేర్కొంటారు. రెక్కలు తమ కళ్ళు మొదలైనవాటిని అలా ఉంచి ఇంకా అనేకమైన క్లిష్ట వస్తువులను ఈ విధంగానే వర్ణిస్తారు. దానికి పథకం అనేది ఉన్నదని అంటారు. ఇందుకు ఉదాహరణగా చిరుకప్పను చూపుతారు. అందులో వాదోపవాదాలకు కానీ సమర్థతకానీ చోటివ్వరు. అది సైన్సు కాదు.

వ్యక్తిగతంగా నేను అంచలవారీగా నిర్మితమయ్యానని ఊహించలేదు. అంటే నేను క్లిష్టమైన పదార్థాన్ని కనుక పథకం ప్రకారం ఆవిర్భవించాను. అలా చెప్పినప్పుడు సైంటిస్టుకు దొరికిపోయింది. ఒకవేళ వివరణతో సైంటిస్టు ముందుకు రాకపోయినా పథకం స్పష్టంగా వివరిస్తున్నట్లు ఎక్కడా తార్కికంగా లేదు. పథకంలో బద్ధకం, ఓటమి, తేడా ఆధారంగా వాదించడం కనిపిస్తుంది. ఇది వ్యక్తిగత దోషాలవలన అనవచ్చు.

గొప్ప ఇంద్రజాలం చూస్తున్నారనుకోండి పెన్, టెల్లర్ గొప్ప మాంత్రికుల జంట. ఇరువురూ ఒకరినొకరు పిస్టళ్ళతో కాల్చుకుంటున్నట్లు స్టేజిపై కనిపిస్తారు. పంటితో బుల్లెట్ గుండ్లు పట్టుకున్నట్లు ఉంటుంది. ఆ బుల్లెట్లపై ఎలాంటి మరకలు రాకుండా జాగ్రత్త పడతారు. తరువాత పిస్టల్‌లో పెడతారు. నిపుణులైన స్వచ్ఛంద సేవకులు వీటిని పరిశీలిస్తారు. ఎలాంటి మాయాజాలం లేదని చూపుతారు. టెల్లర్ కొట్టిన బుల్లెట్లు పెన్ గురి చేసిన బుల్లెట్లు పరస్పరం వారి నోట కనిపిస్తాయి. ప్రేక్షకులంగా ఉన్న నేను అదొక ట్రిక్కని గ్రహించలేకపోయాను. దీనిని అద్భుతం అని దీనికి శాస్త్రీయ వివరణ లేదని. ఇది అతీంద్రియమని అంటాను అనుకోండి. కాని ఎక్కడో మన శాస్త్రీయ పరిజ్ఞానం నాకు భిన్నమైన సందేశం పంపుతుంది. పెన్, టెల్లర్ ప్రపంచ ప్రసిద్ధ మాయాజాలికులు. స్పష్టమైన వివరణ ఈ చర్య వెనక ఉన్నది. వీరిని ఊహించడానికి, వివరించడానికి మాకు తగిన ఆధారాలు లేవు. అయితే ఇది సంక్లిష్టమైనదిగా కనిపించవచ్చు. చెంచాను మాయాజాలం ద్వారా వంచేసినట్లు ఆ తరవాత దానిని అతీంద్రియ శక్తిగా చెప్పినట్లు జరిగితే దానిని నమ్మినవారు ఎలాగో. ఈ విషయంలోనూ నమ్మి ఒక నిర్ణయానికి రావడం అలాంటిదే. ఇందులో పథకం ప్రకారం ఇస్తున్నారనేది ఏదీలేదు.

స్కాట్లెండ్ రసాయన శాస్త్రజ్ఞుడు ఎ. జి. కైన్ స్మిత్ సెవెన్ క్లూస్ ఇన్ ఓరిజన్ ఆఫ్ లైఫ్ అనే గ్రంథంలో ఆర్చి ఉపమానముతో ఇలా అన్నాడు. రాళ్ళతో ఒక ఆర్చిని కట్టినప్పుడు అది చాలా క్లిష్టమైనదిగా కనిపిస్తుంది. ఒక రాయి తీస్తే మొత్తం పడిపోతుంది. దానిని ఎలా నిర్మించారు ? ఒక పద్ధతిలో రాళ్ళు గుట్టగా పోసి జాగ్రత్తగా ఒక్కొక్కటీ తీస్తూ ఉంటారు. కట్టడంలో ఇలాంటివి చాలా కనిపిస్తాయి. నిర్మాణం పూర్తి అయిన తరవాత దాని చుట్టూఉన్న ఊతం తొలగిస్తారు. అట్లా స్థిరంగా ఉంటుంది. పరిణామంలో కూడా ఒక అంగం లేదా చట్రం ఇలాంటి ఊతాలతో నిర్మితమై తరవాత తొలగించబడి ఉండవచ్చు.

తగ్గించడానికి వీలులేని క్లిష్టదశ అనేది కొత్త భావన ఏదీ కాదు. 1996లో మైకెల్ బే హే తొలుత ఈ భావాన్ని ప్రవేశ పెట్టిన సృష్టి వాది. జీవ శాస్త్రంలో సృష్టి వాదనలు కొత్త రంగంలో ప్రవేశిస్తున్నదని అన్నారు. జీవ రసాయన శాస్త్రం, జీవాణువుల శాస్త్రం గమనిస్తే కన్ను, రెక్కలు కంటే ఎక్కువ తేడాలు కనిపించే అవకాశం ఉందన్నమాట. సూక్ష్మ జీవులలో ఇవి ఎక్కువగా ఉంటున్నాయన్నారు.

ప్రకృతిలో ఈ సూక్ష్మ జీవులు వింతగా జనించాయి. మానవ సాంకేతికానికి బయట యధేచ్ఛగా తిరుగుతున్న ఇరుసును పోలి ఇవి ఉంటాయి. పెద్ద జంతువుల చట్రాలలో తగ్గించడానికి వీలులేని క్లిష్టతకు ఉదాహరణలు అందుకే కాబోలు అది ఉనికిలో లేదు. అయితే నరాలు, రక్త నాళాలూ ఎలా వచ్చాయి ? (పిల్లల రచయిత ఫిలిప్ పుల్‌మల్ హిజ్ డార్క్ మెటీరియల్స్ అనే గ్రంథంలో చెట్లతోపాటు సహజీవనం చేసే కొన్ని జంతువులున్నాయన్నారు. అవి ఉత్పత్తి చేసే గింజలలో మధ్య రంధ్రం ఉంటుంది. ఇవి చక్రాలను పోలి ఉంటాయి. ఈ చక్రాలు శరీరంలో భాగం కాదు అందువలన నరాలు, రక్తనాళాలు లేవు. పులమర్ చెప్పిన దాన్ని బట్టి ఇది పనిచేసే తీరులో రహదారులవంటి నునుపైన సహజ పట్టీలుంటాయి. ఎగుడు దిగుడుగా ఉండే దారులలో చక్రాలు సరిగా పనిచేయవు.) ఒక సూక్ష్మజీవి దారంవలె సాగి ఉన్నప్పుడు నీటిలో దారులు ఏర్పరచు కుంటాయి. అంటే ఈదటానికి బదులు ఇలా దారి ఏర్పరచుకోవడం ఒక పద్ధతి. అది ఒక జల్లీ లేదా ఇసుకవలె ఉండటం వలన అందులో

సూక్ష్మ జీవులు దారులు ఏర్పరచుకుంటాయి. ప్రోటోజోవా వంటి పెద్ద సూక్ష్మజీవుల కంటే ఫ్లాజిలం వంటి చిన్న సూక్ష్మజీవులు తరంగంవలె ఊగిసలాడవు. ఇది ఒక మోటారు పనిచేసే తీరులో ఉంటుంది. కండరం ఎలా పనిచేస్తుందో  సూక్ష్మ జీవుల ప్రపంచం అలాగే పనిచేస్తుంది. ఇది ఒక మోటారు వంటిది. (ఇంజనీరింగ్ ప్రమాణాలతో పోలిస్తే ఇదేమంత సమర్థమైనది కాదు.)

బే హే ఎలాంటి వివరణ, సమర్ధన చేయకుండానే ఈ సూక్ష్మజీవుల పనితీరును చాలా క్లిష్టమైనదిగా అభివర్ణించాడు. అతడు సరిగా ఊహించలేకపోవడమే ఇందుకు కారణకావచ్చు. జీవ సాహిత్యంలో నిపుణులు ఈ సమస్యను అశ్రద్ధ చేశారంటారు. ఈ ఆరోపణ తప్పు అని 2005లో పెన్సిలివేనియాలో న్యాయమూర్తి జాన్ ఈ జోన్స్ ఎదుట ప్రమాణ పూరితంగా తేలింది. అక్కడ నిపుణులుగా సృష్టివాదుల పక్షాన తెలివిగల పథకాన్ని గురించి సాక్ష్యం చెప్పబోయిన బేహే దారుణంగా విఫలం అయ్యాడు. అలాంటి అనుభవం అతడికి అదే మొదటిది కాదు.

తగ్గించడానికి వీలులేని సంక్లిష్టతలో ప్రధానాంశం ఏమంటే ఏ ఒక్క భాగం కూడా దాని అంతట అది ఉపయోగకారి కాదు. ఏ పని చేయాలన్నా అన్ని భాగాలూ వాటి స్థానంలో ఉండి ఉండాలి. జీవ శాస్త్రజ్ఞులు ఈ విషయంలో మొత్తంగా కాకా విడివిడిగా భాగాలు ఎలా పనిచేస్తాయో కనుగొన్నారు. బ్రౌన్ యూనివర్సిటీలో కెన్నెట్ మిల్లర్ ఈ విషయంలో చక్కగా వివరించాడు. బేహే వాదనలకు అరిగిపోయిన వారిని మిల్లర్ రాసిన ఫైండింగ్ డార్విన్స్ గాడ్ చదవమంటారు.

సూక్ష్మ జీవుల రోటరీ ఇంజన్ పద్ధతిలో మిల్లర్ ఒక విధానాన్ని సూచించాడు. దీనికి టైప్ త్రి సెక్రటరీ సిస్టమ్ అన్నాడు ఇతర జీవులపై ఆధారపడే పరాన్న జీవులు విషపూరిత స్రవం పంపించడానికి ఈ పద్ధతిని వినియోగిస్తాయి. మానవులలో అయితే ఒక రంధ్రంలో గుండా ద్రవాన్ని వెదజల్లే పద్ధతిని దీంతో పోల్చవచ్చు. సూక్ష్మ జీవులలో ఇది భిన్నంగా కనిపిస్తుంది. ప్రతి అణువు ఇలా స్రవాన్ని పంపించేటప్పుడు నిర్దిష్టమైన ప్రొటీన్‌ను విడుదల చేస్తుంది.  ఇది ద్రవపదార్థం అనే దానికంటే ఘన పదార్థమే అనవచ్చు. ప్రతీ అణువు కూడా ఒక  ప్రత్యేకమైన రీతిలో ఈ కార్యక్రమం నిర్వహిస్తుంది. జూదం ఆడడానికి వినియోగించే స్లాట్ మిషన్ వంటిదే ఇది కూడా. ఈ సూక్ష్మజీవులతో కూడిన యంత్రాలు పరస్పర సంబంధం లేనివిగా కనిపిస్తాయి. బహుశ ఇతర సూక్ష్మ జీవుల నుండి వీటిని అనుకరించి అనుసరిస్తారేమో తెలియదు. సూక్ష్మ జీవులు ఈ పనులు చేయడంలో నైపుణ్యతను చూపిస్తాయి. అదొక ఆసక్తికరమైన విషయం.

ప్రొటీన్ అణువులు సూక్ష్మజీవుల మోటారువలె పోలి ఉంటాయి. పరిణామ వాదికి ఈ విషయం స్పష్టపడుతుంది. వాజిలాన్ మోటార్ పరిణామంలో పనిచేసే తీరు యంత్రంలోని ఇరుసువలె తిరుగుతూ ఉంటుంది. అంటే ఇది పరిణమించక ముందే దీనిలోని కీలక భాగాలు వాటి స్థానాలలో ఉండి ఉండాలి.

తెలివిగల పథకం సిద్ధాంతంతో సరిపెట్టుకుంటే శాస్త్రజ్ఞులు ముందుకు పోలేరే.దైనా పనిచేసే తీరు అర్థం కాకపోతే అది దేవుడు చేశాడనుకుంటే సరి. నరాల పనితీరు ఎలా ఉంటుందో అర్థం కాలేదా ? సరే మెదడులో జ్ఞాపకం ఎలా ఉంటుందో తెలియలేదా ? పోనీ. కిరణజన్య సంయోగం చాలా చిక్కులతో ఉండదా ? అద్భుతం. ఈ సదస్సుపై ఇక ఆలోచించవద్దు. దేవుడికి దణ్ణం పెట్టుకో. ఈ మార్మికతను గురించి తలపగలకొట్టుకోవద్దు. అజ్ఞానాన్ని గురించి ప్రచురణలు చేయవద్దు. అవన్నీ దేవునికి వదిలేసెయ్. ఇది వాటి పరిష్కార మార్గం. సెయింట్ అగస్టిన్ ఈ విషయాన్ని ఇలా అంటాడు. 'ఆసక్తి అనే దుగ్ధ ప్రమాదకరమైనది. దీనివలన ప్రకృతి రహస్యాలు తెలుసుకోవాలని తాపత్రయపడతాం. అవి మన అవగాహనకు మించిపోయినవే. వాటిని తెలుసుకోవాలని ప్రయత్నించకూడదు. (ఫ్రీమన్ 2002లో వీటిని ప్రస్తావించాడు.).

ఇమ్యూన్ విధానంలో తిరుగులేని సంక్లిష్టత ఉందని బేహే తనకు ప్రీతిపాత్రమైన ఉదాహరణగా తెలిపారు. ఈ విషయమై న్యాయమూర్తి జోన్స్ ఏమన్నాడో చూడండి.

'1996లో ప్రొఫెసర్ బేహే క్రాస్ పరీక్షలో ఇమ్యూన్ విధానానికి పరిణామ వివరణ సైన్సు చెప్పజాలదని ఇమ్యూన్ పద్ధతిని గురించి వివరణ ఇచ్చిన 9 పుస్తకాలు నిపుణులు పరిశీలించిన 58 వ్యాసాలు, పాఠ్య గ్రంథాలు అతని ముందుంచాడు. అయినప్పటికీ అదేమంత సాక్ష్యాధారం కాదని, అది చాలదని అన్నాడు.'

క్రాస్ పరీక్షలో బేహే తన ముందుంచిన నిపుణుల పరిశీలక పత్రాలు చదవలేదని ఒప్పుకున్నాడు. ఎరిక్ రాత్‌ఛైల్డ్ (Eric Rothschild) ఈ క్రాస్ పరీక్ష చేశాడు. ఇమ్యునాలజీ కష్టతరమైనదే కానీ దానిపై పరిశోధన ఉపయోగకారి కాదు అని బేహే కొట్టి పారేయడం క్షమించరానిది. సాధారణ ప్రజల మధ్య, రాజకీయవాదులతో ప్రచారం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంటే ఇది ప్రయోజనం లేనిమాట నిజమే. ప్రపంచాన్ని గురించి నిజమైన సత్యాలు కనుగొనడం ముఖ్యం. బేహేను విన్న తరువాత రాక్ ఛైల్డ్ ఈ విధంగా ఊహించాడు.

'ఇమ్యూన్ విధానాన్ని గురించి కనుగొనడానికి సైంటిస్టులు పరిశోధిస్తున్నారు. ఇందులో ప్రమాదకర జబ్బులను గురించి కూడా పరిశోధన ఉన్నది. డబ్బులకు ఆశించకుండానే సైంటిస్టులు ఈ పుస్తకాలను వ్యాసాలను రాస్తున్నారు. తీవ్రమైన రోగలక్షణాలు నయం చేయడానికి వారి కృషి తోడ్పడుతుంది. ఇందుకు భిన్నంగా శాస్త్రీయ వైద్య రంగాలలో ప్రొఫెసర్ బేహే వంటివారు తెలివిగా పథకం పేరిట భవిష్యత్తు తరాలవారికి ఎలాంటి ఉపయోగం చేయలేకపోతున్నారు.' (డోవర్ కోర్టులో జరిగిన విషయాలను ఎ. బొటారో, ఎం.ఎ.ఇన్‌లే, ఎన్. జె. మజ్ కే రాశారు. నేచర్ ఇమ్యునాలజీ 7, 2006, 433-5).

అమెరికాలో జన్యు శాస్త్రజ్ఞుడు జెరీ కోయనె (Jerry Coyne) ఒక సమీక్షలో బేహే పుస్తకాన్ని గురించి ఇలా రాశాడు. 'వైజ్ఞానిక చరిత్ర చూపేదాన్నిబట్టి మన అభిమానాన్ని దేవుడనే పేరుపెట్టి చూపుకుంటే ఎక్కడికీ సాగిపోలేము. తెలివిగల పథకాన్ని గురించి గార్డియన్ పత్రికలో కోయనె పై ఇలా వ్యాఖ్యానించారు 'దేనినైనా దేవుణ్ణి అడ్డం పెట్టుకుని వివరించే ప్రయత్నం ఎందుకు చేస్తారు ? అది వైఫల్యానికి సూచన. నాకు తెలియదంటూ ఆధ్యాత్మిక ముసుగు కావడానికి. దేవుడికి అంటగడితే అర్థం ఏమంటే అందుకోలేని, తెలియరాని పరిధిలోకి నెట్టివేయడం. దీని ఫలితం ఏమంటే ప్రకృతి వెలుపల ఏదో ఉందని అస్పష్టంగా అర్థం లేని తాత్విక చింతన చేయడమే. దీనివలన ఎలాంటి వివరణా ఇచ్చేదికాదు. (నేచర్ 383, 1996, 227-8). డార్విన్ సిద్ధాంతం మన చైతన్యతనే అనేక తీరులుగా రేకెత్తిస్తుంది. పరిణమించిన అంగాలు సమర్ధవంతంగా ఉంటాయా? లోపాలన్నీ పథకం ప్రకారం వచ్చినవి కావని స్పష్టపడుతుంది. గొంతులోని నరాలు పరిణామ చరిత్రలో ఇందుకు ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. మానవుడుపడే బాధలలో నడుము నొప్పి, పార్శ్వపు తలనొప్పి. గర్భసంచి పెరగడం, బుడ్డా, మొదలైనవి మానవుడు గతంలో నాలుగు కాళ్ళమీద నడవడం మానేసి రెండు కాళ్ళమీద నడవడంతో వచ్చిన సమస్యలే. సహజ ఎంపికలో జరుగుతున్న వృధా, క్రూరత్వం వలన కూడా మన చైతన్య దశ పెరుగుతున్నది. మాంసాహార జీవులు పథకం ప్రకారం అందంగా సమకూర్చబడతాయా ? తప్పించుకునే జంతువులు ఆ పథకానికే చెందినవా ? ఇందులో దేవుడు ఎవరి పక్షంలో ఉన్నాడు. (డాకిన్స్ 1995).



కళ్ళు, రెక్కలు, సూక్ష్మ జీవులు, ఇమ్యూన్ విధానం పై ఆశలు వదులుకున్న మతవాదులు జీవం పుట్టుక గురించి ఉన్న తేడాలపై ఇంకా ఆశ పెట్టుకున్నారు. పరిణామానికి మూలం జీవేతర రసాయనిక దశ నుండి వచ్చినదనడంలో వారికి తేడాలు కనిపిస్తున్నాయి. ఆ తేడా చాల ఎక్కువగా ఉన్నది. మత వాదికి అందులో ఊరట కనిపించడంలేదు. జీవోత్పత్తి పూర్వం ఎప్పుడో ఒకసారే జరిగి ఉండాలి. ఈ అసంభవ సంఘటన మనం ఊహించినదానికంటే ఎక్కువ స్థాయిలోనే ఉద్భవించి ఉండాలి. ఉత్తరోత్తర పరిణామ క్రమాలను అంచలవారీగా మళ్ళీ మళ్ళీ నిర్మించి చూశారు. ఇదే పద్ధతి జీవుల పుట్టుకకు అన్వయించలేకపోతున్నారు. ఒకేదశలో జీవి జనించిన తీరు. అంత అసంభవమైనదేమీ కాకపోవచ్చు.

జీవి పుట్టుక కలవరపరుస్తున్నా జీవ సూత్రాన్ని ఆధారంగా దీనికి వివరణ ఇవ్వవచ్చు. 1974లో బ్రాండన్ కార్టర్ అనే బ్రిటిష్ గణిత శాస్త్రజ్ఞుడు ప్రకృతి జీవ సూత్రాన్ని పేర్కొనగా, జాన్ బరో, ఫ్రాంక్ టిప్లర్ దీనిని విస్తృతంగా చర్చించారు. (దీనికి దృష్టి సూత్రము ఉంటే బాగుండేదని కార్టర్ అన్నాడు. 1988లో బరో, టిప్లర్ రాసిన విషయం చూడవచ్చు. సాధారణంగా విశ్వానికి ఈ వాదనను అన్వయిస్తారు. కాని నేను మన గ్రహాలను దృష్టిలో పెట్టుకుని విషయం చెప్పదలచుకున్నాను. మనం భూమిపైన ఉన్నాము. కనుక గ్రహంగా మనల్ని ఆదుకుంటున్న భూమి విశిష్టమైనది. మన జీవితానికి నీరు అవసరం. కొందరు జీవ శాస్త్రజ్ఞులు ఆకాశంలో మరెక్కడయినా నీరు ఉందేమోనని అన్వేషిస్తున్నారు. సూర్యుని వంటి నక్షత్ర మండలంలో ఉన్న గ్రహాలలో ఎక్కడయినా నీరు ఉన్నదా అని చూస్తున్నారు.

జీవితానికి తోడ్పడే మండలం గుండ్రంగా ఉండాలి. జీన అనే గ్రహాన్ని కొత్తగా కనుగొన్నారు. దీనిని కనుగొన్నప్పుడు అది గోళాకారానికి భిన్నంగా ఉన్నట్టు తెలిసింది. 560 సంవత్సరాలకు ఒకసారి ఈ గ్రహం సూర్యుడికి సమీపంగా వస్తుంది. హాలీ తోక చుక్క ఉష్ణోగ్రత 47డిగ్రీల సెంటీగ్రేడ్ పెరిహెలియన్ - మైనస్ 270 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎఫిలియన్ మధ్య ఉంటుంది. భూమి ఇతర గ్రహాలవలెనే వృత్తాకారంలో పరిభ్రమిస్తుంది. భూమి పరిభ్రమణ వృత్తాకారంలోనే సాగిపోతున్నది. సూర్యుని పరిధిలో భూమి స్థితినిబట్టి జీవపరిణామాలకి ప్రత్యేక స్థితి ఏర్పడింది. జూపిటర్ తీవ్రస్థాయిలో గురుత్వాకర్షణ శక్తితో ఉండగా భూమిని తాకే శకలాలను అడ్డుకునే పరిస్థితి ఆ గ్రహానికి ఉన్నది. భూమికి ఉన్న ఏకైక చంద్రుడు పరిభ్రమణను క్రమపద్ధతిలో అట్టిపెట్టగలుగుతున్నాడు.

జీవితానికిది అనేకవిధాల తోడ్పడుతున్నది. జంట నక్షత్రాలు ఎన్నో గ్రహాలను కలిగి ఉన్నా వాటి పరిభ్రమణ జీవితాన్ని ప్రోత్సహించేవిగా లేవు. అందుకు అనుకూల పరిస్థితి మనకే ఉన్నది.

జీవితానికి ఉపయోగపడే రీతులు భూమిపై ఎలావున్నాయో రెండు వివరణలు ఇస్తున్నారు. పథకం సిద్ధాంతం చెప్పేవారు దేవుడు ప్రపంచాన్ని సృష్టించి అందులో మనకు ఉపయోగకరమైనవన్నీ అమర్చాడంటారు. డార్విన్ చెప్పిన దానికి దగ్గరగా ఉండే జీవశాస్త్ర పద్ధతి మరో వివరణగా ఉన్నది. విశ్వంలో చాలా గ్రహాలు జీవానికి అనుకూలంగా లేవు. వాటిలో మనవంటి జీవితం కనిపించదు. మనం ఎంత అల్ప సంఖ్యాకులమైనా జీవితానికి సంబంధించి మన స్థితిగతులు సరైన దశలోనే ఉన్నాయన్నారు.

మతవాదులు కొందరు జీవ సూత్రాన్ని ఇష్టపడుతున్నారు. ఇది వారి వాదనకు అనుకూలంగా ఉందనుకుంటున్నారు. వాస్తవానికి అందుకు వ్యతిరేకంగానే ఈ సూత్రం ఉన్నది. పథకం ప్రతిపాదనకు మార్గాంతరంగా సహజ ఎంపిక ఉన్నది. ఈ సమస్యకు రెండు పరిష్కార మార్గాలున్నాయా ? 1) దేవుడు, 2) జీవ సూత్రం ఇవి ప్రత్యామ్నాయాలు.

మనకు తెలిసినంతవరకు జీవితానికి నీరు అవసరం. కానీ అదే చాలదు. నీటిలో జీవం ఆవిర్భవించినప్పటికీ జీవం పుట్టుక ఒక అసంభవ సంఘటనే కావచ్చు. డార్విన్ పరిణామం జీవితం అవలంబించిన తరువాత మొదలవుతుంది. మరయితే జీవితం ఎలా మొదలయింది ? జీవితారంభం రసాయనిక సంఘటన లేదా సంఘటనల శ్రేణి. ఇందులో సహజ ఎంపిక మూలసూత్రం. వీటిలో ప్రధానాంశాలు పారంపర్యత, జీవాణువు (డిఎన్ఎ) దానిని అనుకరించే మరో జీవాణువు (ఆర్ఎన్ఎ) ఉంటాయి. ఒకసారి జన్యుపదం దాని స్థానంలో ఉంటే డార్విన్ సహజ ఎంపిక మొదలై, సంక్లిష్ట జీవనం ఆవిర్భవిస్తుంది. అయితే తలవనితలంపుగా తొలుత ఆవిర్భవించడం అనేది అసంభవమేమో అని అనిపించక మానదు. బహుశ ఈ అసంభవత్వాన్ని గురించి తరువాత చర్చిద్దాం.

జీవితారంభం వికసిస్తుండగా అది పరిశోధనకు మంచి వస్తువు అవుతున్నది. దీనికి రసాయన శాస్త్రం అవసరం. నావంటి వారు పక్కన నిలబడి పరిశీలించడం తప్ప నేను ఆ రంగంలో నిపుణున్ని కాదు. పరిశోధనా రంగంలో జీవితం ఎలా మొదలయిందో కనుగొనే అవకాశం రసాయన శాస్త్రజ్ఞులకున్నది. ఇప్పటివరకు అలా కనిపెట్టడం జరగలేదు. జీవితం ఒకప్పుడు ఆరంభమైనా దాన్ని మళ్ళీ పరిశోధనాగారంలో చేసి చూపడంచాలా చాలా తక్కువ అవకాశాలతోనే ఉన్నదనవచ్చు.

మనం భూమిమీద ఉన్నాం. అంటే ఎంత అసంభవమనుకున్నా జీవితం ఒకప్పుడు ఆరంభమైందనమాట. ఏం జరిగిందో తెలుసుకోవడానికి పథకం అనే ప్రతిపాదన, జీవసూత్రం ఉపయోగపడతాయి. పథకంలో దేవుడు ఒక అద్భుతంగా జీవితాన్ని సృష్టిస్తే ఏదో ఒక క్షణంలో డి. ఎన్. ఎ. మొదలై క్షణికంగా జీవితం ఆవిర్భవించి ఉండాలి.

పథకానికి ప్రత్యామ్నాయంగా గణాంక జీవన ప్రతిపాదన కనిపిస్తుంది. ఇందుకుగాను సైంటిస్టులు భారీ సంఖ్యను ఉపయోగించుకుంటున్నారు. మన పాలపుంతలో ఒకటి నుండి 30 బిలియన్ల గ్రహాలున్నాయంటున్నారు. విశ్వంలో 100 మిలియన్ పాలపుంత (నక్షత్రసముదాయం) లున్నాయంటున్నారు. ఇదికూడా మితంగా వేసిన అంచనా మాత్రమే. డి. ఎన్. ఎ.కు దీటుగా దానంతల అది అవలంబించిన జీవితం అసంభవ సంఘటనే అనిపిస్తుంది. బిలియన్ గ్రహాలలో ఎక్కడో ఒకచోటే ఇది జరిగిందనుకోండి వందలో ఒకటి మాత్రమే తన పరిశోధనలో సఫలమయ్యే అవకాశం ఉందని రసాయన శాస్త్రజ్ఞుడంటే నిధులిచ్చేవాళ్ళు నవ్వుతారు. అయినా మన భూమి బిలియన్ గ్రహాలలో జీవితాన్ని ఆవిర్భవింపజేసిన ఒకే ఒక గ్రహంగా ఉండటం విశేషం. (డాకిన్స్ 1986 ది బ్లైండ్ వాచ్ మేకర్).

ఏదైనా సంభవమని చేసే ప్రయత్నం కొంత అజ్ఞాస్థాయిని కూడా దృష్టిలో ఉంచుకునే చెయ్యాలి. గ్రహాన్ని గురించి మనకేమీ తెలియకపోతే అందులో జీవితం ఆవిర్భవిస్తుందనడం బియ్యంలో ఒకటిగానే ఉంటుంది. మన అంచనాలో కొత్త ప్రతిపాదనలు చేస్తే విషయం మారవచ్చు. ఒకానొక గ్రహం ప్రత్యేక స్థితిగతులతో ఉంటే ఎక్కువగా సిరలు ఉంటే జీవితం ఆవిర్భవించడానికి అవకాశాలు కూడా అంతగా ఉంటాయి. కొన్ని గ్రహాలు భూమికి చేరువగా ఉన్నాయి. దీనివల్ల మన రసాయనిక శాస్త్రజ్ఞులు పరిశోధనాలయంలో సంఘటనలు సృష్టించడానికి ఉత్సుకత చూపుతున్నారు. అయినా విశ్వంలో మిగిలిన గ్రహాలలో ఒక చోట రసాయనిక నమూనా ఆధారంగా అంచనా వేయడం స్వల్పమైన అవకాశాన్ని కల్పిస్తున్నది. ఊహాతీతంగా బిలియన్ గ్రహాల మధ్య ఒక గ్రహంలో మాత్రమే జీవితం ఆవిర్భవించడం అనేది తృప్తికరమైన వివరణకు అవకాశాన్నిస్తున్నది. జీవితారంభం ఇంకెక్కడయినా అసంభవం అని నేను అనుకోవడం లేదు. పరిశోధనాలయంలో ఇలాంటి అవకాశాలకోసం డబ్బు ఖర్చు చేయడం మంచిదే.

ఇంకెక్కడయినా తెలివిగల జీవులు ఉండవచ్చు.

ఏమయినా ఇప్పుడున్న తేడాను కప్పిపుచ్చుకోవడానికి ఏదో పథకం ఉన్నదనే మాట పొసగదు. జీవితారంభాన్ని గురించి మనకు కనిపిస్తున్న తేడా మెదడులో వారధులు నిర్మించే అవకాశాన్ని దూరం చేస్తుంది. సైన్సులో గణాంక విధానాలు ఈ తేడాను విడమరచి వివరిస్తున్నాయి. అదే సైన్సు సృష్టికర్తను కాదంటుంది.

జీవితారంభాన్ని గురించి సైన్సు చెప్పే సూత్రానికి అనుగుణంగా ఇతర గ్రహాలలో జీవితం ఉందని ఎవరైనా వివరించవచ్చు. ప్రతి జీవి, ప్రతి అంగం ఈ పరిశోధనకు దారి తీసే అవకాశం ఉంది. పక్షుల రెక్కలు, కందిరీగలు, గబ్బిలాలు బాగా ఎగరగలవు. కళ్ళు చూడగలవు. ఆకులు కిరజన్య సంయోగ క్రియను అందించగలవు. భూమిమీద మన చుట్టూ ఉన్న కోటి జీవుల స్వతంత్ర రీతుల్ని గమనించవచ్చు. అట్టి జీవిని వాటి జీవితాలకు అనుగుణంగా ఇమిడి పోతున్నది. ఇదంతా ఒక పథకం ప్రకారం జరిగిందనగలమా? అనలేము. అలాంటి ఆలోచనకే అవకాశం లేదు. డార్విన్ చెప్పిన అవగాహనకు అలాంటి నమ్మకం చాలా బాగుంది.

మనకు ఎన్ని గ్రహాలున్నాయనేవి సమస్య కాదు. జీవిత సంక్లిష్టత భూమి మీద భిన్న రీతులలో ఉన్నది. జీవన పరిణామం జీవిత తొలి ఆవిర్భావానికి పూర్తిగా భిన్నమైనది. జీవితారంభం ఒక విశిష్ఠ సంఘటన అది ఒకేసారి జరిగింది. ఆ తరువాత జీవులు దశదిశలుగా భిన్న రీతులలో పరిసరాలకు ఇమిడిపోయాయి.

భూమి మీద జీవులు వివిధ కాలాలలో వివిధ ప్రాంతాలలో ఎలా సాగిపోతున్నాయో మనం గమనిస్తున్నాం. మరో కోటి సంవత్సరాలు అయితే ఇంకెన్నో జీవులు నేడున్న జీవులవలె పరిసరాలలో పొందికగా ఇమడగలవు. ఇది నిరంతరం సాగుతున్న అంచనాకు అందుతున్న బహుళ సంఘటనలు. ఇదేదో అదృష్టవశాత్తు వచ్చిన గణాంక వివరాలు. డార్విన్‌వలన ఇది సహజ ఎంపికగా మనం తెలుసుకోగలిగాం.

జీవుల బహుళార్థ వివరాలు వివరించడానికి జీవ సూత్రం పనిచేయదు. భూమి మీద జీవిత వైవిధ్యాన్ని గురించి డార్విన్ చెప్పిన శక్తివంతమైన నిచ్చెన మెట్ల సూత్రం అవసరం. జీవితారంభం మాత్రం ఈ నిచ్చెన మెట్ల ప్రతిపాదనకు అందదు. సహజ ఎంపిక అనేది ముందుకు సాగడానికి నిచ్చెన మెట్ల సూత్రం అవసరం ఇక్కడ జీవ సూత్రం కూడా ఉంటుంది. భూమిపై అవకాశాలను అనేక రీతులుగా గమనించినప్పుడు జీవితారంభం నుంచి గ్రహించవచ్చు. తొలుత వచ్చిన ఈ సంఘటన గ్రహిస్తే తరువాత సహజ ఎంపిక తన పని తాను చేసుకుటుంది. ఇది కేవలం అదృష్ట సూత్రం కాదు. అయినప్పటికీ జీవితారంభం అనేది పరిణామ తీరులో వచ్చిన గొప్ప తేడా ఏమీ కాదు. మార్క్ రిడ్లే ( ) తన మెండల్స్ డెమన్ అనే పుస్తకంలో  వ్యూక రియోటిక్ కణాలు క్షణికమైనవని గణాంక రీత్యా అసంభవమైనది పేర్కొన్నాడు. అలాంటిదే చైతన్యత కూడా. వీటిని విరించడానికి కొన్ని సూత్రాలు అవలంబిచవచ్చు. కోట్లాది గ్రహాలలో జీవితం సూక్ష్మ జీవుల రూపంలో ఆవిర్భవించినా అందులో  వ్యూక రియోటిక్ కణాలు రూపం దాల్చిన జీవితాలు అరుదుగానే ఉన్నాయి,. మళ్ళీ అందులో గడ్డు పరిస్థితులను ఎదుర్కొని చైతన్య స్థితికి వచ్చినవి కొన్నే ఉన్నాయి. మనం జీవించి ఉన్నా గనుక మన గ్రహంచాలా అరుదైనదని, ప్రకృతిలోని తేడాలను నింపడానికి వారధులు నిర్మించుకున్నదని అంటాం.

సహజ ఎంపిక పనిచేస్తుంది. ఇది ఆరంభం కావడానికి అదృష్టం కావాలి. కోట్లాది గ్రహాలలోని జీవ సూత్రం ఈ అదృష్టాన్ని కల్పిస్తున్నది. పరిణామంలో తేడాను నింపడానికి జీవన సూత్రం దోడ్పడుతుందని ఎలా చెప్పినా సరే పథకం మాత్రం జీవితాన్ని వివరించలేపోతోంది. పథకం అనేది చాలా ప్రశ్నలకు దారితీస్తుంది. ఇది ఆనందంగా వెనక్కి తీసుకెడుతుంది.

మనం స్నేహ పూరితమైన గ్రహంలో ఉన్నాం, తేడాలలో జీవితం వికసించడానికి తోడ్పడే కారణం ఒకటి ఇది సహజ ఎంపిక ద్వారా వచ్చింది. మరోటి జీవసూత్రం. కోట్లాది గ్రహాలను మనగ్రహం పరిణామ గమనంలో మనకు స్నేహపూరితంగా ఉంది. కనుక జీవశాస్త్రం నుండి ఒకసారి విశ్వ శాస్త్రానికి వెళ్ళిచూద్దాం.

## జీవ సూత్రంలో విశ్వం

మనం స్నేహపూరిత గ్రహంలోనే కాక మిత్రత్వంగల విశ్వంలోనూ ఉన్నాం. మన ఉనికినిబట్టి భౌతిక సూత్రాలు మన జీవితం ఆవిర్భవించడానికి తోడ్పడుతున్నాయి. రాత్రిళ్ళు నక్షత్రాలను చూస్తాం. అవి రసాయనిక పదార్థాలకు అవసరమైనవి. రసాయనికత లేకుండా జీవితంలేదు. భౌతిక వాదుల అంచనా ప్రకారం భౌతిక నియమాలలో కొంచెం తేడా వచ్చినా, బహుళ జీవితం ఉండేది కాదేమో. ఈ విషయాన్ని భిన్న భౌతిక వాదులు విభిన్న రీతులలో చెప్పినప్పటికీ సారాంశం ఒకటే. మార్టిన్ రీస్ రాసిన జస్ట్ సిక్స్ నెంబర్స్‌లో విశ్వానికి మూలమైన ఆరు ప్రాథమిక స్థిర సూత్రాలను చెప్పాడు. వీటిలో కొంచెం తేడా వస్తే జీవితానికి అనుకూలత లేక విశ్వం మరో తీరుగా ఉండేది. (ఎంత తేడాగా ఉండేదో

విశ్వంలో జీవులు ఎలా ఉండేవో మనకు తెలియదు, కాలంలో ఒక్క సూత్రం మారితే ఫలితాలు వేరేగా ఉంటాయి. జీవితానికి అనుకూలమైన మరో తీరు ఉన్నదేమో తెలియదు. అయినప్పటికీ మౌలికంగా స్థిరమైన సూత్రాలున్నట్లుగా భావించి వివరణ చేద్దాం.)

రీస్ పేర్కొన్న ఆరు సంఖ్యలో అణు కేంద్రాన్ని పట్టి ఉంచే స్ట్రాంగ్ ఫోర్స్ పేర్కొనదగింది. అణువుని విభజిస్తే న్యూక్లియర్ ఫోర్స్ అధిగమించి పోతుంది. హైడ్రోజన్ న్యూక్లియస్ శక్తిగా మారడానికి హీలియం హైడ్రోజన్ మిశితం కావాలి. మన విశ్వంలో ఈ విషయాన్ని చెప్పే సంఖ్య 0.007 రసాయన ఉనికికి ఇది అవసరం. మనకు తెలిసిన రసాయనం 90 పైగా ఎలివేట్స్ కలయికతో ఉంటుంది. అందులో సర్వసాధారణమైనది హైడ్రోజన్. న్యూక్లియర్ ఫ్యూజల్ వలన హైడ్రోజన్ ద్వారా మిగిలిన ఎలివేట్స్ అన్నీ వచ్చాయి. నక్షత్రాలలో (హైడ్రోజన్ బాంబులలో) జరిగే న్యూక్లియర్ ఫ్యూజన్ చాలా జటిలమైనది. ఇది తీవ్ర ఉష్ణ స్థితిగతులలో నక్షత్రాలలో సంభవిస్తుంది. చిన్న కార్లయినా సూర్యుడివంటి హీలియంను తయారు చేస్తాయి. హైడ్రోజన్ తరువాత దేనికైనా ఎలిమెంట్ ఇదే. బరువైన ఎలిమెంట్లు తయారు కావడానికి అధిక ఉష్ణం, అతి వేడిగల నక్షత్రాలు కావాలి. ఈ వివరాలను ఫ్రెండ్ హోయల్ విపులీకరించాడు. అదే విషయాన్ని చెప్పిన వారికి నోబెల్ బహుమతి వచ్చినా ఫ్రెండ్ హోయల్‌కి రాలేదు. పెద్ద నక్షత్రాలు సూపర్ నోవాగా పేలిపోయి పదార్థాన్ని చెల్లాచెదరు చేసి డస్ట్ క్లవుడ్స్ ఏర్పరుస్తాయి. ఆ పదార్థాలన్నీ కూడి కొత్త నక్షత్రాలు గ్రహాలు ఏర్పడ్డాయి. అందులో మన సూర్యుడు కూడా ఉన్నాడు. కనుకనే భూమిపై పదార్థాల సంపద బాగా ఉన్నది. ఈ పదార్థాల వలన రసాయనికం జీవనం వచ్చాయి.

ఇక్కడ విషయం ఏమంటే స్ట్రాంగ్ ఫోర్స్ ఎలాంటి నిర్ణయాలకు దారిస్తుందనేది ఆ ఫోర్సు స్వల్పంగా ఉంటే, 0.007కు బదులు 0.006 ఉంటే అందులో హైడ్రోజన్ మాత్రమే ఉంటుంది. ఆసక్తికరమైన రసాయనికం ఉండదు. అదే 0.008 అయితే ఎంతో భారమైన ఎలిమెంట్లు ఏర్పడేవి. హైడ్రోజన్ లేకుండా మనం చేసిన జీవ రసాయనం ఏర్పడదు. నీళ్ళు ఉండవు. కనుక 0.007 ఎలిమెంట్ సమృద్ధిగా జీవితాన్ని ఏర్పరచే రసాయనానికి తోడ్పడ్డాయి.

రీస్ పేర్కొన్న 6 నెంబర్లు చెప్పేది ఒకటే. వాటి వెలుపల జీవితం సాధ్యం కాదు. అప్పుడు మతవాది, జీవసూత్రవాది ముందుకొచ్చేవారు. దేవుడు విశ్వాన్ని ఏర్పరచడంలో మూల సూత్రాలను రూపొందించాడని మతవాదులనేవారు. దేవుడు ఆరు మీటలను ఏర్పరచి తగిన విధంగా తిప్పేవాడంటారు. ఇది తృప్తికరమైన సమాధానమేమీ కాదు. దేవుడు ఎలా ఏర్పడ్డాడని అడిగితే సమాధానం రాదు. అలా చేయగల దేవుడు. అసంభవమని అంటే చర్చ ముందుకు సాగదు. సమస్యని పరిష్కరించడానికి ఇలాంటి వాదనలు పనిచేయవు, అయినా ఎంతోమంది దేముడు మీట నొక్కుతున్నాడనేమాటనినమ్మి తృప్తిచెందుతున్నాడు.

జీవ శాస్త్రకులలో వచ్చిన చైతన్య స్థితి చాలామందిలో లేదు. సాగే ఎంపిక వలన ఈ చైతన్య స్థితి వచ్చింది. నిర్జీవ వస్తువులలో చైతన్యతను చూసి మానసికంగా దోషాలు చేయడం ఒక కారణంగా జైన్ ఏండర్సన్ థామ్సన్ పేర్కొన్నాడు. అతడు పరిణామ మనో వైకల్య శాస్త్రజ్ఞుడు. అతను చెప్పిందాన్నిబట్టి నీడను చూచి దొంగ అనుకుంటాం. కానీ దొంగనుచూచి నీడ అనుకోం. తప్పుడు విధానం వలన కాలం వృథా అవుతుంది. పరోక్షమైన తప్పుడు పంథా ప్రారంభమవుతుంది కూడా. గతంలో మన పరిసరాలను మానవుడు సవాలు చేస్తూ వచ్చారు. మానవుడు ఉద్దేశ్యాన్ని, భయాన్ని మనం స్థిరపరుచుకున్నాం. మానవుడి రీత్యా కార్యకారణ సంబంధాన్ని తూచాం. ఇందులో దైవత్వాన్ని తూచాం. ఇలాంటి విషయాలని 5వ అధ్యాయంలో పరిశీలిద్దాం.

భౌతిక వాదులలో కొందరు ఈ ఆరు లు స్వేచ్ఛా పూరితం కాదంటారు అన్నిటినీ వివరించే సిద్ధాంతం వస్తే ఆరు మీటలు కూడా పరస్పరం ఆధారపడాల్సిందే. లేదా మనమింకా కనుగొనని ఊహించని సూత్రాలూ రావచ్చు. ఈ ఆరు మీటలు వృత్తాకార చుట్టుకొలత వంటివి. విశ్వానికి ఒకే మార్గం ఉండవచ్చుకదా! బహుశ తిప్పడానికి మీటలు ఉండకపోవచ్చు కూడా.

ఇదంతా సంతృప్తికరంగా లేదని మార్టిన్ రీస్ వంటి వారు అంటున్నారు. వారితో నేను అంగీకరిస్తాను. విశ్వం ఉండడానికి బహుశ ఒకే తీరు .... వచ్చు. అది మన పరిణామానికి ఆధారం కావచ్చు. ఫ్రీమన్ డైసన్ భౌతిక సిద్ధాంత కర్తగా పేర్కొన్నట్లు మనం ఆవిర్భవిస్తున్నట్లు తెలిసిందా అనుకోవచ్చు. జాన్ లెస్లీ ఒక తాత్వికుడుగా చెబుతూ కాల్పు జరిగినందుకు ఒకతడికి ఉరిశిక్ష వేసినట్లు పోలిక తెచ్చి చూపాడు. అందులో బతికున్న వ్యక్తి నవ్వుతూ అందరికీ గురి తప్పినా నేను బతికుండడంవలన ఆలోచించగలుగుతున్నానన్నాడు. మార్టిన్ రీజ్ అనేక విశ్వములు ఉన్నాయని అంటున్నాడు. ఈ ప్రతిపాదన కొందరు చేశారు. ఇది నురుగులో బుడగలవలె సహజీవనం

చేసే పద్ధతి వంటిది. ఒక విశ్వంలో నియమాలు, స్థిరత్వాలు పరిశీలనాంశాల వంటివి. బహుళ విశ్వంలో ఇవి మార్గాంతరాల సూచనలవలె ఉంటాయి. ఇందులో జీవ సూత్రాలు మన విశ్వంలో భాగంగా గమనిస్తుంది. కారకమైన మనం పరిణమించడానికి, సమస్యలపై ఆలోచించడానికి ఇవన్నీ తోడ్పడుతున్నాయి.

విశ్వం గతి ఏమిటి అనే అంశాన్ని బట్టి ఈ బహురార్ధ సిద్ధాంతం జనించింది. మార్టిన్ రీజ్ పేర్కొన్న ఆరు సంఖ్య ఆధారంగా ఈ విశ్వం అనంతంగా విస్తృతి చెందుతుంటుందని, ఒక స్థానంలో స్థిరపడుతుంటుందని, లేదా విస్తరణ ఆగిపోయి కుచించుకు పోతుందని ఇదెక్కడో ఒకచోట అణగారిపోతుందని భావించాడు. ఈ అణగారిపోయిన నమూనాల నుండి మళ్ళీ విస్తరణ జరుగుతుందని  అనంతంగా సాగే పద్ధతిలో ఇరవై బిలియన్ సంవత్సరాల కాలచక్రం ఉంటుందని అన్నారు. మన విశ్వంలో ప్రామాణిక నమూనాను బట్టి పెద్ద పేలుడులో కాలం మొదలైందని దానితోపాటే ప్రదేశం కూడా ఆరంభమైందని, ఇదంతా 13 బిలియన్ సంవత్సరాల కిందట నాంది పలికిందని అన్నారు. దీనికి సవరణలు చేస్తూ విశ్వం అణాగారిపోతుందనే ధోరణిలో మరికొన్ని సిద్ధాంతాలు వచ్చాయి. పెద్ద పేలుడులో ఏం జరిగిందనేది ఇంకా అవగాహనకు రాలేదు. దీనినిబట్టి ప్రతిసారీ కొత్త విలువలు ఏర్పరచుకోవలసి వస్తున్నది.  పెద్ద ప్రేలుడు - విస్తరణ - కుచించుకు పోవడం -అణగారి పోవడం అనేవి జరుగుతూ పోతుంటే మనకు సమాంతరమైన విశ్వాలు ఉన్నాయేమో అనిపిస్తుంది. మరొక విధంగా విశ్వశ్రేణులు ఉన్నాయేమో అని కూడా అనిపిస్తుంది. జీవ సూత్రం వివరణ ఇస్తూ తన విధిని నిర్వర్తిస్తున్నది. ఈ విశ్వశ్రేణులలో అల్ప సంఖ్యాకమైనవి మాత్రమే జీవ పరిస్థితులకు అనుకూలిస్తున్నాయి. మనం ఉన్నాం కనుక ఈ విశ్వం అలాంటిది అని భావించవచ్చు. పెద్దగా అణిగిపోయిందనే నమూనాకు దూరంగా ఇటీవల మరికొన్ని సాక్ష్యాధారాలు లభిస్తున్నాయి. బహుశ మన విశ్వం అనంతంగా విస్తృతి చెందుతూ పోతుందేమో.

లీ స్మోలిన్ భౌతిక సిద్ధాంత కర్తగా డార్విన్ పరిణామ సిద్ధాంతానికి సూచనగా అటు శ్రేణి, ఇటు సమాంతర ధోరణి వలన బహుళార్ధ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. తల్లి విశ్వాలకు కొన్ని పిల్ల విశ్వాలు పుట్టాయని ఇవి ఎక్కడికయినా స్థానికంగా బ్లాక్ హోల్స్ ద్వారా కనిపిస్తున్నాయని అంటాడు. ఒక రకంగా వంశ పారంపర్యంగా పద్ధతి సూచించాడు. స్థిరంగా ఉన్న తల్లి విశ్వాన్ని, దగ్గరగా పిల్ల విశ్వాలు చూపాడు. డార్విన్ సహజ ఎంపికలో వంశ పారంపర్య సూత్రం ప్రధానమైనది. స్మోలిన్ సిద్ధాంతం సహజంగానే ఆ ధోరణిని అనుసరించింది. బహుళ విశ్వాలలో మనుగడ సాగించగలిగినవి తిరిగి తలెత్తగలిగినవి ఆధిపత్యం వహించాయి. ఇలా తిరిగి ఉద్భవించగల విశ్వాలు ముందుకు సాగాయి. బ్లాక్ హోల్స్‌లో పునరుత్పత్తి జరిగింది. బ్లాక్ హోల్స్‌వలన ఇతర లక్షణాలు జనించాయి. పదార్ధంలో దట్టమయిన మేఘాలుగా కుచించుకు పోయాయి. బ్లాక్ హోల్స్ ఏర్పడడానికి ఇలాంటి నక్షత్రాలు అవసరం. ఈ నక్షత్రాలు రసాయనికాభివృద్ధికి తోడ్పడతాయి. అందులోనుంచి జీవితం వచ్చింది. కనుక బహుళ విశ్వాలలో డార్విన్ చెప్పిన సహజ ఎంపిక అనేది ఉందని స్మోలిన్ అంటాడు. స్మోలిన్ భావాన్ని భౌతిక వాదులు అంతగా ఒప్పుకోలేదు. మురే జల్‌మల్ నోబుల్ బహుమతి గ్రహీతగా చెబుతూ స్మోలిన్ అన్న భావన తప్పుకాకపోవచ్చు అన్నాడు. (జాన్ బ్రాక్‌మన్ తన ఎడ్జ్ వెబ్‌సైట్‌లో ఈ విషయం ప్రస్తావించాడు.) చిలిపిగా జీవశాస్త్రజ్ఞుడెవరైనా భౌతిక శాస్త్రజ్ఞులకు డార్విన్ చైతన్యత అవసరమేమో అనవచ్చు.

బహుశ అనేక విశ్వాలనేవి విలాసవంతమైన భావనేమోనని అనిపించవచ్చు. అలాంటి విశ్వాలలో అనుమతిస్తే దేవుని కూడా ఒప్పుకోవచ్చని అనిపించవచ్చు. ఇలాంటి ప్రతిపాదనలు అసంతృప్తికరమైనవి కావా ? సహజ ఎంపిక వలన చైతన్యతను పొందనివారు ఇలా అనుకోవచ్చు. గణాంక రీత్యా ఈ ప్రతిపాదన అసంభవమని తోచవచ్చు. బహుళ విశ్వాలు ఏవీ సాధారణ ప్రతిపాదనాంశాలు. దేవుడు గానీ లేదా వివేకవంతమైన మరెవరైనా కానీ అసంభవమని వివరణకు అందుబాటులో లేని ప్రతిపాదనని భావించవచ్చు. బహుళ విశ్వం అనేది సంఖ్య రీత్యా అతిశయోక్తి కావచ్చు. ఒట్టి విశ్వం కూడా మౌలిక సూత్రాల రీత్యా సాధారణమైనదైతే ఈ ప్రతిపాదన వెనుక అసంభవమేమీలేదు. ఇందుకు భిన్నమైనదే అసంభవమవుతుంది.

కొంతమంది భౌతిక వాదులు మత భావన కలవారు అయి ఉండవచ్చు. రస్సెల్ స్టానర్డ్, జాన్ ఓల్కింగ్ హాంగ్ ఇందుకు ఉదాహరణగా చూపవచ్చు. విశ్వంలో తెలియనివారు ఇలాంటి పద్ధతులను వినియోగించి భౌతికాంశాలు ఏర్పరుస్తున్నట్లు వారు అనవచ్చు. దీనివలన సమస్యలు పరిష్కారం అయ్యేబదులు ఇంకా జటిలం అవుతాయని నేను ఇంతకు ముందే సూచించాను. మతవాదులు దీనికి ఏం సమాధానం చెబుతారు. విశ్వాన్ని నిర్మించి జాగ్రత్తగా పరిణామంలో ఇమడ్చగలిగిన దేవుడుంటే అతడు చాలా క్లిష్టమైన, అసంభవమైన జీవి అయి ఉండాలి. ఆ జీవిని వివరించడానికి చాలా విస్తారమైన వివరణ అవసరం అవుతుంది.

రిజర్డ్ స్విమ్ బర్న్ అనే మతవాది ఈ సమస్యకు పరిష్కారం ఉంది అంటూ, ఈజ్ దేర్ ఎ గాడ్ అనే పుస్తకం రాశాడు. వాస్తవాలు ఇముడ్చుకోగల సాధారణ ప్రతిపాదనలు కావాలని తన మనసు చెబుతున్నదన్నాడు. అన్నిటికీ మూల అంశాలున్నాయని అవి చాలా ఉన్నప్పటికీ సాధారణమైన చిన్న వాటి నుండే రాబట్టారని చెప్పడం అందమైన భావనే. సందేహవాదులుగా మనం ఈ భావనని సాధారణమైనదిగా స్వీకరిస్తాం స్విమ్ బర్న్ ఇందుకు విరుద్ధంగా స్వీకరించాడు.

ఎలక్ట్రానులు ఒక అణువులో విస్తారంగా ఉన్నప్పుడు వాటన్నిటికీ ఒకే లక్షణాలుండడం యాదృచ్ఛికమని స్విమ్ బర్న్ అంటాడు. ఒక ఎలక్ట్రాను అయితే స్విమ్ బర్న్‌కు అర్థమయ్యేదే. ఒకేరకం కావాలనటం కోట్లాది ఎలక్ట్రానులు ఉన్నప్పుడు అతని ఆసక్తి గందరగోళంలో పడవేస్తున్నది. ఎలక్ట్రానులు అన్నీ పరస్పరం భిన్నంగా ఉంటే సహజంగాను సాధారణంగాను వివరణకు ఇబ్బందిలేకుడాను ఉండేది. పైగా ఏ ఒక్క ఎలక్ట్రానుకు కూడా క్షణికంగా తప్ప లక్షణాలు స్థిరంగా ఉండడం లేదు. ప్రతి క్షణం ఈ లక్షణాలు మారుతూ ఉంటాయి. స్విమ్‌బర్న్ దృష్టిలో ఇదేదో సాధారణమైన అంశంగా లభించింది. అంతకు మించి ఏకీకరణ ఏదైనా ఉంటే ప్రత్యేక వివరణ అవసరం ఉంటుంది. 19వ శతాబ్దంలోనూ 20వ శతాబ్దంలోనూ ఎలక్ట్రానులకు ఒకే శక్తి ఉండటం ఆయా వివరణకు తోడ్పడిందనుకున్నాడు.

ఇప్పుడు దేవుణ్ణి ప్రవేశపెడదాం. కోట్లాది ఎలక్ట్రానులలో ఒకే లక్షణాలు ఉండటం అవి నిరంతరం కొనసాగుతుండటం దేవుడి వలన అని భావించారు, ఒక ఎలక్ట్రానును చూస్తే అన్ని ఎలక్ట్రానులు చూసినట్లే భిన్న సిద్ధాంతాల వలన విభిన్న సెకండ్లలో ఎలక్ట్రాన్ల ప్రవర్తన ఒకే తీరుగా ఉంటుంది. వీటి వెనుక దేవుడి శక్తి ఉన్నది. ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించకుండా ఒకే ధోరణిలో పోయేటట్లు అతడే చేస్తున్నాడు.

ఈ ప్రతిపాదనలో ఎలక్ట్రానుకు సంబంధించిన విషయాన్ని దేవుడు ఎలా సరిపెడుతున్నాడనేది స్విమ్‌బర్న్ వివరణ ఇవ్వలేకపోయాడు. వాస్తవానికి అతడు భావించిన సాధారణ అంశానికి భిన్నంగా భౌతిక ప్రపంచంలో జరుగుతున్నది. ఎలాంటి సమర్థన చేయలేక దేవుడు ఒక ద్రవ్యరాశి అని స్విమ్‌బర్న్ చెప్పి సరిపెట్టుకున్నాడు. విభిన్న స్వతంత్ర ఎలక్ట్రానుల ప్రవర్తనకు ఇలాంటి వివరణ ఇచ్చి సర్దుకు పోవడం వారికే తగింది.

'మతవాదం చెప్పేదాన్నిబట్టి ఉనికిలో ఉన్న ప్రతి వస్తువూ దేవుడి వలన దాని స్థానంలో అది ఉంటున్నదని వివరణ ఇస్తున్నాడు. ప్రతి వస్తువుకున్న లక్షణాలు దేవుడివలనే ఉన్నాయంటున్నారు. ఇది అతి సామన్యంగా కారణాలు వివరించటం. అంతకు మించి వివరణ ఇవ్వలేక సరిపెట్టుకునే రీతి అనవచ్చు. భిన్న దేవుళ్ళకు పోల్చితే సాధారణ మతవాదులు ఎలా సర్దుకు పోతుంది అనవచ్చు. దేవుడికి అనంత శక్తి జ్ఞానం స్వేచ్ఛ ఉన్నాయని చెబుతుంటుంది.'

తార్కికంగా అసంభవమైనవాటిని దేవుడు చేయలేడని స్విమ్‌బర్న్ చెప్పాడు. అలా అన్నందుకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పవచ్చు, దేవుడి అనంత శక్తిలో హద్దులు లేవు. ఒకానొక అంశాన్ని వివరించడానికి సైన్సుకు చిక్కు ఎదురయితే, ఏం ఫరవాలేదు. ఇక అటువైపు దృష్టి పెట్టవలదు. దేవుడిలో సమాధానం చూసుకోవచ్చు. దేవుడు ఒకడే కాబట్టి అంతకు మించిన సమాధానం ఏం ఉంటుంది ?

విశ్వంలో ఉన్న ప్రతిదానికి అదుపు వహించి, నడిపే దేవుడు అతి సాధారణమైనవాడు కాలేదు. అతని ఉనికికి భారీ వివరణ కావాలి. ప్రతి వ్యక్తీ చేసే ప్రార్థనలు వినిపించుకొని వాటికి తగినట్లు స్పందించాలి. మన విశ్వంలోనూ ఇంకా అనంతంగా ఉన్న విశ్వాలలోనూ ఉన్నవారి ఉద్వేగాలు, చర్యలు, ప్రార్థనలు పట్టించుకోవాలి. కానీ స్విమ్ బర్న్ ప్రకారం మనకు కేన్సర్ వస్తే దేవుడు అద్భుతాలు ప్రదర్శించి జోక్యం చేసుకుంటాడనుకోవద్దు. ఒకవేళ అలా చేస్తే మానవులకు కేన్సర్ ఒక సమస్య అయ్యేదే కాదు. ఇంకా కాలాన్ని గురించి మనం ఏమనుకోవాలి ?

స్విమ్ బర్న్ అంత దూరం మిగతా మతవాదులు పోవడం లేదు. మరికొందరు దేవుని ప్రతిపాదన అతి సాధారణమైందని అంటున్నారు. 1996లో గాడ్ ఛాన్స్ నెసెసిటీ అనే పుస్తకంలో కీర్త్ వార్డ్ ఇలా రాశాడు.

'విశ్వం ఉనికికి ఫలవంతమైన వివరణ ఉండదని దేవునికి సంబంధించి ఈ వివరణ ఇవ్వవచ్చునని మతవాదులు అంటారు. ఒకే జీవిగా అన్నిటికీ మూల కారణంగా దేవుడు పేరు ఇచ్చే వివరణ చాలా పొదుపైనది. దేవుడి స్వభావం, విశ్వం ఉనికి తెలివిగా వివరించవచ్చు అన్నారు.'

అతి సాధారణమైన విషయాన్ని అవగాహన చేసుకోవడంలో వివరించడంలో వార్డ్ కూడ స్విమ్ బర్న్‌వలె పొరపడ్డాడు. దేవుడి భావన అతి సాధారణమైందని వార్డ్ అనుకున్నాడా ? లేక వాదనకోసమే ఇలాంటి సూచన చేశాడా ? అనేది సందేహాస్పదం.

థామస్ అక్వినాస్ ఆలోచనపై విమర్శించిన వార్డ్‌ను సైన్స్ అండ్ క్రిష్టియన్ బిల్డింగ్స్‌లో సర్ జాన్ పోర్కింగ్ హాన్ ఉదహరించాడు. విడి భాగాలు ఎంత వాస్తవమో అవన్నీ కలిపిన మొత్తం కూడా అంతే వాస్తవమని దేవుని గురించి చెప్పటం ఎలా సరైనది కాదో అలాగే దేవుడు అతి సాధారణమైన విషయం అనడమూ తార్కికంగా దోషమవుతుంది. దేవుడు అనే భావన విభజించడానికి వీలులేని క్లిష్టమైన విషయం. వార్డ్ ఇక్కడ సరిగానే చెప్పాడు. 1912లో జూరియన్ హాక్సలిన్ రాస్తూ క్లిష్టత అంటే విడిభాగాల మిశ్రిత సమ్మేళనం అన్నాడు. అంటే ఆచరణలో విభజించడానికి వీలులేనిది అని అర్థం.

జీవిత సంక్లిష్టతను అవగాహన చేసుకోవడంలో మతవాదులు ఎదుర్కొన్న కష్టాలను వార్డ్ చూపాడు. ఈ విషయంలో ఆర్థర్ పీకాక్ అనే జీవరసాయనిక శాస్త్రజ్ఞుడు చెప్పిన అంశాలను ఉదహరించాడు. జీవ పదార్థంలో పెంపొందుతున్న క్లిష్ట దశలను గమనించాడు. ఈ క్లిష్ట దశలు అనుకూలించే పరిణామ వార్డులను వివరించాడు. సంక్లిష్టమైన హఠాత్తు మార్పులు జరుగుతుండడాన్ని చూపాడు. కానీ పరిణామంలో ఇలాంటి

సంఘటనలన్నీ సహజ ఎంపిక ద్వారానే వస్తాయి. సాధారణ స్థితి నుండి సంక్లిష్ట దశకు దారితీసే రీతులన్నీ సహజ ఎంపిక లోనివే. సహజ ఎంపిక సిద్ధాంతం సాధారణమైనదే కాక దాని పుట్టుక కూడా సాధారణమైనదే. కానీ దాని వివరణ మాత్రం సంక్లిష్టమైంది. దేవుడు రూపొందిస్తున్నాడన్న పథకాన్ని వదిలేస్తే మనం ఊహించనంత సంక్లిషత ఈ పరిణామంలో ఉన్నది.

కేంబ్రిడ్జిలో సంవాదం :

మతం విజ్ఞానంపై కేంబ్రిడ్జ్‌లో ఒక గోష్ఠి జరిగింది. దీనికి 747 వాదన అని నేను నామకరణం చేశాను. దేవుడి సాధారణీకరణపై ఏకాభిప్రాయానికి రాలేక పోయిన మిత్ర సమావేశం ఇది. ఈ అనుభవం మంచి అనుభూతి. అది పాఠకులతో పాలుపంచుకోవాలనుకుంటున్నాను.

టెంపుల్టన్ సంస్థవారు సమావేశాన్ని ఏర్పరచారు. ప్రేక్షకులు అమెరికా బ్రిటన్ నుండి ఎంపిక చేసిన సైన్స్ జర్నలిస్టులు 18 మంది ప్రసంగీకులలో నేనొక్కణ్ణే నాస్తికుణ్ణి.

జాన్ హోర్గన్ జర్నలిస్టుగా చెప్పిందేమంటే ఖర్చుల నిమిత్తం వచ్చిన వారికి ఒక్కొక్కరికీ 15000 డాలర్లు ఇచ్చారన్నాడు. ఈ విషయం నన్ను ఆశ్చర్యపరచింది. నాకున్న అనుభవంలో ప్రేక్షకులకు డబ్బిచ్చిన సందర్భం లేదు. ఈ విషయం ముందు తెలిసి ఉంటే నా అనుమానం ఇంకా ఎక్కువయ్యేదే. సైన్సు జర్నలిస్టులను డబ్బుతో ప్రభావితం చేసి వారి శాస్త్రీయ చిత్తశుద్ధిని టెంపుల్టన్ సంస్థవారు దుర్వినియోగపరచదలచారా ? ఈ విషయమై జాన్ హోర్గన్ ఆశ్చర్యపడి తన అనుభవ దృష్ట్యా ఒక వ్యాసం కూడా రాశారు. (క్రానికల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ 2006 ఏప్రిల్ 7) అందులో అతడు ప్రకటించినదానిని బట్టి ప్రసంగీకుడుగా నేను పాల్గొనడం వలన అతడికి సందేహాలు రాలేదు.

'బ్రిటిష్ జీవశాస్త్రకుడు రిచర్డ్ డాకిన్స్ ఈ సమావేశంలో పాల్గొంటున్నందున దానికి గౌరవం లభించింది. సైన్స్‌తో మత నమ్మకాలు పొసగవని పైగా అవి హానికరమైనవని, హేతుబద్ధం కానివని చెప్పింది అతనొక్కడే. మిగిలిన వక్తలలో ఒకడు అజ్ఞేయవాది, యూదులు, ఇంకొకరు డేయిస్ట్ మిగిలిన 12మంది క్రైస్తవులు. చివరి నిమిషంలో ఒక ముస్లిం తాత్వికుడు రద్దు చేసుకున్నాడు. వారంతా మతానికి, క్రైస్తవానికి అనుకూలులే.

హోర్కర్ తన వ్యాసంలో వెలిబుచ్చిన అనుమానాలలా ఉంచి, కొన్ని ధోరణులు స్పష్టమైన విలువగలవిగా పేర్కొన్నాడు.

'కొంతమంది విశ్వాస పాత్రులతో సంభాషించిన తరువాత వివేచనాత్ములు బాగా చదువుకున్నవారు మతాన్ని ఎందుకు ద్వేషిస్తారో అర్థం అయింది. ఒకరు నోటి తాళాలు ఇచ్చిన అనుభవాన్ని, మరొకరు జీసస్‌తో సన్నిహిత సంబంధాన్ని వివరించారు. వీరివలన నా భావనలు మారలేదు కాని, కొందరి భావనలు భావనలు మారాయి. డాకిన్స్ మతాలను చీల్చి చెండాడినందువలన తన విశ్వాసం ఊగిసలాటలో పడిందని ఒకతను అన్నాడు. మతం లేకుండా ప్రపంచ దృష్టి ఏర్పడితే టెంపుల్టన్ సంస్థవారు ఆ ధోరణిని మార్చడానికి తోడ్పడితే అది ఎంతవరకు సమంజసం ?'.

జాన్ బ్రాక్‌మన్ తన వెబ్‌సైట్ ఎడ్జ్‌లో ఈ చర్చపట్ల వివిధ సంబరాలు, ఫ్రీమన్ డైసన్ వంటి భౌతిక సిద్ధాంతకర్త ధోరణి, మరోకోననుంచి చూపెట్టాడు. డైసన్ ధోరణికి నేను సమాధానం ఇచ్చాను. టెంపుల్టన్ బహుమానాన్ని స్వీకరిస్తూ అతడు చేసిన ప్రసంగాన్ని దృష్టిలో పెట్టుకుని అలా చేయవలసి వచ్చింది. అతడికి ఇష్టం ఉన్నా లేకపోయిన

టెంపుల్టన్ బహుమానాన్ని ఆమోదించడం వలన డైసన్ ప్రపంచానికి శక్తివంతమైన సంకేతాలు పంపించినట్లయింది. ప్రపంచ ప్రసిద్ధిచెందిన భౌతిక వాదిగా అతడు మతానికి ఆమోద ముద్ర వేసినట్లయింది.

'క్రైస్తవుల మూర్తిత్రయం గురించి కానీ బైబుల్ నిబంధనల చారిత్రక సత్యాన్ని గురించి కానీ అంతగా పట్టించుకోని అనేకమంది క్రైస్తవులలో నేనూ ఒకణ్ణే' అన్నాడు.

అయితే నాస్తికుడుగా ఉన్న శాస్త్రజ్ఞుడు తాను క్రైస్తవుడినే అని చెప్పదలిస్తే ఇలాగే అంటారు కదా? డైసన్ తన ఆమోద ప్రసంగంలో చెప్పిన మాటలను ఉదహరిస్తూ కొన్ని వ్యంగ్య వ్యాఖ్యానాలను టెంపుల్టన్ అధికారులనుద్దేశించి ప్రశ్నలుగా వేశారు.

'మనసుకి దేవుడి మధ్య స్పష్టమైన తేడా చూపడం. మనసులో మార్పే దేవుడు అవగాహనకు అందని స్థితే ఇది.'

'ఇరవయ్యవ శతాబ్దంలో కొంత మతాన్ని గురించి చూస్తున్నారు. హిట్లర్, స్టాలిన్ ఈ శతాబ్దులలో  పాపాలకు ప్రతినిధులుగా పేరు మోసిన నాస్తికులు.'

(ఈ విషయాలను 7వ అధ్యాయంలో నేను చెప్పించాను)

డైసన్ తన టెంపుల్టన్ బహుమాన స్వీకరా ప్రసంగంలో దేవుని నమ్మడానికి లభించిన సాక్ష్యాధారాలేమటిటో చెబితే పై ఉదాహరణను నిరాకరించే వాణ్ణే. హార్కర్ చెప్పిన విషయాన్ని నేను సరిగా అర్థం చేసుకొని ఉంటే టెంపుల్టన్ వారి డబ్బు శాస్త్రీయ రంగాన్ని ఎలా చెడగొడుతుందో విదితం అవుతుంది. ఫ్రీమన్ డైసన్ ఇలాంటి అవినీతికి అతీతుడే. కానీ అతడి ఆమోద ప్రసంగం ఇతరులకు చాలా చెడ్డ ఉదాహరణము చూపిస్తున్నది. కేంబ్రిడ్జ్‌లోని జర్నలిస్టులకు ఇచ్చిన డబ్బు టెంపుల్టన్ వారి బహుమానాలు గమనిస్తే నోబుల్ పేజికిచ్చే దానికంటే ఇది ఎక్కువ మోతాదులో ఉన్నది. డేనియల్ గ్రెనేట్ తాత్వికుడుగా ఒకసారి నాతో చతురోక్తులాడుతూ, 'రిచర్డ్ నువ్వెప్పుడైనా కష్టాలో పడితే.....'

కేంబ్రిడ్జ్ సమావేశం రెండు రోజులపాటు పాల్గొన్న నేను చర్చలలో, ప్రసంగాలలో ప్రాతినిధ్యం వహించాను. మతవాదులని .... విశ్వాన్ని పథకం ప్రకారం రూపొందించిన దేవుడు క్లిష్టమైనవాడు కాకుండా, గణాంక రీత్యా అసంభవం కాకుండా ఎలా ఉంటాడో చెప్పమన్నాడు,. ఇష్టం లేని మత శాస్త్రంపై శాస్త్రీయ జ్ఞాన వాదాన్ని బలవంతంగా రుద్దుతూన్నట్లు సమాధానం ఇచ్చాడు. మత వాదులు దేవుని సాధారణం అని నిర్వచించారు. మతవాదులకు ఈ విషయంలో సవాలు చేసి దేవుడు క్లిష్టమైనవాడని సైంటిస్టుగా చెప్పే హక్కు ఎక్కడ ఉంది అన్నాడు.  మత వాదులు సైన్సుకు వెలుపల దేవుని ఉంచినందున నా సైన్సు వాదనలు వారికి వర్తించవు అన్నారు.

మతవాదులు ఇలా ప్రశ్నించుకున్నంత మాత్రాన వారికి చిత్తశుద్ధి లేదని నేననడంలేదు. పీటర్ మెడావర్ ఈ విషయంలో టైల్ హార్డ్ డి షార్డిన్ రాసిన ది ఫ్యునామినన్ ఆఫ్ మాన్ పై చేసిన వ్యాఖ్యానం మాకు స్ఫురణకు వచ్చింది. 'ఈ గ్రంథ రచయిత ఇతరులను మోసం చేసే ముందు తనని తను మోసంగించుకున్నాడని కనుక ఆయనను క్షమించవచ్చని రాశాడు. (1982; 242).

కేంబ్రిడ్జ్‌లో మతవాదులు తమ చుట్టూ జ్ఞాన సిద్ధాంత పరిధిని గిరి గీసుకుని తమకు హేతుబద్ధమైన వాదనలు అంటవని తాము వాటికి అతీతులమని చెప్పుకున్నారు. అలాంటప్పుడు హేతుబద్ధమైన వాదన ఒక్కటే సరైందని చెప్పడానికి నేనెవరినీ ? శాస్త్రీయ పద్ధతికి మించిన ఇతర జ్ఞాన విషయాలున్నాయని, దేవుని తెలుసుకోవడానిక ఆ పద్ధతులు వినియోగించాలని  అనేవారున్నారు.

అలాంటి పద్ధతులలో ముఖ్యమైనవి వ్యక్తిగతమైన దైవానుభవం. కేంబ్రిడ్జ్‌లో కొందరు చర్చాకారులు దేవుడు తమతో మాట్లాడాడని ఇతరులు మాట్లాడినప్పుడు ఎలా ఉంటుందో ఇది అంత స్పష్టంగా ఉండదని అన్నారు. భ్రమ భ్రాంతుల గురించి నేను మూడవ అధ్యాయంలో చర్చించాను. కేంబ్రిడ్జ్ సమావేశంలో మరో రెండు విషయాలు వివరించాను. ఒకవేళ మనుష్యులతో దేవుడు చెప్పి ఉంటే దాని అర్థం సైన్స్‌కు వెలుపల ఈ విషయం లేనట్లే. దేవుడి నివాస స్థలం ఎక్కడ ఉన్నప్పటికీ మన ప్రపంచంలోకి ప్రవేశించి మానవుడి మెదడులోకి దూరి సందేశాన్నిస్తే, అది సైన్సు పరిధిలోకి రాకుండా ఎలా ఉంటుంది.? దేవుడు కోట్లాది ప్రజలకు ఒకేసారి తెలివైన సంకేతాలు చేరవేస్తే అలాగే సందేశాలు స్వీకరిస్తే అలాటి దేవుడు సాధారణమైనవాడు ఎలా అవుతాడు. దేవుడికి మన మెదడులో ఉన్న నరాలవంటివి దేవుడికి ఉండక పోవచ్చు. కాని శక్తివంతమైన దేవుడు కంప్యూటర్‌కు మన మెదడుకు మించిన విస్తారమైన సంకేతాలు కూడలి అయి ఉండాలి.

అసలు లేనిదానికంటే ఏదో ఒకటి ఉండటం మంచిది కదా అని మతవాదులు మళ్ళీ మళ్ళీ చెబుతుంటారు. ప్రతిదానికీ తొలి కారణం ఉండాలన్నా దానికే దేవుడనే పేరు పెడదాం అంటారు. అవును అది సాధారణంగా ఉండాలి. దానికి ఏ పేరు పెట్టినా దేవుడనే మాట మాత్రం తగినది కాదు అంటున్నారు. దేవుడి  పేరుకు మత నమ్మకస్థుడికి

ఇచ్చిన లక్షణాలు ఆవరించి ఉన్నాయి కనుక వాటిని తొలిగించి చూడాల్సి ఉంటుంది. ఈ తొలి కారణం అనేదానికి వివరణ చెప్పేటప్పుడు నేటి ప్రపంచానికి ఉన్న క్లిష్ట మనుగడను తొలుత అది ప్రారంభించి ఉండాలి. ఈ ఆది కారణం క్లిష్టమైనదిగా వివేచనాత్మక పథకాన్ని సమకూర్చి ఉంటే కోట్లాది జనాల మనసులను పరిశీలించగలిగిన శక్తి అందులో ఉండి ఉండాలి. ఒకసారి ప్రపంచంలో విషయాలను చూడండి. చిలుకలు, కప్పలు, చిరుతలు చిగురించిన మొక్కలు తూనీగలు, వర్షపాతంతో ఉన్న అడవులు ఆశ్చర్యం కొలిపే అనేక విషయాలు గమనించవచ్చు. ఇవన్నీ ఎలా వచ్చాయో తెలియదు కానీ ఏదో ఒక నిర్దిష్టమైన హస్తం వీటిని సమకూర్చిందనవచ్చు. క్రమేణా మెట్టు మెట్టుగా సహజ ఎంపిక వీటిలో ఇమిడి ఉన్నది. తలవనితలంపుగా ఇలా ఆవిర్భవించడం కేవలం శాస్త్రజ్ఞులు చెప్పేమాట కాదు. మాకు తెలియంది, శూన్యంలో నుండి ఏదో ఆవిర్భవించిందని చెప్పే తొలికారణం వివరణకు అతీతంగా బాధ్యతలు తప్పించుకునే రీతిలో ఉండకూడదు. ఆలోచనలు చంపేసే అజ్ఞాన ప్రదర్శన కారణాలు.

సంకుచితమైన శాస్త్రీయ ధోరణి నేను చెప్పడంలేదు. అసంభవమైన అనేక ప్రకృతి విషయాలు ఎలా వచ్చాయో అన్వేషించి తెలుసుకోవడం అవసరం. ఒకవేళ సహజ ఎంపికే ఇందుకు మూలం కాకుంటేలీ అందుకు మంచి కారణం అన్వేషించాలి. అలాంటి మంచి కారణం ఇంకా బయటపడలేదు. విశ్వం ఏర్పడినప్పుడు తొలి సెకండులో ఏం జరిగిందో తెలుసుకోవడానికి భౌతికవాదులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. దానిపై ఆధారపడి డార్విన్ జీవశాస్త్ర పరిణామ మెట్టును తెలుసుకున్నట్లే విషయాలు గ్రహించవచ్చు. డార్విన్ భావమే విశ్వంలోనూ చూడవచ్చు కూడా. స్మాలిన్ నమూనా వంటిది లభించవచ్చు. మార్టిన్ రీజ్ వంటివారు చెప్పిన బహుళ విశ్వమూ కావచ్చు. మానవాతీత పథక నిర్మాత కావచ్చు. అలాంటిదైతే ఆ నిర్మాత హఠాత్తుగా ఉనికిలోకి రావడమూ లేదా నిరంతరం ఉనికిలో ఉండడం జరగవచ్చు. మన విశ్వమే గనక పథకం ప్రకారం వచ్చిందనుకుంటే (నాకలాంటి నమ్మకం లేదు). సర్వజ్ఞుడైతే, పాపాలు క్షమించేవాడైతే డార్విన్ విశ్వానికి పోలిన మరో ప్రతిరూపం అయిఉండాలి.

కేంబ్రిడ్జ్‌లో నా విమర్శకుడు మరొక రూపం దాల్చి దాడి ప్రారంభించాడు. నేను చూపిన విశ్వభావన 19వ శతాబ్దానికి చెందినది అన్నారు. ఈ వాదన పస లేనిది కనుక దీనిని నేను ప్రస్తావించలేదు. కాని తరచు ఇది ఎదురవుతుండడం వలన నా వాదనలో దోషం ఏమిటో చూపలేక అలా చేసినట్లు స్పష్టపడింది. 19వ శతాబ్దంలో కొన్ని భావాలు చాలా మంచివి. అందులో డార్విన్ భావం ప్రమాదకరమైందేమీ కాదు. ఇలా భావాలకు పేర్లు పెట్టి పిలవడం ఒక కేంబ్రిడ్జ్ భూగర్భ శాస్త్రజ్ఞుడు ఆ పని చేయడం బహుశ టెంపుల్టన్ బహుమానానికి అర్హత సాధించి పెడుతుందేమో. బైబిల్ కొత్త నిబంధన చారిత్రక మైందని తన క్రైస్తవ విశ్వాసాన్ని అతడు ప్రకటించుకున్నాడు. అలాంటి చారిత్రకతను జర్మనీలో మతవాదులు సహితం చారిత్రక ఆధారాలుగానే కొట్టిపారేశారు. కేంబ్రిడ్జ్ సమావేశంలోనే మతవాదులు ఈ విషయాన్ని చూపారు కూడా.

19వ శతాబ్ద భావాలు అని పేరు పెట్టడం పాత ధోరణే. పల్లెటూరి నాస్తికుడు అని తిట్టినట్లే ఉంటుంది. 1960 ప్రాంతాలలో నేను అమెరికాలో ఉన్నప్పుడు నల్లవారికి వ్యతిరేక ధోరణిని ప్రదర్శించడానికి చట్టబద్ధమనే పేరు పెట్టి వాడుకున్నారు. అలాంటిదే మతవాదనలలో 19వ శతాబ్ది భావాలు కూడా. నీవు చెప్పేది మోటుగా ఉన్నదని అందుకుబదులు నీకు అద్భుతాలంటే నమ్మకం ఉందా, జీసస్ కన్యకు పుట్టాడంటే నమ్ముతావా ? వంటి ప్రశ్నలు నాగరిక సమాజంలో అడగరని అంటుంటారు. అలాంటివి 19వ శతాబ్దంలో అడిగేవారు అంటారు. అలా అడిగితే చాలా ఇబ్బందికరం అవుతుందంటారు. కానీ ఇబ్బందికరమైనది ప్రశ్న కాదు, సమాధానం మాత్రమే.

19వ శతాబ్దం సంబంధం ఏమిటో ఇప్పుడు స్పష్టపడుతున్నది. 19వ శతాబ్దం వరకు కన్యకు పుట్టిన అద్భుతం అరమరికలు లేకుండా నమ్మారు. నేడు గట్టిగా మాట్లాడితే చదువుకున్న క్రైస్తవులు మత విశ్వాసం వల్ల వాటికి సమాధానం చెప్పలేక పోతున్నారు. అలాంటివి అసంభవమని వారికి తెలుసు గనక ఆ ప్రశ్నలు అడగవద్దంటారు. అడిగితే నాలాంటి వారిని 19వ శతాబ్ది ప్రశ్నలు వేసేవాడు అంటారు. అదే విచిత్రం.

కేంబ్రిడ్జ్ సమావేశం నుండి మా వాదనల బలంతో, 747 వాదనతో బయటికి వచ్చాను. దేవుడి ఉనికికి వ్యతిరేకంగా దృఢమైన ధోరణిలో ఉన్నాను. మతవాది ఎవరైనా నచ్చచెప్పగలిగితే వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఈ వాదనలలో కీలకాంశాన్ని డార్విన్ సమకూర్చాడు. హ్యూమ్ అది విని ఉంటే ఎంత సంతోషించేవాడో.

ఈ గ్రంథాలలో నా వాదనకు కీలకమైనది ఈ అధ్యాయమే. కనుక మళ్ళీ చెబుతున్నాననుకోకుండా విషయాన్ని ఆరు సూత్రాలుగా పూరిస్తాను.

శతాబ్దాలుగా మానవుడి మేధస్సుకు ఎదురవుతున్న ప్రశ్న, క్లిష్టంగా అసంభవంగా ఉన్న పథకం ఈ విశ్వంలో ఎలా జనించింది అనేది. రెండు ఈ పథకం అనేది వాస్తవ పథకానికి మారుగా చూపటం ఒక ధోరణి. మానవుడు తయారు చేసిన గడియారానికి

వెనుక తెలివైన ఇంజనీరు ఉన్నాడు. అలాగే కన్ను, రెక్క, సాలెపురుగు, వ్యక్తులు కూడా తర్కాన్ని అన్వయించడానికి ప్రయత్నిస్తాం. మూడు అలా ప్రయత్నించడం దోషపూరితం. పథకం వేసింది ..... ఎవరు పథకం వేశారు అనేది జనిస్తుంది? గణాంక అసంభవత్వానికి సమస్య దారితీస్తుంది. ఈ అసంభవత్వాన్ని వివరించడానికి మరొక అసంభవత్వాన్ని వెతకడం పరిష్కారం కాదు. క్రమత్వం సాధరణీకరణ సమస్యలకు పరిష్కార మార్గం. అంచలంచెలుగా ఇది పేర్చుకుంటూ పోయే విషయం. 4) ఇప్పటివరకూ కనుగొన్న శక్తివంతమైన అంచలవారీ విధానం డార్విన్ చూపిన పరిణామంలో సహజ ఎంపిక మాత్రమే. డార్విన్ అతడి తదనంతరం వచ్చిన వారు చూపిన రీతిలో సాధారణ స్థితులుండి నెమ్మదిగా అంచలవారీగా జీవుడు పరిగణించినట్లు స్పష్టపడింది. జీవులలో పథకం ఉన్నదనేది కేవలం భ్రమ మాత్రమే. 5) ఇలాంటి అంచలవారీ విధానం ఇంకా భౌతిక శాస్త్రంలో రాలేదు. జీవ శాస్త్రానికి డార్విన్‌చెప్పిన రీతి భౌతిక శాస్త్రంలో బహుళ విశ్వంగా రావాలేమో. అయితే అలాంటి వివరణ సంతృప్తికరంగా ఉండటం లేదు. దీని వెనుక అదృష్ట సూత్రాలు కావలసి వస్తున్నాయి. జీవ సూత్రం మన పరిమిత మానవ భావనకు దగ్గరగా ఉంటున్నది. 6) భౌతిక శాస్త్రంలో డార్విన్ సిద్ధాంతం వలెనే పదార్థ శాస్త్రంలో సిద్ధాంతానికి ఇంకా మనం ఆశలు వదులుకోలేదు. ఇప్పటివరకు ఉన్న సిద్ధాంతాలు బలహీనంగానే కనిపించాయి. తెలివైన పథకం అనేదాని లోని జీవ సూత్రానికిదగ్గరగానే కొన్ని విషయాలు పదార్థ శాస్త్రంలోనూ తొంగి చూస్తున్నాయి.

ఈ అధ్యాయంలో వాదనలు గనక అంగీకరిస్తే దేవుడి ప్రతిపాదనలకు నిలిచే ఆధారాలు లేవు. దేవుడు లేనట్లే స్పష్టంగా చెప్పవచ్చు. ఇది నిర్ధారించిన విషయం. దీని నుండి అనేక అంశాలు జనిస్తాయి. దేవుడు లేకపోయినా మతం కొనసాగుతుంది కదా ? మతం ఓదార్పు నిస్తుందికదా ? ప్రజల్ని మంచి చేయడానికి పురికొల్పుతుంది కదా ? మతం లేకుంటే ఏది మంచో ఎలా తెలుస్తుంది ? ఏమైనా మతం అంటే ఎందుకింత వ్యతిరేకత ? మతం తప్పుడుదైతే ప్రపంచంలో ప్రతి సంస్కృతికి మతం ఎందుకున్నది ? వాస్తవం అయినా కాకున్నా ఈ మతం ఎక్కడనుంచి వచ్చింది ? ఈ విషయాన్ని పరిశీలిద్దాం.

## 5. మతానికి మూలం

### డార్విన్ సిద్ధాంత ఆదర్శకత :

మతం ఎక్కడ నుంచి వచ్చిందనేదానికి, మానవ సంస్కృతులు వాటిని ఎందుకు స్వీకరిస్తున్నాయనేదానికి ఎవరి సిద్ధాంతం వారికున్నది. అది వారికి తృప్తి ఓదార్పు నిస్తుంది. సమూహాలు కలిసి ఉండడానికి కూడా తోడ్పడుతుంది. మనం ఎలా ఉన్నామో అవగాహన చేసుకోవడానికి తృప్తికరమైన వివరణ ఇస్తుంది. ఈ విషయాన్ని పరిశీలించేముందు మరో తొలి ప్రశ్న స్వీకరిద్దాం. అదే సహజ ఎంపికనను గురించి డార్విన్ వేసిన ప్రశ్న.

మనం డార్విన్ పరిణామంలో ఉండి వచ్చాం. సహజ ఎంపిక వలన మతాన్ని చేపట్టడానికి మనపై వచ్చిన వత్తిడులేమిటో చూసుకోవాలి. డార్విన్ చెప్పిన పొదుపు ప్రభావరిత్యా ఇవి అత్యవసర పరిశీలనకు వస్తుంది. మతం చాలా వృధాచేస్తున్నది. అతిశయోక్తులకు పోతున్నది. డార్విన ఎంపికలో వృధా తొలగించడం ప్రధానాంశం. ప్రకృతి పిసినితనంగా ప్రతి పైసా లెక్కించుకుంటూ గడియారం చూసుకుంటూ చిన్న వృధా విషయాలను కూడా తొలగించుకుంటూ పోతుంది. ప్రతిక్షణం సహజ ఎంపిక ప్రపంచ వ్యాప్తంగా ఈ పరిశీలన చేస్తుంది. స్వల్ప అంశాలను కూడా వదలకుండా మార్పుని గమనిస్తూపోతుంది. చెడుని తృణీకరిస్తుంది. మంచిని అట్టేపెడుతుంది. ప్రశాంతంగా పనిచేసుకుంటూ అవకాశం వచ్చినప్పుడల్లా ప్రతి అంగాన్ని పెంపొందించుకుంటూ ఉంటుంది. అడవి జంతువు అనవసర చర్యలకు పాల్పడితే, సహజ ఎంపిక పద్ధతిలో ప్రకృతి మనుగడ విషయాన్ని ఎలా సాగించాలో చూచుకుంటుంది. ప్రకృతిలో వృధా అంశాలు ఉండడానికి వీలులేదు. పైకి కన్పించకపోయినా ప్రయోజకతనే ప్రకృతి పాటిస్తుంది.

నెమలి పింఛం ఇందుకు సోదాహరణంగా స్వీకరించవచ్చు. నెమలి మనుగడకు అది ఏమేరకు తోడ్పడుతుందో ఒక పట్టాన అర్థం కాదు. కానీ దాని జన్యువు వలన పోటీపడే ఇతర జీవుల నుండి తేడా చూపడానికి నెమలికి పింఛం ఎంతో ఉపయోగకారి. ఆడ నెమళ్ళను ఆకర్షించడానికి ఇది తోడ్పడుతుంది. మగ పక్షులు ఇలాగే శ్రమించడంలో కాలాన్ని వెచ్చించడంలో ఎన్నో పనులు చేసి చూపుతాయి. ఇలా ఉదాహరణలు చెప్పుకుంటూ పోతే కొన్ని పక్షులు గూళ్ళలో ఈకలు సమకూర్చి, పొదుగుతాయి. పరిశుభ్రతకు తోడ్పడే ఈ పద్ధతి ప్రకృతిలో పక్షులకు ఎంతో ఉపయోగకారి. డార్విన్

సిద్ధాంతం ప్రకారం దీనిలో ప్రయోజకత ఉండి ఉండాలి. పక్షులు ఆలా చేయకపోతే వాటి జన్యు సఫలత బహుశ దెబ్బతింటుందేమో. దీనినిబట్టి సహజ ఎంపిక అటు కాలాన్ని ఇటు శక్తిని వృధా చేయకుండా చూస్తుందనుకుంట. హార్వర్డ్ జన్యు శాస్త్రజ్ఞుడు రిచర్డ్ లెవాంటిన్ చెప్పిన ప్రకారం పరిసరాలలో ఆయా జీవులు చేస్తున్న పనులు సహజ ఎంపికలో ఇమిడి ఉన్నాయని పరిణామ వాదులు భావిస్తున్నారు. బహుశ మనుగడకు పునరుత్పత్తికి ఈ సహజ ఎంపిక తోడ్పడుతుందేమో. డార్విన్ సిద్ధాంత కర్త ఈ విషయాన్నే మతానికి కూడా అన్వయించవచ్చు. అందుకే చర్చజరగాలి.

పరిణామవాదుల దృష్టిలో సూర్యకాంతిలో నెమళ్ళు ఎలా ఉంటాయో మత పరమైన క్రతువులు కూడా అలాగే ఉంటాయి. డాన్ డెనిట్ ఈ విషయం చెప్పారు. పక్షులు గూళ్ళను నిర్మించినట్లే మానవుడు మతాలను ఆచరిస్తున్నాడు. అందులో చాలాకాలం చాలాశక్తి వినియోగమవుతున్నది. పవిత్రవ్యక్తిజీవితాన్ని ఇతరుల మనుగడను మతాలు ప్రమాదంలో పడేస్తున్నాయి. మతానికి విధేయతగా ఉన్నందుకు ఎంతోమందిని చిత్ర హింసలు పెట్టారు. ఇతర మతాలకు చెందినవారు వివిధ రీతులలో ఈ క్రూర చర్యలకు పాల్పడ్డారు. మానవ సంపదలోనూ మతాలు దారుణంగా కొల్లగొడుతున్నాయి. మధ్యయుగాలలో ఒక క్రైస్తవ గుడి కట్టడానికి ఎంతోమంది శ్రమ శక్తి వృధా అయింది. ఆ గుడులేవీ మానవ నివాసయోగ్యాలు కాదు. ప్రయోజనకరమైన ఏ పనికీ అవి తోడ్పడలేదు. ఇవి నెమలి పింఛాన్ని పోలినవి. అయినప్పుడు అవి దేనికి ఉపయోగపడినట్లు ? మధ్యకాలాల్లో పవిత్ర సంగీతాలు భక్తిపూరిత చిత్రకళలు మానవ ప్రతిభను గుత్తకు పుచ్చుకున్నాయి. భక్తులెందరో తమ దేవుళ్ళ పేరిట చనిపోయారు. మరి కొందరు చంపబడ్డారు. ఇంకొందరు జీవితమంతా బ్రహ్మచారులుగా, మౌనవ్రతాలతో, రక్తం చిందిస్తూ మత సేవ పేరిట అంకితమయ్యారు. ఇదంతా దేనికి ? మతం వల్ల ప్రయోజనం ఏమిటి ?

ప్రయోజనం అంటే డార్విన్ దృష్ట్యా మనుగడలో వ్యక్తి వికాసానికి తోడ్పడే రీతి మాత్రమే. డార్విన్ చెప్పే ఈ ప్రయోజనం కేవలం వ్యక్తి జన్యువులకే పరిమితం కాదు. ఇందులో మూడు ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. 1) సామూహిక ఎంపిక, 2) మరొక వ్యక్తి ప్రభావానికి లోనై, పరాన్నజీవిగా ఉండడం డాన్ డెన్నెట్ మనకు గుర్తు చేసినట్లు మతం వల్లే ప్రపంచ వ్యాప్తంగా ప్రజలంతా జలుబుతో బాధపడుతూనే ఉంటారు. జలుబు మనకు ఉపయోగకారి అని ఎవరూ అనరు. పరాన్నజీవులు మరొకరికి తోడ్పడే రీతిలో జంతువులు ప్రవర్తించడం చూపవచ్చు. జంతువుల ప్రవర్తనవల్ల జన్యువు మనుగడను వృద్ధి చేసుకునే అవకాశాలున్నాయి. జంతువులు జన్యువు ఆ పనికోసమే ఉన్నాయో లేదో కాని ఇలా జరగటం మాత్రం గమనిస్తున్నాము.

మూడవ అంశం ఏమంటే జన్యువు స్థానే మరొక అంశం చోటు తెలుసుకోవడం. మతం మనకు మన జన్యువులకు ఉపయోగ పడకపోవచ్చు కాని మరి దేనికో తోడ్పడవచ్చు. బహుశ మత భావాలకు ఈ తోడ్పాటు ఉంటుందేమో తెలియదు. డార్విన్ సిద్ధాంతానిని సంప్రదాయ బద్ధంగా స్వీకరించినప్పుడు ఉపయోగం అంటే వ్యక్తి మనుగడకు పునరుత్పత్తికి తోడ్పడేదని అనుకోవాలి.

ఆస్ట్రేలియా ఆటవిక జాతిలో వేటగాళ్ళు మన పూర్వీకుల వలె ఉండేవారు. వారి జీవితంలో విశేషాలను కిం స్టెరెలిని ( ) శాస్త్రీయ తార్కికుడుగా చూపాడు. ఈ ఆటవికులు వారి నైపుణ్యతను పరామర్శించుకునే రీతిలో మనుగడ సాగించడం విశేషం. స్టెరెలిని చెప్పిందానినిబట్టి మన తెలివితేటలలో కొంత తప్పుడు విధానాలు కూడా ఉన్నాయి. ఒకవైపు మనుగడ సాగిస్తూనే తప్పుడు నమ్మకాలతో ఒక విధంగా నిరుపయోగ మైన వాటితో ఉండడం కూడా గమనించాలి. స్టెరిలిని ఈ విషయంలో పాపా న్యూగ్గియా దీవులలోని ఆటవికులను పరిశీలించి చెప్పాడు. అక్కడి పరిస్థితులను బట్టి ఆహారం సంపాదించడం అతి కష్టంగా ఉండేది. అయినా ఆటవికులలో విడ్డూరమైన ఆచారాలు స్త్రీల బహిస్టుల గురించి వినాశకరమైన నమ్మకాలు భూతాల గురించి ఎన్నో దురాగతమైన ఆచారాలు పాటించేవారు. స్థానిక సంస్కకృతులలో భయంకరమైన చిత్రహింసలు భూత వైద్యాలు మంత్రతంత్రాలు అమలులో ఉండేవి. వీటిపట్ల ఒకవైపు జాగరూకత వహించినా మరొకవైపు మౌన వహించడం ఎలా సాధ్యమో వివరించమని స్టరెన్‌లీ అన్నారు. (గ్రాఫెన్, రిడ్లే పుస్తకంలో స్టెరెలిని రచన ది పర్వర్స్ ప్రైవేట్ - 2006; 213-23).

ప్రపంచ వ్యాప్తంగా వివరాలలో తేడాలున్నా అన్ని సంస్కకృతులలో కాలం వృధా చేయడం సంపద వినియోగించడం, రెచ్చగొట్టే ఆచార వ్యవహారాలు, వాస్తవ విరుద్ధాలు భయానక విషయాలతో కూడిన మత చర్యలు ఉన్నాయి. చదువుకొన్న కొందరు మతాన్ని వదిలేసి ఉండవచ్చు. కానీ మత సంస్కకృతిలో ఇంచుమించు అందరూ పెరగటం వలన దాన్నుంచీ దూరంగా పోవాలంటే కావాలని నిర్ణయం చేసుకోవాలసి వచ్చేది. ఈ విషయమై ఉత్తర ఐర్లండ్‌లో ఒక హాస్యోక్తి ఉన్నది. 'అవును, నీవు నాస్తికుడవు సరే ప్రొటస్టెంట్ నాస్తికుడివా, కేథలిక్ నాస్తికుడివా' ఇందులో చేదు సత్యం కనిపిస్తుంది.

మానవ ప్రవర్తనలో లైంగిక రీతులవలె మత ప్రవక్తలలోనూ విశ్వ వ్యాప్తంగా విషయాలు కనిపిస్తున్నాయి. ఇందులో వ్యక్తిగతంగా కొన్ని మినహాయింపులుండవచ్చు,. అంతమాత్రాన అతడు పెద్ద మినహాయింపు అనుకోరాదు. విశ్వవ్యాప్తంగా ఉన్న ఈ లక్షణాలకు డార్విన్ సిద్ధాంత పరంగా వివరణ కావాలి.

మతం వలన ప్రత్యక్ష ప్రయోజనాలు

వత్తిడులకు లోనై వచ్చే రోగాలకు మతం రక్షణ కల్పిస్తుందని అనడానికి తగిన సాక్ష్యాధారాలు లేవు. ఒకవేళ అదే నిజమైతే ఆశ్చర్య పడక్కరలేదు. కొన్ని సందర్భాలలో నయం చేసిన ఉదాహరణలుండవచ్చు. అంతమాత్రాన మతం చెప్పేవాటికి విలువ ఉన్నదని అనుకోరాదు. జార్జి బెర్నాడ్‌షా దీనిపై వ్యాఖ్యానిస్తూ సాధారణ వ్యక్తికంటే తాగేవాడు సంతోషంగా ఉన్నాడని అనడం ఎలాంటిదో, సందేహవాదికంటే నమ్మకస్తుడు సుఖంగా ఉన్నాడనటం అలాంటిదే.

రోగికి ఓదార్పు, హామీ ఇవ్వడం డాక్టర్ చికిత్సలో భాగమే. ఇది కొట్టి పారవేయదగింది కాదు. మా డాక్టరు స్వకృశించి నమ్మకాలతో నయం చేయడు. కానీ అతడు చెప్పే ఓదార్పు మాటలకు చిన్న చిన్న రుగ్మతలు నయం కావడం ఆశ్చర్యకరమేమీ కాదు. చక్కెర మాత్రల వైద్యం మార్మికమైనది కాదు. అలాంటి మాత్రలు కొన్నిసార్లు ఆరోగ్యానికి తోడ్పడతాయి. శాస్త్రీయ పరిశోధనలో డబల్ బ్లైండ్ టెస్ట్ చేసినప్పుడు ఎలాంటి మందులేని మాత్రలు కూడా వాడతారు. హోమియోపతిలో కొన్నిసార్లు పనిచేసినట్లు కనిపించడానికి ఇలాంటి కారణాలే తోడ్పడతాయి. హోమియో మాత్రలలో ఔషధం ఎంత పలచబడేటట్లు చేస్తారంటే అందులో మందే ఉండదు. అంటే చక్కెర మాత్రలతో సమానం అన్నమాట. డాక్టర్లు వైద్య వృత్తిలో సాధారణంగా ప్లాసిబో ప్రభావం చూపే చక్కెర మాత్రలు ఇవ్వడం మామూలే. అయితే లాయర్లు ఈ విషయంలో జోక్యం చేసుకుంటున్నారు, డాక్టర్లు చక్కెమాత్రలు ఇవ్వడానికి భయపడతారు. రోగికి తాను తీసుకున్న మందేమిటో అందులో ఏది ఎన్ని పాళ్ళున్నదో తెలియడం అవసరం అని నిబంధనలు చెబుతున్నారు. అలా చెబితే డాక్టర్ అనుకున్న ప్రయోజనం పోతుంది. మిగిలిన వైద్య వృత్తికి భిన్నంగా హోమియోపతిలో ఇలాంటి ప్లాసిబో మాత్రల చికిత్స జరుగుతూనే ఉన్నది. హోమియోపతి వైద్యులు కొన్ని సందర్భాలలో సఫలం కావచ్చు. రోగితోబాటు ఎక్కువసేపు మాట్లాడడం ఓదార్పు మాటలు చెప్పడం కొంత పనిచేయవచ్చు. తొలిదశలో హోమియోపతి సనాతన వైద్యంతో పోల్చినప్పుడు ప్రయోజనాలను సమకూర్చి పెట్టింది. ఉదాహరణకు ఆనాడు రక్తాన్ని పీల్చే వైద్య విధానాలను అనుసరించడం వలన చాలా హాని జరిగింది. అలాంటివి లేనందువలన హోమియోపతి ప్రాచుర్యంలోకి వచ్చింది.

మతం కూడా జీవితంలో ఒత్తిడిని తగ్గించే క్లాసిబో వంటిదా ? బహుశ సందేహవాదులు ఈ విషయంలో చెప్పేదాన్నిబట్టి అనేక సందర్భాలలో వత్తిడిని తగ్గించేబదులు మతాలు ఇంకా వత్తిడిని తీవ్రతరం చేస్తున్నాయి అంటున్నారు. రోమన్ కాథలిక్ కుటుంబంలో వ్యక్తులు తమను పాపాత్ములం అనుకోవడం వలన ఆరోగ్యం బాగుపడుతుందని వారి స్థితిగతులు మెరుగు అవుతాయని నమ్మగలమా ? అయితే కాథలిక్కులను విడదీసి చూడనక్కరలేదు. కాటీలాడ్‌మన్ అమెరికాలో సుప్రసిద్ధ హాస్యనటుడు. అతను చెప్పిందానిని బట్టి మతాలన్నీ ఒకటే అన్ని మతాలూ సెలవులు ప్రకటిస్తూ మనుషులని పాపాత్ములమని గుర్తుచేస్తున్నాయి. అయితే మత ప్రపంచంలో ప్లాసిబో ధోరణి భారీ ఎత్తున ఓదార్పు తీసుకువస్తుందనేది సరైనది కాదేమో మన పూర్వీకులలో మతం వలన వత్తిడి తగ్గిపోయిందని కనుక మతం కొనసాగుతున్నదని అనుకోలేదు. మతం పెద్ద సంఘటన. దానిని వివరించడానికి పెద్ద సిద్ధాంతం అవసరం.

డార్విన్ వివరణ ఇతర సిద్ధాంతాలలో చాలావరకు లోపించింది. విశ్వంలో మన స్థానం, మన ఆసక్తి తీర్చడానికి మతం సంతృప్తికరమైన సమాధానం ఇచ్చిందని అంటారు. మతం ఓదార్పునిస్తుందని అంటారు. ఇందులో మానసిక సాక్ష్యం కొంత ఉండవచ్చు. ఆ విషయం పదవ అధ్యాయంలో పరిశీలిస్తాం. కానీ ఇలా చెప్పడంలో డార్విన్ పరంగా వివరణ ఏదీ లేదు. స్టీవెన్ పింకర్ ఈ ఓదార్పు సిద్ధాంతాన్ని హౌ ది మైండ్ వర్క్స్‌అనే రచనలో పరిశీలించాడు. మనస్సు పరిణమించి నమ్మకాలను మంచి చెడులను చూడగలననడం నిజం కాదు. చలికి గడ్డకట్టుకుని పోతున్న ఒక వ్యక్తి తాను వెచ్చగా ఉన్నానని అనుకోవడం వలన ఓదార్పు రాదు. సింహం ఎదుట బడితే అది కుందేలని అనుకున్నంత మాత్రాన వ్యక్తికి ఓదార్పు రాదు. అంటే డార్విన్ మాటలలో ఈ ఓదార్పు సిద్ధాంతం ఆచరణలోకి మార్చి చూసుకోవాలి. అది చాలా కష్టమైన పని. ప్రజలు తమ నమ్మకాలను సానుకూలతను, వ్యతిరేకతను చూస్తారనేది కూడా సరైన వివరణ మాత్రం కాదు.

తుది నిర్ణయాలకు ఇంచుమించు పనికొచ్చే వాటికి మధ్య డార్విన్

సిద్ధాంతకారులు తేడా చూస్తారు. ఒక ఇంజనులో గెలుపు సంభవిస్తే మెరుపు రావడానికి ప్లగ్ ఎలా దోహదం చేస్తుందో వివరించవచ్చు. కానీ ఇదంతా పథకం ప్రకారం జరిగిందని అంటే అది పారమార్థిక వివరణ అవుతుంది. మెదడులో రక్తనాళాలు తీవ్రంగా కృషిచేసి మతానికి దోహదం చేస్తున్నాయనవచ్చు. మెదడులో ఎలాంటి దైవ కేంద్రాలున్నాయని నేను చెప్పడంలేదు. అంతమాత్రాన అలా చెప్పినవన్నీ చిన్న చూపు చూడడంలేదు. మతపరంగా అనుభవాలకు లోనైనవారు కణతల వద్ద మూర్ఛలక్షణాలు వ్యక్తం చేసినట్లు మైకల్ పర్సింగర్, మైకల్ షర్మర్ ప్రస్తావించారు.

తుది వివరణల గురించి డార్విన్ పద్ధతిలో చెప్పదలచారు. మెదడులో దైవ కేంద్రాలున్నాయని నరాలకు సంబంధించిన శాస్త్రజ్ఞులు అంటే అందుకు ఉపయోగపడిన సహజ ఎంపిక పద్ధతి ఏమిటి అని ఆలోచించమంటారు. మన పూర్వీకులు అలాంటి దైవ కేంద్ర జన్యు ధోరణి ప్రదర్శిస్తే వారికి ఎక్కువ మది సంతానం ఉండడం వారి ప్రత్యర్థులకు అంతగా లేకపోవడానికి కారణం ఏమిటి ? నరాల సంబంధమైన ప్రశ్నకంటే డార్విన్ తుది ప్రశ్న ఉత్తమమైనదేమీ కాదు. ఆ విషయాన్ని గురించే ఇక్కడ ప్రస్తావిస్తున్నాను.

మతాన్ని పాలక వర్గాలు వాడుకొని ప్రజల్ని అదుపులో ఉంచాయని చెబితే డార్విన్ సిద్ధాంత కారులలో తృప్తిపడడం లేదు. అమెరికాలో నల్ల బానిసలను బుజ్జగించి మరో జీవితంలో వారికి మెరుగైన స్థితి ఉంటుందంటే అంత మాత్రాన వారు తృప్తి చెందలేరు. మతాలను పురోహిత వర్గాలు, పాలకులు కావాలని పథకం వేసి రూపొందించారా ? అనేది పరిశీలించాలి. అది డార్విన్ పరిధిలోని విషయం కాదు. మతాకర్షణకు ప్రజలు ఎందుకు లోనౌతున్నారు, పురోహితుల, రాజకీయవాదుల రాజుల దోపిడీకి ఎలా గురౌతున్నారనేది డార్విన్ సిద్ధాంతకారుల అంశం.

రాజకీయాధికారానికి లైంగిక ప్రయోజనాలను అడ్డుపెట్టుకోవడం జరిగేదా ? అదెలా పనిచేస్తుందో తెలుసుకోవడం డార్విన్ సిద్ధాంతకారులకు అవసరం. లైంగిక ఆకర్షణలో మన మెదడు చక్షు లైంగికతను అనుభవించడానికి, పిల్లలను కనడానికి సహజమైన ప్రక్రియగా చెప్పవచ్చు. రాజకీయవాది తన లక్ష్య సాధనకు చిత్రహింసలు వాడుకోవచ్చు, డార్విన్ సిద్ధాంత కారులు చిత్రహింస ఎలా పనిచేస్తుందో వివరణ కోరతారు. బాధలు తప్పించుకోవడానికి ఏదైనా చేయడానికి ఎందుకు సంసిద్ధులవుతారో కారణాలను తెలుసుకుంటారు. డార్విన్ సిద్ధాంతం ప్రకారం సహజ ఎంపికను ఎలా ఇముడ్చుకుంటారో వివరిస్తారు. ప్రపంచం అంతా బాధలు తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుంటే అరుదుగా కొందరు బాధలు లెక్కించకుండా యోగులు గానే చనిపోతారు. అలాగే దేవుళ్ళ ఆకాంక్షను, లైంగిక ధోరణులను వివరించడానికి తగిన కారణాలను అన్వేషించాలి.

**సామూహిక ఎంపిక**

సామూహిక ఎంపిక సిద్ధాంతాలు తుది వివరణలు అంటున్నారు. సామూహిక ఎంపిక అనేది డార్విన్ పేర్కొన్నవాటిలో వ్యక్తుల సమూహాలు జీవుల ఎంపికకు సంబంధించినవి. కేంబ్రిడ్జ్‌లో పురావస్తు శాస్త్రజ్ఞులు కాలిన్ రైం ఫ్రూ ( ) చెప్పిన దానిని బట్టి క్రైస్తవమతం మనుగడ సాగించడానికి వారిలో విధేయత సోదర ప్రేమ పెంపొందించడమే కారణం అన్నాడు. మతానికి చెందని సమూహాలతో పోల్చితే మత సమూహాలు కొనసాగడానికి ఇదొక బలీయమైన కారణం అనమాట. డార్విన్స్ కెథడ్రల్ అనే రచనలో డి.ఎస్. విల్సన్ ఇలాంటి సూచనే విపులీకరించాడు.

మతానికి చెందిన సామూహిక ఎంపిక ఎలా ఉంటుందో ఉదాహరణ చూద్దాం. ఆటవికులలో దేవుడి యుద్ధాల పేరిట కలహించుకున్నప్పుడు శాంతిని సామరస్యతను కోరేవారికంటే లేదా దేవుళ్ళ ప్రస్తావన తీసుకురానివాడికంటే దైవం పేరిట రంగంలో ప్రవేశించినవారు గెలుస్తున్నారన్నారు. అమరజీవి సరాసరి స్వర్గానికి పోతాడని నమ్మినవాడు జీవితాన్ని త్యాగం చేయడానికి స్థిరమైన నమ్మకంతోనూ పోరాడతారు. ఆటవికులలో కలహాలు సంభవించినప్పుడు ఇలాంటి నమ్మకాలున్నవారు గెలుస్తూ ప్రత్యర్థుల పశువులను కాజేసి వారి స్త్రీలను తెచ్చుకుంటున్నారు. అలా విజేతలైన ఆటవికులు మరికొన్ని చిన్న ఆటవిక సమూహాలను పెంపొందిస్తున్నారు. వారంతా ఒకే ఆటవిక దేవుళ్ళని గెలుస్తారు. ఒక ముఠా మరొక చిన్న ముఠాను పోషించడం తేనెతుట్టెలు కదిలించనట్లు ఉంటుంది. దక్షిణ అమెరికా అడవుల్లో ఆటవికులను అధ్యయనం చేసిన నెపోలియన్ చెగ్నాన్ ఒక ప్రాచీన మానవ శాస్త్రజ్ఞుడిగా ఈ విషయాలను పేర్కొన్నాడు. (యనమమో ఇండియన్ ఆటవిక జాతులు అధ్యయనం 1981, 28వ అధ్యాయం, అలెగ్జాండర్, టింకిల్ రచన).

నేనుగాని చెగ్నన్ కాని సామూహిక ఎంపికకు అనుకూలురం కాము. ఆ సిద్ధాంతానికి అభ్యంతరాలున్నాయి. కొందరు జీవ శాస్త్రజ్ఞులు సరైన సామూహిక ఎంపిక

విషయంలో గందరగోళాన్ని తెచ్చిపెట్టారు. వారు వాస్తవంగా చెప్పేది బంధువుల ఎంపిక, పరస్పరం ఇచ్చిపుచ్చుకునే స్వార్ధ రహిత ధోరణి మాత్రమే.

సామూహిక ఎంపికను చిన్న చూపు చూచే మా వంటివారు సూత్ర ప్రాయంగా ఇవి జరగవచ్చును అంటాం. అయితే పరిణామంలో ఇది ప్రాధాన్యత చెందిన అంశమా అనేది చూడాలి. కింది స్థాయిలో ఎంపికకు విరుద్ధంగా వ్యక్తి త్యాగాన్ని వివరించేటప్పుడు అలాంటి ఎంపిక బలీయంగా ఉంటుంది. ఒక ఆటవిక జాతిలో స్వార్ధపరుడైన ఒక వ్యక్తి తన ముఠా కోసం త్యాగం చేసి స్వర్గానికి పోరాడదలచాడనుకొందాం. అలాంటి వాడు యుద్ధంలో వెనుకంజ వేస్తే గెలుపు పక్షంలో ఉన్నట్లు కాదు. తన సహచరుల త్యాగం అతనికి తోడ్పడవచ్చు. ఈ స్థితి వారందరి మరణం వలన సంభవిస్తుంది. అప్పుడు ఉత్తరోత్తర వచ్చే తరాలలో అతని జన్యువుడు పునరుత్పత్తి పొందవచ్చు. భవిష్యత్తు తరాలలో త్యాగబుద్ధి క్షీణించవచ్చు.

ఈ ఉదాహరణవలన సామూహిక ఎంపికలో శాశ్వత సమస్య ఎదురవుతుంది. సామూహిక ఎంపిక సిద్ధాంతాలు వ్యక్తి త్యాగపరంగా చూస్తే అంతర్గత ద్రోహాలకు దారితీస్తాయి. సమూహాలు నశించేదానికంటే వ్యక్తుల మరణాలు పునరుత్పత్తి త్వరగా జరుగుతాయి. సామూహిక ఎంపికలో పరిణామంలో శక్తివంతమైనవిగా చూపవచ్చు, కానీ అలాంటి పరిస్థితులు ప్రకృతిలో సహజమైనవి కావు. అయితే మతాలు ఆటవిక జాతులలో ప్రత్యేక పరిస్థితిలో కనిపిస్తాయని వాదించవచ్చు. ఇది ఆసక్తికరమైన సిద్ధాంతం. డార్విన్ వ్యక్తి స్థాయిలో ఎంపిక సిద్ధాంతాన్ని గట్టిగా చెప్పేవాడు. అయితే తెగలకు సంబంధించి చర్చించినప్పుడు సామూహిక ఎంపికకు చేరువయ్యాడు.

'ప్రాచీనులలో ఒకే దేశంలో రెండు తెగలు పోటీ పడినప్పుడు ఒక తెగలో విశ్వాస పాత్రులు, సాహసీకులు ఉన్నప్పుడు పరస్పరం రక్షించుకోవడానికి సిద్ధపడినప్పుడు ఇతరులను జయించగలుగుతారు, గెలుస్తారు. స్వార్థపరులు ఐక్యతను చూపలేరు. అలాంటి పొందిక లేనప్పుడు ఏమీ సాధించలేరు. ఒక తెగ ఉన్నత స్థాయిలో ఈ లక్షణాలతో ఉంటే ఇతర తెగలపై విజయాన్ని సాధిస్తుంది. కాలక్రమేణా వారికంటే ఉన్నతమైన తెగ వారిని మించిపోతుంది. (ఛార్లెస్ డార్విన్ ది డిసెంట్ ఆఫ్ మేన్, క్లార్క్, ఆపిల్టన్ 1871, సంపుటి 1, 156పేజి).

ప్రత్యేక జీవశాస్త్రజ్ఞులకు తృప్తిగా ఉండాలంటే డార్విన్ భావన సామూహిక ఎంపిక భావన కాదని స్పష్టం చేయాలి. డార్విన్ దృష్టిలో ఆటవిక తెగలు పరస్పరం సహకరించుకునే నిస్వార్థపరులతో కూడినవి. బ్రిటన్‌లో ఊదారంగు ఉడతలు ఎర్రరంగువాటిని మించి పోయి వ్యాపించిన రీతిలోనే డార్విన్ చూపడాన్ని అర్థం చేసుకోవాలి. ఆది సామూహిక ఎంపిక కాదు. పరిసరాల ప్రభావంలో వచ్చిన మార్పులు మాత్రమే.

దేన్నుండో జనించిన మతం.

మతం ఇలా మనుగడ సాగించిందనే విషయంలో డార్విన్ సిద్ధాంత రీత్యా నా అభిప్రాయాలు వెల్లడిస్తాను. మరెందులోనుంచో మతం జనించదనేదే జీవశాస్త్రజ్ఞుల అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. డార్విన్ మనుగడ సిద్ధాంతాన్ని ఊహించే వారు ఇలా దేన్నుండో ఉత్పత్తయిన అంశాన్ని పట్టించుకోవాలి. బహుశ ఇలా అంటున్నప్పుడు ప్రశ్న తప్పుగా వేస్తున్నామేమో అనిపిస్తుంది. ఈ ప్రశ్నను తిరగ రాయాలేమో. మనం ఆసక్తి చూపుతున్న కొత్త విషయం మనుగడకు సంబంధించిన అంశం కాకపోవచ్చు. మరెందులో నుండో ఈ అంశాన్ని స్వీకరించాలేమో. దీనికిగాను జంతు ప్రవర్తన పరిశీలించవలసి ఉంటుంది.

దీపం వెలుగులో పురుగులు ఎగురుతాయి. అది యాదృచ్ఛిక సంఘటన కాకపోవచ్చు. తమను తాము ఆహుతి చేసుకోవడానికి దారితప్పిపోతున్నాయేమో, ఇది ఆత్మాహుతేమో. అయితే సహజ ఎంపిక దీనిని స్వీకరిస్తుందా అనేది సమస్య. వివేకవంతమైన సమాధానం చెప్పడానికి బహుశ ప్రశ్నలు తిరగరాయాలేమో. ఇది ఆత్మాహుతి కాదు. ఆత్మాహుతి అనేది దేని నిమిత్తమో తలపెట్టే ప్రయత్నం. అది ఎందులోంచి ఆవిర్భవించింది ? ఒక కారణం కనిపిస్తూ ఉన్నది.

రాత్రిళ్ళు కృత్రిమ ఎరువు అనేది ఇటీవల వచ్చిన సంఘటన అంతవరకు రాత్రిళ్ళుమనకు చంద్రుని నుండి నక్షత్రాల నుండి మాత్రమే వెలుగు ఉండేది. వాటినుండి వచ్చే కిరణాలు సమాంతరంగా ఉండేవి. వీటిని దిక్సూచిగా వాడుకునేవాళ్ళం. సూర్యచంద్రుల కిరణాలని పురుగులు దారి తప్పకుండా ప్రయాణం చేయడానికి సంకేతాలుగా వాడుకునేవి. క్రిమికీటకాలలో నాడీమండలం తదనుగుణంగా పనిచేసేవి. కిరణాలు 30 డిగ్రీలలో కంటికి తగిలేవి. కీటకాలలో కళ్ళు ఒక కోణంలో పరిశీలించే పద్ధతికి అలవాటు పడేవి.

దిక్సూచి యంత్రము ఆకాశంలోని వస్తువుల పై ఆధారపడడం వలన చక్రంలో ఆకులవలె కిరణాలు మారుతూ కనిపించేవి. దీపపు వెలుగు దగ్గరలో పురుగులు ఆకర్షించే

పద్ధతిని బట్టి 30 డిగ్రీల కోణాలలో చూచే విధంగా నాడీమండలం పనిచేస్తుంది. కనుక పురుగులు వెలుగు చుట్టూ తిరుగుతూ నిప్పులో పడతాయి. వాటి స్థానంలో మనుషులుంటే దీపం చుట్టూ ఆకర్షణీయమైన స్పైరల్ ఆకారం ఏర్పడుతుంది.

చంద్రుని చూసే బదులు దీపాలని చూస్తూ పురుగులు వాటిలో పడటం ప్రమాదకరమైన పరిస్థితే. వందలాది పురుగులు నిశ్శబ్దంగా సమర్ధవంతంగా చంద్రుణ్ణి నక్షత్రాలని దూరాన నగరాలనుండి వచ్చే వెలుగులు చూడటం మనం గమనించం. దీపం చుట్టూ తిరుగుతూ ఉన్న పురుగులను మాత్రమే చూస్తాం. అవి ఆత్మాహుతి చేసుకోవడానికి ఎందుకు వస్తున్నాయని అడుగుతాం. కిరణాలను చూడడానికి స్థిరమైన కోణంలో నాడీమండలాలు నడిపించే పద్ధతి ఉండగా పురుగులు ఎక్కడ దారితప్పాయో అది మాత్రమే మనం గమనిస్తాం. కనుక ప్రశ్న తిరగరాస్తే ఇందులో ఉన్న మార్మికత తొలగిపోతుంది. పురుగులు చేసే పనిని ఆత్మాహుతి అనకూడదు. వాటిలో ఉపయుక్తమైన దిక్సూచి దారితప్పినప్పుడు ఇలాంటివి జరుగుతాయి.

దీనినే మత ప్రవర్తనకు అన్వయించి చూద్దాం. చాలామంది ప్రజలు కొన్ని సందర్భాలలో నూటికి నూరుపాళ్ళు శాస్త్రీయ వాస్తవాలకు భిన్నంగా, ప్రత్యర్ధ మతాల వారికి విరుద్ధంగా ఎందుకు ప్రవర్తిస్తారో గమనించాలి. ప్రజలు ఈ నమ్మకాలను ఆసక్తికరంగా పాటిస్తారు. కాలాన్ని, వనరులను ఖరీదైన కార్యకలాపాలకు ఖర్చుపెడతారు. వాటికోసం చంపటానికైనా వెనుకాడరు. పురుగులలో ఆత్మాహుతి ప్రవర్తన చూసి ఆశ్చర్యపడినట్లే ఈ ప్రజల చర్యలు కూడా మనల్ని ఆశ్చర్యపరుస్తాయి. ఇలా ఎందుకు జరుగుతోందని కలవరపాటుతో అడుతాము. ఇది సరైన ప్రశ్న కాదంటాను. మత ప్రవర్తన తప్పుగా కన్పడినా బహుశా వేరే పరిస్థితులలో ఉపయోగకర ప్రవర్తనా కావచ్చు. మన పూర్వీకులు సహజంగా ఉన్న ఇలాంటి ప్రవర్తన కేవలం మతం కాదు. అది మతంగా రానురాను వ్యక్తమయింది. మత ప్రవర్తనను అర్థం చేసుకోవడానికి పేరు మార్చి చూస్తే తప్ప తెలియరాదు. పిల్లల్ని దృష్టిలో పెట్టుకొని ఒక ప్రతిపాదన చేస్తాము. గత తరాల నుండి కూడగట్టిన అనుభవం వల్ల మన మనుగడ సాగిస్తున్నాము. మన అనుభవాలను పిల్లలకు వారిరక్షణ, సంక్షేమం దృష్ట్యా అందిస్తున్నాము. సిద్ధాంత రీత్యా వ్యక్తిగత అనుభవం వలన పిల్లలు శిఖరాల దగ్గరకి పోకపోవడం, తెలియని పండ్లను తినకపోవడం, మొసళ్ళు ఉన్న చెరువుల్లో ఈదక పోవడం సంభవం. ప్రశ్నించకుండా పెద్దవాళ్ళు ఏం చెబితే అది నమ్మడం పిల్లలకు పరిణత అవకాశాలను ఇస్తుంది. తల్లితండ్రులు చెప్పినట్లు నడుచుకో. ఆటవిడుపులలో పెద్దలు చెప్పినట్లు ఆచరించు. ప్రశ్నించకుండా వారు చెప్పింది నమ్ము. ఇలాంటివన్నీ పిల్లలకు విలువైన నిబంధనలుగా చెబుతాము. కానీ కేవలం కీటకాల విషయంలో ఎలాగో ఇక్కడకూడా ఆ ధోరణి తప్పుకావచ్చు.

నా చిన్న తనంలో క్రైస్తవ పురోహితుడు చెప్పిన విషయం భయంకరమైనది, నాకు బాగా గుర్తున్నది. ఆనాడు అతడు చెప్పింది. ఎంతో దారుణమైనది. కొందరు సైనికులు రైల్వే లైను పక్కన డ్రిల్లు చేస్తున్నారు. ఒక స్థితిలో డ్రిల్లు మాస్టారు దృష్టి పక్కకు మళ్ళింది. సైనికులను ఆగమని చెప్పడం మర్చిపోయాడు. ప్రశ్నించకుండా ఉత్తరువులు పాటించాలని శిక్షణలో వారికి చెప్పినందున వస్తున్న రైలును లెక్క చేయకుండా ఎదురుగా వారు నడిచారు. నేను ఇప్పుడయితే ఆ విషయాన్ని నమ్మను. బహుశ ఆ పురోహితుడు కూడా నమ్మడేమో. కాని తొమ్మిదేళ్ళ వయసులో అది నమ్మాను. అప్పటికి చెప్పినతను నాకు ప్రమాణీకుడు. నమ్మినా నమ్మకపోయినా సైనికుల బాటలో ప్రశ్నించకుండా నడుచుకోవడం మంచి పద్ధతని అతను పిల్లలకు చెప్పదలచాడు. నాకుమటుకు నేను అతణ్ణి అభినందించాను. పెద్దయిన తరవాత సైనికులవలె నేను రైలు కిందకు అలా నడిచేవాడినా అని ఆశ్చర్యపోయాను. మొత్తం మీద ఆనాటి భావాలు అలా స్ఫురణకు తెచ్చుకున్నాను. పురోహితుడి బోధనలు నాపై గాఢ ముద్రలు వేశాయి. అందుకే నీకు చెప్పగలిగాను.

క్రైస్తవ పురోహితుడు ఒక మత సందేశాన్ని ఇస్తున్నట్లు భావించి ఉండడు. అందులో మతం కంటే మిలటరీ ధోరణి ఎక్కువగా ఉంది. లార్డ్ టెన్నిసన్ తన ఛార్జి ఆఫ్ ది లైట్ బ్రిగేడ్‌లో ఇలాంటి కవిత రాశాడు. ఉత్తరువులు పాటించినా లేకున్నా సైనికులలో ఒక్కొక్క వ్యక్తి తన విచక్షణను ఉపయోగించాలనటం హైకమాండ్ దృష్ట్యా ఉన్మత్త ధోరణి. యుద్ధాలలో అలాంటి స్థితి వస్తే ఓడిపోవడమే జరుగుతుంది. జాతి దృష్ట్యా వ్యక్తులు నాశనమైనా ఉత్తరువులు పాటించటం అత్యవసరం. సైనికులు కంప్యూటర్లవలె యాంత్రికంగా పనిచేసేటట్లు శిక్షణ ఇస్తారు.

మనం చెప్పినట్లు కంప్యూటర్లు పనిచేస్తాయి. మన ఉత్తరువులను వాటి భాషలోకి మార్చుకుంటాయి. ఇవి ఉపయోగకరమైన చర్యలు. అయితే చెడు ఉత్తర్వులు కూడా అవి పాటిస్తాయి. ఉత్తరువు చెడా మంచా అనేది వాటికి తెలియదు. సైనికుల వలె గుడ్డిగా అనుసరించడమే వాటి పని. అలా ప్రశ్నించకుండా ఉంటేనే కంప్యూటర్ల

ఉపయోగం. ఈ స్థితివల్లే వైరస్‌లు రావడం కూడా తటస్థిస్తుంది. కమాన్స్‌లో ప్రతి అడ్రస్‌కు పంపించమని ఒక సందేశాన్ని ఇస్తే ఆ పంపినప్పుడు అందులో వైరస్‌లు వ్యాపించే అవకాశం ఉంది. అలా వైరస్ అంటుకోకుండా కంప్యూటర్‌ను అమర్చడం ఉపయోగమే కాని సంభవం కాకపోవచ్చు.

పిల్లల మెదడు మతం గురించి నా వాదన ఇప్పటికి గ్రహించే ఉంటారు. సహజ ఎంపిక వలన పిల్లల మెదడులో పెద్దలు చెప్పింది, తల్లిదండ్రులు నూరి పోసింది నమ్మేస్థితి ఉన్నది. వారి మనుగడకు అది విలువైనది. చంద్రుణ్ణి నమ్ముకొని పురుగులు ప్రయాణించిన పద్ధతే ఇది కూడా. ఇందులో గుడ్డిగా తప్పుదారిని పట్టే విధానమూ ఉన్నది. అప్పుడు మనసులకు వైరస్ వ్యాపిస్తుంది. డార్విన్ మనుగడ సిద్ధాంతం ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల్ని నమ్మాలి. పెద్దలు నమ్మాలి. అయితే ఏది మంచి, ఏది చెడు అనేది నమ్మిన వారికి తెలియకపోవడంతో చిక్కు వస్తుంది. మొసళ్ళు ఉన్న నీటిలో ఈదవద్దు అనేది మంచి సలహా అని, పౌర్ణమి నాడు మేకను కొయ్యకపోతే వర్షాలు రావు అనేది చెడు సలహా అని పిల్లలకు తెలియదు. వారి దృష్టిలో పెద్దలు ఇచ్చిన రెండు సలహాలు నమ్మదగినవే. వారు చిత్త శుద్ధితోనే అలా తెలిపారు. పెద్దలు చెప్పే సలహాలను ప్రపంచాన్ని, విశ్వాన్ని, నీటిని మానవ స్వభావాన్ని గురించిన సలహాలు ఇలాంటివే ఉన్నాయి. పిల్లలు పెరిగి మళ్ళీ వారి సంతానం వచ్చినప్పుడు వారు నేర్చుకున్నదంతా, మంచి చెడులను మేళవించి తమ పిల్లలకు అందజేస్తారు.

ఈవిధంగా భిన్న ప్రాంతాలలో విభిన్న నమ్మకాలు ఆధారాలు లేనివి మనకు వచ్చినప్పుడు సంప్రదాయ బద్ధంగా వాటిని నమ్మినప్పుడు అవి పెరిగి వ్యాపిస్తూ ఉంటాయి. అదంతా పెద్దల నుంచి వచ్చిన వివేచనగా చలామణి అవుతుంది. మూఢ నమ్మకాలు, ఆధారాలు లేని విశ్వాసాలు ఆవిర్భవించి, కాలక్రమేణా మార్పులు చెందుతూ ప్రాచీన సంప్రదాయాలుగా నిలదొక్కుకుంటాయి. ఆయా ప్రాంతాలలో భాషలు వేరైనా ఈ నమ్మకాలు స్థిరపడిపోతాయి. తరాలుగా సంక్రమించిన ఈ విశ్వాసాలు పిల్లల మనసులపై హత్తుకుపోయి ప్రభావం చూపుతాయి.

మత పెద్దలకు పిల్లల మనసు గురించి బాగా తెలుసు. చిన్న తనంలోనే వారికి నూరిపోస్తారు. మొదటి ఏడేళ్ళపాటు పిల్లలను నాకు అప్పగించండి. తగిన వ్యక్తిగా మలచి నేను అందిస్తానని క్రైస్తవులలో జెసూట్ శాఖవారంటారు. ఇటీవల జేమ్స్ డాప్సన్ కుటుంబాలపై దృష్టిపెట్టే ఉద్యమాలలో ఇలాంటి కార్యక్రమాలే చేపట్టాడు. పిల్లలు చిన్న వయసులో నేర్చుకున్నది, అనుభవంలోకి తెచ్చుకున్నది పెద్దయిన తరవాత జాతి భవిష్యత్తు నిర్ధారిస్తుంది అన్నారు. (బ్లాకర్ 2003; 7).

చంద్రుణ్ణి నక్షత్రాలను గమనిస్తూ పురుగులు పయనించినట్లే పిల్లల మనసు కూడా అనుసరించే ధోరణి ఉంటుంది. రాబర్ట్ హిండే తన పుస్తకం వై గాడ్స్ పెర్‌సిస్ట్‌లోనూ, పాస్కల్ బోయర్ తన గ్రంథం రెలిజియన్ ఎక్స్‌ప్లెయిండ్‌లోనూ, స్కాట్ అట్రన్ తన రచన ఇన్ గాడ్స్ వియ్ ట్రస్ట్‌లోనూ మతాన్ని సాధారణ మానసిక స్థితిగా అభివర్ణించాడు. మానవ శాస్త్రజ్ఞులు ప్రపంచమతాల్లోని వైవిధ్యాన్ని వాటిలోని సాధారణ అంశాలను నొక్కిపెట్టి చెప్పారు. ఇవి మనకు అంత సుప్రసిద్ధం కాదుగనక వికారంగా అనిపిస్తాయి. మతాలలో పెరగనివారికి ఈ వైకల్యం స్పష్టం అవుతుంది. బోయర్ తన పరిశోధనలో కెమరూన్‌లోని ఫాంగ్ ప్రజలను పరిశోధించాడు.

'అక్కడ దెయ్యాలకు జంతువుల వంటి అంగాలు అదనంగా ఉన్నాయి. రాత్రిళ్ళు ఎగిరిపోయి ప్రజలు వేసుకున్న పంటల్ని నాశనం చేసి వారి రక్తాన్ని విషపూరితం చేస్తాయి. కొన్ని విందులలో ఇవి కొందర్ని చీల్చి చెండాడి భవిష్యత్తులో ఎలా దాడి చేయాలో పన్నాగం పన్నుతాయి. కొందరు వీటిని తమ స్నేహితుడు చూచాడని ఆ స్నేహితుడికి మరొక స్నేహితుడు అలా చూసినట్లు చెప్పాడని రాత్రిళ్ళు గ్రామాలలో అరటి ఆకులపై కూర్చొని అనుమానం లేనివారిపై వెదజల్లుతుంటాడని నమ్మేవారు.'

బోయర్ తనకు తెలిసిన ఒక కథనాన్ని ఇలా చెప్పాడు.

'ఒక విందులో ఇలాంటి విచిత్ర అనుభవాలు నేను చెబుతుండగా కేంబ్రిడ్జ్ మతస్థుడొకడు నా వైపు తిరిగి మానవ శాస్త్రం దీనివలన ఆకర్షణీయంగానూ జటిలంగాను మారిందన్నాడు. అలాంటి అసందర్భపు విషయాలను ప్రజలు ఎలా నమ్ముతారో మానవ శాస్త్రజ్ఞుడు వివరించాలన్నాడు. నాకు మాట రాలేదు. సమాధానం చెప్పక ముందే సంభాషణ మరోవైపుకు మళ్ళింది.'

బహుశ కేంబ్రిడ్జి మతస్థుడు ఒక ప్రధాన క్రైస్తవుడుగా ఈ క్రింది రీతిలో నమ్మి ఉండవచ్చు.

ప్రాచీన కాలంలో తండ్రి లేకుండానే తల్లికి సంతానం కలగడం సంభవం.

తండ్రిలేని అతను లాజరస్ అనే వ్యక్తిని, చాలా కాలం క్రిందట చనిపోయిన అతన్ని పిలిస్తే, లాజరస్ లేచి వెళ్ళాడు.

తండ్రిలేని వ్యక్తి చనిపోయి, పాతిపెట్టిన మూడు రోజులకు తిరిగి వచ్చాడు.

తండ్రిలేని వ్యక్తి 40 రోజుల తరువాత కొండపైకి వెళ్ళి బొందితో ఆకాశంలోకి వెళ్ళిపోయాడు.

తండ్రిలేని వ్యక్తి నీ ఆలోచనలను నీవు పైకి చెప్పకపోయినా గ్రహించి, చర్య తీసుకోగలరు. అలాగే ప్రపంచంలో అందరి ఆలోచనలూ వినగలరు.

నువ్వు చెడు చేసినా మంచి చేసినా తండ్రి లేని వ్యక్తి అన్నీ చూడగలడు. ఇతరులు ఎవరూ అలా చేయలేరు. నీ మరణానంతరం శిక్షలు బహుమానాలు లభిస్తాయి.

తండ్రిలేని వ్యక్తి తల్లి చనిపోలేదు. శరీరంతో స్వర్గానికి వెళ్లింది.

పురోహితుడు దీవిస్తే రొట్టె, ద్రాక్ష సారాయి తండ్రిలేని వ్యక్తి యొక్క శరీరంగాను, రక్తంగాను మారతాయి.

కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో పరిశోధించడానికి వచ్చిన మానవ శాస్త్రజ్ఞుడు ఇలాంటి నమ్మకాల మధ్య ఏం చేయాలి.

మానసికంగా మతానికి అనుకూలత

పరిణామ మనస్తత్వ శాస్త్రంలో రూపొందుతున్న విషయాలను బట్టి మానసికంగా ఎలాంటి భావాలు సహజంగా పెంపొందుతున్నాయో గమనించాలి. (బస్ 2005). చూడటానికి కన్ను ఎలా పరిణమించిందో ఎగరడానికి రెక్క ఎలా రూపొందిందో అలాగే ప్రత్యేక సమాచారాన్ని మలుచుకునే తీరు మెదడులో ఉన్నది. బంధుత్వాన్ని ఇచ్చిపుచ్చుకునే రీతులను తాదాత్మ్యత చెందే పద్ధతులను వీటిలో చేర్చవచ్చు. వీటి మూలంగానే మతం కొన్ని పద్ధతులను సంతరించుకుంటుంది. ఇందులో కొన్ని సిద్ధాంతాలు రూపొందించుకోవడం, మనవారికి అనుకూలంగాను, బయటవారికి వ్యతిరేకంగాను విచక్షణ చూపడం కనిపిస్తుంది. కీటకాలు ఆకాశంలో వెలుగును బట్టి ఎలా పయనిస్తాయో ఒక్కొక్కసారి దారి తప్పి ప్రమాదంలో పడతాయో అలాంటి ధోరణే మిగిలిన విషయాల్లోనూ కనిపిస్తున్నది. మతం ఈ విధంగా తల ఎత్తిందంటూ చెప్పిన మానసిక శాస్త్రజ్ఞుడు పాల్ బ్లూమ్, పిల్లల్లో ద్వంద్వ మానసిక ధోరణులు ఉంటాయన్నాడు. అలాంటి ద్వంద్వ ప్రేరణ నుండి మతం తలెత్తిందనమాట. పిల్లల్లో ఈ ద్వంద్వ విధానం సహజంగా కనిపిస్తుందన్నాడు.

పదార్థానికి మనస్సుకు ఉన్న ప్రాయికమైన తేడాను ద్వంద్వ వాదులు గుర్తిస్తారు. ఇందుకు భిన్నంగా ఏకేశ్వరవాది పదార్థ రూపంగానే మనసు వచ్చింది అంటాడు. పదార్థానికి భిన్నంగా మెదడు ఉండదు. ద్వంద్వ వాది మనసును పదార్థ రహితమైనదిగాను శరీరంలో చోటుచేసుకున్నదిగాను అవసరమైతే శరీరాన్ని వదలి మరో చోట ఉండే అవకాశం ఉందని అంటాడు. ద్వంద్వ వాదులు మానసిక రుగ్మతలను దయ్యం పట్టిన లక్షణంగా చెబుతాడు. దయ్యాలు తాత్కాలికంగాను శరీరంలో ఉంటాయి గనక వాటిని పారద్రోలే అవకాశం ఉంది. ద్వంద్వ వాదులు ఏమాత్రం అవకాశం ఉన్నా నిర్జీవ పదార్థాలను ప్రాణమున్న వాటిగా పరిగణిస్తూ ఆ పట్టికలో మేఘాలను జలపాతాలను భూతాలను చూస్తారు.

1882లో ఎఫ్.యాన్‌స్టే తన నవల వైసీవర్సాలో ద్వంద్వవాది విషయం ప్రస్తావించి, ఒకటే సత్యం ఉన్నదనే వారికి ఇది అవగాహన కాదన్నాడు. బైటిట్యూడ్ అతని కుమారుడు ఈ నవలలో మార్మికంగా తమ శరీరాలను మార్చుకోగలరు. కుమారుడి వేషంలో తండ్రి అతని శరీరంలో ప్రవేశించి బడికి వెళ్తాడు. కుమారుడు తండ్రి పాత్రలో వ్యాపారాన్ని, అనుభవం లేక పాడు చేస్తాడు. ఇలాంటి ధోరణిలో పి. జి. ఓడ్ హౌస్ తన లాఫింగ్ గాస్‌లో ఒక పాత్ర మరొక బాల సినీతార ఒకే సారి మత్తుమందు స్వీకరించి పరస్పరం ఒకరి శరీరంలోంచి మరొకరు ప్రవేశించి పళ్ళ డాక్టరు కుర్చీలోంచి లేస్తారు. ఇలాంటివి ద్వంద్వ వాదులకు సరిపోతాయి. ఇందులో పెద్ద వారి పాత్ర బాల తార శరీరంలో ప్రవేశించాలంటే అతడి శరీరంలో కొంత భాగం అతనిది కాదన్నమాట. లేకుంటే పిల్లవాడి శరీరంలోంచి ఎలా లేస్తాడు.

నేను చాలామంది సైంటిస్టులవలె ద్వంద్వ వాదిని కాదు. కాని వైసివర్సా, లాఫింగ్ గాస్ వంటి నవలలు ఆనందించగలను. నేను మానవుడుగా ద్వంద్వ వాది ధోరణులతో పరిణమించానని అందుకే ఇది సాధ్యమని పాల్‌బ్లూమ్ అంటాడు. నా కళ్ళ వెనుక, కనీసం కట్టుకథగానైనా ఇతరుల తలలో ప్రవేశించే అవకాశం ఉన్నదన్నాడు. బ్లూమ్ చెప్పినదాని ప్రకారం ఈ లక్షణాలు పెద్దలకంటే పిల్లల్లో ఎక్కువగా ఉంటాయి. మన మెదడులో ఈ ద్వంద్వ లక్షణం ఉన్నది గనుక మతం వైపుకు మొగ్గటానికి అవకాశం ఏర్పడిందని బ్లూం చెప్పాడు.

బ్లూం ప్రకారం మనలో సృష్టి వాదం వైపుకు మొగ్గే అవకాశం కూడా ఉన్నది. సహజ ఎంపిక కేవలం ప్రేరణాత్మకం కాదు. పిల్లలు ప్రతి దానికీ ప్రయోజనం చూస్తారు. పిల్లలు ధ్యాన పూరిత మతవాదులా అని మనస్తత్వ శాస్త్రజ్ఞురాలు డెబోరా కెలిమన్ రాసింది. (సైకలాజికల్ సైన్స్ 15: 5, 2004, 295-301).

మేఘాలు వర్షం కురవడానికి ఉన్నాయి. నిటారుగా ఉన్న శిఖరాలు దురద పుట్టినప్పుడు జంతువులు వంటివి రాసుకోవడానికి ఉన్నాయి. ఇలా ప్రతి దానిలో ప్రయోజనం చూడటం ప్రయోజన వాదం అంటారు. పిల్లలు ఇలాంటి ప్రయోజక వాదులు కనక చాలామంది వాటి నుండి బయటికి రాలేరు.

ద్వంద్వ వాదం, ప్రయోజకతా వాదం మతానికి దారి తీస్తాయి. కీటకాలు వెలుగులో తిరుగుతూ నిప్పుకు ఆహుతి అవుతాయి. మనలో ఉన్న ద్వంద్వ వాదం ఆత్మ వైపుకు దారి తీసింది. ఇది శరీరంలో భాగంగా కాక, శరీరంలో నివాసం ఉంటుందని నమ్మకం. కనుక శరీరం లేని ఆత్మ మనిషి చనిపోయినప్పుడు ఎక్కడికయినా వెళ్ళగలదు. అలాగే పవిత్ర స్పిరిట్‌గా దైవాన్ని ఊహించగలరు. ఇది క్రిష్టలయిన పదార్థం నుంచి వచ్చింది కాదు. పదార్థానికి వెలుగులా ఉన్నది. ఈ విధంగా పిల్లలకు ప్రయోజకతా వాదం మనల్ని మతం వైపుకు నడిపిస్తుంది. ప్రతి దానికీ ప్రయోజనం ఉంటే, ఎవరి కోసం ఈ ప్రయోజనం ? ఇంకెవరి కోసం, దేవుని కోసమే.

కీటకం చూచే దిక్సూచి ఉపయోగకారి అయితే దీనికి మార్గాంతరం ఏమిటి ? సహజ ఎంపిక అటు ద్వంద్వ వాదాన్ని ఇటు ప్రయోజకతా వాదాన్ని మన పిల్లల్లో పూర్వీకులలో ఎందుకు పెంపొందించింది. అంతర్గతంగా ద్వంద్వ వాదం ఉన్నదనే తీరును గమనిస్తే మానవుడు సహజంగా ద్వంద్వ వాదులుగాను ప్రయోజకతా వాదులుగాను పుట్టారనమాట. డార్విన్ సిద్ధాంత రీత్యా దీని ప్రయోజనం ఏమిటి ? మన మనుగడకు మన ప్రవర్తన గురించి అంచనా వేయటం. మన మెదడును నైపుణ్యంగా, చురుకుగా పనిచేసేటట్లు సహజ ఎంపిక తోడ్పడటం అవసరం కదా ! అలాంటప్పుడు ఇందుకు ద్వంద్వ వాదం ప్రయోజకతా వాదం తోడ్పడతాయా ? డేనియల్ డెన్నెట్ ఈ విషయాన్నే ఉద్దేశ పూర్వకంగా ప్రవేశపెట్టిన ప్రతిపాదనగా పేర్కొన్నాడు.

జంతువులు, యంత్రాలు వాటి ప్రవర్తన అవగాహన చేసుకోవడానికి అంచనా వేయడానికి డెన్నెట్ మూడు మార్గాలు వర్గీకరించి చూపాడు. 1) భౌతికం, 2) పథకం, 3) ఉద్దేశపూర్వకం ఇందులో భౌతిక ధోరణి సూత్రబద్ధంగా నియమానుసారం ఉంటుంది. ఈ పద్ధతి నెమ్మదిగా సాగుతుంది. వస్తువులో కదిలే భాగాలన్నీ ఎలా పనిచేస్తాయో అంచనా వేసి చెప్పడానికి చాలా సమయం పట్టవచ్చు. ఒక నిర్ణీత పథకంలో ఏర్పరచిన వాషింగ్ మిషన్ వంటి యంత్రాలు త్వరగా పొదుపుగా పనిచేయడానికి ఉపకరిస్తాయి. ఇందులో పనిచేసే తీరు సులభంగా సూటిగా అవగాహన చేసుకోవచ్చు.

'గడియారంలో గంటలు ఎప్పుడు మోగుతాయో చెప్పడం సులభం దీని వెనుక స్ప్రింగ్ ఎలా పనిచేస్తుంది. దానికి సమకూర్చే శక్తి ఏది అది దేంతో చేశారు. మొదలైనవన్నీ తెలియకపోవచ్చు. ఇదంతా గంటలు మోగటానికి పథకం ప్రకారం చేసిన యంత్రంగానే గ్రహిస్తాము.'

డేనియట్ పై విధంగా చెప్పాడు. ప్రాణులు పథకం ప్రకారం రాలేదు. డార్విన్ సహజ ఎంపిక వాటి వెనుక ఉన్న విషయాలు వివరించింది. గుండెలు తెరుచుకోవడానికి అందులోకి రక్తం ఎలా ప్రవహిస్తుందో దాని పథకం ఏమిటో ఊహిస్తాము. పూల రంగులు తేనెటీగల్ని ఆకర్షించేందుకు రూపొందించబడ్డాయని ఈ విషయాలపై పరిశోధన చేసిన కార్లవాన్‌ఫ్రిష్ అన్నాడు. ఆస్ట్రియన్ జంతు శాస్త్రజ్ఞులు మెండన్ తమ వారేనని అనకుండా సృష్టివాదులు అలాంటి ధోరణి అవలంబించకుండా డెనెట్ చెప్పిన మాటలను ఉదహరించవలసి వచ్చింది. అతడు డార్విన్ సిద్ధాంత రీతిలో పథకాన్ని గురించిన విషయం మార్చగలిగినవాడే.

పథకానికి మించి ఉద్దేశ పూర్వకంగా అవలంబించే ధోరణి దగ్గర దారులను చూపిస్తుంది. ఇందులో పథకం అనేది ప్రయోజనం దృష్ట్యా కాక దారి చూపించే ధోరణిలో ప్రవేశపెట్టారు. పెద్దపులిని చూచినప్పుడు అదేం చేస్తుందో ఊహిస్తు కూచోం. దాని కోరలు గోళ్ళు అంగాలు ఎలా రూపొందించబడ్డాయి, దానిలోని జీవాణువులు ఏ విధంగా వివరించవచ్చు అనేది ఆ క్షణంలో ఆలోచించవలసిన సమస్యకాదు. పులి మీదపడి రక్కి చీల్చి చెండాడి. తింటుందనేది వాస్తవం కనుక భౌతిక శారీరక శాస్త్రీయ పరిశోధనలు పక్కకు పెట్టి తప్పించుకునే మార్గం అన్వేషించాలి. ఇక్కడ పథకం ఏ దృష్టితో వేశారో అది పనిచేయక పోవచ్చు.

ప్రమాదకర పరిస్థితులలో క్లిష్ట సమయాలలో ఎలా తప్పించుకోవడం తొందరగా నిర్ణయాలు తీసుకునే విధానం ఎలాగ అన్నది ముఖ్యం. ఇందులో ద్వంద్వవాదం ఉద్దేశపూర్వకంగా వచ్చిందా అనేది సందేహాస్పదం. క్లిష్టమైన పరిస్థితులలో ఇలాంటి చర్చ రావడం సహజం

డెనెట్ ఈ చర్చను కొనసాగిస్తూ ఒక పురుషుడు తనకు తెలిసిన ఒక స్త్రీని కోరుకోవడం ఉద్దేశ పూర్వకంగా జరిగే విషయంగా చెప్పాడు. ఆ విషయం తెలిసిన స్త్రీ తనను అతడు కోరుకుంటున్నట్లు గ్రహించటం మరొక స్థాయికి చెందినది. వీరిరువురి పరస్పర ఇష్టతను తెలిసిన పురోహితుడి ఉద్దేశాన్ని మరొక స్థాయిగా డెనెట్ చెప్పాడు.

ఈ ఉద్దేశాలన్నీ కథలలో బాగానే ఉంటాయి. మైకెల్ ఫ్రయన్  ది టిన్ మెన్ అనే హాస్యపూరిత నవలలో ఈ విషయాలను వ్యంగ్యంగా చిత్రించాడు. వాటిని చూచి నవ్వుకోవడం బాగానే ఉంది కాని మన మనస్సులు వాస్తవ ప్రపంచంలో ఎలా పనిచేస్తాయనేది తెలుసుకోవడం ముఖ్యం.

ఉద్దేశపూర్వకమైన విషయాలలో, పథకాలలో మనుగడకు చాలా కాలం కలిసివస్తుంది. సహజ ఎంపిక ఈ ఉద్దేశాలన్నింటికి దగ్గర దారి చూపిస్తుంది. జీవశాస్త్ర రీత్యా మన ప్రవర్తనకు అవసరమైన ఉద్దేశాలను గ్రహించవచ్చు. పాల్ బ్రూమ్ ఉద్దేశపూర్వక విధానాలు పిల్లలు ఎలా అవలంబిస్తారో పరిశోధనాత్మకంగా చూపాడు. కంప్యూటర్‌లో పిల్లలు ఒక బొమ్మను మరొక బొమ్మ వెంటాడుతుంటే అది వాస్తవం అనుకుంటారు.

ఒక బొమ్మ పట్టుకోవడంలో విఫలం అయితే ఆశ్చర్యపోతారు.

పథకం, ఉద్దేశ్యం అనేవి మెదడులో ఉపయుక్తమైన రీతులు. ఊహకు తోడ్పడే విషయాలు. ఇవి మనుగడకు అవసరం. ఇవి కొన్ని సందర్భాలలో దారి తప్పవచ్చు. పిల్లలు ఆదిమవాసులు కొన్ని సందర్భాలలో  ఇలా తప్పుత్రోవలు పడుతుంటారు. మనమూ యంత్రాల విషయంలో ఇలాంటి తప్పుడు పంథాలు ఎదుర్కొంటుంటాము. బేసిన్ ఫాల్టీ కారులో పోతూ ప్రమాదం నుండి ఒకరిని రక్షించడానికి పూనుకుంటారు. హెచ్చరిక చేస్తూ 3 అంకెలు లెక్కపెడుతూ కారులోంచి దూకి చెట్టుకొమ్మపట్టుకొని తాను తప్పించుకొని బతకగా కారు వెళ్ళి చెట్టుకు గుద్దుకున్నది. ఇలాంటి సన్నివేశాలు మనం కొన్నిసార్లు కంప్యూటర్లో ఎదుర్కొంటాం. జస్టిన్ బ్యారెట్ ఈ సన్నివేశాన్ని చిత్రీకరించాడు. ఎవరూ లేనిచోట ఎవరో ఉన్నారని ఊహించుకోవడం. ప్రకృతి పగదీర్చుకుంటున్నట్లు ఊహించడం. మనం ఎదుర్కొనే సన్నివేశాలలో లేకపోలేదు. ఒకతను కేంబ్రిడ్జ్ మ్యూజియంలో కిందపడి మెట్లమీదుగా దొర్లుతూ విలువైన మూడు పాత్రలమీద పడగా అవి ముక్కలయిపోయాయి. అతడు దిగ్భ్రమ చెంది అలాగే ఉండగా సిబ్బంది వచ్చి చూస్తూ నిలబడ్డారు. కిందపడిన వ్యక్తి తన బూటు లేసును చూపెట్టి అవికట్టుకోనందువలన ఇదంతా జరిగిందని లేసులే నేరస్తులని అన్నాడు. (గార్డియన్ 31 జనవరి 2006).

మతాల ఆవిర్భావానికి వివరణలు ఇచ్చినవారిలో హిండే షల్వర్, బోయిలర్, అష్ట్రన్, బ్లూం, డెనెట్, కెలీమన్ తదితరులున్నారు. మన మెదడులోని నిర్హేతుక విధానాన్ని మతాల హేతు రాహిత్య తీరులకు దారితీస్తుందని అన్నాడు. ప్రేమలో పడటం వంటివి జన్య సదవకాశాలుగా మనలో పెంపొంది ఉండవచ్చు.

హెలెన్ ఫిషర్ మానవ శాస్త్ర పరిశోధకులుగా వై వియ్ లవ్ అనే రచనలో ప్రేమ పిచ్చిని గురించి చాలా బాగా చెప్పారు. అవసరమయిన దానికంటే ప్రేమకు ప్రాధాన్యత ఇచ్చే రీతులను వివరించారు. ప్రేమలో పడ్డ వ్యక్తి తన ప్రేమికురాలు తనకు తెలిసిన ఇతర స్త్రీలకంటే చాలా ప్రేమకు అర్హురాలుగా భావిస్తారు. ఒకే వ్యక్తిని ప్రేమించడానికి మనం అలవాటు పడిఉన్నప్పటికీ ఒక వ్యక్తి అనేక మందిని ప్రేమించగలగడం అనేది హేతుబద్ధమైన లక్షణమే. అనేక రకాల పుస్తకాలను క్రీడలను సంగీతాలను, సారాయిలను, ఒకవ్యక్తి ఇష్టపడినట్లే ఈ విషయాన్ని కూడా గమనించాలి. అనేకమంది పిల్లలని పెద్దలని తోబుట్టువులను, స్నేహితులను మనం ఇష్టపడతాము. అలాంటప్పుడు ఒకే వ్యక్తిని ప్రేమించి  మిగిలిన వారిని దూరంగా పెట్టడం భిన్నమైన రీతికదా ! కానీ ఈ విధానాన్ని అనుసరిస్తున్నాం, సాధించాలను కుంటున్నాం., ఇందుకు కారణం ఉండి ఉండాలి.

మన మెదడులో కొన్ని స్థితిగతులు మనం ప్రేమించినప్పుడు స్పష్టంగా బహిర్గతమవుతాయని కొన్ని రసాయనికాలు చురుకుగా పనిచేస్తాయని హెలెన్ ఫిషర్, తదితరులు చూపారు. ఈ విషయాన్ని పరిణామ మనస్తత్వ శాస్త్రజ్ఞుడు అంగీకరిస్తూ పిల్లలను పెంచేటప్పుడు చాలా కాలం వారిపట్ల ప్రేమగా ఉండటం ఒక లక్షణంగా పేర్కొన్నారు. డార్విన్ దృష్ట్యా మంచి సహచారిణి, లేదా సహచరుల్ని ఎన్నుకోవడం అవసరం. ఒకసారి ఎంపిక జరిగిన తరువాత సంతానం కలిగిన తరవాత ఒడుదుడుకులు ఎలా ఉన్నా పిల్లలు పెరిగేవరకు కలిసికట్టుగా ఉండడం కోసం

హేతుబద్ధంకాని మతం హేతుబద్ధం కాని విధానాల నుండి మన మెదడులో ప్రవేశించాయా ? ప్రేమించటం వంటిదే మత విశ్వాసం కూడా. వ్యసనంగా మారిన ఔషధ లక్షణాలు వీటిలో ఉన్నాయి. మన మెదడులో  రెండు రకాల వ్యసనాలకు దారితీసే అంశాలను గుర్తుపెట్టుకోమని నరాల మానసిక శాస్త్రజ్ఞుడు జాన్ స్మిటీస్ హెచ్చరించాడు. తేడాలను పోలికలను అతడు వివరిస్తూ ఇలా అన్నాడు.

'మతాలలో దేవుడిపట్ల, కొన్ని మత చిహ్నాలపట్ల గాఢంగా ప్రేమించటం లక్షణంగా కనిపిస్తుందన్నాడు. మానవజీవితంలో స్వార్థ జన్యూన్‌లు నడిపించే తీరు వాటిని బలపరిచే రీతి గమనించవచ్చు. ఈ బలపరిచే ప్రత్యక్ష ధోరణులు మతం నుండి

వచ్చాయి. ఆర్ద్రత, ఓదార్పు ప్రేమించటం ప్రమాదాలలో రక్షణ, చావంటే భయం లేకుండా ఉండడం, కష్టాలలో ప్రార్ధనలకు స్పందించడం ఉదాహరణలుగా చూపవచ్చు. మరొక దృష్ట్యా వ్యక్తి ప్రేమించే ధోరణి కూడా అందులో గాఢమైన మనసును ప్రతిబింబిస్తుంది. ఇలాంటిలక్షణాలు మతచిహ్నాలనుబట్టి, లేఖలు ఫొటోలు, జుట్టు కూడా తోడ్పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆ స్థితిని పరిశీలిస్తే శారీరకంగా ఎంతో సాధించినట్లు గమనించవచ్చు. (స్మితీస్ 2006).

1993లో నేనొక పోలిక చేస్తూ ప్రేమించడానికి మతానికి సామ్యం రాశాను. మతానికి అంటిపెట్టుకున్న వ్యక్తి, లైంగికంగా ప్రేమించిన వ్యక్తి చూపేలక్షణాలు దగ్గరగా ఉన్నాయి. మన మెదడులో ఇది చాలా శక్తివంతమైన విషయం. దీనిని వినియోగించుకునే వైరస్‌లూ పెంపొంది ఉండవచ్చు. (వైరస్ అనేది మతాన్ని దృష్టిలో పెట్టుకుని వాడిన సామ్యం.) ఏంథొనీ కెన్నీ అనే తాత్వికుడు క్రైస్తవ మతాచారంలో ఉన్న అంశాన్ని ఆసక్తికరంగా చెప్పాడు. రోమన్ కాథలిక్ పురోహితుడుగా అతడు స్వీకరించిన తరువాత పూజా క్రతువు చేసే అర్హత సంపాదించిన తరువాత ఇలా చెప్పాడు.

'పూజ చేస్తున్న తొలి రోజులలో పక్క మీద నుంచి లేచి నాకు వచ్చిన అవకాశాన్ని పంచుకొని ఎంతో ఉద్వేగ భరితుణ్ణయ్యేవాణ్ణి...

క్రీస్తు శరీరాన్ని తాకినట్లు, జీసస్‌కు సన్నిహితంగా ఉన్నట్లు భావన ఎంతో ఉద్వేగ భరితంగా ఉండేది. ప్రేమికుడి కళ్ళల్లోకి చూస్తున్నట్లుగా ఉండేది. పురోహితుడిగా తొలి రోజులలో ఆ జ్ఞాపకాలు ఎంతో ఆనందాన్నిచ్చేవి. అది విలువైన సమయం. మరొకవైపు ఎంతో పెళుసు అయిన విషయం కూడా. ప్రేమించి చేసుకున్న పెళ్ళి పక్కదారులు పట్టినట్లు అనిపించేది.'

కీటకం వెలుగును చూచి ఒక్కోసారి దారితప్పి పోయినట్లే, యహోవా లేదా మేరీ కన్య లేదా అల్లాపై భక్తితో పరవశం చెందటం లాంటిది. అలాంటి ప్రేమలో పడి హేతుబద్ధం కాని పనులకు పూనుకోవడం వంటిది కూడా.

లూయిస్ ఓల్డ్‌పెర్ట్ అనే జీవ శాస్త్రజ్ఞుడు తాను రాసిన పుస్తకంలో నిర్మాణాత్మక నిర్హేతుక భావాన్ని చెప్పాడు. (సిక్స్ ఇంపాజిబుల్ థింగ్స్ బిఫోర్ బ్రేక్ ఫాస్ట్).

అలా హేతుబద్ధ కాని గట్టి నమ్మకాన్ని బలహీన మనస్కులు కవచంగా వాడుకుంటారు. ప్రాణాలను కాపాడిన నమ్మకాలను గట్టిగా అంటిపెట్టుకొని ఉండకపోతే మానవ పరిణామంలోని తొలిదశలో సదవకాశాలు లేవు. మనసు మార్చుకుంటూ పోతే పూర్వం వేటకు, పరికరాలు తయారు చేసుకోవడానికి అవకాశాలు అంతగా ఉండేవి కావు. ఓల్డ్‌పెర్ట్ చెప్పేదాన్నిబట్టి కొన్ని పరిస్థితులలో ఊగిసలాటకంటే హేతుబద్ధంకాని నమ్మకాలను అంటిపెట్టుకోవడం మంచిది. కొత్త సాక్ష్యాధారాలు మార్పులు కోరుతున్నా పాత ధోరణికే కట్టుబడి ఉంటారు. ఓల్డ్‌పెర్ట్ చెప్పే ఈ ధోరణి మత ప్రవక్తలలో హేతుబద్ధంకాని అంశాలను వివరిస్తాయి.

రాబర్ట్ ట్రివస్ తన సోషల్ ఇవల్యూషన్‌లో మనల్ని మనం వంచించుకోవడం అనే విషయంలో ఇలా చెప్పాడు.

'స్వయంగా వచించుకోవడం అనేది వాస్తవానికి ఇతరుల నుండి దాచిపెట్టి కావాలని ప్రయత్నించడమే. ఇలాంటి వంచనలో గొంతు మారడం చూపు మారడం లక్షణాలుగా బయటపడతాయి. పరిశీలకులకి ఈ లక్షణాలు తెలియకుండా ఉంచే ప్రయత్నాలు చేస్తారు. దీనికి తోడు తడబడకుండా అబద్ధాలు చెబుతారు.'

లయోనెల్ టైగర్ అనే మానవ శాస్త్రజ్ఞుడు తన ఆప్టిమిజమ్ ది బయోలజీ ఆఫ్ హోప్ లో ఈ విధంగా చెబుతాడు. నిర్మాణాత్మకమైన హేతు వ్యతిరేకతను ట్రివర్స్ కూడా ఇదే ధోరణిలో చెప్పాడు.

'మానవులు తామేది చూడదలచుకున్నారో అదే చూచే ధోరణిలో ఉన్నారు. ప్రత్యక్ష అంశాలలో కూర్చొని పరోక్ష ధోరణిని ఎదుర్కొనే పరిస్థితి ఉన్నది. ఉదాహరణకు వ్యక్తి పరిశోధన వలన, వ్యక్తిగత చరిత్రవలన, ఆత్మృత కలిగించే మాటలు తటస్థపడినప్పుడు వాటిని గ్రహించడానికి ఎంతో స్పష్టత కావాలి'

మతాన్ని గురించి ఊహాత్మకంగా ఆలోచించుకొనే ధోరణి ఎలావస్తుందో ఇక చెప్పనక్కరలేదు.

మతానికి సంబంధించిన సిద్ధాంతం. పురుషులని వక్రదారి పట్టించేది ఎలా ఉంటుందో గమనించాలి. ఇందులో వివరాలకు పోతే వివాదాస్పదమైనది చిక్కులతో కూడినవి చాలా ఉన్నాయి. మతాలు జనించిన విషయాన్ని అమాయకపు పిల్లలపై చూపిన ప్రభావాన్ని సోదాహరణగాచెప్పవచ్చు. పిల్లవాడి మనస్సు మతాల భావాలతో వైరస్‌వలె ప్రభావితం చేసుకుందని అంటే ఇది అసంపూర్తిగా ఉన్నట్లు తోచవచ్చు. మనసు ప్రభావితం కావచ్చు కానీ అందులో వైరస్ వంటి దోషాలు ఎలా వస్తుందని అనవచ్చు, మనసుల్ని అంటు రోగం వలె ఇదిఎలా కలుషితం చేస్తుందని అడగవచ్చు. పిల్లల మనసులను కలుషితం చేసే అర్థరహిత విషయాలు ఏవైనా కావచ్చు. ఒకసారి

అంటుకుంటే పిల్లలు పెరిగి భావితరాలవారికి ఆ దోషాలనే అంటిస్తారు.

ఫ్రేజర్ తన గోల్డెన్ బౌ ద్వారా మానవశాస్త్ర పరిశోధనల్ని అందించడంలో హేతుబద్ధం కాని నమ్మకాల వైవిధ్యాన్ని అనేక విధాల నచ్చచెప్పాడు. ఒకసారి ఒక సంస్కృతిలో కూరుకు పోయినప్పుడు అందులో మునిగి తేలినప్పుడు జీవ పరిణామం ప్రభావితం అవుతుంది. ఫ్రేజర్ కొన్ని సాధారణ సూత్రాలను పేర్కొంటూ హోమియోపతి మేజిక్ వలె ఇవి కూడా వాస్తవ ప్రపంచాన్ని ప్రభావితం చేశాయన్నారు. రైనోసరాస్ (నీటిగుర్రం) కొమ్ములు పొడి చేసి స్వీకరిస్తే లైంగిక శక్తి పెరుగుతుందని నమ్మి విషాదాంత ఫలితాలను చవిచూచేవారున్నారు పురుషాంగంవలె పోలి ఉన్న కొమ్ములు శక్తినిస్తాయని కట్టుకథగా వ్యాపించిన వదంతిని ఆచరణలో పెట్టారు. హోమియోపతి మేజిక్ విచిత్రంగా ప్రచారంలోకి రావడానికి మనసులపై ఎలా అంటు భావాలు ప్రభావితం చేస్తాయో పేర్కొనే ఉదాహరణ మాత్రమే.

సహజ ఎంపికను పోలిన జీవ సంబంధమైన విషయం ఏదైనా ఉన్నదా అని చూడాలి. కొన్ని భావాలు తొందరగా వ్యాపించడానికి మానసిక ధోరణులను ఆకట్టుకోవడానికి కారణం ఏమిటి ? మనం చూచే మత విషయాలు సహజ ఎంపికతో పోల్చి పరిశీలించగల అంశం ఉన్నదా ? మనుగడ సాగిస్తూ వ్యాపించగల శక్తి ఉన్న అంశమే ఇక్కడ స్వీకరించాలి. మనం గమనించదగిన ప్రత్యక్ష విలువ ఏమిటి అనేది కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

పరిణామ నమూనాలో సహజ ఎంపికను పోలినది ఉండనక్కరలేదు. జీవ శాస్త్రజ్ఞుల దృష్ట్యా ఒక జన్యువు జనాభాలో వ్యాపించవచ్చు. అందుకు అదృష్టమే కారణంగాని దాని మంచి లక్షణం కారణం కాదు. దారిమళ్ళిన జన్యువు అని దీన్నే అంటాం. అలాంటి జన్య సహజ ఎంపికకు ఎంత ముఖ్యం అనేది వివాదాస్పద విషయం.

మాలిక్యులర్ జన్యు శాస్త్రంలో తటస్థ సిద్ధాంతం ఇలాగే వచ్చింది. ఒక జన్యువు హటాత్తుగా కనిపిస్తే మిగిలిన వాటితో దానికున్న తేడా తటస్థమైన వాటిగా భావిస్తున్నాను. అప్పుడు ఏదో ఒకటి ఎంపిక చేయడం జరగదు. తరాలుగా గణాంక దోషాలలో ఇది ఒకటి, జన్యువులలో ఆవిర్భవించింది తొలుత ఉన్న ఆక్రమించవచ్చు. ఇది మాలిక్యులర్ స్థాయిలో పరిణామ మార్పు. ఇందులో ఎంపికకు సంబంధించిన సదవకాశాలు లేవు.

ఇలా జన్యు మార్గం తప్పినప్పుడు దాంతో పోలిన సాంస్కృతిక విషయం మన ఇష్టానుసారంగా స్వీకరించేదే. ఇక్కడే కొత్తపరిణామాన్ని గురించి ఆలోచించినప్పుడు అశ్రద్ధ చేయడానికి వీలులేని అంశం అనిపిస్తుంది. భాష ఒక రకంగా జీవ మార్గంగానే పరిణమిస్తుంది. దారితెన్ను లేకుండా ఈ పరిణామం జరిగినట్లుండదు. శతాబ్దాలుగా నెమ్మదిగా మారుతూ అది మనకు అందుతూ వచ్చింది. భాషా పరిణామంలో సహజ ఎంపిక ఉన్నట్లనిపిస్తుంది కానీ అదేమంత నిలిచేదిగా లేదు. ఇలాంటి వాదన కొన్ని ప్రతిపాదనలుగా వచ్చాయి. ఉదాహరణకు 15వ శతాబ్దం నుండి 18వ శతాబ్దం వరకు ఇంగ్లీషు భాషలో అచ్చులు మారుతూ వచ్చాయి. భాష ఇలా పరిణమించడం జన్యు మార్పిడిని పోలినది. యూరోప్‌లో భిన్న ప్రాంతాలలో లాటిన్ భాష మారుతూ స్పానిష్ పోర్చుగీస్ ఇటాలియన్ ఫ్రెంచ్ రోమన్ తదితర భాషలుగా రూపొందింది. ఇలా మారడం స్థానిక సదవకాశాల నిమిత్తం అనిగాని, ఎంపిక వత్తిడి అని గాని అనలేము.

మతాలు కూడా భాషలవలె తగినంత మార్పులు చెందుతూ కొన్ని సందర్భాలలో ప్రమాదకరంగా వైవిధ్యాన్ని చూపాయి. భిన్న మతాలలో కొన్ని సర్వసాధారణ లక్షణాలు లేకపోలేదు. చాలా మతాలు చెప్పే దానిలో మరణానంతరం మన వ్యక్తిత్వం కొనసాగుతుందని అన్నాయి. ఈ శాశ్వతత్వంతో మనకు ఇష్టమైన అంశం గనుక అది వ్యాపించింది. ఈ ఇష్టానుసారమైన కోరిక విశ్వవ్యాప్తంగా మానవ మనస్తత్వంగా నమ్మకంగా తెలపదగింది.

మత లక్షణాలు చాలా మత మనుగడకు తోడ్పడ్డాయి. ఇవి మానవ సంస్కృతిలో పెనవేసుకు పోయాయి. ఇదంతా తెలివిగల పథకంవలన జరిగిందా లేక సహజ ఎంపికవలన జరిగిందా అని చూడాలి. బహుశ రెండూ కావచ్చు. పథకం వైపున మత నాయకులు మనుగడ సాగించడానికి అనేక మాటలని అల్లగల సమర్థులు. మార్టిన్ లూథర్ దృష్టిలో మతానికి బద్ధ శత్రువు వివేచనే. హేతువు ప్రమాదాలలో ఆయన హెచ్చరిస్తూ పోయాడు. విశ్వాసానికి పెద్ద శత్రువు వివేచన అన్నాడు. ఆధ్యాత్మిక విషయాలకు వివేచన తోడ్పడదన్నాడు. దేవుడి నుంచి వచ్చిన ప్రతిదానిని వివేచన అడ్డుకుంటుందన్నారు.

క్రైస్తవులుగా ఉండదలచినవారు వివేచనను పెరికివేయాలన్నాడు. క్రైస్తవులందరూ వివేచనను ధ్వంసం చేయాలన్నాడు. మత మనుగడకు తెలివిగల పథకాన్ని తెలివి లేని ధోరణిలో వ్యాపింపచేయడానికి లూథర్‌కు ఆటంకాలేమీ లేవు. ఈ పథకాన్ని లూథర్ వేశాడనడం లేదు. అతడు పథకానికి పితామహుడు కాదు. కానీ పథకం అనే

భావన ఎంత సమర్ధవంతమైందో గ్రహించాడు.

డార్విన్ చెప్పిన ఎంపిక జన్యువులలో మతం పట్ల మొగ్గు చూపడానికి మానసిక ధోరణులు తోచిన వివరాలన్నీ ఆ విధంగా రూపొందాయని అనవలదు. ఉదాహరణకు జన్యువులలో కాక ఇతరేతర సాసంస్కృతిక విషయాల్లో చూడవలసి ఉంది. సున్నిత అంశాలను మతాలుగా రూపొందించి పురుషుల ముందు ఉంచాయా.

నెమ్మదిగా అడుగువెయ్యి

సున్నితత్వంపై అడుగుగేస్తావేమో

'మత విషయాలలో సత్యం అనేది కాలానుగుణంగా వచ్చిన అభిప్రాయం మాత్రమే.

-- ఆస్కార్ వైల్డ్

డార్విన్ పద్ధతిలో వృధా అనేది నిరసనకు గురి అవుతుంది. మతం వంటిది జీవులలో తలెత్తినప్పుడు కొన్ని అవకాశాలు తీసుకొని మనుగడ సాగించి ఉండాలి. అలా కానప్పుడు అవి బతికి బట్టకట్టేవి కావు. అయితే ఈ అవకాశాలనేవి వ్యక్తి మనుగడ సాగించడానికి సంతానోత్పత్తికి తోడ్పడేవి కావు. జలుబు వంటి వైరస్ వలన జన్యువులకు ఎలాంటి సదవకాశమూ లేదు. పైగా అది మనుషులను పీడించే లక్షణాలు కలది. జన్యువులు పునరుత్పత్తి చేసే లక్షణాలు కలది. మిగిలిన వాటిలో కంప్యూటర్ వైరస్‌లు, సాంస్కృతికంగా ఒనగూడే లక్షణాలు (ఎమ్ఇఎన్ఇఎస్) ఇక్కడ చర్చిద్దాం. ఈ లక్షణాలను అర్థం చేసుకోవాలంటే సహజ ఎంపిక ఎలా పనిచేస్తుందో గ్రహించాలి.

సహజ ఎంపిక ప్రత్యామ్నాయ ఉత్పత్తులనుండి ఎంపిక చేసుకుంటుంది. తనకు తాను ప్రతిరూపం కల్పించుకోవడం సంకేత సమాచారంలో ఒక లక్షణంగా ఉన్నది. ఇలా ప్రతి రూపం వచ్చినప్పుడు ఒక్కొక్కసారి యధాతథంగా రాకపోవడం ఉన్న స్థితి నుండి గంతు వేయడం జరుగుతుంది. డార్విన్ సిద్ధాంతంలో ఈ విషయాలున్నాయి. ప్రతి రూపాన్ని యధావిధిగా సమకూర్చేది మంచివిగాను అలా సమకూర్చలేనివి చెడుగాను రూపొందుతున్నాయి. ఇవన్నీ సహజ ఎంపికలో ఉన్నవే. జన్యువు తన ప్రతిని అందిస్తున్నప్పుడు ఇంచుమించు అనేక తరాలపాటు యథావిధిగా ఈ ప్రతి రూపాన్ని కొనసాగిస్తుంది. జన్యువులవలె సాంస్కృతిక విషయాలలో ఇలాంటి ప్రతిరూపాల్ని వస్తాయా అనేది ఆలోచించాలి. జన్యువులకు సన్నిహితంగా ఈ సాంస్కృతిక విషయాలు పోలి ఉంటాయని అనడంలేదు. కేవలం దగ్గరగా ఉంటాయని మాత్రమే చెప్పగలుగుతున్నాం. జన్యువులు పోలి ఉన్నప్పుడు ఈ సాంస్కృతిక లక్షణాలు బాగా పనిచేస్తున్నట్లనిపిస్తుంది. అలాంటి సిద్ధాంతం మతానికి ఎంతవరకు పనిచేస్తున్నదనేది గమనిద్దాం.

జన్యువులలో యథాతథంగా ప్రతిరూపం రానప్పుడు గంతువేసినప్పుడు కొన్ని ప్రత్యామ్నాయాలు ఏర్పడి పోటీపడతాయి. ఈ పోటీ దేనికి ? అవి ఎలా పోటీ పడతాయి ? జీవాణువులమధ్య సూచిగా ఈ పోటీ ఉండదు. కానీ కొంచెం దగ్గరగా సంఘర్షణకు దిగినట్లనిపిస్తుంది. కాలు పొడవు చర్మంపై ఉన్న జుట్టు రంగు ఇందుకు ఉదాహరణలు. శారీరక శాస్త్రం జీవ రసాయన శాస్త్రం ప్రవర్తనలో ఈ జన్యువుల విషయం బయట పడుతుంది. జన్యువులు ఉన్న శరీరాలనుబట్టి వాటి స్థితి నిర్ధారణ అవుతుంది. అది ఏమేరకు శరీరాలను ........చేస్తాయి, జన్యు సముదాయం నుండి మనుగడ సాగించడానికి అవకాశాన్ని తీసుకుంటాయనేది ముఖ్యం. తరాలవారీగా ఈ జన్యువులు పెరగడమో తరగడమో చూస్తాము.

సున్నిత అంశాలలో ఇలాంటిదే ఉంటుందా ?అవి జన్యువుల వంటివి కావు అనడానికి వాటిలో లైంగిక బంధాలు క్రోమోజోములు వంటివి లేవు. జన్యువుల సముదాయం వలె కాక ఈ సున్నితాంశాలు సంఘటిత నిర్మాణంతో లేవు. అయినా పోటీ వలన మార్గాంతరాలను వెతుక్కునే ధోరణి ఈ సున్నితాంశాలలో స్పష్టంగా కనిపించదు.

ఈ సున్నిత అంశాలు జన్యులవంటివి కావని కొందరంటున్నారు. జన్యు స్వభావం, డిఎన్ఎ నుండి అది ఎలావస్తుంది అనేది ఇప్పుడు స్పష్టపడింది. సున్నితాంశాలలో అది లేదు. ఈ సున్నితాంశాలు కేవలం మెదడులోనే ఉంటాయా ? కవితలు వంటివి ప్రతిరూపాలుగా జనిస్తున్నప్పుడు వాటిని కూడా సున్నితాంశాలు అనవచ్చా ? జన్యువులు ప్రతి రూపాలు.

ఈ సున్నితాంశాల విషయం అతిశయోక్తులతో కూడినది. డార్విన్ పేర్కొన్న రీతిలో ఇవి నమూనాలుగా పనిచేయడంలేదని చెప్పే అంశం సరైనది కాదు. ప్రతి తరంలోనూ గెంటివేస్తున్న జన్యువుల తీరు అతిగా ఉంటే సున్నితాంశాలు ఉనికిలో లేకుండా పోతాయి. సున్నితాంశాలలో డార్విన్ ఎంపిక పద్ధతి తన ప్రభావాన్ని చూపుతుంది.

కాని ఇదంతా భ్రమతో కూడినది. కొత్తగా పని నేర్చుకున్న ఒక వడ్రంగి వాడిని ఊహించండి. యజమాని చెప్పిన రీతిలో నేర్చుకున్న వ్యక్తి యథాతథంగా అనుకరిస్తే కొన్ని తరాల వరకు ఈ సున్నితాంశం గెంతుతూ పోయి గుర్తించడానికి వీలులేనంతగా మారిపోతుంది. కొత్తగా పని నేర్చుకున్నవాడుయథాతథంగా పునరుత్పత్తి చేయలేడు. అలచేయడం అపహాస్యం కూడా. యజమాని సాధించదలచిన లక్ష్యాన్ని ఇతడు అనుకరిస్తాడు. ఈ అనుకరణ తరాలవారీగా అనంతంగా ఎలాంటి గంతులూ లేకుండా సాగిపోవచ్చు. వివరాలలో ఆయా వ్యక్తులను బట్టి కొన్ని మార్పులుండవచ్చు. కుట్లు అల్లికలు, కుండలు తయారు చేయడం, ఉలి వేయడం అనేక నైపుణ్యమైన వృత్తులలో మార్పులు లేకుండా అనేక తరాలకు అందించిన పద్ధతులు కన్పించాయి. చిన్న చిన్న మార్పులు తప్ప మూలాంశం అలాగే అనుకరించారు. జన్యువులను అనుకరించడంలో సున్నితాంశాలు పనిచేసే తీరు కూడా ఇలాంటిదే.

సూజన్ బ్లాక్ మోర్ రాసిన ది మెనీ మెషీన్ గ్రంథానికి పీఠిక రాస్తూ చైనీస్ జంక్ నమూనా తయారు చేయడంలో పద్ధతులను ఉదాహరణగా పేర్కొన్నాడు. ఈ వస్తువు తయారు చేయడానికి ముప్పయిరెండు అంశాలు నేర్చుకోవాలి. తయారైన వస్తువు చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇందులో మూడు మధ్యంతర స్థితులు ఉన్నాయి. మరొకరు వేస్తూ, తిప్పుతూ తయారు చేసే ఈ చైనీస్ జంక్ మా తండ్రి వద్దనుండి నేర్చుకున్నాను. మా స్కూలులో ఇదొక వేలంవెర్రిగా వాపించింది. అంత తొందరగానూ సమసిపోయింది కూడా. ఇరవై ఆరు సంవత్సరాల తర్వాత నేను అదే స్కూలుకు వెళ్ళి అదే వస్తువుని మరొకసారి చూపి నప్పుడు ఉత్సాహంగా అనుకరించారు. మళ్ళీ అంత తొందరగానే సమసిపోయింది కూడా. దీని ఉదాహరణగా సున్నితాంశాలు వ్యాపించే తీరును చెప్పవచ్చు. 1920 ప్రాంతాలలో మా తండ్రి తరంవారి రోజులలో బడి పిల్లలు నేర్చుకున్న తీరుకు 1950 ప్రాంతంలో నాతరం పిల్లలకు ఆట్టే ఈ విషయంలో తేడాలేదు.

అమెరికాలో టెలిఫోన్ ఆటను చైనీస్ విస్పర్స్ అంటారు. లోగడ చైనీస్ జంక్‌ని తయారు చేయనివారిని సుమారు 200మందిని ఎంపిక చేసి 20 జట్లుగా ఒక్కొక్క జట్టులో పదిమందిని ఏర్పరచాలి. జట్టు అధిపతులను పిలిచి చైనీస్ జంప్ చేయడం ఎలాగో వారి చూపాలి. ప్రతి వ్యక్తి వెళ్ళి జట్టులో రెండో వ్యక్తికి అది నేర్పమన్నాడు. వారుమళ్ళీ మూడో వ్యక్తికి అలా నేర్పాలి. ఆ విధంగా చివరి వ్యక్తి వరకూ నేర్పాలి. వారు తయారు చేసిన వస్తువులను ఒకచోట అమర్చి జట్టు పేరు వాటిపై రాసి తరం సంఖ్య వెయ్యాలి. దీనిని ఉత్తరోత్తర పరిశీలించవచ్చు.

ఇలాంటి పరిశోధన చేయాలని ఉన్నానేను అది చేయలేదు. ఫలితం ఏమిటో ఊహించగలను. 20 జట్లు తమ నైపుణ్యతను ఒకే తీరుగా జట్లుకు అందించలేరని చాలా మంది ఇందులో సఫలం కాగలరని చెప్పగలను. కొందరు దోషాలు చేస్తారు. కీలకాంశాలు మర్చిపోతారు. అలాంటప్పుడు ఆ జట్టులోనివారు వస్తువును తయారుచేయడంలో వైఫల్యం చెందుతారు. ఒక జట్టు నాలుగవ అంశం వరకు సరిగానే చేసి ఆ తరవాత తప్పిపోవచ్చు. మరొక జట్టులో 13 అంశాలు చేసిన తర్వాత కొత్త పద్ధతిలో గెంతు వేయవచ్చు. అదే పద్ధతిని అతని తరవాత వారు అనుకరించవచ్చు.

ఈ జట్లలో చివరి వరకూ అందించడంలో సఫలమైనప్పుడు ఒక విషయం స్పష్టపడుతుంది. తరాల వారీగా ఈ వస్తువులను క్రమంగా అమర్చితే అంతగా క్షీణదశ లేదనిపిస్తుంది. దీనికి బదులు ఈ వస్తువు నమూనాను గీసి అనుకరించదలిస్తే తప్పనిసరిగా నిర్దిష్టతలో లోపం కనిపిస్తుంది.

ఇలాంటి పరిశోధనలు తొలి తరంవారి వస్తువు తయారీకి మిగిలిన తరాలవారికి స్వల్పమైన పోలిక తప్పనిసరిగా ఉంటుంది. జట్టులోపల ఈ పోలిక క్రమంగా క్షీణిస్తూ పోతూంటుంది. గెంతు వేసినప్పుడు దోషాలనేవి పూర్తిగా కనిపించడం లేదా అసలేం లేకపోవడం గమనించవచ్చు. అంటే జట్టు దోషాలు చేయకపోవచ్చు ఒకానొక తరంలో గెంతు వేసినప్పుడు పూర్తిగా వైఫల్యం చెందవచ్చు. అంటే వేసిన గెంతును బట్టి ఈ వైఫల్యం ఉంటుంది.

పై పరిశోధనలో కీలకమైన తేడా ఏమిటి ? కొత్తగా మార్పు చేసిన సందర్భంగా అనుకరించడం కష్టం కాకపోవచ్చు. మార్చిన అంశాల్ని జట్టులో మిగిలినవారు సరిగా అమలు పరచకపోవచ్చు. అయితే జట్టులో మిగిలినవారికి అంతకు ముందువారేం చేస్తున్నారో తెలుసుకునే ప్రయత్నం మాత్రం ఉంటుంది. వివరాలకి పోకుండా స్థూలంగా నిపుణులైన వడ్రంగి మొదట్లో చేసే పని ఎలాంటిదో ఇందులో కనిపిస్తుంది. ఇది సరిగా ఉన్నదనుకుంటే సరేసరి. సరిగా అనుకరించలేకపోతే విఫలం అవుతారు. ప్రయత్నించే వారంతా ఏదోఒక విధంగా వస్తువు తయారు చేసినా ఎవరూ నిర్దుష్టంగా చేయలేరు. ఇందులో కాలం వినియోగించిన తీరు తీసుకునే శ్రద్ధ మారుతూ ఉంటుంది కనుక నిర్దుష్టత కూడా మారుతుంది. కొన్ని జట్లు లోగడ చేసిన వస్తువు కంటే ఇంకా మెరుగైన నమూనా కూడా చేయవచ్చు.

మనుషులు అర్థం చేసుకునే తీరులో మాటలు పై తీరుగానే ఉంటాయి. చైనీస్ విస్పర్స్ (టెలిఫోను) ఆటలో ఒక కథను లేదా వాక్యాన్ని ఒక పిల్లవాడికి చెప్పి అది తరవాత వాళ్ళకందించమని ఆవిధంగా చివరి బాలుడి వరకు చేర్చమంటాము. పిల్లలు అర్థం చేసుకునే భాషలో వాక్యంలో ఏడు మాటలు ఉంటే ఎలాంటి మార్పు లేకుండా అది చివరి దాకా చేరే అవకాశం ఉంది. తెలియని విదేశీ భాష అయితే పిల్లలు మాటల్ని ఉచ్చారణ బట్టి అనుకరిస్తారే తప్ప అందులో సందేశం చివరిదాకా చేరదు. ఈ నమూనా గమనిస్తే తరతరాలుగా అందించే పద్ధతులు ఎలా మారతాయో తెలుసుకోవచ్చు. కొత్త పదాలు లేనప్పుడు పిల్లలు తమ భాషలో అర్థం చేసుకున్నప్పుడు సందేశం బతుకుతుంది. ప్రతి పిల్లవాడు శబ్దాన్ని గుర్తించి మిగిలిన వారికి దానిని అందించగలుగుతాడు. అందులో ఉచ్చారణ తేడా ఉంటే ఉండవచ్చు. రాతపూర్వకమైన భాషలో తేడాలు ఎలా ఉన్నా అక్షరాలు ఒకటే కాబట్టి సందేశం అందుతుంది.

సున్నితాంశాలను గురించిన అభ్యంతరాలను వివరించడానికి ఈ సర్వసాధారణ రీతులను గమనిస్తే వివరంగా తెలుసుకోవచ్చు. సున్నితాంశాల సిద్ధాంతం సంస్కృతికి సంబంధించిన సమగ్ర విషయాలను అందించేది కాదు. అంటే వాట్సన్-క్రిక్ చెప్పిన జన్యు శాస్త్రం వంటిది కాదన్నమాట. ది సెల్ఫిష్ జీన్ పుస్తకంలో లేని అంశాలను వివరించారు. సున్నితాంశాల విషయం చెప్పినప్పుడు డార్విన్ నమూనాలో జన్యువు ఒక్కటే ఉంటుందనే భావాన్ని తొలగించదలచి, వివరణ ఇచ్చారు. నాట్ బై జీన్స్ ఎలోన్ అనే గ్రంథంలో పీటర్ రిచర్ సన్, రాబర్ట్ బోయడ్ సున్నితాంశాలమాట చెప్పక పోయినా సాంస్కృతిక భిన్న రీతులను పేర్కొన్నాడు. వీరు రాసిన కల్చర్ అండ్ ఇవల్యూషనరీ ప్రాసెస్ పుస్తకం ఆధారంగా స్టీవెన్ షెనన్ ప్రేరితులై జీన్స్, మెమీస్ అండ్ హ్యూమన్ హిస్టరీ అనే గ్రంథం రాశారు. మెమీస్ అంశాన్ని రాసిన వారిలో రాబర్ట్ ఆంగన్ (ది ఎలక్ట్రిక్ మెమీ, కేట్ డిస్టింక్ (ది సెల్ఫిష్ మెమీ, రిచర్డ్ బ్రాడీ (ది న్యూ సైన్స్ ఆఫ్ ది మెమీ) రాశారు.

మెమీ సిద్ధాంతాన్ని (సున్నితాంశ సిద్ధాంతం) వివరంగా చర్చించిన వారు సూజన్ బ్లాక్ మోర్. మెదడులో స్థానాన్ని ఆక్రమించుకోవాడానికి మెమీలు (సున్నితాంశాలు) పెనుగులాడే తీరు ఆమె ఊహించారు. జన్యు రంగంలో వలె ఈ మెమీలు కూడా తమను అనుకరించే పద్ధతులను వ్యాపింపచేస్తున్నారు. బహుశ ఈ సున్నితాంశాలు కొందరిలో శాశ్వతత్వాన్ని సమకూర్చడమే ఇందుకు కారణం కావచ్చు. లేదా సున్నితాంశాలు బహుళార్థంగా విస్తృత పడుతూ ఇతర సున్నితాంశాల సమక్షంలో వికసించడం కూడా కారణం కావచ్చు. ఇదే సున్నితాంశాల క్లిష్టతకు దారితీస్తుంది. దీంతో పోల్చి చూడాలంటే జన్యుమూలాన్ని తెలుసుకుంటే మనకు బాగా అవగాహన అవుతుంది.

జన్యువులు ఏకాకులని స్వతంత్రంగా పనిచేస్తాయని నేను ప్రస్తావించాను. అంటే జన్యువులు ఒకదానికి ఒకటి స్వతంత్రమైనవని అర్థం కాదు. ఇది రెండు జీనులుగా గ్రహించాలి. జన్యువులు క్రోమోజోములను అంటిపెట్టుకుని ఉన్నాయి. కనుక తరాలవారీగా ఇతర జన్యువుల సాంగత్యంలో ఇవి వ్యాపిస్తూ పోతాయి. దీనిని అనుబంధం అంటాము. ఇలాంటి అనుబంధాలు (లింక్స్) మెమీస్‌లో (సున్నితాంశాలలో) లేవు. ఇందుకు కారణం వాటికి క్రోమోజోములు లేవు. లైంగిక బంధాలు లేవు. జన్యువులలో మరొక అంశం ఏమంటే అవి స్వతంత్రమైనవి కావు. ఇక్కడే మెమీల పోలిక వస్తుంది. జన్యువులకు భిన్నంగా పిండ శాస్త్రం గమనిస్తే ఈ విషయాలు కొన్ని స్పష్టపడతాయి. జన్యువుల మధ్య ఒక్కొక్కటి సంబంధాలు కలిగి ఉండే తీరు మనం గమనించం. ఇతర జన్యువులతో చేతులు కలిపిన జన్యువులు శరీరాన్ని పెంపొందించడంలో తోడ్పడతాయి.

జన్యువులు శరీర నిర్మాణానికి సహకరిస్తాయి. పిండ శాస్త్రంలో ఇది ముఖ్య సూత్రం. సహజ ఎంపిక ప్రత్యామ్నాయ విధానాల నుండి కొన్ని జన్యువులను స్వీకరిస్తుందని అంటే అనవచ్చు. అలా అయితే గందరగోళం ఏర్పడుతుంది. వాస్తవానికి జరిగేదేమంటే జన్యువుల నుండి అత్యధిక భాగం పరిసరాల నుండి స్వీకరిస్తుంది. ఈ విధమైన జన్యు సహకారం పరస్పరం జన్యువులు పొందికగా ఉన్నప్పుడే జరుగుతుంది. ఇది ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థకు భిన్నంగా స్వేచ్ఛా వాణిజ్యాన్ని పోలినది. కేంద్రీకృత వ్యవస్థలో ఒక కటికవాడిని, ఒక రొట్టెలు చేసే వాడిని కొవ్వొత్తులు చేసేవాడిని నియమించే పద్ధతికి వీరు విడివిడిగా పనిచేయడానికి ఉన్న తేడా పోలికగా తెచ్చి చూపవచ్చు. కటిక వానికి రొట్టెలు చేసేవానికి ఉన్న తేడాను మార్కెట్లో కొవ్వొత్తులు చేసే వ్యక్తి పూరించను వచ్చు. వీరు ముగ్గురూ సహకరించుకునే తీరును మనం మతపరమైన సున్నితాంశాలు అవెలా పనిచేస్తున్నాయి అనే విషయానికి అన్వయించి చూడవచ్చు.

మాంసాహార జన్యువుల సముదాయంలో ఆహారం కోసం వివిధ అంగాలనుఎలా ప్రయోగించాలి, గోళ్ళను ఎలా వినియోగించాలి. దంతాలను వాడుకునే తీరు, మాంసాన్ని అరిగించుకునే ఎంజైమ్‌లు వీటన్నిటి మధ్య జన్యువుల పరస్పర

సహకారం ఒక పథకంగా రూపొందుతుంది. ఇదే తీరులో శాఖాహార జన్యు సముదాయం కూడా తనకు అనుకూలమైన పద్ధతిలో సహకార రీతుల్ని పెంపొందిస్తుంది. బాహ్య పరిస్థితులకు జన్యువుల పని తీరుకు పొందిక ఏర్పడుతుంది. అంటే ఎడారులలో అడవులలో, ఇతర పరిసరాలలో పనిచేసే తీరు ఉంటుందనమాట. అలాంటప్పుడు వివిధ జన్యు సముదాయాల మధ్య పొందిక ఉండాలి. మాంసాహార జన్యు సముదాయం శాఖాహార జన్యు సముదాయంలో బతకలేదు. అలాగే శాఖాహార జన్యుసముదాయం మాంసాహార జన్యు సముదాయంలో మనుగడ సాగించలేదు. లైంగిక ఉత్పత్తులలో ఈ జన్యు సముదాయాలు తాము సహకరించుకునే పద్ధతులు బట్టి జన్యు పరిసరాలను కూడా మార్చుకుంటూ ఉంటాయి. వీటితో పోల్చితే మెమీ (సున్నితాంశాల సముదాయాలు) అంతకట్టుదిట్టంగా నిర్దిష్టంగా ఉండవు. మెమీ సముదాయం పరిసరాలలో ప్రధాన అంశంగానే స్వీకరించాలి.

సున్నితాంశాల సముదాయం తమంతట తాము మనుగడ సాగించలేకపోయినా ఇతర మెమీ సముదాయాల సమక్షంలో బతికి బట్టకడతాయి. లోడగ సహజ ఎంపిక పద్ధతి భాషా పరిణామంలో పెంపొందిందా అనేది సందేహించాము. భాషా పరిణామం ఎక్కడికక్కడ మార్పులు చేసుకుంటూ వచ్చిందని నేను భావిస్తున్నాను. అంటే కొన్ని అచ్చులు, హల్లులు కొండ ప్రాంతాలలో అభివృద్ధి చెందడం మరికొన్ని శబ్దాలు దట్టమైన అడవులలో తగిన విధంగా రూపొందడం సంభావ్యం. స్విస్, టిబెట్, అండియన్ భాషలు పర్వత ప్రాంతాలలో పెంపొందగా పిగ్మీ, అమెజాన్ భాషలు దట్టమైన అడవులలో రూపుదిద్దుకున్నాయి. భాష సహజంగా ఎంపికయిన తీరు - అంటే అచ్చులు మారిన పద్ధతి ఇలాంటిది కాదు. సున్నితాంశాలకు అనుగుణంగా ఇమిడిపోవడం ఇందులో కనిపిస్తున్నది. కారణాలు తెలియదు కాని ఒక హల్లు ఒకసారి మార్పు చెంది ఒక వ్యక్తి ఉచ్ఛారణలో అనుసరిస్తే అదే తరవాత ఫ్యాషన్‌గా వ్యాపించి స్పానిష్ భాషలో ఇందుకు ఉదాహరణలున్నాయి. ఒకసారి ఒక అచ్చు మారితే మిగిలినవి కూడా తమ అస్పష్టతను తొలగించుకోవడానికి మారుతూ పోయాయి. ఈ ద్వితీయ స్థాయిలో సున్నితాంశాలు అప్పుడున్న సున్నితాంశాల సముదాయం నుండి కొత్త సున్నితాంశాలను ఎంపిక చేసుకున్నాయి.

ఇప్పుడు మతానికి సంబంధించిన సున్నితాన్ని పరిశీలిద్దాం. కొన్ని జన్యువులలోనే మత భావనలు కూడా వాటి అంశాన్నిబట్టి మనుగడ సాగించవచ్చు. అలాంటిది ఎలాంటి పరిసరాలలోనైనా బతుకుతాయి. కొన్ని మత భావనలు ఇతర సున్నితాంశాలకు అనుగుణంగా పెంపొందవుగావున మనుగడ సాగిస్తున్నాయి. సున్నితాంశాల సముదాయంలో అలా కొనసాగుతున్న మత భావనలు కొన్ని ప్రస్తావిద్దాం.

- మరణానంతరం కూడా బ్రతుకు సాగిస్తాం.

- అమరజీవిగా చనిపోతే స్వర్గంలో 72 మంది కన్యలను అనుభవించే అద్భుత స్థానానికి పోతావు.

- పవిత్ర గ్రంథాలను ప్రశ్నించే వారు, మతాలనుండి తప్పుకున్నవారు హతమార్చబడాలి. (వారి కుటుంబాలు వారిని దూరంచేసి ఏకాకులుగా శిక్షించాలి.)

- దైవంలో నమ్మకం అత్యంత ఉన్నతమైన ధర్మం. నీ విశ్వాసంలో ఊగిసలాట ఉంటే దాని తొలగించుకోవడానికి కష్టపడి పనిచేయి అందుకు సహాయపడమని దేవుని ప్రార్థించు.

- విశ్వాసం ఒక ధర్మం (సాక్ష్యాధారాలు లేని విశ్వాసం) సాక్ష్యాధారలను తృణీకరించే విశ్వాసం ధర్మాన్ని నిలబెడుతుంది. సాక్ష్యానికి, హేతువుకు భిన్నంగా ఎలాంటి ఆధారాలు లేవు. నమ్మకాలు ఉంచుకోవడం ధర్మం.

- మత విశ్వాసాలు లేని వారు సైతం విశ్వాసాలను ప్రశ్నించకుండా ఉండాలి.

కొన్ని విషయాలు మనకు అర్థం కాని అంశాలు.

త్రిమూర్తి, దేవుని మాంసం రక్తం మారడం, అవతారం ( ). వీటిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించవద్దు. అలా చేస్తే నాశనం అవుతావు. మార్మికతను సాధించడానికి ప్రయత్నించాలి.

మంచి సంగీతం, కళ, రచనలు అన్నీ మత భావాలకు కాపీల వంటివి. (కళలకు సంబంధించిన వివిధ స్కూల్సు కూడా భిన్న సున్నితాంశాలను ప్రత్యామ్నాయంగా ప్రవేశపెట్టాయి. కళల చరిత్రలో ఇవన్నీ వివరంగా గమనించవచ్చు. వీటిలో చాలా సందర్భాలలో మతపరమైన సున్నితాంశాలు చేర్చారు.)

పైన పేర్కొన్న అంశాలలో కొన్ని తిరుగు లేకుండా మనుకగడ సాగించవచ్చు. ఎలాంటి సున్నితాంశాల సముదాయంలోనైనా ఇవి ఉండవచ్చు. అయితే జన్యువుల వలె కొన్ని సున్నితాంశాలు ఉండాలంటే వాటికి అనుగుణమైన ప్రత్యామ్నాయ సున్నితాంశాల సముదాయం అవసరం. రెండు భిన్న మతాలు మార్గాంతర

సున్నితాంశాలుగా ఉంటాయి. మాంసాహార జన్యు సముదాయానికి పోల్చి ఇస్లాంను చెబితే, శాఖాహార సున్నితాంశాలను బౌద్ధానికి అన్వయించి పేర్కొనవచ్చు. దీనిని బట్టి మాంసాహార లేదా శాఖాహార జన్యువులుమంచివని ఎలా అనలేమో, అదే విధంగా ఒక మతానికి చెందిన భావాలు మంచివని చెప్పజాలము. మనుగడ సాగించడానికి మత సున్నితాంశాలు తిరుగులేని అంశాలేవీ కావు. అయితే ఆయా మతాలు తమలో తాము వర్ధిల్లడానికి అవకాశాన్ని ఏర్పరచుకున్నాయి. ఇతర మతాల సున్నితాంశాల మధ్య ఇవి బతకలేకపోవచ్చు. ఈ నమూనానుబట్టి రోమన్ కాథలిక్ మతం, ఇస్లాంలుగాను వ్యక్తులు రూపొందించినవి కావని, సమిష్టిగా పెంపొందాయిని చెప్పవచ్చు.

వ్యక్తుల సంఘటిత విధానం వలన సంఘటిత మతాలు వచ్చాయి. ఇందులో పురోహితుడు, మత పెద్దలు అధిపతులు, బిషప్పులు, ఇమాంమ్ రాబైలు ఉన్నారు. మార్టిన్ లూథర్‌కు సంబంధించి ప్రస్తావించినప్పుడు ప్రజలు వాటిని రూపొందించారనలేదు. శక్తివంతమైన వ్యక్తులు తమ స్వార్థం నిమిత్తం మతాలను మడుచుకున్నప్పుడు అందులోను వివరాలకు పోయినప్పుడు అవ్యక్తంగా పరిణామాలు సంభవించాయని అనుకోవచ్చు. ఇందులో జన్యు సంబంధమైన సహజ ఎంపిక లేదు. అలా ఉంటే అది చాలా నెమ్మదిగా పరిణామం వలె సాగుతుంది. మత వైవిధ్యం, వేగంగా పెంపొందిన తీరు ఇందుకు భిన్నం. సున్నితాంశాల సహజ ఎంపిక వివిధ మతాలు పరిణామ వివరాలు వివరించడానికి తోడ్పడుతున్నాయి. తొలిదశలో మతాల ఆవిర్భావాన్ని గమనిస్తే అవి సంఘటితం కాకముందు మానవ మనస్తత్వాన్ని ఆకట్టుకునే రీతిలో వాటి సున్నితాంశాలు ఉన్నాయి. ఇక్కడే మతాల సున్నితాంశాలను మానసిక రీతులు పరస్పరం మిళితమయ్యాయి. మతం సంఘటితమైనప్పుడు విస్తృతంగా వివధ క్రతువులు వచ్చినప్పుడు సున్నితాంశాల సిద్ధాంతాల అనేక రీతులగా వచ్చి చేరాయి. ఇందులో పురోహిత వర్గాలు కావాలని తమకు తోచిన రీతులలో మలుచుకుంటూ పోయారు. కళలు, ఫ్యాషన్లవలె మతాలు కూడా తెలివిగా రూపొందించినవే.

సైంటాలజీ అనే మతం చాలా తెలివిగ రూపొందించిందనడానికి ఒక ఉదాహరణ అలాగే మార్మొనిజం కూడా అతి తెలివిగా నిర్మితమైన మతమే. దీనికి పవిత్ర గ్రంథాన్ని కూడా జోసఫ్ స్మిత్ అనే అతను సమకూర్చాడు. ఇందులో అమెరికా చరిత్రకు ఆద్యంతాలు తప్పుడు రీతిలో రాశాడు. 17వ శతాబ్దపు బోగస్ ఇంగ్లీషు ఇందుకు ఆయుధంగా ప్రయోగించాడు. 19వ శతాబ్దంలో అందిన ఈ మార్మొనిజం నేడు అమెరికాలో గౌరవాన్ని ఆపాదించుకున్న, అతి త్వరగా వ్యాపించిన మతంగా మారింది. అమెరికా అధ్యక్ష పదవికి వీళ్ళు పోటీ  చేయాలని కూడా అనుకుంటున్నారు.

చాల మతాలు ఆవిర్భవించాయి. మనం ఏ మత పరిణామ సిద్ధాంతాన్ని అనుసరించినా దాని వీగాన్ని వివరించడానికి పూనుకోవాలి. సరైన పరిస్థితులలో అదెలా దూసుకుపోతుందో ఒక ఉదాహరణ చూద్దాం.

మూఢ నమ్మకాల వ్యాప్తి

కొత్త మతానికి చెందిన మూఢ నమ్మకాలు ఎలా వ్యాపిస్తాయో ది లైఫ్ ఆఫ్ బ్రయన్‌లో మాంటీ పైథాన్ జట్టు వివరించారు. కొన్ని నమ్మకాలు తెల్లవారేసరికి వ్యాపించి సంస్కృతిలో భాగం అవుతాయి. పైగా చాలా ప్రధానమైన పాత్ర వహిస్తాయి. ఇందుకు ఉదాహరణగా పసిఫిక్ మెలనేషియా, న్యూ గినియా నమ్మకాలే సోదాహరణంగా పేర్కొనవచ్చు. ఇవి పుట్టినప్పటినుండి గిట్టేటంతవరకు ఎలా స్మృతి పథంలో మెలిగాయో చూపవచ్చు. జీసస్‌కు సంబంధించిన నమ్మకం ఎలా మొదలైందో కచ్చితంగా చెప్పలేం కాని సంఘటనలన్నీ మన కళ్ళ ముందు జరిగినట్లే ఉంచారు. క్రైస్తవ మౌఢ్యం అంతా ఆధారణిలోనే అంత వేగంగానూ మొదలై వ్యాపించింది.

డేవిడ్ అటెన్‌బరో తన క్వెస్ట్ ఇన్ ప్యారడైజ్‌లో ఈ మౌఢ్యాల విషయాన్ని ప్రస్తావించి నాకు బహూకరించాడు. వీటిలో నమూనాలన్నీ ఒకే తీరులో సాగాయి. 19వ శతాబ్దంలో మొదలై రెండవ ప్రపంచ యుద్ధానంతరం వరకు వీటి తీరు ఒకే రకంగా ఉన్నది. దీవులకు ప్రవాసం వచ్చిన వారిలో పూనకాలన్నీ ఇందులో ప్రస్తావించారు. ఆర్థర్ క్లార్క్ చెప్పినట్లు అత్యున్నత సాంకేతిక రీతులకు మేజిక్‌కు వారి దృష్టిలో తేడాలేదు.

ద్వీపవాసులు తెల్లవారిని గమనించి తమ విషయాలపట్ల వారెలా ఆశ్చర్యపోతున్నారో చూచారు. బాగు చేయడానికి వస్తువులు కావలసి వచ్చినప్పుడు ఓడలలోను, విమానాలలోను తెచ్చుకున్నారు. అంతేకాని తెల్లవారు ఎవరూ ఆ దీవులలో పనికొచ్చే కార్యక్రమాలు చేపట్టినట్లు కాని మరామ్మత్తుచేసినట్లు కాని ద్వీపవాసులు గమనించలేదు. (బల్ల ముందు కూచుని పేపర్లు తిరగేయడం ఏదో మత విషయంగా వారికి తోచింది) తెల్లవారు చేసే పనులు క్రతువులుగా వారికి తోచాయి.

'తెల్లవారు ఓడలకి తెరచాపలు తీగలతో కట్టేవారు. పెట్టల నుండి వెలుగు రాగా వివిధ శబ్దాలు వింటుండేవారు. స్థానికుల్ని ఒకే రకమైన దుస్తులు వేసుకుని పైకి కిందకి నడమనేవారు. మార్మికమైన మాటలకు ద్వీపవాసులు తడబడేవారు. అలా

జరిగినప్పుడు తెల్లవారు దేవుళ్ళను ఆదుకోమని అడిగేవారు. ద్వీపవాసులకు కూడా వారి వలె సహాయం కావలసి వస్తే తెల్లవారిని అనుకరించాలనమాట.' భౌగోళికంగా సాంస్కృతికంగా ద్వీపాలలో మూఢనమ్మకాలు స్వతంత్రంగానే తలెత్తాయి. డేవిడ్ అటెన్‌బరో ఇలా అన్నాడు.

'న్యూ కలడోనియా, సాలమన్, ఫిజి, న్యూ హెబ్రైట్స్, న్యూ గినియా లలో ఒకదానికి ఒకటి సంబంధం లేకుండా తలెత్తిన అంశాలను మానవ శాస్త్రజ్ఞుడు పరిశీలించాడు. ఆ వచ్చిన మతాలలో ఒకానొక ప్రవక్త చివరి రోజున కావలసిన వస్తువులు తెస్తాడని నమ్మారు.'

మానవ మనస్తత్వంలో ఇలాంటి నమ్మకాలు స్వతంత్రంగా ఒకదానిని పోలినది మరొకటి వర్ధిల్లడం కనిపించింది.

1980 నుండి న్యూ హెబ్రయిట్స్ (వానటు)లో పాన ద్వీపంలో ఒక మూఢ నమ్మకం ఉన్నది. జాన్ ఫ్రమ్ అనే ప్రవక్త చుట్టూ ఈ నమ్మకం వ్యాపించింది. 1940 జాన్ ఫ్రంకు సంబంధించిన విషయాలు ప్రభుత్వ రికార్డులలో ఉన్నాయి. ఇది ఇటీవల తలెత్తిన విద్య అయినప్పటికీ అలాంటి వ్యక్తి ఉన్నాడా అన్నది సందేహాస్పదం. ఒక గాథను బట్టి అతడు పొట్టివాడని, కంఠ శబ్దం పెద్దదని, తెల్లజుట్టు ఉండేదని మెరిసే గుండీలతో కోటు వేసుకునేవాడని వర్ణించాడు. అతడు వింత భవిష్యత్తు వాణి వినిపించేవాడు. క్రైస్తవ మిషనరీలకు వ్యతిరేకంగా ప్రజలని మళ్ళించేవాడు. ప్రాచీనుల పేరిట తాను తిరిగి మరోసారి జన్మిస్తానని జోస్యం చెప్పాడు. పర్వతాలన్నీ లోయల్లో విరిగిపడి చదును అవుతాయని అన్నాడు. (బైబిల్‌లో ఈసయ్య 40లో చెప్పింది దీంతో పోల్చవచ్చు.) వృద్ధునకు యవ్వనం వస్తున్నాడు. జబ్బులన్నీ పోతాయన్నాడు. తెల్లవారు దీవుల నుండి వెళ్ళిపోతారని తిరిగి రారన్నాడు. సమృద్ధిగా సంపద వస్తుందనీ ఎవరికి ఎంతకావాలో అంత లభిస్తుందని అన్నాడు.

రెండోసారి తిరిగి వచ్చినప్పుడు కొబ్బరికాయ ముద్రగల కొత్త నాణాలు తెస్తానని జాన్ ఫ్రం జోస్యం చెప్పడంతో అక్కడి ప్రభుత్వం గందరగోళపడింది. తెల్లవారు వాడే నాణాలను అప్పటి నుండి వదిలించుకోవాలని అన్నాడు. అందువలన 1941 నుండి ప్రజలు ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెడుతూ పనిచేయడం మానేసినందున ద్వీపంలో ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నది. అక్కడి వలస పరిపాలకులు ముఠా నాయకులను అరెస్టు చేసినప్పటికీ ఈ మూఢ నమ్మకాన్ని ఆపలేకపోయారు. క్రైస్తవుల దేవాలయాలు బళ్ళు అన్నీ ఖాళీ అయిపోయాయి.

ఆ తరవాత జాన్ ఫ్రం అమెరికాకు రాజని కొత్త నమ్మకం బయల్దేరింది. అదే సమయంలో అమెరికా సైనికులు న్యూ హెబ్రెయిట్స్‌కు వచ్చారు. అందులో నల్ల సైనికులు కూడా ఉన్నారు. దీవులలోని వారి వలె వీళ్ళు పేదవాళ్ళు కాదు.

'తెల్ల సైనికుల వలె నల్ల సైనికుల దగ్గర కూడా సమృద్ధిగా సంపద ఉన్నది. తానా దీవిలో ఉత్సాహం ప్రబలిపోయింది. భవిష్యత్తువాణి తప్పనిసరిగా నిజమవుతుందనుకున్నారు. జాన్ ఫ్రం రాకకు అంతా సిద్ధమయ్యారు. జాన్ ఫ్రం అమెరికా నుండి విమానంలో వస్తాడని ద్వీపం మధ్యలోని స్థలాన్ని చదును చేసి విమానం దిగడానికి సిద్ధం చేశారు.'

విమానాశ్రయంలో వెదురు బొంగులతో కంట్రోల్ టవర్ కట్టారు. కట్టడంతో డెమ్మీ హెడ్ ఫోన్లు తయారుచేశారు. జాన్ ఫ్రం విమానం కోసం రన్‌వేలో కొన్ని డమ్మీ విమానాలు కూడా అలంకారంగా పెట్టారు.

1950 ప్రాంతాలలో డేవిడ్ అటెన్‌బరో తాన దీవులకు వెళ్ళాడు. జాన్ ఫ్రం పేరిట వ్యాపించిన మూఢ నమ్మకాన్ని పరిశీలించడానికి జఫ్రీ మలిగన్ అనే కెమేర్ మెన్‌ను కూడా తీసికెళ్ళాడు. వారికి ఎక్కడ చూచినా మతం కనిపించింది. మత పురోహితుడు నంబస్‌ను వీరికి పరిచయం చేశాడు. జాన్ ఫ్రంతో తాను రేడియో ద్వారా నిత్యమూ మాట్లాడుతున్నానని నంబస్ పురోహితుడు చెప్పాడు. అతడు చెప్పే రేడియో ఎలక్ట్రిక్ వైర్ నడుముకు చుట్టుకున్న ఒక స్త్రీ పూనకం వచ్చినట్లు మాట్లాడుతున్న మాటలని ప్రసారం చేస్తుంటే అదంతా జాన్ ఫ్రం వాణిగా ఈ పురోహితుడు చెప్పాడు. అటన్‌బరో వస్తున్నట్లు రేడియో ద్వారా తనకు ముందే జాన్ ఫ్రం చెప్పాడని నంబస్ అన్నాడు. రేడియోను చూస్తానని అటన్‌బరో అడిగితే అందుకు నిరాకరించాడు. జాన్ ఫ్రంను నువ్వు చూచావా ? అని నంబస్‌ను అడిగితే చాలా సార్లు చూశానన్నాడు. నీవలె తెల్లగా ఉంటాడని పొడవుగా ఉంటాడని దక్షిణ అమెరికాలో ఉంటాడని పురోహితుడు చెప్పాడు. అంతకుముందున్న గాథలకు ఇదంతా విరుద్ధంగా ఉన్నది. అప్పటి వరకు జాన్ ఫ్రం పొట్టివాడని బాగా వ్యాపించి ఉన్నది. ఇలాగే కట్టుకథలు ప్రచారంలోకి వస్తాయి.

ఫిబ్రవరి 15న జాన్ ఫ్రం తిరిగివస్తాడని నమ్మారు. కానీ సంవత్సరం ఏదో తెలియదు. కనుక ప్రతి ఏడూ ఫిబ్రవరి 17న అతని అనుచరులు సమావేశం అవుతాడు. ఇప్పటికి తిరిగి రాలేదు. కానీ వారిలో ఆశ పోలేదు. డేవిడ్ అటన్‌బరో అక్కడి భక్తులలో

శాం అనే అతనిని నిర్దేశించి ఇలా అన్నాడు.

'జాన్ సంపద మోసుకొస్తానని చెప్పి పందొమ్మిది సంవత్సరాలయింది. హామీలు అలాగే ఉండగా ఇంతవరకు సంపద రాలేదు. పందొమ్మిదేళ్ళు వేచి ఉండడం చాలదా ?

శాం అందుకు జవాబుగా జీసస్ క్రైస్తు వస్తాడని 2000 సంవత్సరాలు ఎదురు చూస్తే నేడు జాన్ కోసం పందొమ్మిదేళ్ళు వేచి ఉండలేనా ?'

రాబర్ట్ బక్‌మన్ తన పుస్తకం కెన్ వియ్ బి గుడ్ విదౌట్ గాడ్‌లో ఇలాంటి విషయాన్ని ఉదహరించాడు. డేవిడ్ అటెన్‌బరో అనుభవం తరువాత నలభై ఏళ్ళకు ఒక కెనడా జర్నలిస్టుతో జాన్ ఫ్రం అనుచరుడు ఇలాంటి సమాధానమే చెప్పాడు.

1974లో రాణి, ప్రిన్స్ ఫిలిప్ అక్కడికి వెళ్ళారు. ప్రిన్స్‌ను ఉద్దేశించి జాన్ ఫ్రం ఆ రూపంలో తిరిగి వచ్చినట్లు మూఢ నమ్మకాన్ని వ్యాపింప చేశారు. మత పరిణామంలో వివరాలు ఎంత వేగంగా మారతాయో గమనించవచ్చు. ప్రిన్స్ అందమైన వ్యక్తి తెల్లటి నౌకా దళ యూనీఫాంలో ఉన్నాడు. రాణికి బదులు అతడిని ఈ రూపంలో ద్వీపవాసులు ఆకాశానికి ఎత్తారు. వారికి స్త్రీ దేవతను ఆమోదించడం ఇష్టం కాదు.

దక్షిణ పసిఫిక్‌లో ఈ మూఢ నమ్మకాలు అతి పేర్కొనటం నాకు ఇష్టం లేదు. కాని ఏమీ లేని స్థితి నుండి మతం ఎలా ఆవిర్భవిస్తుందో ఉదహరించడానికి ఇదొక ఆసక్తికరమైన నమూన. మతాలు నాలుగు విధాలుగా జనిస్తాయని దీని నుండి మనం పాఠం నేర్చుకోవచ్చు. 1) మూఢ నమ్మకం జనించి ఆశ్చర్యకరమైన వేగంతో పయనిస్తుంది. 2) తొలుత జనించిన రీతి కపిపుచ్చి మార్గం ఎటో మళ్ళిపోతుంది. జాన్ ఫ్రం అనేవాడుంటే చూస్తుండగానే ఇలాంటిది సంభవించింది. అయినా అలాంటి వాడున్నాడో లేదో నిర్ధారణగా చెప్పలేని స్థితికి వచ్చింది. 3) భిన్న దీవులలో వేటికవే మూఢనమ్మకాలను స్వతంత్రంగా రూపొందించుకున్నాయి. వీటిని అధ్యయనం చేస్తే మానవ మనస్తాపం మతంపట్ల వాటి బలహీనలు బోధపడతాయి. 4) ఈ మూఢ నమ్మకాలన్నీ ప్రాచీన మతాలకు పోలినవే. క్రైస్తవం అలాంటి ప్రాచీన మతాలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నా తొలుత జాన్ ఫ్రం గాథవలె స్థానిక పుక్కిట పురాణంగా బయల్దేరినవే. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో యూదుల అధ్యయనం చేసే ఆచార్యుడు గేసావెర్మ వంటి పండితుడు ఈ విషయాలపై రాస్తూ జీసస్ వంటి వారు పాలస్తీనాలో తలెత్తిన ఆకర్షణీయ వ్యక్తులలో ఒకరని వారి చుట్టూ ఎన్నో గాథలు అల్లుకున్నాయని అన్నారు. ఇలాంటి గాథలు ఎన్నో పోయాయి. ఉన్నవాటిలో మనకు నేడు తటస్థపడినవే మిగిలాయనుకోవాలి. కాలానుగుణంగా పరిణామంలో ఇవి ఇంకా మార్పులు చేర్పులు చేసుకుంటూ ఆధిపత్యం వహిస్తూ పోతాయి. ఇవే సున్నితాంశాల ఎంపికగానూ ఉంటుంది. ఇటీవల ఆకర్షణీయమైన వ్యక్తులుగా ఎల్విస్ ప్రెస్లీ (సంగీతకారుడు), ప్రిన్సెస్ డయానా, హైలే సెలాసి మొదలైనవారు ఎలా మూఢనమ్మకాల మూల పురుషుడిగా ఆవిర్భవించాడో వారే సున్నితాంశాలుగా పరిణమించారో గమనించాలి.

మతాల మూలాన్ని గురించి మేము చెప్పదలచింది ఇదే. ఉత్తరోత్తర బాల్య దశలో ఊహాత్మక స్నేహితుడి సంఘటన గురించి మతం మానసిక అవసరాలను తీరుస్తుందన్న విషయం గురించి చర్చిద్దాం.

నీతి తరచు మతంలోంచి జనించిందంటారు. ఇది ప్రశ్నించాల్సిన అంశం. డార్విన్ పరిశీలన దృష్ట్యా నీతి మూలాన్ని గమనించాలి. మతం డార్విన్ మనుగడ విలువ దృష్ట్యా ఎలా ఉంటుందని అదే ధోరణిలో నీతి విషయం కూడా ఎలా ఉంటుందని మనం ప్రశ్నించుకోవాలి. బహుశ మతానికి ముందే నీతి వచ్చి ఉంటుంది. మత విషయంలో మనం కొంచెం వెనక్కు వెళ్ళి పునర్మిర్మాణం చేసుకున్నట్లే నీతి విషయంలోను ఎన్ని రోజుల నుంచి అది ఉత్పత్తి అయిందో గమనించాల్సిన సమయం వచ్చింది.

## ఆరవ అధ్యాయం
## నీతి మూలం : మనలో మంచితనం ఎలా ఉంది ?

*భూమిపై మన స్థితి వింతైనది. మనం కొంత కాలం బతుకుతాం. ఎందుకో తెలియదు. దైవకార్యార్థం అనిపిస్తుంది కూడా. దైనందిన జీవితాన్ని చూస్తే ఒక విషయం స్పష్టం. మనుషులు తోటివారి కోసం ఉన్నారు. వారి చిరునవ్వు సంక్షేమంపై మా సంతోషం ఆధారపడి ఉంది.*

*-- ఆల్బర్ట్ ఐన్ స్టయిన్*

మతం లేకుండా మంచితనంతో ఎలా ఉండగలమని, అసలు మంచిగా ఉండటం అవసరమనే దృష్టి ఎలా వస్తుందని మతవాదులు ఊహించలేకపోతున్నారు.

కొందరు మతవాదులు ఈ విషయంలో తమ విశ్వాసాన్ని పంచుకోనివారితో ద్వేషభావాన్ని విపరీతంగా ఇనుమడింపచేసుకుంటున్నారు. ఇది చాలా ముఖ్యమైన విషయం మత ధోరణులకు వెనుక నీతి అంశాలు దాగి ఉన్నాయి. నీతికి వీటికి సంబంధం లేదు. పరిణామంలో అందుకు వ్యతిరేకమైన బోధనలు ఎలా సంబంధం లేనివో ఎలా శాస్త్రీయం కాదో ఈ విషయం కూడా అంతే. పిల్లలకు వారు కోతుల్లోంచి పరిణమించారని చెబితే వారుకోతులు వలె ప్రవర్తించవలసి ఉంటుంది. అని చెబితే ఎలా ఉంటుందో ఈ వాదన అంతే. దీన్నే తెలివిగల పథకం అనేఎత్తుగడలో మరొక ముసుగు వేసి కొందరు ముందుకు సాగారు. ఇందులోని నిగూఢ విషయాలను నిర్దాక్షిణ్యంగా బార్బరా ఫారెస్ట్, పాల్‌గ్రాస్, తమ క్రియేషనిజమ్స్, ట్రోజన్ హార్స్; ది వెంటీ ఆఫ్ ఇ అ..... అనే గ్రంథంలో బట్టబయలు చేశారు.

నా పుస్తకాలు చదివిన పాఠకుల నుండి స్నేహపూరిత, నిశిత పరిశీలక ఉత్తరాలతో పాటు కొన్ని అసభ్యకర జాబులు వస్తుంటాయి. జుగుప్సాకరమైన వాటిలో మత ప్రేమగలవే ఎక్కువ. క్రైస్తవానికి వ్యతిరేకం అనుకునేవాటి నుండి ఇలాంటి దూషణాపూరితమైన లేఖలు వస్తుంటాయి. బ్రయన్ ఫ్లెమింగ్ ది గాడ్ హు వజ్ నాట్ దేర్ అనే పుస్తకం రాసి సినిమా తీశాడు. అది నాస్తిక వాదాన్ని చూపే సినిమా. అతణ్ణి ఉద్దేశించి 2005 డిసెంబర్ 21న ఒక ఉత్తరం వచ్చింది. దీని శీర్షిక 'నువ్వు తగలెడుతుంటే మేము నవ్వుతాము'.

*ఒక కత్తి తీసుకొని నీ పొట్టలో పొడిచి పేగులు తెగి నీ ముందు పడుతుంటే నేను ఆనందంతో అరుస్తాను. నేను నావంటి వారు సంతోషించే విధంగా అలాంటి పవిత్ర పోరాటాన్ని నువ్వు రెచ్చగొడుతున్నావు.*

ఆ రచయిత తాము రాసిన లేఖలో భాష క్రైస్తవం కాదని గ్రహించాడు కాబోలు ఆ తరవాత ఇలా అన్నాడు.

*ఏమైనా దేవుడు పగబట్ట వద్దని నేర్పాడు. నీవంటి వారిని ఉద్దేశించి ప్రార్థించమన్నాడు.*

కాని అతడి ఔదార్యం ఆట్టే సేపు లేదు. అని

*దేవుడు నీకిచ్చే శిక్ష నేను విధించే శిక్షకంటే వెయ్యిరెట్లు కఠినంగా ఉంటుందని తెలిసి ఊరట చెందుతున్నాను. ఈ అజ్ఞానం వలన నువ్వు చేసే పాపాలకు నువ్వు శాశ్వతంగా బాధపడతావు. దేవుడి ఆగ్రహానికి దయ లేదు. నీ చర్మం ఒలవక ముందే నీకు సత్యం తెలియాలని ఆశిస్తున్నాను.*

గమనిక : నీకు రాబోయే శిక్ష ఎలాంటిదో తెలుసుకునే అవకాశం లేదు.... నీ స్థానంలో నేను లేనందుకు దేవుడికి కృతజ్ఞత తెలియజేసుకుంటున్నాను.

మతాభిప్రాయాలలో తేడా ఉన్నప్పుడు ఇలాంటి విషం కక్కటం కలవరపాటు తెస్తుంది. ఫ్రీ థాట్ టుడే పత్రికకు వచ్చిన ఒక లేఖను ఉదాహరణగా చెబుతాం. ఈ పత్రిక ఫ్రీడమ్ ఫ్రమ్ రెలిజియన్ ఫౌండేషన్ వారు ప్రచురిస్తూ రాజ్యాన్ని మతాన్ని వేరు చేయాలనే రాజ్యాంగ ధోరణికి వ్యతిరేకంగా వస్తున్న పద్ధతుల గురించి శాంతియుతంగా ప్రచారం చేస్తున్నారు. ఆ పత్రిక సంపాదకులనుద్దేశించి ఇలా వచ్చింది:

*మీరు కోరుకునేదానికంటే లాభించే క్రైస్తవులు ఎక్కువ ఉన్నారు. మతానికి రాజ్యానికి వేర్పాటు ఉండరాదు. ఈ విషయంలో మీరు నాస్తికులుగా ఓడిపోతారు.*

విస్కాంసిన్ రాష్ట్రంలో పాడిపరిశ్రమ కేంద్రం ఉన్నది. అక్కడ నుండే పత్రిక వెలువడుతుంది. అది ఉదార స్వభావం గల రాష్ట్రం. ఆ విషయం దృష్టిలో పెట్టుకొని 'వెన్న తినే వెధవల్లారా అని తిడుతూ ఉత్తరంను సంబోధించాడు. ఇంకా ఇలా ఉన్నది :

*సైతానును పూజించే వీరు చచ్చి నరకానికి పొండి.... మీకు ముడ్డిలో కేన్సర్ వచ్చుగాక, బాధతో తీసుకుని చస్తారు. అక్కడ మీ సైతాను దేవుడు కలుస్తాడు. మతం నుండి స్వేచ్ఛ కావాలనే మీకు అదే శాస్తి. మిమ్మల్ని దేవుడు ఎక్కడికి తీసుకెళ్తాడో ఊహించండి. ఈ దేశం మీకు నచ్చకపోతే దీని ప్రతిఫలితం ఏమిటో మీకు తెలియక పోతే నరకానికి చావండి.*

*అమెరికా వదిలి వెళ్లిపొండి. మీరు క్షంతవ్యులు కాదు. జీసస్ క్రైస్ట్ సర్వశక్తివంతుడనడానికి సృష్టి తగిన సాక్ష్యం చూపుతున్నది.*

అయితే అల్లా సర్వ శక్తివంతుడు ఎందుకు కాదు. బ్రహ్మ శక్తి మాటేమిట ? యెహోవా సంగతి ఏమిటి ?

*మేము ప్రశాంతంగా ఊరుకోము. భవిష్యత్తులో హింసకు పూనుకుంటే అది మీవల్లే వచ్చిందనుకోండి. నా తుపాకి సిద్ధం చేసి ఉంచాను.*

దేవుడికి ఇంత భయానక రక్షణ ఎందుకు కావాలో అర్థం కాదు. దేవుడు తననుతాను రక్షించుకోలేడా ? ఈ పత్రిక ఎడిటర్ చాలా ఆకర్షణీయమైన నెమ్మదస్తురాలు.

నేను అమెరికాలో ఉన్నాను. నాకొచ్చే ఉత్తరాలలో ఇంత ద్వేషం వెలగట్టడం

లేదు. అంత మాత్రాన ఔదార్యం ఉన్నదని అనుకోరాదు. 2005 మేలో ఒక బ్రిటిష్ మెడికల్ డాక్టర్ మాకురాసిన ఉత్తరంలో నాస్తికత్వం పట్ల ద్వేషాన్ని వెళ్ళగక్కుతూ నీతి ప్రస్తావన ఎలా బయట పెట్టాడో చూడండి.

సుదీర్ఘ ఉత్తరంలో పరిణామాన్ని ప్రస్తావించి నీగ్రో ఇంకా పరిణమిస్తున్నాడా అంటూ డార్విన్‌ను వ్యక్తిగతంగా దూషిస్తూ పరిణామ వ్యతిరేకిగా హక్సెలీని తప్పుగా ఉదహరిస్తూ ఒక పుస్తకాన్ని చదవమని దాని ప్రకారం ప్రపంచం ఎనిమిదివేల సంవత్సరాల క్రితమే పుట్టిందని రాస్తూ ఇలా అన్నాడు :

*నీ పుస్తకాలు ఆక్స్‌ఫర్డ్ లోని నీ ప్రతిష్ఠ, జీవితంలో నువ్వు ప్రేమించేది, నువ్వు సాధించింది అన్నీ వృధా. కాము రచయిత పేర్కొన్న ప్రశ్న - సవాల్ నుండి తప్పించుకోవడానికి వీల్లేదు. మనందరం ఎందుకు ఆత్మహత్య చేసుకోము ? నీవు చెప్పే ప్రపంచ దృష్టి అటు విద్యార్థుల పైన ఇంకా అనేకమంది మీద అలాంటి ప్రభావాన్ని చూపుతుంది. మనందరం ప్రార్థించుట యాదృచ్ఛికంగా గుడ్డిగా శూన్యం నుండి పరిణమించి శూన్యంలోకి పోతామంటున్నారు. ఒకవేళ మతం నిజం కాకపోయినా ప్లేటో చెప్పిన మిథ్య వంటిది చాలా నయం. బతికుండగానే మనశ్శాంతి లభిస్తే అదే ఉత్తమం. కాని నీవు చెప్పే ప్రపంచ దృష్టి ఆందోళనకు, మాదక ద్రవ్యాలకు, హింసకు, నైరాస్య వాదానికి, ఆనంద వాదానికి, భయానక విజ్ఞానానికి, భూమిపై నరకానికి, మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుంది. నీ వ్యక్తిగత జీవితంలో సంబంధాలు ఎలా ఉన్నాయో, నీవెంత ఆనందంగా ఉన్నావో నాకు తెలియదు. విడాకులు తీసుకున్నావా? భార్య చనిపోయిందా ? నీలాంటివారు ఏనాడు సంతోషంగా ఉండజాలరు. సంతోషం ఉన్నది అనిగాని అందులో అర్థం ఉన్నదనిగాని అనుకోదు.*

ఇలాంటి ధోరణి చాలామంది ప్రదర్శిస్తున్నారు. డార్విన్ వాదం నైరాశ్యంతో కూడినదని మనం గుడ్డిగా యాదృచ్ఛికంగా పరిణమించామని అనుకుంటున్నారు. సహజ ఎంపిక అందుకు సరిగ్గా భిన్నమయినది. మీరు చెప్పే వ్యతిరేక ధోరణి వలన దోషాలన్నీ వస్తాయంటున్నారు. నేను అనుసరించే డార్విన్ పద్ధతిలో నాకు వైధవ్యం వస్తుందని బహుశ అతడు ఉద్దేశించి అనకపోవచ్చు. కాని, అతడి ఉత్తరంలో ద్వేష భావం ఆ స్థాయికి చేరుకొని ఉండొచ్చు. చాలామంది క్రైస్తవులు నాకు రాసే ఉత్తరాలలో ఇలాంటి ధోరణి చూపుతున్నారు. అన్ వీవింగ్ ది రెయిన్ బొ (విప్పారిన ఇంద్ర ధనుస్సు) అనే ఈ గ్రంథంలో విజ్ఞానంలో కవితా మాధుర్యాలు, తుది లక్ష్యాలలో అర్థవంతమైన విధానాలు చర్చించి విడమర్చారు. ఈ అధ్యాయంలో పాపం అంటే ఏమిటి ? మంచితనం అంటే ఏమిటి ?, నీతి అంటే ఏమిటి ?, అదెక్కడనుండి వస్తుంది ?, దాన్ని మనం ఎందుకు స్వీకరించాలి ? అలా చేయడానికి మతం అవసరమా అని చర్చిస్తాం.

మన నైతిక దృష్టిలో డార్విన్ సూత్రాలున్నాయా ?

మా గతం నుండి డార్విన్ చేసిన రీతిలో ఏది మంచి ఏది చెడు అనే విషయాన్ని రాబట్టవచ్చునని అనేకమంది రాశారు. అందులో రాబర్ట్ హిండే (వై గుడ్ ఈజ్ గుడ్), మైకెల్ షెర్మర్ ( ది సైన్స్ ఆఫ్ గుడ్ అండ్ ఈవిల్), రాబర్ట్ బక్‌మన్ (కెన్ వియ్ బి గుడ్ వితౌట్ గాడ్), మార్క్ హౌసర్ (మోరల్ మైండ్స్) ఇందుకు సంబంధించిన గ్రంథాలు వెలువరించారు.

సహజ ఎంపిక పద్ధతిలో పరిణామం సంభవించిందని డార్విన్ చెప్పిన అంశం మనలో మంచితనం నీతి దాతాత్మ్యత, దయ మొదలైన అంశాలకు అంతగా సరిపడదేమో అని అనిపిస్తుంది. సహజ ఎంపిక కొన్ని అంశాలను ఆకలి భయం లైంగిక తృష్ణ మొదలైనవి మన జన్యువులలో ఎలా మనుగడకు తోడ్పడతాయో వివరిస్తుంది. తల్లితండ్రులు లేని పిల్లలు ఏడుస్తుంటే మనలో కలిగే సానుభూతి, ఏకాంతంలో ఒక వృద్ధ విధవ పడుతున్న మనస్తాపం, బాధతో మూలుగుతున్న జంతువు మనల్ని కదిలించేస్తాయి. సునామీ బాధితులకు డబ్బు, వస్త్రాలు పంపాలనే దృష్టి మనకెందుకు వస్తుంది. ఎవరికిపంపుతున్నామో మనకు ముక్కు మొహం తెలియకపోయినా వారి నుండి మనం ఏమీ ఆశించక పోయినా ఇలా ఎందుకు చేస్తాం. మనలో ఉన్న మంచితనం ఎలా బయటకు వస్తుంది. స్వార్థ జీవికి ఇదంతా వ్యతిరేకం కాదా ? కాదు. సిద్ధాంత రీత్యా దురవగాహనకు దారితీస్తున్న విషయాన్ని సరిచేయడం అవసరం స్వార్థ జన్యువు అనే మాట స్వార్థ జీవికి అన్వయించదు. ఈ విషయాన్ని వివరించాలి.

డార్విన్ సిద్ధాంత తర్కంలో సహజ ఎంపిక వడపోత నుండి వచ్చిన జీవిత పరంపర స్వార్థపూరితంగానే ఉంటుంది. ప్రత్యర్థుల స్పర్ధ నుండి తట్టుకొని నిలిచిన జీవుడు మనుగడను సాగిస్తాడు. స్వార్థం అంటే అదే. ఇందులో ఏ స్థాయిలోను చర్య ఉంటుందనేది గమనించాలి. ఇక్కడ స్వార్థం అనేది జన్యువుకు సంబంధించినది (జీన్) అంతేగాని వ్యక్తికి, ముఠాకు చెందిన విషయం కాదు. సహజ ఎంపికలో ఇది స్పష్టంగా తెలుసుకోవాలి. సమాచారం అందిస్తూ మనుగడ సాగించే జన్యువు బతుకుతుంది లేదా నశిస్తుంది. శరీరం, ముఠా, జీవులు ఈ అంశానికి చెందవు. అవి ఏవీ కూడా యధావిధిగా

తమ ప్రతి రూపాల్ని అందించవు. ఈ ప్రతిరూప విషయంలో అవి పోటీ కూడా పడవు. కానీ జన్యువులు అలాంటి పోటీ పడతాయి. అందుకనే డార్విన్ చెప్పిన స్వార్థం జన్యువుకు సంబంధించిందే కాని వ్యక్తులకు ముఠాలకు చెందేది కాదు.

జన్యువులు తమ స్వార్థ మనుగడను ఇతర జన్యువులతో పోల్చినప్పుడు ఒక క్రమపద్ధతిలో రూపొందించుకుంటాయి. ఒక జీవిగా వ్యక్తి మనుగడలో తనలో ఉన్న జన్యువులను పెంపొందించుకునే విధానాన్ని అవలంబిస్తాడు. ఇందులో విభిన్న రీతులు ఉంటాయి. కొన్ని జీవులు నిస్వార్థంగా ప్రవర్తించడానికి జన్యువుల మనుగడ కూడా కారణం అవుతుంది. వీటిని ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారు. నిర్ణీత కార్యక్రమాన్ని ఏర్పరచుకునే జన్యువు తన తోటి జన్యువులను ప్రతి రూపాలుగా రూపొందించుకుంటూ పోతుంది. ఇలా వృద్ధి చేసుకునే జన్య సముదాయంలో నిస్వార్థం కూడా ఒక ప్రమాణంగా మారుతోంది. ఇందుకు ఉదాహరణగా మన పిల్లల పట్ల మనం మంచితనం చూపటం పేర్కొనవచ్చు. అదొక్కటే ఉదాహరణ కాదు. తేనెటీగలు, కందిరీగలు, చీమలు, చెదలు కొన్ని విధాలైన ఎలుకలు, వడ్రంగిపిట్టలు మొదలైన జాతులలో పిల్లల్ని జాగ్రత్తగా చూసుకునే రీతుల ఉన్నాయి. వాటిలో జన్యువులు పంచుకునే పద్ధతులున్నాయి. తమ దగ్గర వారిపట్ల నిస్వార్థంగా సేవచేసే రీతులు, ప్రమాదాలు వచ్చినప్పుడు హెచ్చరించే విధానం రక్షించుకునే పద్ధతులు స్పష్టంగా కనిపిస్తున్నాయి ఇందులో జన్యువులు తమ ప్రతిరూపాల్ని పంచుకునే విధానాలున్నాయి.

డార్విన్ పేర్కొన్న ఇచ్చిపుచ్చుకునే నిస్వార్థంలో స్పష్టమైన రీతులు బయటపడ్డాయి. రాబర్ట్ ట్రివర్స్ పరిణామ జీవ శాస్త్రజ్ఞులుగా తొలుత ఈ సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టారు. ఇందులో పరస్పరం ఆధారపడే జీవుల మధ్య నిస్వార్థ ప్రేమ స్పష్టంగా వెల్లడవుతుంది. మానవులలో కూడా ఈ సూత్రం వాణిజ్య వర్తక రంగాలలో కనిపించింది. మానవులకు పూర్వం బల్లేలు, కొందరికి మాంసాహారం మరికొందరికి అవసరం అయినపుడు పరస్పరం సహాయం చేసుకున్నారు. తేనెటీగలకు పుప్పొడి అవసరమయితే పూలకు పరపరాగ సంపర్కం కావాలి. పూవులు ఎగరలేవు గనుక పుప్పొడి రూపంలో అది తేనెటీగలను ఆకర్షిస్తాయి. తేనె తుట్టెలు కనుగొన్నా వాటిలోకి కొన్ని పక్షులు చొచ్చుకు పోలేవు. ఆ పని రేటిల్స్ అనే పురుగులు చేయగలవు. కానీ అన్వేషించడానికి వాటికి రెక్కలు లేవు. కనుక రేటిల్స్‌కు హనీగ్రేడ్స్ దారి చూపుతాయి. ఇందులో ఉభయులకు ఉపయోగం ఉంటుంది. ఒక పెద్ద బండ కింద బంగారం ఉండొచ్చు. కానీ అది తీసుకోవాలంటే బండను కదిలించాలి. ఒక వ్యక్తి ఆ పని చేయలేడు గనుక కొందరి సహాయం తీసుకుని కనుగొన్న బంగారంలో భాగం పంచుకుంటాడు. ఇలాంటి విషయాలను మనం జీవప్రపంచంలో చాలా చూస్తాం. ఇందుకు జంతువుల్ని పక్షుల్నీ ఎన్నో ఉదాహరణలుగా చూపవచ్చు. అవసరాలు శక్తియుక్తులు రెండూ నిస్వార్థ ప్రయోజనంగా కనిపిస్తాయి. భిన్న జీవులలో ఈ విధానం పనిచేస్తున్నది.

మానవులను డబ్బుకు సంబంధించిన వ్యవహారాలు జాప్యం కావడానికి అవకాశం ఉన్నది. వాణిజ్యంలో వివిధ పక్షాలు వస్తువులని తక్షణం అందించడం రాక భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రుణాలు ఇవ్వడం ఈ రుణాలను ఇతరులకు సంక్రమింపచేయడం మొదలైన వ్యవహారాలుంటాయి. నాకు తెలిసిన వరకు మానవేతర జంతువులలో డబ్బుకు సంబంధించిన లావాదేవీలు లేవు. కాని వ్యక్తి గుర్తింపు ఇంచుమించు మానవులలోవలెఅక్కడా పనిచేస్తుంది. కొన్ని రకాల గబ్బిలాలు తమ రుణం తీర్చడానికి పనికివచ్చే ఇతర సమూహాలను ఏవో గుర్తిస్తాయి. మోసం చేసేవాటిని కూడా గమనిస్తాయి. సహజ ఎంపిక ఇలాంటి ఇచ్చిపుచ్చుకునే జీవులను వాటి సంబంధాలను దృష్టిలో పెట్టుకుని తదనుగుణమైన జన్యువులను పెంపొందిస్తుంది. అలాగే సంబంధ బాంధవ్యాలు మోసగాళ్ళను శిక్షించడం మొదలైన విషయాలు కూడా గమనిస్తూ పోతుంది.

మోసపూరితులు ఎప్పుడూ ఉంటారు. వీటికి కొన్ని పరిష్కార మార్గాలు ఉంటాయి. మోసగాళ్ళను శిక్షించడమే నిస్వార్థ సేవను అందించే పద్ధతిలో ఉన్నాయి. ఇలాంటి క్రీడలలో రెండు స్థూలమైన పరిష్కర మార్గాలున్నాయి. ప్రతివారూ అసహ్యంగానే ప్రవర్తిస్తే ఒక వ్యక్తి సభ్యతగా ఉన్నంత మాత్రాన ప్రయోజనం చేకూరదు. మరొక తీరులో సభ్యతగా ఉండి ఇతరులకు అవకాశం ఇవ్వడం కనిపిస్తున్నది. మంచికి మంచికి చెడుకు చెడు బదులు తీర్చుకోవడం కూడా ఉన్నది. ఇలాంటి పద్ధతిలో అనేక పేర్లు కనిపిస్తాయి. పరిణామ తీరులో ఒక వ్యక్తి సభ్యతగా ఉండటం మరొక వ్యక్తి అసహ్యంగా ఉండటం అనేది సమూహాలలో ఆధిపత్యం వహించదు. ఈ తీరుతెన్నులలో సంక్లిష్టమైన విషయాలూ ఉన్నాయి.

డార్విన్ పద్ధతులలో నిస్వార్థ ద్వంద్వ రీతులు బంధుత్వాలలో ఇచ్చిపుచ్చుకునే తీరులలో కనిపిస్తాయి. వీటికి మించి కొన్ని నిర్మాణాలు సహితం లేకపోలేదు. మానవ సమాజంలో భాష, గుసగుసలు, కీర్తి ప్రతిష్ఠ ముఖ్యమైనవి. ఒక వ్యక్తికి దయ ఉదారత్వం

పేరు తెచ్చిపెట్టవచ్చు. మరొక వ్యక్తి నమ్మదగినవాడు కాదని మోసపూరితుడని వ్యవహారాలు సరిగా చేయడని పేరు రావచ్చు. ఇంకొక వ్యక్తిలో నమ్మకం ఉంచితే చాలా ఔదార్యంగా ఉంటాడని మోసగిస్తే విపరీతంగా శిక్షిస్తాడని అంటారు. జంతువులలో ప్రవర్తన గమనిస్తే ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు అవ్యక్త ధోరణి వ్యక్తమవుతూ ఉంటుంది. మానవ సమాజాలలో కీర్తి ప్రతిష్ఠలకు భాష తోడ్పడుతుంది. ఈ ప్రతిష్ఠ ముఖ్యమైనది. జీవశాస్త్రజ్ఞుడు డార్విన్ మనుగడ విలువలను ఇచ్చిపుచ్చుకోవడమే కాక ప్రతిష్ఠ కూడా ముఖ్యమైనదంటాడు. ఈ ప్రతిష్ఠ ఆధారంగానే డార్విన్ చెప్పిన నైతికత ఆధారపడి ఉన్నదని మేట్ రిడ్లే ది ఆరిజన్స్ ఆఫ్ వర్ట్యూలో రాశాడు. (ప్రతిష్ఠ అనేది మానవులకే కాక జంతువులలోను, చేపలలోనూ ఉన్నట్లు కనుగొన్నారు. ఆర్, షారి, ఎ ఎస్ గ్రట్టర్ రాసింది చూడండి. లేచర్ 441, జూన్ 22, 2006, 975-8).

ఈ విషయంలో ఆసక్తికరమైన భావాలను నార్వే ఆర్థిక శాస్త్రవేత్త తార్స్కోయిన్ వెబ్లెన్, ఇజ్రాయల్ జంతు శాస్త్రజ్ఞుడు అమోజ్ జహానీ రాశాడు. నిస్వార్థంగా ఇవ్వడం అనేది ఒక విధంగా అధికృత చూపే పద్ధతి కూడా. మానవ శాస్త్రజ్ఞుడు ఈ విషయాన్ని గమనించినప్పుడు విందులలో పసిఫిక్ జాతులకు చెందిన ముఠా నాయకుడు పోటీపడి మల్ల యుద్ధాలు చేసి అదొక సంప్రదాయంగా పెంపొందించుకున్నారు. ఆ పోటీలో ఓడినవారు పూర్తిగా తుడిచిపెట్టుక పోగా గెలిచినవారు సైతం బాగుపడరు. జహానీ అధ్యయనంలోనూ ఊదారంగు పక్షులు సామూహికంగా నివసిస్తూ సహకారంతో ఆహారాన్ని అందించుకుంటాయి. ఇతర పక్షుల వలె ఇవి హెచ్చరికలు చేసుకుంటాయి. ఆహారాన్ని దానం చేస్తాయి. ప్రామాణికంగా డార్విన్ పద్ధతులలో పరిశోధిస్తే పక్షులలో బంధుత్వాలు ఇచ్చిపుచ్చుకోవడాలు ఉన్నట్లు విదితమైంది. ఒక బాబ్లర్ పక్షి తన సహచర్య పక్షిని ఆహారంతో ఆదుకున్నప్పుడు ఉత్తరోత్తర బదులు కోరుకోకుండా ఈ విషయంలో జహానీ అనూహ్యంగా వ్యాఖ్యానించాడు. ఆధిపత్యం వహించే బాబ్లర్ పక్షులు అణగిమణిగి ఉండే వాటిపై పెత్తనం వహిస్తాయి. నా ఆధిపత్యం చూశావు కదా నీకు ఆహారాన్ని అందించగలను అని సగర్వంగా ఆ పక్షి అనుకుంటుందని జహానీ రాశాడు. నేను చెట్లమీద కూర్చొని గద్దలకు అందుబాటులో ఉంటూ మిగిలిన పక్షులకు హెచ్చరిక చేసే రీతుల్ని అందిస్తూ త్యాగం చేస్తూ ఆధిపత్యం వహించే పక్షి సగర్వంగా చూస్తుందనమాట. ఇలాంటి పాత్ర వహించేటప్పుడు బాబ్లర్ పక్షులు పోటీపడతాయట. ఆధిపత్యం వహించే పక్షికి కింది స్థాయి పక్షి ఆహారాన్ని అందించదలిస్తే తిప్పికొడతాయట. జహానీ చెప్పదలచిందేమంటే కొన్ని పక్షుల ఆధిపత్యం వాటి త్యాగానికి నిదర్శనం అంటారు. ఆధిపత్యం చూపగల పక్షి తన జీవితాన్ని బలి ఇచ్చుకోవడానికి సిద్ధపడుతున్నది. సహచర్యం కోసం వ్యక్తులు జనించాలని కోరుకుంటారు. ఇందులో ఔదార్యం చిక్కులతో కూడిన జీవితాన్ని గడపడం కనిపిస్తుంది.

డార్విన్ రీతులలో వ్యక్తులు నిస్వార్థంగా ఔదార్యంగా నీతిగా ఉండడానికి నాలుగు కారణాలున్నాయి. మొదటిది జన్యు రీత్యా బంధుత్వం, రెండు ఇచ్చిపుచ్చుకోవడం మూడు ఔదార్యం, దయ అనేవి కీర్తి ప్రతిష్ఠలుగా లబ్ధి పొందటం, నాలుగవది జహాని చెప్పిన ప్రకారం కొట్టొచ్చినట్లు కనిపించే ఔదార్యంతో తన గొప్పదనాన్ని చాటుకోవడం.

చరిత్రకు పూర్వం మానవుడు ఈ నాలుగు విధాలైన నిస్వార్థ లక్షణాలను పెంపొందించుకుని పరిణమించాడు. గ్రామాలలో ఉంటూ లేదా తిరుగాడుతూ ఒకోసారి ఇతర సమూహాలకు దూరంగా ఏకాకిగా కొనసాగాడు. దగ్గర బంధుత్వాలున్న సమూహాలు ఇతర సమూహాలకు భిన్నంగా నిస్వార్థ లక్షణాలను పెంపొందించుకున్నారు. బంధువులు అయినా కాకపోయినా జీవితమంతా ఒకే రకమైన వ్యక్తులను కలుసుకుంటూ పోయాడు. అందువలన స్వార్థ రహిత రీతులు ఇచ్చిపుచ్చుకున్నారు. అలాంటి స్థితిలో నిస్వార్థ ఖ్యాతి కూడా పెంపొందింది. దాంతోపాటే ఔదార్యం కూడా కనిపించింది. తొలి మానవులలో ఈ నిస్వార్థ లక్షణాలు జన్యు ధోరణిలో ఉన్నాయి. తమ సమూహాలలో ఉన్న వ్యక్తులకు సన్నిహితంగా ఉండే మంచితనం చూపే రీతులు ఎందుకు ఉన్నాయో తెలుసుకోవడం కష్టం కాదు. కానీ ఇతర ముఖాలపట్ల చాలా చెడ్డగానూ ఉన్నారు. నగరాలలో ఉంటున్న నేడు బంధుత్వాలకు అంతగా లేక కొత్త కొత్త వ్యక్తులను కలుసుకుంటూ నివసిస్తున్నారు. అయినా పరస్పరం మంచితనాన్నే చూపుతున్నారు. మరొక ముఠాకు చెందినవారని తెలిసి కూడా ఈ మంచితనం చూపుతూనే ఉన్నారు.

సహజ ఎంపికను గురించి ఇక్కడ ప్రస్తావించాలి. మన జన్యువులకు ఏది మంచిదో గ్రహించే విధంగా పరిణామంలో ఎంపిక ఉండదు. అలాంటి గ్రహణ శక్తి కావాలంటే గ్రహించే స్థాయికి చేరుకోవలసి ఉంటుంది. ఇది నేడు శాస్త్రీయ రంగంలో కొద్దిమంది నిపుణులకే పరిమితం అయింది. సహజ ఎంపికలో పెంపొందే జన్యువులు గట్టిగా నిలదొక్కుకునే వాటినే కోరుకుంటాయి. కొన్నిసార్లు ఇవి దారితప్పవచ్చు. చెట్లమీద

పక్షులు గూళ్ళుపెట్టి అందులో ఉన్న పిల్లలకు ఆహారాన్ని అందించడంలో జాగ్రత్త వహిస్తాయి. ఒకోసారి వేరే పక్షిజాతికి చెందిన పిల్లలు ఈ గూళ్ళలో చేరవచ్చు. కోయిల తన పిల్లల్ని ఇతర పక్షుల గూళ్ళలో చేరుస్తాయి. అలాంటప్పుడు పక్షులలోని మంచితనం దారితప్పినట్లా ? మానవులలో ఇతర పిల్లల్ని పెంచుకునే ఆలోచన ఉంటుంది. అటువంటప్పుడు దారితప్పినట్లా ? ఈ విషయంలో డార్విన్ సూత్రరీత్యానే మనం అవగాహన చేసుకోవాలి.

సహజ ఎంపిక అనేది పూర్వకాలం చిన్న సమూహాలలో ఉన్నప్పుడు మన మెదడులో నిస్వార్ధ లక్షణాలు లైంగిక తృష్ణలు, ఆకలి వచ్చి చేరాయి. పిల్లల్ని కనడమే లైంగిక తృష్ణకు అర్థం అని వివేకవంతమైన దంపతులు డార్విన్ సూత్రం రీత్యా అనుకోవచ్చు. పిల్లల్ని పుట్టకుండా మాత్రలు వేసుకునే స్త్రీకి సంతానం లభించదు. అంతమాత్రాన వారి లైంగిక తృష్ణ క్షీణించదు. వ్యక్తి మానసిక రీతుల దృష్ట్యా డార్విన్ సూత్రాలకు సంబంధం లేకుండా లైంగిక శక్తి పనిచేస్తుంది. ఇందులో తృష్ణ బలం స్వతంత్రంగా సాగిపోతుంది.

దయ, నిస్వార్థత, ఔదార్యం, సానుభూతి, తాదాత్మ్యత మొదలైనవి కూడా అలానే పనిచేస్తాయి. పూర్వ కాలంలో బంధువులపట్లే నిస్వార్థంగా ఉంటే, నేడు అలాంటి కట్టుబాట్లేమీ లేవు. లైంగిక తృష్ణవలె నేడు పరిస్థితులు మారాయి. పరస్పరం ప్రేమించుకోవడం ఎలా ఆకర్షణీయంగా ఉంటుందో అలాగే దురదృష్టవశాత్తు రోదించే వ్యక్తిపట్ల మనకేమీ సంబంధం లేకపోయినా మనం చలించిపోవడం లక్షణంగా పెంపొందింది. ఇవి డార్విన్ సూత్రం రీత్యా దారి తప్పినా దోషాలే కావచ్చు. కాని, చాలా విలువైన దోషాలు.

దయ, ఉదారత వంటి ఉన్నత ఉద్వేగాలు డార్విన్ సూత్రాల రీత్యా హీనమైనవని భావించరాదు. అలాంగే లైంగిక తృష్ణ కూడా. లైంగిక తృష్ణ ఆ కాలంలో గొప్ప సాహిత్యంగా రూపాంతరం చెందింది. ఇందుకు ఉదాహరణలుగా రోమియో అండ్ జూలియర్‌ను, జాన్ డాన్ రాసిన ప్రేమ కవితలోనూ పేర్కొనవచ్చు. ఇలాంటివే దయ, మొదలైన లక్షణాలలోనూ ఎన్నో ఉదాహరణలు చూపడానికి ఆస్కారం ఉన్నది. రుణగ్రస్తునిపట్ల దయచూపడం ఇలాంటి లక్షణమే.

మానవుడి కోరికలు, పోరాటాలు వెనుక లైంగిక తృష్ణ శక్తివంతంగా పనిచేస్తుంది. అలాగే ఔదార్యం దయార్ద్రత చూపినప్పుడు కూడా ఉండవచ్చు. మెదడులో తదనుగుణమైన నియమాలను ప్రాచీన కాలం నుంచి సహజ ఎంపిక పెంపొందించి ఉండవచ్చు. అవి నేటికీ మన మీద ప్రభావం చూపుతుండవచ్చు.

పెత్తందారీ నియమాలు మనమెన్నడూ అనేక నాగరికతల ప్రభావంవల్లనూ సాహిత్యం చట్టం సంప్రదాయం మతం వడపోసి నాటుకుపోయిన విధానాలుగానే భావించవచ్చు. ప్రాచీన కాలం నుండి లైంగిక తృష్ణ ఎన్నో విధాల మారుతూ రోమియో జూలియర్ వంటివి తలెత్తడానికి చోటు చేసుకున్నట్లే యుద్ధాలు రావడానికి కూడా ఈ ధోరణులు తోడ్పడ్డాయి. ఆదిమ మెదడులోని నియమాలు నిస్వార్థం తాదాత్మ్యతలకు దారితప్పి చోటు చేసుకున్నాయి. అవన్నీ షేక్స్పియర్ నాటకాల రూపంలో పరిణమించిన తీరుతెన్నులుగానే ఆహ్వానించాలి.

**నీతికి మూలం**

లైంగిక తృష్ణవలె మన నైతిక ధోరణి కూడా డార్విన్ సూత్ర రీతులలో మతానికి ముందే ఉండి ఉంటే మనలో విశ్వవ్యాప్తంగా ఉన్న నైతిక రీతులు తెలుసుకోవాలి. భౌగోళిక హద్దులు దాటిపోయి సాంస్కృతిక అవరోధాలు, మత బంధాలు మించిపోయి ఇవి ఎలా వచ్చాయో చూడాలి. నైతిక తత్వవేత్తలు సూచించిన రీతిలో హార్వర్డ్ జీవ శాస్త్రజ్ఞుడు మార్క్ హాసర్ ఆలోచనా పరిశోధనల ప్రయోగాలను సూచించాడు (మోరల్ మైండ్స్: హౌ మేజర్ డిజన్ అవర్ యూనివర్సల్ సెన్స్ ఆఫ్ రైట్ అండ్ రాంగ్) నైతిక తత్వవేత్తలు ఆలోచించిన తీరులో హాసర్ అధ్యయనం ఉపకరిస్తుంది. ఏది మంచి ఏది చెడూ అనే విషయమై మనమెదుర్కొనే జటిలత్వాన్ని పరిష్కరించడానికి మనకెదురయ్యే నైతిక సమస్యలు ప్రస్తావించాడు. హాసర్ గణాంక రీతులలో మానసిక పరిశోధనలలో ప్రశ్నావళిని ఉపయోగించి ప్రజలలో నైతిక ధోరణిని పరిశోధించాడు. సమస్యలు ఎదురైనప్పుడు చాలా మంది ప్రజలు ఒకే నిర్ణయానికి రావడం ఆసక్తికరమైన విషయం ఈ నిర్ణయాలలో ఏకాభిప్రాయం అనేది ఎందుకు వచ్చిందో కారణాలు చెప్పలేకపోయినా నిర్ణయం మాత్రం కట్టుదిట్టంగానే ఉంటుంది. మన మెదడులో నైతిక స్వభావం ఉండి ఉంటే ఇలాంటి పరిణామం సంభవిస్తుంది. లైంగిక దృష్టి భయాలు, భాష సంస్కకృతి వంటి లక్షణాలు కూడా ఈ పద్ధతులు కనిపించాయి. వివిధ సంస్కకృతుల మధ్య తేడాలు ఉన్నా అంతర్గతంగా ఉన్న అంశం మాత్రం విశ్వ వ్యాప్తంగా ఉన్నది. నైతిక విషయాలలో స్పందించే తీరునుబట్టి ప్రజలు వాటి వెనుక ఉన్న కారణాలేమిటో స్పష్టం చేయలేకపోవడం మత నమ్మకాలకు, మత రాహిత్యతకు

సంబంధం లేకుండానే నైతిక నిర్ణయాలు చేయడం తప్పనిసరి. హౌసర్ చెప్పినదాన్నిబట్టి మన నైతిక నిర్ణయాలు విశ్వవ్యాప్తమైన ధోరణిలో ఉన్నాయి. ఇందుకుగాను మన మనసులు కోట్లాది సంవత్సరాల నుండి నైతిక విధానాల సూత్రాలను పెంపొందించుకున్నాడు. మన భాష వలె ఈనైతిక విషయాలకు అనుగుణమైన సూత్రాలు కూడా అంతర్లీనంగా పెంపొందాయి.

హౌసర్ పేర్కొన్న నైతిక సందిగ్ధావస్థలు గురించి చెప్పదలిస్తే రైల్వేలైనుపై వెడుతున్న ఒక ట్రక్ అలాగే ముందుకు సాగితే అనేకమందిని చంపేసే సన్నివేశం వచ్చిందనుకోండి. డెనిస్ అనే ఒక వ్యక్తి ఆ స్థితిని చూస్తూ ట్రాలీని తప్పించి ప్రజలను రక్షించగల స్థితిలో ఉన్నాడు. దురదృష్టవశాత్తు రైలుకట్ట పక్కనే ఒక వ్యక్తి ఇరుక్కుపోయి ఉన్నాడు. అయితే ట్రాలీ కింద పడబోయేవారు ఐదుగురు అయితే కట్ట పక్కన ఉన్న వ్యక్తి ఒక్కడు మాత్రమే. ఆ స్థితిలో డెనిస్ హఠాత్తుగా నిర్ణయం తీసుకుని ఐదుగురిని రక్షించే పద్ధతిని అనుసరిస్తూ నైతిక విధానం అన్నారు. ప్రక్కన నిలబడి ఉన్న వ్యక్తి అతడి దగ్గర స్నేహితుడు కావచ్చు. బీథోవెన్ వంటి ప్రపంచ ప్రసిద్ధ సంగీత విద్వాంసుడు కావచ్చు.

ఆలోచన పరిశోధనలు విస్తరిస్తే నైతిక సమస్యలు ఎన్నో ఎదురవుతాయి. రైలుకట్టపై ట్రాలీని ఆపడానికి ఒక బ్రిడ్జి మీద నుండి పెద్ద బండను అడ్డం పడేస్తే ఎలా ఉంటుంది. అలా చేయడం సులభమే. పెద్ద బండరాయికి బదులు అక్కడ ఒక భారీ వ్యక్తి ఉంటే అతడు సూర్యాస్తమయాన్ని తిలకిస్తూ ఉంటే బ్రిడ్జి మీద నుండి అతన్ని రైలుకట్ట మీదకి తోసేస్తే ఎలా ఉంటుంది. ఇది నైతికం కాదని అందరూ అంటారు. ఇక్కడ ఐదుగురిని చంపడమా, లేక ఒక వ్యక్తిని చంపడమా అనే సందేహం డెనిస్‌కు వచ్చినట్లే భిన్న సందర్భాలలో మనకు ఊగిసలాడే సందేహాలు రాకపోవు.

హౌసర్ ఇలాంటివే మరికొన్ని సన్నివేశాలు వ్యక్తపరచాడు. ఒక ఆస్పత్రిలో ఐదుగురు వ్యక్తులు వివిధ అంగాలు పనిచేయక చనిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఆ అంగాలు ఇచ్చే దాతలు ఉంటే వారు బతుకుతారు. కాని అలాంటివారు లేరు. పక్కనే ఒక ఆరోగ్యవంతుడు కూచుని ఉన్నాడు. అతడిలో ఉన్న అంగాలన్నీ పనిచేస్తున్నాయి కనుక అతడిని చంపేస్తే అతని అంగాలతో ఐదుగురిని బతికించవచ్చు. అలా చేయడం నైతికమేనని అనడానికి ఎవరూ సిద్ధంగా లేరు.

వంతెన మీద లావుపాటి వ్యక్తి ఉన్నప్పుడు అతడిని అతడి అనుమతితోపనిలేకుండా రైలుకట్టపైకి నెట్టడం ఆవిధంగా ఇతరుల ప్రాణాలకు కాపాడటం మంచిదేనా అంటే కాదని నైతిక స్థితి చెబుతున్నది. ఒక లక్ష్యాన్ని సాధించడానికి ఇష్టం లేని మార్గాలు అనుసరించకూడని ఇమాన్యుఏల్ కాంట్ చెప్పాడు. లక్ష్యం ఇతరులను రక్షించలేనప్పటికి అలా చేయరాదన్నాడు. వంతెనమీద ఉన్న లావుపాటి వ్యక్తి రైలుకట్ట మీదకి తోయబడితే ట్రాలీ ఆగిపోతుంది. కానీ కాంట్ చెప్పిన సూత్రాన్ని ఉల్లంఘించినట్లవుతుంది. రైలుకట్టకు పక్కనే ఉన్న వ్యక్తి వలన చనిపోబోయే ఐదుగురు వ్యక్తులను కాపాడటానికి ఉపయోగించుకోలేరు. ట్రాలీని కేవలం పక్కకు తోస్తున్నారు. దురదృష్ట వశాత్తు అక్కడ అతడు ఉన్నాడు. అలాంటి సన్నివేశంలో ట్రాలీని పక్కకు తోయడం సంతృప్తినిచ్చే సమాధానమే. కాంట్ దృష్ట్యా ఇది నైతిక స్థితి అయితే హౌసర్ దృష్ట్యా అది తన పరిణామంలో ఇమిడి ఉన్నది.

మనం ఊహించిన ట్రాలీ వంటి సన్నివేశాలు నైతిక సందిగ్ధావస్థలు మనల్ని చిత్రహింసలు పెడతాయి. హౌసర్ ఇలాంటి అవస్థని ఊహించి ఇద్దరు వ్యక్తుల్ని ప్రవేశపెట్టాడు. నెడ్, ఆస్కార్ వారు రైలుకట్ట పక్కన ఉన్నారు. డెనిస్ సందేహానికి తావులేకుండా ఇక్కడ మెడ్ నొక్కితే ట్రాలీ ఐదుగురిని తప్పించి పక్కదారిన వెళ్ళి ఆ తరవాత ప్రధాన దారిలోకి వస్తుంది. మీట నొక్కినంత మాత్రాన సరిపోదు. ట్రాలీ తిరిగి ప్రధాన దారిలోకి వచ్చినప్పుడు ఐదుగురికి ప్రమాదం సంభవించే పరిస్థితి ఉన్నది. ట్రాలీ వెళ్ళే పక్కదారిలో ట్రాలీని ఆపగల ఒక భారీ వ్యక్తి నుంచొని ఉన్నాడు. అప్పుడు నెడ్ ఏం చేయాలి. ట్రాలీని మళ్ళించాలా లేదా! చాలామంది అలా మళ్ళించరాదంటారు. అలాంటి సన్నివేశంలో నెడ్ డెనిస్‌కు ఉన్న సందేహాలలో తేడా ఏమిటి ? ఇక్కడ కాంట్ సూత్రాన్ని ప్రజలు అన్వయిస్తారు. డెనిస్ అయితే ట్రాలీని తప్పించి ఐదుగురి వైపుకి పోకుండా పక్కనున్న ఒక వ్యక్తి మీదకి పడేటట్లు చేస్తాడు. నెడ్ అయితే ట్రాలీని ఆపడానికి భారీ వ్యక్తిని వినియోగిస్తాడు. ఇదే ప్రధానమైన తేడా అని కాంట్ చెప్పిన రీతిలో చాలా మంది ఆలోచిస్తారు.

ఇలాంటి తేడాలలో ఆస్కార్‌కు వచ్చిన సందేహాన్ని గమనిస్తే మరొక తీరుగా ఉంటుంది. ట్రాలీని ఆపగల బరువైన పదార్థం పక్కదారిలో ఉన్నది. కనుక ట్రాలీని దారి మళ్లించి పంపడంలో ఆస్కార్‌కు ఇబ్బందిలేదు. భారీ వస్తువు ముందు ఒకతను నడుస్తూ ఉన్నాడు. ఆస్కార్ మీట నొక్కితే అతడు చనిపోతాడు. కానీ ట్రాలీని ఆపడానికి ఆస్కార్ అతణ్ణి వాడడంలేదు. హౌసర్ పేర్కొన్న పరిశోధనలలో మీట నొక్కడానికి

ఆస్కార్‌కున్న అనుమతి నెడ్‌కు లేదు. అలాంటప్పుడు మన పరిణామ సంపద దృష్ట్యా నైతిక దృష్టి పనిచేస్తుందని అంతకుమించి దీర్ఘంగా ఆలోచించే అవకాశం లేదని అంటారు.

మానవులు శాస్త్రాలలో లోతుపాతులు పరిశోధించిన హాసన్ అతని సహచరులు నైతిక పరిశోధనలు చేశారు. సెంట్రల్ అమెరికాలో కున అనే ఒక చిన్న తెగ ఉన్నది. వారికి మతం లేదు. ట్రాలీ వంటి ప్రయోగాలను ఊహించేబదులు స్థానికంగా ఉన్న సన్నివేశాన్ని తీసుకుని మొసళ్ళు తిరుగాడుతున్న చెరువుల్ని ఉదారంగా చూపాడు. అలాంటి సన్నివేశాలను కున తెగ వారు తీసుకున్న నైతిక నిర్ణయాలు మిగిలిన ప్రజలు ఎలా తీసుకుంటారో అలాగే ఉన్నాయి.

హాసర్ మత వ్యక్తులకు నాస్తికులకు నైతిక విషయాలలో తేడాలున్నాయా అని గమనించాడు. మతం నుండి గనుక నీరు వస్తుంటే వారి మధ్య తేడాలుండాల్సిందే. కానీ అలాంటిదేమీ కనిపించలేదు. పీటర్ సింగర్ అనే తాత్వికుడితో కలిసి హాసర్ మూడు సందిగ్ధావస్థల పరిశోధనలు చేశాడు. నాస్తికుడి నిర్ణయాలతో మతస్థుల నిర్ణయాలు పోల్చి చూశాడు. ఆ సందిగ్ధావస్థలు ఇలా ఉన్నాయి. 1) డెనిస్ సందిగ్ధావస్థలో 90 శాతం ప్రజలు ట్రాలీని దారి తప్పించడం ఐదుగురిని కాపాడే నిమిత్తం ఒకరిని చంపడం మంచిదేనన్నాడు. 2) ఒక బాలుడు కొలనులో మునిగిపోతున్నాడు. కనుచూపుమేరలో ఎలాంటి సహాయం లేదు. నీవు అతడిని కాపాడవచ్చు. కానీ నీ బట్టలు తడిసిపోతాయి. 97 శాతం నీవతన్ని కాపాడాల్సిందే అన్నారు. (మూడు శాతం మాత్రం మీ పాంట్లు కాపాడు కోవడం అవసరం అనడం ఆశ్చర్యకరం). 3) అంగాల మార్పిడి సందిగ్ధావస్థ చూద్దాం. 97 శాతం చెప్పిందాన్ని బట్టి వేచి ఉన్న ఆరోగ్యవంతుణ్ణి పట్టుకొని చంపేసి అతని అంగాలను చనిపోబోతున్న వ్యక్తులకు ఇచ్చి వారిని కాపాడటం నైతికంగా మంచిది కాదన్నాడు.

ఈ నిర్ణయాలలో నాస్తికులకు మతవాదులకు చెప్పుకోదగిన తేడాలు లేవని హాసన్, సింగర్‌ల అధ్యయనంలో తేలింది. కనుక మనం మంచిగాను చెడుగాను ఉండడానికి దేవుడు అవసరం లేదు. ఇది నా అభిప్రాయం. చాలా మంది నావంటివారి అభిప్రాయం కూడా.

దేవుడు లేకపోతే, మంచిగా ఉండాల్సిన పని ఏమిటి ?

మతవాది ఒకరు ఇలాంటి ప్రశ్న వేసినప్పుడు అతన్ని ఉద్దేశించి ఈ విధంగా చెప్పాలనిపించింది. 'నీవు మంచితనంతో ఉండడానికి దేవుడి నుండి ప్రతిఫలాన్ని ఆశించి లేదా దేవుడి ఆమోదం కోసం, ఎలాంటి శిక్ష పడకుండా ఉండేందుకు ఆలా చేస్తున్నావా ? అది నీతి కాదు. కేవలం రంగు పూసి మెరిసేటట్లు చూపడమే అనిపిస్తుంది. ఆకాశంలో ఎవరో నీవైపు చూస్తుంటే అది దృష్టిలో పెట్టుకుని చేస్తున్నట్లుగా ఉంది. నీ కదలికలన్నీ, నీ ఆలోచనలన్నీ నీ బుర్రలో ఉన్న తీగ ఏదో కదిలించి నడిపిస్తున్నట్లుగా ఉంది.'

ఐన్‌స్టీన్ ఇలా అన్నాడు. 'ప్రజలు శిక్షకు భయపడి, పారితోషికాన్ని ఆశించి మంచితనం చూపితే, అలాంటి వారిని చూసి విచారపడవలసి ఉంటుంది.' మైకెల్ షర్మర్ దీనినే చర్చ కొనసాగనివ్వకుండా ఆపే పద్ధతిగా వహించాడు. (ది సైన్స్ ఆఫ్ గుడ్ అండ్ ఈవిల్) దేవుడు లేకుంటే నీవు దోపిడీలు, హత్యలు, చెరచటం వంటివి చేస్తావని ఒప్పుకుంటే నీవొక అవినీతిపరుడిగా మిగిలిపోతావనమాట. అలాంటప్పుడు నీ చుట్టూ గిరిగీసుకుని గుణపాఠం నేర్పాలన్నమాట. దైవం నీపై కన్నేసి చూడకపోయినా నీవు మంచితనం తోనే మనుగడ సాగించగలననుకుంటే అప్పుడు మంచితనానికి దేవుడు అవసరం లేదనమాట. చాలామంది మతపరమైన వ్యక్తులు తాము మంచితనంతో ఉండడానికి మతమే కారణం అంటారు. వ్యక్తిని వాదిగా చూపే విశ్వాసాలలో పెరిగేవారు ఈ ధోరణి అలవాటు చేసుకున్నారు.

హఠాత్తుగా ప్రపంచంలో దేవుడు లేడనే నమ్మకం అదృశ్యం అయిపోతే మనుష్యులు విచ్చలవిడిగా స్వార్థంతో దయా దాక్షిణ్యాలు లేకుండా మంచితనం కోల్పోయి ప్రవర్తిస్తారని అనుకోవడానికి నా మీద నాకు ఎలాంటి నమ్మకం లేకుండా పోవాలనమాట. డాస్టో విస్కీ రష్యన్ రచయిత ఇలాంటి అభిప్రాయాన్ని ఏర్పరచుకున్నాడని ఇవాన్ కరమజో అనే పాత్ర ద్వారా అలా చెప్పించాడని అంటారు.

ఇవాన్ చూచినదాన్ని బట్టి మననుష్యులలో మానవత్వాన్ని అభిలషించడానికి ఎలాంటి ప్రకృతి నియమము లేదని, ఇప్పటి వరకు ప్రపంచంలో ప్రేమంటూ ఉన్నదంటే అది సహజ నియమము కాదని, మానవుడు అమరత్వాన్ని నమ్మడం వలననే అలా ఉన్నాడని చెప్పారు. ఈ అమరత్వంలో విశ్వాసం పోతే అతడికి ప్రేమించే శక్తి కూడా పోతుంది. జీవితంపట్ల ఉన్న ప్రధాన అంశాలన్నీ నశిస్తాయి. అలాంటప్పుడు అతడి దృష్టిలో ఏదీ అవినీతి కాదు. ఏం చేసినా అనుమతించవచ్చు. ఇది చాలక స్వార్థం నేర ప్రవృత్తి రెచ్చిపోయి అదే అత్యవసరంగా భావించి మానవ స్థితికి అలాంటిదే మూలం అన్నట్లు ప్రవర్తిస్తారు.'

అయితే మనం స్వార్ధంగా నేర ప్రవృత్తితో ప్రవర్తించకుండా ఉండాలంటే దేవుడుగాని మరెవ్వరుగాని మనపై అజమాయిషీ చేయాలా ? నామట్టుకు నాకు అలాంటి అవసరం లేదనిపిస్తుంది. బహుశ మీకు కూడా అవసరం లేదేమో. మనలో విశ్వాసం బలహీన పడడానికి స్టీవెన్ ఫ్లింకర్ ది బ్లాంక్ స్లేట్‌లో చెప్పింది చూద్దాం.

'1960 ప్రాంతాలలో యువకుడిగా కెనడాలో ఉంటూ బకునిం చెప్పిన అరాచక వాద ప్రేమికుడిగా నేను ఉండేవాడిని. నా తల్లిదండ్రుల అభిప్రాయాలలో ప్రభుత్వం వెనుక ఆయుధాలను వదిలేస్తే అంతా నరకమేనని అన్నప్పుడు నేను నవ్వాను. 1969 అక్టోబర్ 17న ఉదయం 8-00గం॥లకు మాంట్రిల్‌లో పోలీసులు సమ్మె చేశారు. ఉదయం 11-20లకల్లా మొదటి బాంకు దోపిడీకి గురయింది. ప్రధాన ప్రాంతంలోని దుకాణాలు దోచుకోవడం వల్ల అన్నిటినీ మూసేసారు. మరికొంత సేపటికి తమకు పోటీ వస్తున్న లిమో కార్లను టాక్సీ డ్రైవర్లు తగలబెట్టారు. ఒక పోలీసు ఆఫీసరును చంపేశారు. హోటళ్ళలో కలహాలు జరిగాయి. ఇంటికి దొంగతనానికి వచ్చిన అతన్ని ఒక డాక్టరు చంపేశాడు. సాయంత్రానికల్లా ఆరు బ్యాంకులు, వంద షాపులు దోచుకోబడగా కార్ల అద్దాలు పగలగొట్టబడగా లక్షలాది డాలర్ల ఆస్తులు ధ్వంసం అయ్యాయి. సైన్యాన్ని పిలిచే లోపు ఇదంతా జరిగిపోయింది. ఈ సంఘటనలలో నా రాజకీయాలన్నీ పటాపంచలయ్యాయి. '

దేవుడు చూడకపోతే జనం మంచితనంతోనే ఉంటారని పాల్యానా భావించినట్లు మేము అనుకుంటున్నాం. కానీ వాన్‌ట్రింగ్‌లో అత్యధిక జనాభా దేవుని నమ్మినవారే. పోలీసులు లేనప్పుడు దైవం అంటే భయం ఉన్న ఈ నమ్మకస్తుడు ఎందుకు నిగ్రహించుకోలేదు. దేవుని నమ్మినంత మాత్రన మంచి జరగదనడానికి వాన్‌ట్రింగ్ సమస్య ఉదాహరణ కాదా. ప్రజలు మతం కావాలి అన్నప్పుడు వాస్తవంగా వారికి కావలసింది పోలీసులే అని హెచ్ మెన్‌కెల్ స్పష్టపరచాడు. వాన్‌ట్రింగ్‌లో పోలీసులు వైదొలగగానే అందరూ చెడ్డ ప్రవర్తించలేదు. నమ్మకం లేనివారి కంటే మత విశ్వాసపరులు దోపిడీలో విధ్వంసంలో ఏమేరకు పాల్పడినారనేది లెక్కలు తీస్తే ఆసక్తికరంగా ఉంటుంది. నాస్తికులలో జైలుపాలయినవారు చాలా స్వల్పంగా ఉన్నారు. నాస్తికత్వం నీతిని పెంచుతుందని నేనడంలేదు. కాని మానవాదం మాత్రం నాస్తికత్వానికి తోడై నీతిని బాగా పెంచుతుంది. నాస్తికత్వంలో ఉన్నత విద్య వివేచన నేర ప్రవృత్తిని తగ్గిస్తుంది. మత దృష్టి నీతిని పెంచుతుందనే సాక్ష్యాధారాలేమీ లేవు. ఇలాంటి విషయాలలో నిర్ధారణగా చెప్పడానికి వీలులేదు కూడా శాంహేరిస్ స్పష్టంగా ఇలా చెప్పాడు. 'అమెరికాలో రాజకీయ పార్టీ అనుబంధం వలన మతాన్ని స్పష్టంగా చెప్పలేం కాని కొన్ని రాష్ట్రాలు మితవాద క్రైస్తవుల ప్రాబల్యంతో రాజకీయ ప్రభావాన్ని చూపుతాయన్నమాట వాస్తవం. క్రైస్తవ మితవాదానికి సామాజిక ఆరోగ్య విషయానికి సంబంధం ఉంటే ఈ మితవాద రాష్ట్రాలలో దాని ఫలితం కనబడాలి. కాని అలా కనిపించడంలేదు. హింసాత్మక నేరాలు అతి తక్కువగా జరుగుతున్న 25 నగరాలలో 62 శాతం డెమోక్రాట్ రాష్ట్రాలకు చెందినవి. 38 శాతం రిపబ్లికన్‌లకు చెందినవి. అతి ప్రమాదకరమైన నగరాలుగా ఉన్న 25 పట్టణాలలో డెబ్బయి ఆరుశాతం క్రైస్తవ ప్రభావిత రాష్ట్రాలు కాగా 24 శాతం మాత్రమే డెమోక్రాట్ రాష్ట్రాలుగా ఉన్నాయి. క్రైస్తవ పవిత్ర రాష్ట్రంగా భావిస్తున్న టెక్సాస్‌లో అతి ప్రమాదకరమైన మూడు నగరాలున్నాయి. దొంగతనాలు జరుగుతున్న 12 రాష్ట్రాలలో క్రైస్తవ ప్రభావిత రాష్ట్రాలే ఉన్నాయి. 29 రాష్ట్రాలలో చోరీలు అత్యధికంగా క్రైస్తవ ప్రభావిత రాష్ట్రాలుగా ఉన్నాయి.' క్రమబద్ధంగా పరిశోధనలు చేస్తే ఇలాంట సమాచారం లభిస్తుంది. డానడనెట్ తన బ్రేకింగ్ ది స్పెల్‌లో హారిస్ పుస్తకాన్ని దృషిలో పెట్టుకుని స్థూలంగా ఇలా వ్యాఖ్యానించాడు.

'మత పరమైన వారిలో నైతిక ధర్మం ఎక్కుగా ఉంటున్నది చెప్పేవాటికి విరుద్ధంగా ఫలితాలు చూపుతున్నాయి. మత సంస్థలు వాటిని కాదనడానికి పరిశోధనలు చేస్తూ ఉన్నారు. నీతి ప్రవక్తలకు మతానికి సంబంధం ఉంటే అది కనుక్కోవచ్చు. అలాంటి సంబంధాన్ని శాస్త్రీయంగా రుజువు చేయాలని మత సంస్థలు ఆతృత చెందుతున్నాయి. (తాను నమ్మిన వాటిలో ఏదైనా వైజ్ఞానిక మద్దతు ఉంటే సైన్స్ యొక్క పరిశోధనా బలాన్ని వారంగీకరిస్తున్నారు.) మతానికి నీతి సంబంధం లేదని రుజువులు బయట పడుతుంటే వారిపై అనుమానాలు పెరిగిపోతున్నాయి.'

ఆలోచనాపరులు చెప్పేదేమంటే పోలీసులు లేకుండా నీతి ఉంటే అది సరైన రీతిగా అక్కరకు వస్తున్నది. పోలీసులు కనిపించకుండా పోవడానికి లేదా దేవుడు చూడటం లేదని అనగానే కొందరు మనుషుల్లో తప్పుడు నీతి బయటకు వస్తున్నది. దేవుడు లేకుంటే మంచితనం దేనికి అనే ప్రశ్న నిరాశా వాదాన్ని చూపవచ్చు. (హెచ్‌మెన్‌కెన్ చిత్త శుద్ధిని అంతర్వాణిగా పేర్కొంటూ ఎవరో మనల్ని తిలకిస్తున్నారు అనే హెచ్చరిక ఇందులో ఉన్నదన్నాడు). మత ఆలోచనా పరుడు నీతికి సంబంధించిన వ్యాఖ్యానం ఇలా చేసే అవాకాశం ఉన్నది. ' నీవు దేవుని నమ్మకపోతే, నీతికి ప్రమాణం

లేదనుకుంటావు. ప్రపంచంలో నీవు మంచిగా ఉండదలచుకున్నా ఏది మంచి ఏది చెడు అని ఎలా నిర్ధారిస్తావు. ఇందుకు ప్రమాణం చేకూర్చేది మతమే. మతం లేనప్పుడు నీవే నిర్ధారించుకోవలసి ఉంటుంది. అంటే ఎలాంటి ప్రమాణం లేకుండా గాలిలో మిగిలిపోయే స్థితి నుండి ఏదో పట్టుకు వేలాడాలి. ఒకవేళ నీతి అనేది ఎంపిక చేసుకోగలిగితే హిట్లర్ సయితం జన్యు రీత్యా తన ప్రమాణాన్ని తను నిర్ధారించుకున్నట్లే. నాస్తికుడు భిన్న ప్రమాణాల ద్వారా వ్యక్తిగమైన నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. క్రైస్తవులు యూదులు, ముస్లిములు అన్ని కాలాలలో అన్ని చోట్ల పాపానికి ఒక ప్రమాణం ఉంటుందని తేల్చి చెబుతారు. ఆ దృష్ట్యా హిట్లర్ పాపాత్ముడంటారు.

నీతిగా ఉండటానికి దేవుడు అవసరం అయితే దేవుని ఉనికి అంత మాత్రంగా నిర్ధారణ చెయ్యలేం. దేవుడు అవసరం అని అనలేం. సమస్య అది కాదు. మంచి చేయడానికి దేవునిపైన ఆధారపడాలని మత వాది అంటున్నాడు. మంచి చేయాలనే ఉద్దేశ్యం దేవునితో నిమిత్తం లేకుండా వస్తే ఏది మంచో నిర్ధారించడానికి ప్రమాణం లేదంటున్నాడు. మంచికి మనమే నిర్వచనం ఇచ్చుకుని తదనుగుణంగా ప్రవర్తించవచ్చు. మతం పైనే ఆధారపడిన నీతి సూత్రాలు తిరుగులేనివిగా ఉంటాయి. మంచి మంచే. చెడు చెడే. ఎవరో బాధపడుతుంటే దానిని బట్టి విషయ నిర్ణయం జరగదు. అక్కడ కూడా మంచి ఏదో మతమే నిర్ణయించాలి.

కాంట్ వంటి తాత్వికులు మతేతర ఆధారాలతో కేవల నీతి సూత్రాలను రాబట్టారు ఆనాడు అతడు మత పరమైన వ్యక్తి అయినా కాంట్ నీతిని దైవం కోసం కాక మా విధిగా పేర్కొన్నాడు. మనం చేసేవి విశ్వవ్యాప్తమైన నియమం కానక్కరలేదన్నాడు. అబద్ధాలు చెప్పేటప్పుడు ఈ ఉదాహరణ పనిచేస్తుంది. ప్రజలు కొందరు అలవటుగా అదే మంచనుకొని నీతి అనుకొన అబద్ధాలు చెప్పారనుకోండి అలాటి చోట అబద్ధాలకు అర్ధం ఉండదు. నీతి సూత్రంలో అందరూ పాటించాలనే పద్ధతి ఉంటు అబద్ధాలు ఆడటం నీతి సూత్రం కాజాలదు. అర్ధ రాహిత్యత ఇందులో విఫలం అవుతుంది. జీవిత నియమంలో అబద్ధం అస్థిరత్వానికి దారి తీస్తుంద. స్వార్ధం, పరాన్న భుక్కులుగా ఉండటం నాకు ఉపయోగపడవచ్చు. వ్యక్తిగతం సంతృప్తిని ఇవ్వవచ్చు. కాని ప్రతివారూ అదే నీతి సూత్రంగా అనుసరించరాదు. (ఏ. సి. గ్రేడింద్ కాంట్ ఆనాడు మత పద్ధతులను అనుసరించగా వాస్తవానికి అతడు నాస్తికుడని రాశాడు. న్యూ హ్యూమనిస్ట్ జులై-ఆగస్ట్ 2006).

కాంట్ చెప్పే విషయం వాస్తవానికి కొన్ని సందర్భాలలో అక్కరకు వచ్చినా దీనిని నీతికి విస్తరించడం ఎలాగో చెప్పజాలం. కాంట్ సంగతి అలా ఉంచి కేవల నీతి సూత్రాలు మతం వల్లే వచ్చాయని అనవచ్చు. చనిపోబోతున్న ఒక రోగి కొడుకుకున్న బాధలు నివారించకపోవడం తప్పుకాదా ? పిండాన్ని చంపడం అన్ని సమయాల్లోనూ తప్పేనా అలా అని నమ్మేవారున్నారు అందుకు కేవల ఆధారిత పత్రాలు ఉన్నాయి. వారలు ఎలాంటి వాదన వినిపించుకోరు. విభేదిస్తే కాల్చేయమంటారు. అమెరికాలో ఘంటాస్రావం చేసే చికిత్సాలయాలలో కొందరు డాక్టర్లను ఇలా చేయమంటున్నారు. అయితే నీతి తిరుగులేని కేవల సూత్రం కాదు.

నైతిక తాత్వికుడు మంచి చెడులను ఆలోచించేడప్పుడు వృత్తిపరంగానే చూస్తాడు. రాబర్ట్ హిండే చెప్పినట్లు నైతిక సూత్రాలు హేతుబద్ధంగా కాకపోయినా వాటిని వివేచనాత్మకంగా సమర్ధించాలి. ఈ విషయంలో భిన్న వర్గీకరణలో ఉన్నాయి. కాంట్ ఒక వర్గానికి బెంథామ్ మరో వర్గానికి చెందినవారుగా ఈ విషయాలను వర్గీకరించారు. నిబంధనలకు ఒడంబడి ఉండడం అనేది ఒక నమ్మకంగా డియోంటాలజీ పేర్కొన్నది. కట్టుబడి ఉండే విధి అని దీని అర్థం. ఇది కేవలం నైతిక సూత్రం కాదు. కేవల వాదులు మంచి చెడులోని ఫలితాలకు సంబంధంలేని రీతులున్నాయంటారు. ఇందుకు భిన్నంగా ఫలితాలను బట్టి నీతి చర్యలను నిర్ధారించాలని అనే వారున్నారు. బెంథామ్ చెప్పిన ఉపయుక్తం వాదం ఇలాంటిదే జేమ్స్ మిల్ జాన్ స్టూవర్ట్ మిల్ దీనినే అనుసరించాడు. నీతికి శాసనాలకు పునాది ఏమంటే అత్యధిక సంఖ్యాకుల అత్యధికంగా ఇచ్చే ఆనందమే అన్నాడు.

మతం నుండి కేవలం వాదం రాలేదు. కానీ మతేతరంగా కేవలం నీతి సూత్రాలు సమర్ధించడం కష్టం. యుద్ధ సమయంలో దేశభక్తిని ఇలాగే ముందుకు తీసుకువస్తారు. స్పానిష్ సినీ డైరెక్టర్ లూయీ బూనూన్ చెబుతూ, దేవుడు దేశం తిరుగులేని జట్టుగా అన్ని అణచివేతలను రక్తపాతాన్ని రికార్డు ఛేదించేదిగా కలసి ఉంటున్నాయన్నాడు. సైన్యాన్ని చేర్చుకునేటప్పుడు దేశభక్తి ఎక్కువగా ప్రయోగిస్తానన్నాడు. మొదటి ప్రపంచ యుద్ధంలో స్త్రీలు తెల్లని ఈకలను యూనీఫాంలో లేని యువకులకు అందించేవారు. సైన్యంలోకి రమ్మని వారి ఉద్దేశ్య. దేశభక్తి తిరుగులేని ధర్మంగా భావించి చిత్తం చెప్పినట్లు యుద్ధాన్ని నిరసించేవారిని ఛీత్కరించేవారు, మంచైనా చెడైనా నా దేశం ముఖ్యం అనేది మూల సూత్రం. రాజకీయ వాదులు చెప్పిన శత్రువులను చంపడమే సైనికుల

పని. యుద్ధంలోకి పోయిన తరువాత తిరుగులేని దేశ భక్తి ప్రదర్శించాలి. మతం వేరుగా అంతటి శక్తిగలది మరొకటి లేదు. ఏ సైనికుడయినా తన నీతి నియమాలను అనుసరించి యుద్ధంలో పాటిస్తే ఉన్నత దశకు పోవాలని అనుకోకుండా ఉంటే అతని గతి కోర్టుమార్షల్‌కు దారితీసి చివరకు ఆహుతి అయ్యే స్థితికి వస్తుంది.

దేవుడు లేకుండా నీతి నిరంకుశంగానూ సాపేక్షికంగానూ మారుతుందని మతాలవారంటారు. పవిత్ర మత గ్రంథాలు కేవలం నీతి సూత్రాలను చెప్పాయి. సమర్థించడానికి వీలులేని పెత్తందారీ వ్యాఖ్యానాలు చేశాయి. పవిత్ర గ్రంథాలను అంటిపెట్టుకునేవారు చారిత్రక గ్రంథాలవరకు అన్వేషణ చెయ్యరు. పవిత్ర గ్రంథాలు ప్రధానంగా నీతిని రాబట్టినవారు ఆచరణలో వాటిని పాటించడం లేదు. ఆలోచిస్తే ఈ విషయాన్ని వారే ఒప్పుకుంటారు.

## 7. పవిత్ర గ్రంథం
## మారుతున్న నైతికత

*రాజకీయాలు వినడంలో హతమారిస్తే మతాలు లక్షలలో చంపేశాయి.*

-- సియాన్ ఓ కేసి

పవిత్ర గ్రంథాలు అటు నీతికి ఇటు జీవన ప్రమాణానికి ఆధారమయ్యే రెండు రీతులున్నాయి. ఒకటి ప్రత్యక్షంగా నిర్దేశించేవి. ఉదాహరణకు బైబిల్ పది ఆజ్ఞలు పేర్కొనవచ్చు. అమెరికాలో దీనికి సంబంధించి సాంస్కృతిక పోరాటం జరుగుతున్నది. రెండవది ఆదర్శం. దేవుడు లేదా బైబిల్ లోని మరొక పాత్ర నమూనాగా స్వీకరించే పద్ధతి ఇందులో ఉంది. ఈ రెండు మార్గాలు మత పరంగా అనుసరిస్తే నీతి విధానాన్ని ప్రోత్సహిస్తుంది. ఆధునిక నాగరికులెవరైనా వారు మతానికి చెందినా చెందక పోయినా ఈ పవిత్ర గ్రంథాలలోని సూత్రాలు అసహ్యమైనవిగా భావిస్తారు.

బైబిల్ ఒక క్రమపద్ధతిలో ఉన్న దోషం కాదు. అడ్డదిడ్డంగా రాసిన గ్రంథం. పరస్పర సంబంధం లేకుండా మార్పులు చేసుకుంటూ వక్రీకరిస్తూ అనువాదాలు చేస్తూ పేరు లేని రచయితలెందరో రాస్తూ పరిష్కరిస్తూ శతాబ్దాలుగా ఇలా చేసినవారెవరో తెలియకుండా వ్యవహారం నడిచింది. (లేన్ ఫాక్స్, 1992; బెర్లిన్ బ్లాక్, 2005). బైబిల్ వింతగా ఉండడానికి ఇదే కారణం. అయినా మత మౌఢ్యులు దీనినే నీతికీ, జీవన విధానానికి ఆధారం అంటారు. బైబిల్ ఆధారంగా నీతిని పాటించాలనేవారు బహుశ బైబిల్ చదవలేదు అనుకోవాలి. లేదా చదివినా అర్థం చేసుకోలేదు అనుకోవాలి. ఇదే విషయాన్ని ది సిన్స్ ఆఫ్ స్క్రిప్చర్‌లో బిషప్ జాన్ షల్బీ స్పాంగ్ అన్నారు. ఇతడు ఉదార భావాలు గల బిషప్ క్రైస్తవుల పేరిట చెలామణి అయ్యేవారికంటే ఇతడు చాలా ముందుకు వెళ్ళాడు. ఇలాంటి వ్యక్తే ఇంగ్లండ్‌లో రిచర్డ్ హొరోవే ఎలిన్ బరో బిషప్‌గా ఉన్నారు. తనను కోరుకుంటున్న బిషప్‌గా ఆయన చిత్రించుకున్నాడు. అతనితో ... చర్చిలో పాల్గొన్నప్పుడు చాలా ఆసక్తికరమైనదిగా, ఉత్తేజకరమైనదిగా అనిపించింది. (మూరెల్ గ్రే అనే స్కాటిష్ జర్నలిస్టు మా మధ్య జరిగిన చర్చలు చక్కగా రాశాడు. -- గ్లాస్‌బో హెరాల్డ్. గాటియన్ పద్ధతిలో రిచర్డ్ పుస్తకం సమీక్ష కూడా వచ్చింది. 2003 ఫిబ్రవరి 15)

### బైబిల్ పూర్వ నిబంధన

ఆది కాండం (జెనెసిస్)లో నోవా కథలు మొదలెడితే అది బాబిలోనియా గాథల నుండి స్వీకరించినట్లు అంతకుముందు అనేక సంస్కృతులలో ఇలాంటి మిథ్యా పూరిత కథలు ఉన్నట్లు తెలుస్తుంది. జంతువులు జంటలుగా ఊళ్ళలో ప్రవేశించడం ఆకర్షణీయంగా ఉంటుంది. కానీ నోవా కథలోని నీతి మాత్రం దారుణం. దేవుడు మానవులపట్ల క్రూర దృష్టితో అందరినీ పిల్లలతో సహా జంతువులను మినహాయించకుండా నీటిలో ముంచేశాడు. ఒక కుటుంబానికే మినహాయింపు ఇచ్చాడు.

ఆది కాండం (జెనెసిస్)ను యథాతథంగా స్వీకరించరాదని చికాకు పడిన మతవాదులంటారు. నేను చెప్పదలచుకున్నది అదే. మనం పవిత్ర గ్రంథాలలో ఏది నమ్మాలో, స్వీకరించి కొన్నిటిని సంకేతాలుగా ఉపమానాలుగా వదిలేస్తున్నాం. ఇది వ్యక్తిగత నిర్ణయాలుగా కనిపిస్తున్నది. నాస్తికులు వ్యక్తిగత నిర్ణయాన్ని బట్టి నీతి సూత్రాలను పాటిస్తారు. ఇందుకు కేవలం నిర్ధారిత మూలం ఉండదు. అలాంటప్పుడు మతవాదులు కూడా అదే ధోరణిని అనుసరిస్తున్నారా ?

కొంత వరకు పెంపొందిన మతవాదులు సదుద్దేశాలతో పోతున్నా, చాలామంది పవిత్ర గ్రంథాలను అందులో నోవా వంటి కథలను యథాతథంగా నమ్ముతున్నారు. గ్యాలప్ అంచనా ప్రకారం అమెరికా ఓటరులోను 50 శాతం అలా నమ్మేవారున్నారు. మానవుల పాపాలవలనే 2004లో జరిగిన సునామీ సంఘటన సంభవించిందని

ఆసియాలో పవిత్ర మతగ్రంథకర్తలు అన్నారు. (అమెరికాలో క్రైస్తవ పురోహితులు కత్రినా అనే తుఫాను భీభత్సాన్ని ఈ విధంగానే మానవ పాపానికి అంటగట్టి ప్రార్ధనలు చేశారు.) నోవా కథలో మునిగి తేలే నమ్మకస్తులు, బైబిల్ తప్ప మరొకటి తెలియనివారు ఇలా మౌఢ్యులుగా ఉండటంలో ఆశ్చర్యం లేదు. ప్రకృతి సంఘటనలకు మానవుల వ్యవహారాలను అంటగట్టడం పాపపరిహారార్థం ఏదో చెల్లించాలనడం. వారు మతపరంగా నేర్చుకున్న పద్ధతుల వలనే వచ్చింది. టెక్టానిక్ ప్లేట్లు భూగర్భంలో కదలినందువల్ల సునామీవంటి ఉపద్రవాలు వస్తాయని వారు అనుకోరు. మానవుడికి విపరీతమైన ప్రాధాన్యత ఇచ్చుకొని భూకంపాలు కూడా మానవుల వల్లనే వచ్చాయని ఇందుకు దైవం మూలకారణం అని భావిస్తారే తప్ప మరొక విధంగా కాదు. సృష్టి శాశ్వతత్వం ఉన్న దేవుడు ఇలాంటి స్వల్ప మానవ కృత్యాలకు ఎందుకు పాల్పడతాడనేది ప్రశ్నించాలి. మన పాపాలు విశ్వాన్ని ప్రభావితం చేసే ప్రాధాన్యత సంతరించుకోవడం అతిశయోక్తికి పరాకాష్ఠ.

మైకెల్ బ్రే అమెరికాలో గర్భస్రావం కూడదంటున్న ప్రచారకులు. అతడితో టెలివిజన్ ఇంటర్వ్యూ చేశారు. ఎవరి జీవితాన్ని ప్రభావితం చేయము. పురుషాయుత లైంగిక సంబంధాన్ని ఒక వ్యక్తిగత లైంగిక విధానంగా చూడకుండా క్రైస్తవులు ఎందుకు అభ్యంతర పెడుతున్నారని అడిగాను. అతడు సమాధానంలో స్వీయ సమర్ధనలో పడ్డాడు. దేవుడు ప్రకృతి వైపరీత్యంతో పాపాత్ములను శిక్షించదలచినప్పుడు అందులో అమాయకులు కూడా బలి అవుతారన్నాడు. 2005లో న్యూ ఆర్లియన్స్ రాష్ట్రంలో కత్రినా తుఫాను వలన ఘోర విపత్తు సంభవించింది. పేట్ రాబర్ట్ సన్ ఇందుకు కారణంగా న్యూ ఆర్లియన్స్‌లో నివసిస్తున్న ఒక హాస్య నటి స్వలింగ సంపర్కంలో ఉండటమే అన్నాడు. పేట్ రాబర్ట్ సన్ అమెరికాలో ఒకప్పుడు అధ్యక్షపదవికి పోటీ చేశాడు. టెవిజన్ మత ప్రచారంలో కూడా (ఈ కథలు ఎంతవరకు నిజమో తెలియదు. రాబర్ట్ సన్ లాంటివారు కత్రినా తుఫాను ఉపద్రవాలపై ఇలాంటి వింత వ్యాఖ్యానాలు చేయడం జరుగుతూనే ఉంది. రాబర్ట్ సన్ లోగడ ఫ్లోరిడా రాష్ట్రంలోని .... జరిగిన గే పురుషుల ఊరేగింపుపై వ్యాఖ్యానిస్తూ మీకు తుఫాను తీవ్రంగా తాకుతాయని మీ స్థానంలో నేనుంటే దేవుళ్ళు ఉద్దేశించి పతాకాలు ప్రదర్శించనని అన్నాడు.) పాపాత్ముల పట్ల దేవుడు సర్వ శక్తివంతుడుగా ఏ గుండెపోటునో తెప్పిస్తే తప్ప ఇలాంటి తుఫాను ఉపద్రవాలతో యావత్ నగరాన్ని తుడిచేస్తాడని ఊహించలేదు.

2005 నవంబరులో పెన్సిల్‌వేరియా రాష్ట్రంలోని డోవా పౌరులు తెలివైన పథకానికి వ్యతిరేకంగా స్థానిక పాఠశాలలో మూర్ఖ మతవాదులకు భిన్నంగా ఓటు వేశారు. ఇది తెలిసిన పేట్ రాబర్ట్‌సన్ ప్రజాస్వామ్య బద్ధంగా మూర్ఖ మతవాదులు ఓడిపోయారని తెలిసి కూడా డోవర్ పౌరులకు హెచ్చరిక చేశాడు.

'డోవా ప్రాంతంలో ఏదైనా ఉపద్రవం వస్తే దేవుడిని తలుచుకోవద్దు. మీరు దేవుడిని నిరాకరించారు. కనుక మీ సమస్యలకు దేవుడు సహాయపడాలనుకోవడం సరికాదు. మీ నగరం నుండి దేవుడిని బయటికి పంపించేశారు. మీరు సాధించినా ప్రయోజనం లేదు. ఎందుకంటే దేవుడు అక్కడ లేడు గనక.' (బిబిసిలో పేట్ రాబర్ట్ సన్ మాటల్ని ప్రసారం చేశారు.)

నేడు అమెరికాలో అధికారాన్ని చెలాయిస్తున్న వ్యక్తులకు పేట్ రాబర్ట్ సన్ వంటి హాస్య పూరిత భావాలు లేకపోతే మంచిదే.

బైబిల్‌లో సోడోమ్, గొమోరా నగరాలను నాశనం చేయడం గమనిస్తే నోవా కథవలె ఉంటుంది. అందులో లాట్ అనే వ్యక్తి కుటుంబం ఒకటే కాపాడబడుతుంది. అతడిని హెచ్చరించడానికి ఇరువురు దేవదూతలు వచ్చి నగరం వదలి పోకుండా లాట్ వారిని తన ఇంట్లోకి పిలిచి ఆదరిస్తాడు. సొడోమ్ నగరవాసులు లాట్ ఇంటికి వచ్చి ఆ ఇరువురు దేవతలని తమకు అప్పగించమని వారితో లైంగిక సంపర్కం చేస్తానని అన్నారు. (ఆది కాండం 19:5)

ఇది చాలా విచిత్రమైన విషయంగా తోస్తున్నది. కానీ తన ఒక్కడినే సత్పురుషుడిగా దేవుడు ఎంపిక చేసి ఇరువురు పురుష దేవతలను పంపినపుడు లాట్ ధైర్యంగా పౌరులకు వ్యతిరేకంగా నిలిచాడు. కానీ అతడి దిగజారు తనం వెంటనే బయటపడింది. పౌరుల నుద్దేశించి 'అంత హీనంగా ప్రవర్తించవద్దని తన ఇరువురు కుమార్తెలను వారికి అప్పగిస్తానని ఇష్టం వచ్చినట్లు తెలుసుకొమని, ఇరువురు పురుషదేవతల జోలికి మాత్రం రావద్దని ప్రాధేయ పడ్డాడు. (జెనెసిస్ 19:7-8).

మత సంస్కృతిలో స్త్రీల పట్ల ఎటువంటి గౌరవాన్ని చూపుతున్నారో ఇక్కడ బయటపడింది. లాట్ ఆవిధంగా తన కుమార్తెలను తాకట్టు పెట్టడానికి సిద్ధపడినప్పుడు పురుష దేవతలు పౌరులందరిని అంధులుగా చేశారు. లాట్‌ను మాత్రం తక్షణమే అతడి కుటుంబం, పశువులతో నగరం వదలి వెళ్ళిపొమ్మన్నారు. లాట్ భార్య ఒక్కతే తప్పు చేసినందున శిలగా మారిపోయింది. నగరం వదలి పారిపోయేటప్పుడు వెనక్కు తిరిగి

చూడవద్దని దేవుడు ఆదేశిస్తే ఆమె చూచింది. దాని ఫలితమే శిలగా మారడం.

లాట్ కుమార్తెలు ఈ కథలో తండ్రితోపాటు ఒక కొండ గుహలో నివసిస్తారు. వారికి పురుష సాంగత్యం లేదు. అందువల్ల తండ్రిని తప్ప తాగించి అతడితో సంభోగించారు. పెద్ద కుమార్తె ఎప్పుడు తండ్రితో సంభోగించిందో అతడికి తెలియదు. మర్నాడు చిన్న కుమార్తె అదే విధంగా చేసింది. అప్పుడు తండ్రికి ఏం చేసింది తెలియదు. (ఆదికాండం 19:31-6). బైబిల్‌లో ఈ కథ నీతివంతం అనుకుంటే దేవుడి పట్ల అతని నిర్ణయాలపట్ల సానుభూతి చూపడం తప్ప మనం చేయగలిగింది ఏమీలేదు.

లాట్ కథనం వంటిది ఆదికాండంలో జడ్జస్ (న్యాయాధిపతులు) అధ్యాయంలో ఉన్నది. ఒక పురోహితుడు తన ఇష్ట సఖి జిబాతో పయనిస్తుంటాడు. ఒకరాత్రి ఒక వృద్ధుని ఇంట్లో వారు దొరుకుతారు. అర్ధరాత్రి ఊళ్ళో వాళ్ళు వచ్చి పురోహితుని తనకు అప్పచెప్పమని అతనితో లైంగిక సంబంధం చేస్తామని అంటారు. అందుకు ఆ వృద్ధుడు అతిధిగా వచ్చిన వ్యక్తిని అప్పగించనని కావాలంటే తన కుమార్తెను తీసుకోమని చెబుతాడు. (న్యాయాధిపతులు19:23-4). పురుషుణ్ణి కాపాడుతూ స్త్రీలను ఎలాగైనా చెరచండి అభ్యంతరం లేదనడం ఇందులో స్పష్టంగా కనిపించింది.

పురోహితుడి ఇష్ట సఖిని కూడా జనానికి అప్పగిస్తారు. వారు ఆ రాత్రంతా ఆమెను చెరుస్తారు. ఉదయం వదిలేస్తారు. ఆమె వాకిలి దగ్గర పడిపోయి ఉంటుంది. (న్యాయాధిపతులు 19:25-6) పురోహితుడామెను చూసి వెళ్ళిపోదాం రమ్మంటాడు. కాని అప్పటికే ఆమె చనిపోయింది. అప్పుడతడు కత్తి తీసుకొని ఆవిడ శరీరాన్ని 12 ముక్కలుగా కోసి ఇజ్రాయెల్ తీర ప్రాంతానికి పంపిస్తాడు. (న్యాయాధిపతులు 19:29). బైబిల్‌లో ఉన్న ఈ కథ పొరపాటున పవిత్ర గ్రంథంలో చోటు చేసుకున్నదా అని ఆశ్చర్యపడక మానరు.

లాట్‌మామ అబ్రహాం మూడు ఏకేశ్వర మతాలకు పితామహుడు అదర్శ ప్రాయుడుగా అతడు పురుషాధిక్యతతో దేవుడికంటే కొంచెం కిందిస్థాయిలో ఉంటాడు. అతడిని అనుసరించాలని ఏ నైతిక వాది అయినా అనుకుంటారా? అబ్రహాం తన సుదీర్ఘ జీవితంలో ఒకసారి భార్య సేరాతో సహా ఈజిప్టుకు వెడతాడు. తన అందమైన భార్య వెంట ఉండగా ఆమెకు తనకు ప్రమాదకరమని ఈజిప్టు వాసులు ఊరుకోరని గ్రహించాడు. అందువలన భార్యను సోదరిగా పరిచయం చేస్తాడు. పెరోవా అంత:పురానికి ఆమెను తీసుకెళ్ళి ఉత్తరోత్తర చాలా సంపన్నుడవుతాడు. ఇందుకు ఆగ్రహించిన దేవుడు పెరోవాను అతడి ఇంటిని ప్లేగు వ్యాధి వ్యాపించేటట్లు చేస్తాడు. (అబ్రహాం ఎందుకు చేయడో అర్థం కాదు) పెరోవా బాధితుడుగా తనకు సేరా విషయం ఎందుకు ఎదురు చెప్పలేదని అబ్రహాంను అడుగుతాడు. తరవాత సెరాను అబ్రహాంకు అప్పగించి ఇద్దరినీ ఈజిప్టు నుండి వెళ్ళగొడతాడు. (న్యాయాధిపతులు 18-19) తరువాత కూడా ఆ దంపతులు జెరార్ రాజుదగ్గరకి వెళతారు. అతడి పేరు అభిమేలక్. సేరాను పెళ్ళి చేసుకోమని అతడిని అబ్రహాం అడుగుతాడు. ఆవిడ తన సోదరి అని చెబుతాడు. (న్యాయాధిపతులు 20:2-5) ఆ రాజు కూడా అబ్రహాంపై ఆగ్రహిస్తాడు. ఈ సన్నివేశాలు పవిత్ర గ్రంథంలో నమ్మదగినవేనా ?

ఐజెక్ తన కుమారుడిని బలి ఇవ్వడానికి సిద్ధపడిన కథను పోల్చితే అబ్రహాం కథలు వేలలో అయిపోతాయి. (ముస్లింల పవిత్ర గ్రంథంలో కూడా అబ్రహాం మరొక కుమారుడు ఇస్మాయిల్ ఇలాగే బలి ఇవ్వడానికి సిద్ధమవుతాడు. పుత్రుడి కోసం అలాంటి త్యాగం చేయమని అబ్రహాంను దేవుడు ఆదేశిస్తాడు. అబ్రహాం పీఠం కట్టి చితి వెలిగించి దానిపై కుమారుడు ఐజాక్‌ను నిలబెడతాడు. చంపడానికి కత్తి తీస్తాడు. చివరి నిమిషంలో ఒక దేవదూత జోక్యం చేసుకుని దేవుడు అబ్రహాంను పురికొల్పాడని అతడి విశ్వాసాన్ని పరీక్షించాడని కనుక అదంతా తేలికగా తీసుకోమని అంటాడు. ఆ సన్నివేశంలో మానసిక భయానక స్థితి ఉండి ఆ పిల్లవాడు ఎలా తేరుకుంటాడోనని నైతిక వాది నేడు ఆశ్చర్యపడక మానడు. పిల్లల పట్ల ఇది ఘోరమైన ప్రచారం అని నైతిక వాదులు భావిస్తారు. జర్మనీలో యూదుల్ని చంపడానికి నూరంబర్గ్ విచారణలవలె ఇది కూడా ఉంటుంది. కేవలం నేను ఉత్తరువులను పాటిస్తున్నాను అని చంపేవాడు అంటాడు. మూడు ఏకేశ్వర మతాలలో మౌలికమైన ఈ మిథ్యా గాథలు అలా ఉన్నాయి.

నేటి మతవాదులు అబ్రహాం కొడుకును బలి ఇచ్చే కథను యథాతథంగా తీసుకోరాదంటారు. కాని నేటికీ చాలామంది ఈ కథను వాస్తవంగానే స్వీకరిస్తున్నారు. అమెరికాలో ఇస్లాం ప్రపంచంలో రాజకీయాధికారాన్ని చెలాయిస్తున్నవారు ఈ నమ్మకాలతో ఉన్నారు. ఒకవేళ ఇది వాస్తవం కాకుంటే దానిని ఎలా స్వీకరించాలి. ఉపమానంగానా అయితే దేనికి ఉపమానం ? అందులో ఘనంగా చెప్పుకోదగినది ఏమీలేదు. ఏమైనా నీతి పాఠం ఉన్నదా ? ఆ కథ నుండే రాబట్టే నీతి ఏమిటి ? నేను చెప్పదలచిందల్లా పవిత్ర గ్రంథాల నుండి రాబట్టే నీతి ఏమీ లేదని ఒకవేళ ఏదైనా ఉంటే అసహ్యకరమైన వాటిని పక్కన పెట్టి, కొంచెం బాగున్నవాటిని ఎంపిక చేసే పద్ధతులూ ఉన్నాయి. అలాంటప్పుడు నీతి నిర్ణయానికి కొలమానం ఏమిటో తేల్చాలి.

ఆ కొలమానం పవిత్ర గ్రంథాల నుండి రాబట్టేది కాదు. మతం ఉన్నా లేకున్నా నైతిక ప్రమాణాలూ కొలమానాలూ ఉంటాయి.

క్షమాపణ కోరేవారు ఇలాంటి దారుణమైన కథల నుండి దేవుణ్ణి కాపాడడానికి మనిషిని చెక్కుతారు. చివరి నిమిషంలో ఐజెక్ జీవితాన్ని కాపాడిన దేవుడు మంచివాడు కాదా అంటారు. అలా చెప్పేవారు ఇంకొక కథను పరిశీలిస్తే మంచిది. న్యాయాధిపతులు (జడ్జెస్) 19వ ప్రకరణలో 11వ అధ్యాయంలో దేవుడితో జెఫ్తా అనే సైనికాధిపతి బేరం సాగిస్తాడు. అమోలైట్స్ అనే జాతిపై తాను విజేతనైతే తక్షణమే తన వాకిట ముందు తనను కలవడానికి ఎవరు తొలుత వస్తారో వారిని త్యాగం చేస్తానంటాడు. ఎంతో హింసాకాండ జరిగి అమోలైట్స్‌పై విజయం సాధిస్తాడు. ఇంటికి తిరిగివస్తాడు. అతనికి స్వాగతం చెప్పడానికి వాకిలి ముందుకు కుమార్తె వస్తుంది. అప్పుడు జెఫ్తా చేయగలిగిందేమీ లేదు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలంటూ దేవుడు ఎదురు చూస్తున్నాడు. అతడి కుమార్తె ఆ త్యాగానికి సంసిద్ధురాలైంది. ఆమె తన కన్యత్వాన్ని గురించి విచారపడుతూ పర్వత ప్రాంతాలలో గడిపి వస్తానని కోరింది. అలాగే వచ్చింది. జెఫ్తా ఆమెను బలి ఇచ్చాడు. ఈసారి దేవుడు ఎందుకోగాని జోక్యం చేసుకోలేదు.

దేవుడు ఎంపిక చేసిన ప్రజలు ప్రత్యర్థి దేవుడితో చేతులు కలిపి ఉంటే అప్పుడు దేవుడి ఆగ్రహం ఇంతా అంతా కాదు. ఇది లైంగిక ఈర్ష్యలకంటే మించిపోయింది. ఆధునిక నీతిలకంటే ఇందులో ఎంత నీతి ఉందో గమనించాలి. లైంగిక సంబంధమైన ఈర్ష్యా అసూయలు అర్థం చేసుకోవచ్చు. కథలలో, నాటకాలలో, షేక్సియర్ మొదలు అనేకమంది వీటిని రాశారు. కానీ వ్యభిచారిణుల పట్ల ఆకర్షితులు కావడం, ఇతర దేవుళ్ళపట్ల సంభోగితులు కావడం భరించరానిది. నన్ను మించి మరేదేవుళ్ళను ఆరాధించరాదు. అనేది దైవాభిమానులలో అత్యంత సులభమైనది. పొరుగువాడి భార్యను ఆశించరాదు. అనేదాంతో పోల్చితే ఈ ఆజ్ఞ సులభమైనదే అనవచ్చు. అలాగే పొరుగువాడి పశువులను ఆశించరాదు. అనేది కూడా చెప్పదగిందే. బైబిల్ పూర్వ నిబంధనలో ఇలాంటివి కొల్లలు కొల్లలుగా ఉన్నాయి.

అబ్రహాం కంటే మోసెస్ ఏకేశ్వర మతాలలో పెద్ద ఆదర్శవాదిగా పరిణమించాడు. అబ్రహాం తొలుత పురుషాధిపత్యంతో ఉన్నవాడు కావచ్చు. యూదు మతానికి, దాని ముందు వచ్చిన మతాలకు మోసెస్ ఆదర్శ ప్రాయుడే. సెనాయ్ పర్వతంలో దేవుడితో మాట్లాడి అతడిచ్చిన ఆజ్ఞల రాళ్ళను మోసుకొచ్చాడు. కింద ప్రజలు అతనికోసం వేచి ఉన్నారు :

*మోసెస్ పర్వతముల నుండి రావడానికి చాలా ఆలస్యం అయింది. అక్కడ గుమి కూడిన ప్రజలు ఈజిప్టు నుండి తమను తీసుకువచ్చినందుకు తమకు దేవుళ్ళను చూపించమన్నారు. అప్పుడు ఆరమ్ అనే అతను ముందుకు వచ్చాడు. (ఎక్సోడస్ 32:1).*

అక్కడ ఆరమ్ ప్రజలను ఉద్దేశించి వారి దగ్గర ఉన్న బంగారం స్వీకరించి కరిగించి ఒక బంగారపు దూడను తయారు చేశారు. దాని దేవుడిగా భావించి దాని పీఠంపై బలి ఇవ్వడానికి రంగం సిద్ధం చేశారు.

దేవుడు కనపడనప్పుడు ఇలాంటివి చేయడం మామూలే. దేవుడు సర్వజ్ఞుడు కదా! కనుక ప్రజలు కింద ఇలా చేస్తుండగా దేవుడు మోసెస్‌ను పంపించాడు. దేవుడిచ్చిన ఆజ్ఞలను మోసుకొచ్చిన మోసెస్ బంగారపు దూడను చూసి ఆగ్రహించి ఆజ్ఞలు ఉన్న రాళ్ళను కింద పడేశాడు. అవి పగిలిపోయాయి. (తరవాత దేవుడు వాటిని సరి చేసి ఇచ్చాడనుకోండి). మోసెస్ బంగారపు దూడను తగలబెట్టి పొడి చేసి నీళ్ళలో కలిపి ప్రజలతో తాగించాడు. లేవీ పురోహిత ముఠాను కత్తులు తీసుకొని సాధ్యమైనంతమందిని నరికేశాడనమాట. దేవుడి అసూయ చల్లారడానికి వారు మూడువేలమందిని బలి చేశారు. అప్పటికీ దేవుడి పగ తీరలేదు. దేవుడు మిగిలిన ప్రజలను నాశనం చేయడానికి ప్లేగు వ్యాధి తెప్పించాడు. బంగారపు దూడను చేసినందుకు ప్రతీకారం తీర్చుకున్నాడు. మోసెస్‌ను రెచ్చగొట్టి మిడియాలైట్ అనే తెరపై దాడి చేసేటట్లు దేవుడు పురికొల్పినట్లు బైబిల్ సంఖ్యా కాండం (నంబస్) మోసెస్ సైన్యం మిడియాలైట్‌ల నగరాలను తగలపెట్టి వారి పురుషులను నరికేస్తారు. స్త్రీలను పిల్లలను వదిలేస్తారు. మోసెస్ అందుకు అదిలించి బాలురందరిని చంపేయాలని, కన్యలు కాని స్త్రీలందరిని హతమార్చమని ఉత్తరువులు ఇస్తాడు. పురుష సాంగత్యం లేని స్త్రీలను అట్టిపెట్టమంటాడు. (సంఖ్యాకాండం 31:18). ఆధునిక నైతిక వాదుల దృష్ట్యా మోసెస్ ఆదర్శ ప్రాయుడు కాదు.

మిడియాలైట్‌లను ఊచకోతకోసిన తీరు తప్పుడు త్రోవలో పోయిందని ఆధునిక మత రచయితలు అంటారు. బైబిల్ దృష్ట్యా మిడియాలైట్‌లు తమ దేశంలోనే ఆహుతి అయిపోయారు. వారిని దోషులుగా గుర్తు పెట్టుకుంటూ కవితలు రాశారు.

ప్రత్యర్థి దేవుడు బాల్ కొలిచేవాళ్ళందరికీ ఆకర్షితుడు ఇతడికి త్యాగం చేయమని మొబైక్ స్త్రీలను ఆహ్వానిస్తూ ఇజ్రాయల్ వాసులు తమ పాత్ర నిర్వహిస్తారు. (నంబస్

25వ అధ్యాయం). దేవుడికి విపరీతమైన ఆగ్రహం వస్తుంది. మోసెస్‌ను పిలిచి వారందరి తలలు నరికి సూర్యకాంతిలో దేవుని ఎదుట వేలాడదీయమంటాడు. అప్పుడుగాని ఇజ్రాయల్ పట్ల దైవానికి గల ఆగ్రహం తొలగదంటారు. ప్రత్యర్ధి దేవుళ్ళతో కలిస్తే ఇలాంటి దారుణ చర్యలకు పాల్పడతారనమాట. సొంత కుమార్తెను చెరచమని జనానికి అప్పగించినదానికంటే ఈచర్య స్వల్పమైనదిగా కనిపిస్తుంది. పవిత్ర గ్రంథాలలోను ఆధునిక నీతి విధానాలలోనూ ఉన్న తేడాలు ఇక్కడ స్పష్టంగా కనిపిస్తాయి. దేవుడు మనుగడ సాగించడానికి మెదడులోని సున్నితాంశాల మనుగడ ఎలాంటిదో ఈ సంఘటనలను బట్టి అర్థం చేసుకోవచ్చు.

పూర్వ నిబంధనలను దేవుడి ఈర్ష్యా అసూయలు ప్రత్యర్ధి దేవుళ్ళపై ఆగ్రహాలు ప్రతిచోటా కనిపిస్తాయి. పని ఆజ్ఞలలో మొదటిది ఈ సూత్రంతోనే ఆరంభం అవుతుంది. (మోసెస్ పగలగొట్టింది కుడా అదే : ఎక్సోడస్ 20, డిఇయుపిఇఆర్ఎమ్ఓఎన్వై) బద్దలైన ఫలకం కాక మిగిలిన ఆజ్ఞలు కూడా ఇలాంటి ధోరణితోనే ఉన్నాయి. (ఎక్సోడస్ 34- లెవీయ) తమ ప్రస్థానం నుండి తరిమివేయబడ్డ అమోలైట్స్, కాననైట్స్, కిట్టీస్, పెరిజైట్స్, కివిటిస్, జెమూసైట్స్ ముతాలను వారి దేశాల నుండి తరిమేస్తానని చెప్పిన దేవుడు ప్రత్యర్ధి దేవుళ్ళను ఉద్దేశించి ఇలా అన్నాడు.

'వారి పీఠాలను నాశనం చేయండి వారి రూపాలను పగలగొట్టండి. మరేదేవుళ్ళను ప్రార్ధించరాదు. దేవుడి మారుపేరు ఈర్ష్యా, అసూయ నివాసులు ప్రత్యర్ధి దేవుళ్ళతో ఉన్నప్పుడు వారిని త్యాగం చేస్తారు. వారి కుమార్తెలను, కుమారులను తొలగిస్తారు. వారి దేవుళ్ళతో కుమార్తెలు వ్యభిచరించేటట్లు చేస్తారు. అలాగే కుమారులను కూడా. కరిగించి పోసిన విగ్రహాలను దేవుళ్ళుగా చేయడాన్ని అంగీకరించం. (ఎక్సోడస్ 34 : 19-17).

నేడు కాలం మారింది. ఏ మహానాయకుడు మోసెస్ వలె ఆలోచించడు. (తాలిబన్లు, అమెరికాలో క్రైస్తవులు మాత్రమే అలా ఆలోచిస్తారు.) మళ్ళీ నేను చెప్పదలచిందేమంటే ఆధునిక నీతి ఎక్కడినుంచైనా రావచ్చు కానీ, బైబిల్ నుంచి మాత్రం కాదు. నాస్తికులకు లభించని ఆధారాలు మతం ద్వారా మంచి చెడులు నిర్ణయించుకోవడానికి తమకు లభిస్తుందని మతస్థులు అనుకోవడానికి వీలులేదు. పవిత్ర గ్రంథాల నుండి సూచన ప్రాయంగా స్వీకరిస్తున్నాం అంటూ భాష్యం చెప్పే ఎత్తుగడలు కూడా అలాంటి మతస్థులకు అక్కరకు రావు. ఈ పవిత్ర గ్రంథాలలో ఏది సంకేత ప్రాయం ఏది యథాతథంగా స్వీకరించవచ్చు అనేదానికి ప్రమాణం ఉన్నదా ?

మోసెస్‌తో ప్రారంభమయిన జాతులను తుడిచి పెట్టే హింసాకాండ బైబిల్‌లోని జాషువా ప్రకరణలో పరిపక్వ దశకు చేరుకున్నది. అందులో మూకుమ్మడి రక్తపాతం. వేలంవెర్రిగా ఆమోదించిన తీరు గమనార్హం. జెరికో యుద్ధంలో జాషువాకు సరిపోలినవారెవరూ లేరు. ఆనాడు జాషువా నగరంలో స్త్రీ పురుషులను యువకులు, ఉద్యోగులను, పశువులను కత్తికి ఎర చేశాడు. (జాషువా 6:21).

ఇంత జరిగినా మతవాదులు అదంతా జరగలేదంటారు. అయితే జరగలేదనే అనుకుందాం. వాస్తవం అయినా కాకున్నా బైబిల్ నీతి ఆధారంగా చూపుతున్న జాషువా ఆనాడు జరికోను నాశనం చేసిన తీరుకు హిట్లర్ పోలెండ్‌ను ఆక్రమించిన పద్ధతికి, సద్దామ్ హుస్సేన్ క్రుద్దులను, అరబ్బులను ఊచకోత కోసిన విధానానికి తేడాలేదు. బైబిల్ ఆకట్టుకునే గ్రంథం కావచ్చు. కట్టు కథతో కూడిన కవితా సంపుటి కావచ్చు. కానీ పిల్లలకు నీతి నేర్పడానికి ఇవ్వాల్సిన గ్రంథం మాత్రం కాదు. పిల్లల నీతి విషయమై పరిశీలించాల్సిన అంశంగా జరికో జాషువా కథను చర్చించాలి.

బైబిల్ కథలో దేవుడు స్వభానికి చెందిన అంశం, మూకుమ్మడి హత్యలు సామూహిక విధ్వంసాలు జరుగుతూ దైవం చూపిన పవిత్ర భూమి కోసం చేసిన పనులు స్వీకరించి గమనించాల్సిన అవసరం ఉంది. ద్వితీయోపదేశ కాండంలో దైవాజ్ఞను స్పష్టంగానే దారుణమైనవిగా కనిపించాయి. పవిత్ర భూమిలో ఉండాల్సినవారు ఉండకూడని వారి మధ్య దేవుడు స్పష్టమైన తేడాను చూపారు. అనర్హులైనవారిని ఆహ్వానించి ప్రశాంతంగా లొంగిపొమ్మన్నాడు. కాకుంటే పురుషుల్ని చంపేయమన్నారు. పిల్లలను కనే నిమిత్తం స్త్రీలను తీసుకెళ్ళమన్నారు. ఇందుకు భిన్నంగా అప్పటికే పవిత్ర భూమిలో నివసిస్తున్న తెగలను ఎలా చూశారో గమనించాలి. అక్కడ నగరాలను నాశనం చేయాలి. అందులో ఉన్న హిట్టినులు, అమోలైట్లు, కేననైట్లు, పెరిజైట్లు, హివైట్లు, జమ్మూసైట్లు సర్వనాశనం కావాల్సిందే అది దైవాధీనం.

బైకుల్ని చేతపట్టుకున్నవారు నీతి పేరిట ప్రేరణ పొందాలనుకునేవారు. అందులో వాస్తవంగా ఏమి రాసి ఉందో తెలుసుకున్నారా ? లెవిటికస్ ప్రకరణ ప్రకారం కొన్ని నేరాలు మరణ శిక్షకు దారితీస్తాయి : తల్లిదండ్రులను దూషించడం; వ్యభిచారం; సవతి తల్లి, కోడలుతో లైంగిక సంబంధం పెట్టుకోవడం, పురుషాయతం చెందుకోవడం, ఒక స్త్రీని ఆమె కుమార్తెను వివాభమాడడం; పశుప్రదాయంగా

ప్రవర్తించడం. పవిత్ర సెలవు దినంనాడు (సాబత్) పనిచేస్తే ఉరి తీయాలి. పూర్వ నిబంధనలో ఈ విషయం చాలా సార్లు ప్రస్తావించాడు. సంఖ్యా పట్టణంలో ఇజ్రాయెల్ పిల్లలు అడవిలో సెలవునాడు కట్టెలు ఏరుకునే అతనిని చూశారు. అతనిని పట్టుకుని దేవుని దగ్గరకు తీసుకెళ్ళి ఏం చేయమంటారని అడిగారు. చంపేయమని దేవుడు మోసెస్‌తో చెప్పాడు. రాళ్ళతో కొట్టమని హామీ ఇచ్చాడు. ప్రార్థనా సమావేశంలో ఉన్నవారంతా రాళ్ళువేసి కొట్టి అతనిని చంపారు. అడవిలో కట్టెపుల్లలు ఏరుకునే వ్యక్తికి భార్య పిల్లలు ఉన్నారా ? అతడు చనిపోతే కనీసం ఏడ్చే అవకాశం ఉందా ? మొదటి రాయి తగిలినప్పుడు భయంతోను తమపై తగిలిన రాళ్ళతో బాధతోను అరిచారా ? అలాంటివి జరిగాయా ? జరగకపోయి ఉండవచ్చు. నేడు వాటిని ఆధారంగా, యహోవాను ఆదర్శంగా స్వీకరించి మిగిలిన వారిపై అలాంటి శిక్షలు విధించడం దిగ్భ్రమ కలిగించే విషయం.

అమెరికాలో బైబిల్ పది ఆజ్ఞలను బోధించాలని చెబుతున్న వారు రాజకీయాధికారంలో ఉంటూ అలా మాట్లాడటం దారుణమైన విషయం. వారి రాజ్యాంగం మతేతర ధోరణిలో వికాసవంతులైన వ్యక్తులు రాశారు. పది ఆజ్ఞలను వాస్తవం అనుకొని ఆచరిస్తే తప్పుడు దేవుళ్ళను పూజించినందుకు పాపాత్ములుగా పరిగణించే పద్ధతులు అమలులోకి వస్తాయి. ఆఫ్ఘనిస్తాన్‌లో 150 అడుగుల ఎత్తున చెక్కిన బౌద్ధ విగ్రహాలను తాలిబన్లు డయనైట్లతో పేల్చివేశారు. వారి పవిత్ర దృష్టిని పొగడాలా, వారు మతావేశంతో ఈ పనిచేశారా? మక్కా విధ్వంసులు అనే శీర్షికన ఇండిపెండెంట్ పత్రిక 2005 ఆగస్టు 6న ఒక కథనం ప్రకటించింది :

*'మత మూర్ఖులు చారిత్రక మక్కాలో అనూహ్య రీతిలో ఇస్లాం మూలాధారమైన చోట విధ్వంసానికి పూనుకుంటున్నారు. పవిత్ర నగరంలోని సంపదల చరిత్ర రూపుమాసిపోతున్నది. మహ్మమద్ ప్రవక్త జన్మస్థలం బుల్‌డోజర్‌లతో తొలిచేస్తున్నారు. అక్కడ ఇస్లాం భాషకాదు. సౌదీ మతాధికారులతో కలిసి ఇలాంటి పనులకు పూనుకుంటున్నారు. రహాబీలు చాదస్తంగా భయాన్ని వ్యక్తపరుస్తూ చారిత్రక మతాసక్తుల వలన భిన్న దైవారాధనలు వస్తాయని ఊహించి ఇలాంటి విధ్వంస చర్యలు చేస్తున్నారు. సౌదీ అరేబియాలో విగ్రహారాధన ఉరితీతలకు దారి తీస్తుంది.'*

మక్కా, నాటర్ డామ్, కొయోటో దేవాలయాలు, షి డాగన్, బౌద్ధ బామియన్ విగ్రహాలు మొదలైనవాటిని ప్రపంచంలోని నాస్తికులెవరూ నాశనం చేయాలి అని అనుకోరు. నోబెల్ బహుమతి గ్రహీత అమెరికా భౌతిక శాస్త్రజ్ఞుడు స్టీవెన్ వైల్డ్ వర్త్ చెబుతూ మతం మానవ ఔన్నత్యానికి అవమానకరమైంది అన్నాడు. మతం ఉన్నా లేకున్నా మంచి పనులు చెడు పనులు చేసేవారు ఉంటారు. కానీ మంచివారు చెడు పనులు చేయాలంటే వారికి మతం తోడు కావాలి. బ్లెయిజ్ పాస్కల్ ఇలా అన్నాడు. మత విశ్వాసం లేకుంటే మనుషులు ఆనందంగా, సంపూర్ణంగా చెడు పనులను చేయరు.

పవిత్ర గ్రంథాల నుండి నీతిని స్వీకరించరాదని అనడం లేదు. మత గ్రంథాల నుండి నీతి రాదని చూపడమే నా ఉద్దేశ్యం. ఒకవేళ అలా నీతి వస్తుంది అనుకుంటే సావత్ సెలవు దినాన్ని కచ్చితంగా పాటించాలి. అది న్యాయం అనుకోవాలి. పాటించని వారిని పాతెయ్యాలి. కన్య కాదని రుజువైతే పెళ్ళి కుమార్తెను రాళ్ళతో కొట్టి చంపాలి. ఆమె భర్త ఆమె వలన తృప్తి చెందలేదని అన్నా అలాగే చెయ్యాలి. మాట వినని పిల్లల్ని చంపేయాలి. అయితే కొందరు మంచి క్రైస్తవులు ఇలాంటివాటికి అభ్యంతర పెడుతూనే ఉన్నారు. బైబిల్ పూర్వ నిబంధన అప్రియమైనది అంటూనే ఉన్నారు. బైబిల్ కొత్త నిబంధన ఇలాంటి హానికరమైన విధానాలు అవలంబించకుండా సరిచేసింది అన్నారు. నిజంగా చేసిందా ?

### కొత్త నిబంధన మెరుగైనదా ?

పూర్వపు నిబంధనలోని క్రూరత్వాన్ని పోల్చి చూస్తే నైతిక దృష్టి రీత్యా జీసస్‌లో చాలా మెరుగైన పద్ధతులు కనిపిస్తాయి. జీసస్ అనేవాడు ఉండి ఉంటే చరిత్రలో నీతి అంశాలను కనుగొన్న గొప్ప వ్యక్తిగా పరిగణించవచ్చు. కొండమీద అతడు చేసిన ప్రసంగం ఆ కాలానికి చాలా ముందున్న అంశమే. ఒక చెంప కొడితే మరొక చెంప చూపించమని అన్నప్పుడు గాంధీని, మార్టిన్ లూథర్‌కింగ్‌ను గుర్తు చేస్తారు. జీసస్ కోసం నాస్తికులు అనే వ్యాసాన్ని నేను ఊరికే రాయలేదు. (ఫ్రీ ఇంక్వయిరీ 25:1, 205, 9-10).

జీసస్ నైతిక ఆధిక్యత స్పష్టమవుతుంది. జీసస్ పెరిగినప్పుడు నీతిని ప్రమాణ గ్రంథం నుండే రాబట్టాడనుకోరాదు. అతడు కొంత దారి మళ్ళించి సావత్ వంటి పవిత్ర దినాలను పాటించనప్పుడు దోషంలేదన్నట్టు చూపాడు. ఈ పవిత్ర గ్రంథాలు మనుషుల కోసమే కాని, మానవులు పవిత్ర దినాల కోసం పుట్టలేదని అన్నాడు. ఇదొక వివేచనతో కూడిన సామెతగా మారింది. ప్రమాణ గ్రంథాల నుండి మనం నీతి సూత్రాలు రాబట్ట రాదని ప్రధానంగా చెప్పదలచుకున్నాం గనుక ఆ విషయంలో జీసస్‌ను గౌరవించాలి.

కుటుంబానికి సంబంధించిన విలువలు జీసస్ ప్రకారం అంత చెప్పుకోదగినవి

కావు. తన తల్లి పట్ల అతడు ప్రవర్తించిన తీరు ఆహ్వానించదగినది కాదు. కుటుంబాలను వదిలివేయమని తన అనుచరులు చెప్పారు. తండ్రిని తల్లిని భార్యను పిల్లలని తోబుట్టువులను సొంత జీవితాన్ని వదలివేయకపోతే ద్వేషించక పోతే నా దగ్గరకు వచ్చే వారు నాకు శిష్యులు కాలేరు అన్నాడు. లెటింగ్ గో ఆఫ్ గాడ్ అనే రచనలో అమెరికా హాస్య రచయిత్రి జూలియా స్వీనీ కాలం చెంది ఇలా వ్యాఖ్యానించారు. మూర్ఖమైన మత సంఘాలలో ఇలాంటివే జరుగుతుంటాయి. కుటుంబాలని వదిలేయమని మనసుల్ని మార్చేస్తుంటారు. (జూలియా స్వీనీ ఈ విషయంలో బౌద్ధాన్ని కూడా ప్రస్తావించింది. ఇది చాలా మంచిదని కొందరు భావిస్తారు. గత జీవితంలో పాపాలను గడిపి పునర్జన్మలో హెచ్చుతగ్గులుంటాయనే సిద్ధాంతం అప్రియమైనది అన్నారు. ఒక పేద పిల్లవాణ్ణి సంరక్షిస్తున్న థాయలండ్ స్త్రీని ఉద్దేశించి పేదవాడి పట్ల శ్రద్ధ వహిస్తున్నావు మంచి పని అంటే గత జన్మలో ఏదో ఘోరం చేసి ఉంటాడు అందుకే ఇలా అయ్యాడని ఆమె అన్నదట.

పూర్వ నిబంధనలతో పోలిస్తే నైతిక సంబంధమైన జీసస్ బోధనలలో మెరుగైన స్థితి కనిపిస్తుంది. కొత్త నిబంధనలో ఇతర విషయాలు సమర్ధనీయం కాదు. మానవుడు పాపాత్ముడని, క్షమాబిక్షకు వేడుకోవాలని క్రైస్తవ మతంలో మూల సిద్ధాంతంగా ఉన్నది. కొత్త నిబంధనలో ఉన్న ఈ మత విషయం పూర్వ నిబంధనలోని అబ్రహాం కొడుకులు బలి ఇచ్చే పద్ధతికి పోలి ఉన్నది. ఇది తలవని తలంపుగా వచ్చిన అంశం కాదు. ది ఛేజింగ్ ఫేసెస్ ఆఫ్ జీసెస్‌లో డిసావెవిస్ ఈ విషయం స్పష్టం చేశారు. ఆడమ్, ఈవ్‌ల నుండి మిథ్యా పూరితంగా పూర్వ నిబంధనలో పేర్కొన్న తొలి పాపం వెన్నాడుతూ ఉంది. నిషిద్ధ ఫలాన్ని తినటమే వారి పాపం దీనికి హెచ్చరించి వదిలిపెడితే పోయేటంత సామాన్య దోషమే. అయితే ఆ ఫలం మంచి చెడుల నేరాన్ని తెలిపేది కావడం వలన ఆది దంపతులు నగ్నంగా ఉన్నట్లు ఈ పండు తినడం వలన వారికి తెలిసింది. దాని ఫలితంగా తల్లి దండ్రులుగా వారు అన్ని పాపాలకు మూల పురుషులయ్యారు. (ఆది కాండంలో ఫలాన్ని స్పష్టంగా ఏపిల్ అని పేర్కొనలేదు. కాని సాంప్రదాయంగా ఆపిల్ వాడుకలోకి వచ్చింది) ఆది దంపతులు వారి సంతతి ఈడెన్ ఉద్యానవనం నుండి బహిష్కృతులయ్యారు. శాశ్వత జీవనం కోల్పోయారు. తరాల వారీగా పొలాలలో పనిచేసుకుంటూ పిల్లల్ని కంటూ బాధలు పడమని శాపగ్రస్తులయ్యారు. అంతవరకు పూర్వ నిబంధన పగ సాధించే తీరులో సాగింది. కొత్త నిబంధనలో చేర్చిన అన్యాయం పాత నిబంధన మించిపోయి పరపీడన పరాయణత్వంగా ఉన్నది. ఒక మతం హింసలు చంపడాన్ని పవిత్రంగా భావించడం మెడకు ఉరిత్రాడు బిగించడం విశేషంగా కనిపిస్తుంది. జీసెస్‌ను ఈ కాలంలో చంపి ఉంటే కాథలిక్ స్కూళ్ళల్లో పిల్లలు శిలువ బదులు ఎలక్ట్రిక్ కుర్చీలు చిహ్నాలుగా ధరించేవారేమో అని లెన్నీ బ్రూస్ వ్యాఖ్యానించాడు. మత శాస్త్రం, శిక్షలు వేసే పద్ధతి దారుణమైనది. ఆడమ్, ఈవ్‌ల పాపం పురుషులందరికి సంక్రమించిందని ఆగస్టిన్ అన్నాడు. పుట్టని పిల్లలకు సైతం ప్రాచీనుల పాపాన్ని సంక్రమింపచేయటం ఎలాంటి నైతిక తత్వమో ఆలోచించాలి. పాపం విషయమై అధికారికంగా చెప్పగల వ్యక్తి ఆగస్టిన్ అని భావించేవారు. అతడే ఈ తొలి పాపపు మాటల్ని ప్రచారంలోకి తెచ్చాడు. ఇంతకు ముందు దీనిని పూర్వీకుల పాపం అనేవారు. ఆగస్టిన్ ప్రకటనల వలన క్రైస్తవ మత శాస్త్రజ్ఞులు పాపాన్ని గురించి చర్చించడంలో మునిగిపోయారు. వారంతా ఆకాశంలోని నక్షత్రాలు భూమిపై పర్వతాలు, పచ్చని అడవులు, సముద్రాలు చూస్తూ, శ్లాఘిస్తూ చర్చించాల్సింది. అడపతడప ఆ విషయాలు ప్రస్తావించినా క్రైస్తవులు ఎంత సేపూ పాపం మీదనే దృష్టి పెట్టారు. జీవితంలో ఆ విషయం ఆధిపత్యం వహిస్తే అసహ్యంగా కనిపిస్తుంది. లెటర్ టు ఎ క్రిష్టియన్ నేషన్‌లో శాం హారిస్ ఈ విషయమై తీవ్రంగా స్పందించాడు. 'విషయాన్ని సృష్టించినవాడు నగ్నంగా ఉన్న ప్రజలు చేసిన పనులని శిక్షించడమే పనిగా పెట్టుకున్నట్లున్నది. మానవుల కష్టాలకు తోడు ఇలాంటి పనులు ఇంకా దారుణంగా పరిణమించాయి.'

దేవుడు ఒక మానవుడుగా అవతరించాడు. ఆడమ్ పాపానికి పరిహారంగా చిత్రహింసలకు గురయి చంపివేయబడ్డాడు. అతడే జీసస్. ఈ విషయాన్ని చెప్పిన సిద్ధాంత కర్త పాల్. అప్పటి నుండి పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకున్న వాడిగా జీసస్‌ను పూజిస్తున్నారు. కేవలం ఆడమ్ చేసిన పాపాలకే కాక భవిష్యత్తులో ప్రజలు చేయబోయే పాపాలకు కూడా జీసస్ త్యాగం చేసినట్టు చెప్పుకున్నారు.

జీసస్ విషయంలో ద్రోహం చేసి నిజాన్ని బయటపెట్టిన వ్యక్తిగా జూడాస్‌కు నింద వచ్చింది. ఈ విషయాల్ని రాబర్ట్ గ్రేవ్స్ తన నవల కింగ్ జీస్‌లో రాశాడు. ఇంకా అనేకమంది కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. జూడాస్‌కు చరిత్ర అన్యాయం చేసింది. జీసస్‌ను చంపిన వారిని గురించి కూడా ఇలాంటి నిందే వేయవచ్చు. జీసస్‌కు ద్రోహం చేయదలిస్తే, చంపదలిస్తే తద్వారా అతడు అందరి పాపాలకు విముక్తి కలిగించదలిస్తే దానిని జూడాస్‌పై యూదులపై నెపంగా మోపడం అన్యాయంగా లేదా.

బైబిల్ నిబంధనలలో లెక్కకు రాని అనేక ప్రకరణలు లోగడ ప్రస్తావించాను. జూడాస్‌కు సంబంధించిన అలాంటి ప్రకరణ ఇటీవల అనువదించి ప్రచురించారు. (పాల్ వాలీ, ఆండ్రూ బంకమ్, హిస్టరీ ఆఫ్ క్రిష్టియానిటీ, గాస్పెల్ అకాడింగ్ టు జూడాస్, ఏప్రిల్ 7, 2006). ఏ పరిస్థితులలో ఈ గ్రంథాన్ని  కనుగొన్నారో వివాదాస్పదం అయింది. 1960-70 ప్రాంతాలలో ఈజిప్టులో లభించినట్లున్నది. క్రీస్తు తరవాత 300వ సంవత్సరంలో కాప్టిక్ భాషలో 62 పేజీలు ఈ పుస్తకం ఉండగా దీనికి గ్రీకు రాత ప్రతులు ఆధారమని అన్నారు. రచయిత ఎవరయినా జూడాస్ దృష్ట్యా దీనిని రాసినట్లున్నది. జూడాస్‌ను అటువంటి పాత్ర నిర్వహించమని జీసస్ అడిగినందున ఆ ద్రోహపాత్రలు నిర్వహించాడు అన్నాడు. కావాలని జీసస్‌ను శిలువపై చంపడం మానవాళిని రక్షించడానికే నని పేర్కొన్నారు. ఇందుకు గాను జూడాస్‌ను దుష్టపాత్రగా చిత్రించడం చాలా అసహ్యాకరమైన విషయంగా కనిపిస్తుంది.

పాప పరిహారానికి క్రైస్తవులు చెప్పే మూల సిద్ధాంతం జుగుప్సాకరంగా పరపీడన పరాయణత్వంతో ఉంటుంది. ఇందులో నిష్పాక్షికత ఏదీ లేదు. దేవుడు మన పాపాలను క్షమించ దలిస్తే, క్షమించవచ్చుకదా! ఇందుకు ఆయనను చిత్రహింస పెట్టుకొని బలి చేసుకోవడం దేనికి. పైగా క్రీస్తు హంతకులనే పేరిట యూదులను భవిష్యత్తు తరాలవారిని ఖండించడం శిక్షించడం దేనికి ? వంశపారంపర్యమైన ఈ పాపం మానవ రేతస్సులో ప్రవహించిందా ?

ప్రాచీన యూదు మత సిద్ధాంతాల ప్రకారం రక్తం చిందించకుండా పాపపరిహారం లేదని పాల్ భావించాడు. ఈ విషయాన్ని యూదు పండితుడు గెజా వనరరరర స్పష్టం చేశాడు. ఇదే విషయాన్ని హిబ్రూలకు ఎపిసెల్‌గా పేర్కొన్నారు (9:22). నీతి శాస్త్రంలో అభ్యుదయ వాదులు ఇలాంటి పగ తీర్చుకునే శిక్షల్ని సమర్థించలేకుండా ఉన్నారు. ఎవరో చేసిన పాపాలకు అమాయకులు బలి అవ్వడం సరైనది కాదంటున్నారు. ఏమైనా దీనివలన దేవుడు ఎవరికి నచ్చచెప్పదలచుకున్నాడు. బహుశ తనకే కావచ్చు. ఇక్కడ న్యాయనిర్ణేత విచారించబడేవాడు ఒకడే అన్నట్లున్నాడు. ఆడమ్ తొలి పాపాన్ని తెచ్చి వ్యాపింప జేసినవాడయితే, అసలు విషయం ఏమంటే అలాంటి వ్యక్తి ఎవరూ లేరు. పాల్‌కి ఈ విషయం తెలియక పోతే అతనిని క్షమించవచ్చు. కాని సర్వజ్ఞుడైన దేవునికి తెలియాలి కదా! (జీసస్‌ను దేవుడని నమ్ముతున్నావా) ఈ వాస్తవం వలన తొలి పాపం అనే అసహ్యకరమైన సిద్ధాంతం అంతా తుడిచిపెట్టుకపోతుంది. ఆడమ్ ఈవ్‌ల కథ కేవలం సంకేతంగానే ప్రస్తావించింది అంటారా? అయితే జీసస్ ఒక లేని వ్యక్తి చేసిన పాపాలకు తనకు శిక్ష వేసుకుని చిత్ర హింసకు గురయి చనిపోవడం దేనికి ? ఇదంతా ఉన్మాదంగా అప్రియంగా లేదా ?

బైబిల్‌ని వదిలేసేముందు అప్రియమైన ఒక నైతిక బోధనలు ప్రస్తావించాలి. పూర్వ, నవ్య ప్రకరణలలో ప్రస్తావించిన నైతిక అంశాలు కేవలం కొద్దిమందిని ఉద్దేశించినవే అని గుర్తించినట్లు లేదు. పొరుగువారిని ప్రేమించు అనేది మనం నేడు అనుకున్న అంశంగా ఆనాడు లేదు. అప్పట్లో దీని అర్థం పొరుగున ఉన్న యూదును ప్రేమించు అని మాత్రమే. జాన్ హార్టంగ్ ఈ విషయాన్ని ప్రస్తావించాడు. ఇతడు పరిణామ మానవ శాస్త్రజ్ఞుడు అమెరికాలో భౌతిక విజ్ఞాని బైబిల్ చరిత్రలో పరిణామంలో తమలో తాము నీతిగా ఉండాలనే ముఠాలు బయటివారిపట్ల ఎంత వ్యతిరేకత ప్రదర్శిస్తాయో అతడు స్పష్టంగా రాశాడు.

పొరుగువారిని ప్రేమంచు

జాన్ హార్టంగ్ హాస్యంగా రాస్తూ అలబామా వాసులు నరకంలో ఎందరు ఉన్నారో లెక్కించడానికి దక్షిణాది బాప్టిస్టులు చొరవ తీసుకున్నారట. (స్కెప్టిక్ 3:4, 1998).

న్యూయార్క్ టైమ్స్‌లో న్యూస్ టుడేలో ఈ నరకవాసుల సంఖ్య 1.86 మిలియన్లుగా అంచనా వేశారు. రోమన్ కాథలిక్కుల కంటే మెథడిస్టులకు రక్షణ లభించే రహస్య పద్ధతులు ఉన్నాయన్నారు. క్రైస్తవ మతానికి చెందనివారిని లెక్కలోకి తీసుకోలేదు. ప్రపంచం అంతమయిన సమయంలో స్వర్గానికి పోయేవారి సంఖ్యను నేడు వెబ్‌సైట్లలో ప్రస్తావిస్తున్నారు.

బైబిల్‌ను వ్యాఖ్యానించిన హార్టంగ్ క్రైస్తవుడు ఉదాసీనంగా ఉండడానికి వీల్లేదన్నాడు. జీసస్ కేవలం యూదులకు మాత్రమే రక్షణ లభిస్తుందని పూర్వపు నిబంధన ఆధారంగా చెప్పాడు. ఆనాడు అతనికి తెలిసింది అదే. నీవు చంపరాదు అనే ఆజ్ఞలలో నేడు మనం అనుకునే అర్థం లేదని హార్టంగ్ చెప్పాడు. ఆనాడు దీని అర్థం యూదులను చంపరాదని మాత్రమే. పది ఆజ్ఞలలో నీ పొరుగువాడు అన్నప్పుడు కేవలం యూదులను దృష్టిలో పెట్టుకుని చెప్పినట్లే మిగిలిన విషయాలు కూడా అర్థం చేసుకోవాలి. నీవు చంపరాదు అనే ఆజ్ఞను వివరిస్తూ మోసెస్ మైమోనిడ్స్  ఇలా చెప్పాడు. అతడు 12వ శతాబ్దంలో ఉన్న యూదు మత ప్రేరితుడు, భౌతిక శాస్త్రజ్ఞుడు. పూర్వ నిబంధన ప్రకారం

ఒక ఇజ్రాయల్ వాసిని చంపినా ఆజ్ఞలు ఉల్లంఘించినట్లే. ఎవరైనా చూస్తుండగా కావాలని చంపితే అలాంటివారిని కత్తితో నరికేయవచ్చు. అయితే క్రైస్తవేతరులని చంపితే అలాంటి శిక్ష ఏమీ లేదు.

యూదుల సుప్రీంకోర్టు న్యాయాధిపతి సాన్ హెడ్రిన్ చెప్పిన దానిని బట్టి పొరపాటున ఇజ్రాయల్ వాసిని చంపితే అతడిని క్షమించవచ్చు. ఎప్పుడయితే అతడి నిజ ఉద్దేశ్యం క్రైస్తవులు కానివాడిని, లేదా జంతువుని చంపదలచినప్పుడు. హార్టంగ్ ఈ విషయాలు బయట పెట్టాడు. పదిమంది ఉన్నచోట ఒకరు ఇజ్రాయల్ వాసి అయితే మిగిలినవారు కాకుంటే వారిపైకి ఎవరో ఒకరు రాయి విసిరితే దురదృష్ట వశాత్తు ఆ రాయి ఇజ్రాయెల్ వాసికి తగిలి వాడు చనిపోతే ఏమవుతుంది. సమాధానం చెప్పడం కష్టం. కానీ వారి దృష్టిలో సమాధానం సిద్ధంగానే ఉన్నది. అధిక సంఖ్యాకులు ఇజ్రాయెల్ వారు కాకపోవడమే. రాయి విసిరిన వారికి అనుకూల పరిస్థితిని ఏర్పరుస్తోంది.

మోజెస్, జాషువా, జడ్జస్‌లో ప్రసావించిన పవిత్ర భూమిని జయించే విషయం హార్టంగ్ పేర్కొన్నాడు. మతపరమైన వ్యక్తులు బైబిల్ దృష్ట్యా ఇప్పుడు ఆలోచించడంలేదు. మనం మతపరము అయినా కాకున్నా నీతి అనేది వేరే ఆధారాలతో ..... ఉందని చెప్పవచ్చు. మతం చెప్పినా చెప్పక పోయినా అలాంటి నీతి ఆధారం అందుబాటులో ఉన్నది. జార్జి టామరిన్ అనే ఇజ్రాయెల్ మనో శాస్త్రజ్ఞుడి దారుణ అధ్యయనాన్ని హార్టంగ్ ప్రస్తావించాడు. ఇజ్రాయెల్ బలిపీఠాలలో ఎనిమిది 14 మధ్య వయసులో ఉన్నవారిని వెయ్యిమందిని ఎంపిక చేసుకుని, జాషువా ప్రకరణలోని జెరికో యుద్ధాన్ని గురించి చెప్పాడు :

*'జాషువా ప్రజలనుద్దేశించి ఇలా అన్నాడు. ఆక్రందించండి. ప్రభువు మీకు నగరాన్ని ప్రసాదించాడు. ఆ నగరం అందులో ఉన్నవన్నీ విధ్వంసం చేయడానికి పూనుకోవాలి. అందులో వెండి బంగారం ఇత్తడి ఇనప పాత్రలన్నీ దేవని పవిత్రమైనవే కనక అవి దేవుడికి సమర్పించండి. ఆ తరువాత ప్రజలు నగరాన్ని నాశనం చేశారు. స్త్రీ పురుషులని, యువకులని, వృద్ధులని పశువులని కత్తికి ఎర చేశారు. నగరాన్ని తగల బెట్టారు. దేవుని ధనాగారంలో వెండి బంగారం వస్తువులన్నీ నిలవ చేశారు.*

ఈ విషయం చెప్పిన తరువాత టామరిన్ పిల్లలను ఉద్దేశించి ఒక నైతిక ప్రశ్న వేశాడు. జాషువా, ఇజ్రాయెల్ వాసులు సరిగా ప్రవర్తించినట్లా లేదా. సమాధానం చెప్పేటప్పుడు పూర్తిగా ఆమోదిస్తున్నామని, పాక్షికంగా ఆమోదిస్తున్నామని, పూర్తిగా నిరాకరిస్తున్నామని చెప్పాలి. ఫలితాలు చూస్తే 66 శాతం పూర్తిగా ఆమోదిస్తున్నామన్నారు. 26 శాతం పూర్తిగా నిరాకరిస్తున్నామన్నారు. కేవలం 8 శాతం పాక్షికంగా ఆమోదిస్తున్నామన్నారు. పూర్తిగా ఆమోదిస్తున్నామనేవారు ఇలా చెప్పారు :

*జాషువా, ఇజ్రాయెల్ వాసులు సరిగానే ప్రవర్తించారు. దేవుడు వారికి ఆ ప్రాంతాన్ని ప్రసాదించి, దానిని ఆక్రమించుకోమన్నాడు. వారలా చేయకపోతే, ఎవరినీ చంపక పోతే ఇజ్రాయెల్ వాసులు బోయిం జాతిలో కలిసిపోయేవారు.*

జాషువా సరిగానే ప్రవర్తించాడు. దేవుడు ఆదేశించినట్లు నగరవాసుల్ని అంతం చేస్తే ఇజ్రాయెల్ వాసులు వారితో చేరకుండా ఉండే అవకాశం ఏర్పడింది.

*జాషువా మంచిపనే చేశాడు. నగరంలో నివసించిన వారు వేరే మతానికి చెందినవారు. వారిని హతమార్చడం వలన వారి మతం కూడా నాశనం అయింది.*

జాషువా జరిపిన మూకుమ్మడి హత్యల్ని మతపరంగా సమర్థించాడు. ఈ చర్యలు నిరాకరించిన వారు సైతం మతపరంగానే కారణాలు చెప్పారు. ఒకమ్మాయి తన కారణాలు ఇలా పేర్కొన్నారు.

*ఈ చర్య మంచిది కాదు. అరబ్బులు అపవిత్రులు. అపవిత్రులైన ప్రాంతంలో ప్రవేశిస్తే వారు అపవిత్రం కావడమే కాక వారి శాపాన్ని కూడా పాలుపంచుకున్నట్లయింది.*

జాషువా మొత్తం నాశనం చేశాడని అందులో పశువులు, సంపద కూడా ఉన్నదని, కొంత ఇజ్రాయెల్ వాసులకు మిగిల్చి ఉంటే బాగుండేదని ఇద్దరు అభిప్రాయపడ్డారు.

జాషువా సరిగా చేయలేదు. జంతువులు అట్టిపెట్టుకుంటే బాగుండేది. జాషువా కొంత ఆస్తిని జెరికోలో మిగుల్చుకుంటే ఇజ్రాయెల్ వాసులకు దక్కేది.

ఈ విషయమై మైమోనైట్స్ చెప్పిన అంశం ఇలా ఉన్నది. పూర్తిగా నాశనం చెయ్యి అనే ఆజ్ఞను ప్రత్యక్షంగా ఇందులో పాటించడం కనిపిస్తుంది. అది అనుసరించకపోతే ఆజ్ఞను పరోక్షంగా అధిగమించినట్లవుతుంది. కేవలం గాలి తప్ప దేనిని మిగల్చరాదు. అని ఆజ్ఞ ఉన్నది.

మైమోనైట్స్ సంగతలా ఉంచి టామరిన్ చేసిన పరిశోధనలో పిల్లలు అంత అమాయకంగా లేరు. క్రూరంగా వెల్లడించిన వారి భావాలు తల్లితండ్రుల నుండి వారు పెరిగిన సాంస్కృతిక పరిసరాలన్నీ సంక్రమించాయి. పాలస్తీనా పిల్లలు యుద్ధంలో చితికిపోయిన దేశంలో పెరుగుతూ ఇలాంటి అభిప్రాయాలే వెల్లడించడం చూస్తే

ఆశ్చర్యపోనక్కరలేదు. ఇది మనల్ని విచారగ్రస్తుల్ని చేస్తుంది. మతానికి ఎంత శక్తి ఉన్నదో దీనినిబట్టి గమనించవచ్చు. పిల్లల్ని అలాంటి మత పరంగా పెంచితే ప్రజలు చీలిపోయి శత్రుత్వం పెంచుకొని వంశపారంపర్యంగా వైషమ్యాలు కొనసాగిస్తారు. టామరిన్ పరిశోధనలు వెల్లడయిన అభిప్రాయాలు పాపాలను నిలదొక్కుకునేటట్లు చేసేవిగాను మతాలు తుడిచిపెట్టడానికి ప్రజలను చంపాలని స్పష్టంగా పేర్కొంటున్నాయి.

టామరిన్ తన పరిశోధనలో నిర్దుష్టమైన సంఖ్యను ఎంపిక చేసుకున్నారు. 168 ఇజ్రాయెల్ పిల్లల్ని స్వీకరించి వారికి జాషువా పుస్తకం ఇచ్చి జాషువా పేరు బదులు జనరల్ లిమ్ అని ఇజ్రాయెల్ బదులు 3000ల సంవత్సరాల క్రితం చైనా సామ్రాజ్యం అని మార్చారు. అప్పుడు పిల్లల అభిప్రాయాలడిగారు. కేవలం 7 శాతం మాత్రమే జనరల్ లిమ్ ప్రవర్తన ఆమోదయోగ్యం అన్నారు. 75 శాతం ఆమోదం యోగ్యం కాదన్నారు. అంటే యూదుల పట్ల విశ్వాసాన్ని చెప్పకుండా మరో అంశాన్ని ప్రవేశపెట్టినప్పుడు ఆధునిక మానవులు ఎలా స్పందిస్తారో, ఆ పిల్లలు కూడా అలాగే స్పందించారు. ఇందులో జాషువా చర్యలు కిరాతకమైన సామూహిక హత్యలు. మత పరంగా చూస్తే అవి మరొక విధంగా కనిపిస్తాయి. ఈ తేడా బాల్యావస్థలోనే చూడటం మొదలవుతుంది. సామూహిక హత్యలు పిల్లలు ఆమోదించడం, ఖండించడం అనే తేడా మతాన్ని బట్టి వచ్చిందన్నమాట.

హార్ట్ రచనలో కొత్త నిబంధన పరిశీలన ఉన్నది. జీసస్ తన వారికి చెప్పిన నైతికాంశాలలో విధేయుడుగా ప్రవర్తించి పరాయివారి పట్ల వ్యతిరేకతను కనబరిచాడు. పూర్వ నిబంధనలో ఇలాంటిది ఆమోదయోగ్యమే. జీసస్ యూదు విధేయుడు. యూదులు దేవుళ్ళని జంటైర్స్ దగ్గరకు తీసుకెళ్ళాలనే విషయం పాల్ కనుగొన్న అంశం మాత్రమే. పాల్ ఇలా తన పథకాన్ని కాకులకు గద్దలకు విసిరేస్తున్నాడని తెలిస్తే జీసస్ ఎంతో బాధపడేవాడు. హర్టింగ్ ఈ వ్యాఖ్యానం చేశాడు. బైబిల్‌లో రెవలేషన్ ( ) ప్రకరణ విడ్డూరమైన అంశం. దీనిపై హార్టింగ్ చతురోక్తులు విసిరాడు. దీనిని జాన్ రాశాడంటారు. కెన్స్ గైడ్ టుది బైబిల్ దీనిపై వ్యాఖ్యానాలు చేసింది. రివల్యూషన్‌లో పేర్కొన్న రెండు అంశాలను హార్టింగ్ ప్రస్తావించాడు. కొందరి భవిష్యత్తు అంతమవుతుందని వారి సంఖ్య 144,000 అని ఉండగా జెహోవా విట్‌నెస్ శాఖ వారంతా రక్షింపబడేవారని అర్థం చెప్పారు. హార్టింగ్ వారిని యూదులుగా పేర్కొంటూ 12 ఆటవిక ముఠాలలో ఒక్కొక్క ముఠాలో 12,000మంది ఉన్నారన్నారు. 144,000 మంది స్త్రీలతో సంబంధం లేనివారు కావడం వలన రక్షితులు అని కెన్‌స్మిత్ చెప్పాడు. అంటే ఇలా రక్షించబడేవారిలో స్త్రీలు లేరనమాట.

హార్టింగ్ వినోదంగా రాసిన రచనలో ఒక విషయం ప్రస్తావిస్తాడు :

*తమలో తాము ఒక ముఠాగా వర్తించే వారికి బైబిల్ ఒక ప్రమాణ గ్రంథం. అందులో సామూహిక హత్యలు, బయటి వారిని బానిసలుగా చేసుకోవడం. ప్రపంచాధిపత్యం ఉన్నాయి. హత్య, హింస, చెరచడం వంటి అంశాలను ఉన్నతంగా ప్రశంసించడం వలన ఇతర లక్ష్యాల వలన బైబిల్‌ను దోషపూరితం అనలేము. అనేక ప్రాచీన ఇతిహాసాలలో ఈ విధమైన ధోరణులున్నాయి. ప్రాచీన సిరియనులు, ఐస్‌లాండ్ సాగాలు, ఇలియంట్, ప్రాచీన మాయనుల రచనలు ఇలాంటి అంశాలతో ఉన్నాయి. ఇలియడ్‌ను నీతికి పునాది అనే గ్రంథంగా ఎవరూ పేర్కొనలేదు. ఇక్కడే సమస్య నిమిడి ఉండాలి. కాని బైబిల్‌ను మాత్రం ప్రజలకు మార్గదర్శిగా దానిలో చెప్పిన ప్రకారం బ్రతుకుతెరువు సాగించాల్సిన అంశంగా పేర్కొంటున్నారు. ప్రపంచంలో అది విపరీతంగా అమ్ముడుపోయిన గ్రంథంగా నిలిచింది.*

ప్రత్యేకంగా సంప్రదాయాలను పాటిచిందనడానికి మతాలలో యూదు మతం మాత్రమే కాదని రైజెక్ వాట్స్ (1674-1748) రాసిన కీర్తన నిదర్శనం. క్రైస్తవుడిగా పుట్టటం, యూదుగా పుట్టక పోవడం నీ దయవల్లనేనని భగవంతుని ఒక గేయంలో ఆరాధిస్తాడు.

ఇది ఒక ప్రత్యేకమైన కీర్తన అనడంకంటే ఇందులో ఉన్న తర్కాన్ని గమనించాలి. చాలామంది క్రైస్తవేతరులుగా కుడా పుట్టడం వలన దేవుడు ఎలాంటివారికి ఏ అవకాశాలు ఇవ్వాలో ఎట్లా నిర్ణయిస్తాడు. కీర్తనలు పాడే ఐజెక్ వాట్స్ వంటివారిని ఎలా అనుగ్రహిస్తాడు. దేనిని ఆధారంగా ఈ అనుగ్రహం ఉంటుంది. మతంలో పెరిగినవారికి ఇవి కలవరపరిచే విషయాలు కావు. సనాతన, మితవాద యూదులు నిత్యం మూడుసార్లు ప్రార్ధన చేయాలని నియమం ఉన్నది. ఇందులో అర్థం ఏమంటే నన్ను యూదు కానివాడిగా పుట్టించనందుకు స్త్రీగా పుట్టించనందుకు, బానిసగా పుట్టించనందుకు స్తుతిస్తున్నాను అని అర్థం.

పురుషుల్ని విభజించే శక్తి మతానికి ఉన్నది. ఇది మతం ఎదుర్కొంటున్న ప్రధాన ఆరోపణ. మత పరంగా బేధాభిప్రాయాలు రావడం వలన యుద్ధాలకు దారితీయడం కొట్లాటలు జరగడం, ముఠాలు ఏర్పడడం చూస్తున్నాం. ఐర్లండ్‌లో ప్రొటెస్టెంట్ ఒక కాథలిక్‌ను చంపినప్పుడు ఆ ద్రోహికి తగిన శాస్తి అయిందని అనుకుంటాడు. కాథలిక్ చేతిలో ఒక ప్రొటస్టెంట్ చనిపోతే పగదీర్చుకోవాలనుకుంటాడు. తనవారు పరాయివారు అనే ముఠాతత్వాన్ని మతం పెంచి పోషిస్తుంది. మనుషుల

రంగు భాష ఇలాంటి పాత్రని నిర్వహించినట్లే మతం కూడా తన పాత్రను నిర్వహిస్తుంది.

ఉత్తర ఐర్లండ్‌లో కలహాలన్నీ రాజకీయపరమైనవే అంటారు. శతాబ్దాలుగా ఆర్థిక రాజకీయ అణచివేతలో ముఠాలు పోటీపడ్డాయి. అక్కడ అన్యాయాలకు బాధలకు సంబంధించిన ఆరోపణలున్నాయి. ఇందుకు మతం పాత్ర లేదంటారు. కానీ ఒక విషయాన్ని విస్మరిస్తున్నారు. మతం ముద్ర లేకపోతే ఎవరిని అణచివేయాలి. ఎవరిపై పగదీర్చుకోవాలి అనే అంశాలు వచ్చేవి కావు. తరాలుగా నార్త్ ఐర్లండ్‌లో ఈ మత ముద్రలే అసలు సమస్యగా పరిగణించింది. కాథలిక్‌లు చిరకాలంగా కాథలిక్ స్కూల్సుకు వెడుతూ తమ పిల్లల్ని అలాగే పంపిస్తున్నారు. ప్రొటస్టెంట్‌లు ప్రొటస్టెంట్ స్కూలుకు పంపిస్తున్నారు. ఉభయులూ రంగులో తేడాలేనివారు. ఒకే భాష మాట్లాడతారు. ఒకే జీవితాన్ని అనుభవిస్తారు. కాని చారిత్రకంగా విడిపోయి రెండు జాతులన్నట్లు ప్రవర్తిస్తున్నారు. మతం లేకపోతే మతం పేరిట చదువుని వేరు చేయకపోతే విభజన ఉండేది కాదు. కొసోవో, పాలస్తీనా, ఇరాక్, సుడాన్, హల్‌స్టర్, భారత ఉపఖండం శ్రద్ధగా పరిశీలిస్తే ప్రత్యర్థుల మధ్య హింసాయుత శత్రుత్వం గూడు కట్టుకొని ఉంది. వీటి వెనుక మతం లేదని చెప్పగలిగితే మంచిదే. కానీ అది సందేహాస్పదం.

భారతదేశంలో విభజన జరిగినప్పుడు హిందువులు ముస్లింల మధ్య మతపరమైన కలహాలలో పదిలక్షల మంది బలి అయ్యారు. (కోటిన్నర మంది నిర్వాసులయ్యారు.) ఎవడిని చంపాలి అన్నప్పుడు మత ముద్ర తప్ప మరొక అంశం లేదు. విభజనకు కారణం మతమే. భారతదేశంలో మత హత్యాకాండలు ప్రస్తావించిన సాలమన్‌రషి రాస్తూ భారతదేశంలో మతం రక్తంలో విషపూరితంగా జీర్ణించుకు పోయిందనమాట :

*మతం పేరిట నిత్యమూ జరుగుతున్న నేరాలకు, హింసాకాండకు ఏమని అర్థం చెప్పుకోవాలి. మతం వివిధ చిహ్నాలను ప్రదర్శించి పరస్పరం చంపుకునేటట్లు ప్రోత్సహిస్తున్నది. అలాంటి మారణకాండ జరిగిన తరువాత, ఫలితం ఏమంటే దారుణ హింసాకాండను మళ్ళీ చేయవచ్చునని అనుకుంటున్నారు.*

*భారతదేశ సమస్య ప్రపంచ సమస్యగా మారింది. భారతదేశంలో జరిగిందంతా దేవుని పేరిట జరిగింది.*

ఆ సమస్య పేరే దేవుడు.

మతం లేకపోయినా మనవారు పరాయివారు అనే ధోరణులు ఉండడం సహజమేనని ఒప్పుకుంటటాను. ఫుడ్‌బాల్ ఆటలో ప్రత్యర్థుల ముఠాలు ఇందుకు నిదర్శనం. వారిలోనూ మతపరంగా ముఠాలు ఏర్పరచుకున్నారు. గ్లాసిగో రేంజర్స్, గ్లాసిగో కెలిటిక్ ముఠాలు నిదర్శనం. ముఠాలు ఏర్పడడానికి భాష జాతులు, తెగలు కూడా ప్రధానమే. అయితే మతం మాత్రం ఈ ముఠా తత్వాన్ని బాగా పెంచి నష్టపరుస్తున్నది.

- పిల్లలకు ముద్ర వేయడం. కాథలిక్ పిల్లలు, ప్రొటస్టెంట్ పిల్లలు అని చిన్నప్పటి నుండే పేరు పెట్టడం. ఆ దశలో మతం అంటే ఏమిటో పిల్లలకు ఏమీ తెలియదు.

- వేరు వేరు స్కూళ్ళు. మత పరంగా చిన్నప్పటి నుండి పిల్లల్ని వేరు చేసి ఆయా మతాల స్కూళ్ళల్లోనే చదువు చెప్పించడం. అలాంటిది లేకపోతే నార్త్ ఐర్లండ్ లాంటి చోట మత కలహాలు అదృశ్యమయ్యేవి.

- పరాయివారిని పెళ్ళి చేసుకోకూడదు అనుట.

- పరస్పరం కలహించుకుంటున్న ముఠాల మధ్య వంశపారంపర్య కక్షలతో పెళ్ళిళ్ళు నిరాకరించడం. వారి మధ్య పరస్పరం వివాహాలు జరిగితే శత్రుత్వం తగ్గిపోతుంది.

- నార్త్ ఐర్లండ్‌లో గ్లెనామ్ అనేది అంట్రిమ్ ప్రభువులకు స్థానం. ఒక సందర్భంలో అంట్రిమ్ ప్రభువులు ఒక కాథలిక్‌ను పెళ్ళి చేసుకున్నాడు. గ్నెనాన్‌లో చాలా ఇళ్ళల్లో విషాదంతో తలుపులు మూసేసారు. ఇలాంటిదే యూదు మతంలోనూ విస్తారంగా ఉంది. జెరికో యుద్ధంలో జాషువావలె ఇజ్రాయెల్ పిల్లల్ని ఇతరులలో కలవనివ్వకుండా పెంచుతారు. ఇతర మతాలలో పెళ్ళి చేసుకుంటే అది మిశ్రమ వివాహంగా వర్ణిస్తారు. వారి పిల్లల్ని మళ్ళీ తమలోకి తెచ్చుకోవడం ఎలా అని పోరాడతారు. రోమన్ కాథలిక్ ఒక ఆంగ్లికన్‌ను వివాహం ఆడితే వారి పిల్లల్ని కాథలిక్‌లుగా పెంచుతారు. ఇలా ఎందుకు జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఆంగ్లికన్ పురోహితుడు. దీనిని ఎందుకు తిప్పికొట్టరో అర్థం కాదు.

సామాన్య శాస్త్రజ్ఞుడు మత పరంగా సర్వే జరిపి ఒకే మతంలో పెళ్ళి చేసుకోవడం, ఇతర మతాలలో పెళ్ళి చేసుకోవడం అనే అంశాలు పరిశీలించారు. 1978లో నార్వల్ డి. గ్లెన్ ఈ విషయంలో అనేక అధ్యయనాలు పరిశీలించి విశ్లేషించారు. ఏ మతంవారు

ఆ మతంలో పెళ్లి చేసుకోవడం ప్రొటెస్టెంట్‌లలో కాథలిక్‌లలో క్రూదులలో సర్వసాధారణం అన్నారు. 6,021 మంది వివాహితులను పరిశీలిస్తే 140 మంది యూదులని తేలింది. వారిలో 85.7 శాతం వివాహితులు. ఇదేమంత విశేషం కాదు. బయటవారిని పెళ్ళి చేసుకోకూడదని యూదులకు నూరిపోస్తారు. అమెరికాలో యూదు పురోహితుడు తదనుగుణమైన ప్రకటనలు చేస్తాడు.

- భిన్న మతాల మధ్య పెళ్ళిళ్ళకు మేము పౌరోహిత్యం వహించడం.

- దంపతులు తమ పిల్లల్ని యూదులుగా పెంచుతామంటే నేను పౌరోహిత్యం వహిస్తాను.

- పెళ్ళికి ముందు సలహా సంప్రదింపులకు అనుమతిస్తేనే నేను పౌరోహిత్యం వహిస్తాను.

క్రైస్తవ పురోహితులతో చేతులు కలిపి వివాహాలు చేసే యూదు పురోహితులు చాలా అరుదు.

మతం దానంతట అది ఆరితేరింది. కానీ కావాలని మానవుల మధ్య విబేధాలు కల్పించి తన వారిని ప్రోత్సహించి బయటవారిని దూరం పెట్టి సాగిస్తున్న రీతులు ప్రపంచంలో చెడును విజృంభింప చేస్తున్నాయి.

నైతిక బంధాలు

మనం, మనలో మతస్థులు సైతం పవిత్ర గ్రంథాల ఆధారంగా నీతిని స్వీకరించం. మనకి ఎంత ఇష్టం ఉన్నా పరిస్థితి ఇంతే. ఏది మంచి ఏది చెడు అనేది ఎలా నిర్ధారిస్తాం. ఈ ప్రశ్నకు సమాధానం ఎలా ఉన్నా మంచి చెడుల నిర్ణయంలో స్థూలంగా ఏకాభిప్రాయం వస్తున్నది. ఇది సర్వసాధారణంగా వ్యాపించి ఉన్నది. ఇందులో మత సంబంధం లేదు. కానీ మతాన్ని పాటించేవారికి కూడా ఇది వర్తిస్తుంది. ఆఫ్ఘన్ తాలిబన్లు, అమెరికాలో క్రైస్తవులు ఇందుకు మినహాయింపులు కావచ్చు. మిగిలిన వారు నీతి సూత్రాలకు కేవలం నామమాత్రపు గౌరవమే చూపుతారు. మనలో చాలామంది అనవసరంగా బాధించం. స్వేచ్ఛగా అభిప్రాయాలు వ్యక్తం చెయ్యాలంటాం. మనం అంగీకరించకపోయినా అలాంటి స్వేచ్ఛ ఉండాలంటాం. పన్నులు చెల్లిస్తాం. మోసాలు చెయ్యం, చంపం, మన పిల్లలతో లైంగిక సంబంధాలు పెట్టుకోం. మనకు ఇతరులు ఏది చేయరాదని అనుకుంటామో అది ఇతరులపట్ల మనం కూడా చెయ్యం. ఇలాంటి సూత్రాలు కొన్ని పవిత్ర గ్రంథాలలో లేకపోలేదు. అయితే వాటితోపాటే చాలా అసభ్యకరమైన సూత్రాలను కూడా చేర్చి చెప్పారు. మంచి చెడుల విచక్షణకు మతగ్రంథాలలో ప్రమాణాలు లేవు.

స్థూలంగా అందరం అంగీకరించే నీతి సూత్రాలు కొత్త పది ఆజ్ఞలవంటివి. వివిధ వ్యక్తులు సంస్థలు వాటిని వ్యక్తపరచారు. ఫలితాలు సర్వసాధారణంగా ఒకే రకంగా ఉంటున్నాయి. వారున్న పరిస్థితులలో ఫలితాలు కూడా వారికి అనుగుణంగానే వస్తున్నాయి. నాస్తికుల వెబ్‌సైట్‌లో పది ఆజ్ఞలు చూచాను. అవి ఇలా ఉన్నాయి.

- నీకు ఇతరులు ఏం చేయరాదనుకుంటావో నీవు కూడా ఇతరులపట్ల అది చేయొద్దు.

- అన్ని విషయాలలో హాని తలపెట్టకుండా ఉండడానికి ప్రయత్నించు.

- నీ తోటివారిని, ప్రపంచంలోని ఇతరులను ప్రేమగా చిత్తశుద్ధితో గౌరవంగా చూడు.

- చెడును చూసీ చూడనట్లుగా ఉండొద్దు. న్యాయాన్ని పాటించడానికి వెనుకంజ వేయొద్దు.

- తప్పు ఒప్పుకున్నచోట క్షమించు.

- ఆనందంగా సంభ్రమాలతో జీవితాన్ని గడుపు.

- కొత్త విషయం నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండు.

- అన్నిటినీ పరీక్షించు. ఈ భావాల్ని వాస్తవాల దృష్ట్యా పరిశీలించు. నీకిష్టమైన నమ్మకం సహితం పరిశీలించిన వాస్తవాలతో పొందికగా లేకపోతే వాటిని వదిలేయడానికి సిద్ధపడు.

- నిరసన తెలియజేయడానికి నిరాకరించవద్దు. దానిని నిషేధించకూడదు. నీతో విభేధించే హక్కు ఇతరులకు ఉన్నదని తెలుసుకో.

- నీవు హేతుబద్ధంగా అనుభవ పూర్వకంగా స్వతంత్ర అభిప్రాయానికి వచ్చినప్పుడు ఇతరులను గుడ్డిగా అనుసరించవద్దు. అన్నింటినీ ప్రశ్నించు. (హెచ్‌టిటి : డబ్ల్యు డబ్ల్యు ఇబిఓఎన్‌యూజింగ్స్.ఆర్గ్./న్యూ/10సి.హెటిఎమ్‌ఎల్).?

ఈ సూత్రాలు గొప్ప రుషి, ప్రవక్త లేదా వృత్తిపరంగా నాస్తికుడు చెప్పినవి కావు. జీవితంలో మంచి విషయాలను క్రోడీకరించిన సూత్రాలు మాత్రమే. బైబిల్‌లో పది ఆజ్ఞలతో వీటిని పోల్చి చూసుకోవచ్చు. కొత్త పది ఆజ్ఞలు అని అన్వేషిస్తే ఇవి బయటపడతాయి. మామూలు వ్యక్తికి నేడు కావలసినవి ఇవే. కేవలం వీటినే అందరూ

అనుసరిస్తారని కాదు. జాన్ రాస్‌వంటి తత్వవేత్త ఇలా చెప్పవచ్చు. నీవు శిఖరాగ్రంలో ఉంటావో, అట్టడుగున ఉంటావో తెలియదనుకొని నీ నియమాలను రూపొందించుకో. రాల్స్ చెప్పిన సూత్రం ప్రకారం వడ్డించేవాడికి చిట్టచివరి స్థానం దొరుకుతుంది.

నేను కొన్ని సూత్రాలను రూపొందిస్తూ పైన పేర్కొన్నవాటిని పొందుపరుస్తూ ఈ విధంగా రాశాను.

- ఇతరులకు హాని కలగనంతవరకు లైంగిక జీవితాన్ని ఆనందిస్తూ బతుకు.
- ఎవరి ప్రయివేటు జీవితం వారిని బతకనివ్వాలి.
- జాతి, లింగ, భేదాలతో విచక్షణ చూపవద్దు, అణచి వేయవద్దు.
- నీ పిల్లల్ని నమ్మకాలతో, కలుషితం చెయ్యవద్దు. వారు స్వయంగా ఆలోచించుకునేటట్లు సాక్ష్యాధారాలతో అంచనా వేసుకునేటట్లు నీతో విబేధించడానికైనా సిద్ధపడేటట్లు ప్రయత్నించు.
- నీవు బ్రతికే కాలం కంటే ఇంకా భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని దానికి విలువనిస్తూ పోవాలి.

బైబిల్ కాలం నుండి మనం చాలా ముందుకు పోయాం. బైబిల్‌లో చరిత్రలో బానిసత్వం పాటించారు. 19వ శతాబ్దం నాటికి నాగరిక దేశాలన్నీ బానిసత్వాన్ని రద్దు చేశాయి. 1920 వరకు స్త్రీలకు లేని ఓటును నాగరిక దేశాలన్నీ పురుషులతో సమానంగా ఇచ్చాయి. నేడు సౌదీ అరేబియా వంటి దేశాలను మినహాయిస్తే బైబిల్ కాలంలో ఉన్నట్లు స్త్రీలను ఆస్తిగా పరిగణించడం ప్రస్తుతం లేదు. అబ్రహాం పిల్లల పట్ల చేసిన అపచారాలకు నేడు న్యాయ విధానం అతడిని శిక్షించేదే. అతని కుమారుడు ఐజాక్‌ను చంపేసినట్లయితే అది హత్యానేరంగా పరిగణించేవారే. కానీ ఆనాడు దేవుడి ఆజ్ఞలు శిరసావహించినట్లు అతడిని ఆకాశానికి ఎత్తాడు. మతం ఉన్నా లేకపోయినా మంచి చెడుల విషయంలో మనం చాలా మారాం. ఈ మార్పు ఎలాంటిది ఎక్కడనుంచి వచ్చింది ?

ఏ సమాజంలో నైనా ఏకాభిప్రాయం మార్మికల్‌గా ఉంటుంది. అది కాలానుగుణంగా మారుతుంది. దీనినే జర్మన్ భాషలో కాలానుగుణ రీతి అన్నారు. ప్రపంచ ప్రజాస్వామ్యాలలో స్త్రీలకు ఓటు హక్కు ఉన్నది. కానీ ఆ హక్కు ఇటీవలే వచ్చిందంటే ఆశ్చర్యపడతాం. స్త్రీలకు ఎప్పుడు ఓటు హక్కు వచ్చింది గమనించాలి :

| | |
|---|---|
| న్యూజిలాండ్ | 1893 |
| ఆస్ట్రేలియా | 1902 |
| ఫిన్‌లాండ్ | 1906 |
| నార్వే | 1913 |
| యునైటెడ్ స్టేట్స్ | 1920 |
| బ్రిటన్ | 1928 |
| ఫ్రాన్స్ | 1945 |
| బెల్జియం | 1946 |
| స్విట్జర్లాండ్ | 1971 |
| కువైట్ | 2006 |

కాలానుగుణంగా మారిన రీతులు ఇందులో కనిపిస్తాయి. జాతులపట్ల మన ధోరణి కూడా మారడం మరొక అంశం. నేటి ప్రమాణాలతో చూస్తే 20వ శతాబ్దారంభంలో ప్రతి బ్రిటిష్ వాడు (చాలా దేశాలవారు కూడా) జాత్యహంకారంతో ఉన్నారనుకోవచ్చు. చాలామంది తెల్లవారు మనకంటే నల్లవాడు తక్కువ వాడని భావించాడు. (అందులో వివిధ ఆఫ్రికన్లు, ఇండియా ఆస్ట్రేలియా నుండి వచ్చినవారు సైతం ఉన్నారు. యూదులు, లెస్బియులు శుభ్రతలేని జనాలు అంటూ బుల్‌డాగ్ డ్రమెంగ్ దీ బ్లాక్ గాంగ్ నవలలో రాశాడు. 1950 ప్రాంతంలో నేను ఆ నవల చదివాను. ది ఫిమేల్ ఆఫ్ ది స్పీసిస్ అనే నవలలో చివరి అంకంలో డమల్డ్ పెడ్రో ఆనే పాత్రగా ఒక నవలా సేవకుడుగా బయటపడతాడు. నీవు చూసేదంతా నిజం కాదు. నీవనుకున్నట్లు ప్రతి నల్లవాడూ ఉండడు అని స్పష్టం చేస్తాడు. అలాంటి ధోరణి 1950 ప్రాంతాలలో ఉండడం అనూహ్యం.

థామన్ హెన్రీ హక్సలీ ఆయన కాలం నాటి స్థితిగతులతో పోలిస్తే వివేకవంతమైన, ఉదార, అభ్యుదయవాది. 1871లో అతడిలా రాశాడు.

'హేతువాది ఎవరూ కూడా వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుని చూస్తే సగటు నీగ్రో తెల్లవాడికి సమానంగా ఉంటాడని అనుకోడు. అతడికున్న అసౌకర్యాలను తొలగిస్తే అతడిని అణచకుండా ఉంటే తెల్లవారితో సమంగా పోటీ పడగలడు. ఇది ఆలోచనా రంగంలో సాధ్యమే. నాగరిక హెచ్చుతగ్గులలో ఉన్నత స్థానాన్ని సాధించడం వారికి సాధ్యమే అయినా అలాంటి అవకాశాలు ఇవ్వడం'

ఉత్తమ చరిత్రకారులు తమ ప్రమాణాల రీత్యా గతంలోని విషయాలను

నిర్ధారించరు. హక్సలీ వలె అబ్రహాం లింకన్ కూడా జాతి విచక్షణ విషయంలో వెనకబడినట్లు కనిపిస్తాయి. 1858లో స్టీఫెన్ ఎ డగ్లెస్‌తో చర్చలో ఇలా అన్నాడు :

'తెల్లవాళ్ళనీ నల్లవాళ్ళనీ సామాజికంగా రాజకీయంగా సమానత్వాన్ని తేవాలని నేను అనుకోవడంలేదు. నల్లవారూ తెల్లవారూ పెళ్ళిళ్ళు కోవాలనీ నేను అనడంలేదు. నీగ్రోలను ఉన్నత పదవులలో అర్హులుగా పెట్టాలనడంలేదు. ఈ రెండు జాతులూ వారికున్న భౌతిక తేడాలవలన రాజకీయ సాంఘిక సమానత్వాన్ని సాధించలేరేమో అనుకుంటున్నాను. వీరిరువురి మధ్య హెచ్చు తగ్గులు కొనసాగుతాయి. తెల్లవారికి ఉన్నత స్థితిని సమకూర్చడం అనేది నాకు ఇష్టమే. (హెచ్‌టిటిపి. క్లాసిక్-లిటరేచర్.కో.యు.కె./అమెరికన్-ఆథర్స్‌ర/19-సెంటరీ/అబ్రహాం-లింకన్/రైటింగ్స్ ఆఫ్ -లింకన్-0.4-)

లింకన్, హక్సలీ ఇప్పుడు పుట్టి ఉంటే మనకాలంలో చదువుకుని ఉంటే మనతోపాటు భావాలు మార్చుకునేవారే. కాలానుగుణంగా రీతులు ఎలా మారతాయో చెప్పడానికే వారి.. హక్సలీ ఆనాడు గొప్ప ఉదార స్వభావం కలవాడు. లింకన్ బానిసలను బంధవిముక్తులను చేసేవాడు. అలాంటి వారే అట్లా మాట్లాడారంటే విక్టోరియా కాలంలో సాధారణ వ్యక్తి ఎలా ఆలోచిస్తాడో చూడండి. 18వ శతాబ్దంలోకి పోయి చూస్తే వాషింగ్టన్, జఫర్సన్ మొదలైనవారు బానిసలను అట్టిపెట్టుకున్నారు. కాలం మారింది. కాలానుగుణంగా మార్పు వస్తుందని మనం విస్మరిస్తాం.

అనేక ఉదాహరణలు మనం పేర్కొనవచ్చు. మారిషస్‌లో తొలుత నావికులు అడుగుపెట్టినప్పుడు డోడో పక్షులను చూచి ఏం చేయాలో తెలియక వాటిని చంపేశారు. చనిపోయిన పక్షుల్ని వారు తినలేదు కూడా. (అవి రుచికరమైనవి కాదన్నారు.) నెమ్మదిగా ప్రశాంతంగా ఎదురు తిరక్కుండా రక్షణ లేకుండా ఉన్న డోడోలను అలా చంపేశారు. ఏదైతే ఆవిధంగా డోడో అంతమొందించడం అదే విధంగా మానవులను చంపడం పెద్ద విషాదంగా భావించేవారు.

ఈ మధ్య తాస్మాలియన్ తోడేలును ఆవిధంగానే రూపుమాపడం గొప్ప విషాదకర సంఘటన. 1909 వరకు ఈ జంతువులను చంపితే పారితోషికం ఇస్తామని అనేవారు. ఇప్పుడు అలా చంపినందుకు విచారిస్తున్నారు. విక్టోరియా నవలల్లో ఆఫ్రికాలోని ఏనుగు, సింహం, జింకలతో క్రీడగా, విలాసంగా ఆనందిస్తూ కాల్చి చంపారు. అదంతా ఆహారంకోసం చేసిన పనికాదు. ఆత్మ రక్షణ కోసం చేసింది కాదు. అదొక క్రీడా విన్యాసం. నేడు కాలం మారింది. అడవిలో క్రీడాకారులు వేటగాళ్ళు ఆఫ్రికాలో క్రూరమృగాలను చంపుతారేమోగాని ఇలాంటి వాటి జోలికిపోరు. అలా చంపిన వారు చాలా మూల్యం చెల్లించవలసి ఉంటుంది. వారిని ఈసడించుకుంటున్నారు కుడా. అడవి జంతువులను కాపాడాలని ప్రకృతిని రక్షించుకోవాలని నేడు ఒక విలువగా భావిస్తున్నారు. ఒకనాడు శామత్ సెలవు ఎలాగో నేడు ప్రకృతిని కాపాడుకోవడం అలాగే ముఖ్యాంశం అయింది.

1960 ప్రాంతాలలో ఉదార ఆధునికత్వం ఊగిసలాడింది. లేడీ చాటరీ లవర్ నవలలో అశ్లీలాలలను గురించి కోర్టులో వాదోపవాదాలు వచ్చినప్పుడు బారిస్టర్ ఇలా అన్నాడు :

'మీ పిల్లలలో యువకులు, యువతులు ఈ పుస్తకాన్ని చదవడానికి మీరు అంగీకరిస్తారా ? మీ ఇంట్లో ఈ పుస్తకాల్ని ఉంచుకోనిస్తారా ? ఈ పుస్తకాల్ని మీ భార్య ఆఖరికి మీ సేవకులను అయినా చదవనిస్తారా ?' దీంతో పోల్చుకుంటే మారిన కాల పరిస్థితులు గమనిస్తే మనకే ఆశ్చర్యం వేస్తుంది.

ఇరాక్ పై అమెరికా దాడిని పౌరులపై జరిగిన అత్యాచారాలు సర్వత్రా ఖండించారు. రెండవ ప్రపంచ యుద్ధంతో పోలిస్తే ఈ మరణాల సంఖ్య తక్కువే కావచ్చు. నైతికంగా ఆమోదించే విలువలను ప్రమాణాలు మారుతూ వస్తున్నాయి. డొనాల్డ్ రమ్స్ .... ఇరాక్ విషయంలో చాలా బాధ్యతా రహితంగా మాట్లాడాడు. అదే మాటలు రెండో ప్రపంచ యుద్ధంలో మాట్లాడితే ఎలా ఉండేది. ఈ మధ్య కాలంలో ఎంతో మార్పు వచ్చింది. ఈ మార్పుకు మతానికి సంబంధం లేదు. మతం లేకున్నా ఉన్నా మార్పు రానే వచ్చింది.

వచ్చిన మార్పు మెరుగుదలగా మనం భావిస్తున్నాం. అడాల్ఫ్ హిట్లర్ సహితం చంగీస్ ఖాన్, కాలీగులాలకు దీటుకాదు. చంగీస్ కంటే ఎక్కువమందిని హిట్లర్ చంపాడు. అతనికి 20వ శతాబ్దపు సాంకేతిక విధ్వంస పరికరాలున్నాయి. చనిపోయిన వారిని చూసి చంగీస్ ఎంతో ఆనందించాడు. హిట్లర్ దోషాలను నేడు మన ప్రమాణాల రీత్యాకొలుస్తాం. నైతికత రీత్యా కాలిగులా రోజుల నుండి చాలా మార్పు వచ్చింది. మన కాల పరిస్థితులను బట్టి హిట్లర్ గొప్ప పాపాత్ముడే.

నా జీవిత కాలంలో ఎందరికో చెడ్డపేరు వచ్చింది. వారిని రకరకాల దూషణలు చేశారు. రాజకీయ రంగంలో అలాంటి దూషణలు ఇప్పుడు అంగీకరించడంలేదు. నీగ్రో

అనే మాట నేడు అవమానించడానికి వాడకపోయినా కేవలం గద్య రచనలోనే నామమాత్రంగా వాడుతున్నారు. అసూయలు రచనల్లో తొంగి చూస్తున్నాయి. ఎ.సి.బుకె కేంబ్రిడ్జ్‌లో మత శాస్త్రజ్ఞుడిగా వివిధ మతాలను పోల్చి రాస్తూ ఇస్లాంపై ఒక అధ్యాయం రాశాడు. అందరూ అనుకున్నట్లు సెమయిట్ ఒక సహజమైన ఏకేశ్వర వాది కాదు. అతడొక పశుప్రాయుడు అన్నాడు. ఏకవచన ప్రయోగం జాతిపట్ల విద్వేషం యావత్తూ ప్రజానీకాన్ని హీన ప్రమాణాలతో చిత్రీకరించడం ఆయనకేతగింది. నేడు కేంబ్రిడ్జ్‌లో మత శాస్త్రజ్ఞుడు అలాంటి పదప్రయోగం చేయరు. బుకెవంటి వారు 1941 ప్రాంతంలో ఆవిధంగా రాశాడు.

మరొక నాలుగు దశాబ్దాలు వెనక్కి వెడితే మారుతున్న ప్రమాణాలు స్పష్టపడతాయి. హెజివెల్స్ రచన నుండి ఉదహరిస్తే దిగ్భ్రమ చెందే రీతి ఉంటుంది.

'హీనమైన జాతుల్ని కొత్త రిపబ్లిక్ ఎలా ఆదరించాలి. నల్లవారిని యూదులను, పచ్చవారిని ఎలా చూడాలి. సామర్థ్యం చూపలేనివారిపట్ల ఏం చేయాలి. ప్రపంచం ధర్మకర్త సంస్థకాదు. సంతానోత్పత్తిలో మానవులకు పనికివచ్చే శరీర నాలెడ్జి కలవారు. శక్తివంతమైన మానసిక రీతులున్నవారు అవసరం. బలహీనతలు పెంపొందించరాదు. 1902లో అతడలా రాశాడు. ఆనాడు అతడ్ని అభ్యుదయ రచయితగా చూచాడు. అయితే అందరూ ఒప్పుకోకపోయినా విందులకు పనికొచ్చే వాదనలే ఇవి. ఆమాటల్ని చూస్తే ఆధునిక పాఠకులు నోరు తెరుస్తారు. హిట్లర్ వంటి వాడు తన కాలానికి మించి పోలేకపోయాడు. కాలం అంత వేగంగా మారింది. విద్యాధిక ప్రపంచంలో కాలం మార్పు సమాంతరంగా సాగిపోతోంది.

కాలానుగుణ మార్పులు ఇంతమంది ప్రజలకు ఎలా వ్యాపిస్తున్నాయి ? సంభాషణలు, పుస్తకాలు, వార్తా పత్రికలు ప్రసారాలు, కంప్యూటర్ల ద్వారా ఈ వ్యాప్తి జరుగుతున్నది. నైతిక విషయాలలో మార్పులు సంపాదకీయాల ద్వారా రేడియోవలన, రాజకీయ ఉపన్యాసాల వలన సినిమాలు, ప్రజా ప్రతినిధుల సభలు, న్యాయమూర్తుల తీర్పులు కూడా మార్పులకు దోహదం చేస్తున్నాయి. సున్నితమైన అంశాలు మారడానికి మెదడులోని సున్నితాంశాల సముదాయం కూడా తోడ్పడుతుండవచ్చు.

మనలో కొంతమంది కాలానుగుణ మార్పులకు దీటుగా ముందుకు సాగక పోవచ్చు. మరికొందరు ఎంతో ముందుండవచ్చు. 21వ శతాబ్దంలో చాలామంది మధ్యకాలపు మనుషులకంటే, అబ్రహాం కాలం నాటికంటే, ఆమాటకొస్తే 1920 ప్రాంతాలకంటే ఎంతో ముందుకు సాగిపోయారు. ఈ ప్రభంజనం అలా కదలిపోతూనే ఉంటుంది. గత శతాబ్దంలో పి.హెచ్. హక్సలీ వంటివారు ముందుండగా నేడు వారెంతో వెనుకబడినవారుగా కనిపిస్తారు. ఈ మార్పులన్నీ సాఫీగా సాగలేదు. ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొనే మార్పు వచ్చింది. ఇందులో కొన్ని స్థానికమైనవి తాత్కాలికమైనవి. 2000నాడు అమెరికా ఇలాంటి వెనుకంజతో కుంటుపడింది. దీర్ఘకాలికంగా చూస్తే మారుతున్న ధోరణి అభ్యుదయకరంగానే ఉంటున్నది. అది కొనసాగుతుంది కూడా.

ఈ విధమైన ధోరణిలో క్రమబద్ధంగా సాగడానికి కారణం ఏమిటి ? కాలానికి ముందున్న వ్యక్తిగత నాయకులు నడిపించే తీరు విస్మరించరానిది. అమెరికాలో మార్టిన్ లూథర్ కింగ్‌వంటివారు జాతుల సమానత్వాన్ని ప్రబోధించారు. అందులో చేతులు కలిపి భాగం పంచుకున్న వ్యక్తులు పాల్ రోబ్ సన్, సిడ్నీ పాయిటర్, జస్సీ అగన్స్, జాగి రాబిన్సన్ మొదలైనవారితో పాటు ఎందరో క్రీడాకారులు నటులు ప్రజా నాయకులు ఉన్నారు. ఆకర్షణీయమైన నాయకులు అటు బానిసల విమోచనకు ఇటు స్త్రీ సంక్షేమాలకు కృషి చేశారు. అందులో కొందరు మతపరమైనవారయితే అలా కానివారు కూడా ఉన్నారు. మతపరమైనవారు మంచి పనులు చేయడానికి వారి మతం తోడ్పడింది. కొన్ని సందర్భాలలో మతం నామమాత్రంగానే ఉన్నది. మార్టిన్ లూథర్ కింగ్ క్రైస్తవుడయినా అహింసాయుత సహాయ నిరాకరణ తత్వాన్ని గాంధీ నుండి నేర్చుకున్నాడు. గాంధీ క్రైస్తవుడు కాదు.

విద్యారంగంలో ఎంతో అభివృద్ధి జరిగింది. మానవాళి రంగు బేధం లైంగిక విబేధాలతో నిమిత్తం లేకుండా జీవ శాస్త్రం నుండి, పరిణామం నుండి ఎంతో లాభించాడు. నల్లవారు, స్త్రీలు, నాజీ జర్మనీలో యూదులు, జిప్సీలు చాలా హీనంగా చూడబడడానికి వారు సంపూర్ణ మానవులు కాదనే దృష్టి ఉండటమే అలాంటి వాటికి దోహదం చేసింది. పీటర్ సింగర్ తాత్వికుడుగా యానిమల్ లిబరేషన్ రాస్తూ మానవులను చూచే తీరులోనే మెదడున్న జంతువులకు కూడా ఆదరణ చూపాలని స్పష్టం చేశాడు. కాలం మారుతున్న తీరుకు ఈ ధోరణి ఒక ఉదాహరణ కావచ్చు. లోగడ బానిసత్వం పోవాలని స్త్రీల విమోచన రావాలని ఎలా అనుకున్నామో నేడు జంతు జాలం పట్ల మన ధోరణి మారాలనేది కూడా అందులో ఒక భాగమే.

కాలానుగుణ రీతులు ఎలా మారుతున్నాయో ఉదయించడానికి మానసిక, సామాజిక వివరణ కావాలి. మనం పరిశీలిస్తుంటే కాలం మారుతున్నట్లు అందుకు

మతం కారణం కానట్లు, పవిత్ర గ్రంథాలు దారి చూపటం లేదన్నట్లు స్పష్ట పడుతుంది. గురుత్వాకర్షణ శక్తి వంటివి ఒకటే కాక అనేక శక్తులు ఈ ధోరణికి తోడ్పడుతున్నాయనుకోవచ్చు. ఏమైనా కాలానుగుణ అభివృద్ధికి కారణాలు చూచినప్పుడు మనం మంచితనం ప్రదర్శిస్తున్నప్పుడు ఏది మంచిదో తెలుసుకుంటున్నప్పుడు అందుకు దేవుడు అవసరమని అనుకోవడంలేదు.

**హిట్లర్ మాటేమిటి ? ఆయన నాస్తికుడు కాదా ?**

కాలం తీరు సాగిపోతున్నా అందులో అభ్యుదయకర ధోరణి ఉన్నా, సాఫీగా సాగడం లేదనేది కొన్నిసార్లు వెనుకంజ వేస్తున్నామనేది స్పష్టంగా కనిపిస్తుంది. 20వ శతాబ్దంలో ఇలాంటి వెనుకంజ వేసిన దారుణ పరిస్థితులకు నియంతలే కారణం హిట్లర్ తన అపారమైన శక్తితో (స్టాలిన్ కూడా) తాను సాధించదలచిన వాటికి దుర్వినియోగ పరిచారు. హిట్లర్ భావాలు ఉద్దేశాలు లోగడ ఆటోమన్ సుల్తాన్‌లకంటే దారుణమైనవి కాదు. వారి దారుణ చర్యల్ని నోయల్ బార్బర్ తన లార్డ్ ఆఫ్ ది గోల్డెన్ హార్న్‌లో నిర్వహించారు. హిట్లర్‌కు 20వ శతాబ్దపు ఆయుధాలు, సమాచార సాంకతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నాయి. ఏ ప్రమాణంతో చూసినా హిట్లర్ (స్టాలిన్) దోషులే.

హిట్లర్, స్టాలిన్ నాస్తికులు. ఆ విషయం ఏమంటారు. అనేవారున్నారు. మతం మీద మాట్లాడుతున్నప్పుడు రేడియో ఇంటర్వ్యూలలో ఈ ప్రశ్న వస్తున్నది. అలా అడగడంలో ఒక ఉద్దేశ్యమేమంటే స్టాలిన్, హిట్లర్‌లు నాస్తికులని, వారు చేసిన ఘోరకృత్యాలన్నీ నాస్తికులుగానే చేశారని ఉద్దేశ్యం. స్టాలిన్ నాస్తికుడే కాని, హిట్లర్ కాదు. ఏమైనా వారిని గురించి ఊహించిన విధానం సరైనది కాదు. ఇక నాస్తికుడు గనక ఇవన్నీ చేశారనడం ఆధారాలు లేని మాట. హిట్లర్, స్టాలిన్‌లు నాస్తికత్వాన్ని పంచుకున్నారని, ఇరువురికీ సద్దాం హుస్సేన్ వలె మీసాలు ఉన్నాయని అంటే ఎలా ఉంటుందో వారి వాదనలో పస అంతగా కనిపిస్తుంది. వ్యక్తులు మతపరమైన వారా నాస్తికులా అనేది కాదు. చెడ్డ వ్యక్తులని లెక్కపెట్టి రెండు ముఠాలుగా పోటీపడుతున్నవారిని పోగుచేసుకోవడం మన పని కాదు. నాజీలు ధరించిన బెల్టుపై నినాదాలుండేవి. ఏమైనా నాస్తికత్వం ప్రజల్ని చెడు చేయడానికి పురికొల్పుతున్నదా? అనేది పరిశీలించాల్సిన అంశం. అలా జరుతున్నదని ఏమాత్రం ఆధారం లేదు.

స్టాలిన్ నాస్తికుడు. సనాతన క్రైస్తవ విద్య అభ్యసించాడు. అతడి తల్లి స్టాలిన్‌పట్ల నిరుత్సాహ పడింది. కాని స్టాలిన్ మాత్రం ఆవిడపట్ల ఏమాత్రం ఖాతరు చేయకుండా సాగిపోయాడు. (అలంబులక్) రచన 1991. పురోహితుడుగా శిక్షణ పొందిన స్టాలిన్ ఆకారణంగానే రష్యాలో సనాతన క్రైస్తవ మతం పట్ల, సర్వసాధారణంగా అన్ని మతాలపట్ల ఆందోళన వ్యక్తపరచాడు. అతని నాస్తికత్వం అతణ్ణి క్రూరుడుగా మార్చిందనడానికి సాక్ష్యాధారాలు లేవు. తొలి దశలో మత శిక్షణ కూడా అందుకు దోహదం చేసుండక పోవచ్చు.

హిట్లర్ నాస్తికుడనేది పచ్చి అబద్ధం చాలామంది ప్రశ్నించకుండానే అతడు నాస్తికుడంటారు. కొందరు మతవాదులు ఈ వదంతి ప్రచారం చేశారు. అసలు విషయం వేరు. హిట్లర్ క్రైస్తవుడుగా పుట్టాడు. కాథలిక్ కుటుంబీకుడు. కాథలిక్ బడిలో, గుడిలో చదువుకున్నాడు. అదే ముఖ్యంకాదు. స్టాలిన్ వలె అతడు కూడా దానిని వదిలేసి ఉండవచ్చు. కాని హిట్లర్ అలా చేయలేదు. జీవితమంతా మతపరంగానే ఉన్నాడు. దేవుడిలో నమ్మకం పెట్టుకున్నాడు. మొదటి ప్రపంచ యుద్ధం వచ్చినప్పుడు మెయిన్ కాంఫ్ అనే తన గ్రంథంలో ఇలా రాశాడు. 'నేను మోకరించి దేవుడికి ప్రణమిల్లుతున్నాను. అలాంటి కాలంలో నన్ను ఉంచినందుకు కృతజ్ఞత తెలుపుతున్నాను. (బులక్ 2005) 1914లో 25 ఏళ్ళ ప్రాయంలో అలా భావించాడు. ఆ తరవాత మారాడా ?

1920లో హిట్లర్ వయస్సు 31 సంవత్సరాలు అతడి అనుచరుడు రుడాల్ఫ్‌హెస్ ఉత్తరోత్తర హిట్లర్ డెప్యూటీగా బవేరియా ప్రధానికి రాస్తూ, వ్యక్తిగతంగా తాను హిట్లర్‌కు సన్నిహితుడనని, అతడి వ్యక్తిత్వం తనకు బాగా తెలుసని, అతడు మంచి కాథలిక్ అని మతపరమైన వాడని, శీలవంతుడని, దయార్ద్రుడు అని పేర్కొన్నాడు. (పిచర్ ఈ స్మిత్ 1997 మార్చిలో ఫ్రీ థాట్ టుడేలో రాసిన వ్యాసం ఆధారంగా) హిట్లర్ గురించి హెస్ చెప్పినవన్నీ అబద్ధాలే. హిట్లర్‌లో మంచితనం అనేది ఎక్కడా లేదు. ఏ ఆధారం తీసుకున్నా హిట్లర్ చెడ్డవాడే. క్రైస్తవులు కనక మంచితనాన్ని నెరపుతుంటే, హిట్లర్ క్రైస్తవుడు కావడానికి వీలులేదు. హిట్లర్‌ను గురించి గోరింగ్ వ్యాఖ్యానిస్తూ కాథలిక్ మాత్రమే జర్మనీని ఐక్యం చేయగలదని అన్నాడు. హిట్లర్ కాథలిక్‌గా తెలియాలని దీని అర్థం.

1933లో హిట్లర్ బెర్లిన్‌లో మాట్లాడుతూ, ప్రజలకు విశ్వాసం కావాలి. కనుక నాస్తికోద్యమానికి వ్యతిరేకంగా పోరాటం తలపెట్టాం. ఇది కేవలం సిద్ధాంత ప్రకటనలకు పరిమితం కాక వారిని మట్టుపెట్టడంతో చేసి చూపుతానన్నాడు. (హెచ్‌టిటిపి.హోమ్ పేజెస్.పేరడైజ్.నెట్.ఎన్.జెన్./ఎమ్.ఐ.ఎస్.సిహెచ్.ఇ.డి.జె/సి.ఎ.-హిట్లర్.హెచ్‌టి. ఎమ్.ఎల్.) దీనినిబట్టి హిట్లర్‌కు నమ్మకాలలో నమ్మకం ఉన్నది. 1941 జనరల్ గెర్హార్డ్

ఎంగెల్‌తో మాట్లాడుతూ నేను ఎప్పటికీ కాథలిక్ గానే ఉంటానని హిట్లర్ అన్నాడు.

నమ్మకం ఉన్న క్రైస్తవుడుగా హిట్లర్ లేకపోయినా సుదీర్ఘ క్రైస్తవ సంప్రదాయంలో ప్రభావితుడై యూదులంతా క్రైస్తవులని చంపేవారుగా భావించాడు. 1923లో జ్యూరిచ్‌లో హిట్లర్ మాట్లాడుతూ దేశాన్ని నాశనం చేస్తున్న యూదుల నుండి జర్మనీని కాపాడాలి. (బులక్ 2005) జాన్‌టొలాండ్ రాసిన ఆడాల్ఫ్ హిట్లర్‌లో అతడి మత స్థితిని గురించి ఇలా పేర్కొన్నాడు :

'రోమన్ కాథలిక్‌గా హిట్లర్ యూదులను దైవాన్ని హతమార్చేవారుగా పరిగణించారు. కనుక వారిని రూపుమాపటం అనేది దేవుని పక్షాన పరిగణించుకోవడం వంటిదే. ఇందులో వ్యక్తిగత రాగద్వేషాలు లేవు. క్రూరత్వం లేదు.

యూదులను ద్వేషించడం కేవలం కాథలిక్ సంప్రదాయమే కాదు. మార్టిన్ లూథర్ కూడా సెమైంట్ వ్యతిరేకి. యూదులందరికీన జర్మనీ నుండి పారద్రోలాలి అన్నాడు. అతడురాసిన పుస్తకం ఆన్ ది డ్యూస్ అండ్‌దైర్ లైవ్స్ అనేది బహుశ హిట్లర్‌ను ప్రభావితం చేసి ఉండవచ్చు.

లూథర్ ప్రయోగించిన తిట్లను కూడా యూదులపట్ల 1922 ఉపన్యాసంలో చెప్పాడు.

'క్రైస్తవుడుగా నేను దేవునివైపు చూస్తూ పోరాడతాను. ఒకప్పుడు ఏకాకిగా కొద్దిమంది అనుచరులు చుట్టూ ఉండగా యూదులను గ్రహించి వారిపై పోరాడాలని చెప్పిన దైవ సత్యాన్ని పాటిస్తాను. దేవుడు యూదులను తుడిచిపెట్టే కార్యక్రమాన్ని చెప్పినట్లు పాటిస్తాను. యూదులకు వ్యతిరేకంగా దైవ పోరాటం గొప్పది. ఆ పోరాటంలో శిలువపై రక్తాన్నిచిందించాడు. క్రైస్తవుడుగా నేను ఇకమోసపోను. సత్యానికి న్యాయానికి నిలిచి పోరాడతాను. అనుదినం ఎదుర్కొంటున్న దారుణానికి వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలి. క్రైస్తవుడుగా నా ప్రజలపట్ల నా విధి నిర్వర్తిస్తాను. (బేనెస్ 1942లో రచన).

యూదులను తిట్టడంలో హిట్లర్ తన పదజాలాన్ని లూథ నుండి స్వీకరించాడో లేక మేథ్యూ (3:7) నుండి రాబట్టాడో తెలియదు. తన మెయిన్ కాంప్ పుస్తకంలో యూదులను హింసించే విషయం దైవేచ్ఛగా పేర్కొంటూ సృష్టికర్త ఇష్టానుసారం ఆ కార్యక్రమం చేపడతానన్నాడు. యూదులకు వ్యతిరేకంగా పోరాటమంతా దైవకార్యమే అన్నాడు. 1925లో చెప్పిన ఈ మాటలు 1938లో మళ్ళీ చెప్పి జీవితమంతా పునరుచ్చారణ చేస్తూ పోయాడు.

క్రైస్తవేతర భావాల్ని హిట్లర్ తన టేబుల్ టాక్‌లో వెల్లడిస్తుంటే అతని సెక్రటరీ రికార్డు చేస్తూ పోయారు : 1941లో ఇలా అన్నాడు -

'క్రైస్తవం రావడం మానవాళి స్వీకరించిన గొప్ప అంశం. అందులో నుండి అక్రమంగా పుట్టిన బిడ్డ బోరిస్ విజన్. యూదుడు వీటిని కనుగొన్నాడు. మతపంగా కావాలని చెప్పిన అబద్ధాలు క్రైస్తవంలోకి జొప్పించాడు.

ప్రాచీన ప్రపంచం పవిత్రమైనది కావడానికి క్రైస్తవాన్ని గురించి తెలియపోవడమే అన్నారు.

క్రైస్తవ భక్తుల నుండి ఇటాలిన్‌లు స్పెయిన్‌వారు విమోచన పథకానికి తగిన కారణం ఏమీలేదు. ఈ రుగ్మత నుండి మనం జాగ్రత్త వహించాలి.'

హిట్లర్ టేబుల్ టాక్‌లో క్రైస్తవాన్ని బోల్స్‌విజాన్ని ఒకే తాటిలో కట్టేసి కార్లమార్క్స్‌ను సెయింట్ పాల్‌ను పోల్చి ఇరువురు యూదులే ననటం అనేక సందర్భాలలో చూడవచ్చు. (జీసస్ యూదు కాదని హిట్లర్ ఒక పట్టాన ఒప్పుకోలేదు. ) 1941 నాటికి క్రైస్తవం అంటే హిట్లర్‌కు మొహం మొత్తి ఉండవచ్చు. లేదా అతడిలోని వైవిధ్యాలు అతడి అవకాశవాద అబద్ధాలు మారు రూపం అయి ఉండవచ్చు.

హిట్లర్ మాటలు అతడి అనుచరుల వాక్యాలు ఎలా ఉన్నా, హిట్లర్ మతపరమైన వాడు కాదని , జనం కోసం మతాన్ని వాడుకున్నాడని వర్ణించవచ్చు. నెపోలియన్ మతాన్ని గురించి చెబుతూ జనాన్ని  నోరు మూసుకునేటట్లు చేయాలంటే మతాన్ని అడ్డం పెట్టుకోవాలి అన్నాడు. యువ సెల్లెక చెబుతూ జనం  మతాన్ని నమ్ముతారని, వివేక వంతులు అది అబద్ధం అంటారని కాని పాలకులకు మతం ఉపయోగకరమని అన్నాడు. బహుశ హిట్లర్ వారితో ఏకీభవించవచ్చు. చిత్త శుద్ధి లేకుండా ప్రవర్తించడం హిట్లకు చేతనైన పనే. మత పరంగా ఉన్నట్లు ఇట్లా నటిస్తే అతడు చేరిన దారుణ కృత్యాలు ఒంటరిగా చేయలేననమాట. అతడి ఉత్తర్వులను పాటించిన సైనికులు అధికారులు చాలమంది క్రైస్తవులే. హిట్లర్ మతపరంగా చిత్తశుద్ధి లేకుండా ప్రవర్తించి ఉంటే జర్మన్ ప్రజల క్రైస్తవం ఆ ధోరణిలో సాగిందనుకోవాలి. క్రైస్తవం పట్ల సానుభూతి ఉన్నట్లు నటించక పోతే ఆ మతం తననున సమర్ధించడదని హిట్లర్ అనుకొని ఉంటాలి. (పోప్ 12వ పయస్ నాజీలకు వ్యతిరేకంగా మాట్లాడడక పోవడానికి ఇలాంటి కారణాలే ఉన్నాయి. ఏది కాథలిక్‌లకు అది ఇబ్బంది కరంగా పరిణమించింది. నిజమైన

నటించినా హిట్లర్ మాత్రం జన్మన్ క్రైస్తవుల నుండి సహకారం పొందాడు. ఇవేవీ నాస్తికత్వం గురించినవి కావు.

క్రైస్తవానికి వ్యతిరేకంగా మాట్లాడిప్పుడుకూడా హిట్లర్ దైవానికి వ్యతిరేకంగా ఏమాటా మాట్లాడకుండా జర్మనీలో తాను దైవకార్యం వేరుస్తున్నట్లు భావించాడు. దైవేచ్ఛ అని దానికి పేరు పెట్టాడు. 1938లో విజేతగా హిట్లర్ తిరిగి వచ్చి దైవంలో తన నమ్మకాన్ని పునరుద్ఘాటించి దైవమే తన నాయకుడుగా పెంచి సామ్రాజ్యాన్ని కాపాడడానికి ఉద్దేశించిందన్నాడు. (బులక్ 2005).

1939 నవంబరులో మ్యూరిచ్‌లో హిట్లర్ హత్యను తప్పించుకోవడంలో దైవమే జోక్యం చేసుకుని తనను కాపాడిందన్నాడు. (యాన్ నికోల్‌గేలర్ ) వ్యాసం. ఈ సంఘటన అనంతరం మ్యూనిచ్ ఆర్చ్‌బిషప్ కార్డిమల్ మైకెల్ ఫాన్‌హాబర్ ప్రజలలో ప్రార్థనలు చేయమని హిట్లర్ అదృష్టవశాత్తు తప్పించుకున్నందుకు దైవాన్ని స్తుతించమని అన్నారు. హిట్లర్ అనుచరులు గోబెల్స్ మద్దతుతో నాజీ యిజాన్ని ఒక మతంగా పెంపొందించాలన్నారు. కార్మిక సంఘాల ఐక్యతాధిపతి ప్రార్థనలో ఈ విషయాలను వెల్లడించాడు.

'అడాల్ఫ్ హిట్లర్ మేమంతా నీ పక్షాన ఉన్నాం. నీ తరపున ప్రతిజ్ఞ చేస్తున్నాం. మాకు అడాల్ఫ్ హిట్లర్‌లో నమ్మకం ఉన్నది. జాతీయ సోషలిజం ప్రజలను కాపాడగలదనుకుంటున్నాం. దేవుడు మనల్ని సృష్టించి నడిపిస్తున్నాడని దీవిస్తున్నాడని భావిస్తున్నాం. దేవుడే జర్మనీని శాశ్వత పునాదులపై నిలబెట్టడానికి అడాల్ఫ్ హిట్లర్‌ని పంపించాడని నమ్ముతున్నాం.'

స్టాలిన్ నాస్తికుడు. హిట్లర్ కాదు. అయినా కాకున్నా ఇందులో వాదన సులభంగా అర్థ చేసుకోవచ్చు. వ్యక్తిగతంగా నాస్తికుడు ఎవరైనా చెడు చేయవచ్చు. కాని నాస్తికత పేరుతో వారు చెడు చేయడంలేదు. స్టాలిన్ చెడు చేయడానికి మార్క్సిజం హిట్లర్ దుర్మార్గాలకు పిడివాదం తోడ్పడ్డాయి. మతం పేరిట యుద్ధాలు చేశారు. చరిత్రలో చాలా తరచుగా అవి జరిగాయి. నాస్తికత్వం పేరిట జరిగిన యుద్ధాలు లేవు. ఆర్థిక ప్రలోభం వలన, రాజకీయ తృష్ణవలన, జాతి వైషమ్యాల వలన, దేశభక్తి ముదిరినందున యుద్ధాలు జరిగాయి. నా మతమే తిరుగు లేనిది అనే విశ్వాసంతో పవిత్ర గ్రంథాల ఆధారంగా ఇతర మతస్థుఉ మట్టుబెట్టాలని మన మతం పేరుతో బలి అయితే స్వర్గానికి చేరుకుంటామని నమ్మి పోరాటాలు చేశారు. శ్యామ్ హారిస్ తన ది ఎండా ఫెయిత్‌లో ఇలా రాశాడు :

మత విశ్వాసంలో ప్రమాదం ఏమంటే సాధారణ వ్యక్తుల్ని ఉన్మత్తతలోకి నెట్టేసి అదే పవిత్ర కార్యంగా చూపుతున్నాడు. ప్రతి కొత్త తరంలోనూ పిల్లలకు మత ప్రతిపాదనలు నూరి పోసి దారుణమైన విషయాలను చెబుతున్నారు., ప్రాచీన పవిత్ర సాహిత్యం పేరిట నేటి చంపుకుంటున్నాం. ఇలాంటి చర్యలు సభవిస్తాయని ఎవరైనా అనుకుంటారా ? '

నమ్మకాలు లేనివారు ఆకారణంగా యుద్ధాలు చేస్తారా ?

## 8. మతంలో చెడు ఏమిటి ?
## దానిపట్ల ఇంత వ్యతిరేకత దేనికి ?

*'ఆకాశంలో అదృశ్య వ్యక్తి మనం చేసే ప్రతి క్షణం తిలకిస్తూ ఉంటాడని ప్రజల్ని మతం నమ్మించింది. మనమేం చేయకూడదో సూచించే పది విషయాలను అదృశ్య వ్యక్తి జాబితాగా చెప్పాడు. వాటిల్లో ఏదైనా చేస్తే నరకానికి పంపి కాల్చేసి ఆ బాధతో అరుస్తుంటే అటువంటి చిత్ర హింస విశ్వం అంతమయ్యేవరకూ కొనసాగిస్తారు.... అయినా దేవుడు నిన్ను ప్రేమిస్తాడు !*

-- జార్జి కార్లిన్

సత్యాన్వేషణకు ప్రత్యర్థులు పరస్పరం ఖండించుకుంటూ ఉంటే ఎందుకు సాగలేదు. అలాంటి లాంఛన ప్రాయమైన చర్చలకు ఆహ్వానించితే నేను నిరాకరిస్తాను. ఎడింబరోలో యార్క్ ఆర్చిబిషప్ నన్ను చర్చికి ఆహ్వానిస్తే గౌరవ ప్రదం అని భావించి అంగీకరించాడు. చర్చ అనంతరం మతపరమైన భౌతిక వాది రస్సెల్ స్టానర్డ్ తన పుస్తకం డూయింగ్ అవేర్ విత్ గాడ్‌లో తాను అబర్జర్వర్ పత్రికలో రాసిన లేఖను ప్రచురించాడు.

'దేవుడు రెండోసారి తిరిగివచ్చి సైన్సు ప్రభువు ముందు నిలిచాడు. ఈస్టర్ పండగనాడు సైన్సు విలేఖరి రాస్తూ రిచర్డ్ డాకిన్స్‌నాడు యార్క్ ఆర్చిబిషప్ పై సైన్సు మతం పై జరిగిన చర్చలో మేథస్సు పరంగా తీవ్రమైన దెబ్బ తీశాడు. నాస్తికుడు నవ్వుతూ ఆనందించాడు. ఆ పోటీలో క్రైస్తవులకు మార్కులు రాలేదు.'

అబ్జర్వర్‌లో స్టానర్డ్ తన విమర్శలను కొనసాగిస్తూ ఆ తరవాత అతనికి నాకూ జరిగిన చర్చను బర్మింగ్‌హామ్ బిషప్, విశ్వ శాస్త్రజ్ఞులు సర్ హెర్మన్ బాండీ

మధ్య జరిగిన చర్చను ప్రచురించనందుకు విమర్శించాడు. డెవిల్స్ చాప్లర్ పుస్తకంలో నేను ప్రస్తావించినట్లు సృష్టివాదంతో చర్చలో నేను పాల్గొనను.

చర్చ ముష్టియుద్ధాలలో నేను విముఖత చూపినప్పటికి మతాలను చావగొడుతున్నట్లు నాకు పేరు వచ్చింది. దేవుడు లేడనేవాడు, నీతి ఉండడానికి మతం అవసరం లేదు అనేవారు, మతం మూలాన్ని ఎదిరించవచ్చు అనేవారు మతేతరంగా నైతికతను చెప్పవచ్చు అనేవారు నా వద్దకు వచ్చి నీవెందుకు అంత కచ్చగా ఉంటావు, మతంలో తప్పేంటి. దానిపై పోరాడవలసినంత హాని నిజంగా చేసిందా ? బతుకు, బతకనివ్వు అనే సూత్రాన్ని ఎందుకు పాటించకూడదు. అంటారు. అదంతా హానిలేని వ్యర్థ విషయం కాదా అంటారు.

మతం పట్ల నేను కాని, నాస్తికవాదులు కాని వ్యక్తపరచే భావాలు మాటలకు పరిమితం అయ్యాయి. మేము బాంబులు ప్రయోగించడంలేదు. తలలు తీసేయడంలేదు. రాళ్ళు కొట్టడం లేదు. తగలపెట్టడంలేదు. శిలువపై చిత్రహింసలు చేయడంలేదు. ఆకాశం భవనాలను విమానాలతో కూల్చడంలేదు. మతపరంగాను అభిప్రాయ బేధాలు ఉన్నంత మాత్రాన ఈ పనులేమీ చేయడంలేదు. ఇలా చెప్పినంత మాత్రాన వారు వదలడంలేదు. నీ వ్యతిరేకత నిన్ను మౌలికంగా నాస్తికవాదిగా చూపడం లేదా ? కరడుగట్టిన బైబిల్ వాదులు చేస్తున్న పనే నీవు చేస్తున్నావు కదా! అంటారు. ఇలాంటి అపనిందలను తొలగించాల్సిన అవసరం ఉన్నది.

మూర్ఖవాదం - సైన్సుకు ద్రోహం

మత మూర్ఖవాదులు తనదే సరైన ధోరణి అనుకోవడానికి కారణం వాస్తవమంతా పవిత్ర గ్రంథంలో ఉన్నది అది తమకు తెలుసు, దాని నుండి ఎవరూ తప్పించలేరు అని నమ్మడమే. పవిత్ర గ్రంథాల సత్యం ఒక ప్రతిపాదనే కాని హేతు విధానంలో అది చివరి అంశం కాదు. గ్రంథం వాస్తవమైతే అందుకు విరుద్ధంగా సాక్ష్యాధారాలు లభిస్తే అవతల పారేయాల్సింది గ్రంథం కాదు, సాక్ష్యాధారలనే అంటారు. అందుకు భిన్నంగా, శాస్త్రజ్ఞుడైన నేను పరిణామం వంటివాటిని నమ్ముతాను. ఇది పవిత్ర గ్రంథం పఠించడంవలన వచ్చిన నమ్మకం కాదు. సాక్ష్యాధారాలను అధ్యయనం చేయడంవలన వచ్చినదే. ఇక్కడే తేడా ఉన్నది. పరిణామాన్ని మించి గ్రంథాలు పవిత్రమైనవి గనక నమ్మమనడం లేదు. వాటిలో సాక్ష్యాధారాలు కాదనడానికి వీలు లేనంతగా ఉన్నందున ఒప్పుకోవాలంటున్నాం. పాఠకులెవరైనా వీటిని పరిశీలించవచ్చు. సైన్సు గ్రంథం తప్పయితే ఆ విషయాన్ని ఎవరైనా కనుగొంటే ఉత్తరోత్తరా వాటిని దిద్దుకుంటాడు. పవిత్ర గ్రంథాలలో లేనిది ఇదే.

తాత్వికులు ముఖ్యంగా మిడిమిడి జ్ఞానంతో నేర్చుకున్నవారు, సాంస్కృతిక సాపేక్షితా వాదాన్ని చేసేవారు మరో విధంగా వాదించవచ్చు. సాక్ష్యంలో సైంటిస్టుల నమ్మకం మూఢ విశ్వాసమే. మనందరం మన జీవితాల విషయమై లభిస్తున్న సాక్ష్యాధారాలను నమ్ముతాము. దానికి ఎలాంటి తాత్త్విక దృష్టులు వేసినా సరే నన్ను హత్యా నేరారోపణలో, కోర్టులలో అడ్వకేటు ప్రశ్నిస్తూ నేరం జరిగిన రాత్రి నేను చిగాగోలో ఉన్నమాట నిజమేనా అని అడిగితే తాత్త్వికుడివలె తప్పించుకునే సమాధానం చెప్పలేదు. నిజం అంటే నీవు ఏమనుకుంటున్నావో దానినిబట్టి సమాధానం ఉంటుంది అనలేము. కేవలం శాస్త్రీయ పద్ధతిలో చికాగోలో ఉంటే ఉన్నట్లు చెప్పాలి.

సత్యం అంటే ఏమిటో నిర్వచించేటప్పుడు సైంటిస్టులు మూర్ఖవాదులు కావచ్చు. అలాగే మిగిలినవారు కూడా. న్యూజిలాండ్ దక్షిణాదిలో ఉన్నట్లు చెబితే ఎంత నిజమో పరిణామం వాస్తవం అని చెప్పినప్పుడు అంతే నిజం ఉన్నది. సాక్ష్యాధారాలున్నాయి కనుక పరిణామాన్ని నమ్ముతున్నాం. అది తప్పని నిరూపించే సాక్ష్యాధారం లభిస్తే తక్షణమే తృణీకరిస్తాం. మత మూర్ఖవాది ఎవరూ అలాంటి పనిచేయలేరు.

నాకు పరిణామాన్ని అంటిపెట్టుకుని ఉండటం ఆసక్తికరమైన విషయం కావచ్చు. మూర్ఖంగా సృష్టివాదాన్ని వ్యతిరేకించవచ్చు,. ఇది కేవలం రెండు మూర్ఖవాదాల మధ్య వైవిధ్యం కాదు. ఒక దాన్లో గట్టి సాక్ష్యాధారాలున్నాయి. వాటిని ఎదుటి వ్యక్తి చూడలేకపోతున్నాడనే నిస్పృహ ఉన్నది. అతని ప్రవర్తనకు కారణం అతడి పవిత్ర గ్రంథం ఈ సత్యాన్ని ఒప్పుకోవడంలేదు కనుకనే. ఆరంగంలో మత మూఢవిశ్వాసులు ఎంతో కోల్పోతున్నారు. పరిణామ సత్యాలు లేక ఇతర శాస్త్రీయ సత్యాలు అవే అందమైనవి ఆసక్తికరమైనవి. వాటిని ఆస్వాదించకుండా వెళ్ళిపోవడం ఎంత విషాదము ? నా పరిణామ నమ్మకం మూర్ఖ విశ్వాసమూ కాదు. నేను సాక్ష్యాధారలతో మారవలసి వస్తే అందుకు సిద్ధంగా ఉండాలి.

నేను ఆక్స్ఫర్డ్‌లో చదువుతుండగా జంతు శాస్త్ర అధ్యాపకురాలు కణాలలోని సూక్ష్మ లక్షణాలు నిజం కాదని గట్టిగా నమ్మాడు. (గోల్గీ ఆపరేటస్) అదంతా మిథ్య అన్నాడు. ప్రతి సోమవారం బయట నుండి వచ్చినవారి ఉపన్యాసాన్ని వినడం అక్కడ

ఆచారంగా ఉన్నది. ఒక సోమవారం నాడు అమెరికా నుండి వచ్చిన జీవశాస్త్ర కణనిపుణులు గోల్గీ ఆపరేటస్ ఎంత సత్యమో సాక్ష్యాధారాలతో చెప్పాడు. అది విన్న ఆక్ఫర్డ్ వృద్ధుడు అతని దగ్గరకు వచ్చి 15 ఏళ్ళుగా నేను తప్పుత్రోవలో ఉన్నాను. అది సరిచేసినందుకు నీకు ధన్యవాదలు అని చెప్పాడు. మేమంతా చాలా సేపు హర్షధ్వానాలు తెలియజేశాం.

మత మూర్ఖ నమ్మకస్తుడు ఎవడూ అలా చేయడు. వాస్తవానికి చాలామంది సైంటిస్టులు ముందుకు వచ్చి చెప్పం. వారు నామమాత్రంగానే మాట్లాడతారు. రాజకీయవాదులయితే ఖండించడానికి నోరు విప్పుతారు.

శాస్త్రజ్ఞుడిగా నేను మూర్ఖ విశ్వాసాలతో కూడిన మతాన్ని వ్యతిరేకించడానికి కారణం శాస్త్రీయ పంథాను అది చెడగొడుతుందిగనకనే. మన మనసులో మార్చుకోవాలని వాస్తవాలు తెలిసినా దాని పట్ల ఆసక్తి చూపరాదని ఆ పంథా చెబుతుంది. సైన్సును వక్రమార్గాన పట్టిస్తుంది. మేథస్సు దెబ్బతీస్తుంది. అమెరికాలో కర్ట్‌వైజ్ అనే భూగర్భ శాస్త్రజ్ఞుడున్నాడు. పరిశోధన మూల కేంద్రానికి ఇతడు డైరెక్టర్. టెన్నిసీ రాష్ట్రంలో డేటన్, బ్రయాన్ కాలేజీలో ఈ కేంద్రం ఉన్నది. 1925లో పరిణామ సిద్ధాంతంలో పాఠాలు చెప్పిన జాన్స్ కోప్స్‌ను శిక్షించిన విలియమ్ జెన్నిస్ బ్రయాన్ పేరిట ఈ కేంద్రానికి పేరు పెట్టారు. ఆనాడు ఆ కేసు విచారణకు మంకీ ట్రైవ్ అని పేరుపెట్టారు. నిశితంగా ఆలోచించు అనే దృష్టిగల యూనివర్సిటీలో ప్రొఫెసర్ కావాలని వైజ్ చిన్నతనంలో కలలుగన్నాడు. కాని బ్రయర్ వెబ్‌సైట్లో నిశితంగా ఆలోచించు , బైబిల్ రిత్యా ఆలోచించు అనే సూత్రాన్ని పాటించు ....... వైస్ చికాగో యూనివర్సిటీనుండి చికాగో శాస్త్రంలో డిగ్రీ పొందాడు. హార్వర్డ్ యూనివర్సిటీలో స్టీవెన్ జె. గౌడ్ అజమాయిషీలో మరో రెండు ఉన్నత డిగ్రీలు పొందాడు. చాలా అర్హతలు గల ఈ సైంటిస్టు విజ్ఞానాన్ని బోధించడానికి, పరిశోధించడానికి అర్హతలు సంపాదించాడు.

ఆ దశలో విషాదాన్ని ఎదుర్కొన్నాడు. అది బయటి నుండి రాలేదు. అతడి మనసునుండే జనించింది. భూమి పదివేల సంవత్సరాల లోపే ఆవిర్భవించిందని మతం చెప్పిన విషయాలని నమ్మాడు. మతానికి సైన్సుకు ఉన్న సంఘర్షణను చేపట్టడానికి ఎవరూ సిద్ధపడలేదు. ఆ బంధాన్ని తెంచేసుకుని బైబిల్‌ని స్వీకరించి, పారాయణం చేసి శాస్త్రీయంగా ప్రపంచదృష్టి నిజమైతే ఎలా ఉంటుందో అధ్యయనం చేశాడు. ఆ తరువాత బైబిల్‌లో ఇక మిగిలిదేమీ లేదు.

'ఎంత ప్రయత్నించినా బైబిల్‌ను తిరగేస్తే దాన్ని చింపేయకుండా ఉంలేకపోయాడు. పరిణామానికి, బైబిలుకు మధ్య తేల్చుకోవలసిన సమయం వచ్చింది. బైబిలన్నా నిజంకావాలి, పరిణామమన్నా అబద్ధం కావాలి. లేదా అందుకు విరుద్ధం అయినా జరగాలి. ఒకరాత్రి దేవుడి మాట స్వీకరించి అందుకు విరుద్ధమైనవన్నీ పరిణామంతో సహా నిరాకరించాడు. సైన్సు పట్ల నా ఆశలన్నీ పటాపంచలు చేశాడు.

అది దారుణమైన విచారకర అంశం. గోలుగీ ఆపరేటస్ కథ నన్ను కదలించివేయగా, కట్ వైజ్ కథను దయనీయంగానూ అసహ్యంగానూ భావించారు. అతడు స్వయం కృతాపరాధం చేసుకున్నాడు. దాని నుండి బయటపడే స్థితి ఉన్నా స్వీకరించలేదు. బైబిల్ అవతల పారేయాల్సిందే. దానిని ఉపమానంగా భావిచల్సిందే. అందుకు లు మూఢవిశ్వాసకులు చేసినట్లే సైన్సును పక్కకు పెట్టి సాక్ష్యాలు త్రోసిరాజని, ఈన ఆశల్ని, స్వప్నాల్ని చంపేసుకున్నాడు.

కట్ వైజ్ చిత్తశుద్ధిగలవాడు. అతనికి టెంపుల్టన్ బహుమతి ఇస్తే చిత్తశుద్ధితో స్వీకరించేవాడు. కొందరు తమలో రహస్యంగా దాగి ఉన్న అంశాలను బయటపెట్టరు. శాస్త్రీయ ఆధారాలు లభించినప్పుడు తమ నమ్మకాలు విచ్ఛిన్నం అయిపోతున్నా ఊరుకుంటారు. కానీ వైజ్ వాటిని పైకి తెచ్చాడు. అతడేమన్నాడో చూడండి : (పేజి. 285)

భూమి వయస్సు ఎంతో శాస్త్రజ్ఞులు చెబుతున్నా నేను బైబిల్‌పై అవగాహనతో సృష్టివాదిగానే మిగిలిపోయాను. సృష్టి వాదానికి వ్యతిరేకంగా సాక్ష్యాధారాలు లభిస్తే ఒప్పుకుంటానని కాలేజీలు ఉండగా చెప్పిన నేను దైవవాక్యాన్ని స్వీకరించి సృష్టివాదంవైపే నిలిచాను. (యాష్టల్ 1909 ఇన్ సిక్స్ డేస్).

వైజ్‌ను చూస్తుంటే అందులో 1984లో విన్‌స్టన్ స్మిత్ గుర్తుకు వచ్చాడు. పెద్దన్న రెండు రెళ్ళు అయిదు అంటే నమ్మడానికి సిద్ధపడ్డాడు. అలా నమ్మమని వైద్యులు ఎవరూ చిత్రహింస పెట్టలేదు. మత విశ్వాసమే అతణ్ణి అలా నమ్మించింది. అదొక మానసిక చిత్రహింస కర్ట్‌వైజ్‌కు మతపరంగా పెట్టిన చిత్రహింసను నేను వ్యతిరేకిస్తాను. అలాంటి చిత్రహింస ఒక హార్వర్డ్ భూగర్భ శాస్త్రజ్ఞుడికి పట్టిందంటే సాధారణ వ్యక్తుల గతేమిటో ఊహించండి.

మత ఛాందసవాదం శాస్త్రీయ విద్యను అణచివేయడానికి అనేక విధాల ప్రయత్నిస్తున్నది. మూర్ఖత్వం లేని ఇంగిత జ్ఞానం గల మతం ఆవిధంగా చేయక పోవచ్చు.

కాని పిల్లలకు మత బోధన వలన చిన్నప్పటి నుండీ ప్రశ్నించకుండా ఉండే నమ్మకాన్ని నూరిపోసినందున మత ఛాందసాన్ని పెంచి పోషిస్తున్నారు.

ఎదురులేని కేవల వాదంలో అంధకారం

కాలానుగుణంగా మారుతున్న తీరును ఉదారవాదులు వివేకవంతులు సభ్యతగల ప్రజలు స్థూలంగా అంగీకరిస్తున్నారు. మతస్థులయినా కాకున్నా ఈ పుస్తకం చదివినవారు ఇలాంటి స్థూల అభిప్రాయానికి చేరుకుంటారని నా ఉద్దేశ్యం. అందరూ ఇలాంటి ఏకాభిప్రాయానికి వస్తారని అనుకోనక్కరలేదు. కేవల వాదం ఇంకా అంతం కాలేదు. అమెరికాలో మతవాదులలోను, ముస్లిం ప్రపంచంలోను ఈ కేవల వాదం చాలా ప్రమాదకరంగా మనుష్యుల మనసుల్ని దోచి, స్వారీ చేస్తున్నది. అమెరికన్ క్రియోక్రసీ అనే శీర్షికన కెరిమ్ ఫిలిప్స్‌రాసిన పుస్తకం గమనార్హం. ప్రపంచంలో దోషాల మతం కొంత శక్తిగా పరిణమించిందని దాని నుండే మత విశ్వాసం బలీయంగా బయటపడుతున్నదని చెప్పవచ్చు.

మత భావాలకు వ్యతిరేకంగా ఉన్నవారిని స్థూల నిబంధనల ప్రకారం ఏవైనా శిక్షిస్తారు. ఇప్పటికీ కొన్ని దేశాలలో అది ఆచరణలో ఉన్నది. పాకిస్తాన్ శిక్షాస్మృతి ప్రకారం సెక్షన్ 295-సి ప్రకారం ఇలాంటి నేరాలకు ఉరి శిక్ష ఉన్నది. మత వ్యతిరేక అభిప్రాయాలు వెల్లడించినందుకు పాకిస్తాన్ డాక్టర్ యూనిస్ షేక్ ఉరి శిక్షకు పాత్రుడయ్యాడు. అతడు మెడికల్ డాక్టర్, లెక్చరర్. ప్రవక్త మహమ్మదు 40 ఏళ్ళ వయసులో మతాన్ని కనుగొనక ముందు అతడు ముస్లిం కాదని విద్యార్థులకు చెప్పినందుకు నేరస్థుడయ్యాడు. అతడి విద్యార్థులలో 11 మంది ఈ నేరానికి అతడిపై ఫిర్యాదు చేశారు. సాధారణంగా పాకిస్తాన్ మత వ్యతిరేక చట్టం క్రైస్తవులపై ... 2000 సంవత్సరంలో ఫైసలా బాదులో కింగ్రీ మసీయ, అగస్టిన్ అషీర్ ఉరిశిక్షకు పాత్రుడయ్యాడు. క్రైస్తవుడుగా అతను తను ప్రేమించిన ముస్లిం యువతిని పెళ్ళి చేసుకోదలచినందుకు అలాంటి శిక్ష అనుభవించాల్సి వచ్చింది. పాకిస్తానీ ఇస్లామీ చట్టం ప్రకారం ముస్లిం స్త్రీ ముస్లిమేతరుని వివాహమాడరాదు. కనుక అతడు ఇస్లాం లోకి మారి పెళ్ళి చేసుకుందామనుకుంటే దురుద్దేశాలతో అలా చేశాడని నిందించాడు. ఇదే ఉరిశిక్షకు తగిన నేరం, లేక ప్రవక్త నీతిని గురించి ఏదైనా వ్యాఖ్యానించాడో తెలియదు. మత ద్వేషాల్ని పాటించని చోట్ల ఇలాంటి శిక్షలు ఉండవు.

2006లో ఆఫ్ఘనిస్తాన్‌లో అబ్దుల్ రహమాన్ క్రైస్తవ మతంలోకి మారినందుకు ఉరి శిక్ష వేశారు. అతడు ఎవర్నీ నొప్పించలేదు. దొంగతనం చేయలేదు. నష్టపరచలేదు. తన మనసు మార్చుకున్నాడంతే. అది కూడా తనలో తాను చేసుకున్న మార్పు. అతడి ఆలోచనలు దేశంలో అధికార పార్టీకి నచ్చలేదు. అప్పటికి ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ పరిపాలన పోయి అమెరికా ఆధ్వర్యాన ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వానికి హమీద్ కరజాయ్ ఆధిపత్యం వహిస్తున్నాడు. పిచ్చివాడని చెప్పి రహమాన్‌నను ఉరితీయకుండా తప్పించాడు. అంతర్జాతీయ ఒత్తిడులు కూడా ఇందుకు దోహదం చేశాయి. ఇస్లాం మూర్ఖులు అతనిని చంపకుండా ఉండేదుకు ఇటలీలో శరణు కోరుకున్నాడు. ఆఫ్ఘనిస్తాన్‌లో విమోచన కల్పించామన్న రాజ్యాంగం మత వ్యతిరేకతకు మరణశిక్ష విధిస్తున్నది. ఇందులో వ్యక్తులకు ఆస్తికి నష్టం వాటిల్లేది లేదు. 1984లో జార్జి ఆర్వెల్ చెప్పినట్లు కేవలం ఆలోచనా పూరిత నేరం మాత్రమే. దాన్ని కూడా ఇస్లామిక్ చట్టంలో మరణశిక్ష విధిస్తున్నారు. 1992 సెప్టెంబర్ 3న సౌదీ అరేబియాలో మత విరుద్ధంగా పోయినందుకు సాదిక్ అబ్దుల్ కరీమ్ మలాల అనే వ్యక్తిని బహిరంగంగా ఉరి తీశారు. (వారక్ 1995:175). బ్రిటన్‌లో ఉదార ముస్లిం వాదిగా పేరొందిన సర్ ఇగ్బాల్ సేక్రనీతో ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో తారసపడ్డాను. మతవిరుద్ధ భావాలకు ఉరిశిక్ష వేసే పద్ధతిని ప్రశ్నించాను. అతడు నవ్వి వ్యతిరేకంగానూ చెప్పలేను. ఆచర్యను ఖండించలేను. వివరాలు అనవసరమంటూ విషయం మార్చడానికి ప్రయత్నించాడు. వివిధ మతాల మధ్య మంచి సంబంధాలు పెంపొందిస్తున్నందుకు బ్రిటిష్ ప్రభుత్వం అతణ్ణి సత్కరించింది.

క్రైస్తవుల పట్ల మనం ఉదాసీనత వహించనక్కరలేదు. 1922లో జాన్ విలియమ్ గోగ్ మత విరుద్ధ భావాలు వ్యక్త చేసినందుకు బ్రిటన్‌లో 9 మాసాల కఠిన శిక్ష వేశారు. జీసస్‌ను ఒక హాస్యగానితో పోల్చారు. బ్రిటన్‌లో మత విరుద్ధ భావాలు నేరమని ఇంకా చట్టం చెబుతూనే ఉన్నది. (ఇండిపెండెంట్ 2006 ఏప్రిల్ 29) 2005లో బిబిసి జెరీ స్ప్రింగర్, ది ఆపరర్ కార్యక్రమాన్ని ప్రసారం చేసినందుకు మత విరుద్ధ చర్యగా ఒక క్రైస్తవ ముఠా నేరారోపణ చేసి శిక్షించవలెనని ప్రయత్నించారు.

అమెరికాలో ఇటీవల అమెరికన్ తాలిబన్ అనే మాట వాడుకలోకి వచ్చింది. గూగుల్‌లో అన్వేషిస్తే సుమారు 12 వెబ్‌సైట్లు ఇలా చూపాయి. అమెరికాలో మత నాయకుడు మత విశ్వాసం కల రాజకీయ నాయకులు ఆఫ్ఘన్ తాలిబన్ల గురించి, అయోతుల్లా ఖుమినీని గురించి సౌదీర అరేబియాలో వహాబిన్ల గురించి వారి క్రూరత్వాలు

అసహ్యాకర ప్రవర్తన విద్వేషాలు వ్యాఖ్యానించేవాడు. ఈ వెబ్‌సైట్లలో ఉదహరిస్తున్న బాటలు యాన్ క్రౌల్టర్ పేరిట బహుమానాలు కూడా ప్రకటించారు. ది ఆనియన్ పత్రిక రాస్తూ ఆయా దేశాలను దాడి చేసి వారి నాయకులను చంపి అక్కడ వారిని క్రైస్తవులుగా మార్చాలని అన్నాడు. (119) బాబ్ డోర్నల్ అనే కాంగ్రెస్‌మన్ గే అనే మాటను వాడవద్దని అది ఎయిడ్స్‌తో సమానమని అన్నాడు. విలియమ్ జీన్ బోయ్‌కిన్ ఒక సైన్యాధిపతిగా జార్జిబుష్ కేవలం అమెరికాలో ఓటర్లచేత ఎన్నుకోబడటమే కాక దేవుడు అతనిని నియమించడనమాట. రొనాల్డ్ రీగన్ కార్యదర్శి పరిసరాల విధానం మీద వ్యాఖ్యానిస్తూ  అది మనం పట్టించుకోనక్కరలేదని త్వరలోనే దేవుడు రెండోసారి రానున్నాడని అన్నాడు. ఆఫ్ఘన్ తాలిబన్, అమెరికన్ తాలిబన్ అనేవి ప్రజలు పవిత్ర మతగ్రంథాల అక్షరాలను అమ్మితే ఎలా ఉంటుందో సూచిస్తున్నది. పూర్వ నిబంధన మతాచారాలు ఎలా ఉండేవో నేడు ఆధునికంగా వాటిని మళ్ళీ రంగం మీదకి తెచ్చినట్లయింది. క్రిష్టియన్ తాలిబన్ల దారుణాన్ని కింబర్లీ బ్లాకర్ తన ది ఫండమెంటల్స్ ఆఫ్ ఎక్ట్రీమిజం : ది క్రిష్టియన్ రైట్ ఇన్ అమెరికాలో విపులీకరించాడు.

మత విశ్వాసం - స్వలింగ సంపర్కం

ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ల పాలనకింద స్వలింగ సంపర్కానికి ఉరి వేసేవారు. సజీవ వ్యక్తుల్ని పాతేసి చంపేసేవారు. ఇందులో పేర్కొన్న నేరం ఇరువురు వ్యక్తులు పరస్పర అంగీకారంతో మరెవరికీ హాని చేయకుండా నిర్వహించే పని మాత్రమే. ఇందులో మత పరమైన మూర్ఖవాదం కనిపిస్తుంది. ....లో సైతం 1967వరకు ఇది నేరంగానే పరిగణించారు. 1984లో బ్రిటిష్ గణిత శాస్త్రజ్ఞుడు అలమ్ ట్యూరింగ్ ఈ నేరానికి శిక్షపడగా, ఆత్మహత్య చేసుకున్నాడు. అతడికి రెండేళ్ళ జైలు శిక్షకాని లేదా హార్మోన్ల ఇంజక్షన్ చికిత్స కానీ చేస్తామన్నారు. ఈ రెండవ చికిత్సవలన అతనికి స్త్రీలవలె స్థనాలు వచ్చే అవకాశం ఉన్నది. అతడు ఒక ఏపిల్ తీసుకొని అందులోకి సైనైడ్ ఇంజక్షన్ ద్వారా ప్రవేశపెట్టి స్వీకరించి చనిపోయాడు. (హాడ్జస్ 1983)
అతడు జాన్‌వాన్ యూమన్‌తో పాటు కంప్యూటర్ పితామహుడిగా పేరొందిన గణిత శాస్త్రజ్ఞుడు,.

జర్మనులు మార్మికంగా ప్రవేశపెట్టిన కోడ్‌లను విచ్ఛేదించి ట్యూరింగ్ నాజీలను ఓడించడంలో అచన్‌హోర్ చర్చిలకంటే గొప్ప పాత్ర నిర్వహించాడు. ట్యూరింగ్ వలననే యుద్ధంలో మిత్రపక్షాలు జర్మన్ పథకాలు ఛేదించగలిగాడు. జర్మనులు అమలు పరచకముందు వాటిని కనుగొనడానికి ట్యూరింగ్ అతని సహచరులు తోడ్పడ్డారు. యుద్ధానంతరం ట్యూరింగ్ పాత్రకు, దేశాన్ని కాపాడినందుకు అతడిని గౌరవించాల్సింది. అందుకుబదులుగా ప్రయివేటుగా ఎవరికీ హాని చేయని పనికి ఒక మేథావిని నాశనం చేశారు. ప్రయివేటుగా వ్యక్తులు ఇలా ఎవరికీ హాని చేయని రీతిలో చేసుకుంటున్న పలువురకు మత విశ్వసాలు ముద్రవేసి శిక్షిస్తున్నాయి. అమెరికాలో కూడా తాలిబన్ రీతిలో స్వలింగ సంపర్కానికి మత కేవల వాదాన్ని  జోడించి చూస్తున్నారు. లిబర్టీ విశ్వవిద్యాలయ స్థాపకుడు జరీ ఫాల్వెల్ ఇలా అన్నాడు ఎయిడ్స్ కేవలం స్వలింగ సంపర్కులకు దేవుడిచ్చిన శిక్షకాదు. అటువంటి ఆచారాన్ని సహిస్తున్న సమాజానికి దేవుడిచ్చిన శిక్షగా భావించాలి. (121) ఇక్కడి ప్రజలు క్రైస్తవ ఔదార్యం గురించి చెబుతారు. ఎన్నికలలో సెనేటర్ జెస్సీ హల్మస్ వంటి రిపబ్లికన్‌కు, మత ద్వేషాలు చూపిస్తున్నందుకు విషయాలు అవగాహన లేనందుకు ఓటువేస్తున్న వారిని ఏమనాలి. అతడి వ్యాఖ్యాలు ఇలా ఉన్నాయి న్యూయార్క్ టైమ్స్, వాషింగ్టన్ పోస్టు పత్రికలలో హోమోసెక్సువల్స్ నిండిపోయి ఉన్నారు. అక్కడివారంతా లెస్బియన్లు, లేదా హోమో సెక్కువల్స్. (122) అతనిని నార్త్ కరోలినా నుండి ఎన్నుకున్నారు.  ఓటర్లు నీతిని మతపరంగా సంకుచిత దృష్టితో చూస్తున్నందున, తన విశ్వాసాలతో భాగం పంచుకోనివారినుండి తనకు ముప్పు వస్తున్నదని  అనుకుంటారు.

అమెరికాలో క్రైస్తవ కోయలిషన్ స్థాపకుడు ప్యాట్ రాబర్ట్ సన్ 1988లో రిపబ్లికన్ పార్టీ పక్షాన అధ్యక్షపదవికి అభ్యర్థిగా నిలిచాడు. తన ఎన్నికల ప్రచారంలో 30 లక్షల మంది పనిచేసేవారని వ్యక్తపరిచాడు. భారీ ఎత్తున డబ్బు సమకూర్చాడు. అలాంటి వ్యక్తి అన్నమాటలు ఇవి : క్రైస్తవ దేవాలయాలలో స్వలింగ సంపర్కులు ప్రవేశించి అక్కడ పూజా పునస్కారాలను అపవిత్రం చేయదలిచారు. భక్తులకు ఎయిడ్స్ రోగాలు సంక్రమింప చేయదలిచారు. కుటుంబ నియంత్రణ అనేది పిల్లలకు ఒక విధంగా వ్యభిచారాన్ని నేర్పడమే. ప్రజలకు పశుప్రాయమైన స్వలింగ సంపర్కాలు అలవాటు చేసి బైబిల్ ఖండించినదంతా వీరు పాటిస్తున్నారు. రాబర్ట్‌సన్ ధోరణి ఆఫ్ఘన్ తాలిబన్లకు కూడా సంతోషాన్ని కలిగిస్తుంది. స్త్రీలు వివాహం చేసుకున్న తరువాత పురుషాధిక్యతను భర్త ద్వారా ఆమోదించినట్లే. కుటుంబానికి పెద్ద క్రీస్తు మాత్రమే. భర్త భార్యకు

అధిపతి. అలాగే కొనసాగాలి.

క్రైస్తవులలో రాజకీయ చర్యకు సంఘటితమైన కాతలిక్కులకు అధ్యక్షుడిగా ఉన్న గ్యారీ పోటర్ ఇలా అన్నాడు : 'క్రైస్తవులు అమెరికాను స్వాధీన పరచుకున్నప్పుడు సైతాను దేవాలయాలు ఉండవు. లైంగిక సంబంధం యథేచ్ఛగా సాగనివ్వరు, స్వలింగ సంపర్క హక్కులు ఉండవు. క్రైస్తవులు అజమాయిషీ వచ్చిన తరువాత బహుళవాదం అనేది అవినీతిపరంగా చూడబడుతుంది. దోషాన్ని ఎలాంటి పరిస్థితులలోను అనుమతించరు.' దోషం అంటే ప్రజలకు చెడు మార్గాలనిచ్చేవనే కాదు. క్రైస్తవులకు ఇష్టంలేనివని మాత్రమే అర్థం.

వెస్టబరో బాప్టిస్ట్ చె  ఫాస్టర్ ఫ్రెడ్ ఫెల్ఫ్స్ స్వలింగ సంపర్కంను అసహ్యించుకున్న మరొక మత బోధకుడు. మార్టిన్ లూథర్ కింగ్ భార్య చనిపోయినప్పుడు ఆమె సేవ సంస్కార ప్రదేశంలో పికెట్ చేశాడు. దేవుడు ఆమె భర్తను ఆమెను ద్వేషించాడని నరకంలో నిర్విరామంగా కాల్చివేస్తున్నాడని ప్రకటించాడు. (123) అతను చెప్పేది వెర్రితనం అని కొట్టి పారేయవచ్చు. కాని అతనికి డబ్బు, మద్దతు ఉన్నది. ఫెల్ఫ్స్ 22,000 స్వలింగ సంపర్క వ్యతిరేక ప్రదర్శనలు 1991 నుండి చేసి దేవుడు ఎయిడ్స్ రోగాన్ని పంపినందుకు ధన్యవాదాలని నినాదాలిచ్చాడు. అమెరికా కెనడా జోర్డాన్, ఇరాక్‌లలో ఇలాంటి ప్రదర్శనలు ఏర్పరచాడు. స్వలింగ సంపర్కులంతా చనిపోయిన తరవాత నరకంలో దహించుకుపోతున్నారన్నాడు.

స్వలింగ సంపర్కుల పట్ల వీరి ధోరణి మత విశ్వాసం నుండి వచ్చింది. గర్భస్రావం గురించి కూడా వీరు ఇలాంటి ధోరణే అవలంబించారు.

## మానవ జీవితం పట్ల విశ్వాసం - గౌరవం

మానవ జీవితానికి ఉదాహరణలను మానవ పిండాలు. కనుక మతపరమైన ధోరణిలో గర్భస్రావం తప్పు అది హత్యతో సమానం. రెండవ దశలో జీవితాన్ని అంతమొందించడాన్ని వ్యతిరేకించేవారు పెద్దయిన తరువాత జీవితాన్ని అంతం చేయడంలో ఉత్సాహం కనబరచడం గమనించవచ్చు. రోమన్ కేథలిక్‌లు గర్భస్రావానికి బద్ధ వ్యతిరేకులు. మళ్ళీ పుడతారనే క్రైస్తవ శాఖకు చెందిన జార్జ్ డబ్ల్యు బుష్ ఇలాంటి వింత ధోరణిచూపుతున్నాడు. మానవజీవితాన్ని కాపాడాలంటున్న వీరు పిండదశలో జీవితాలను కాపాడే వైద్య పరిశోధనలను అడ్డుకుంటున్నారు. (124) మానవ జీవితానికి గౌరవం చూపుతూ మరణశిక్షను వ్యతిరేకిస్తున్నారు. 1976 సుప్రీంకోర్టు మరణశిక్షను కాదంటున్నది. అమెరికాలో ఉన్న 50 రాష్ట్రాలలో ఉరితీతకు బలి అయిన వారు సగంమంది బుష్ రాష్ట్రమయిన టెక్సాస్‌లోనే ఉన్నారు. ఆయన ఆ రాష్ట్రానికి గవర్నర్‌గా ఈ ఉరితీతను ఆమోదించాడు. ప్రతి 9 రోజులకు ఒక మరణాన్ని చూచారు. బహుశ ఆయన తన విధిని నిర్వర్తిస్తూ రాష్ట్రంలోని చట్టాన్ని పాటిస్తున్నాడని (125). ఈ విషయమై టకర్ కార్ల్‌సన్ అనే                 సి. ఎన్. ఎన్. జర్నలిస్టు వ్యాఖ్యానించాడు. ఒక స్త్రీ ఉరికంబానికి ఎక్కబోతూ తనను కాపాడమని బుష్‌ను కోరితే అతడు ఆవిడ విజ్ఞప్తిని అపహాస్యం చేశాడు. అందుకు కార్ల్‌సన్ దిగ్భ్రమ చెందాడు (126). ఆమె ఒకప్పుడు పిండంగానే రూపొందినదని చెబితే బహుశ సానుభూతి వచ్చేదేమో. విశ్వాసపాత్రులకు ఈ పిండాలగురించి విపరీతమైన ప్రభావం ఉన్నది. మదర్ థెరెసా నోబుల్ బహుమానాన్ని ఆమోదిస్తూ గర్భస్రావం శాంతిని విధ్వంసం చేస్తుందని వ్యాఖ్యానించింది. నోబుల్ బహుమతికి అర్హురాలైన ఒక స్త్రీ అలాంటి విషయమై ఆ విధంగా ఎలా మాట్లాడగలిగింది. ఆవిడ ఆడంబరంగా చెప్పిన మాటల్ని గమనిస్తే క్రిష్టఫర్ హిచెన్స్ తన గ్రంథం ది మిషనరీ పొసిషన్ మదర్ థెరెసా ఇన్ థియరీ అండ్ ప్రాక్టీస్‌లో చెప్పిన విషయాలు చదవాలి.

అమెరికాలో గర్భస్రావానికి సహాయపడేవారిని బాధపెట్టే సంస్థకు వ్యవస్థాపకులుగా రాండల్ టెరీ ఉన్నాడు. అతడు అమెరికన్ తాలిబన్ 'నేను నావంటివారు అమెరికాను నడిపిస్తుంటే మీ వంటివారు పారిపోవాల్సిందే. లేకుంటే వెంటాడి పట్టుకుని ఉరితీస్తాం. ఇది అక్షరాలా పాటిస్తాం.'

గర్భస్రావానికి తోడ్పడే డాక్టర్లనుద్దేశించి అతడలా మాట్లాడాడు.

'దేశంలో ఉన్న అసహాయులతో వీరు తుడిచిపెట్టుకపోవాలి. ద్వేషం ..... కొట్టిపారేయాలి. మీపట్ల ద్వేషం మంచిదే. క్రైస్తవ జాతిని లక్ష్యంగా పెట్టుకున్నారు. బైబిల్ పట్ల మా విధిని నిర్వర్తిస్తాం. దేవుడి పిలుపు అందుకుంటాం. దేశాన్ని జయిస్తాం. బహుళవాదం అక్కరలేదు. సమాన అవకాశాలు వద్దు. దేవుడు 10 ఆజ్ఞలతో క్రైస్తవ జాతిని నిర్మించాలి. ఇందులో క్షమాపణలకు తావులేదు.' (127).

క్రైస్తవ ఫాసిస్ట్ రాజ్యాన్ని స్థాపించే ఇలాంటి ధోరణి అమెరికా తాలిబన్ పద్ధతి మాత్రమే. ఇస్లాం ఫాసిస్ట్ రాజ్యానికి ఇది ప్రతి రూపం. రాండర్ టెలీ రాజకీయాధికారంలో కానీ అమెరికా రాజాకీయాధికార్ని వహించేవారు ఈ ధోరణులపట్ల ఉదాసీనత వహించరాదు.

ప్రయోజకత ధోరణిలో గర్భస్రావ విషయాన్ని పరిశీలించేవారు ఇంకొక కోణంలో బాధల్ని దృష్టిలో పెట్టుకుని ఈ అంశాన్ని చూడవచ్చు. పిండం బాధపడుతుందా ? (నాడీమండలం రూపొందకముందే నశింపచేస్తే బాధ ఉండదు. ఒకవేళ నాడీమండలం ప్రాణం పోయినా వధ్యశాలలో ఆవును చంపినపుడు ఎలాంటి బాధ ఉంటుందో ఈ స్థితిలో అలాంటి బాధే ఉంటుంది. ) గర్భిణీ స్త్రీ; తన కుటుంబ గర్భస్రావం లేకుంటే బాధ నుండి విమోచన పొందుతారా. నాడీ మండలం రూపొందక ముందు పిండాన్ని తొలగించడానికి తల్లికి అవకాశం ఉండాలా లేదా ?

ఫలితాలను బేరీజువేసే వారు గర్భస్రావాన్ని వ్యతిరేకించవచ్చు. తప్పించుకునే వాదనలు చేయవచ్చు. పిండాలు బాధపడకపోవచ్చు కాని, మానవ జీవితాన్ని తప్పించడం పట్ల సహనం చూపే సంస్కృతి మంచిది కాదనవచ్చు. ఇది ఎక్కడికి పోతుంది. భ్రూణ హత్యకు దారితీయదా ? పుట్టుక అనేది నిబంధనలకు నిర్వచనం పలుకుతుంది. అలాంటి పుట్టుక పిండ స్థితిలో మరొకటి కనుగొనడం కష్టం అనవచ్చు. పుట్టుక క్షణాలకు ఇలాంటి ప్రాధాన్యతలు ఆపాదించవచ్చు.

భరించలేని బాధలతో ఉన్నవారు చనిపోతారంటే వ్యతిరేకించేటప్పుడు కూడా ఇలాంటి తప్పించుకునే వాదనలు చేయవచ్చు. ఒక నైతి తాత్వికుడు ఇలా అంటాడనుకుందాం : 'బాధల నుండి తప్పించడానికి డాక్టరు రోగుల్ని చంపేస్తే, ప్రతివారు డబ్బుకోసం తమ ఇంట్లో వృద్ధులను చంపేయవచ్చు. కేవల వాదాలనుండి తాత్వికులు బయటపడ్డా సమాజానికి కేవలం నిబంధనలో కూడిన క్రమశిక్షణ అవసరం. చంపరాదు. అనే నియమం లేకుంటే ఎక్కడికి పోయి ఆగుతామో తెలియదు. కొన్ని పరిస్థితులలో తప్పుడు కాలాలుగా కేవలవాదం చెడు ప్రయత్నాలకు దారితీయవచ్చు. మృతజీవులను తినకూడదని నిషేధం విధించడం కూడా కష్టం అయిపోతుంది. మనుషుల్ని తినే ఆచారం తప్పు అనడం కూడా విలువ లేకుండా అయిపోతుంది.

గర్భ స్రావానికి మతపరంగా వ్యతిరేకించేవారు తప్పించుకునే బాధలతో చెప్పే మాటలను కొట్టి పారేయాలి. వారి దృష్టిలో పిండం అనేది ఒక బిడ్డ అని, దానిని చంపడం హత్యకిందకు వస్తుందని అందులో వాదించడానికి ఏమీ లేదని అంటారు. ఇది కేవల వాదం. ఇందుకు నాందిగా పిండదశలో కణ రిశోధనను ఆపివేయాలంటారు. ఇందులో ఉన్న వైద్య శాస్త్ర విధానాన్ని వారు స్వీకరించరు. పిండాలలో కణాలు చనిపోతాయనే వారి వాదన. ఇందులో చాలా వైవిధ్యం ఉన్నది. స్త్రీల పిండాలు అండం పెంపొందించడానికి శరీరం వెలుపల కూడా తగిన రీతులు పెంపొందించే పద్ధతులను డాక్టరు ఇప్పటికే అభివృద్ధి చేశారు. ఆ శరీరం వెలుపల ఉత్పత్తి చేసిన వాటిని స్వీకరించి వాటిలో రెండో మూడో గర్భాశయంలో ప్రవేశపెడతారు. అందులో ఒకటో రెండో మాత్రమే బతుకుతాయి. మిగిలినవన్నీ చనిపోతాయి. ఈ పద్ధతికి సమాజం ఆమోదముద్రవేసింది. పిల్లలు లేని దంపతులకు సంతానాన్ని కలిగించే ఈ పద్ధతి ఎందరి జీవితాలకో ఆనందాన్ని సమకూరుస్తున్నది. మత కేవల వాదులకు ఇది పెద్ద సమస్యే. 2005 జూన్ 3న గార్డియన్ పత్రిక ఒక పెద్ద కథనాన్ని ప్రకటించింది. క్లినిక్‌లలో అదనంగా ఉన్న పిండాలను కాపాడాలని స్నో ఫ్లేక్స్ అనే సంస్థ నిరూపించింది. దేవుడు ఈ పిండాలను స్వీకరించి వాటిలో ...... రీతులు చూడమంటున్నారు. వాషింగ్టన్ రాష్ట్రంలోని ఒక స్త్రీ అలా కాపాడిన పద్ధతిలో నాల్గవ బిడ్డను ప్రసవించింది. ఇది చూచి కలవరపడిన ఆమె భర్త ఒక క్రైస్తవ నాయకుడిని సంప్రదించగా అతడు సలహా చెబుతూ బానిసలను కాపాడాలంటే బానిస వ్యాపారితో బంధం పెట్టుకోవాలన్నాడు. బహుశ అత్యధిక పిండాలు వాటంతటవి గర్భస్రావానికి గురవుతాయని తెలిస్తే వీళ్లేమంటారో మరి. అది సహజమైన అదుపుగా ప్రకృతిలో సంభవిస్తున్న విషయం.

సూక్ష్మాంగదర్శినిలో కణాలు అంతం కావడం పూర్తిగా రూపొందిన జీవి అంతం కావడం అనే విషయంలో నైతిక తేడాలున్నట్లు మత మనస్తత్వనిపుణులు గుర్తించలేదు. మార్క్ జర్గ్ మేయర్ తన టెర్రర్ ఇన్ ది మైండ్ ఆఫ్ గాడ్‌లో రాస్తూ ఒక ఫోటోను ప్రచురించాడు. మైకెల్ బ్రే, పవర్ హిల్ అనే ఇరువురు ఒక బేనర్ పట్టుకుని ఉన్నారు. అమాయక పసివాళ్ళను. చంపుతుంటే ఆపడం దోషమా ? అని రాసి ఉంది. వారు మంచి దుస్తులు ధరించి నవ్వుతూ ఉన్న యుకులు. వీరు గర్భ స్త్రా క్లినిక్‌లకు నిప్పు పెట్టి తగలబెట్టే దైవ సైనికుల సంఘానికి చెందినవాడు. డాక్టర్లను చంపాలని బాహాటంగా అంటున్నాడు. 1994 జులై 29న మాన్ హిల్ తుపాకితో డాక్టర్ జాన్ బిల్టన్‌ను అతడి సంరక్షుడు డేవిడ్..... ఫ్లారిడాలో వారి క్లీనిక్‌కు ముందు చంపేశాడు. తరువాత పోలీసులకు లొంగిపోయి భవిష్యత్తులో అమాయక పిల్లలను చంపకుండా ఆపడానికి డాక్టర్లు చంపేశారన్నాడు. మైకెల్ బ్రే అలాంటి చర్యల్ని సమర్థిస్తున్నాడు. దానికి నైతిక ప్రయోజనం ఉందంటున్నాడు. మతాన్ని గురించి నేనొక టెలివిజన్ డాక్యుమెంటరీ తీస్తూ కలరేడో స్ప్రిన్స్ పార్కులో అతడిని ఇంటర్వ్యూ చేశాను. (జంతు విమోచన ఉద్యమ దారులు ఇలాగే వైద్య పరిశోధనకు జంతువులను వాడే సైంటిస్టులను నైతిక రీత్యా

చంపుతానంటున్నాడు.)

బైబిల్ ఆధారంగా నీతిని చూస్తున్న బ్రేను కొన్ని ప్రశ్నలు వేశారు. వ్యభిచారం చేసేవారిని రాళ్ళు కొట్టి చంపమని బైబిల్ చెబుతున్నది. అది విని అతడు తెల్లబోతాడనుకున్నాడు. కానీ అతని సమాధానం నాకు ఆశ్చర్యం వేసింది. అలాంటి వారిని ఉరి తీయాలన్నాడు. బ్రే మద్దతుతో పాల్ హిల్ డాక్టర్‌ను..... చంపినపుడు చట్టాన్ని పాటించలేదని నేను పేర్కొన్నాను. కానీ అతడి చర్యల్ని బ్రే సమర్థించాడు. పసిబిడ్డల్ని చంపడం నిరోధించే ప్రయత్నంలో డాక్టర్‌ని హతమార్చడం తపప్పులేదన్నాడు. పాల్ హిల్ చిత్త శుద్ధితో నమ్ముతున్నా అతడివలె ప్రతివారూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే అరాచకం ప్రబలుతుందన్నారు. ప్రజాస్వామికంగా చట్టాన్ని మార్పుచేయడం మంచిది కాదా అన్నారు. అందుకతడు సాధానం చెప్తూ గర్భస్రావ హక్కులతో కూడిన చట్టాలను ప్రజలపై రుద్దేటప్పుడు ఇలాంటి సమస్యలు ఎదురవుతాయన్నాడు. అమెరికా రాజ్యాంగం, చట్టాలు ఎక్కడి నుంచి వస్తాయి అనే విషయం చర్చించాము. అప్పుడు తేలిన సమారసరి ఏమంటే ...... తాము ఇస్లాం చట్టాన్ని పాటిస్తామన్నట్లే బ్రే కూడా వాదించాడు దేశంలో ఉన్న ప్రజాస్వామిక చట్టాలకు తాము బద్ధులం కామన్నాడు.

2003లో పాల్ హిల్‌ను ఉరి తీశారు. డాక్టర్ విలల్ అతని అంగరక్షకుడిని చంపినందుకు ఈశిక్షపడింది. మతాన్ని ఎదుర్కొంటూ నేను అమరజీవినవుతానని అతడు ప్రకటించాడు. మితవాద పక్షంవారు గర్భస్రావాన్ని వ్యతిరేకిస్తూ అతడి ఉరిశిక్షను విమర్శించాడు. ఉరి శిక్ష వద్దంటున్న వామపక్షం వారు ఈ విషయంలో చేతులు కలిపి పాల్ హిల్‌ను అమరి జీవిగా చేయవద్దని ఫ్లోరిడా గవర్నర్ జబ్ బుష్‌ఉ కోరారు. హిల్‌ను ఇలా చంపేస్తే ఇంకా ఎక్కువ హత్యలకు ప్రోత్సాహమిచ్చినట్లవుతుందన్నారు. ఉరి శిక్ష వలన రావలసిన ఫలితం రాదన్నాడు. తనకు స్వర్గంలో గొప్ప బహుమానం లభిస్తుందని ఉరికంం ఎక్కుతూ హిల్ అన్నాడు. (128). ఇతరులు తనను అనుకరించాలని కూడా సూచించారు. అతడిని ఉరి తీస్తుండగా పగదీర్చుకునే చర్యలు సంభిస్తాయేమోనని పోలీసులు జాగ్రత్త పడవలసి వచ్చింది.

ఇదంతా సమస్య భిన్న కోణాలలో చూడడం వలన తలెత్తిన అంశం. మత రీత్యా గర్భ స్రావం హత్య అని భావించినవారున్నారు. పిండాన్ని బిడ్డ అనే పేరిట కాపాడాలని వారు ఉద్దేశించారు. గర్భస్రావాన్ని సమర్థించేవారు మత విశ్వాసం ఉన్నా లేకున్నా నైతిక రీతుల దృష్ట్యా ఆలోచించేవారు. వారు ఆదర్శ వాదులే. అవసరమైన రోగులకు వైద్య సౌకర్యం అందించాలనుకునేవారే. ఇరు వర్గాలు ఎదుటివారిని హంతకులుగా పరిణమించారు...... చిత్తశుద్ధికలవారే.

గర్భస్రావ క్లీనిక్‌లు సమర్థించిన ఒక స్త్రీ పాల్ హిల్‌ను ప్రమాద మార్గదర్శ వైకల్యం చెందిన వ్యక్తిగా చిత్రీకరించారు. కానీ పాల్‌హిల్ వంటి వారు తనను దేవుడు నడిపిస్తున్నాడని,త తాము నీతి మంతులమని మంచివారమని అనుకుటున్నారు. పాల్ హిల్ మతపరమైన ప్రమాదరక వ్యక్తి అంతే కాని మనో వైకల్యం గల వాడు. కాదు. అతడి మత ధోరణి ప్రమాదకరమైనది. అతని మత విశ్వాసం దృష్ట్యా డాక్టర్ విలల్‌ను చంపడం సరైనదే. ఇందులో దోషం ఏమంటే అతడి మత విశ్వాసమే. మైకెల్ బ్రే కూడా మానసిక వైకలయం ఉన్నవాడు కాదు. అతడూ చిత్త శుద్ధి కలవడే ఆలోచనా పరుడే కానీ విషపూరితమైన మత ఆలోచనలను అతడిని ఆవేశించాయి. గర్భ స్రావానికి వ్యతిరేకు లంతా తీవ్రంగా మత ప్రభావితులే. గర్భ స్రావాన్ని సమర్థించేవారు. మతేతర నైతిక తత్వాన్ని అనుసరిస్తున్నారు.. పిండాన్ని చంపడానికి, డాక్టర్లను చంపడానికి తేడాచూపని పాల్ హిల్ మరియు మైకెల్ బ్రే నైతిక విచక్షణలు లేనివారు. ఒక కప పిండం తొలి దశలో ఎలా ఉంటుందో అలాంటిదే మానవ పిండం దశకూడా. ఇందుకు భిన్నంగా ఒక డాక్టర్ జ్ఞాని, ఉద్వేగాలతో కూడిన వ్యక్తి ఆశలు, ప్రేమలు, భయాలు ఉన్న జీవి. అతనికి భార్య పిల్లలు తల్లిదండ్రులు ఉంటారు. ఈ తేడానలను గమనించాలి.

పాల్ హిల్ చంపేసిన డాక్టర్ ఎవరినీ బాధించలేదు. పాల్ హిల్ పూర్తిగా పెంపొందించిన జీవిని చంపేశాడు. నాడీ మండలం పెంపొందిన పిండం బాధలకు లోను కాదు. గర్భ స్రావాన్ని ఆలస్యంగా చేసినప్పటికీ అందులో బాధా నివారణ కార్యక్రమాన్ని గమనించాలి. మానవ పిండాలు అదే దశలో ఉన్న గోవులు, గొర్రెల పిండాలవలె ఉంటాయి. పిండాలు ఆ దశలో మానవులకు జంతువులకు తేడాలు చూపవనేది తెలుసుకోవాలి. వధ్య శాలలో మత కారాణాలుగా గొంతులు కోసే పద్ధతి పిండాల విషయంలో లేదు.

బాధలు గురించి చెప్పడం కష్టం (129) వివరాలు వివాద్పాదం కావచ్చు. ఇందులో మత కేవల నైతిక తత్వానికి మతేతర ఫలితానికి తేడా చూడాలి. ఒక వర్గం వారు పిండాల బాధ ప్రస్తావిస్తారు. మరొక వర్గంవారు అవి మానవ జీవులని చూస్తారు. మతపరమైన నైతిక వాదులు పిండం ఎప్పుడు మానవ జీవిగా పెంపొందుతుంది అని అడుగుతారు. సెక్యులర్ నైతిక వాదులు అది మానవ జీవి అవునా కాదా అని కాక

పెంపొందే పిండం ఏ దశలో బాధలకు లోనవుతుంది అనేది ప్రధానంగా వ్యవహరిస్తారు.

దోషం ఎక్కడ

మానవ పిండం బాధ పడుతుందా పడదా ? అనే సంగతి అలా ఉంచండి. ఏ మేరకు బాధపడే స్థితి ఉంటుంది అనేది చూడాలి. గర్భ స్రావం వలన పిండం భవిష్యత్తులో పూర్తిగా పెరగకుండా అయిపోతుంది అన్నారు. ఈ వాదనలో భిన్న దశలున్నాయి. లైఫ్ సైన్సులో పీటర్, జీన్ మెడవార్ ఈ విధంగా అన్నారు. బ్రిటిష్ పార్లమెంట్ సభ్యుడు, ప్రముఖ రోమన్ కాథలిక్ నార్మన్ సెయింట్ జాన్ స్టెవాస్ ఇలా అన్నాడు : అతడు తన వాదనను మారిస్ బెర్రీ (1874-19.... ) నుండి స్వీకరించాడు. ఇరువురి మధ్య జరిగిన సంభాషణలను ఇక్కడ పేర్కొన్నారు.

'గర్భస్రావాన్ని గురించి మీ అభిప్రాయం తెలుసుకోవాలని ఉంది. తండ్రికి సుఖరోగం ఉన్నది. క్షయ రోగం ఉన్నది. పుట్టిన నలుగురు పిల్లల్లో ఒకరికి అంధత్వం కాగా, రెండవ బిడ్డ చనిపోయాడు. మూడవ బిడ్డ చెవుడు మూగ తనం తెచ్చుకున్నాడు. నాలుగవ బిడ్డ క్షయ వ్యాధితో బాధపడుతున్నాడు. ఆ దశలో ఏమంటాం ?

నేను గర్భం తనకిస్తాను.

అంటే పుట్టబోయే గొప్ప వ్యక్తిని చంపేస్తాననమాట.

ఇక్కడ జీవితాన్ని కొనసాగించాలనేవారు ఈ ఉదాహరణను వెబ్ సైట్లో ప్రస్తావిస్తుంటారు. వాస్తవాలను కప్పిపుచ్చుకుంటారు. అలాంటిది మా ప్రస్తావనను చూద్దాం : 'ఒక గర్భిణీ స్త్రీకి అప్పటికే ఎనిమిది మంది పిలల్లలున్నారు. ఒకరు చెవిటి వారు, ఇరువురు అంధులు, ఒకరు మానసిక రోగి. ఆమెకు గర్భస్రావం కావాలంటావా ? అవును అంటే పుట్టబోయే గొప్ప జీవి బీథోవెన్ వంటివారిని చంపినట్లే. అంటే బీథోవెన్ తొమ్మిదవ వాడిగా పుట్టాడు. అలాంటి వాడిని చంపాలా ? అని అర్థం వచ్చేటట్లు విద్యార్థులకు ప్రశ్న వేసిన ఒక ప్రొఫెసర్‌ను ఇక్కడ ఉదహరించాడు. అతని పేరు ఎల్. ఆర్. యాగ్రూ. ఇలాంటి వ్యక్తి ఉన్నాడో లేదో తెలియదు కాని వెబ్‌సైట్‌లో ఈ కథనాలు వ్యాప్తిలోకి వచ్చాయి.

ఇది తప్పుడు ప్రచారానికి పరాకాష్ట బీథోవెన్ 9వ వాడుగా పుట్టలేదు. రెండవ వాడిగా పుట్టాడు. అతనికి చెవుడు గుడ్డి తనం, మూగ, మానసిక వైకల్యం లేవు. తల్లిదండ్రులకు సుఖరోగాలు లేవు. తల్లి ఉత్తరోత్తర క్షయతో చనిపోయింది. కావాలని ప్రజలను తప్పుదోవలు పట్టించే స్వార్థపరులు ఇలాంటి కథలను ప్రచారంలోకి తెస్తున్నారు. ఈ వాదనలు చాలా చెడ్డవి. ఇందులో దోషాలను చూపెట్టడానికి పీటర్, జీన్ మెడావర్ సందేహించాల్సిన అవసరం లేదు. (సర్ పీటర్ మెడావర్ 1860లో వైద్యంలో నోబుల్ బహుమతి గ్రహీత.) తల్లి క్షయరోగి తండ్రి సుఖరోగ బాధితుడు అయినప్పుడు బీథోవెన్ వంటి సంగీత మేథావిని కనకుండా గర్భస్రావాన్ని పోత్సహించడం మంచిది కాదని ఇక్కడ వాదనలలో సారాంశం. (131) ఈ విషయాన్ని అవగాహన చేసుకోవడానికి మతపరంగా పెంచే రీతుల నుండి స్వేచ్ఛ కావాలి. వెబ్‌సైట్లలో చేసిన వాదనలలో తప్పుడు తర్కం ఎవరూ ప్రస్తావించలేదు. పైగా దోషబద్ధమైన వాదన ఊబిలో ఇరుక్కుపోయారు. పైగా మెడవార్ ఇందుకు ఆధారమని కూడా చెప్పారు. విశ్వాసానికి లొంగిపోయిన వీరంతా మెడవార్‌ను ఉదహరించడం విడ్డూరం. ఇలాంటి వాదనలను చావుదెబ్బ కొట్టినవాడు మెడవార్ అని వారికి తెలియదు.

మానవ శక్తి అనే వాదన చేస్తున్నవారు ప్రతిసారీ లైంగిక సంపర్కం జరిగినప్పుడు మానవ ఆత్మను ఉనికిలోకి రాకుండా చేస్తున్నామని బహుశ గ్రహించడంలేదేమో. సంపర్కం జరిగినప్పుడల్లా జీవితానికి అనుకూలంగా వాదించేవారు. పుట్టబోయే పిల్లల్ని చంపేస్తున్నట్లు వాదిస్తారేమో తెలియదు మరి. చెరచటం కూడా అడ్డుకోరాదని అది కూడా పుట్టబోయే పిల్లల్ని రానీయకుండా చేయడమని అంటారేమో తెలియదు. బీథోవెన్ వంటి వారు పుట్టకుంటా పోతారని చెప్పే వాదన చాలా చెడ్డ తర్కం. ప్రతి రేతస్సు అణువు పవిత్రమని మైకెల్ పాలిన్ ది మీనింగ్ ఆఫ్ లైఫ్ అనే సినిమాలో ఈ విషయం చూడవచ్చు. మతపరమైన కేవల వాదాలతో మనసులు కలుషితం అయినప్పుడు ఇలాంటి బీథోవెన్ దోషాలు దొర్లుతాయి.

జీవితానికి అనుకూల వాదనలలో నిజంగా అలాంటి అర్థం లేదు. ఇక్కడ మానవ జీవితానికి అనుకూలమైన వాదన అని పరిణామంలో జీవకణాల ప్రత్యేక హక్కులు గనించాలని బహుశ వారు తెలుసుకోవట్లేదు. గర్భస్రావానికి వ్యతిరేకంగా వాదించామో పరిణామం వాస్తవమని గ్రహించకపోవచ్చు. విజ్ఞానంపట్ల వారికున్న అజ్ఞానాన్ని తొలగించడానికి సంక్షిప్తంగా చెబుతారు.

పరిణామం విషయం సర్వ సాధారణమైనది. పిండ కణానికి చెందిన మానవత్వం నైతిక స్థాయిని ఆపాదించుకున్నది కాదు. భూమి మీద జీవులు చింపాంజీ స్థాయి వరకు వచ్చి పరిణామం జరగాల్సి ఉండగా ఈదశకు చేరుకున్నామనే గ్రహించాలి. మధ్యస్థ దశలో మనుగడ సాగించిన ఒక జీవి ఆఫ్రికాలో మూరుమూల ఉన్నట్లు కనుగొన్నారనుకుందాం. (ఆస్ట్రేలో పిత్రికస్ అఫారిన్సిస్) దీనిని మానవ జీవిగా చూస్తామా

లేదా ? మావంటివారు చూడరు. కొత్త ఆసక్తికరమైన జీవిని ఎదుర్కొన్నామని అనుకుంటాం. కేవల వాది అయితే తమ నీతి సూత్రాలని అన్వయిస్తూ దానికి ప్రత్యేకస్థాయి ఇవ్వాలంటాడు. బహుశ దక్షిణాఫ్రికాలో జాతి విచక్షణ న్యాయస్థానాల వంటివి పెట్టి విచారించాననవచ్చు కూడా.

ఈ విషయంలో స్పష్టమైన సమాధానం రాబట్టడానికి ప్రయత్నించినా మనకర్థమయ్యేదేమంటే పరిణామ దశలో మధ్యస్థ స్థితిలో ఇలాంటి జీవులు ఉండవచ్చు అని తెలుసుకోవడమే. పరిణామంలో సహజమైన అంచులు లేవు. ఈ అంచులు అనే భ్రమ సృష్టించడానికి కారణం మధ్యస్థ పరిణామ స్థితి అంతం కావడమే. ఇతర జీవుల కంటే మానవులు ఎక్కువ బాధలకు లోనవుతాననవచ్చు. మానవులకు ప్రత్యేక స్థాయిని ఆపాదించవచ్చు. కానీ పరిణామంలో అలాంటివి లేవు. పరిణామంలో కేవలం నీతి విచక్షణ అనేది కొట్టిపారేశారు. బహుశ ఇందుకే కాబోలు పరిణామాన్ని సృష్టివాదులు వ్యతిరేకిస్తారు. నైతిక ఫలితంగా వారు ఈ విషయాన్ని చూస్తారు. నైతికంగా వాంఛనీయమైన విషయం పేరిట వాస్తవ ప్రపంచాన్ని గమనించకపోవడం దోషబద్ధమే.

విశ్వాసంలో మితవాదం మౌఢ్యాన్ని పోషిస్తుందా ?

అమెరికాలో క్రైస్తవులు గర్భస్రావ కేంద్రాలను విచ్ఛిన్నం చేయడం ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్లు స్త్రీలపట్ల వారి క్రూర హింసాచర్యలు ప్రస్తావించినప్పుడు ....... ఇరాన్‌లో అయోతులాల ఆధ్వర్యాన, సౌదీ అరేబియాలో సౌద్ యువరాజుల పాలనలో స్త్రీలు కార్లు నడపలేక పోవడం పక్కన పురుష బంధువు లేకుండా ఇల్లు వదలి వెళ్ళలేకపోవడం ప్రస్తావించవలసిన అంశాలివి. సౌదీ అరేబియాలో స్త్రీలపట్ల జరుగుతున్న విధానం జాన్ గుడ్‌విల్ తన ప్రైస్ ఆఫ్ ఆనర్‌లో బయటపెట్టాడు. ఇలాంటివి మత రాజ్యాలలో జరుగుతున్నాయి. లండన్‌లో ఇండిపెండెంట్ పత్రిక రచయిత జాన్ హానీ రాస్తూ : ముస్లిం స్త్రీలలో తిరుగుబాటు తేగలిగితే జిహాద్ వాదులకు గుణపాఠం నేర్పినట్లవుతుందన్నాడు (132).

క్రైస్తవులలో చూస్తే అమెరికాలోని మధ్య-తూర్పు ప్రాంతాలలో బైబిల్ విశ్వాసంతో సాగుతున్న క్రైస్తవులు పాలస్తీనాను పాలించడానికి దేవుడు ఇజ్రాయల్‌కు హక్కు ఇచ్చాడనుకుంటున్నారు. (133) దేవుడు రెండోసారి వస్తాడని బైబిల్ ప్రకారం నమ్ముతున్నవారు అణుయుద్ధాన్ని కూడా కోరుతున్నారు. శామ్ హారిస్ లెటర్ టు ఎ క్రిష్టియన్ నేషన్‌లో ఇలా రాశాడు :

'న్యూయార్క్ నగరం అగ్నికి ఆహుతి అయితే అమెరికా జనాభాలో కొంతమంది అందులో కూడా ఆహ్వానించదగిన అంశం గమనించి క్రీస్తు తిరిగి వచ్చేదానికి అదొక సూచన అంటారు. అలాంటి గుడ్డి నమ్మకాలు మన భవిష్యత్తు సామాజికంగా ఆర్థికంగా భౌగోళికంగా పరిసరాల రీత్యా పెంపొందించుకోవడానికి తోడ్పడవు. అమెరికా ప్రభుత్వంలో కొంతమంది ఇలాంటి నమ్మకాలతో ప్రపంచం అంతం కాబోతున్నదని అదంతా దివ్యంగా ఉంటుందని భావిస్తే ఫలితాలు ఎలా ఉంటాయో ఊహించండి. మత మౌఢ్యంతో అమెరికా జనాభాలో సగం మంది ఇలాంటివి నమ్మితే నైతిక, మేథస్సు పూరిత అత్యవసర పరిస్థితి ఏర్పడిందనుకోవాలి.

కాలానుగుణంగా మారే నీతికి దూరంగా ఇలాంటి మత విశ్వాసాలు కొందరు ప్రజల్ని దారితప్పిస్తాయనుకోవాలి. మత కేవల వాదంలో అంధకారం వైపు ఇలాంటి వారు ఉంటారు. వారు అతి వాదులు. విశ్వాసం ఉన్న వాతావరణంలోను అతివాదం సహజం వికసిస్తుంది.

జులై 2005లో ఆత్మాహుతి దళాలు లండన్‌లో దాడి జరిపాయి. బస్సులో రైలులో ఈ దాడి జరిగింది. అమెరికాలో ప్రపంచ వాణిజ్య కేంద్రంపై 2001లో జరిగినంత దారుణంగా ఇది లేదు కానీ బ్రిటన్‌లో ఆ సంఘటన మాత్రం భయభ్రాంతులకు గురయింది. వార్తా పత్రికలు ఈ విషయాన్ని రాస్తూ నలుగురు యోగులు ఆత్మాహుతితో ఎందరో అమాయకుల ప్రాణాలను బలిగొన్న విషయం ప్రస్తావించాడు. ఆ హంతకులు బ్రిటిష్ పౌరులు. క్రికెట్ ప్రేమికులు. సత్ప్రవర్తకులు.

అలాంటివారు ఈ పనికి ఎందుకు పూనుకున్నారు. పాలస్తీనాలో జపాన్‌లో శ్రీలంకలో చేసినట్లు కాక ఈ ఆత్మాహుతి దళం తమ కుటుంబాలను వీరోచితంగా ఆదరిస్తారని పారితోషికాలతో పోషిస్తారని అనుకోలేదు. పైగా వీరి బంధువులు దాక్కోవలసి వచ్చింది. ఒకవ్యక్తి అయితే గర్భిణీతో ఉన్న భార్యను విధవరాలిని చేసి పసివాడికి తండ్రి లేని దుస్థితి కల్పించాడు. ఆత్మాహుతి చేసుకున్నవారు వారికే కాక వారి కుటుంబాలను బ్రిటన్‌లో ముస్లింలకు తీవ్ర సంకటం కల్పించారు. అలాంటి ఉన్మత్త చర్యలు కేవలం మత విశ్వాసం వల్లనే సంభవిస్తాయి. ఆల్‌ఖైదా నాయకుడు ఓసామ బిన్ లాడెన్ చేసిన పని ఉదాహరణగా తీసుకుంటే ప్రపంచ వాణిజ్య కేంద్రాన్ని ధ్వంసం చేయాలని అందులోని వారిని హతమార్చాలని ఎందుకనుకుంటారు ? ఇలాంటి ప్రశ్నలకు కేవలం బిన్ లాడెన్ దోషి అని చెప్పి బాధ్యలనుండి తప్పుకుంటే చాలదు. శామ్ హారిస్ ఇలా

అన్నాడు :

'బిన్ లాడెన్ వంటి వ్యక్తులు నమ్మిందే చెబుతారు. ఖురాన్ అంత సత్యం అని అనుకుంటారు. 19మంది చదువుకున్న మధ్యతరగతి వ్యక్తులు కొన్ని వేలమందిని చంపడానికి తమ జీవితాలని పణంగా పెట్టారు. దీనివలన స్వర్గానికి సూటిగా వెడతామనుకున్నారు. మానవ ప్రవర్తన ఇంత సంతృప్తికరంగా సంపూర్ణంగా వివరించడం అరుదైన అంశం. ఇలాంటి వివరణ అంగీకరించడానికి మనం ఒప్పుకోవడం లేదు ఎందుకని ?' (134)

గ్లాస్‌గో హెరాల్డ్ పత్రికలో 2005 జులై 24న రాస్తూ మూరెల్ గ్రే లండన్ బాంబుల గురించి ఇలా రాశాడు :

'జార్జ్ బుష్, టోనీ బ్లయర్ జంట వహించిన హీన పాత్రకు అందరినీ నెపం వేస్తున్నారు. కానీ నిందించాల్సిన ... ఒకే ఒకటున్నది. ఈ హింసకు దారుణానికి భయానక చర్యకు, అజ్ఞానానికి, భీభత్సానికి కారణం మతం. ఇది స్పష్టమైన వాస్తవం. అటు ప్రభుత్వం ఇటు మీడియా పత్రికలు ఆ విషయాన్ని తెలియనట్లు నటించడం ఆశ్చర్యకరం.'

పాశ్చాత్య రాజకీయవాదులు మతం అనే మాటను వాడకుండా, హింసకు వ్యతిరేకంగా యుద్ధం అని ప్రకటించడం గమనార్హం. తీవ్రవాదులు కేవలం దోషాలతో కొట్టుకుపోతున్నారని అంటారు. కానీ అది వాస్తవం కాదు. క్రైస్తవ హంతకులవలె గర్భస్రావం డాక్టర్ల మీద అత్యాచారం చేయల..... వారు మతి భ్రమణ చెందిన వారు కాదు. మత పరంగా వారు వారి హేతువులు పాటిస్తున్నారు. వారి చర్యలు మంచిదే అనుకుంటున్నారు. అదంతా సైతానుకు పూనకం వలన చేస్తున్నామనుకోవడం లేదు. పసితనం నుండి ప్రశ్నించకుండా అంధ విశ్వాసంలో పెరిగినందున అలాంటి దారుణ పరిస్థితి వచ్చింది. పాలస్తీనాలో ఒక ఆత్మాహుతి దళ సభ్యుడు బాంబు పేల్చడంలో విఫలం అయినపుడు పట్టుదలగా ఇజ్రాయెల్ వాసులను ఎందుకు చంపుతున్నావని అడిగితే పగ తీర్చుకోవడానికి కాదు. అమరజీవి కావడానికి అని చెప్పినట్లు శామ్ హారిస్ రాశాడు. 2001 నవంబర్ 19న న్యూయార్కర్ పత్రిక ఆత్మాహుతి దళాలు విఫలమైన నస్రాహసన్ ఇంటర్వ్యూను ప్రచురించింది. అతడు పాలస్తీనా యువకుడు 27 సంవత్సరాల ప్రాయంవాడు. స్వర్గంపట్ల ఆకర్షితుడై రమణీయంగా దాని గురించి చిత్రించిన అంశం నచ్చక మత నాయకులు, బోధకుడు నూరిపోసిన కవితామయమైన స్వర్గం ఇలా ఉంటుందనుకున్నాడు :

'అమరజీవి ఆకర్షణలో ఏముంది ?

దైవ భావన శక్తి పైకి ఆకర్షిస్తుండగా లోక వస్తువుల ఆకర్షణ కిందకు నెట్టేస్తుంది. అలాంటివాటిపట్ల అమరత్వం కోల్పోయినవారు ఆకర్షితులు కాదు. నీ పథకం విఫలం అయితే ఏమవుతుంది అని అడిగితే, ఏమైనా ప్రవక్తను అతడి సహచరులను కలుసుకుంటాను.

ఈదుతూ, తేలుతూ శాశ్వతత్వంలోకి ప్రవేశిస్తున్న భావన మాలో కలిగింది. మాకు సందేహాలు లేవు. అల్లాఎదుట, ఖురాన్ పై ఊగిసలాడకుండా ప్రమాణం చేశాను. అది జిహాద్ ప్రమాణం. స్వర్గం ప్రవక్తలకు అమర జీవులకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. జిహాద్ చేసిన మార్గాలు వేరే ఉన్నాయి కానీ ఈ చర్య చాలా మధురమైనది. అల్లా కోసం చేసే అమరజీవి చర్య బాధించదు.

ఆత్మాహుతి చర్యకు వేసిన పథకం గురించి అతడు వీడియో తీసి పెట్టాడు. అమరత్వం గొప్పదనాలు గురించి ప్రశ్నలు సమాధానాల రూపంలో ఉన్నది.

ఆ దశలో యువకుడు పథకం వేసిన వారు మోకరిల్లి ఖురాన్‌పై కుడి హస్తం పెట్టి సిద్ధంగా ఉన్నారా, నేను, మీరు స్వర్గంలో ఉంటారు. (135).'

నేను ఆత్మాహుతి దళ సభ్యుడి స్థానంలో ఉంటే పథకం వేసినవాడితో నీవెందుకు ఆత్మాహుతికి సిద్ధపడవు. స్వర్గానికి ముందుగా ఎందుకు వెళ్ళవు అని అడిగేవాడు. కాని అసలు విషయం ఏమంటే వారు చెప్పేది నిజంగా నమ్ముతున్నారు. దీనిని బట్టి సందేశం ఏమంటే మనం ఆరోపించాల్సింది మతాన్నే కాని, మత తీవ్రవాదాన్ని కాదు. మతంలో వాస్తవమైనా మర్యాదపూర్వకమైన విషయమేదో ఉన్నట్లు భావించడమే దోషం. వోల్టేర్ సరిగా చెప్పాడు. అసంభవాలను నమ్మేటట్లు నచ్చచెప్పినవారు నీ చేత ఎలాంటి దారుణ చర్యలనైనా చేయిస్తారు అన్నాడు. బెర్ట్రాండ్ రస్సెల్ చెబుతూ చాలామంది ఆలోచించడానికి ముందు చస్తారన్నాడు.

మత విశ్వాసం గౌరవించాలని ఒప్పుకున్నంత కాలం ఒసామాబిన్‌లాడెన్, ఆత్మాహుతిదళాలను గౌరవించకుండా ఉండలేదు. మత విశ్వాసాన్ని గౌరవించకుండా కొనసాగితే అది మంచి మార్గాంతరం అవుతుంది. కనుక విశ్వాసం మంచిది కాదని చెప్పడమే నా ఉద్దేశ్యం. ఇందులో తీవ్రమైన మూఢ విశ్వాసం మాత్రమే వ్యతిరేకిస్తాననడం సరికాదు. మతంలో మితవాద ధోరణులు, అతివాదంగా కనిపించకపోయినా అది అతివాదానికి దారితీసే మార్గాలే.

ఇక్కడ మత విశ్వాసాల గురించి ప్రత్యేకత ఏమీ లేదనవచ్చు. విపరీత దేశభక్తి జాతి అభిమానం కూడా అతి వాదానికి మారు రూపాలని అని వచ్చు. జపాన్‌లో కామికాజస్, శ్రీలంకలో తమిళటైగర్స్ వంటి కొన్ని ఉదాహరణలుగా చూపవచ్చు. కానీ మత విశ్వాసం హేతుబద్ధమైన ఆలోచనను నోరు నొక్కి విజృంభిస్తుంది. ఇందుకు కారణం చావు మాత్రమే అంతం కాని స్వర్గ జీవితం దివ్యమైనదని చెప్పడానికి ఇంకా వివరించాలంటే ప్రశ్నించడాన్ని నిరుత్సాహ పరచి

అణచివేయడమే కారణం

క్రైస్తవం, ఇస్లాం ప్రశ్నించకుండా ఉండమని అదే ధర్మం అని పిల్లలకు నూరి పోస్తాయి. నమ్మేదానికి ఆధారాలు అవసరం లేదంటారు. ఎవరైనా తన విశ్వాసంగా ఒక విషయాన్ని నడిపిస్తే వారిని మిగిలినవారు గౌరవించాలంటారు. ప్రశ్నించరాదంటారు. అది ప్రపంచ వాణిజ్య కేంద్రాన్ని విధ్వంసం చేసే స్థాయికి చేరే వరకు ఇలాగే మాట్లాడతారు. ఆ తరువాత సమాజ నాయకుల పేరిట కొందరు బయల్దేరి ఈ అతివాదం అసలు విశ్వాసాన్ని తప్పుదోవన పట్టించినందున వక్రీకరించిందని భాష్యం చెబుతారు. విశ్వాసంలో వక్రీకరణ ఏముంటుంది. నిష్పాక్షికంగా సమర్థనీయం కాని విషయం ప్రామాణికంగా రుజువు చేయలేని విషయం విశ్వాసం అయినప్పుడు ఇక చెప్పేదేముంది ?

వై ఐ యామ్ నాట్ ల ముస్లిం ? గ్రంథంలో ఇబన్ వారక్ ఇస్లాం పండితుడిగా ఇలాంటి అంశాలు విడమర్చి చెప్పాడు. ఈ పుస్తకానికి ది మిత్ ఆఫ్ మోడరేట్ ఇస్లాం అంటే బాగుండేది. ఆ శీర్షికన ప్యాట్రిక్ సుఖదేవ్ 2005 జులై 30న లండన్ స్పెక్టేటర్ పత్రికలో రాశాడు : ముస్లింలలో అధిక సంఖ్యాకులు హింసను పెట్టకుండా నివసిస్తున్నారు. ఖురాన్‌లో ఇందుకు తగ్గట్టు శాంతికి అనుకూలమైన వచనాలు యుద్ధానికి అవసరమైన సూత్రాలు ఉన్నాయి. ఎవరికి ఏం కావాలో అది ఎంపిక చేసుకోవచ్చు.

ఖురాన్‌లో తటస్థ విరుద్ధత్వాలు విరించడానికి ఇస్లాం పండితులు ప్రక్షిప్త, నిక్షిప్త పాంత్యాంశాలను పేర్కొంటారు. మహమ్మదు మక్కా ఉన్న రోజులలో శాంతికి సంబంధించిన ప్రవచనాలు ఖురాన్‌లో ఉన్నాయి. అతడు మదీనాకు పారిపోయిన తరువాత హింసాత్మకమైన వచనాలు వచ్చాయి :

ఇస్లాం శాంతి పూరితం అనే మంత్రం 1400 సంవత్సరాల నాటిది. ఇస్లాం కేవలం 13 సంవత్సరాలు మాత్రమే శాంతియుతంగా ఉన్నది. నేటి రాడికల్ ముస్లింలకు ఇస్లాం అంటే యుద్ధం అని చెబితే సరిగా చెప్పినట్లవుతుంది. లండన్‌లో రెండుసార్లు బాంబులు వేసినప్పుడు ఇస్లాం ముతాల గురించి అల్‌గురాబా వ్యాఖ్యానిస్తూ హింస అనేది ఇస్లాంలో భాగం అని ఎవరైనా అంటే వారు కాఫీలు అన్నాడు. కాఫీలు అంటే నమ్మకం లేనివాడు. ముస్లిమేతరుడు. ఇది అవమానకరమైన మాట.

ఆత్మాహుతి దళాలలో ఉన్న యువముస్లింలు బ్రిటన్‌లో ముస్లిం సమాజంలో ఆషామాషీగా వచ్చినవారు కాదు. ఇస్లాం భాష్యాన్ని జీర్ణించుకుని రంగంలోకి దిగినవాడే.'

అటు ముస్లింలలోను, ఇటు క్రైస్తవులలోను పిల్లలకు మత విశ్వాసమే ధర్మం అని చెప్పడమే దారుణమైన అంశం. విశ్వాసం దోషపూరితమైనది. దానికి ఎలాంటి సమర్థన అక్కరలేదు. వాదబలం అవసరం లేదు. పిల్లలకు ప్రశ్నించకుండా నమ్మమని అదే ధర్మం అని చెప్పడం వలన మారణాయుధాలు వాడే జిహాద్ గణం, క్రైస్తవ క్రూసేడ్ వ్యక్తులుగాను మారుతున్నారు. అమర జీవులకు స్వర్గంలో స్థానం లభిస్తుందని నూరి పోయడం వలన వారికి భయం లేకుండా పోయింది. పిల్లలకు ప్రశ్నించడం ఆలోచించడంలో ఆత్మాహుతి దళాలు ఉండవు. మత బడులలో పిల్లలకు బాగా నూరిపోసి అన్నిటికంటే రోజూ దైవ సేవలో ఆత్మాహుతికి సిద్ధపడడం అవసరమని చెప్పడమే ఇలాంటి దారుణానికి దారి తీస్తున్నది. మదరసాలలో ఆకర్షణీయంగా పాటలు పాడుతూ పవిత్ర గ్రంథంలో ప్రతి మాటను చిలక పలుకుల వలె కంఠస్థం చేయించి నూరి పోసేవారు మర్యాదరస్థులుగా కనిపించే మత బోధకులే. మత నమ్మకం ఎంతో ప్రమాదకరమైనది. పిల్లల మనసులోను ఇది తీవ్రంగా కలుషిత పరుస్తుంది. మతం బాల్య దశను చెరుస్తున్నది.

## 9. బాల్య దశ
## చెరుస్తున్న మతం
## తప్పించుకునే తీరు

*'ప్రతి గ్రామంలో ఒక వెలుగుంటుంది - ఉపాధ్యాయుని రూపంలో*

అది ఆర్పేసేది మతపరమైన పురోహితుడు

-- విక్టర్ హ్యూగో

ఇటలీలో జరిగిన ఒక సంఘటనతో ఈ అధ్యాయాన్ని ప్రారంభిస్తాను. నేడు ఇలాంటిది జరగక పోవచ్చు. కానీ వీటి వెనుక ఉన్న మనస్తత్వం ఇప్పటికీ కనిపిస్తున్నది. పిల్లల పట్ల నేటి మత ధోరణి దయనీయంగా ఉన్నట్లు 19వ శతాబ్దంలో జరిగిన ఒక మానవ విషాదాంత గాథ సూచిస్తున్నది.

1888లో యూదు తల్లిదండ్రుల కుమారుడు 10 సంవత్సరాల వయస్సులో పోలీసుకు చిక్కాడు. అతడిపేరు ఎడ్గాడో మోర్టారా. మత హింస ఉత్తర్వుల ప్రకారం అతనిని బలవంతంగా ఈడ్చుకెళ్ళారు. ఏడుస్తున్న తల్లి దారుణంగా భావిస్తున్న తండ్రి నుండి అతడిని తీసుకెళ్ళి యూదులను ముస్లింలను మత మార్పిడి చేసే గృహంలో పెట్టారు. అది రోమ్‌లో ఉన్నది. అక్కడ రోమన్ కాథలిక్‌గా పెరిగాడు. పురోహితుల పర్యవేక్షణలో కొద్దికాలంపాటు తల్లిదండ్రులను చూడనిచ్చినా ఆ తరవాత వారెన్నడూ తమ బాలుణ్ని చూడలేదు. ది కిడ్నాపింగ్ ఆఫ్ ఎడ్గాడో మోర్టారా అనే పుస్తకంలో డేవిడ్ కెర్జర్ ఈ విషయాలు రాశాడు. ఆ రోజులలో ఇటలీలో ఎడ్గాడో వంటి కథలు సర్వసాధారణమైనవే. పురోహితుడు ఇలా పిల్లలను ఎత్తుకు పోవడం ఒకే కారణంతో జరిగింది. పిల్లలని కాథలిక్కులు మతంలోకి మార్చి నూరిపోసేవారు. అలా మార్చిన పిల్లలు ఆ తరువాత క్రైస్తవులుగానే మిగిలిపోతారు. క్రైస్తవ పిల్లలు యూదుల తల్లిదండ్రుల వద్ద ఉండటం సహజంకాదు గనక, ప్రపంచం ఎంత ఆగ్రహిస్తున్నా వారిని క్రైస్తవులుగానే పెంచారు. కాథలిక్ పత్రిక సివిల్టా కాథలికా ఇలాంటా ఆరోపణలను సంపన్న యూదుడు అంతర్జాతీయ అధికార బలంతో అలా ప్రచారం చేస్తుంటారని కొట్టి పారేశాడు.

ఎడ్గామోర్టారో చరిత్ర ఎంత విచారానికి దారి తీసినా అలా సంఘటనలు చాలా జరిగాయి. .జ....... 14 సంవత్సరాల కాథలిక్ బాలిక కానా ఓర్సీ కొన్నాళ్ళు అతనిని సంరక్షించింది. అప్పుడు జబ్బు పడ్డాడు. అతడు చనిపోతాడేమోనని భయపడింది. క్రైస్తవుడుగా పూర్తి ...... చెందకుండా చనిపోతే నరకానికి పోతాడని నమ్మకంతో పొరుగున ఉన్న కాథలిక్ సలహా పొందింది. ఎలా బాప్టయిజ్ చెయ్యడమో విని ఒక బకెట్ నీళ్ళల్లో ఎడ్గాడో తలపై పోసి క్రైస్తవం త్రయం పేరిట నిన్ను బాప్టయిజ్ చేస్తున్నానన్నది. అప్పటి నుండి చట్టరీత్యా ఎడ్గాడో క్రైస్తవుడయ్యాడు. అది విన్న పురోహితుడు తక్షణ చర్యలు తీసుకున్నాడు.

కాథలిక్ మతం మనలో ఎవరైనా బాప్టయిజ్ చెయ్యవచ్చు అన్నది అందుకు పురోహితుడే అవసరం లేదు అన్నది. అది స్వీకరించడానికి పిల్లలు తల్లిదండ్రులు మరెవరూ అనుమతివ్వనక్కరలేదు. సంతకాలు అవసరం లేదు. అధికార సాక్ష్యాలతో నిమిత్తం లేదు. కొన్ని నీళ్ళు చల్లి కొన్ని మాటలు చెప్పి మెదడుకు నూరిపోస్తే చాలు. పిల్లలు బాల్యావస్థలో ఉన్నప్పుడు వారికేమీ తెలియదు గనక మరెలాంటి పద్ధతులు అవసరం లేదు. అమెరికాలో కాథలిక్‌గా పెరిగిన ఒకతను చెబుతూ ఆడుకునే బొమ్మను కూడా కాథలిక్‌గా బాప్టయిజ్ చేశాడన్నాడు. ప్రొటెస్టెంట్ స్నేహితుడిని అలా బాప్టయిజ్ చెయ్యడం లోగడ నాకు తెలియదు కానీ ప్రస్తుతం అది కూడా జరుగుతున్నది. బొమ్మను సైతం చర్చికి తీసుకెళ్ళేవారు. కాథలిక్ బొమ్మను కూడా పెరగాలని మాకు నూరిపోసేవారు. 19వ శతాబ్దంలో ఆడపిల్లలు అలా ఉంటే ఎడ్గార్డో మోర్టారా వంటి వారిని చూసి ఆశ్చర్యపడనక్కరలేదు. 19వ శతాబ్దంలో ఇటలీలో అవి సర్వ సాధారణమే అయినా కొన్ని దశలలో జనిస్తాయి. క్రైస్తవుల దేశాలలో యూదులు కాథలిక్‌లను సేవకులుగా ఎందుకు పెట్టుకుంటారు. యూదు సేవకులను ఎందుకు పెట్టుకోరు. ఇందులో మతం ప్రధానం కాదు. యూదులకు వారి పండుగనాడు సాకత్ నాడు పనిచేసే సేవకుడు కావాలి. యూదుల సేవకుడు అయితే శనివారం ఏ పనీ చేయకూడదు. కనుక బోరో... యూదు కుటుంబాలు కాథలిక్ సేవకులను నియమించుకునేవారు. లోగడ సైన్స్ మత దారుణ కృత్యాలను క్రూసేడ్‌ల పేరిట జరిగిన వాటిని వివరంగా చెప్పలేదు. ప్రతి ..... క్రూరమైన పాపాత్ములు లేకపోలేదు. కానీ ఇటలీలో పిల్లలపట్ల మత పరంగా జరిగిన దోషాలు గమనించలేదు. పిల్లలపై నీళ్ళు చల్లి వారు మంత్రాలు చెబితే వారి తల్లిదం&డ్రులతో నిమిత్తం లేకుండా పిల్లలల అనుమతి అవసరంలేకుండా వారి జీవితమంతా మారిపోతుంది. ఎడ్గార్టోను ఎత్తుకు పోయిన సంఘటనపై బ్రిటన్‌లో పార్లమెంటు యూదు సభ్యుడు లయోనెల్ రాక్ ఛైల్డ్ అభ్యంతర పెట్టినప్పుడు కార్డినల్ యాంటోనమీ ఇలా రాశాడు. తాను జోక్యం చేసుకోలేనని ప్రకృతి బలంగా ఉన్నప్పుడు మత పవిత్ర విధులు బలీయంగా ఉన్నప్పుడు మనం ఏం చేస్తాం అన్నాడు.

ఎడ్గార్డో మోర్టారాకు చేస్తున్న దారుణమైన అన్యాయాల గురించి పోప్, కార్డినస్, పురోహితుడు ఏమాత్రం అర్థం చేసుకోలేదు. పైగా తల్లిదండ్రుల నుండి దూరం చేసి క్రైస్తవులుగా పెంచడం అనేది సమర్థించారు. తన విధిగా భావించారు. అమెరికాలో ఒక కాథలిక్ పత్రిక మోర్టారా కేసులో పోప్ ధోరణిని వెనకేసుకొచ్చింది. క్రైస్తవ ప్రభుత్వం

ఒక క్రైస్తవ బాలుణ్ణి యూదుడు ఎలా పెంచడానికి ఒప్పుకుంటుంది అన్నది. పిల్లవాడు క్రైస్తవుడుగా ఉండే స్వేచ్ఛ ఉంది. తరవాత తొలగించరాదన్నాడు. పిల్లవాడిని క్రైస్తవ పురోహితుడు రక్షించడం నీతి చర్య అన్నాడు. మాటల్ని ఇంతకంటే వక్రంగా చెప్పడం ఉండదేమో. కాథలిక్‌లోను పోప్ దగ్గర నుండి అందరూ వారు చేస్తున్న పని సరయినదని నీతివంతమైనదని నమ్మారు. మతానికున్న బలం అలాంటిది. ఎడ్గార్టో మోర్టారా పట్ల కాథలిక్ మతం హుందాగా ప్రవర్తించడం గమనించకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని కాథలికో పత్రిక రాసింది.

*'యూదుల స్థితిగతిని గమనిస్తే వారికి ఒక మతం , ఒక రాజు, ఒక దేశం లేదు. విదేశస్థులవలె నివసిస్తున్నారు. క్రైస్తును చంపిన ఘోష వారిని వెన్నాడుతున్నట్లుంది. అలాంటి స్థితిలో మోర్టారాను పాపాన్ని పెంచడం పోప్ చేసిన ఉన్నత చర్యగా భావించాలి.'*

మతస్థులు ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా వారు పుట్టిన మతమే సరయినదని మిగిలినవన్నీ దోష పూరితాలని నమ్మడమే దారుణం. మోర్టారా విషయంలో క్రైస్తవ ధోరణి స్పష్టంగా వెల్లడయింది. మోర్టారా వెనక్కు వస్తే పరిస్థితి వేరుగా ఉండేది. ఎడ్గార్డోను ఎత్తుకు పోయారు. నీళ్ళు చల్లి మంత్రాలు పఠిస్తే చాలంటున్నారు. తల్లిదండ్రులు నిరాకరిస్తున్నా బలవంతంగా తీసుకుపోయారు. ఇదంతా మతాలు అమర జీవుల గాథలుగా శతాబ్దాలుగా చెబుతూ వచ్చింది.

ఆరేళ్ళ బాలుడు మతాన్ని అనుసరించడానికి, యూదు కావచ్చు, క్రైస్తవుడు కావచ్చు. సరైన అంశం కాదు. ఆ బాలునికి మతం అంటే ఏమిటో అవగాహన లేదు. మతంలోకి మారడం అంటే ఏమిటో తెలియదు. అతనికి ఒక మతం పేరిట ముద్రవేయడం అర్థ రహితమైన చర్య. ఎడ్గార్డోకి మతం ముఖ్యం కాదు. ఆరేళ్ళ ప్రాయంలో అతడి తల్లిదండ్రులు కుటుంబం వారి ప్రేమ ఆదరణ ముఖ్యం. కాని బ్రహ్మచారులైన పురోహితులు క్రూరంగా మానవ స్వభావానికి విరుద్ధంగా మత విశ్వాసం పేరిట అతణ్ణి ఎత్తుకుపోయారు. పిల్లల్ని అలా ఎత్తుకు పోకపోయినా వాడికి అర్థం కాని వయస్సులో వాడిపై మత ముద్ర వేయడం సబబా.

నేటికీ అది ఆచారంగా వస్తున్నది. దానిని ప్రశ్నించడం లేదు. అలా ప్రశ్నించడమే మనం చెయ్యవలసిన పని.

శారీరక మానసిక చిత్రహింసలు

పిల్లలను పురోహితులు హింసించడం అంటే లైంగికంగా వాడుకోవడం అనేదే ప్రధానంగా చెబుతున్నారు. పిల్లల్ని లైంగికంగా వినియోగించడం ఒక రకంగా సామూహిక మనస్తత్వ విషయంగా 1692 నుండి సేలంలో భూతాల వేట మొదలైనప్పటి నుండి వ్యాప్తిలోకి వచ్చింది. జులై 2000లలో న్యూస్ ఆఫ్ ది వర్ల్డ్ పిల్లల పట్ల జరుగుతున్న లైంగిక ఘోర కృత్యాలను అవమాన పూరిత చర్యలుగా చేపట్టాలని ఒక ఉద్యమంగా ప్రచారం చేసింది. పిల్లల డాక్టర్లు పిల్లలపట్ల లైంగిక అత్యాచారాలు చేసేవారిని తేడా లేనప్పుడు అలాంటి పిల్లల డాక్టరుపై దాడులు కూడా జరిగాయి. (136) పిల్లల్ని లైంగికంగా వాడుకోవడం ఒక అంటు రోగంగా వ్యాపించినప్పుడు తల్లి దండ్రులు భయకంపితులయ్యారు. ఒకప్పుడు పిల్లలు స్వేచ్ఛగా ఆనందంగా తిరుగాడుతూ కేరింతలు కొడుతూ అనుభవించిన రోజులు పోయి ఎక్కడ లైంగిక హింసకు గురవుతారో అని భయపడాల్సిన పరిస్థితి వచ్చింది.

న్యూస్ ఆఫ్ ది వర్ల్డ్ పిల్లల కోసం ఉద్యమం చేపట్టి నప్పుడు ససెక్స్‌లో 8 సంవత్సరాల బాలికను ఎత్తుకెళ్ళి లైంగికంగా హింసించి చంపేశారు. పిల్లలను హింసించేవారంతా హంతకులు కాదు. నేను బోర్డింగ్ స్కూల్స్‌కు వెడుతున్నప్పుడు టీచర్లు హద్దులు మించి అవలంబించిన తీరు నిరుత్సాహ కరంగా ఉండేది. ఇప్పటికీ అలాంటి చర్యలు జరుగుతుంటే పిల్లల రక్షణకు పూనుకొనక తప్పదు.

రోమన్ కాథలిక్ మతం పిల్లలపట్ల అపచారాలలో ఎక్కువ పాలు పంచువో... ఇలాంటి కారణాలు రోమన్ కాథలిక్ మతం అంటే నాకు అయిష్టం. ఐర్లండ్ అమెరికాలలో ఈ మతాన్ని ఎక్కువగా ద్వేషిస్తున్నారని తేలింది. ఇంకా ఎక్కువ కారణాలున్నాయా అని చూడాలి. పురోహిత వర్గాలు పాపం పేరిట ప్రచారం చేస్తున్న తీరు ఇందుకు దోహదం చేస్తున్నది. పిల్లల్ని చిన్నప్పటి నుండీ పెంచుతూ శిక్షణ ఇస్తూ ఉన్న మత సంస్థ దుర్వినియోగ పరిచినప్పుడు వారిపైన ఉన్న నమ్మకం సడలిపోతుంది. ఈ విషయంలో తొందరపడి నిర్ణయానికి రాకూడదు కూడా. కొందరు పిల్లలు తమ జ్ఞాపకాలను అనేక విధాలుగా అల్లి కట్టు కథలుగా చెప్పే అంశం కూడా ఉన్నది. ఇలాంటి తప్పుడు జ్ఞాపకాలను చెప్పించే రీతులు కూడా మానసిక శాస్త్రజ్ఞురాలు ఎలిజబెత్ రాక్టస్ బయట పెట్టారు. (137).

తప్పుడు సాక్ష్యాలను జూరీ కుడా సమావేశమైన సందర్భాలు లేకపోలేదు.

ఐర్లండులో లైంగిక దురాచారం లేకుండానే క్రైస్తవ పురోహిత వర్గాలు చేసిన ఆగడాలు ఇన్నీ అన్నీ కాదు . (138) అలాంటి చిత్రహింసనే కాథలిక్ నన్స్ కూడా ఐర్లండ్

ఆడపిల్లల బడులలో చేశారు. మగ్గలేన్ సోదరీమణులు ఇతివృత్తంగా పీటర్ మొలాన్ సినిమా తీసి అందులో ఒకమ్మాయి ...... ఈ అంశాలను చూశారు. లైంగికంగానూ హింసాత్మకంగాను ఆడపిల్లల పట్ల చేసిన క్రూరత్వాన్ని కోర్టులలో కేసులుగా ... రు. కొన్ని సందర్భాలలో నేరస్థులు చనిపోవడం, కథల వెనుక అంశాలను గుర్తుంచుకోలేకపోవడం కూడా ప్రపంచం గమనించింది. కాథలిక్ మతం ఇలాంటి అంశాలలో నష్టపరిహారంగా కోట్లాది రూపాయలు చెల్లించుకోవలసి వచ్చింది. (139). ఈ డబ్బంతా ఎక్కడ నుండి వచ్చింది. అనేది తెలియకపోతే బహుశా నాకంటే సానుభూతి ఉండేదేమో.

ఐర్లండులో కాథలిక్ పురోహితుడు లైంగిక దురాచారాలలో ... విషయం చర్చికి వచ్చింది. అప్పుడు జరిగిన నష్టం కంటే, పిల్లలని కాథలిక్ ప్రకారం పెంచిన నష్టం ఇంకా ఎక్కువ అని చెప్పారు. ఆ మాట మీద ప్రేక్షకుల ఉత్సాహంగా హర్షధ్వానాలు చేశారు. రోమన్ కాథలిక్ మతంలో పెరిగిన ఒక అమెరికన్ స్త్రీ 40 ఏళ్ళ ప్రాయంలో ఒక ఉత్తరం రాసింది. ఆమెకు ఏడేళ్ళు ఉన్నప్పుడు రెండు అప్రియమైన సంఘటనలు జరిగాయి. క్రైస్తవ పురోహితుడు కారులో ఆమెను లైంగికంగా చెరిచాడు. అదే సందర్భంలో ఆమె స్కూలు మిత్రురాలు విషాదమైన సంఘటనలో చనిపోగా, ప్రొటస్టెంట్ కావడంవల్ల ఆ అమ్మాయి నరకానికి పోయింది. అలా అని ఆమెను బంధించాడు. పెరిగిన తరవాత భౌతికంగాను, మానసికంగాను చెరచబడిన ఆమె ఇలా రాసింది :

*'నన్ను కాథలిక్ పురోహితుడు లైంగికంగా అపచారం చేయడం అసహ్యం అనిపించినా, నా మిత్రురాలు నరకానికి పోవడం నాకెంతో భయం పుట్టించింది. నేనిష్టపడిన ఒకమ్మాయి నరకానికి పోయిందంటే నాకు రాత్రిళ్ళు నిద్రపట్టేది కాదు.'*

కార్లో పురోహితుడు లైంగికంగా అమ్మాయిపట్ల చేసిన ... అయితే, చర్చిలో పురోహితుడికి సహాయపడే బాలుడ్ని లైంగికంగా సంపర్కం చేసిన సంఘటన దారుణమయింది. ఈ విషయంలో ఒకప్పుడు కాథలిక్ చర్చి ఎంతో గొడవ చేసినా ఇప్పుడు అంతగా పట్టించుకోవడం లేదు. భౌతికంగా విచారానికి గురయినవారికంటే మానసికంగా విచారానికి గురయినవారు ఎక్కువ నష్టపోతారని చెప్పవచ్చు. సినిమాల ద్వారా ప్రేక్షకులను భయకంపితులను చేసిన ఆల్‌ఫ్రెడ్ ఇచ్‌కాక్ ఒకసారి స్విట్జర్లాండ్‌లో కార్లోపోతున్నాడు. మరో కార్లో క్రైస్తవ పురోహితుడు పిల్లవాడి మీద చేయి వేసి ఏదో మాట్లాడుతున్నట్లు చేసి పారిపొమ్మని ఇచ్‌కాక్ పెద్దగా అరుస్తూ ఆ పిల్లవాడికి చెప్పాడు.

కర్రలు, రాళ్ళు నా ఎముకలను విరగొట్టొచ్చు కాని, మాటలు నన్ను బాధించలేవు అనేవి ఎంత సత్యం అంటే మాటలని నమ్మనంతవరకు మాత్రమే. పెంపకం తల్లిదండ్రులు, పురోహితులు, ఉపాధ్యాయులు, నమ్మమని నూరిపోసింది, నిజంగా నేను నమ్మేది, పాపాత్ములు నరకంలో కాలిపోతుంటారని విశ్వసించేది మాటల మూలంగానే వాటి ప్రభావం ఎంత ఉన్నదో, ఆచరణపై వాటి దుష్ఫలితం కూడా అంతే ఉన్నది. పిల్లల పట్ల ఉపాధ్యాయులు, పురోహితులు అపచారం ఏమేరకు చేస్తున్నారంటే శాశ్వత నరకంలో మనుషులు తన పాపాలకు శిక్షను అనుభవిస్తారనే నమ్మించేవరకు పోతున్నారు.

రూట్ ఆఫ్ ఆల్ ఈవిల్ అనే టెలివిజన్ డాక్యుమెంటరీకి మత నాయకులను పిలిచి ఇంటర్వ్యూ చేశారు. ప్రధాన ఆర్చి బిషప్‌లను కాక అమెరికాలో తీవ్రవాదులను ఆహ్వానించనందుకు నన్ను విమర్శించారు. (కాంట్రవరీ ఆర్చి బిషప్ వెస్ట్ మినిస్టర్ కార్డినల్ ఆర్చిబిషప్, బ్రిటన్ ప్రధాన ...లను పిలిస్తేనిరాకరించారు. ఆక్స్ఫర్డ్ బిషప్ మాత్రం అన్నిటినుంచి ఆహ్లాదకరంగా పాల్గొన్నాడు.) 21వ శతాబ్దంలో అమెరికాలో ప్రధాన రంగంలో ఉన్న వారిని లోకానికి అతివాదులుగా కనిపిస్తున్నారు. బ్రిటిష్ టెలివిజన్ ప్రేక్షకులకు కలరాడో స్ప్రింగ్స్ నుండి వచ్చిన పాశ్చర్ టెడ్ హాగడ్ చాలా ఆశ్చర్య పరిచాడు. బుష్ అమెరికాలో ఇతడు అతివాది మాత్రమే కాక మూడు కోట్ల మత బోధకుల జాతీయ సంస్థకు అధ్యక్షుడిగా ఉన్నాడు. ప్రతి సోమవారం బుష్‌తో ఫోన్‌లో మాట్లాడేవాడు. (నేరారోపణలకు 2006 చివరలో అరెస్ట్ అయ్యాడు. అమెరికా ప్రమాణాలను బట్టి నిజంగా అతివాదుల్ని ఇంటర్వ్యూ చెయ్యాల్సివస్తే అమెరికాలో క్రైస్తవ మతం కావాలని బాహాటంగా చెప్పేవారిని పిలవవలసి వచ్చేది. అమెరికా సహచరులు ఒకరు నాల్ ఇలా రాశారు :

అమెరికాలో కొందరు క్రైస్తవులు మూడవ నిబంధన పునరుద్ఘాటించాలని, స్వలింగ సంపర్కులను చంపాలని క్రైస్తవులకు మాత్రమే ఓటు వేయాలని వారే అధికారంలో ఉండాలని చెప్పేవారున్నారు. ...... జాగ్రత్త వహించకపోతే అమెరికా మతంలో వీరే ప్రధాన రంగంలోకి వస్తారు. (ది ... పత్రిక హాస్యంగా ఇలాంటి విషయాలు రాసింది. రాజ్యాన్ని మతాన్ని వేరు చేయాలని చెప్పే వారిని చంపేయాలని, అందరినీ కాథలిక్‌లుగా, యూదులుగా ముస్లింలుగా, బౌద్ధులుగా మార్చాలని చెప్పేవారుంటే అమెరికా మత రాజ్యం ఎలా ఉంటుందో ఊహించండని పీ.జడ్.మయస్ రాశాడు.) (పేజి. నం. 319

ఫుట్‌నోట్ వెబ్‌సైట్స్ చెయ్యాలి)

మరొక టెలివిజన్ ఇంటర్వ్యూలో పాశ్చర్ కీనన్ రాబర్ట్స్ పాల్గొన్నాడు. నరకాల గురించి అతడు ప్రత్యేకంగా ప్రస్తావించాడు. తల్లిదండ్రులు లేదా క్రైస్తవ పాఠశాలలు పిల్లల్ని నరకంవంటి నమూనా గృహానికి తీసుకువచ్చి అక్కడేం జరుగుతుందో నమూనాగా చూపెట్టి ... తరవాత ఇలాంటిదే ఎదుర్కొంటారని భయపడతారు. అలాగే గర్భస్రావం, స్వలింగ సంపర్కం వంటి పాపాలకు ఎలాంటి శిక్షలు వస్తాయో చూపే నాటకాలను కూడా ప్రదర్శిస్తారు. ఇవన్నీ నరకానికి దారితీసే మార్గాలని రిహార్సల్ వేసి చూపుతారు.

అలాంటి రిహార్సల్ ప్రదర్శన చూచిన తరువాత పాశ్చర్ రాబర్ట్స్‌ను నాటక పాత్రల ముందే ఇంటర్వ్యూ చేశారు. 12 ఏళ్ళ ప్రాయంలో పిల్లలకు ఇలాంటి నరకద్వారాలు చూపించవచ్చునన్నాడు. అలా చూచిన తరువాత రాత్రిళ్ళు వారికి భయానకమైన కలలు రావా? అని అడిగాము. అతడు ఇలా చెప్పాడు.

'నరకం అంటే ఎలా ఉంటుందో అర్థం చేసుకొని అక్కడికి పోకుండా ఉండాలని నా ఉద్దేశ్యం. 12 ఏళ్ళ ప్రాయంలో ఆ సందేశం అందించకపోతే వారు పాపపు జీవితాన్ని గడిపి, జీసస్ క్రైస్తును తెలుసుకోలేరు. అలాంటి దృశ్యాలన్నా, భయంకరమైన స్వప్నాలు వచ్చినా చివరకు జీవితంలో వారికి ఎంతో మేలు చేకూరుతుంది.'

మాస్టర్ రాబర్ట్స్ చెప్పింది నిజంగా అతడు నమ్ముతుంటే పిల్లల్ని అలా బాధించి బోధించడం సరయినదేనని నమ్మకస్తులు అనుకుంటారు.

మాస్టర్ రాబర్ట్స్ అతివాది అని కొట్టి పారేయలేం. టెడ్ హాగర్డ్ వలె అతడు కూడా అమెరికాలో ప్రధాన రంగంలో నిలిచాడు. తోటి మతస్తులవలె వీరు కూడా నరకాన్ని మండుతున్న అగ్ని కణాల్ని వాటిలో చనిపోయిన వారు మగ్గిపోవడాన్ని నమ్ముతున్నారు. (140) బైబిల్‌లో మార్క్ 9:43-4 ఇలాంటివి రాశాడు. 'మీ చేయి తప్పు చేస్తే దాన్ని నరికేసెయ్యి. వికలాంగులుగా ఉండడం మేలు. రెండు చేతులతో నరకానికి పోవడం కంటే అక్కడ నానా బాధలు పడడం కంటే ఇది మేలు.' నరకం ఎలా ఉన్నా నమ్మకస్తులందరూ ఇలాంటి భయానక విషయాలను బోధిస్తూ వాటి నుండి కాపాడడానికి మార్గాలు సూచిస్తున్నారు. నరకంలో అలాంటి బాధలకు గురయి శాశ్వతంగా అనుభవించడం కంటే క్రైస్తవ రుషులు దేవుడి దయతో మంచి జీవితాన్ని అనుభవించడం అవసరమని థామస్ ఎక్వినాస్ రాశాడు. (యాన్ కౌల్టర్ రాస్తూ డాకిన్స్ నరకంలో పడి కాలిపోతుంటే నవ్వని మతస్థులెవరైనా ఉన్నారంటే నేను ఒప్పుకోను. 2006 : 268 పేజి.)

హేతుబద్ధమైన వారిలో కూడా నరకాన్ని గురించిన భయాలున్నాయి. మతంపై నా టెలివిజన్ డాక్యుమెంటరీ చూచిన తరువాత చిత్తశుద్ధిగల ఒక స్త్రీ ఇలా రాసింది.

నేను ఐదవ ఏట కాథలిక్ బడికి వెళ్ళాను. అక్కడ నన్స్ బెత్తాలతో నన్ను కొడుతూ నాకు నూరిపోశారు. యవ్వన ప్రాయంలో డార్విన్ గురించి చదివాను. అతడు పరిణామం గురించి చెప్పింది నా తార్కిక మనస్సుకు నచ్చింది. జీవితంలో నరకాన్ని గురించిన భావన నన్ను తరచు కలవర పరిచేది. తొలి దశలో నేను ఎదుర్కొన్న ఈ సమస్యలను అధిగమించలేకపోయాను. తెలియజేసిన కార్యక్రమంలో ఇంటర్వ్యూకు వచ్చిన చికిత్సాకారుడు ఎవరో తెలిస్తే ఇలాంటి భయానక విషయాలపై అతడిని సంప్రదిస్తాను. ఆ లేఖనన్ను కదలించివేసింది. ఆమె తన హేతువును నమ్ముకోవాలని అది గొప్ప వరమని చెప్పాను. పురోహితులు నన్స్ నరకాన్ని గురించి చెప్పేదంతా అతిశయోక్తి మాత్రమేనని అన్నాను. జిమ్ మైటన్ అనే థెరపిస్ట్‌కు ఆమెను పరిచయం చేశాను. ఆ చికిత్సాకారిని చాల చిత్తశుద్ధిగల స్త్రీ. ఆమెను కూడా అలాంటి తీవ్ర మతభావాలలో పెరిగి వచ్చినటువంటిదే. అలాంటి భయాలకు లోనై బాధపడేవారి నిమిత్తం ఆమె ఒక వెబ్‌సైట్ కూడా పెట్టింది. (పేజి 321 వెబ్‌అడ్రస్ చెయ్యాలి).

జిన్ మైటన్ భయంకర నరకాలను గురించిన భావనలో పెరిగింది. పెద్దయిన తరువాత క్రైస్తవుల నుండి బయటపడి బాల్యదశలో భయకంపితులైన పిల్లలకు సలహా సంప్రదింపులు అందిస్తున్నది. తన బాల్యదశను చూసుకుంటే భయంతో నిండిన జీవితంగా ఆమె పేర్కొన్నది. పిల్లలకు అలాంటి నరక జీవితం భయానక దృశ్యాలు నిజమనిపిస్తాయి. వారి దృష్టిలో అవి కేవలం కల్పితాలు ఉపమానాలు కావు. బాల్యదశలో ఆమెకు నరకాన్ని గురించి ఏం చెప్పారో వెల్లడించమన్నాను. తనపై తీవ్ర ప్రభావం చూపెట్టిన నరకాన్ని గురించి ఆమె వివరించింది. అక్కడ జరుగుతున్న చిత్రహింసలు బాధలు వాటి నుండి విమోచన లేకపోవడం అన్నీ నిజమేనని దేవుని నిరాకరించడం వలన అలా జరుగుతుందని నూరిపోసినట్లు వెల్లడించింది.

బాల్యదశలో తనవలె మనసులు కలుషితమై భయానక చిత్రాలతో బయటపడలేని స్థితి నుండి వారిని తప్పించడానికి ప్రయత్నం చేస్తున్నానన్నది. అది చాలా కష్టమైన పని అని పుట్టి పెరిగిన వాతావరణం నుండి నమ్మకాల పుట్ట నుండి, అనేక సంవత్సరాలుగా గూడు కట్టుకు పోయిన విశ్వాసాల నుండి వెలుపలికి రావడం

ఎంత కష్టమో వివరించింది. ఆ వచ్చినప్పుడు కుటుంబాల వారు స్నేహితులు తమకు దూరమయినట్లుగా కూడా భావిస్తున్నానన్నది. నా పుస్తకాలు చదివి తమ మత భావాలను వదిలేసిన కొందరు అమెరికన్ల విషయం ఈ సందర్భంగా నాకు గుర్తుకు వచ్చింది. వీరిలో కొందరు తమలో మార్పును కుటుంబాలకు చెప్పడం లేదని చెప్పిన సందర్భాలలో పరిణామాలు ..... ఉన్నాయని వెల్లడించారు. అందులో ఒక యువ వైద్య విద్యార్థి అమెరికా నుండి ఇలా రాశాడు :

'మతంపై మీరు వెల్లడించిన భావాలతో నేను భాగం పంచుకుంటూ ఉండగా అమెరికాలో ఏకాకిని అవుతున్నాను. క్రైస్తవ కుటుంబంలో పెరిగాను. నాలో మత భావం గట్టిగా ఎన్నడూ పాదుకోలేదు. ఆ విషయాన్ని ధైర్యంగా చెప్పాను. నా స్నేహితురాలు అందుకు చాలా భయపడింది. నాస్తికత్వం ఆమెను దిగ్భ్రాంతి చేసింది. నన్ను భిన్నమైన వ్యక్తిగా పరిగణించింది. నన్ను నమ్మడం లేదు. నా నీతి దేవుడి నుండి రాలేదని ఆమె ఉద్దేశ్యం. ఈ స్థితి నుండి బయట పడతామో లేదో తెలియదు. నా సన్నిహితులతో నా భావాలు చెబితే ఇలాంటి పరిస్థితే ఎదుర్కోబోతున్నానేమో అని పిస్తుంది. నీ నుండి సమాధానం ఆశించడం లేదు. నా పరిస్థితి పట్ల సానుభూతి చూపుతారని నా కలవరపాటులో భాగం పంచుకుంటారని అనుకుంటున్నాను. ప్రేమించిన వ్యక్తి మతం కారణంగా దూరం కావడాన్ని ఊహించండి. నేను నాస్తికుడిని అయ్యానే తప్ప మేమిద్దరం మంచి అవగాహనగల స్నేహితులం. విశ్వాసం పేరిట పిచ్చిపనులు ఎలా చేస్తారో మీరు ప్రస్తావించారు. నేను రాసింది విన్నందుకు ధన్యవాదాలు. '

నేను సమాధానం ఇన్నా అతని స్నేహితురాలు అతన్ని గురించి తెలుసుకున్నట్లుగానే ఆవిడను గురించి కూడా అతడు తెలుసుకోవడానికి అది తోడ్పడిందని కనుక అతడికి ఆమె తగిందేనా అనే విషయం సందేహాస్పదం అని రాశాడు.

జూలియా స్వీలీ మతం నుండి కొన్ని లక్షణాలు స్వీకరించి దేవుడిని తన సందేహాల నుండి విముక్తుడిని చేయాలని హాస్యంగా రాసింది. ఆవిడ అన్వేషణ ఆనందమయంగా ముగిసింది. యువ నాస్తికులకు ఆమె ఆదర్శప్రాయంగా నిలిచింది. లెట్టింగ్ గో ఆఫ్ గాడ్ అనే నాటకంలో ఆమె అద్భుత దృశ్యాలను ప్రదర్శించింది.

'మా ఇంటి పెరటిలోనుంచి లోపలికి వెడుతుండగా ఏదో శబ్దం వినిపించింది. ఎంతసేపటి నుండి ఆ శబ్దం వస్తున్నదో చెప్పలేను గాని మెల్లగా, దేవుడు లేడు, అనే మాటలు వినిపించాయి.

*నేను పట్టించుకోలేదు. శబ్దం బిగ్గరగా వినిపించింది. దేవుడు లేడు, దేవుడు లేడు.*

*హారి భగవంతుడా ! దేవుడు లేడు.*

*నేను వణికి పోయాను. పడిపోతున్నట్లు అనిపించింది.*

*అప్పుడనుకున్నాను. దేవుడిలో నాకు నమ్మకం లేదా! నాకు దేవుడు కావాలి. మనకు చరిత్ర ఉన్నది.......*

*దేవుని నమ్మకుండా ఎలా ఉండగలమో తెలియదు. ఎలా నిద్ర లేస్తాం. రోజు ఎలా గడుస్తుంది. అర్థం కాలేదు...*

*సరే. నెమ్మదించు. దేవుడు లేడనుకుందాం కాసేపు. దేవుడు లేడనే అద్దాలు ధరించి చుట్టూ కలియజూస్తే వాటిని పారేసి మళ్ళీ ఇంకోసారి అవే కళ్ళద్దాలు పెట్టుకొని చూశాను.*

*తల తిరిగినట్లు అనిపించింది. ఆకాశంలో భూమి ఎలా నిలిచిఉంది ? మనం ఆకాశంలో అలా తిరిగి పోతున్నామా ? అది చాలా ప్రమాదకరం. పారిపోయి భూమి పట్టుకోవాలి. ఆకాశంలోంచి పడిపోకుండా చూడాలి.*

*అప్పుడు గుర్తొచ్చింది. గురుత్వాకర్షణ శక్తి, ఒక కోణంలో భూమి సూర్యుని చుట్టూ తిరుగుతుందని తెలిసింది.'*

లాస్ ఏంజల్స్‌లో లెట్టింగ్ గో ఆఫ్ గాడ్ చూచినప్పుడు ఈ దృశ్యం నన్నెంతో ఆకట్టుకున్నది. జూలియా తాను చూపిన మార్గాలు గురించి తెలుసుకున్న ఆమె తల్లిదండ్రులు ఎలా స్పందించారో చెప్పింది :

*నా తల్లి ఫోన్ చేసి పెద్దగా అరిచింది. నాస్తికురాలివా ?*

*మా తండ్రి ఫోన్ చేసి ఇలా అన్నాడు. నీ కుటుంబానికి, నీ స్కూలుకు, నీ నగరానికి ద్రోహం చేశావు. రష్యావాళ్ళకి రహస్యాలని అమ్ముకున్నట్లుగా ఉంది ఇదంతా.. నాతో ఇక మాట్లాడము అని చెప్పారు. నా శవ సంస్కారానికి కూడా రావద్దని తండ్రి అన్నాడు. అది స్పందన.'*

జూలియస్ స్వీమింగ్ చెప్పింది వింటే నవ్వు ఏడుపు ఒకేసారి వస్తాయి.

*'నేను దేవుడిని నమ్మడం లేదని, నాస్తికురాలు కావడం వేరే విషయం అని అన్నప్పుడు నా తల్లిదండ్రులు నిరుత్సాహ పడ్డారు.'*

డాన్‌బార్కర్ తన యూజింగ్ ఫెయిత్ ఇన్ ఫెయిత్ : ఫ్రం ప్రీచర్ టు ఎథిస్ట్

లో తాను మూఢ నమ్మకాల పురోహితుల స్థాయి నుండి గట్టి నాస్తికుడిగా మారిని తీరు వివరించాడు. నాస్తికుడిగా మారిన తరువాత కూడా కొద్దికాలం పాటు తాను వృత్తి రీత్యా ఆచరించిన క్రైస్తవాన్ని బోధించాడు. అమెరికాల పురోహితులలో తనలాంటి వారు చాలామందిఉన్నట్లు తెలుసుకున్నాడు. కాని వారు తమ నాస్తికతను తమ కుటుంబాలను సైతం చెప్పడం లేదు. దానివలన ఎలాంటి పరిణామం వస్తుందో వారికి తెలుసు. బేకర్ కథ సుఖాంతం అయింది. తొలుత అది తల్లిదండ్రులు దిగ్భ్రమ చెందారు. క్రమేణ అతడి వివేచనాత్మక వివరణ విని వారు నాస్తికులుగా మారారు.

అమెరికాలో ఒక విశ్వవిద్యాలయం నుండి ఇరువురు ప్రొఫెసర్లు తమ తల్లిదండ్రుల గురించి వేరువేరు ఉత్తరాలు రాశారు. ఒకతను చెప్పినదాన్ని బట్టి అతడి తల్లి శాశ్వత విభవంలో నిమగ్నమైన కుమారుడి ఆత్మను గురించి బాధపడుతున్నది. మరొకతను తన తండ్రి స్పందన రాస్తూ తాను నరకంలో గడపబోతున్నట్లు, తాను పుట్టకపోతే బాగుండేదని తండ్రి భావించినట్లు రాశాడు. వీరు బాగా చదువుకున్న యూనివర్సిటీ ప్రొఫెసర్లు. పరిణతి చెందినవారు. మతాన్నే కాక మేథస్సుకు సంబంధించిన వ్యవహారాలలో తల్లిదండ్రులను వదిలేసేవారు. వారితో పోల్చి చూస్తే లేదా జూలియా స్వీనీతో పోల్చి చెబితే మిగిలిన వారు ఎలాంటి స్థితిలో పడతారో వ్యతిరేకంగా ఉన్న కుటుంబాల మధ్య ఏవిధంగా ఉండగలుగుతారో ఊహించండి.

మత పరంగా పిల్లల్ని మానసిక అపచారాలతో పెంచితే ఎలా ఉంటుందో టెలివిజన్ సంభాషణలో జిన్ వివరించాడు. అతడు చెప్పిందేమంటే : 'మతపరంగా అపచారం అంటున్నారు. నరకాన్ని గురించి పిల్లలకు చెబితే అది లైంగిక దురాచారాల కంటే ఎలా భయానకం అవుతుంది. ఆ మాటకు సమాధానంగా చాలా జంటిల్మన్ ప్రశ్నలివి స్వేచ్ఛగా పిల్లలు పెరగకుంటా సరదా అయిన జీవతం గడపకుండ చేసే తీరు అని ఒప్పుకున్నాడు.

పిల్లల్ని ఆదుకునే తీరు

1997లో నెకొలస్ హమ్ ఫ్రీ మానసిక శాస్త్రజ్ఞులుగా ఆక్సఫర్డ్‌లో ఉపన్యాసం ఇచ్చాడు. (141). కర్రలు రాళ్ళు పిల్లలపై ప్రయోగించడం అనే సామెత అన్ని వేళల్లో సరయినది కాదని మాననసిక శారీరక భయానక దృశ్యాలవలన హైతీలో నమ్మకస్తులు చనిపోతున్నారని చెప్పాడు. అలాంటప్పుడు దెబ్బతీసే ఉపన్యాసాలు ప్రచుణల నుండి కాపాడటం ఆమెడెస్టీ ఇంటర్నేషనల్ బాధ్యత కాదా అంటారు. కాదని సమాధానం చెబుతూ స్వేచ్ఛగా భావాలను వెల్లడించడం చాలా పవిత్రమైన విషయం అన్నాడు. కానీ ఇందుకు ఒక మినహాయింపుప్రస్తావించాడు. పిల్లల ఇషయంలో సెన్సార్‌షిప్ అవసరమే అన్నాడు : 'ఇళ్ళల్లో తల్లిదండ్రులు పిల్లలకు మంచి చెడ్డలను చెబుతారు. చెడు భావాల గురించి పిల్లలు చెప్పడం ఏమాత్రం తగదు. తల్లి దండ్రులు సహితం వారి పిల్లకు అలా చెప్పడం దైవమిచ్చిన లైసెన్స్ ఏమీ కాదు. మూఢనమ్మకాలు నూరిపోసే వాతావరణంలో పిల్లలను పెంచరాదు. తమ విశ్వాంలోనే పిల్లలు పెరగాలనుకోరాదు. పిల్లలకు స్వంతంగా పెంపొందే హక్కున్నది. సమాజం పిల్లల్ని కాపాడాలి. నమ్మండి అంటూ బైబిల్ నూరి పోసే హక్కు తల్లిదండ్రులకు లేదు. గ్రహాలు తమ విధిని శాసిస్తాయని చెప్పకూడదు.

అంత ఘాటైన అభిప్రాయాలు స్వీకరించడం కష్టం. జ్యోతిష్య శాస్త్రాన్ని చెప్పడం అర్థం లేనిదని బైబిల్‌ను వాస్తవం అంటూ బోధించడం తప్పు అని శాస్త్రజ్ఞులు భావించవచ్చు. ఇందుకు విరుద్ధంగా అనుకునే వారు ఉన్నారు. మా పిల్లలకు నేర్పుకునే హక్కు మాకు లేదా అని అనుకుంటారు. పిల్లలకు సైన్సు మాత్రమే నేర్పాలి అనడం నిరంకుశం కాదా అని అంటారు.

నా తల్లి దండ్రులు అవలంబించిన ధోరణి ఏమంటే ఏది ఆలోచించాలి అనికాక ఎలా ఆలోలచించాలి అనేది నేర్పటం ముఖ్యం అన్నారు. శాస్త్రీయ ఆధారాలు ముందుపెడితే, పెరిగిన తరవాత బైబిల్ వాస్తవమా కాదా ? గ్రహాలు మన జీవితాలని పరిపాలిస్తాయా లేదా అనేది పిల్లలే నిర్ణయించుకుంటారు. ఎలా ఆలోచించుకోవాలి అనేది ముఖ్యం. పిల్లల మీద మన ఉద్దేశ్యాలను అంటగట్టడం తమ హక్కు అని తల్లిదండ్రుల అనుకోరాదు. భావితరాలలో పిల్లలే మళ్ళీ తల్లిదండ్రులవుతారని తమ అభిప్రాయాలు మూఢనమ్మకాలదో అంటే వాటినే తమ సంతానానికి సంక్రమింపచేస్తానని మర్చిపోకూడదు.

పిల్లలు చిన్నతనంలో చెడు.....కు లొంగి పోకుండా జాగ్రత్త వహించడం, సరైనది ఎంపిక చేసుకునే మార్గాలు వారికి వదిలేయడం ముఖ్యం అని హఫ్రీం సూచించాడు. 1995లో పెరూ పర్వతాలలో 500 సంవత్సరాల ఇంకా యువతి అవశేషాలు కనుగొన్నాడు. కర్మకాండలకు ఆమె బలి అయినట్లు మానవ శాస్త్రజ్ఞుడు తెలుసుకుని రాశాడు. దీనిని అమెరికాలో టెలివిజన్‌లో చూపాడు. ప్రేక్షకులను అభిప్రాయాలడిగాడు. ఒకరి

అభిప్రాయం ఇలా ఉన్నది :

'మానవుని బలి ఇచ్చే సంప్రదాయం దివ్యమైన సాంస్కృతిక అంశం. భిన్న సంస్కృతులలో ఇది ఉజ్వల మైనది.'

హంఫ్రీ. నేను అలాంటి భావానికి విస్తుపోయాం :

'ప్రేక్షకుల అభిప్రాయాలు ఇలాంటి విషయాలు అడగటం, కర్మకాండల ద్వారా హత్యకు గురయిన అంశాన్ని చూపడం వృద్ధుల మూఢ నమ్మకాలకు అజ్ఞానానికి యువతిని బలి ఇచ్చిన అంశం దారుణమైనవి.'

నేటి మన ప్రమాణాలతో ఇదంతా అవినీతి మయం ...... కానీ ఇంకా ప్రమాణాల మాటేమిటి ? నాడు అలాంటి ఇలా.........ఇంకా దృష్టిలో నీతిమంతం, పవిత్రం. ఆ అమ్మాయి మతంలో నమ్మకం ఉంచింది. అందులో పుట్టి పెరిగింది ఆ క్రతువులు హత్య అని ఎలా అంటాం. మన ప్రమాణాలను బట్టి ఇంకా పురోహితుని ఎలా నిర్ణయస్తాం, బహుశ బలి అయిన అమ్మాయి పరవశంతో తన విధిపట్ల సంతోషించి ఉండవచ్చు. సరాసరి స్వర్గానికి పోతున్నాననుకోవచ్చు. సూర్య భగవానుని సాంగత్యంలో ఉంటాననుకోవచ్చు. లేదా భయానకం అరచి ఉండవచ్చు.

ఆ యువతి ఇష్టంగా బలి అయిందా లేదా అనడం అలా ఉంచి ఆమె వాస్తవాలు చెప్పి ఉంటే ఇష్టపడేది కాదని హంఫ్రీ ఉద్దేశం, నా అభిప్రాయం కూడా. సూర్యుడు హైడ్రోజన్ గోడ అని చాలా డిగ్రీల వేడి కలదని అందులో నుంచి న్యూక్లియర్ ఫ్యూజన్ ద్వారా హీలియం వసు&ందని సూర్యమండలం ఏర్పడిన తీరు, భూమి తీరు ...... ఆమెకు తెలిస్తే బహుశా ఆమె సూర్యుడిని దేవుడిగా పూజించేది కాదేమో. ఆ దేవుళ్ళను సంతృప్తి పరచడానికి బలి అయ్యేది కాదేమో.

ఇంకా పురోహితుల అజ్ఞానానికి వారిని నిందించి లాభం లేదు. వారు మూర్ఖులని నిర్ణయించి కూడా ప్రయోజనం లేదు. కాని వారి మూఢనమ్మకాలను ఆ యువతి మీద రుద్దడం మాత్రం నిదార్శమే. సూర్యుడిని కొలవాలని లేదా అనే తేల్చుకోలేనంత లేతవయసులో ఆమె ఉన్నది. ఆమె మరణంలో రామణీయకతను చూచే నేటి ప్రేక్షకుల పట్ల హంఫ్రీ అభ్యంతరం తెలియజేస్తున్నాడు. ఇందులో సామూహిక సంతృప్తి ఉన్నదనేవాటిని తప్పుపడుతున్నాడు. ఆయా జాతుల మత ఆచారాలు క్రూర హింసలు సంబంధించడం ఒక ధోరణిలో నేడు సాగి పోతున్నది. ఉదార వాదులు ఒకవైపున క్రూతరత్వాన్ని బాధలను కండిస్తూనే మరో పక్క పోస్ట్ మోడరనిస్టుల పేరిట అటువంటి ఆచారాలను వెనకేసుకొస్తున్నాడు. స్త్రీలకు సున్తీ చేయడం బాధాకరమైన విషయం దీనివలన వారిలో లైంగిక సంతృప్తి పోతుంది. (బహుశ ఆదృష్టితోనే ఇలా చేస్తారేమో). ఉదారవాదుల ఈ ఆచారాన్ని పోగొట్లాలనుకున్నారు. మరి కొందరు జాతుల సంస్కృతి పేరిట యువతులను ఆపాలని అనుకోరాదంటున్నారు. ఈ విషయంలో యువతుల అభిరుచులు అశ్రద్ధ చేయరాదు. ఆరెవరైనా అలా కావాలని కోరుకుంటున్నారా?

స్త్రీలు తమకు సున్తీ జరగకపోవడం వలన విచార పడుతున్నారా అని హంఫ్రీ ప్రశ్నించాడు.

ఆమిష్ జాతివారు తమ పిల్లల్నిల తమ పద్ధతిలో పెంచే హక్కు గురించి చర్చించిన తరువాత హంఫ్రీ అన్నాడు :

'సాంస్కృతిక భిన్నత్వాన్ని వారు అట్టిపెట్టుకుంటున్నారు. ఆమిష్, హసీడిం, జిప్సీ పిల్లలు వారి తల్లిదండ్రుల పద్ధతిలో పెరుగుతారు. వారి సంస్కృతులు ఆకర్షణయిగా ఉన్నాయనుకొని కొనసాగిస్తారు. ఒకవేళ ఆ సంప్రదాయాలు పోతే ఆ మేరకు మన నాగరికతలు పేదరికంలో పడ్డట్లేకదా ! వ్యక్తుల్ని త్యాగం చేయవలసి వస్తే ఇలాంటి వైవిధ్యాలను సమర్థించడం అవమానకరం కాదా ! అయినా సమాజం కోసం ఈ మూల్యాన్ని చెల్లిస్తున్నాం. అలా చెల్లించడం సమాజంలో జరిగిపోతూనే ఉండవచ్చు.'

1972లో అమెరికాలో సుప్రీకర్లు ఒక తీర్పును ఇచ్చింది. మత కారణంగా తమ పిల్లలను స్కూలు వదలి ఉపసంహరించిన కేసులను ఆమిష్ ప్రజలు అమెరికాలో వివిధ ప్రాంతాలలో వారిలో వారే గూడు కట్టుకుని నివసిస్తారు. జర్మనీలో పాత డచ్ భాషను వాడుకుంటారు. ఆధునిక జీవితానికి దూరంగా ఉంటారు. విద్యుత్ వాడరు. 17వ శతాబ్దంలో అలా జీవించిన రీతుల్ని కొనసాగిస్తున్నారు. వైవిధ్యాన్ని కాపాడుకోవడానికి అలాంటిది అట్టిపెట్టాలా లేదా ! తమ పిల్లల్ని ఆధునిక రీతులకు దూరంగా తమ పద్ధతిలో చదువుకోనివ్వాలా లేదా ! అన్నప్పుడు మన ప్రశ్న ఏమంటే ఇలాంటి సందర్భాలలో పిల్లల అభిప్రాయం మాటేమిటి ?

1972లో విస్కాసిన్‌లో ఆమిష్ తల్లిదండ్రులు ఒక హైస్కూలు నుండి తమ పిల్లలని ఉపసంహరించినప్పుడు సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వవలసి వచ్చింది. ఒక వయసు దాటిన తరవాత ఆమిష్ మత విలువల ప్రకారం చదువు కూడదు. శాస్త్రీయ విద్య

అసలే పనికిరాదు. పిల్లలకు చదువుకునే హక్కు లేకుండా చేస్తున్నాడని రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు వెళ్ళింది. అది సుప్రీం కోర్టువరకు వెళ్ళగా తల్లిదండ్రులకు అనుకూలంగా తీర్పు వచ్చింది. ఒక్కజడ్జి మాత్రమే వ్యతిరేకించాడు. (145). ప్రధాన న్యాయమూర్తి వాలెన్ బర్గర్ తీర్పులో రాస్తూ 16ఏళ్ళ తరువాత విధిగా ఆమిష్ పిల్లలని చదువుకోవాలనడం వారి మతాచారాలకి భిన్నం. వారి విశ్వాసాన్ని వదిలేసి సమాజంలో కలిసిపోవాలి. లేదా ప్రవాసం వెళ్ళిపోవాలి.

నిరసన తీర్పును ఇచ్చిన జస్టిస్ విలియం డగ్లెస్ ఈ విషయంలో పిల్లలని సంప్రదించాల్సిందే అన్నాడు. చదువు వద్దని వారనుకుంటున్నారా ? ఆమిష్ మతంలోనే ఉండదలిచారా? నికొలస్ హంఫ్రీ ప్రకారం ఆ పిల్లలకు మార్గాంతరాలు ముందే తెలిసి ఉంటే వారు అలా ఉండేవారా ? బయట ప్రపంచం నుండి యువకులు ఆమిష్ వారితో చేరతామంటే ఎలా ఉంటుంది. తల్లిదండ్రుల మత భావాలు గౌరవించి వారి పిల్లలకు విజయం లేకుండా చేయడం తగదని జస్టిస్ డగ్లెస్ అభిప్రాయపడ్డాడు. మినహాయింపులకు మతం ప్రాతిపదిక అయితే అదే ప్రమాణాన్ని సెక్యులర్ భావాలకు కూడా అన్వయించవద్దా.

సుప్రీంకోర్టు అధిక సంఖ్యాక జడ్జీలు చెప్పిన తీరు మతాల  విలువ వలె ప్రతిబింబించాయి. ఇందులో హంఫ్రీ దృష్ట్యా ఒక తేడా ఉన్నది. మత సన్యాసులు ఇష్టపడి అలాంటి జీవితాన్ని కోరుకుంటారు. ఆమిష్ పిల్లలు అలా లేరు. వారు ఆమిష్ సమాజంలో పుట్టారు. వారికి మరొక అవకాశం లేదు.

పిల్లల్ని వైవిధ్యం పేరిట మత సంప్రదాయాలను అట్టిపెట్టే పేరిట బలి ఇవ్వడం సాగదు. కార్లు కంప్యూటర్లు మందులు స్వీకరించి మనం సంతోషంగా ఉంటున్నాం. అందుకు భిన్నంగా పిల్లలకు కాలదోషం పట్టిన భాష గుర్రపుబళ్ళు మొదలైనవి ఇచ్చి వాటితోనే జీవితాన్ని సరిపెట్టుకోమంటున్నాం. 17వ శతాబ్దంలో ఉన్న పద్ధతులతో పిల్లల్ని ఒక ముసుగులో పెంచుతున్నాం. దానికి మానవ సంస్కృతిలో భిన్నత్వం అని పేరు పెడుతున్నాం. అది చాలా సంకుచితమైన దృష్టి. ఇందుకు భిన్నంగా ఎంతో విశాలమైన ప్రపంచం ఉన్నది.

విద్యారంగంలో దుర్మార్గం

ఇంగ్లండ్‌లో వాయువ్య ప్రాంతంలో ఒక స్కూలు బైబిల్ చెప్పిన సృష్టి వాదాన్ని పిల్లలకు బోధిస్తుండగా ప్రభుత్వం దానికి ఆర్థిక సహాయం అందిస్తున్నది. అది ఏమేరకు సమర్థనీయమని జన్నీ టాంగ్ అనే పార్లమెంటు సభ్యుడు ప్రశ్నించగా ప్రశ్నించగా ప్రధాని టోనీ బ్లయర్ వైవిధ్యం పేరిట సమర్థించాడు. ఇంగ్లండ్‌లో భిన్న స్కూలు పద్ధతులు ఉండాలని అందులో జోక్యం చేసుకోవడం దురదృష్టకరమని సమాధానం ఇచ్చాడు. (143). ఇమాన్యుయేల్ కాలేజి గేడ్స్ హెడ్‌లో ఉన్నది. అక్కడ బ్లయర్ ప్రభుత్వ చొరవతో ఇలాంటి విద్య చెబుతున్నారు. అందులో సంపన్నులు రెండు మిలియన్ పౌండ్లు ఖర్చు పెట్టగా ప్రభుత్వం 20 మిలియన్ పౌండ్లు వెచ్చిస్తున్నది. స్కూలుపై అజమాయిషీ అంతా ప్రయివేటు  యాజమాన్యానిదే.

సర్ క్లింటన్ వర్ది కార్లు అమ్మే వ్యక్తి. అతడు తన ఇష్టం వచ్చినట్లు తన వ్యక్తిగత మతాభిప్రాయాలతో స్కూలును నడిపి పిల్లలకు విద్య గరపాలని భావించాడు. అమెరికాలో నైజల్ మెకార్డ్ ప్రేరణతో వర్ది పాఠశాలలు నడుస్తున్నాయి. మెకార్డ్ సైంటిఫిక్ అవగాహన లేని నమ్మకస్తుడు. ప్రపంచం 10 వేల సంవత్సరాల లోపే జనించిందని భావిస్తున్నవాడు. మానవ శరీరాన్ని గమనిస్తే మనం కోతుల నుండి వచ్చామని పెద్ద పేలుడు నుండి పరిణమించామని నమ్మశక్యం కాని విషయం. జీవితంలో ప్రయోజనం లేదని అంతా రాసాయనిక గెంతుల ద్వారా వచ్చిందని పిల్లలకు చెప్తే అందులో ఆత్మ గౌరవం లేదు. (144).

పిల్లలు రసాయనిక గెంతుల ద్వారా ఆవిర్భవించారని సైంటిస్టు ఎవరూ చెప్పలేరు. అటువంటి మాటలు అజ్ఞానంతో చెప్పేవే. పరిణామాన్ని శాస్త్రీయ ఆధారంగా ప్రశ్నిస్తున్నట్లు 2006 ఏప్రిల్ 18న గార్డియన్ పత్రికలో బిషప్ వెయిన్ మాల్కొలమ్ ప్రకటించాడు. అభివృద్ధిలో మధ్యంతర స్థాయి ఉన్న అవశేషాలు కనిపించలేదు. కప్ప కనుక కోతిగా మారి ఉంటే అందుకు ఆధారంగా ఉభయజీవుల అవశేషాలు ఉండేవి చాలా అని  మాల్కొలం అన్నప్పుడు అతడి శాస్త్రీయ అవగాహన అర్థం చేసుకోవచ్చు.

మెకార్డ్ సైన్సు తెలిసినవాడు కాదు. స్టీవెన్ లే ఫీల్డ్ సైన్సు తెలిసినవాడు. 2001 సెప్టెంబరు 21న ఇమాన్యుయేల్ కాలేజీలో అతడిచ్చిన ఉపన్యాసం సారాంశం ఇలా ఉన్నది : 'సైన్సు బోధన : బైబిల్ దృష్టి ఈ ఉపన్యాసాన్ని క్రైస్తవ వెబ్‌సైట్‌లో పెట్టారు. (పేజి 332 వెబ్‌సైటు) అది ప్రస్తుతం లేదు. ఆ ఉపన్యాసంపై నేను డెయిలీ టెలిగ్రాఫ్‌లో 2002 మార్చి 18న వ్యాసం రాయగా దానిని చీల్చి చెండాడగా క్రైస్తవ సంస్థ ఉపన్యాసాన్ని తొలగించారు. (145) అయితే ఒకసారి కంప్యూటర్‌లో పెట్టిన తరువాత సెర్చ్ పద్ధతుల ద్వారా దానిని బయటకు తీయవచ్చు. ఇండిపెండెంట్ పత్రిక జర్నలిస్టు ఆండ్రూ బ్రౌన్

అదే పని చేశాడు. లేక్‌ఫీల్డ్ ఉపన్యాసాన్ని వెబ్‌సైట్‌లో పెట్టాడు. (332 వెబ్‌సైటు) అది చదివితే చాలా ఆసక్తికరంగా ఉంటుంది. నవ్వువస్తోంది. ఎందుకు ఆ ఉపన్యాసాన్ని తొలగించారని ఇమాన్యుయేల్ కాలేజీలో అడిగితే వారిచ్చిన సమాధానాన్ని ఆండ్రూ బ్రౌన్ రికార్డు చేశాడు :

'స్కూళ్ళలో సృష్టివాదులు చెప్పాలనేదానికి ఇమాన్యుయేల్ కాలేజీ కేంద్రంగా ఉన్నది. ఈ విషయమూ ప్రెస్ నుండి చాలామంది అడిగారు. ప్రిన్సిపాల్, డైరెక్టర్ల కాలం వృధా అవడంలేదు. వారికి వేరే పనులు చాలా ఉన్నాయి. తాత్కాలికంగా స్టీవెన్ లేక్ ఫీల్డ్ ఉపన్యాసాన్ని తొలగించాడు.'

సృష్టివాదాన్ని బోధించే విషయమై జర్నలిస్టులకు వివరించడానికి స్కూలు అధికారులకు సమయం లేకపోవచ్చు. ఆ పని వెబ్ సైట్లు చేస్తుండగా దానిని ఎందుకు తొలగించినట్లు. ఏదో దాచి పెట్టాలని ఆ పని చేశారు. ఉపన్యాస తొలి భాగం ఇలా ఉన్నది :

'17వ శతాబ్దంలో ఫ్రాన్సిస్ బేకన్ రెండు గ్రంథాలు ప్రస్తావించాడు. 1) ప్రకృతి గ్రంథం, 2) పవిత్ర గ్రంథం. ఈ విషయాన్ని ప్రచారంలోకి పెట్టినా మేము దీనిని నిరాకరిస్తున్నాం. దేవుడు ఆధికారికంగా పవిత్ర గ్రంథంలో విషయాలను వివరించాడు. ఈ సంగతి ఇంత పెలుసుగా పాతబడినట్లు అనిపించినా నమ్మనివారికి, టివి ఆధునిక మత్తులో ఉన్నవారికి ఈ విషయం తెలియక పోయినా పవిత్ర గ్రంథమే సరయిన పునాది.'

మనం కలగంటున్నామా ? జాగ్రత్తపడి చూసుకోవాలి. ఇతడు అలబామాలో బోధకుడు కాదు. బ్రిటీషు వారి డబ్బుతో ప్రధాని టోనిబ్లయర్ స్కూలులో సైన్సు శాఖాధిపతి క్రైస్తవ భక్తుడు వర్డి స్కూళ్ళ సముదాదయంలో ప్రారంభోత్సవాలు చేస్తూ 2004 లో బ్లయర్ ఇక్కడ సైన్సు శాఖను ప్రారంభించాడు. (146) వైవిధ్యం ఒక సుగుణం కావచ్చు. కాని ఇలాంటి వైవిధ్యం పిచ్చితనమే.

లేక్ ఫీల్డ్ ప్రకారం సైన్సుకు పవిత్ర గ్రంథానికి పోల్చుకుంటూ పోతే ప్రతి అంశంలో సంఘర్షణ లాగా చివరకు పవిత్ర గ్రంథాన్నే స్వీకరించాడు. భూగర్భ శాస్త్రాన్ని జాతీయ పాఠ్యాంశంలో చేర్చినప్పుడు లేక్ ఫీల్డ్ చెబుతూ బైబిల్ ప్రస్తావించిన ప్రళయం గురించి చిరపరిచితులు కావాలని విద్యార్థులకు బోధించాడు. బైబిల్‌లో నోవా ఓడ ప్రధాన పాత్ర వహించింది. ఒకప్పుడు ఆఫ్రికా దక్షిణ అమెరికా కలిసి ఉండేవి. మానవుల గోళ్ళు ఎంత వేగంగా పెరుగుతాయో ఇంచుమించు అంత వేగంగా ఆ ఖండాలు విడిపోయాయి. లేక్ ఫీల్డ్ ఈ విషయాన్ని వివరించడానికి ఇలా అన్నాడు :

బైబిల్‌లో ప్రళయం ప్రస్తావన ఉండదు. జెనెసిస్‌లో 6-10 ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. దీని ప్రకారం విశ్వ వ్యాప్తంగా ఈ ప్రళయం ఇటీవలే జరిగింది. దాని ఫలితాలు స్పష్టం అయ్యాయి. కొండ రాళ్ళల్లో అవశేషాలు లభించాయి. బొగ్గు ఇంధనం గ్యాస్ వంటివి విస్తారంగా లభిచాయి, వివిధ ప్రజా సమూహాలపై ఈ ప్రళయం ప్రభావం కనిపించింది. ప్రళయ జలం తగ్గు ముఖం పట్టడానికి ఓడలో ఉన్న జీవులు వేచి ఉండి సంవత్సరం తరవాత బయటపడిన విషయం జాన్ వుడ్ మోరత్ వంటి వారు రాశారు. (జెనెసిస్ 51:మాథ్యూ 1 : లుక్ 3)....

నైగెల్ మెకార్డ్ బిషప్ వెయి మాల్కొలం కాని చెప్పిన అంశాలకంటే సైన్సు చదువుకున్న లే ఫీల్డ్ మరీ అర్థానంగా పలికాడు. అతడు ఇంకా ఇలా అన్నాడు :

క్రైస్తవులు పాత కొత్త బైబిల్ నిబంధనలను మార్గదర్శిగా నమ్మదగినవిగా స్వీకరిస్తాడు. అవి కేవలం మత పత్రాలు కావు. వాటిలో భూమి చరిత్ర ఉన్నది. అది అశ్రద్ధ వహిస్తే మనకే ముప్పు.

పేరున్న మాత శాస్త్రజ్ఞులెవరైనా భూగర్భ చరిత్ర గురించి బైబిల్ చెప్పింది అక్షర సంత్యం అయితే నవ్వుతారు. అక్ఫర్డ్ బిషప్, రిచర్డ్ హారిస్, నేను ప్రధాని టోని బ్లయర్‌కు ఉమ్మడిగా ఒక జాబు రాశాను. దానిపై 8మంది బిషప్పులు, 9మంది సీనియర్ సైంటిస్టులు సంతకాలు చేశారు. (147) వారిలో టోని బ్లయర్‌కు వైజ్ఞానిక రంగంలో లోగడ సలహాదారుగా పనిచేసనిన రాయల్ సొసైటీ అధ్యక్షుడు, ఆ సంఘ జీవ శాస్త్ర భౌతిక శాస్త్ర కార్యదర్శులు రాయల్ సొసైటీ ఖగోళ శాస్త్రజ్ఞులు నేషనల్ హిస్టరీ మ్యూజియం డైరెక్టర్, సర్ డేవిడ్ అటెన్‌బరో ఉన్నారు. బిషప్‌లలో రోమన్ కాథలిక్ ఆంగ్లికన్ శాఖలవారున్నారు. మా లేఖకు ప్రధాని కార్యాలయం నుండి అసంబద్ధమైన సమాధానం వచ్చింది. స్కూలు పరీక్షా ఫలితాలు దానిపై మంచి నివేదిక ప్రస్తావించారు. ఆ స్కూలును గురించి అలాంటి సర్టిఫికెట్ ఇచ్చినవారు ప్రమాణాల విషయంలో ఎంతో తప్పుచేస్తున్నారని భావించక తప్పదు.

స్టీవెన్ లే ఫీల్డ్ తన ఉపన్యాసం చివరలో ఏం చెయ్యాలి అంటూ సైన్స్ తరగతులలో ఛాందసం క్రైస్తవాన్ని ఎలా చెప్పాలో వివరించాడు :

'పరిణామం - భూమి ఆవిర్భావం ప్రస్తావనకొచ్చినప్పుడు అందులోని దోషాన్ని చూపాలి. బైబిల్ విరాలను మార్గాంతరంగా పొందుపరచాలి. ఫిజిక్స్, కెమిస్ట్రీ జీవ శాస్త్రాల

నుండి అలాగే ఉదాహరణను స్వీకరించాలి.'

లే ఫీల్డ్ ఉపన్యాసమంతా ప్రచార ధ్వనిలో ఉన్నది. జాతీయ పాఠ్య భాగంలో సూచించిన మార్గదర్శకత్వాన్ని అనుసరిస్తూనే సైన్సులు ఎలా దారిమళ్ళించి బైబిల్ బోధించాలో చెప్పాడు.

2006 ఏప్రిల్ 15న బిబిసి ప్రసారకులు జేమ్స్ నాటి రేడియోలో సర్ పీటర్ వర్ధిని ఇంటర్వ్యూ చేశాడు. బ్లయర్ ప్రభుత్వం సంపన్నులకు లంచాలు ఇచ్చి గౌరవం పట్టాలిచ్చి హోదాలు కల్పించి విద్యా విధానంలో తమకు అనుకూలమైన పరిస్థితులను సమకూర్చుకున్నారు అనేది అంశం. వర్ధి దీనిని తిరస్కరించాడు. సృష్టివాద విషయం అడిగితే ఇమాన్యుయేల్ స్కూల్ విద్యార్థులకు సృష్టివాదం చెప్పిన భూమి పుట్టుక బోధించడంలేదన్నాడు. కాని పీటర్ ఫ్రెంచ్ అనే ఇమాన్యుయేల్ విద్యార్థి 6000 సంవత్సరాల నాడు భూమి పుట్టిందని తమకు చెప్పారన్నాడు (147). (ఇదెలా ఉంటుందంటే న్యూయార్క్ నుండి శాన్‌ఫ్రాన్సిస్కోకు 700 గజాల దూరంలో ఉన్నది అన్నట్లుంటుంది.) ఎవరు నిజం చెపుతున్నట్లు తెలియదు. స్టీవెన్ లే ఫీల్డ్ సైన్సు బోధనా విషయమై ఒక విధానాన్ని నిర్దేశించాడు. ఆ విషయం వర్ధికి తెలియదా ? సైన్సు అధిపతిగా లే ఫీల్డ్ ఉద్దేశాలు వర్ధి గ్రహించలేదా ? వర్ధి మార్కెట్‌లో అమ్మకాల రంగంలో ఉన్నాడు. టోని బ్లయర్ వలె పదిశాతం ధరకే స్కూళ్ళను అమ్ముతారా ? లే ఫీల్డ్ ఉపన్యాసం బ్లయర్ చదివి ఉండకపోవచ్చు. ఇప్పుడు ఆ విషయాన్ని అతని దృష్టికి తీసికెళ్ళీకూడా ప్రయోజనం లేదు.

తమ స్కూలు చాలా ఉదారంగా భావ స్వేచ్ఛ పాటిస్తున్నదని హెడ్‌మాస్టర్ మకార్డ్ పొగుడుతున్నాడు:

'నేను 6వ తరగతిలో తాత్విక ఉపన్యాసాలిస్తున్నాను. షకిల్ ఉన్నవాళ్ళు ఉన్నారు. ఖురాన్ సరయినది వాస్తవమైనది అని అతడన్నాడు. క్లేర్ అనే అతను బైబిలే సరయినది అన్నాడు. ఇరువురిలో సరయిన అంశాలు విబేధాలు చర్చించాం. ఉభయూలు సరికావడానికి వీలులేదు. షకిల్ తప్పని, బైబిలే వాస్తవమని నేను చెప్పాను. ఖురానే సరయినది మీదే తప్పు అని అతడన్నాడు. ఇలా ఈ చర్చలు కొనసాగించారు. అదే మేం కోరేది. విద్యార్థులు ఎందుకు నమ్ముతున్నారో దానిని ఎలా సమర్థించాలో గ్రహించాలని మా ఉద్దేశ్యం. (149)'

ఈ విషయంలో నిజంగా ఆకర్షణీయత ఉన్నదా ? మెకార్డ్ చెప్పింది దారుణంగా లేదా షకీల్, క్లేర్ దేనిని ఆధారంగా వాదించుకున్నారు. వారి చర్చలో సాక్ష్యాధారాలేమిటి. వారి పవిత్ర గ్రంథాలే ప్రముఖమైనవని చెప్పడం తప్పా. ఇంకేమైనా ఉందా ? సాక్ష్యాధారాలను బట్టి గాక పవిత్ర గ్రంథాల నుండి సత్యం ప్రవహిస్తుందంటే ఇలాగే ఉంటుంది. క్లేర్ షకీల్ వారి తోటివారు చదువుకోవడం లేదు. స్కూలు వారిని కించపరుస్తున్నది. వారి మనసులను స్కూలు కలుషితం చేస్తున్నది.

చైతన్య ప్రవంతి

క్రిస్మస్ పండుగ సందర్భంలో ఇండిపెండెంట్ పత్రిక మతపరమైన నాటకం నుండి సంకేతాన్ని ఎంపిక చేసుకుంది. ఒక సిక్కు ఒక ముస్లిం, ఒక క్రైస్తవుడు ముగ్గురు వివేకవంతులుగా నాలుగేళ్ళ వయస్సులో ఈ పాత్రలు ధరించారు. షబ్బీబ్ సిక్కుగాను, ముషారఫ్ ముస్లింగాను, .... క్రైస్తవుడుగాను ఉన్నారు.

ఇది ఆకర్షణీయమూ, హృదయరంజకమూ కాదు. అది దారుణం. నాలుగేళ్ళ పిల్లలకు వారి తల్లిదండ్రుల మతాభిప్రాయాలు ముద్రవేసి చూపవచ్చా. ఇదే కొంచెం మార్పు చేసి చూద్దాం. కీన్యా వాసిగా షబ్రీతుల్, ఓల్టారిస్ట్‌గా ముషారఫ్‌ను, మార్కిస్ట్‌గా .....ను నాలుగేళ్ళ ప్రాయంలో వివిధ పాత్రలు ధరింప జేస్తే అభ్యంతరాలు రావా? కాని రాలేదు. ఎందుకు ? మతమే కారణం. ఇదే ఇంకొక రకంగా చూద్దాం షబ్బీబ్‌ను నాస్తికుడిగా ముషారఫ్‌ను అభియనవాది, సెక్యులర్ హూమనిస్ట్‌గా నాలుగేళ్ళ కాలంలో చూపితే హాహాకారాలు చేస్తారు. పిల్లల్ని పెంచే తీరు ఇదేనా అని తల్లిదండ్రుల్ని పరిశీలిస్తారు. బ్రిటన్‌లో ప్రభుత్వం మతం రాజ్యాంగ రీత్యా వేరుగా లేవు. నాస్తిక తల్లిదండ్రులు అందరితోపాటే కలిసి పోతారు. స్కూళ్ళల్లో అందరికీ .. చెప్పమంటారు. అమెరికాలో నాస్తికులను బ్రయిడ్స్ అనే పేరిట పిలుస్తున్నారు. పిల్లలకు నిర్దిష్టంగా నియమాలుండాలని వీరంటారు. తెలివితేటలు లేనివారికి బ్రయిట్‌గా ఉండటానికి వీలు లేదంటారు. బ్రయిట్ ఉండే నిర్ణయం చేయాల్సింది పిల్లలే. అలాంటి మాట చర్చిలోనో, మసీదులోనో చెల్లుతుందా ? కాని చెల్లేటట్లు చేయాలి. మానసిక అంగీకార రీతులలో ఈ బ్రయిట్ పదజాలం తీసుకురావాలి. అలాగే స్వలింగ సంపర్కులకు గే అనే పదం కావాలని పెట్టారా ? లేక దానంతట అది వచ్చిందేమో తెలియదు. (150).

బ్రయిట్ ఉద్యమం మొదలైనప్పుడు తలబిరుసుతనంగా ఉన్నదని కొందరు నాస్తికులు ఖండించారు. గేట్ ఉద్యమానికి అలాంటి ప్రతిఘటన రాలేదు.

స్త్రీ ఉద్యమదారులు చైతన్యతను రేకెత్తించడంలో చాలా కృషి చేశారు. పురుషుల పరంగా మాటలు ప్రయోగించినప్పుడు ఈ ధోరణి వ్యక్తమయింది.అలాగే చిన్న పిల్లల్ని మతం పేరిట ముద్ర వేసినప్పుడు మన చైతన్య స్థితి పెరగాలి. చిన్నపిల్లలకి విశ్వం, జీవం, ..... పుట్టు పూర్వోత్తరాల గురించి తెలుసుకునే వయస్సు లేదు. వారిని క్రైస్తవ పిల్లలు, ముస్లిం పిల్లలు అనటం చాలా తప్పు

ఐరిష్.... 2001 సెప్టెంబర్ 3న ఇలా పేర్కొన్నాడు :

'బెల్‌ఫాస్ట్‌లో ఉత్తరాదిన హోలీక్రాస్ గల్స్ ప్రయివేటు స్కూలు ఉండేది. దానిలో ప్రవేశించడానికి కాథలిక్ పిల్లలు ప్రయత్నిస్తే లాయరిస్టులు అభ్యంతర పరిచారు. ఈ అభ్యంతరాలు నిరోధించడానికి పోలీసులు సైన్యం దోపిడీ చేసుకోవలసి వచ్చింది. స్కూల్లో ప్రవేశిస్తున్న కాథలిక్ పిల్లల్ని వెక్కిరించారు. నాలుగేళ్ళ పిల్లల్ని తల్లిదండ్రుల్ని వెంటపెట్టుకుని స్కూళ్ళకు తీసుకెళ్ళారు. లాయరిస్టులు రాళ్ల సీసాలు విసిరారు.'

కాథలిక్ అమ్మాలనటం తప్పు. లాయరిస్టులు అక్కడి ప్రొటెస్టెంట్లు పిల్లలకు కాథలిక్కులని, ప్రొటెస్టెంట్‌లని ముద్ర వేస్తున్నారు.

తల్లిదండ్రుల మతంలో ఇల్లలని ఎంచి, నూరిపొయ్యడం, మతముద్రవెయ్యడం తప్పులేదంటున్నారు. ఇక్కడే మన చైతన్య స్థితి పెంపొందాలంటారు. పిల్లలు ఎవరూ క్రైస్తవ మతస్థులు కారు, ముస్లిం మతస్థులు కారు, తల్లిదండ్రులు క్రైస్తవులు కావచ్చు ముస్లింలు కావచ్చు. ముస్లిం తల్లిదండ్రుల పిల్లలు ఉంటే పెద్దయిన తరువాత తాము ఎంపిక చేసుకోవడానికి వివిధ మతాలున్నాయని పిల్లలకు అర్థం అవుతుంది. అలాగే నిరాకరించడానికి కూడా తమకు అవకాశం ఉందన వారు గ్రహిస్తారు.

ఈ దశలోనే వివిధ మతాలను పోల్చి చదువు చెప్పే అవకాశాలు కూడా కల్పించవచ్చు. 9 ఏళ్ళ ప్రాయంలో నాకు మొట్టమొదట సందేహాలు ప్రారంభం అయ్యాయి నేను పెరిగి క్రైస్తవమతం అనేక మతాల మధ్య ఒకటి అని తెలుసుకున్నారు. మతాల వారికి ఈ విషయం భయం పుట్టిస్తుంది. నాలుగేళ్ళ పిల్లలకు మత ముద్ర వేసినందుకు క్రిస్మస్ నాటక సందర్భంగా ఇండిపెండెంట్ పత్రికకు ఒక్క అభ్యంతర కర లేఖ కూడా రాలేదు. నిక్ సీడన్ అనే వ్యక్తిలేఖ రాస్తూ భిన్న మతాల విశ్వాసాలను గురించి చెప్పడం ప్రమాదకరమని రాశాడు. దీని అర్థం ఏమంటే మనం పాటించే మతం ప్రత్యేకంగా విలువైనది కాదు అనిపిస్తుంది. వాస్తవం అంతే. అన్ని మతాలను సమానంగా ఒకే గాడిన కట్టేయడం మంచిది కాదు. ఎవరికి వారు తమ మతం గొప్పదనుకోవడం తప్పులేదు. అలా కానప్పుడు మతాన్ని అనుసరించడం అర్థం ఏమిటి ? (151)

వివిధ మతాలు పరస్పరం విరుద్ధమైనవి. నా మతం గొప్పది అనుకోవడంలో విశేషం ఏముంటుంది ? ఇతరుల కంటే మన మతం ఎక్కువ. అనుకోపోతే అది కొనసాగలేదు. పిల్లలు వివిధ మతాల గురించి వాటి వైవిధ్యాల గురించి తెలుసుకుని ఫలితాలను బట్టి విషయాలు రాబట్టాలి. ఈ మతాలు నిలబడగలవా ? అనే అంశాన్ని పిల్లలు ఎదిగిన తరువాత వారంతట వారే తెలుసుకునేటట్లు ఉండాలి.

సాహిత్య సంస్కృతిలో భాగంగా మత విద్య

ఇటీవల చదువుకున్నవారుకూడా బైబిల్‌ను గురించి ప్రదర్శిస్తున్న అర్థాలకు ఆశ్చర్యం వేస్తుంది. 1984లో రాబర్ట్ హీల్డే వై ది గాడ్ పెర్‌సిస్ట్ అనే పుస్తకంలో ఇలా రాశాడు. అమెరికాలో గాలప్ హోల్ ప్రకారం మూడు వంతుల కాథలిక్‌లు ప్రొటెస్టెంట్లు పూర్వ నిబంధనను ఒక ప్రవక్త పేరు కూడా చెప్పలేకపోయారు. మూడింట రెండు వంతులమంది పర్వతంపై ప్రవచనాలు చెప్పింది ఎవరో తెలియదన్నారు. జీసస్ శిష్యులలో మోసెస్ ఒకడని చాలామంది అన్నారు. మిగిలిన ప్రపంచం కంటే మతరీత్యా ఎక్కువ స్థానంలో ఉన్న అమెరికా పరిస్థితి అది.

1613లో కింగ్ గేట్స్ ఆధికారికంగా బైబిల్ తిరగరాయించాడు. ఇందులో కొన్ని భాగాలు సాహిత్యపరంగా గొప్పవి. కీర్తనలు పేర్కొనదగినవి. (హిబ్రూ భాషలో ఇవి ఎంతో గొప్పగా ఉంటాయంటారు.) ఇంగ్లీషు బైబిల్ సాహితీపరమైన సంస్కృతి ఉన్నది కనుక అది విదాయ విధానంలో .... గ్రీకు, రోమన్ దేవుళ్ళ గాథలు మనం నేర్చుకుంటున్నప్పుడు అవి నిజమని నమ్మవలసిందిగా ఎవరూ చెప్పరు. ఇంగ్లీషులో సాహిత్యపరంగా కవితలలో సామెతలలో కనిపించే బైబిల్ మాటలు విస్తారంగా ఉన్నాయి. అవన్నీ కింగ్ జెంట్స్ అధికారికంగా రాయించిన బైబిల్‌లోనివే. బైబిల్ తెలియకపోతే ఇంగ్లీషు భాషా సాహిత్యాన్ని మెచ్చుకోలేరా? మాథ్యూ5:45లో ఇలా రాశాడు. దేవుడు మంచివారి నుండి చెడ్డవారికి సూర్యోదయాన్ని వర్షాన్ని ప్రసాదిస్తాడు. పిం.జి.ఓడౌట్స్ హాస్య పూరితమైన రచనలు చేసి ఎన్నో బైబిల్ పదాలను ప్రయోగించాడు.

షేక్సియర్ రచనలలో బైబిల్ ప్రస్తావనలు పరిశోధించి నశీబ్ షహీర్ గ్రంథస్థం చేశాడు. (152). ఇంగ్లీషు సాహిత్యం చెప్పే ఉపాధ్యాయులు తమ భాషా బోధనకు బైబిల్ తెలుసుకోవడం అవసరమని అంటారు (153). ఈ మాటలే ఫ్రెంచ్ జర్మన్ రష్యన్ ఇటాలియన్, స్పానిష్ పరంగాను చెప్పవచ్చు. ఆరబిక్‌భాషలను

అభినందించడానికి ఖురాన్ బ్రానో భారతీయ భాషలను మెచ్చుకోవడానికి భగవద్గీత చదివితే మంచిదనవచ్చు .

బైబిలును ఇతర పవిత్రగ్రంథాలను మన విద్యావిధానంలో తొలగించమని నాస్తికులు అనడంలేదు. యూదులు, ఆంగ్లీకనులు, ఇస్లా తదితర మతాల క్రతువులు ఆచారాలు సాంస్కృతిక సంపదలు తెలుసుకోవడం అభిలషణీయమే అందుకు అలౌకిక నమ్మకాలు అవసరం లేదు. దేవుడిలో విశ్వాసం లేకుండానే ఈ సంపదలు ఆస్వాదించవచ్చు.

## 10వ అధ్యాయం
## అవసరమైన తేడాలు

*'వంద అంగుళాల టెలిస్కోప్‌లో సుదూర నక్షత్రాలు చూడడం పదికోట్ల సంవత్సరాల క్రితం ఉన్న శిథిలపు ముక్కలు పట్టుకోవడం ఐదు లక్షల సంవత్సరాల పాత రాతిని సేకరించడం, అనంతమైన కాలాకాశాలు ముందు నిలిచి చూడడం గొప్ప విశేషమా ? లేక విశ్వ సృష్టిని గమనిస్తూ చెక్కు చెదరని సైంటిస్టును వినడం విశేషమా ? అదే వైజ్ఞానిక పవిత్రత, లోతుపాతులు.*

-- మైకల్ షర్మర్

ఈ పుస్తకం ఇంతవరకున్న తేడాలను నింపుతున్నది అని ప్రచురణకర్తలు అమాయకులుగా పేర్కొన్న ఆశ్చర్యకరంగా అదే వాస్తవంగా కనిపిస్తున్నది. (340 వెబ్‌సైట్) మైకల్ ఫూక, రోలాండ్ బార్త్, జూలియా క్రిస్టెవా మొదలైన ప్రముఖులు రాసిన పుస్తకంలో పోస్టు స్ట్రక్చరలిస్టు ఉద్యమంలో ఉన్న తేడాను తొలగిస్తున్నది అన్నారు.

ఇప్పుడున్న తేడాను మతం తొలగిస్తున్నదా ? మెదడులో దేవుడి రూపంలో ఉన్న తేడా నింపవలసిన అవసరం ఉన్నదని, మానసికంగా దేవుళ్ళ అవసరం ఉన్నదని, దేవుడు నిజంగా ఉన్నా లేకున్నా ఈ అవసరాన్ని తృప్తిపరచాలని అంటున్నారు. ఊహాపూరితమైన స్నేహితులు, తండ్రి, పెద్దన్న ఆంతరంగికుడు ఈ స్థానంలో రావాలన్నారు. ఈ తేడాలో దేవుణ్ణి పెట్టేబదులు, విజ్ఞానాన్ని కళల్ని, స్నేహాన్ని, మానవ వాదాన్ని ప్రవేశపెట్టవచ్చు. వాస్తవ ప్రపంచంలో మిగతావారి జీవితాలకు విలువ ఇవ్వకుండా కేవలం మన జీవితాన్నే ఇష్టపడుతూ కొనసాగవచ్చు. ఈ ఓ విల్సన్ వంటి శాస్త్రజ్ఞులు పేర్కొన్న బయోఫీలియా పేరిట ప్రకృతిని ప్రేమిస్తూ ఉండవచ్చు.

ఏదో ఒక సమయంలో మానవ జీవితంలో మతం నాలుగు ప్రధాన పాత్రలను నిర్వహిస్తున్నదన్నారు. వివరణ, వెలికితెచ్చుట, సంతృప్తి, ప్రేరణ అనేవి ఈ నాలుగు అంశాలుగా పేర్కొన్నారు. చారిత్రకంగా మతం మన ఉనికిని, విశ్వ స్వభావాన్ని వివరించదలచింది. నేడు ఆ పాత్ర విజ్ఞానం చేపట్టింది. నైతిక విధానాలు మనం ఎలా ప్రవర్తించాలనేది సూచిస్తున్నది. ఈ విషయాలు ఆరు, ఏడు అధ్యాయాలలో చర్చించాం. ఇక మిగిలినది సంతృప్తి, ప్రేరణ. వాటిని సంక్షిప్తంగా పరిశీలిద్దాం. సంతృప్తిని గురించి చెప్పదలచినప్పుడు ఊహించుకున్న స్నేహితుణ్ణి గురించి చిన్నతనంలో ప్రభావితం చేసే తీరు, మత విశ్వాసాన్ని పోలి ఉంటుంది.

క్రిష్టఫర్ రాబిన్ కథలు అల్లినప్పుడు అందలి పాత్రలు పిగ్లెట్, విన్నీనిపు, నిజంగా మాట్లాడినట్లు నమ్మలేదు. అలాగే ఏ ఏ మిల్‌లే అనే కవి నౌ వియ్ ఆర్ సిక్స్ అనే కవితలో బింకర్ పాత్రను సృష్టించాడు.

చిన్నపిల్లలు నమ్మేవాటికి భిన్నంగా ఊహించుకున్న ఈ స్నేహ పాత్ర ఉన్నతమైన భావాన్ని కల్పిస్తున్నదా? నా చిన్నతనంలో నేను అన్న మాటల్ని మా తల్లి పుస్తకంలో రాసింది. అందులో ఊహించుకొని నటించినది చంద్రుడిమీద ఉన్నట్లు గబ్బిలంవలె తిరుగాడునట్లు, చిన్నపిల్లవాడువలె నటించినట్లు నన్ను ఊహించి రాసింది. నేను ఊహించిన విషయాలు నిజంగా నేను నమ్మేవి కావు. చిన్నపిల్లలంతా ఇలాంటి ఆటలలో నిమగ్నమవుతారు. కాని నాకు బింకర్ వంటి స్నేహ పూరిత ఆటవస్తువులేదు. కొందరు పిల్లలు తాను ఊహించుకున్న వస్తువును నిజంగా ఉన్నట్లు భావించి వాటి చుట్టూ భ్రమలు అల్లుకుంటారు. పెద్దలు మతపరంగా నమ్మే విషయాలు ఎలాంటివో చిన్న పిల్లలు తాము ఊహించుకున్న వస్తువుల్ని నిజమని నమ్మడం కూడా అలాంటిదే. ఈ దృష్ట్యా మానసిక శాస్త్రజ్ఞుడు అధ్యయనం చేశారేమో తెలియదు కాని చేస్తే బాగుంటుంది. బింకర్ వంటి పాత్ర నమ్మకంగా సహచర్యం చేసినట్లే దేవుడు కూడా అలాంటి పాత్ర వహిస్తాడు. ఒకవేళ దేవుడు లేకుంటే ఆ స్థానాన్ని నింపవలసి ఉంటుంది.

ఒకమ్మాయి చిన్న ఊదారంగు వ్యక్తిని ఊహించుకుంటుంది. ఆమెకు ఆ వ్యక్తి వాస్తవం పైగా కళ్ళెదుట కనిపించేది కూడా. చెవికింపైన శబ్దాలుకూడ చేసేది. అమ్మాయి ఏకాంతంగా ఉన్నప్పుడు తరచు ఆమె దగ్గరకు వచ్చేవాడు. పెద్దయే కొలది అలా రావడం తగ్గిపోయింది. స్కూలుకి వెళ్ళబోతున్న సందర్భంలో ఆ బొమ్మవచ్చి ఇకనుండి నేను

రానని చెప్పేసి వెళ్ళిపోయింది. నీవు పెద్దగా అవుతున్నావు. ఇక నా అవసరం లేదు. అని చెప్పగా ఆమె విచారించింది. తాను వెళ్ళిపోయి వేరే పిల్లల్ని చూసుకోవాలి అన్నాడు. ఎప్పుడయినా నిజంగా తన అవసరం ఉందనుకుంటే అప్పుడు వస్తానన్నాడు. తరవాత ఒకసారి ఆమె సంక్షోభంలో ఉండగా ఏం చెయ్యాలి అన ఆలోచిస్తుండగా స్వప్నంలో కనిపించాడు. ఆమె పడకగది తలుపు తెరుచుకోగా పుస్తకాలు గదిలో పెట్టడం గమనించింది. దీని అర్థం ఆమె యూనిర్సిటీకి వెళ్ళి చదువుకోవాలని అనుకున్నది. ఆ ప్రకారమే చదివిఅభివృద్ధి చెందింది. ఈ కథ ఉండి ఉంటే కన్యగా పర్యంతం అయ్యాను. ఈ విధంగా ఊహించుకున్నదేవుళ్ళు వ్యక్తుల జీవితాలలో ప్రవేశించి ఓదార్చి సలహాలు చెబుతుంటే అర్థం చేసుకోవచ్చు. ఊహలో ఉన్న వ్యక్తి పిల్లలకు నిజమనిపించవచ్చు. వాస్తవ సలహాలు ఇచ్చినట్లు ఓదార్పు సమకూర్చినట్లు అనిపించవచ్చు. ఊహించిన స్నేహితులు - ఊహించిన దేవుళ్ళు - బాధితులకు సమయాన్ని ఓపికగా వెచ్చించే పనిచేయవచ్చు. వృత్తిపరంగా మానసిక వైద్యులు, సలహాదారులకయితే ఈ రకమైన ఊహాత్మకమైనది అంత ఖర్చుతో కూడినది కాదు.

బింకన్ వంటి స్నేహ పాత్రలుగా సలహాదారులుగా మానసిక మార్గదర్శకులుగా దేవుళ్ళు పరిణమించారా ? బాల్యదశలోని లక్షణాలను పెద్దయిన తరవాత అట్టిపెట్టుకునే గుణం కొందరికి ఉంటుంది. పెకినీస్ కుక్కలు పెరిగిన తరవాత కుడా కుక్కపిల్లల మొఖంతోనే ఉంటాయి. పరిణామంలో ఇదొక తీరు. మనలో నొసలు, దవడలు ఇలాంటి లక్షణాలతో ఉంటున్నాయి. పరిణామ శాస్త్రజ్ఞుల దృష్ట్యా మానవుడు చిన్నతనంలో కోతుల వంటివాడు. పిల్ల చింపాంజీలు, పిల్ల గొరిల్లాలు పెద్దయిన తరవాత మానవుల వలె కనిపిస్తాయి. మతాలు పరిణమించినప్పుడు చిన్నపిల్లలు స్నేహితులుగా భావించిన ఊహాత్మక వస్తువులుగా మారాయా?

దేవుళ్ళు ప్రాచీన ఆట వస్తువుల నుండి పరిణమించాయని అనడం కంటే ఇష్టమయిన ఆట వస్తువులే ప్రాచీన దేవుళ్ళ నుండి వచ్చాయంటే సరిగా ఉంటుందేమో. కాని ఇలా జరిగి ఉండకపోవచ్చు. ఈ విధంగా ఆలోచించడానికి అమెరికా మానసిక శాస్త్రజ్ఞులు జూనియన్ జేన్స్ రాసిన పుస్తకం కారణమయింది. (350 పుస్తకం పేరు రాయాలి) ఆ పుస్తకం కేవలం చెత్త అయినా కావాలి. లేదా మేథస్సు పూరితమయిన ఆలోచన అయినా కావాలి. నా దృష్టిలో అది చెత్త.

జేన్స్ దృష్ట్యా తనకు మనలో ఉన్న మరో వ్యక్తికి జరిగే సంభాషణ చాలామందిలో గమనించవచ్చని రాశారు. ఈ రెండూ మనవే. అలా కాకుంటే మనం పిచ్చోళ్ళం అనమాట. ఎవిలింగ్ వాకు ఇలాంటి స్థితే ఎదురయింది. వా తడబాటు లేకుండా తన స్థితిని వివరిస్తూ ఒకరితో ఇలా అన్నది : చాలా కాలంగా నిన్ను చూడలేదు. ఆ మాటకొస్తే అసలు కొద్దిరోజులే చూచాను. ఎందుకో తెలుసా ? నాకు పిచ్చెక్కింది గనుక. మామూలు స్థితికి చేరుకున్నారు.  తరువాత వా ఒక నవలను రాస్తూ తాను మాటల్ని అందులో పొందుపరచాడు,

క్రీస్తు పూర్వం వెయ్యేళ్ళ క్రితం ప్రజలను తమలో మరొక వాణి వినిపిస్తుంటుందని గ్రహించలేవు. దానిని దైవ వాణి అనుకున్నారు. యహోవా, అపోలో, అష్టార్టె వంటి దేవుళ్ళు లేక చిన్న చిన్న దేవుళ్ళు తమకు సలహాలు ఇవ్వడం, ఆజ్ఞాపించడం చేసినట్లు భావించారు. మెదడులో శబ్దాలు వినే చోటుకు భిన్నంగా దేవుళ్ళ శబ్దాలు వినే చోటు కూడా ఉన్నట్లు జేమ్స్ పేర్కొన్నాడు. మెదడులో ఉన్న ఈ రెండు భాగాలు చారిత్రకంగా మారాయన్నారు. బైట నుండి తాము వింటున్నామనుకున్న శబ్దాలు నిజంగా నో నుండి వినిపించిన శబ్దాలే. ఈ చారితక మార్పు దశను చైతన్య స్థితికి నాందిగా జేమ్స్ పేర్కొన్నాడు.

ప్రాచీన ఈజిప్టు చెక్కడాలలో ట అనే దేవుడి గురించి రాశారు. వివిధ దేవుళ్ళ రూపాంతరాలన్నీ తమ దేవుడికి సంబంధించినవే అన్నారు. ఆధునికి అనువాదాలలో చెప్పిన సాక్ష్యాన్నిబట్టి ట దేవుడి మనస్సు వివిధ దేవుళ్ళ రూపాలుగా చూపారు. ఇలాంటి వ్యాఖ్యానాలు జేమ్స్ తృణీకరించి మూల అర్థాన్ని స్వీకరించాలన్నాడు. దేవుళ్ళు భ్రమపూరిత శబ్దాలన్నీ మనుషుల మనసుల్లో పలికించినట్లు ఉన్నాయనీ చెప్పారు. తెలివైన రాజుల వినాశకాలం దృష్ట్యా వారు తమ ప్రజలపై ఇంకా అదుపు వహిస్తున్నట్లు ఊహించిన తీరు ఇలాంటి దేవుళ్ళ పరిణామానికిచోటు చేసుకున్నదన్నారు. జేమ్స్ సిద్ధాంతం నిజమయినా కాకున్నా మతం పై రాసిన పుస్తకాలలో ఇది ప్రస్తావించదగినదే.

దేవుళ్ళు, బింకర్‌వంటి స్నేహ పూరిత  ఊహా పాత్రలు పరస్పర సంబంధాలు కలవి. చరిత్రలో మనసులోని రెండు దశలు  ఇచ్చి.... హఠాత్తుగా జరగలేదు. క్రమేణ బాలయదశలోకి వెళ్ళి భ్రమలు, అవతారాలు నిజంకాదని గ్రహించినప్పుడు ఈ స్థితి ఏర్పడదు. భ్రమపూరిత దేవుళ్ళు పెద్దల మనసుల నుండి తొలగిపోయి బాల్య దశ మనసుల్లో చోటు చేసుకుని మనుగడ సాగించాయి. అయితే ఈ వివరణ వలనపెద్దలలో దేవుళ్ళు ఎలా కొనసాగుతున్నారనే చెప్పదు.

బహుశ దేవుళ్ళను ప్రాచీన బింకర్ వంటి పాత్రలుగా చూసే బదులు మానసిక స్థితిగా పేర్కొనటం మందిదేమో. దేవుళ్ళకు బింకర్ వంటి స్నేహపూరిత వస్తువులకు ఓదార్పునిచ్చే లక్షణాలుంటాయి. మన భావాలకు అనుగుణంగా శబ్దాలు వినిపించే తీరు ఉన్నది.

ఓదార్పు

మనం ఈ ఓదార్చడంలో దేవుని పాత్రను ఎదుర్కొవలసిన సమయం కచింది. ఒకవేళ దేవుడు లేకుంటే ఆ స్థానంలో మరొకరిని ప్రవేశపెట్టాల్సి ఉంటుంది, దేవుడు లేడనేవాడు, నీతికి దేవుడు అవసరం లేదనుకునేవాడు, మానసిక ఉద్వేగ కారణాలుగా దేవుడి అవసరాన్ని చెబుతుంటాము. మతాన్ని పలికిస్తే ఆ స్థానంలో దేవుని ప్రవేశపెడతాము అంటారు. చనిపోతున్న రోగులకు, రోదిస్తున్న బంధువులకు దేవుడు ఒకడని, స్నేహితుడని భావించేవారికి మార్గాంతరం ఏమిటి ?

ఓదార్పుకు మతం శక్తివంతమైన సాధన అనడం వాస్తవం కాదు. మానవుడి మనసిక ఉద్వేగ రీతులకు దేవుడిలో నమ్మకం అవసరం అనుకున్నప్పుడు కూడా మత విశ్వాసం తప్పనిసరి అనుకోవడం సరి కాదు. దేవుడిలో నమ్మకం, నమ్మకంలో నమ్మకం అనేవాటి మధ్య తేడా చూసుకోవాలని డెనెట్ బ్రేకింగ్ ది స్పెల్‌లో రాశాడు. నమ్మకం వాస్తవం కాకున్నా సరే దానిని నమ్ముకోవటం అవసరం అనే నమ్మకం ఉంటున్నది. (మార్క్ 9:24) - 'ఓ దేవా ! నేను నమ్ముతున్నాను. అపనమ్మకంలోని నన్ను కాపాడు.' విశ్వాస పాత్రులను నమ్మకంగా ఉండమని ప్రోత్సహిస్తున్నారు. నమ్ముతూ పోతే నీలో నీకే విశ్వాసం ఏర్పడుతుందని అంటున్నారు. మత విశ్వాసాన్ని గురించి ఆనందించేవారు మనకు తెలుసు. దానిపై దాడిచేస్తే నిరసిస్తున్నాడు. తమకు అలాంటి నమ్మకాలు లేకున్నా సరే వాడు జైలుకు పోకూడదంటున్నారు.

డెనెట్ చూపిన విచక్షణ గమనించిన తరువాత అది తరచు వినియోగిస్తున్నాను. నాకు తెలిసిన చాలా మంది నాస్తికులు తన నాస్తికత్వాన్ని పవిత్రత ముసుగులో కప్పిపెడుతున్నారు. వారికి అలౌకిక విషయాలపై నమ్మకం లేదు. అయినా హేతుబద్ధం కాని నమ్మకాల పట్ల మెతకదనం కనబరుస్తున్నారు. అంటే నమ్మకంలో వారికి నమ్మకం ఉన్నదన్నమాట. ఒక విషయం వాస్తవం అని చెప్పడానికి, ప్రజలు ఒక విషయాన్ని వాస్తవమని నమ్మాలి అనడానికి తేడా ఏమిటో మీరు గ్రహించటంలేదు. తార్కికమైన ఈ దోషాన్ని వారు అవగాహన చేసుకోవడంలేదు. మానవ భావాలకు సత్యానికి పోల్చటం ప్రధానం కాదనుకుంటున్నారు. మానవుల భావనలను నేను ఈసడించం లేదు. భావాలు, వాస్తవాలు గురించి మనం స్పష్టత ఏర్పరచుకోవాలి. అవి రెండూ ముఖ్యమే కావచ్చు. రెండింటినీ ఒకటిగా భావించరాదు.

ఊహాత్మకంగా నేను ఇస్తున్న అవకాశం అతిశయోక్తి కావచ్చు. దోషపూరితం కావచ్చు. నాస్తికులు ...... పూరితంగా, అసంతృప్తిగా ఉన్నట్లు, సాక్ష్యాధారాలు లేవు. కొందరు సంతోషంగాను, కొందరు హింసానాఉ ఉండవచ్చు. అలాంటి స్థితి క్రైస్తవులలో, ముస్లిములలో బౌద్ధులలో యూదులలో కూడా ఉండవచ్చు. సంతోషానికి నమ్మకానికి మధ్య సంబంధాన్ని గురించి గణాంక పూరిత సాక్షాయలుండవచ్చు. కాని ఒకదానికి కారణం మరొకటనేది సందేహాస్పదం. దేవుడు లేకుండా నివసించేవారు దీనావస్థలో ఉండడానికి తగు కారణం ఉన్నదా ? అలౌకి మతం లేకుండా సంతోషకరంగా సంతృప్తికరంగా జీవితం గడపవచ్చు. మతం ఓదార్పు ఇస్తుందా అనే విషయాన్ని వరిశీలించాలి.

ఓదార్పు అంటే విచారకరస్థితి నుండి మానసిక దుస్థితి ఉండి బయటపడే రీతిని చూపడం.

1. భౌతికంగా ఓదార్పు. ఏడుస్తున్న బాలికకు సంతృప్తికరమైన మాటలు చెబుతూ ఎవరైనా హత్తుకుంటే అది సంతృప్తి.

2. యుద్ధంలో తనభర్త చనిపోయాడనితెలుసుకున్న స్త్రీ అతడు వీరోచితంగా పోయాడని తెలిసి సంతృప్తి చెందవచ్చు, అదేసమయంలో తాను గర్భిణి అని తెలుసుకుని తృప్తి పొందవచ్చు. ఒక వృద్ధుడు చనిపోతే అందులో విశేషమేమీలేదని తాత్వికుడు అంటాడు. ఒకప్పుడతడు పిల్లవాడే. పిల్లవాడుగా అతడు చనిపోయాడు. పెద్దవాడుగా పెరుగుతున్నప్పుడు అటువంటి స్థితిని తాత్వికుడు పేర్కొన్నాడు. మనిషి ఏడు దశలుగా మారతాడని షేక్స్పియర్ ప్రస్తావించాడు. జీవితమంతా అంచెలు అంచెలుగా చనిపోతూ వృద్ధుడుగా తుద దశలో అంతం కావడం చూస్తాం. (154). తాను చనిపోతున్నట్లు తెలిసిన వ్యక్తికి ఇలాంటి వేవన్నా సంతృప్తిని ఇవ్వవచ్చు. ఆలోచించుకుంటే అలాంటి సంతృప్తికి అదొక ఉదాహరణగా చెప్పవచ్చు. మరణాన్ని గురించి భయపడవద్దని మార్క్ ట్వయిన్ అన్నాడు. పుట్టక ముందే కోట్లాది సంవత్సరాలుగా చనిపోతూ వస్తున్నానని, దానివల్ల తనకు ఎలాంటి ఇబ్బంది కలగలేదని అతడన్నాడు. మార్పులు ఎన్నిజరుగుతున్నా మరణం తథ్యం. తథ్యమయిన మరణాన్ని గురించి సంతృప్తిని ఇచ్చే తీరులు భిన్న

విధాలుగా పేర్కొన్నారు. థామస్ జఫర్సన్ చావంటే భయపడలేదు. మరణానంతరం జీవితం ఉంటుందని అతడు నమ్మలేదు. దేహం క్షీణిస్తూ ఉండగా ఆశయలూ భయాలు లేకుండా ఆ దశను ఎదుర్కొంటున్నట్లు జఫర్సన్ స్నేహితుడు రాశాడు. అంటే అతడు క్రైస్తవుడుగా లేడని క్రిస్టఫర్ హిచెన్స్‌కు అర్థం చెప్పాడు.

3. 1925లో నేను నమ్మే విషయం అనే విషయంలో రస్సెల్ ఇలా ప్రకటించాడు
:

నేను చనిపోతే శరీరము శిథిలమయిపోతుంది. నేను మిగలను. నేను యవ్వన దశలో లేను. నాకు జీవితం అంటే ఇష్టం. చనిపోతున్నానంటే వణికిపోను. సంతోషం అనేది నిజం. దానికి అంతం ఉంటుంది. ఆలోచన, ప్రేమ అంతమవుతాయిగనక వాటికి విలువ లేదు అనుకోరాదు. ప్రపంచంలో మానవుడి స్థానాన్ని గురించి గ్రహించాలి. సైన్సు చూపుతున్న మార్గాల్ని గమనించి తొలుత భయపడినా దానివలన వచ్చే నూతన శక్తి మనకు ఆనందాన్ని ఇస్తుంది.

రస్సెల్ వ్యాసం నేను 16 ఏళ్ళ ప్రాయంలో చదివి ప్రేరేపితుడనయ్యాను. ఆ తరవాత అది మర్చిపోయాను. అనుకోకుండ ఆ వ్యాసానికి జోహార్లు అర్పిస్తూ 2003లో ఎ డెవిల్స్ ఛాప్లిన్ రాశాను.

'జీవితం విచారకరంగా, ఉద్వేగం చెందకుండా, అజ్ఞానపు ముసుగులో ఉన్నట్లు కనిపించినా నిజంగా జీవితం ఉన్నతమైనది. అవగాహనతో తెలిస్తే ఎంతో కొత్తదనం ఉంటుంది. కొత్త దారుల నుండి గాలులు వీస్తాయని ఈట్స్ చెప్పింది సత్యం. )

ఓదార్పు నివ్వడంలో మతానికి, సైన్స్‌కు పోలిక ఏమిటి ? కేవలం ఊహించుకున్న దేవుడు ఒక వాస్తవ స్నేహితుడివలె సంతృప్తిని కలిగించవచ్చు. శాస్త్రీయ వైద్యం కూడా ఇలాంటి ఓదర్పును సమకూరుస్తుంది. మతం చాలా శక్తివంతమైనదని నమ్మవచ్చు. భూ కంపంలో చిక్కుకున్న ప్రజలు అదంతా మనకర్థంకాని దైవ కార్యంగా భావించి తృప్తి చెందవచ్చు. నాలొంచి మంచి రావచ్చని ఆశించవచ్చు. చనిపోతున్నాననుకునేవారు తమ ఆత్మ శాశ్వతంగా ఉంటుందనే నమ్మకంతో తృప్తి చెందవచ్చు. కాగా ఆత్మ నరకానికి పోతుందంటే తృప్తి ఉండక పోవచ్చు. తప్పుడు నమ్మకాలు ఇలా సంతృప్తిని కలిగించవచ్చు. ఇలాంటివి మతేతర మన్మకాలని గమనించవచ్చు. కేన్సర్‌తో చివరిదశలో ఉన్న వ్యక్తిని నయమైపోతుందని అబద్ధాలు చెప్పి డాక్టర్ నమ్మించవచ్చు. నిజంగా మరొక వ్యక్తి వ్యాధి నుండి బయట పడినప్పుడు ఆ మాట చెబితే ఆ తృప్తి వేరు. జీవితానంతరం కొనసాగుతానని నిజంగా నమ్మాడో,ద అబద్ధాలు చెప్పే డాక్టరు కంటే ఎక్కువ విశ్వాసంతో వెళ్ళారు. డారక్టరు అబద్ధమ, రోగలక్షణాలతో తెసిపోతుంద. మరణానంతర జీవితాన్ని గురించిన భ్రమ ఎన్నటకీ తొలగదు.

అమెరికాలో 90 వేల శాతం జనాభా మరణానంతర జీవితాన్ని నమ్మరు. అలాంటి నమ్మకాలు ఉన్నవారు ఏమేరకువాటిని అట్టి పెట్టుకుంటారో తెలియదు.

కార్డినల్ బేసిల్ హూమ్ ఒకసారి యాంపిల్ ఫోర్త్ పురోహితుడికి, అతడు చనిపోతున్నట్లు చెబితే, పురోహితుడు ఎగిరి గంతేసి నేను కూడా నీతో బాటు వస్తే బాగుండును అన్నాడు. చిత్తశుద్ధిగల నమ్మకస్తుడు ఇలా ప్రవర్తించగలడా ? (155) ఒక స్త్రీ నగ్నంగా ఒక బానర్ పట్టుకొని 'యుద్ధం వద్దు, ప్రేమించండి' అంటూ పోతున్నట్లు కార్టూన్ వేశారు. అది చూస్తున్న వ్యక్తి చిత్తశుద్ధి అంటే అలా ఉండాలి అన్నాడు. క్రైస్తవులు, ముస్లింలు తమ స్నేహితుడు చనిపోతున్నాడని అన్నప్పుడు పురోహితుడు వలె స్పందిస్తారా ? ఒక భక్తురాలికి ఇంకా కొద్ది నెలలే అమె జీవితం ఉన్నదని డాక్టర్ చెబితే బంధ విముక్తిరాలు అవుతున్నట్లు ఆమె భావించగలదా ? అంతకుముందు చనిపోయినవారివలె ఆమె కూడా అనుసరించాలని ఆమెను సందర్శించేవారు అనగలరా ? చనిపోయిన వ్యక్తులకు తమ ప్రేమను అందించమని ఆమెకు చెబుతారా ?

చనిపోయిన వారి దగ్గర మత పరమైన వ్యక్తులు ఆ విధంగా ఎందుకు మాట్లాడరు. తాను నమ్మే దంతా నటనే అని వారికి తెలుసా ? నిజంగా నమ్మితే చావంటే భయపడుతున్నారా ? దారుణ ఫలితాల నుండి తప్పించే మార్గాలు మన జీవులకు ఉన్నాయని వారికి తెలుసా ? అయితే వాదనతో ఉన్నప్పుడు చనిపోదామంటే మతస్థులు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు. భూమి మీద జీవితాన్ని అంటిపెట్టుకోవాలని చివరి దాకా ఎందుకు పోరాడుతున్నారు. బాధల నుండి విమోచన కావాలని దయతో చంపేయమంటే మతస్థులు ఎందుకంటున్నారు. చంపడం కారణం చెబుతాము. స్వర్గానికి పోతుంటే అందులో పాపం ఏమిటి ?

మార్క్‌ట్వియన్ పరిశీలన నుండి బాధలతో ప్రాణాలు తీసుకుంటామని అనుకునేవారిపట్ల అవలంబించే ధోరణి స్వీకరించారు. పుట్టక పోవడానికి చనిపోవడానికి తేడాలేదు. పూర్వకాలం రాజులు లోగడ డైనోసరాలు ఎలా ఉండేవో నేను అంతే అందులో భయపడాల్సిందేమీ లేదు. చనిపోవడం అదృష్టం కావచ్చు. బాధాకరం కావచ్చు. అప్రియం

కావచ్చు. ఆపరేషన్ చేసేటప్పుడు మత్తుమందు ఇవ్వటంతో మనకు రక్షణ ఏర్పడుతోంది. మనం ప్రేమతో పెంచుకున్న జంతువులు బాధతో చనిపోతుంటే దానికి మత్తుమందు ఇవ్వకపోతే క్రూరంగా ప్రవర్తించినట్లు భావిస్తాము. డాక్టరు అదే స్థితిలో బాధా నివారణకు చర్య తీసుకుంటే అతడిని హంతకుడంటాము. చనిపోయేటప్పుడు మత్తుమందిస్తే ఆపరేషనప్పుడు ఇచ్చినట్లుగానే ఉంటుంది. కాని అందుకు ఒప్పుకోరు. స్విట్జరాండ్, నెదర్లాండ్స్, ఆరిగన్ వంటి చోట్లలో తప్ప అలా చనిపోవడానికి ఒప్పుకోరు. అలాంటి ప్రదేశాలు అరుదుగా ఉన్నాయి. అందుకు కారణం మతమే.

మత్తుమందుతో అపెండిక్స్ తొలగించడానికి జీవితాన్ని అంతం చేయడానికి తేడా లేదా ? లేదు. ఎలాగయినా చనిపోతుంటే తేడా ఉండదు. మరణానంతరం జీవితం ఉందనుకునే మత విశ్వాసానికి ఈ తేడా ఉండకూడదు. అలాంటి నమ్మకమే ఉంటే చనిపోవడం ఒక స్థితి నుండి మరొక స్థితికి పోవడం వంటిదే. ఇందులో మార్పు బాధాకరమైతే మత్తుమందు తీసుకోవడానికి తీసుకోకపోవడానికి తేడా లేదు. చావు తుది దశ అనేది. అది మరో చోటికి పోయే దశ కాదని అనుకుంటే బాధా నివారణకు మార్గాలు అన్వేషించవచ్చు. (అమెరికా నాస్తికులలో మరణంపట్ల ఎలాంటి ధోరణి ఉంటుందని అధ్యయనం చేస్తే 50 శాతం స్మారక సేవ కావాలన్నారు. 99 శాతం డాక్టర్ చేయూతతో చనిపోదలచిన వారు అందుకు అనుమతించాలన్నారు. మతాన్ని ప్రోత్సహించే ఆస్పత్రి సిబ్బందితో ఎలాంటి సంబంధం ఉండకూడదని ఇంచుమించు అందరూ చెప్పారు. (357 వెబ్‌సైట్‌లు). ఒక సీనియర్ నర్సు వృద్ధాశ్రమాన్ని నడుపుతున్నది అక్కడ వృద్ధులు చనిపోవడం జరుగుతూనే ఉంటుంది. మరణం అంటే ఎక్కువ భయపడేవారు మతస్థులే అని ఆవిడ గమనించింది. ఈ విషయాలు తేల్చడానికి గణాంకాలు కావాలి. ఆమె చెప్పేది వాస్తవమయితే ఏం జరుగుతున్నది ? చనిపోయిన వారిని ఓదార్చడానికి మత శక్తి చాలదని తేలుతున్నది. కాథలిక్కుల విషయంలో స్వర్గానికి నరకానికి మధ్యస్థ స్థితి గురించి భయం ఉన్నది.

మతపరమైన మనస్సు ఎలా పనిచేస్తుందో చూపడానికి ఈ మధ్యస్థ సిద్ధాంతం ఒక ఉదాహరణ ఇది ఆత్మలు వేచి ఉండే గది వంటిది. వారి పాపాలు మరీ అంత దారుణమైనవి కాకపోతే నరకానికి పోకుండా కొద్ది మార్పులతో స్వర్గంలో ప్రవేశిస్తారు. ఈ పేరిట క్రైస్తవ మతం మధ్యయుగాల్లో పాపపు చీటీలు అమ్మి డబ్బు చేసుకున్నారు. పాపాల నిష్కృతికి ఈ చీటీలె పనిచేస్తాయని కొంత కాలన్ని అందులో పేర్కొని చీటీలు అమ్మారు. రోమన్ కాథలిక్ మతం ఈ సిద్ధాంతంతో బాగా లాభించింది, చరిత్రలో ఇదొక పెద్ద మతపరమైన ఎత్తుగడ. చాలా జయప్రదంగా సాగించిన దురాచారం.

1903 వరకు స్వర్గం నరకాల మధ్య ఉండే రీతిని పోప్ పయస్ - 10 అంచనా వేసి పాపపు చీటీలు అమ్మాడు. ఇందులో .. పాటించారు. కార్డినల్‌కు 200 రోజులు ఆర్చి బిషప్‌నకు 100 రోజులు, బిషప్‌నకు 50 రోజులు కాలాన్ని నిర్ణయించారు. సూటిగా డబ్బు తీసుకోవడం మానేశారు. డబ్బుకు బదులు ప్రార్ధనలు ఇతరులుచేసే క్రతువులు కూడా స్వీకరించారు. ఈ ప్రార్ధనలకు డబ్బు ఖర్చయ్యేది. సంపన్నులకు శాశ్వతంగా ఆత్మను స్వర్గంలో అట్టిపెట్టే ఖర్చు వేరే ఉండేది. 1379లో స్థాపించిన ఆక్స్‌ఫర్డ్ న్యూ కాలేజి ఆనాడు గొప్ప దాత ఔదార్యం వలన ఏర్పడింది. విచెస్టర్ బిషప్ విలియం దానికి కారకుడు. ఆనాడు స్వర్గ ద్వారాలు చూపే ఈ బిషప్‌లు నేటి బిల గేట్స్‌వలె విపరీతంగా సంపన్నులయినారు. అలాంటి కాలంలో విలియం విద్యా సంస్థను స్థాపించాడు. అలా స్థాపించడంలో ఆత్మ రక్షించడం ప్రధాన ఉద్దేశమని ప్రటకించారు. చర్చిలో పురోహితులకు శిక్షణ ఇచ్చి కాలేజి ఆదాయం పడిపోయినా వారు సంపదను అట్టిపెట్టుకోవచ్చు అన్నారు. ఆ విధంగా చేసిన విలియం శతాబ్దాలుగా తన ఆత్మకోసం ఇతరు ప్రార్థించాలని భావించాడు,

స్వర్గ నరకాల మధ్య ఉన్న విలియం వైకెమ్. ఆత్మ కోసం ప్రార్థించేవారి సంఖ్య రానురాను తగ్గిపోయింది. వారి మాటలు మంత్రాలతోనే ఆకర్షితులైనవి. వందలాడా గాధలు వారి వంశీకులను నమ్మి తమకోసం ప్రార్థిస్తారని భావించి చనిపోయాడు. యూరోపులో మధ్యయుగాల్లో కళలు, శిల్ప సంపద ఇలాంటి చర్య నిమిత్తం ఉద్దేశించారు. ఆ తరువాత అది కొనసాగలేదు.

స్వర్గ నరకాల మధ్య స్థితి ఉన్నదనేదానికి మతస్థులు ఎలాంటి సాక్ష్యాధారాలు చెప్పారనేది ఆ సక్తికరమైన విషయం. సాక్ష్యాల పేరిట కాథలిక్ ఎన్‌సైక్లోపీడియా పర్గేటరీ గురించి ఇలా అన్నది. భూమి మీద చేసిన పాపాల ఫలితంగా స్వర్గానికో నరకానికో వెడితే వారి కోసం ప్రార్థించడంలో అర్థం లేదు. ప్రార్థనలో బలం లేదనుకుంటే దేవుడి దృష్టిలో పడనివారికి ప్రార్థన పనిచేయదనుకుంటే అలా చనిపోయిన వారిని ఉద్దేశించి ప్రార్థన చేసి ప్రయోజనం లేదు. మనం ప్రార్థన చేస్తున్నామంటే పర్గేటరీ (స్వర్గనరక మధ్య స్థితి ఉన్నదనమాట) మతపరమైన వాటిలో హేతువు ఇలా పనిచేస్తుంది.

ఓదార్పు విషయమై వాదించేవారు ఇంకాఇలా చెబుతారు. దేవుడు ఉండి

ఉండాలి. లేకుంటే జీవితం శూన్యం, అర్ధరహితం, వృథ, అప్రధానం.

ఒకవేళ జీవితం శూన్యమయితే, చనిపోయిన వారికి మన ప్రార్థనలు అర్థంలేనివయితే. ఇందుకు వ్యతిరేకమయిన వాదన కూడా పనిచేయదు. మత వాదులు ఇలా గిరిగీసుకుంటూ వాదిస్తారు. నీ భార్య లేకుండా ఉండటం దుర్భరం కావచ్చు. శూన్యం కావచ్చు. అంతమాత్రం చేత ఆమె చనిపోకుండా ఉండదు. మరెవ్వరో ఈ జీవితానికి అర్థం సమకూర్చాలని అంటే అది పిల్లతనం లాగా ఉంటుంది. నా సంక్షేమానికి ఎవరో బాధ్యత వహించాలని నేను నొచ్చుకుంటే ఎవిరినై ........ దేవుడి అవసరం ఉందనే వాదనలో ఇలాంటి పిల్లతనపు ఆలోచనే ఉందా. బిన్‌కర్ స్నేహపూరిత బొమ్మ కోసం వెతుకుతున్నావా?

పెద్దల వాస్తవ దృక్పథం ప్రకారం అర్థవంతమైనది, సంపూర్ణమైనది. మనం ఎంపిక చేసిన తీరు మంచిది. మనం దానిని సుసంపన్నం చేసుకోవచ్చు. సైన్సు ఓదార్పులు ఇవ్వగలిగితే అది ప్రేరణకు దారి తీస్తుంది.

ఉత్తేజం

నేను చేస్తున్నవలన లోగడ మరికొందరు వివరించారు. కార్ల్ స్లేగెన్, ఇ. ఓ. విల్సన్, మైకల్ షర్మర్, పాల్ కర్జ్ లాంటివారు. (361 పుస్తకం పేర్లు రావాలి) అన్‌వీలింగ్ ది రెయిన్‌బౌ అనే గ్రంథంలో ఎన్నడూ పుట్టకుండా పోయిన జీవాణువుల విషయంతో పోల్చితే మనం బతికున్నందుకు ఎంతో అదృష్టవంతులమని చెప్పారు. జీవితం స్వల్పకాలానికి చెందినది. విస్తారమైన కాల పరిధిలో మన జీవితం అతి స్వల్పమయిన వెలుగు వంటిది. ఈ వెలుగుకు ముందు వెనుక అంధకారమున్నది. తెలియని భవిష్యత్తున్నది. మనం ఆ కొంచెం వెలుగులో ఉండటం అదృష్టం. సూర్యుని వెలుతులో మనమున్నది కొద్ది కాలమే అయినా అందులో ఒక సెకండు వృథా చేసినా కొంత కాలం విసుగుపుట్టించేది అని భావించినా అసలు పుట్టకుండా ఉంటున్న కోట్లాది జీవులకు ఆ మాటలు అవమాన పూరితాలే. మనకున్నది ఒకటే జీవితం. దానిని విలువైనదిగా రూపొందించుకోవాలి. జీవితాన్ని నిలదొక్కుకుని పెంపొందించుకుని స్వీయ భ్రమలతో నిమిత్తం లేకుండా గడపాలి. ఎన్వీ డికెన్సన్ చెప్పినట్లు జీవితం తిరిగి రాదు. ఉన్న జీవితాన్ని మాధుర్యంగా మలచేది అటువంటి ఆలోచనే.

దేవుడు అస్తమిస్తే ఏర్పడిన ప్రకాశాన్ని భిన్న వ్యక్తులలో నింప గలుగు తారు. కొంత మోతాదులో సైన్స్, సత్యాన్వేషణకై చిత్తశుద్ధిగా క్రమబద్ధంగా చేసే ప్రయత్నం ఈ ఖాళీలను నింపుతాయి. విశ్వాన్ని తెలుసుకోవడానికి మానవ ప్రయత్నం అవసరం. ప్రపంచం ఒక నమూనా వంటిది. మనం మనలో నమూనా ప్రపంచాన్ని సృష్టించుకుంటాం. మన పూర్వీకుల మనుగడకు అనేక నమూనాలను ఏర్పరచుకున్నారు. దీనికి అవసరమైన సన సంపత్తి సహజ సంపదతో, సహజ ఎంపికలో సమకూరింది. మన పూర్వీకులలో ఇలాంటి ప్రపంచం సుప్రసిద్ధంగా ఉండింది. ఆనాడు ప్రపంచం మూడు దిశలుగా వస్తువులను గమనించింది. మన మెదడు సుసంపన్నమైన ప్రపంచాన్ని నిర్మించుకోవడానికి తోడ్పడింది. అందుకు పారితోషికాలుగా కళలు, విజ్ఞానం సమకూడాయి. విజ్ఞానానికి గల శక్తి మన ఆలోచనా రంగాన్ని తృప్తి పరచే ధోరణిని కొంచెం వివరిస్తాను.

బురఖాల మాతృస్థానం

నేడు మన వీధులలో కొందరు స్త్రీలు ఆపాద మస్తకం నల్లని బురఖాలు వేసుకుని సన్నని రంధ్రాల గుండా లోకాన్ని చూస్తున్నారు. స్త్రీల అణచివేతకు ఈ బురఖా ఒక సాధన. వారి స్వేచ్ఛకు అవరోధం కలిపించే దుస్తులు వారి అందాన్ని కూడా కప్పి పుచ్చుతున్నారు. ఇది కేవలం పురుష క్రూరత్వమే కాదు. విషాదపూరితంగా లొంగిపోయిన స్త్రీ కూడా ఈ ఘట్టంలో ఉన్నది. సన్నని బెజ్జాన్ని ముసుగులో ఏర్పరచుకుని చూచే తీరును నేడు ఇంకొక కోణం నుండి విడమరచి చెప్పడానికి ప్రయత్నిస్తాను.

విద్యుదయస్కాంత స్పెక్ట్రమ్‌లో సన్నని రంధ్రం గుండా మనం ప్రపంచాన్ని చూస్తాం. విశాలమైన అంధకారం స్పెక్ట్రమ్‌లో మనం చూచేది స్వల్ప ప్రాంతం మాత్రమే. ఒక వైపున రేడియో తరంగాలు మరోవైపున గామా కిరణాలు ఉన్నాయి. అందులో మనం చూచేది ఎంత స్వల్ప ప్రాంతమో ఎదుర్కొనే సవాలు కూడా అంత విస్తారమైనది. ఒక పెద్ద విస్తారమైన నల్లని బురఖాను ఊహించండి. అందులో ఒక అంగుళం బెజ్జం మాత్రమే మన చూపుకు తోడ్పడుతుంది. ఈ నల్లని ముసుగులో పై భాగమంతా షార్ట్ వేవ్ భాగంగాను కింది భాగమంతా లాంగ్ వేవ్ భాగంగాను ఉన్నదనుకోండి. అందులో మనం చూస్తూ ఉన్న ఒకఅంగుళం బెజ్జంగా బురఖా ఎంత విస్తారంగా ఉండాలో ఊహించలేరు. దీనికి ఉన్నత గణిత శాస్త్రం కావాలి. విశాలమైన, మనకు కనిపించని స్పెక్ట్రమ్‌లో మనం చూచేది ఒక అంగుళం బెజ్జం నుండి మాత్రమే. మిగిలిన ప్రాంతాన్ని చూడడానికి సైన్స్ తోడ్పడుతోంది. దానివలన మనకు స్వేచ్ఛను విస్తరించుకొని మన ఇంద్రియాలను అపారంగా వినియోగించుకుని విశ్వాన్ని తిలకించగలుగుతున్నాం.

ఆకాశాన్ని తిలకించడానికి వాడే టెలిస్కోపులను గ్లాస్ లెన్స్, అద్దాలు వాడతాము. మనకు కనిపించే వెలుగును, నక్షత్రాలను తరంగాలుగా గమనిస్తాం. మిగిలిన టెలిస్కోపులు ఎక్సరేలు రేడియో తరంగాలు ప్రయోగించి ప్రత్యామ్నాయ ఆకాశ మార్గాలు చూపిస్తాయి. అల్ట్రా వైలెట్ కిరణాలుగలవాటిని కొన్ని కెమేరాలతో చూస్తున్నాం. పుష్పాలలో ఉన్న ఈ అంశాలు ఫొటోలు తీస్తున్నాం. ఇవన్నీ మామూలు కళ్ళతో చూడలేనివి. కొన్ని కీటకాల కళ్ళు ఇలాంటి దృశ్యాలు గమనిస్తాయి. అవి ఎరుపును చూడలేకపోవచ్చు. కాని మనకంటే ఎక్కువగా అల్ట్రావైలెట్ కిరణాలను గమనిస్తాయి.

సైన్స్‌లో మనం అనేక ప్రాంతాలను చూడడానికి వివిధ సాధనలను ఉపయోగించుకుంటున్నాం, ఇంద్రియాలతో నాడీమండలంతో కొన్ని రకాల గమనాలను మాత్రమే చూడగలుగుతున్నాం. కొంత దూరాన్నే తెలుసుకోగలుగుతున్నాం. దాని వెనుక మన ఊహ పనిచేయదు. అందుకు వివిధ సాధనాలు గణితం అవసరమవుతున్నది. అనల్ప పరిమాణం గల అణులోపం నుండి ఐన్‌స్టీన్ చెప్పే విశ్వాంతరాళాలను, వాటి వేగాలను సైన్స్ ద్వారా చూడగలుగుతున్నాం. మన ఊహలు మనకు సుపరిచితమైన పరికరాల ద్వారా కొంత మేరకు పయనిస్తున్నా అవి ఎంతో పరిమితంగానే ఉన్నాయి. ఎలక్ట్రాన్ చిన్న బంతి ఆకారంలో ఉన్నది అనుకుందాం. ప్రోటాన్లు, న్యూట్రాన్లు చుట్టూ అది పరిభ్రమిస్తుందనుకుందాం. ఎలక్ట్రాన్లు చిన్న బంతులవంటివి కావు. మనం గుర్తించే సాధారణ పరిమాణంలో అవి లేవు. మన ఊహను తేజ: కణాల పరిసరాలలో చొచ్చుకు పోయేటంత పెంపొందలేదు. మనకి తెలిసిన పదార్థం ప్రవర్తించే తీరు క్వాంటం స్థాయిలో లేదు. కాంతి వేగంతో పయనించే వస్తువులు ఎలా ఉంటాయో మనకు అవగాహనలేదు. ఇది లౌకిక జ్ఞానానికి అందని విషయం. మన పరిజ్ఞానంలో వస్తువులు అంత వేగంగా కదలవు. మన పరిధిలో వస్తువులు చాలా స్వల్పమైనవి కావు మరీ పెద్దవీ కావు.

జె.బి.ఎస్. హాల్డే జీవశాస్త్రజ్ఞుడిగా రాస్తూ మనం అనుకునేదానికంటే విశ్వం వింతయినది అన్నాడు. మనం ఊహించేవాటికంటే లోకంలో ఇంకెన్నో ఉన్నాయని మనకు కావలసిన దానికంటే చాలా అంశాలు ప్రపంచంలో పొందుపరచి ఉన్నాయని అన్నాడు. హామ్లెట్ నాటకంలో ఇలాంటి మాటలు బహుశ హాల్డేన్‌కు ప్రేరేపకాలయ్యాయేమో. కొరేషియో పాత్ర సంకుచిత హేతువాదులకు, సందేహవాదులకు ప్రతినిధిగా ఉన్నాడు. ఇందులో కొందరు తత్వం పైన మరికొందరు మీ ఆలోచన అనే అంశంపైన దృష్టి పెడతారు. అదలా ఉంచుదాం.

సైన్సు వింత ఆధారంగా అదొక సుఖప్రదమైన దశగా ఈ పుస్తకాన్ని అంకితం తీసుకున్న డగ్లస్ ఆడమ్స్ జీవితాన్ని గడిపారు. 1998లో కేంబ్రిడ్జ్‌లో అతని ఉపన్యాసం ఇలా ఉంది : 'మనం గురుత్వాకర్షణ గర్భంలో ఉన్నాం. మన అంచుల్లో గ్యాస్ తొడిగిన గ్రహాలున్నాయి. అవి సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. ఇదంతా సాధారణ విషయం అనుకుంటాం. సైన్సు కథలు రాసేవారు మార్మిక దృష్టిని ప్రేరేపించే రీతిలో అనేక అంశాలు ప్రస్తావించారు. డగ్లస్ ఆడమ్స్ వాటిని చూసి నవ్వుకునేటట్లు రాశారు. ఆధునిక భౌతిక శాస్త్రంలో వింత వైవిధ్యాలు మనకు నవ్వు పుట్టిస్తాయి. కొన్ని ప్రత్యామ్నాయాలను ఏడిపిస్తాయి.

20వ శతాబ్దంలో అత్యున్నత స్థానానికి చేరుకున్న శాస్త్రీయ సాధన క్వాంటమ్ మెకానిక్స్. అందులో వాస్తవ ప్రపంచాన్ని గురించి అంచనాలు జయప్రదంగా వేసింది. వాటి నిర్దిష్టతను రిచర్డ్ ఫైన్‌మెన్ వివరిస్తూ వెంట్రుకవాసి నిర్దిష్టత అందులో ఇమిడి ఉందన్నాడు. ఈ అంచనాల సఫలత క్వాంటమ్ సిద్ధాంతాన్ని చాలా వరకు సఫలత చూపుతున్నది. సర్వ సాధారణమైన అంశాలకు సంబంధించి కూడా ఈ వాస్తవాలు నిరూపణ అయ్యాయి. అయినా క్వాంటమ్ సిద్ధాంతంలో మార్మికంగా కనిపించే అంశాలు ఆశ్చర్య పరుస్తాయి. అది అర్థంఅయిందని అనుకుంటే, నిజంగా నీకు అర్థం కాలేదన్నమాటే అని ఫైన్ మెన్ వ్యాఖ్యానించాడు. (నీల్ బోల్ అనే శాస్త్రజ్ఞుడు కూడా అలాంటి వ్యాఖ్యే చేశాడు.)

క్వాంటమ్ సిద్ధాంతం ఎంత విడ్డూరంగా ఉంటోందంటే దానిని విప్పి చెప్పడంలో భౌతిక శాస్త్రజ్ఞుడు వైవిధ్యాలను స్వీకరిస్తున్నాడు. డేవిడ్ దాస్ తన ది ఫ్యాబ్రిక్ ఆఫ్ రియలిటీలో క్వాంటమ్ సిద్ధాంతం అనేక ప్రపంచాలను గురించి చెబుతున్నట్లు వ్యాఖ్యానించాడు. అనేక విశ్వాలు అనంతంగా వేగంగా సమాంతరంగా పరస్పరం కనుగొనలేకుండా ఉంటున్నాయన్నాడు. క్వాంటమ్ మెకానికల్ పరిశోధనలు పరిమితంగా కొన్నిటిని చూస్తూనే ఉన్నాడు. వాటి ప్రకారం కొన్ని విశ్వాలలో నేను చనిపోయి ఉంటాను. మరి కొన్ని క్వాంటమ్ విశ్వాలలో కొందరికి పచ్చని మీసాలుంటాయి. ఇలాంటి వింతలు ఎన్నో.

కోపెన్ హాగెల్ వ్యాఖ్యాతలో ప్రత్యామ్నాయ సిద్ధాంతాలు చెబుతూ ఆశ్చర్యపరచే వైవిధ్యాలను పేర్కొన్నాడు. ఎర్విన్ ష్రోలింగర్ వ్యగ్యంగా ఒక పిల్లి కథను ప్రవేశపెట్టాడు. ష్రోలింగర్ పిల్లి ఒక పెట్టెలో ఉంటుంది. అందులో క్వాంటమ్ సంఘటన పురికొల్పితే

చనిపోయే విధానం ఉన్నది. పెట్టె మూత తెరవక ముందు లోపల పిల్లి చనిపోయిందా లేదా అన్నది తెలియదు. లౌకిక జ్ఞానంతో ఆలోచిస్తే పిల్లి చనిపోయి ఉండాలి. లేదా బతికుండాలి. కోపెన్ హాగన్ భాష్యం ప్రకారం ఇక్కడ లౌకిక జ్ఞానం పనిచేయదు. పెట్టె మూత తెరవక ముందు అంచనా మాత్రం వేయగలం. పెట్టె మూత తెరిస్తే తరంగాల వలన చనిపోయిన పిల్లి లేదా బతికున్న పిల్లి మనకు ఎదురవుతుంది. అలా మూత తెరిచేవరకు అది చనిపోయిందా బతికి ఉందా తెలియదు.

ఈ భిన్న ప్రపంచాల వ్యాఖ్యానాన్ని బట్టి కొన్ని విశ్వాలలో పిల్లి చనిపోయింది. మరికొన్ని విశ్వాలలో పిల్లి సజీవంగా ఉంది. ఇది మానవుడి సామాన్య జ్ఞానానికి అందని విషయం. అది భౌతిక శాస్త్రజ్ఞులు పట్టించుకోరు. వారికి కావలసింది గణితం, అంచనాలు అందాయా లేదా అని చూడడం. మనం వారిని అనుసరించలేం. నిజంగా ఏం జరుగుతుందో తెలుసుకోవాలనుకుంటాం. షోలింగర్ పిల్లి పరిశోధనలో చెప్పదలిచినదేమంటే కోపెన్ హాగన్ సైంటిస్టుల భాష్యం భావ్యం కాదని చూపదలచడమే.

లూయిస్ ఓల్పర్ట్ అనే జీవ శాస్త్రజ్ఞుడు ఆధునిక భౌతిక శాస్త్ర వింతలు కేవలం అతి స్వల్పంగానే బయటపడ్డాయన్నాడు. సాంకేతికానికి భిన్నంగా విజ్ఞానం మన లౌకిక జ్ఞానానికి చిత్రహింసగా మారింది. (156). ఉదాహరణకు చూద్దాం. ఒక గ్లాసు నీళ్ళు తాగినప్పుడల్లా అందులో కనీసం ఒక కణమైనా ఆల్బర్ట క్రౌన్వెల్ గర్భ సంచిలోనికి ప్రవేశించి బయటకొచ్చినట్లవుతుంది. ఇది అతి సాధారణమైన ఉజ్జాయింపు సిద్ధాంతం. ఒక గ్లాసులో కణాలు ప్రపంచంలో ఉన్న కణాల కంటే ఎక్కువ కనుక ప్రతిసారీ ఒక గ్లాసు స్వీకరించినప్పుడు ప్రపంచంలో ఉన్న నీటి కణాలు మన దృష్టికి వస్తున్నాయి. ఇందులో ప్రత్యేకత ఏమీ లేదు. ఒకప్పుడు ఎవరో విసర్జించిన నైట్రోజన్ అణువుల్ని మనం పీల్చడంలేదా ? అలాంటి ప్రపంచంలో మనం బ్రతికున్నందుకు సంతోషించాలి కదా ! ఈ విషయాలు చెబుతున్నప్పుడు ఇవి కేవలం అభిప్రాయాలు కాదని వాస్తమని అంగీకరించాలా లేదా. ఇది దృష్టిలో పెట్టుకుని కార్ల శ్లగన్ రాశాడు. (366). సైన్సును విడమర్చి చెప్పక పోవడం తప్పు త్రోవన పట్టించినట్లే. నీవు ప్రేమిస్తే ఆ విషయం ప్రపంచానికి చెప్పాలి. నేను నా జీవితమంతా సైన్సును ప్రేమించాను అని చెప్పడానికే ఈ పుస్తకం రాశాను అన్నాడు.

సంక్లిష్టమైన జీవనం పరిణమించిన తీరు భౌతిక నియమాలు పాటిస్తూ ఉన్న విధానం ఆశ్చర్యం గొలుపుతుంది. ఇదంతా కేవలం మన మెదడులోనే ఉన్నదనుకోవడం సరికాదు. మనం ఉన్నామంటే ఆశ్చర్యపడాల్సింది ఏమీ లేదు. నేను నా తోటి వారి కోసం కూడా ఈ ఆశ్చర్యకరమైన విషయాలను ప్రస్తావిస్తూ వివరిస్తున్నాను.

మొత్తం విశ్వంలో ఒక గ్రహంపై ఉన్న జీవుల్ని గమనించండి. ఇందులో సంక్లిష్టమైన పదార్థం ఉన్నది. ఆలోచన అనుభూతులున్నాయి. ప్రేమించటం అనిపిస్తున్నది. పరిగెత్తడం, గెంతడం, ఈదడం, ఎగరడం, చూడడం, వినడం, పట్టుకోవడం, తినడం ఇలాంటివి ఎన్నో సాగిపోతున్నాయి. ఇదంతా ఎలా జరిగిందో 1859 నుండి మనకు తెలిసింది. 1859కి ముందు ఈ విషయాలన్నీ వింతగా అనిపించాయి. డార్విన్ వలన ఇదొక ప్రత్యేకతగా మారింది. డార్విన్ బురఖాలు పట్టుకుని తెరిచి దానిలోనుంచి వింతలు  చూచి అపూర్వమైన విశేషాలను వెల్లడించాడు. భూమి కేంద్ర స్థానంలో లేదని కోపర్నికస్ చెప్పిన తరవాత బహుశ ఇంతటి అపూర్వమైన అంశం మరొకటి లేదేమో.

20వ శతాబ్దంలో గొప్ప తాత్వికుడు లడ్విగ్ విట్గెన్ స్టయిల్ ఒకసారి .. ఉద్దేశించి 'సూర్యుడు భూమి చుట్టూ తిరుగుతున్నాడని జనం ఎందుకు అనుకున్నారు, భూమి తిరుగుతుందని ఎందుకు అనుకోలేదు.' అంటే ఆ స్నేహితుడు ఇలా అన్నాడు. సూర్యుడు భూమి చుట్టూ తిరుగుతున్నట్లు అనిపించింది కనక అలా భావించానన్నాడు. విట్గెన్ స్టయిల్ స్పందిస్తూ భూమి తిరుగుతున్నట్లు కనిపిస్తే ఎలా ఉండేది. అన్నాడు. ఈ మాటల్ని నేను నా ఉపన్యాసాలలో చెప్పినప్పుడు ప్రేక్షకులు నవ్వుతారనుకున్నాను. కానీ దిగ్భ్రమతో మౌనం వహించేవారు.

మన మెదడు పరిణమించిన తీరులో చిన్న వస్తువులు కదులుతాయి అని పిస్తుంది. ప్రపంచం తిరుగుతుంటే దగ్గరగా ఉన్న వస్తువులు పర్వతాలు, చెట్లు, భవనాలు నేల పొందికగా పరిశీలకుడి దృష్ట్యా ఆకాశంలో సూర్యుడు, నక్షత్రాలతో సాపేక్షికంగా పరిభ్రమిస్తున్నట్లు ఉంటుంది. పరిణమించిన మన మెదడు తిరుగాడే విశ్వంలో మన భ్రమల్ని వాటికి అంటగడతాం.

మన మెదడు పరిణమించిన శరీర అంగం. ప్రపంచంలో మన మనుగడకు తోడ్పడానికి అవి సాధారణం. ఈ సాధనాలు పెద్దవి కాదు చిన్నవి కాదు. కాంతి వేగంతో పోల్చి చూస్తే ప్రపంచంలో వస్తువులు స్థిరంగా ఉన్నట్లు లేదా నెమ్మదిగా కదులుతున్నట్లు అనిపిస్తుంది. కొన్ని అసంభవాలుగా తోస్తాయి. మన మానసిక బురఖా సంకుచితమైనది. మన పూర్వీకులు మనుగడ సాగించడానికి విశాలమైన బురఖా అవసరం లేకపోయింది.

పరిణమించిన అనుభూతి ఆలోచనకు భిన్నంగా సైన్సు మనకు నేర్పినది ఏమంటే స్పటిక శిలలు శూన్య ప్రదేశాలకుచెందినవే అని. పైకి అవి ఘన పదార్థాలవలె కనిపిస్తాయి. అణువులో కేంద్రం ఎలా ఉంటుందంటే క్రీడా మందిరంలో ఈగను పోలినట్లుంటుంది. ఇంకొక అణువు క్రీడామందిరం వెలుపల ఉందనుకుందాం. అప్పుడు ఘనీభవించిన శిల ఖాళీ ప్రదేశాన్ని పోలి ఉంటుంది. దానిని చిన్న కణాలుగా లెక్కించడానికి వీలులేనంత చిన్నవిగా విడగొడతారు. అలాంటి శిలలు ఘనపదార్థంగా చొచ్చుకు పోవడానికి వీలులేనివిగా ఎలా కనిపిస్తుంది. విట్‌గన్ స్టయిన్ దీనికి ఎలా జవాబు చెబుతాడో తెలియదు. పరిణామ జీవ శాస్త్రజ్ఞుడిగా నేను ఈవిధంగా చెబుతాను : మన మెదడు మన శరీరాన్ని నడిపించడానికి అనువుగా పరిణమించింది. ప్రపంచంలో ఈ శరీరాలు పనిచేయడానికి అవి తోడ్పతాయి. కాని అణు ప్రపంచంలో తిరుగాడడానికి మనం పరిణమించలేదు. అలా జరిగుంటే శిలల్ని ఖాళీ ప్రదేశాలుగా చూచేవాళ్ళమే. శిలలు గట్టి పదార్థాలుగా చొచ్చుకు పోవడానికి వీలులేనివిగా అనిపిస్తాయి. మన చేతులు శిలలోనుంచి చొచ్చుకు పోలేవు. శిలలో ఉన్న అణువుల్ని చీల్చుకొని పోయే శక్తికి చంద్రుడికి లేదు. మన మెదడు ఘనపదార్థాలను చొచ్చుకు పోలేకపోవడాన్ని గ్రహించగలుగుతాయి. మన శరీరాలు ప్రపంచంలో అలాంటి పదార్థల మధ్య పనిచేయడానికి అలవాటుపడ్డాయి.

ఈ దశలో కొంచె హాస్యంగా ఆనందించే ఘట్టాన్ని పేర్కొందాం. జాన్ రాం సన్ ది మెన్ హూ స్టే ఎట్ గోట్స్ ఇలా రాశాడు :

'ఇది నిజమైన కథ. 1983 వేసవిలో జరిగింది. అమెరికాలోని వర్జీనియా రాష్ట్రంలో ఆర్లిట్వ్న కార్యాలయంలో మేజర్ జనరల్ ఆల్బర్ట్ తన బల్లమీద కూర్చొని ఉన్నాడు. గోడకు వేలాడదీసిన అనేక సైనిక అవార్డులు చూస్తూ ఉన్నాడు అవి అతని సైనిక జీవితానికి ప్రతిబింబాలు. అమెరికా ఇంటెలిజన్స్ సైనికాధిపతిగా అతడు 16,000 సైనికులకు అధిపతి అవన్నీ గోడపైన ఉండగా చూస్తూ అవార్డుల వెనుక చరిత్ర గమనిస్తున్నాడు. ఆ ఆలోచనలు అతనిని భయపెట్టాయి. తాను చేసుకోవలసిన ఎంపిక గురించి ఆలోచిస్తున్నాడు. అక్కడ ఉండొచ్చు. కాదనుకుంటే పక్కన ఆఫీసుకు పోవచ్చు. అది అతడి ఎంపికను బట్టి ఉంటుంది. అతడు ఒక నిర్ణయం తీసుకున్నాడు. పక్క ఆఫీసుకు పోదలచాడు. లేచి నడవడం మొదలుపెట్టాడు. అతడు ఆలోచిస్తుండగా అతడిని కదిలించిన అణువులు ఏమిటి ? వేగంగా నడుస్తుండగా నేను దేనితో ఇలా రూపొందానని ఆలోచించాడు. అణువులు ! గోడ దేనితో చేశారు. అణువులు ! ఇప్పుడు నేను చేయవలసినదల్లా ఈ చోటులన్నిటినీ కలిపివేయడం. వెళ్ళి ఆఫీసు గోడకు తన ముక్కును ఆనించాడు. మళ్ళీ ఆలోచించాడు. గోడలో నుండి పోలేడు. ఎందుకలా పోలేకపోతున్నాడు. బహుశ దృష్టి కేంద్రీకరించలేనంతగా ఉన్నాడేమో అనిపించింది. ఒకప్పుడు అలా గోడలోగుండా నడిచి పోయే అవకాశం లభిస్తుంది. అలా జరిగినప్పుడు యుద్ధం లేని ప్రపంచాన్ని ఊహించుకోవచ్చా ? ఆ పనులు చేయగలిగిన సైనికులు ఉంటే దానిని ఎవరు ఛేదిస్తారు.'

జనరల్ రిటైరైన తరవాత తన భార్యతో కాపరం చేస్తున్నాడు. అతనిని వింత ఆలోచనా పరుడుగా వ్యాఖ్యానించారు.

మనం మధ్య ప్రపంచంలో పరిణమించిన తీరు చూస్తే కొన్ని భావాలను గ్రహిస్తాం. మన మెదడు గోడల మధ్యగా చొచ్చుకు పోయే న్యూట్రిలో రీతులను ఊహించేటంతగా పెంపొందలేదు. వెలుగు వేగంతో ప్రయాణం చేస్తే ఏం జరుగుతుందో తెలుసుకునేటంతగా మన మెదడు పెరగలేదు.

మధ్య కాలంలో గెలీలియో ఒక బంతిని ఒక ఈకను ఒక గోపురము నుండి కిందకు వదిలితే వాటికి గాలి వత్తిడి లేకపోతే రెండూ ఒకేసారి భూమి మీదకు చేరతాయన్నాడు. మన మనసులు ఆనాటికి అది అర్థం చేసుకోవడం కష్టం అయిపోయింది. అప్పట్లో గాలి లేకుండా ఉండడానికి ఊహించరాని స్థితి శూన్య ప్రదేశాన్ని తెలుసుకొని ఉంటే బంతి, ఈక ఒకేసారి భూమి మీదకు చేరతాయనేది ఒప్పుకునేవారు. అప్పటికి మన ఊహకూడా ఇంకా ముందుకు సాగలేదు. ఆనాటి బురఖాలో ఉన్న రంధ్రాలు పరిమితంగానే చూడనిచ్చాయి.

మధ్యకాలాల్లో మనం మనుగడ సాగించినప్పుడు సూక్ష్మమైన అడవులు ఎలక్ట్రానులు కూడా ఉన్నాయి. మనం చేసే చర్యలు, ఆలోచనలు సూక్ష్మ ప్రపంచంపై ఆధారపడుతుంది. సూక్ష్మ ప్రపంచం తెలుసుకోకుండా మన పూర్వీకులు నిర్ణయాలు చేయడం కష్టమే. మనం సూక్ష్మ జీవులం అయివుంటే అణువుల కదలిక తరచు వేడి వలన మారుతూ ఉంటే ఆ పరిస్థితి వేరు. కాని అలాంటి చలనం తెలుసుకునేటంత సూక్ష్మ జీవులం కాదు. అలాగే మన జీవితాలు గురుత్వాకర్షణతో ప్రభావితమైనా ఉపరితల టెన్షన్ ఎంత సున్నితంగా పనిచేస్తుందో గమనించలేకపోయాం. ఒక క్రిమి అలాంటి సున్నితమైన ఉపరితల వత్తిడిని ఆధారంగా తన ప్రాధాన్యతలను మార్చుకోలేదు.

మనం పదార్థంతో ఎంత నిమగ్నులమైపోయామో స్టీవ్ గ్రాండ్ రాశాడు. (370 పుస్తకం పేరు) మా దృష్టిలో ఘనపదార్థాలే తెలివైన వస్తువులు అనిపించేవి. విద్యుదయస్కాంత తరంగాలు శూన్య ప్రదేశంలో చలించడం మనకు నిజమైన విషయం కాదు. విక్టోరియా కాలంలో తరంగాలు వేరొక పదార్థం ద్వారానే చలిస్తాయనుకుందాం. అలాంటి మాధ్యమం తెలీనప్పుడు ఒకటి ఊహించి దానికి ఈథర్ అని పేరు పెట్టారు. మన పూర్వీకులు పదార్థంతో జీవించారు గనుక వాస్తవ పదార్థం మన అవగాహనకు తోడ్పడుతుంది. అది మనకు హాయిగా ఉంటుంది.

మధ్య కాలంలో ఉన్నవారు ఒక సుడిగుండం, శిలవలె వాస్తవం అని గ్రహిస్తాము. కాగా సుడిగుండం తరచు మారుతూ ఉంటుంది. టాంజానియాలో ఎడారుల మధ్య మసాయ్ అగ్ని గోళాలు వస్తుంటే 1969లో అలా వచ్చిన బూడిద నుండి ఒక ఆకారం ఏర్పడింది. అప్పుడు వీచిన గాలివల్ల ఈ ఆకారం ఏర్పడగా అది కదుల్తూ పోయేది. సాంకేతికంగా దానిని బఖాన్ అంటారు. ఎడారి ప్రాంతమంతా పశ్చిమ దిశగా సంవత్సరానికి 17 మీటర్ల వేగంతో ఆ అగ్ని సుడిగుండం కదుల్తుంది. అర్ధ చంద్రాకారంలో అది కొమ్ములవలె పయనిస్తూ పోతుంది. గాలి వీచినప్పుడు ఇసుక పల్లపు ప్రాంతాలలో గూడుకట్టుకుంటుంది. అలాంటప్పుడు ఇసుక రేణువులు శిఖరాగ్రానికి తగిలి కిందకు వచ్చి అలా అర్ధచంద్రాకారాన్ని పెంపొందించుకుంటుంది.

వాస్తవానికి ఈ బఖాన్ కూడా ఒక వస్తువే. తరంగం అయితే అడ్డంగా పయనిస్తుంది. నీటి కణాలు నిలువుగా పయనిస్తాయి. శబ్ద తరంగాలు మాట్లాడేవారి నుండి వినేవారి వైపు ధ్వనించినట్లే గాలి కణాలు పరిగణించవు. అది గాలి తప్ప శబ్దం కాదు. స్టీవ్ గ్రాండ్ చెప్పినట్లు మీరు మేము శాశ్వత వస్తువులం అనుకునేదానికంటే తరంగాలు అనుకోవడం సరైనది. అతడు ఇంకా ఇలా అన్నాడు :

'చిన్నతన అనుభవాల్లో స్పష్టంగా జ్ఞాపకం ఉన్నవి, చూచినది, భావించినది వాసన పట్టినది ఇత్యాదులన్నీ మనం అక్కడ అప్పుడు ఉన్నట్లే అనిపిస్తుంది. వాస్తవానికి ఆనాడు అక్కడ మనం ఉన్నాం. లేకుంటే ఎలా జ్ఞాపకం పెట్టుకుంటాం. కాని ఇక్కడే అతడొక బాంబు విసిరాడు. నిజంగా నీవు అక్కడ లేవు. నీ శరీరంలో ఉన్న ఏ కణం కూడా ఆ సంఘటన జరిగినప్పుడు అక్కడ లేదు. పదార్థం ఒక చోట నుండి మరో చోటి కదలి, ఆ తరవాత కలసి నీవుగా రూపొందేటట్లు చేస్తుంది. కనుక నీవు ఏమిటో నీవనుకున్న పదార్థం మాత్రం కాదు. ఇదంతా విన్నప్పుడు నీకు గగుర్పాటు ఏర్పడకపోతే మళ్ళీ చదువు. అది చాలా ప్రధానమైన అంశ కనుక.'

వాస్తవానికి అనే పదం మనం ఎంతో విశ్వాసంతో ప్రయోగిస్తాం. న్యూట్రినోకు మెదడు ఉంటే న్యూట్రినో పరిమాణంలో పూర్వీకులు పరిణమించి ఉంటే అప్పుడు అది ఏం చెప్పేదంటే శిలలు ఖాళీ ప్రదేశాలతో కూడినవే అని చెప్పేది. మన మెదడు అలా జరగనివ్వదు కనుక శిలల గుండా చొచ్చుకు పోలేకపోతున్నాను. జంతువులకు వాస్తవం అనేది దాని మనుగడకు ఉపయోగించేది మాత్రమే. భిన్న జీవులు భిన్న ప్రపంచాలలో నివసిస్తాయి గనుక, అనేక వాస్తవాలున్నాయి.

మనం చూచే వాస్తవ ప్రపంచం రంగు రూపు లేనిది కాదు. మన ఇంద్రియాలకు అనుగుణంగా క్రమబద్ధం చేసిన నమూనాగా వాస్తవ ప్రపంచం మనకు ఉపయోగపడుతుంది. మనం ఎలాంటి జీవులమో దానినిబట్టి ఈ నమూనా స్వభావం ఉంటుంది. ఎగిరేవాటికి నడిచేవాటికి దుమికేవాటికి ఈదే వాటకి నిన్న ప్రపంచ నమూనాలున్నాయి. అలాగే వేటాడి పట్టుకు తినేవాటికి వేరే నమూనాలున్నాయి. కొమ్మల్ని చెట్టు బోదెల్ని అంటిపెట్టుకుని ఉండే కోతుల మెదడు భిన్నంగా ఉంటుంది. బల్లపరుపుగా ఉండే నీటిపై పనిచేసే వ్యక్తి మెదడు మరో తీరుగా ఉంటుంది. బొరియలలో ఉండే ఎలుక చెట్లపై వాలుతూ పోయే ఉడుత విభిన్న నమూనాలు ఏర్పరచుకొని జీవిస్తాయి.

గబ్బిలాలు చెవులతో రంగును చూస్తాయి. ఈ విషయం ది బ్లైండ్ వాచ్ మేకర్‌లో మేము రాశాము. పురుగును పట్టుకోవడానికి గబ్బిలానికి కావలసిన లోకపు నమూనా అలాంటి పనిచేసే పక్షులకు ఉంటుంది. గబ్బిలం తన స్వరాన్ని ఎప్పటికప్పుడు ఈ నమూనాకు అనుగుణంగా మార్చుకుంటుంది. కానీ శ్వాలో పక్షి వెలుగును ఆధారం చేసుకుని పోతుంటుంది. గబ్బిలాలు ఉపరితలం మీద ఉన్న వివిధ ధ్వనులను ఆధారం చేసుకుని మనుగడ సాగించినట్లే శ్వాలో పక్షులు కాంతి తరంగాలను ఉపయోగించుకుంటాయి. అంటే ఈ నమూనాను ఎలా వాడుకుంటున్నారు అనేది ప్రధానాంశం. గబ్బిలాలు తన జీవితానికి అనుగుణంగా రెక్కలను, కాళ్ళను, తోకను వినియోగించుకుంటాయి.

జె.బి.ఎస్. హాల్డే వాసన ఆధారంగా నివసించే జంతువుల గురించి అశాలు

వెల్లడించారు. కుక్కలు రెండు ఆమ్లాల మధ్య తేడాను గ్రహించగలవు అన్నారు. కాప్‌లిక్, కాప్రియోక్ ఆసిడ్‌ల మధ్య కోరిక ఎక్కువగా ఉంటుంది. వాటిని ఎంతో పలచబడేటట్లు చేసినా కుక్కలు తేడా గమనించగలవు. కాప్రిలిక్ యాసిడ్‌లో, కాప్రియాక్ యాసిడ్‌కంటే  అణువుల శ్రేణి కేవలం రెండు కార్బన్ అణువుల నిడివి మాత్రమే. అయినా కుక్క వాసనపట్టి అణువుల బరువు వలన తేడా గ్రహించవచ్చునని హాల్డే ఊహించాడు.

ఒక కుక్క అంతకుముందు కాప్రిక్ యాసిడ్‌ను గమనించకపోయినా వాసనబట్టి గ్రహించడంలో ఎలాంటి ఇబ్బందిని ఎదుర్కోదు. కుక్క, ఒక నీటి గుర్రం వాసనలు పట్టడం జరుగుతున్న విషయమే. కుక్కలు నీటి గుర్రాలు రంగులో కూడా వాసన గమనిస్తాయి. గబ్బిలాల విషయంలోను ఇలాంటి విషయాన్నే చెప్పారు.

మనం రంగును అనేవాటిని మన మెదడు పరికరాలవల్ల సేకరించి వాటి తేడాలను గమనిస్తుంది. మనం చూస్తున్న రంగు బేధాలు తరంగ దీర్ఘాలనుబట్టి విడమర్చి చెప్పడానికి వీలులేదు. అయినా మెదడుకు అవి అందుబాటులో ఉంటున్నాయి. మెదడు నమూనాలు సృష్టించుకొని విడమర్చి చూడగలుగుతుంది. మనవల్లే పక్షులు కూడా కాంతిని భిన్న తరంగ దూరాలను బట్టి నమూనాలు ఏర్పరచుకుంటున్నాయి. గబ్బిలాలు భిన్న శబ్దాల ఆధారంగా వివిధ రంగులకు విభిన్న నమూనాలు రూపొందించుకుంటున్నాయి. అలాగే కుక్కులు, నీటి గుర్రాలు వాసనలను వినియోగించుకోవచ్చు. విశ్వ బురఖాలను వివిధ విషయాలను సైన్సు విడమర్చి చూపి మనకు ఆహ్లాదాన్ని కలిగిస్తున్నది.

విశ్వంలో స్పెక్ట్రమ్ గమనిస్తే కొన్ని సంభవాలు కానివి ఎన్నడూ జరగవు అనుకునేవి గమనిస్తాం. అద్భుత సంఘటనలు అలాంటివి మడోనా విగ్రహం మనం చూస్తూ చేయి ఊపవచ్చు. ఆ విగ్రహంలో స్పటిక ఆకారంలో ఉన్న అణువులు ప్రకంపనాలుగా వెనక్కు ముందుకు సాగవచ్చు. ఆ చలనంలో ఒక నిర్దేశిత విధానం లేదు. చేతిలో ఉన్న అణువులు కదలికకు ఒకే దిక్కున చలించడానికి తోడ్పడవచ్చు. అది మనవైపే చూస్తూ వూగుతున్నట్లు అనిపించవచ్చు. ప్రపంచం పుట్టినప్పటి నుండి అంకెల వేట మొదలు పెడ్తే బహుశ ఇప్పటికీ సున్నాల లెక్కింపు పూర్తయేది కాదేమో మానవుడు సైన్సు ద్వారా పొందే ప్రయోజనాలకు అంతం లేదు.

పరిణామం వలన అసంభవమైన సంఘటనలు గ్రహించే తీరు అప్పట్లో మనకు లేదు. అనంత ఆకాశంలో, భూగోళ కాలంలో ఒకప్పుడు అసంభవం అనుకునే విషయాలు ఇప్పుడు తప్పనిసరిగా జరుగుతున్నాయి. సన్నని రంధ్రాలనుండి చూచిన మనం సైన్సు ద్వారా ఈ దృష్టిని విస్తరించుకుంటున్నాం. ఒకప్పుడు సాధ్యం కాలేదు అన్న రంగాలలో ప్రవేశించి విమోచన పొందుతున్నాం. జీవితం ఎలా ఆరంభం అయింది. భూమి మీద రసాయనిక సంఘటనలు ఎలా జరిగాయి అన్నవిషయాలు అర్థం అవుతున్నాయి. అందులో ఉన్న  నియమాలు తెలుస్తున్నాయి.

హాల్డే పేర్కొన్న వింత విషయాలు ఎలా అర్థం చేసుకోవాలి. పరిణామంలో మన మెదడు పరిణతిని దృష్టిలో పెట్టుకుని ఈ ఎముకలని గ్రహించేదెలా ? విశ్వానికి కప్పిన నల్లని బురఖానుండి చూడగలిగ ప్రాంతాలను విస్తృత పరచుకుంటూ వేగంగా పయనించడం ఎలా ? మన అవగాహన హద్దులు అధిగమించి ముందుకు పోగల రోజులలో మనం ఉండగలగడం అదృష్టం. మనం రాను రాను ఎలాంటి పరిమితులు లేవని బహుశ మనం త్వరంలో కలుగొన వచ్చు కూడా.